# Afsar, prasēn, sītārāṁ la kavitvaṁ-anuśīlana

**A Thesis submitted to the University of Hyderabad in partial Fulfilment of the requirement for the award of**

**Doctor of Philosophy**

**In**

**Telugu**


**Researcher**

**BHUKYA KASIRAM**

**(Reg No: 18HTPH04)**

**Supervisor**

**PROF. M. GONA NAIK**

**Department of Telugu**
**School of Humanities**
**University of Hyderabad**
**Hyderabad-500046**
**Telangana, India**


**April – 2024**

# అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– అనుశీలన

పిహెచ్.డి పట్టా కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన

పరిశోధన గ్రంథం


పరిశోధకుడు

**భూక్యా కాశీరామ్**

18HTPH04

పర్యవేక్షకులు

**ఆచార్య ఎం. గోనా నాయక్**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు –500046


ఏప్రిల్–2024

## DECLARATION

I, **Bhukya Kasiram** hereby declare that this dissertation entitled **"Afsar, prasēn, sītārāṁ la kavitvaṁ-anuśīlana"** submitted by me under the guidance and supervision of **Prof. M. Gona Naik** is my bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma. I hereby agree that this dissertation can be deposited in shodhganga/INFLIBNET.

Place: Hyderabad

Date:

Signature of the Student

Name: **Bhukya Kasiram**

Regd. No. **18HTPH04**

# CERTIFICATE

This is to certify the thesis entitled **"Afsar, prasēn, sītārāṁ la kavitvaṁ-anuśīlana"** submitted by **Mr. BHUKYA KASIRAM** bearing **Regd. No. 18HTPH04** in partial fulfillment of the requirements for the award of award of Doctor of Philosophy in the school of Humanities, Department of Telugu is a bonafide work carried out by his under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this university or any other university or institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:** Parts of this thesis have been: (NOT EXACT PARTS) Issues discussed in the following papers have been presented elaborately in the chapter 2, 3 and 4 of the thesis.)

1. **"Afsar, prasēn, sītārāṁ la kavitvaṁ-anuśīlana"** (ISSN 2277-7881), Pg. No.325-339, Vol.12 issue 9(4), September 2023 "Adhunika Telugu Sahityamlo Vibhinna Konnalu" Edited by Dr. G. Venkat Lal, Department of Telugu, CSTS Govt Kalasala, Jaggareddy Gudem

2. **"Raktasparśa, Kavula Kavitvaṁ- Strī Dr̥kpathaṁ"** (ISSN:2456-4702), Pg. No. 73-77, Vol.19-issue.3, March 2022, "Telugu Sahityam-Mahila" Edited by Dr. V. Sridevi, Department Of Telugu, Govt Degree College Chebrolu & Sri Y.K.R.&K.Govt Degree College Kovvuru.

**B. Presented in the following National and International conferences:**

(Issue presented in the following papers have been discussed elaborately)

1. **"Afsar Kavitvam Vasthu Roopa Parinamam"** 2nd chapter "Atyadhunika Telugu Sahityam- Vasthu, Roopa Parinamam (2000-2020)" Department of Studies in Telugu Bangalore University & Neccheli Women Web Magazize, California, usa, jointly organized International Webinaor, 2021, Jan 19,20 &21

2. **"Rakthasparsha Kavula Kavitvam-Samajika Jeevana Chitrana"** 2nd &3rd& 4th chapters. " Aadhunika Telugu Sahityam Samajika Jeevana Chitrana" Department of Telugu, The Pedanandipadu college of arts and sciences, Padanandipadu Guntur 3rd,&4th july 2020

Further, the student has passed the following courses towards fulfillment of course work requirement for Ph.D. Telugu (recommended by doctoral committee) courses passed during Ph.D. programme.

| S.N | Course code | Name | Credits | Pass/Fail |
|---|---|---|---|---|
| 1 | HT700 | Research Methodology | 4 | Pass |
| 2 | HT701 | History of Telugu Research | 4 | Pass |
| 3 | HT702 | Studies in Literature and Language | 4 | Pass |
| 4 | HT703 | Specialized Area and Broad Field | 4 | Pass |

**(Prof. M. GONA NAIK)**

Research Supervisor

**(Prof. Darla Venkateswara rao)**

Head of the Department of Telugu

**(Prof. V. Krishna)**

Dean School of Humanities

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చి నా ఎదుగుదలను చూడకుండానే అనంతలోకాలకి వెళ్ళిపోయిన మా నాన్నగారైన "వీర్యా నాయక్" గారికి, తండా నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు నన్ను చదివించి, తాను నిరంతరం శ్రమిస్తూ, నా అభ్యున్నతిని కోరే మా అమ్మ "నాజీ"కి నా పాదాభివందనాలు.

జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ, పరిశోధనలో నాకు అవకాశం ఇచ్చి సలహా, సూచనలు అందించిన పర్యవేక్షకులు ఆచార్య ఎం. గోనా నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

'అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– అనుశీలన' అనే అంశంపై పరిశోధన చేయడానికి నాకు అవకాశం కల్పించిన హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు గారికి ప్రత్యేక వందనాలు.

డాక్టోరల్ కమిటి సభ్యులుగా ఉంటూ నా పరిశోధనకు తగిన సలహా, సూచనలు ఇచ్చిన ఆచార్య డి.విజయలక్ష్మిగారికి, డాక్టర్ డి. విజయకుమారి గారికి....

అనునిత్యం ప్రోత్సహిస్తూ నా ఉన్నత స్థానాన్ని కోరుకొనే గురువు డాక్టర్ భుక్యా తిరుపతి సార్, కవిత మేడం గారికి...

ఎం.ఏ స్థాయిలో పాఠాలు బోధించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయం గురువులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి రాములు, పమ్మి పవన్ కుమార్, తుమ్మల రామకృష్ణ, డి. విజయలక్ష్మి, డి. విజయ కుమారి, బాణాల భుజంగ రెడ్డి, జి.అరుణ కుమారి, శరత్ జ్యోత్స్నారాణి గార్లకు ..అలాగే తెలుగు శాఖలో నూతనంగా పదోన్నతి పొందిన విజయ్ కుమార్, వారిజారాణి, త్రివేణి, లత గార్లకు.....

పరిశోధనను కొంతకాలం వారి పర్యవేక్షణలో చేసే అవకాశం కల్పించి, మధ్యలోనే అనారోగ్య కారణాలతో అనంతలోకాలకి వెళ్ళిపోయినా గురువు ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారికి...

నా అభివృద్ధిని ఆకాంక్షించి, నన్ను ఆదరించిన గురువులు మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య జి.వి.యస్.ఆర్. కృష్ణమూర్తి సార్ గారికి...

నాకు ఎం.ఫిల్ పరిశోధనలో పర్యవేక్షకులుగా వుంటూ నా మంచిని ఎప్పుడు కోరుకుంటూ నన్ను ప్రోత్సహిస్తున్న మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు & ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయనం కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ సార్ కి...

విశ్వవిద్యాలయం స్థాయికి నన్ను పరిచయం చేసిన ఖమ్మం జిల్లా ఎస్.ఆర్ &బి.జి.ఎన్.ఆర్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ జరుపుల రమేష్ , డాక్టర్ వెంకట్ లాల్, సాంబశివరావు, జాన్ మిల్టన్ గార్లకు...

నన్ను ఎప్పుడు ఆదరించే రాజధాని కళాశాల చెన్నై, తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎస్.ఎలిజిబెత్ జయకుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళి గార్లకు..అలాగే ఎప్పుడు కలిసిన నన్ను ఆప్యాయంగా ఆదరించే క్వీన్ మేరీస్ కళాశాల చెన్నై తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నళిని, స్వరూప, దయామణి మేడం గార్లకు.. త్యాగరాయ కళాశాల చెన్నై తెలుగు శాఖ అధ్యక్షులు మునిరత్నం సార్ కి, పచ్చయ్యప్ప కళాశాల చెన్నై తెలుగు శాఖ అధ్యక్షులు సి. సంపత్ సార్ గార్లకు,..

'అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం- అనుశీలన' అనే అంశంపై పరిశోధన చేయడానికి నాకు అవకాశం ఇచ్చిన కవులు అఫ్సర్, ప్రసేన్, సీతారాం గార్లకు ...

అనునిత్యం నన్ను అభిమానించే మహేష్ అన్నకు....

డీగ్రీ స్థాయి నుంచి పరిశోధన స్థాయి వరకు నాతోపాటు చదువుతూ, నాపరిశోధనలో భాగంగా సలహాలు, సూచనలు ఇస్తున్న మిత్రుడు జి. వాసుదేవ్ కి....

ప్రాథమిక పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు నాతో పాటు హైదరాబాదు విశ్వవిద్యాలయం మేనేజ్ మెంట్ స్టడీస్ లో పరిశోధన చేస్తున్న మిత్రుడు జి. బద్యా నాయక్ అలాగే కిరణ్(ఇషాన్), ప్రవీణ్ కుమార్ చౌహాన్,... అలాగే చిన్ననాటి మిత్రులు నరేందర్, శ్రీకాంత్, హుస్సేన్, రాజశేఖర్, సురేష్, లక్ష్మా, నరసింహ, కుమార్, సురేందర్ లకు....

నన్ను ఎప్పుడు అభిమానించే సీనియర్ పరిశోధక మిత్రులు భగ్గునాయక్, రాంబాబు నాయక్, జాగర్ల మహేందర్, గౌతమ్, బాల సుబ్రహ్మణ్యం, హుస్సేనీ, కృష్ణవేణి, చిట్టెమ్మ గార్లకు...సహ పరిశోధకులు మల్లికార్జున్ లావణ్య, లలిత, మారుతి, మదన్ మోహన్ రెడ్డి, భట్టు విజయ్ కుమార్, తుళ్ళూరు రవి, పురుషోత్తం, కమలాకర్, శివకుమార్, మహేష్, అదిలక్ష్మి, యశోద, శ్వేత, సృజన, కపిల్, యోగలక్ష్మి, నరేష్, నర్సింహారావులకు.... నన్ను అభిమానించే జూనియర్ మిత్రులు వినోద్, సురేష్, రఘు, గంజి కుమార్ రాజాలకు...

జీవితంలో ఉన్నతంగా ఉండాలని ఆశించే అక్క బావలు లక్ష్మి–బాలు, సుజాత– రాములు, రాజేశ్వరి–మోహన్ రావు, ఝాన్సీ–మంగ్యా, చిట్టి–భద్రయ్య..... అన్నా వదినలు మోహన్–పద్మ, నరసింహ రావు–పద్మ, సూర్యం–వసంత, సుబ్బారావులకు....బాబాయ్ పిన్ని బాబు–సుశీల.. నేనంటే ఇష్టపడే చిన్నారులు ఇందిర, సౌందర్య, విజయ్ కుమార్, సాయి కుమార్, సాయి భార్గవ్, నాగజ్యోతి, నరేందర్, శ్రావణి, నందిని, లావణ్య, లూకా, భరత్ కుమార్, చరణ్ కుమార్, హర్షిక, హర్షిణి, రిషి, రిత్విక్, యాశశ్విని, హిమాన్షు బాబు, చెర్రిలకు........

అందరికి ధన్యవాదాలు...

**భూక్యా కాశీరామ్**

# ప్రవేశిక

## 1. పరిశోధనాంశ పరిచయం:

కవిత్వమంటే కవుల ఉద్వేగానికీ, సంవేదనలకీ మాత్రమే పరిమితమైంది కాదు. అందులో కవుల అలోచనలూ, హేతుక్రమాలు కూడా వుంటాయి. కాకపోతే చాలా వరకు ఈ ఉద్వేగ సంవేదనలు, ఆలోచనా తర్కాలు కలగలసిపోయి ఒక దానిలో ఒకటి మిళితమైపోయి వుంటాయి. సమాజ ప్రభావానికి మనషులందరూ ఒకే రకంగా గురికారు. సామాజిక వాస్తవికత పట్ల అందరూ ఒకే రకంగా స్పందించరు. ఆయా మనసులో వాస్తవికతకి అనుగుణంగానే వారి స్పందనలు ప్రవర్తనలు ఉంటాయి. సమాజానికీ, మనిషికీ ఉన్న గతి తార్కిక సంబంధం కవులకీ, సమాజానికి మధ్య ఉన్న సంబంధానికి వర్తిస్తుంది.

ఒకే సామాజిక వాస్తవికతలో జీవించిన వివిధ కవులు రచయితలు వివిధ రకాలుగా సాహిత్యంలో స్పందించడం జరిగింది. శ్రీశ్రీ సామ్యవాద ధోరణిలో స్పందిస్తే, కృష్ణశాస్త్రి కాల్పనిక వాదిగా స్పందించారు. చలం స్త్రీవాదిగా సృజనగావించారు. విశ్వనాథ సత్యనారాయణ సంప్రదాయ సనాతన వాది కోణం నుంచి స్పందించారు. త్రిపురనేని గోపీచంద్ మనస్తత్వం కోణం నుంచి వాస్తవాన్ని విశ్లేషించారు. ఆలూరి బైరాగి ఆధునిక సమాజపు ఆధ్యాత్మికలేమిని ఎండబెట్టడం జరిగింది. వీళ్ళందరూ ఒకే కాలంలో ఉన్న వీరంతా ఒకే రకంగా స్పందించక పోవడానికి కారణం ఏమిటంటే తమ చుట్టూ ఉన్న వాస్తవికత వీరిని, వారి మానసిక వాస్తవికతకు లోబడే ప్రభావితం చెయ్యటం. ఆయా కవుల మానసిక వాస్తవికతకి వారి కాలపు సామాజిక వాస్తవికతకి మధ్య జరిగే పరస్పర చర్య వారి కవిత్వ వాస్తవికతకు కారణమవుతుంది.

కౌముదిగారు అన్నట్టు 'ఇది హరిభట్టును అలరించిన అందమైన జిల్లా దాశరథి కలాన వీరవిప్లవాగ్ని మన జిల్లా'. దాశరథి కృష్ణమాచార్యులు 'ఖమ్మం కళకళలాడే బంగారు గుమ్మం' అని

చెబితే, దాశరథి రంగాచార్యులు 'ఖమ్మం అంటే పున్నమి వెన్నెల' అని అన్నారు. అంతటి సాహిత్య వైభవం కలిగిన జిల్లా ఖమ్మం. ఈ జిల్లాలో చాలా మంది ప్రసిద్ధ కవులు, రచయితలు ఉన్నారు.

1980లో సాహిత్య రంగంలో అడుగుపెట్టిన కవులు అఫ్సర్, ప్రసేన్, సీతారాం. వీరు ముగ్గురు కలిసి 'రక్తస్పర్శ' అనే కవితా సంకలనం వేయడం జరిగింది. అప్పటి నుంచి రక్తస్పర్శ కవులుగా సాహిత్యలోకానికి పరిచయం అయ్యారు. ఆ తర్వాత ఎవరికీ వారు భిన్నమైన దృక్పథాలతో సాహిత్యంలో రచనలు చేయడం జరిగింది. నా పరిశోధనలో భాగంగా **"అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– అనుశీలన"** అనే అంశాన్ని పరిశోధనాంశంగా స్వీకరించాను. ఈ ముగ్గురు కవుల కవిత్వాంశాలను నా పరిశోధనలో భాగంగా అధ్యయనం చేయడం జరిగింది.

## 2. పరిశోధన ఆవశ్యకత:

అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వాలలో అస్తిత్వ భావనలతో కూడిన అంశాలైన సామాజిక, రాజకీయ, ప్రాంతీయ, మైనారిటీ, స్త్రీ అస్తిత్వం మొదలైన అంశాలు సమకాలీన సంఘటనలకు వాస్తవ దృక్పథంతో చెప్పడం జరిగింది. అలాగే మానవ హృదయ నిర్మాణం, సంఘర్షణ రోదన, మృత్యువు, కన్నీరు, నిరాశ కలగలసిన భావోద్వేగాలను తాత్త్విక ధోరణిలో వివరించారు. విభిన్న కోణాల్లో వివరించిన వీరి రచనలను గురించి పరిశోధించవల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని భావించి ఈ అవగాహనతోనే పరిశోధన ఆవశ్యకతను రూపొందించుకున్నాను.

## 3. పరిశోధన పరిధి:

నా పరిశోధనలో భాగంగా "అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం–అనుశీలన" అనే అంశం ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లాలోని చాలామంది కవులు ఉన్నారు. కానీ నా పరిశోధనలో భాగంగా అఫ్సర్, ప్రసేన్, సీతారాం ముగ్గురు కవుల కవిత్వాలను తీసుకోవడం జరిగింది. వారు రాసిన

కవిత్వాలలోని వస్తు వైవిధ్యాన్ని నిరూపిస్తూ పరిశోధనకు సంబధించిన ఆధార గ్రంథాలను సేకరించి, అధ్యయనం చేశాను.

## 4. పూర్వ పరిశోధనలు:

అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవుల మీద ఇప్పటి వరకు పరిశోధన జరగలేదు. అయితే కాకతీయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ పతంగి వెంకటేశ్వర్లు గారి పర్యవేక్షణలో "డాక్టర్ సీతారాం సాహిత్యం – పరిశీలన" అనే అంశంపై పగిడిపల్లి వెంకటేశ్వర్లు గారు సీతారాం సాహిత్యం మీద పిహెచ్.డి చేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నందిగామ నిర్మలాగారు "ఖమ్మం జిల్లా ఆధునిక కవిత్వం– ఒక పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేశారు.

నా పరిశోధన దృష్ట్యా అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవుల మీద ఎటువంటి పరిశోధన ఇప్పటి వరకు జరగలేదు.

## 5. ఆకరాలు:

ఈ పరిశోధనకు సంబంధించిన గ్రంథ సేకరణ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగలేదు. కవులు రాసిన సాహిత్య గ్రంథాలను ముగ్గురి కవుల నుండి సేకరించాను. కొన్ని పుస్తకాలు ఖమ్మం స్థానిక లైబ్రరీలో, మరికొన్ని పుస్తకాలు హైదరాబాదు విశ్వవిద్యాలయం ఇందిరాగాంధీ మెమోరియల్ లైబ్రరీ నుండి సేకరించాను.

## 6. పరిశోధన గ్రంథ రచన– ప్రధాన ఆధార గ్రంథాలు:

ఈ పరిశోధన గ్రంథాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించడం జరిగింది. ఇందులో మొదటి అధ్యాయం అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవుల జీవితం, సాహిత్యాన్ని పరిచయం చేయడం జరిగింది. రెండవ, మూడవ, నాలుగవ అధ్యాయంలో ఈ కవులు రాసిన కవిత్వాలను సాహిత్య దృష్టి కోణంలో

చెప్పడం జరిగింది. ఐదవ అధ్యాయంలో ఈ కవులు రాసిన కవిత్వాలలోని భాషా పరిశీలన చేశాను. ఈ పరిశోధన గ్రంథ రచనకు ఉపకరించిన ప్రధాన ఆధార గ్రంథాలను కొన్నిటిని క్రింద పేర్కొంటున్నాను.

1. అఫ్సర్, మహమ్మద్.1986. **రక్తస్పర్శ**. ఖమ్మం. రవళి ప్రచురణ
   ప్రసేన్, బెల్లంకొండ. 1986. **రక్తస్పర్శ**. ఖమ్మం. రవళి ప్రచురణ
   సీతారాం, రావులపాటి. 1986. **రక్తస్పర్శ**. ఖమ్మం. రవళి ప్రచురణ
2. అఫ్సర్, మహమ్మద్.1993. **ఆధునికత–అత్యాధునికత.** తెనాలి. పొయెట్రీ ఫోరం ప్రచురణ
3. అఫ్సర్, మహమ్మద్. 2009. **ఊరిచివర**. హైదరాబాద్. పాలపిట్ట బుక్ హౌస్
4. అఫ్సర్, మహమ్మద్. 2018. **ఇంటివైపు**. హైదరాబాద్. నవోదయ బుక్ హౌస్
5. అఫ్సర్, మహమ్మద్. 2019. **అఫ్సర్ కవిత్వం**. హైదరాబాద్. చిత్రలేఖ పబ్లికేషన్స్
6. ప్రసేన్, బెల్లంకొండ. 1991. **ఇంకావుంది**. ఖమ్మం. రవళి ప్రచురణ
7. ప్రసేన్, బెల్లంకొండ. 1995. **ఏదికాదు**. తెనాలి. లిటరరీ సర్కిల్ ప్రచురణ
10. ప్రసేన్, బెల్లంకొండ. 2020. **ప్రసేన్ సర్వస్వం.** హైదరాబాద్. అడుగుజాడలు పబ్లికేషన్స్
11. ప్రసేన్, బెల్లంకొండ. 2021. **ఎవరికి వర్తిస్తే వారికి.** ఖమ్మం. క్షమ ప్రచురణలు
12. సీతారాం, రావులపాటి. 2007. **ఆదేపుట** సాహిత్య వ్యాసాలు. ఖమ్మం. పాజిటివ్ పబ్లికేషన్స్
13. సీతారాం, రావులపాటి. 1995. **సన్నాఫ్ మాణిక్యం.** తెనాలి. లిటరరీ సర్కిల్ ప్రచురణ
14. సీతారాం, రావులపాటి. 1990. **ఇదిగో ఇక్కడిదాకే.** ఖమ్మం. రవళి ప్రచురణ
15. సీతారాం, రావులపాటి. 2008. **కుప్పం కవితలు.** ఖమ్మం. పాజిటివ్ పబ్లికేషన్స్

పైన పేర్కొన్న గ్రంథాలను పరిశోధనకు ప్రధానంగా గ్రహించాను. వీటితోపాటు అంతర్జాలంలోని పుస్తకాలను, వ్యాసాలను, పరిశోధన గ్రంథాలను వినియోగించుకున్నాను. వీటన్నిటి వివరాలను ఉపయుక్త గ్రంథ సూచిలో చేర్చాను.

## 7. పరిశోధన గ్రంథ రచనా పద్ధతి:

ఈ పరిశోధన గ్రంథాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించి, విశ్లేషించాను. అవి ఈ కింది విధంగా ఉన్నాయి.

**అధ్యాయం – 1:** అఫ్సర్, ప్రసేన్, సీతారాంల జీవితం–సాహిత్య ప్రస్థానం

**అధ్యాయం – 2:** అఫ్సర్ కవిత్వం– అస్తిత్వ దృక్పథం

**అధ్యాయం – 3:** ప్రసేన్ కవిత్వం– దళిత దృక్పథం

**అధ్యాయం – 4:** సీతారాం కవిత్వం– సామాజిక దృక్పథం

**అధ్యాయం – 5:** అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– భాషా పరిశీలన

పైన పేర్కొన్న అధ్యాయాలలో మొదటి నాలుగు అధ్యాయాలను సాహిత్య కోణంలోనూ, చివరి అధ్యాయాన్ని భాషాకోణంలోనూ అధ్యయనం చేశాను.

ఈ పరిశోధన గ్రంథంలో ఉపయుక్త గ్రంథాల వివరాలను కూర్చడంలో APA (American Psychological Association) వారి పద్ధతిని అనుసరించాను.

## 8. పరిశోధన లక్ష్యం:

"అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం –అనుశీలన" అనే పరిశోధన ద్వారా ఈ కవులు రాసిన కవిత్వంలో అస్తిత్వ దృక్పథాన్ని, దళిత దృక్పథాన్ని, సామాజిక దృక్పథాన్ని, ప్రాంతీయ దృక్పథాన్ని, స్త్రీల అస్తిత్వాన్ని, అలాగే భాషాంశాలను అధ్యయనం చేసి ఆ విశేషాలను వివరించడం ఈ పరిశోధన లక్ష్యం.

## 9. పరిశోధనవల్ల కలిగే ప్రయోజనాలు:

1. సాహితీ లోకంలో వివిధ ప్రాంతాల నుండి రచనలు వెలబడుతున్నాయి. అందులో భాగంగా ఖమ్మం జిల్లా నుండి సాహిత్యాన్ని వెలువరిస్తున్న కవులు అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వాన్ని అధ్యయనం చేయడం జరిగింది.

2. వీరి సృజనాత్మక రచనల వల్ల ఎన్నో విషయాలు బోధపడతాయి. వీరి రచనల వలన ప్రాంతీయ అస్తిత్వ విలువలు స్పష్టమవుతాయి.

3. సాహిత్యం పై మక్కువ తగ్గుతున్న ఈ రోజుల్లో వీరి రచనలు యువతరానికి, సాహిత్య ప్రియులకు మార్గదర్శకంగా నిలుస్తాయని అనడంలో సందేహం లేదు.

4. అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవిత్వంలో వీరు ప్రయోగించిన భాషలో అన్యదేశాలు, ధ్వనిపరిణామం, అర్ధ పరిణామం, ధ్వన్యనుకరణపదాలు, జంట పదాలు వంటివి ప్రయోగించిన తీరు మొదలైనవి పాఠకులకు ప్రత్యేక భాషాంశాలుగా ఆకర్షిస్తాయి.

5. ఈ కవులు సమాజ పోకడలను అర్థం చేసుకుంటూ వాస్తవికత దృక్పథంతో రచనలు వెలువరించారు. వీరి రచనలు నేటి లోకానికి ఉపయోగకరమైనదనీ, ఆదర్శనీయమైందని విశ్వసిస్తున్నాను.

6. వీరి రచనలు సామాజిక అంశాలైన అభ్యుదయవాదం, స్త్రీవాదం, దళితవాదం, విప్లవ వాదం మైనారిటీవాదం వంటివి మొదలైన సామాజిక అంశాలను తీసుకొని మధ్యతరగతి జీవితాలను కాలానుగుణంగా సమాజంలో వస్తున్న మార్పులను వీరి రచనల్లో చిత్రించడం జరిగింది. ప్రతి రచయిత లేదా కవికి ఉండాల్సిన దృక్పథం కూడా సమాజాన్ని విభిన్న కోణంలో విశ్లేషించటమే. కాబట్టి వీరి రచనలు సాహితీ లోకానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని భావిస్తున్నాను.

## 10. అనుబంధం:

ఈ పరిశోధన గ్రంథంలో అనుబంధం-1, అనుబంధం-2, అనుబంధం-3 చేర్చడం జరిగింది.

**అనుబంధం-1**

అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవుల ద్వారా తీసుకున్న ఇంటర్వ్యూలను పొందుపరిచాను.

**అనుబంధం–2**

పరిశోధన కాలంలో నేను వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని ఆయా అంశాలపై పత్రాలను సమర్పించాను.

**అనుబంధం–3**

అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవులతో ఇంటర్వ్యూ సమయంలో తీసుకున్న ఫోటోలను పొందుపరిచాను.

# విషయసూచిక


పుటలు

కృతజ్ఞతలు

0. ప్రవేశిక

1. పరిశోధనాంశ పరిచయం i

2. పరిశోధన ఆవశ్యకత ii

3. పరిశోధన పరిధి ii

4. పూర్వ పరిశోధనలు iii

5. ఆకరాలు iii

6. పరిశోధన గ్రంథ రచన– ప్రధాన ఆధార గ్రంథాలు iii

7. పరిశోధన గ్రంథ రచనా పద్ధతి v

8. పరిశోధన లక్ష్యం v

9. పరిశోధనవల్ల కలిగే ప్రయోజనాలు vi

10. అనుబంధం vi

మొదటి అధ్యాయం

అఫ్సర్, ప్రసేన్, సీతారాంల జీవితం –సాహిత్య పరిచయం [01–12]

1. అఫ్సర్ జీవితం –సాహిత్య ప్రస్థానం

1.0. పరిచయం 01

1.1. బాల్యం 01

1.2. విద్యాభ్యాసం 01

1.3. ఉద్యోగం 02

1.4. సాహితీ ప్రస్థానం 02

1.5. రచనలు 03

1.6. కవి చూసిన గ్రామం (చింతకాని) 04

1.7. చింతకాని టూ అమెరికా దాకా 04

1.8. పత్రిక సంపాదకుడిగా 05

1.9. పురస్కారాలు 05

1.10. ఇతర వివరాలు 05

1.2. ప్రసేన్ జీవితం– సాహిత్య ప్రస్థానం 06

1.2.0. పరిచయం 06

1.2.1. బాల్యం 06

1.2.2. విద్యాభ్యాసం 06

1.2.3. సాహితీ ప్రస్థానం 06

1.2.4. ఉద్యోగం 06

1.2.5. రచనలు 07

1.2.6. అవార్డులు 07

1.2.7. విమర్శకుడిగా 08

1.2.8. ప్రశంసలు 08

1.3. సీతారాం జీవితం – సాహిత్య ప్రస్థానం 09

1.3.0. పరిచయం 09

1.3. 1. బాల్యం 09

1.3.2. విద్యాభ్యాసం 09

1.3.3. ఉద్యోగం 09

1.3.4. సాహితీ ప్రస్థానం 10

1.3.5. రచనలు 10

1.3.6. అవార్డులు 11

1.3.7. సామాజికుడిగా 11

1.3.8. ఉపాధ్యాయుడిగా 12

రెండవ అధ్యాయం

అఫ్సర్ కవిత్వం –అస్తిత్వ దృక్పథం [13–106]

2.0. పరిచయం 13

2.1.అస్తిత్వవాదం–ఆవిర్భావం 13

2.2. అస్తిత్వపదం –వివరణ 15

2.3. అఫ్సర్ కవిత్వం– అస్తిత్వ దృక్పథం 17

2.3.1. సామాజిక అస్తిత్వం 18

2.3.1.1 వర్ణ వ్యవస్థ 19

2.3.1.2. మధ్య తరగతి జీవన చిత్రణ 21

2.3.1.3. హేతువాద దృక్పథం 22

2.3.1.4. మానవతా దృక్పథం 24

2.3.1.5. బహుజన దృక్పథం 28

2.3.1.6. దళిత దృక్పథం 31

2.3.1.7. నిరుద్యోగ సమస్య 38

2.3.1.8. వలస జీవనం 40

2.3.2. రాజకీయ అస్తిత్వం: 43

2.3.2.1. రాజ్య వ్యవస్థ 44

2.3.2.2. ప్రభుత్వ విధానాలు 45

2.3.2.3. జాతీయభావం 48

2.3.2.4 మత దృక్పథం 50

2.3.2.5. ఎన్నికలు– వాగ్దానాలు 52

2.3.2.6. అవినీతి 54

2.3.2.7. ఉగ్రవాదం 54

2.3.2.8. యుద్ధం 56

2.3.3. ప్రాంతీయ అస్తిత్వం: 57

2.3.3.1. గ్రామీణ జీవన చిత్రణ 58

2.3.3.2. రైతు జీవన చిత్రణ 61

2.3.3.3. వృత్తి జీవనం 62

2.3.3.4. బానిస వ్యవస్థ 63

2.3.3.5. నగర జీవన చిత్రణ 64

2.3.3.6. దోపిడి వ్యవస్థ 66

2.3.3.7. ఉద్యమ చైతన్యం 70

2.3.3.8. అణిచివేత 72

2.3.4. మైనారిటీ అస్తిత్వం: 73

2.3.4.1. మతోన్మాదం 74

2.3.4.2. మైనారిటీల వివక్షత 76

2.3.4.3. అభద్రతాభావం 80

2.3.4.4. పేదరికం 81

2.3.4.5. అనుమానాలు 82

2.3.4.6. మైనారిటీ స్త్రీ వేదన 83

2.3.4.7. పౌరసత్వం 84

2.3.4.8. దేశభక్తి 86

2.3.4.9. బాల కార్మికుల శ్రమ 87

2.3.5. స్త్రీ అస్తిత్వ చిత్రణ : 88

2.3.5.1. స్త్రీలపై పురుషాధిక్యత 88

2.3.5.2. భ్రూణ హత్యలు 89

2.3.5.3. మాతృవేదన 91

2.3.5.4. స్త్రీ స్వేచ్ఛ 93

2.3.6. అఫ్సర్ కవిత్వం– ఇతరంశాలు : 94

2.3.6.1. మానవ సంబంధాలు 94

2.3.6.2. ఒంటరితనం 95

2.3.6.3. మరణం 97

2.3.6.4. స్మృతి కవితలు 98

2.3.6.5. ప్రపంచీకరణ 101

2.3.6.6. పిల్లల ప్రపంచం 103

2.3.6.7. స్వాతంత్ర్యం 104

ముగింపు 106

# మూడవ అధ్యాయం

## ప్రసేన్ కవిత్వం– దళిత దృక్పథం (107–180)


3.0. పరిచయం 107

3.1. దళిత పదం – అర్థం 107

3.2. దళిత దృక్పథం –నిర్వచనం 108

3.3. ప్రసేన్ కవిత్వం– దళిత దృక్పథం 110

3.3.1. కుల వ్యవస్థ 111

3.3.2. సాంస్కృతిక కుట్రలు 114

3.3.3. అంటరానితనం 115

3.3.4. దళిత స్త్రీ జీవన చిత్రణ 116

3.3.5. బానిసవ్యవస్థ 117

3.3.6. దళితులపై దాడులు 118

3.3.7. వివక్షత 119

3.3.8. ప్రభుత్వాల వ్యతిరేకత 121

3.3.9. దళితులపై భాష ప్రభావం 123

3.3.10. దళితుల అస్తిత్వ గొంతుక 125

3.4. ప్రసేన్ కవిత్వం– సామాజిక స్పృహ 125

3.4.1. మత దృక్పథం 126

3.4.2. హేతువాద దృక్పథం 129

3.4.3. రాజకీయ దృక్పథం 132

3.4.4. వామపక్ష భావజాలం 145

3.4.5. ప్రపంచీకరణ 148

3.4.6. మధ్య తరగతి జీవన చిత్రణ 150

3.4.7. వ్యంగ్యానుకరణ 151

3.4.8. మానవత్వం 153

3.4.9. సాంకేతికత 157

3.4.10. యుద్ధాలు 160

3.4.11. కరోనా ప్రభావం 161

3.4.12. ప్రతీకాత్మకం 163

3.5. ప్రసేన్ కవిత్వం– స్త్రీ దృక్పథం 165

3.5.1.మధ్యతరగతి స్త్రీ జీవన చిత్రణ 166

3.5.2. మాతృత్వం 168

3.5.3. స్త్రీలపై అశ్లీల పద ప్రయోగం 169

3.5.4 అంటరానితనం 170

3.5.5. లైంగిక దాడి 174

3.5.6. వేశ్య జీవన చిత్రణ 176

3.5.7. స్త్రీ మానసిక వేదన 178

ముగింపు 180


## నాల్గవ అధ్యాయం

## సీతారాం కవిత్వం – సామాజిక దృక్పథం (181 –245)


4.0. పరిచయం 181

4.1. సీతారాం కవిత్వం – సామాజిక దృక్పథం 183

4.1.1. మానవతా దృక్పథం 183

4.1.2. హేతువాద దృక్పథం 187

4.1.3. మత దృక్పథం 188

4.1.4. అనుభూతి దృక్పథం 191

4.1.5. రాజకీయ దృక్పథం 194

4.1.6. స్త్రీ దృక్పథం 195

4.1.7. దళిత దృక్పథం 199

4.1.8. ప్రాంతీయ దృక్పథం 200

4.19. గ్రామీణ జీవన చిత్రణ 208

4.1.10. మధ్య తరగతి జీవన చిత్రణ 210

4.1.11. వృత్తి జీవనం 213

4.1.12. శ్రామిక జీవనం 214

4.1.13. వామపక్ష భావజాలం 216

4.1.14. ప్రపంచీకరణ 220

4.2. సీతారాం కవిత్వం – ఇతరంశాలు 221

4.2.1. మానవ జీవితం 221

4.2.2. ప్రణయతత్వం 225

4.2.3. దాంపత్య బంధం 226

4.2.4. మాతృత్వం 228

4.2.5. వృద్ధాప్యం 229

4.2.6. మృత్యువు 231

4.2.7. దుఃఖం 235

4.2.8. పేదరికం 239

4.2.9. వివక్షత 240

4.2.10. రాజ్యవ్యవస్థ 241

4.2.11. అధికార దౌర్జన్యం 242

4.2.12. పర్యావరణం 243

4.2.13. ప్రతీక 244

ముగింపు 245

## ఐదవ అధ్యాయం

## అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– భాషా పరిశీలన (246–277)

5.0. భాష – నిర్వచనం 246

5.1. అన్యదేశాలు 246

5.2. ధ్వని పరిణామం 259

5.2.1. వర్ణ సమీకరణం 260

5.2 1.1. పర వర్ణ సమీకరణం 260

5. 2.1.2. పూర్వ వర్ణ సమీకరణం 260

5.2.2. వర్ణ వ్యత్యయం 261

5.2.3. స్వర లోపం 261

5.2.4. స్వరభక్తి 261

5.2.5. వర్ణాగమం 261

5.2.6. లోప దీర్ఘత 262

5.3. అర్ధ పరిణామం 262

5.3.1. అర్థ వ్యాకోచం 263

5.3.2. అర్థ సంకోచం 263

5.3.3. అర్థ గౌరవం 263

5.3.4. అర్థాపకర్ష 264

5.3.5. లక్ష్యార్థ సిద్ధి 264

5.3.6. అలంకార ప్రయోగం 264

5.3.7. సభ్యోక్తి 265

5.3.8. మృదూక్తి 265

5.3.9. వస్తు పరిణామం 265

5.4. ధ్వన్యనుకరణ పదాలు 266

5.5. జంట పదాలు 270

5.6. సంధులు 272

5.6.1. సంస్కృత సంధులు 272

5.6.1.1. సవర్ణ దీర్ఘ సంధి 272

5.6.1.2. గుణ సంధి 273

5.6.1.3. వృద్ధి సంధి 273

5.6.1.4. యణాదేశ సంధి 273

5.6.2. తెలుగు సంధులు 273

5.6.2.1. ఉత్త్వ సంధి 273

5.6.2.2. ఇత్త్వ సంధి 273

5.6.2.3. అత్త్వ సంధి 273

5.6.2.4. త్రిక సంధి 274

5.6.2.5. గసడదవాదేశ సంధి 274

5.6.2.6. ద్విరుక్తటకార సంధి 274

5.6.2.7. ఆమ్రేడిత సంధి 274

5.6.2.8. టుగాగమ సంధి 274

5.7. సమాసాలు 274

5.7.1. అవ్యయీభావ సమాసం 274

5.7.2. తత్పురుష సమాసం 275

5.7.2.1. ప్రథమ తత్పురుష 275

5.7.2.2. ద్వితీయ తత్పురుష 275

5.7.2.3. చతుర్థీ తత్పురుష 275

5.7.2.4. షష్టిపూర్తి తత్పురుష 275

5.7.2.5. సప్తమీ తత్పురుష 275

5.8. అలంకారములు 276

5.8.1.శబ్దాలంకారములు 276

5.8.1.1. వృత్యను ప్రాసము 276

5.8.1.2. లాటాను ప్రాసము 277

5.8.1.3. అంత్యాను ప్రాసము 277

ఉపసంహారం 278

ఉపయుక్త గ్రంథాలు 280

అనుబంధం (286–314)

# మొదటి అధ్యాయం

# అఫ్సర్, ప్రసేన్, సీతారాంల జీవితం–సాహిత్య ప్రస్థానం

## 1.అఫ్సర్ జీవితం –సాహిత్య ప్రస్థానం:

## 1.0. పరిచయం:

ఖమ్మంజిల్లాకు ఎంతో సాహిత్య వైభవం ఉంది. ప్రఖ్యాత కవులైన దాశరథి కృష్ణమాచార్యులు, పుల్లాబొట్లవెంకటేశ్వర్లు, కొల్లిపాక మధుసూదన్, దిలావర్, కవిరాజమూర్తి వంటి అనేక మంది కవులతో విలిసిల్లిన సాహిత్య చరిత్ర వుంది. ఆ కోవలోకే అఫ్సర్ తండ్రి కౌముది గారు కూడా వస్తారు . తర్వాత అఫ్సర్ కూడా తండ్రి ప్రభావం చేత కవిగా ప్రసిద్ధి చెందారు. అఫ్సర్ కవిగా, రచయితగా, విమర్శకుడిగా, సమీక్షకుడిగా, వ్యాసకర్తగా, ఉపాధ్యాయుడిగా తెలుగు సాహితీక్షేత్రంలో తన సాహిత్య ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. వర్తమాన కవిగా నిరంతరం తన కవితలతోను, రచనలతోను సాహిత్య కృషి చేస్తున్నారు.

## 1.1. బాల్యం :

కవి అఫ్సర్ 1964, ఏప్రిల్11 న మునవర్ బేగం, షంషుద్దీన్ దంపతులకు ఖమ్మం జిల్లా చింతకాని గ్రామంలో జన్మించారు. తండ్రి షంషుద్దీన్ ఖమ్మంజిల్లా శాఖకు చెందిన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు. 'కౌముది' అనే కలం పేరుతో ప్రసిద్ధుడైన రచయిత. 'కళంకిని, విజయ' అనే రెండు నవలలు రాశారు. రంగభూమి అనే రచనను సుంకర, వాసిరెడ్డితో కలిసి అనువదించారు. మార్క్సిస్టు భావజాలం ఉన్న రచయిత కౌముది. తండ్రి ప్రభావం అఫ్సర్ మీద చాలా ఉంది.

## 1.2. విద్యాభ్యాసం:

బాల్యం నుండి సాహిత్య వాతావరణంలో పెరగటం వల్ల ఇతనికి కవిత్వం పట్ల అభిరుచి ఏర్పడింది. 1985లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బి.ఏ. గోల్డ్ మెడల్‌తో ఉత్తీర్ణుడయ్యారు. తులనాత్మక సాహిత్యంలో 1988లో ఎం.ఏ చేశారు.

"ఆధునిక కవిత్వం తెలంగాణ నేపథ్యం" అనే విషయంపై 1992లో పిహెచ్.డి చేశారు. అమెరికాలోని విస్కాన్సిన్ యూనివర్శిటీ నుండి 2010లో Following the Saint: Devotion and Public Religious Performances in South India అనే అంశంపై పరిశోధించి డాక్టరేట్ సంపాదించారు. 2002 నుండి అమెరికాలో విస్కాన్సిన్ యూనివర్సిటీ, టెక్సాస్ యూనివర్సిటీలలో దక్షిణాసియా సాహిత్యం, సంస్కృతుల సీనియర్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

## 1.3. ఉద్యోగం:

డిగ్రీ చదువుకొనే రోజుల్లో కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించనప్పుడు ఆంధ్రజ్యోతి పత్రికలో ఉద్యోగంలో చేరారు. అక్కడి నుండి అనేక చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ జీవితాన్ని ప్రారంభించి నేడు ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, ఫిలడెల్ఫియాలలో అధ్యాపకుడిగా బోధిస్తున్నారు.

## 1.4. సాహితీ ప్రస్థానం:

కవి అఫ్సర్ చింతకానిలో ఉన్నపుడు ఆనాడు ప్రసిద్ధ కవులు, రచయితలు పెద్దిబొట్ల సుబ్బరామయ్య, దాశరథి కృష్ణమాచార్యులు మొదలైన వాళ్లు వచ్చినపుడు, దాశరథిగారు అఫ్సర్ కవిని చూసి 'కౌముది గారింట్లో ఉంటున్నందుకు నువ్వు రెండు వాక్యాలయినా రాయాలిరా' అనడంతో సాహిత్యంపై ఆసక్తిని చూపారు. నిత్యం ఇంట్లో సాహిత్య వాతావరణం అఫ్సర్ ను కవిగా మార్చడానికి కారణం అయ్యాయి.

చింతకాని నుండి ఖమ్మం వచ్చాక కాన్వెంట్‌లో అఫ్సర్ కవిని చేర్చడంతో పెద్దగా ఇంగ్లీషు వచ్చేది కాదు. ఇంగ్లీషు రాదని, పల్లెటూరోడని తక్కువగా చూసేవారు. ఆ బాధ అఫ్సర్ ని కవిత్వంలోకి ప్రవేశించేలా చేసింది. అప్పుడు కవిత్వం రాయడం జరిగింది. ఆ కసితో ఇంగ్లీషు చదవడం మొదలు పెట్టారు. షెల్లి, కీట్స్, బైరన్, డికెన్స్, వర్జీనియా ఉల్ఫ్ మొదలైన వారి సాహిత్యాన్ని ఖమ్మం లైబ్రరీలో చదవడం ప్రారంభించారు. అఫ్సర్ గారి మొదటి కవిత ఇంగ్లీషులోనే రాశారు. అది ఆనాటి పత్రికైనా 'ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియాలో' అచ్చయింది. తండ్రి కౌముదిగారి ప్రభావం తనపై ఎక్కువగానే ఉండేది. అఫ్సర్ తండ్రి కౌముదికి హిందీ, ఉర్దూ, అరబ్బీ, సంస్కృతం, ఆంగ్ల భాషా సాహిత్యాలతో పరిచయం ఎక్కువ. అది అఫ్సర్ గారికి పరిచయమైంది. తన తండ్రి అరసంలో ఉండేవారు. ఏదో ఒక సాహిత్య

కార్యక్రమం ఇంట్లో జరుగుతుండేది. కాళ్ల సత్యనారాయణ బొమ్మవేసి, అఫ్సర్ గారిని కవిత్వం రాయమని చెప్పేవారట. తన డైరీలో రాసుకున్న కవితలు చదివి కవి సీతారాం ఎంపిక చేయడంతో ఆ కవితలను 'రక్తస్పర్శ' సంపుటిలో వేయడం జరిగింది. 1986లో 'రక్తస్పర్శ' కవితా సంపుటి వచ్చింది. అలా అఫ్సర్ గారి సాహితీ ప్రయాణం ఆరంభమైంది.

తెలుగు సాహిత్యంలో అఫ్సర్ కవిని ప్రముఖ కవి 'శివారెడ్డి' గారు 'నిరంతర కవి', 'తనంతకవిగా' ప్రకటించారు. అటువంటి ప్రసంశలు పొందారంటే అఫ్సర్ లో సాహిత్య కృషి ఎంత దాగివుందో తెలుస్తుంది. తన నలభై ఏళ్ల సాహిత్య ప్రస్థానంలో ఒక్కొక దశ ఒక్కొక అద్భుతం. అఫ్సర్ సాహిత్య ప్రస్థానం 'చింతకాని నుంచి అమెరికా' దాకా విస్తరించిదంటే కవి ఆలోచన, కష్టం ఎంత ఉందో తెలుస్తుంది. నదీ ప్రవాహం విస్తరించినట్టుగా అఫ్సర్ కవిత్వం కూడా ఖమ్మంలో మొదలై ఇవాళ ప్రపంచ స్థాయి వేదికల్లో గుర్తింపు రావడం అనేది కవి కృషికి నిదర్శనం. అందుకే శివారెడ్డిగారు అఫ్సర్ గారి ప్రతిభను 'తనంతకవి'గా కొనియాడరనే విషయం తెలుస్తుంది.

## 1.5. రచనలు:

అఫ్సర్ తెలుగు సాహిత్యంలో తన వంతు కృషి చేస్తున్నారు. తన రచనల ద్వారా సమాజంలో జరుగుతున్న, జరిగిన సంఘటనల పట్ల స్పందించడం జరుగుతుంది. అఫ్సర్ రచనలో ప్రధానంగా అణిచివేతకు గురిఅవుతున్నా ముస్లింల పట్ల, బహుజనుల పట్ల, అన్యాయం జరిగిన చోట కవిగా ఉద్యమించారు. తన కలంతో సమాజంలో జరుగుతున్న సమస్యల పట్ల వ్యతిరేకిస్తూ, ఆయా సమస్యల పరిష్కార మార్గానికి దారి చూపించారు. అఫ్సర్ కవిత్వ రచనలతో పాటు, కథలు, వ్యాసాలు, సమీక్షలు చేస్తుంటారు. అఫ్సర్ రాసిన రచనలను కింద వివరిస్తాను.

1. రక్తస్పర్శ (1986) : (అఫ్సర్, ప్రసేన్, సీతారాం)
2. ఇవాళ (1991)
3. ఆధునికత – అత్యాధునికత (1992)
4. వలస (2002)
5. కథ – స్థానికత (2008)

6. ఊరి చివర (2009)

7. The Festival of Pirs (2013) (ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ప్రచురణ)

8. సాహిల్ వస్తాడు (కథాసంపుటి) (2019)

9. ఇంటివైపు(2019)

10. అఫ్సర్ కవిత్వం (అప్పటి నుంచి ఇప్పటి దాకా )(2020)

## 1.6. కవి చూసిన గ్రామం (చింతకాని):

అఫ్సర్ బాల్యంలో చింతకాని అనే గ్రామంలో ఉండేవారు. చింతకాని గ్రామం తన జీవితగమ్యానికి పునాదిగా చెప్పవచ్చు. చింతకాని వూరు లేకపోతే తన జీవితం వేరే రకంగా వుండేదని 'ఆనందచారి'గారి ఇంటర్వ్యూలో అఫ్సర్ ప్రస్తావించారు. చింతకాని, పరిసర గ్రామాల్లో కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావం కనిపించేది. అదో చైతన్య పూరిత వాతావరణం. అక్కడ కిలారు గోవిందరావుగారి ఇంట్లో అఫ్సర్ కుటుంబ సభ్యులు అద్దెకు వుండేవారు. ఆయన భూస్వామీ. కానీ సాహిత్యమన్నా, ఉపాధ్యాయులన్నా ప్రేమతో చూసేవారు. పీర్ల చావిడి పక్కనే ఇల్లు ఉండేది. వాళ్ళ కల్లంలో, చింతకాని పొలాల్లో కవి బాల్యం గడిచింది. ఆనాడు ప్రసిద్ధ కవులు, రచయితలు చింతకానికి రావడం తన జీవిత ప్రయాణానికి కారణమైంది. అందుకే కవి రాసిన కవిత్వంలో 'ఇంటివైపు' బాట పడుతారు. 'రేగిపళ్ళ వాసన'లో దురుతారు! ప్రపంచ స్థాయిలో జీవించినా కవి ఆలోచన ఇంటివైపే అడుగులు వేస్తుంటాయి. తన అస్తిత్వ అనవాళ్ళవైపు నడుస్తుంటారు కవి అఫ్సర్.

## 1.7. చింతకాని టూ అమెరికా దాకా:

ఖమ్మంజిల్లాలో మారుమూల గ్రామం చింతకాని నుండి అమెరికా దాకా అఫ్సర్ సాహితీ ప్రస్థానం కొనసాగింది. ఒక వైపు ఉద్యమ ప్రభావం, మరొక వైపు సాహిత్య వాతావరణం. ఆనాటి సమాజ పరిస్థితులు అఫ్సర్ ను కవిని చేశాయి. తండ్రి కౌముది గారి ప్రభావం తనను సాహిత్యం వైపు మళ్ళించడం జరిగింది. చింతకానిలో తన ప్రయాణం మొదలై నేడు ప్రపంచ స్థాయిలో అఫ్సర్ సాహిత్య ప్రస్థానం విరాజిల్లుతుంది. చింతకానిలో ప్రారంభమై ఖమ్మంలో ప్రాణం పోసుకొని అమెరికా దాకా చేరుకొని ప్రపంచ స్థాయిలో కవిగా అఫ్సర్ స్థానం సంపాదించారు.

## 1.8. పత్రిక సంపాదకుడిగా:

అఫ్సర్ సాహిత్యం మీద అభిలాషతో స్వయంగా 'సారంగ' అనే తెలుగు సాహిత్య వెబ్ మ్యాగజైన్ ను నిర్వహిస్తున్నారు. సాహిత్యకారులను ప్రోత్సహించే దిశకు చేరుకున్నారు. యువతరం "సారంగ"లో ఎక్కువ సంఖ్యలో కనిపించడం సాహిత్య భవిష్యత్తు పట్ల కొత్త ఆశలు పుట్టిస్తోంది. "సారంగ" చదువరులలో కూడా వాళ్ళ సంఖ్యే పైచేయిగా వుందని పాఠక లోకపు ప్రతిస్పందనల్ని బట్టి తెలుస్తుంది.

## 1.9. పురస్కారాలు:

అఫ్సర్ తెలుగు సాహిత్యంలో చేస్తున్న కృషికి కొన్ని అవార్డులు లభించాయి. వాటిలో ముఖ్యమైనవి

1. 1992 ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు
2. 1992 ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు
3. 1999 అలిశెట్టి ప్రభాకర్ అవార్డు
4. 2002 తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ విమర్శకుడు పురస్కారం
5. 2002 మద్రాస్ తెలుగు అకాడమీ వారి ఉగాది పురస్కారం
6. 2003 సాహితీ గౌతమి అవార్డు
7. 2007 భారత ప్రభుత్వంచే సరస్వతీ భాషాసమ్మాన్ అవార్డు
8. 2002 భారతప్రభుత్వ సాంస్కృతిక మానవ వనరుల మంత్రిత్వశాఖచే ఫెలోషిప్
9. 2006 అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్ వారిచే సీనియర్ ఫెలోషిప్
10. 2O16 తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం

## 1.10. ఇతర వివరాలు:

అమెరికాలోని ఆస్టిన్‌లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో దక్షిణ ఆసియా సాహితీ సంస్కృతుల గురించి పాఠాలు చెప్పారు. అంతర్జాల సాహిత్య వార పత్రిక సారంగ సంపాదక మండలిలో ఒకరు. అఫ్సర్ 'సారంగ' పత్రిక సొంత బ్లాగును నిర్వహిస్తున్నారు.

## 1.2. ప్రసేన్ జీవితం – సాహిత్యం :

### 1.2.0. పరిచయం :

ప్రసేన్ 'రక్తస్పర్శ' కవుల్లో ఒకడిగా తెలుగు సాహిత్య చరిత్రలో ప్రముఖస్థానం సంపాదించారు. కవిగా, విమర్శకుడిగా, సామాజిక, రాజకీయ విశ్లేషకుడిగా, ఉపన్యాసకుడిగా, పాత్రికేయుడిగా వర్తమాన సాహిత్యంలో తనదైన ముద్ర వేసుకున్నారు.

### 1.2.1. బాల్యం – విద్యాభ్యాసం:

ప్రసేన్ ఖమ్మంజిల్లాలో జన్మించారు. చిన్నప్పటి నుంచి కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఒడిదుడుకులను ఎదురుకుంటూ జీవితాన్ని ప్రారభించారు. ప్రసేన్ నాల్గవ తరగతి చదవలేదు. ఆరు సంవత్సరాల వయస్సులో ఒకేసారి నాల్గవ తరగతిలో చేరారు. ఖమ్మంలో ఐదవ తరగతి నుండి అతని విద్యార్థి జీవితం ప్రారంభమైనది. ఆరు, ఏడవ తరగతులు వెంకటాపురంలో, పదవ తరగతి కొత్తగూడెం రామచంద్ర హైస్కూల్ లో, ఇంటర్మీడియట్ ఖమ్మం సిద్దారెడ్డి కళాశాలలో, డిగ్రీ ఖమ్మం ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశారు.

### 1.2.2. సాహితీ ప్రస్థానం:

తెలుగు సాహిత్యంలో ప్రసేన్ తనకంటూ కవిగా గుర్తింపు తెచ్చుకున్నారు. చిన్నప్పటి నుంచి ఇంట్లోనే సాహిత్య వాతావరణం ఉండటం వల్ల సాహిత్య పుస్తకాలపై ఆసక్తి చూపించేవారు. తల్లిదండ్రులు మంచి పాఠకులు కావడంతో ప్రసేన్ కూడా సాహిత్య పుస్తకాలని చదవడం జరిగింది. 'రామాయణ విషవృక్షం' లాంటి విమర్శనాత్మకమైన పుస్తకాలు ఉండటం, తరువాత పత్రికలు చదవడం వల్ల సాహిత్య రచనలపై ఆసక్తిని కనబరిచారు. ఈ విధంగా ప్రసేన్ సాహితీ ప్రస్థానం ప్రారంభించారు.

### 1.2.3. ఉద్యోగం:

కవి ప్రసేన్ జర్నలిస్ట్ గా 'ఉదయం' దినపత్రికలో మొదటి అడుగు వేశారు. కొంతకాలం తరవాత ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతిలోకి వెళ్ళడం జరిగింది. ఆంధ్రజ్యోతిలో కొంతకాలం చేశాక అక్కడి నుండి టీవీ ఫైవ్ (tv5) లో చేరారు. తర్వాత 15 ఏళ్ళుగా

ప్రముఖ టివి ఛానల్ టివి ఫైవ్ (tv5)లో స్పెషల్ కరస్పాండెంట్ గా సేవలు అందించారు. సీనియర్ జర్నలిస్ట్ గా బాధ్యతలు చేపట్టారు.

## 1.2.4. రచనలు:

ఆధునిక తెలుగు సాహిత్యంలో విలక్షణ కవి ప్రసేన్. తన రాతల ద్వారా సమాజంలో తన కళ్ళ ముందు జరుగుతున్న సామాజిక పరిణామాలపై నిర్భయంగా స్పందిస్తూ గత నాలుగు దశాబ్దాల సాహితీ ప్రయాణంలో అనేక అంశాలను కవిత్వం ద్వారా, వ్యాసాల ద్వారా వ్యక్తీకరించారు. వృత్తి పరమైన విలువలుకు కట్టుబడి నిజాన్ని నిర్భయంగా చాటి చెబుతూ తన కలానికి పదునుపెడుతూ అక్షరసేద్యం చేస్తున్నారు. ప్రసేన్ రచనలు:

1. రక్తస్పర్శ (1986–అఫ్సర్, ప్రసేన్, సీతారాం)
2. ఇంకావుంది(1991)
3. ఏదికాదు (1995)
4. ప్రసేన్ సర్వసం (2020)
5. ఎవరికి వర్తిస్తే వారికి (2021)
6. క్రితం తర్వాత
7. కవిత్వం
8. మనవరాలు (క్షమ కావ్యం)

## 1.2.5. అవార్డులు:

కవి ప్రసేన్ సాహిత్య కృషికిగాను కొన్ని సాహితీ సంస్థలు, కొన్ని సాహిత్య వేదికల్లోను పురస్కారాలు అందుకోవడం జరిగింది. వాటిలో కొన్ని

1.అరుణ్ సాగర్ అవార్డు

2. రొట్టమాకు రేవు అవార్డు

3. తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ సాహిత్యకారుడి అవార్డు

4. నెల నెల వెన్నెల అవార్డు

5. సాహితీ మాణిక్యం అవార్డు

6. అక్షరం వారి కన్నులు అవార్డు.

## 1.2.6. విమర్శకుడిగా:

సాహిత్యాన్ని అధ్యయనం చేయడానికి విమర్శ చాలా దోహదపడుతుంది. ప్రసేన్ రాసిన వ్యాసాలు చాలా ఉన్నాయి. వ్యాసకర్త కంటే విమర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు. వివిధ రచనల మీద సమీక్షలు, విమర్శలు, విశ్లేషణలు చేయడం జరిగింది. ఛాందసంపై చెంప పెట్టుమచ్చయని తస్లీమా నస్రీన్ 'లజ్జ' నవల గూర్చి, వ్యాకరణం లేని భావం రమణ జీవి కవిత్వం, త్రిపుర మో ఆటో ఎలిజీ, మరణానంతర జీవన క్షణాలు, వచన కవిత్వ రూప పరిణామం–హైకూ, ఒక తరం జీవన విధానం వంటి ఆలోచనీయమైన వ్యాసాలు ఉన్నాయి.

"సన్నాఫ్ మాణిక్యం, వెంటాడే కలాలు, డబ్బు పిట్ట, మాలకాకి వంటి రచనలకు రాసిన ముందుమాటలు నిర్మొహమాటంగా రాశానని ప్రసేన్ ప్రకటించుకొన్నాడు. బీసి కవితా సంకలనం 'వెంటాడే కలాలు'కు జూలూరి గౌరీశంకర్ లతో కలిసి రాసిన పీఠిక 'దళితాత్మ కవిత ఇది ఆత్మ కవిత, ఆత్మ రక్షణ కవిత' అని చెప్పారు. దళిత, స్త్రీవాద ఉద్యమాలతో ఎవరి స్వీయానుభవాలను వారే రాయాలన్న నిబంధన బలంగా ముందుకొచ్చింది. 'వెంటాడే కలాలు' ముందుమాటలో ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు ఒకానొక చారిత్రక సందర్భంలో మొదలైన తెలుగు కవిత్వ ఉద్యమం ఎక్కువ శక్తిని ఎవరు దళితులో తేల్చాల్సిన చర్చకే వృధా చేసుకుంది. బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా దేశీయ మార్క్సిజం ఎజెండాగా మొదలయిన దళిత కవిత ఉధృతంగా ఉన్న దశలో దళిత కవిత్వాన్ని ఎస్.సి.లు హైజాక్ చేశారు. దళిత కవిత్వమంటే ఎస్.సి. కవిత్వమనీ, బూతుల బుంగమయమనీ దళిత కవిత్వం పట్ల సానుకూల ధోరణితో ప్రవర్తించే వాళ్ళు సైతం భ్రమపడేలా చేశారు"**(సిక్కిట్ట పూర్తి–ప్రసేన్ రచనా వివేచన, 2021,పుట:337)**

## 1.2.7. ప్రముఖ కవులతో ప్రశంసలు:

ప్రసేన్ సర్వస్వంలో Being Prasen అని తన గురించి తాను చెప్పుకున్న మాటలు మొదలు తన కవితల అనువాదాల వరకు తన రాతలు, తన గురించి వచ్చిన రాతలు అన్నింటిని సంకలనం చేసిన పుస్తకం 'ప్రసేన్ సర్వస్వం' ప్రారంభంలోనే తన గురించి ఇద్దరు ప్రముఖులు వెలిబుచ్చిన పరస్పర విరుద్ధ అభిప్రాయాలను వివరించారు.

"కవిత్వ రూపం పరంగా తన సమకాలీన కవుల కంటే వందేళ్ళు ముందున్నాడు ప్రసేన్" – మో

"కొన్ని కవితలు కేవలం రూపం కోసమే రాసినట్టుంటాడు రూపపరంగా అనవసర ప్రయోగాలు చేస్తాడు" – జి. లక్ష్మీ నరసయ్య (**ప్రసేన్ సర్వస్వం, ప్రసేన్, 2020, పుట:07**)

## 1.3. సీతారాం జీవితం– సాహిత్యం:

### 1.3.0. పరిచయం:

సీతారాం నిత్యం తన కవిత్వాన్ని మృత్యువుతో అవహనం చేస్తూ, జీవితాన్ని గురించి పరామర్శిస్తూ, మృత్యువు నేపథ్యంలోంచే రాజ్యాన్ని, సామాజిక, రాజకీయ అంశాలను నిర్భయంగా ప్రకటిస్తున్న కవి సీతారాం. 'రక్తస్పర్శ' కవితా సంపుటితో తెలుగు సాహిత్యంలో ఖమ్మంజిల్లా నుంచి అడుగుపెట్టిన కవి సీతారాం. తన సహాకవులైన అఫ్సర్, ప్రసేన్ లతో కలిసి సాహిత్యరంగంలో తనదైన దృష్టికోణంలోంచి సామాజిక వ్యవస్థలో జరుగుతున్న విషయాలపట్ల నిరంతరం స్పందిస్తూ, నిత్య నూతన ఆలోచలతో తన కవిత్వాల ద్వారా బహిర్గతం చేశారు.

### 1.3.1. బాల్యం:

కవి సీతారాం 1964లో ఖమ్మంజిల్లా అరెంపుల గ్రామానికి చెందిన నారాయణ, మాణిక్యం దంపతులకు జన్మించారు .

### 1.3.2. విద్యాభ్యాసం:

సీతారాం పదోతరగతి, డిగ్రీ ఖమ్మంలో పూర్తి చేశారు. ఎం.ఏ కాకతీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య గారి పర్యవేక్షణలో '**ఆధునిక కవితా ధోరణులు**' అనే అంశం మీద పరిశోధన చేసి 1992లో డాక్టరేటు పట్టాను పొందారు.

### 1.3.3. ఉద్యోగం:

కాకతీయ విశ్వవిద్యాలయంలో అలాగే కుప్పంలో కొంత కాలం పనిచేశాక, మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపక వృత్తిని చేపట్టారు. ప్రస్తుతం

ఖమ్మం జిల్లాలో 'ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్' డిగ్రీ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.

## 1.3.4. సాహితీ ప్రస్థానం:

సీతారాం చదివిన మొదటి పుస్తకం చలం 'మ్యూజింగ్స్'. ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో జాయిన్ అయిన తర్వాత అక్కడ ఉన్నటువంటి వాతావరణం వల్ల ఉపన్యాసాల్లో పాల్గొనడం, కవితా రచనలో పాల్గొనడం, లైబ్రరీకి రెగ్యులర్ వెళ్ళడం, తెలుగు లెక్చరర్స్ ముఖ్యంగా ఆనాటికి అన్ని శాస్త్రాలు చదువుకున్నటువంటి లెక్చరర్లు బోధించడం, వారికి సాహిత్య అభిరుచి ఉండడం, అక్కడ ఉన్నటువంటి విద్యార్థి సంఘాల వాతావరణం వల్ల కొంచెం ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు జరగడం వల్ల కూడా కొంత సాహిత్యం పట్ల అభిరుచి ఏర్పడింది.

ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల లైబ్రరీ కాకుండా ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వెళ్ళడం వల్ల సాహిత్యంపై ఆసక్తి చూపడం జరిగింది. అప్పుడు సాహిత్యం అని కూడా వారికి తెలియదు. ఆనాటి పాపులర్ నవలలు యండమూరి వీరేంద్రనాథ్ నవలలు, ఆ తర్వాత మల్లాది వెంకట కృష్ణమూర్తి నవలలు చదవడం వల్ల సీతారాం  సాహిత్య ప్రస్థానం మొదలైంది.

## 1.3.5. రచనలు:

సాహిత్యంలో భాగంగా సీతారాం తన రచనలను వెలువరించారు. అవి

1. రక్తస్పర్శ(1986–అఫ్సర్, ప్రసేన్, సీతారాం)
2. ఇదిగో ఇక్కడిదాకే(1990)
3. S/O మాణిక్యం(1995)
4. కుప్పం కవితలు(2008)
5. అదేపుట (2010)
6. కారేపల్లి కబుర్లు (2011)
7. ఆ ముగ్గురు సరే మనమాటేమి(2009)

## 1.3.6. అవార్డులు:

సీతారాం సాహిత్య కృషికిగాను ప్రజాకవి కాళోజి 103వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు – 2017 పురస్కారం లభించింది.

## 1.3.7. సామాజికుడిగా:

సీతారాం కవి ఆర్ట్స్ కళాశాలలో పని చేస్తున్నప్పుడే ఆనాడు రాష్ట్రమంతటా జన్మభూమి కార్యక్రమాలు చేస్తుండేవారు. వారి కళాశాల తరుపున సీతారాం అధ్వర్యంలో రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామాలకు వెళ్ళి మూడు రోజుల పాటు ఉదయం నుంచి రాత్రి దాకా గ్రామ వీధులన్ని ఊడ్చి, మురికి కాల్వలు శుభ్రం చేయడం వంటి పనులు చేసి గ్రామసేవలో భాగంగా జన్మభూమి కార్యక్రమాన్ని  విజయవంతం చేయడం జరిగింది. ఆ గ్రామ సర్పంచ్ సహకారంతో ఒక గదిని తీసుకొని దాదాపుగా మూడు వేల రూపాయల పుస్తకాలను కొని ఆ గ్రంథాలయనికి డొనేట్ చేశారు. అలాగే కొండాపూర్, ఊకల్లు గ్రామంలో కూడా జన్మభూమి కార్యక్రమం కొనసాగింది. ఏళ్ల తరబడి పరిష్కారం కానీ సమస్యను ఊకల్లు గ్రామస్థులు వారి ద్వారా పరిష్కారం చేసుకున్నారు. కవి సీతారాం ఎక్కడికి వెళ్ళిన, ఏ పని చేసిన తనకుంటూ ప్రత్యేకతను సాధించారు.

పర్యవరణం పట్ల నిర్లక్ష్యం ప్రమాదకర స్థాయికి చేరిన సమాజానికి హెచ్చరికగా 'MY PLANT-MY PLANET' అనే నినాదంతో మొదలు పెట్టారు. రోజు ఒక్కో విద్యార్థికి ఒక్కో మొక్కనిచ్చి నాటించి పెంచేలా చేశారు.  NSS లాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలంలో దాదాపు 14 గ్రామాలను దత్తత తీసుకొని హెచ్.ఐ.వి నిర్మూలన కోసం ప్రచారంలోకి దిగారు. అటు రాష్ట్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతో పాటు, ఇటూ సామాజిక సేవలను కలుపుకొని ఆ గ్రామాలు మహమ్మారి వ్యాధికి పడకుండా రేయింబవళ్ళు తిరిగారు. ఆరోగ్య, విద్యా, సామాజిక చైతన్యాలు రగిలించేలా కృషి చేసి అందరి మన్ననలను పొందారు. అందుకే ఆయన్ని  ఆయా గ్రామాల ప్రజలు ఆత్మ బంధువునిగా ఆరాధించారు. ఇలా ఎన్నో సామాజిక సేవలు అందిస్తూ నిజమైన సామాజిక బాధ్యత కలిగిన సాహితీ సేనాని సీతారాం అని విమర్శకులచే ప్రశంసలను అందుకున్నారు.

## 1.3.8. ఉపాధ్యాయుడిగా:

ద్రవిడ విశ్వవిద్యాలయం కుప్పంకు ఆ వైస్ చాన్సులర్ ఆహ్వానం మేరకు ప్రసార విభాగంలోకి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా డిప్యూటేషన్ పై వెళ్లారు. అక్కడ తన సహోద్యోగులతో కలిసి పదుల సంఖ్యలో గ్రంథాలను విశ్వవిద్యాలయం పక్షాన ముద్రించి వెలువరించారు. కొన్నాళ్లకు మళ్లీ అధ్యాపక వృత్తిలోకి వచ్చి కళాశాలలో చేరి ఆ ప్రాంత పేద విద్యార్థులకు అనేక విధాలుగా చైతన్యవంతులను చేశారు. సీతారాం విద్యార్థులతో మమేకమై పని చేసే క్రమంలో విద్యార్థులతో విద్యార్థిగా ఉండేవారు. వారితోనే భోజనం చేసి అక్కడే కాలం గడిపేవారు. విద్యార్థులను చేరదీసి వారిలోని సృజనాత్మక శక్తులను వెలికితీసే ప్రయత్నం చేసేవారు. అట్లా కవితా సంపుటికి వారితోనే ముందుమాట రాయించి వారిలో సాహిత్యాభిరుచిని పెంచడం జరిగింది.

అలాగే వారికి నచ్చిన గురువులను 'నాకు నచ్చిన టీచర్' పేరుతో విద్యార్థుల అభిప్రాయాలను వ్యాస మాలికగా వెలువరించారు. తాను పని చేస్తున్న మానుకోట కళాశాల విద్యార్థులచే “మానుకోట ముచ్చట్లు" అనే పుస్తకం రాయించి వారిలో కొత్త ఆలోచనలు, కొత్త వెలుగులను నింపారు. వారు ఏ కళాశాలలో పనిచేసిన ప్రయోజనకరమైన పనులు చేస్తూ, తన తోటి అధ్యాపకులతో చేయిస్తూ, విద్యార్థులను భాగస్వాములను చేయడం ఆయనలోని నాయకత్వ లక్షణానికి నిదర్శనం. కొంతకాలం కాకతీయ యూనివర్శిటీ అనుబంధ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో, ఖమ్మంలోని శీలం సిద్ధారెడ్డి (ఎయిడెడ్) డిగ్రీ కళాశాలల్లో కూడా పార్ట్ టైమ్ లెక్చరర్ గా పని చేశారు. ఈ సమయాల్లో విద్యార్థులను గ్రామాల్లోకి తీసుకెళ్లి వారికి సేవ చేసే కార్యక్రమాలను రూపొందించారు. ఖాళీ సమయాల్లో వారికి వక్తృత్వ, వ్యాస రచన, కవితా రచనలల్లో శిక్షణలిచ్చేవారు.

కవి సీతారాం ఉపాధ్యాయుడిగా, సామాజికుడిగా. సాహిత్యపరంగా, సమాజంపరంగా తనవంతు బాధ్యత వహిస్తున్నారు.

# రెండవ అధ్యాయం

# అఫ్సర్ కవిత్వం – అస్తిత్వ దృక్పథం

## 2.0. పరిచయం:

కవిగా, కథకుడిగా, విమర్శకుడిగా, జర్నలిస్ట్ గా, సాహితీ ఉపన్యాసకుడిగా, అధ్యాపకుడిగా ఆధునిక సాహిత్యంలో తన కవితా ప్రవాహంతో తనకంటూ ప్రత్యేకతను తెచ్చుకున్న కవి అఫ్సర్. రక్తస్పర్శ నుండి ఇవాళ, వలస, ఊరిచివర, ఇంటివైపు వరకు తన కవితా సంపుటాలను ఆవిష్కరించారు. తన కవితా సంపుటాలను అన్నింటిని కలిపి 'అఫ్సర్ కవిత్వం(అప్పటి నుంచి ఇప్పటి దాకా)' అనే సంకలనం వేయడం జరిగింది. సాహిత్యంలో తన తండ్రి కౌముది గారి ప్రభావం తనపై ఉండడం వల్ల సాహిత్య రంగంలో తన ప్రతిభను కనబరిచారు. ఇప్పటికి నిరంతర పాఠకుడిగా, విమర్శకుడిగా, సమీక్షకుడిగా, కవిగా కృషిచేస్తూ వున్నారు. ప్రసేన్, సీతారాంలతో కలిసి మొదటి కవితా సంపుటి 'రక్తస్పర్శ'ను వెలువరించారు. ఆ తర్వాత సాహిత్య రంగంలో ఎవరికి వారు రచనలు చేస్తూ ప్రావీణ్యం పొందారు. అఫ్సర్ కవిత్వంలో ప్రధానంగా సామాజికతకు అద్దం పట్టే కవితలు వాస్తవికతను తెలియజేస్తాయి. కవి రచనల్లో సామాజిక కోణం నుంచే మాట్లాడం జరుగుతుంది. ముస్లింల పట్ల ఆవేదన, దళితుల పట్ల సానుభూతిని కనబరుస్తాడు. సమాజంలో జరుగుతున్న వివక్షతను తన కవిత్వంతో వ్యతిరేకిస్తాడు. పుట్టిన నేల మీద ఉన్న అస్తిత్వ భావాలు అఫ్సర్ కవిత్వంలో కనిపిస్తుంది. తెలంగాణ ప్రాంతీయతను గురించి, వామపక్ష భావజాలంతో కూడిన కవిత్వాలు వున్నాయి. అఫ్సర్ కవి రాసిన కవిత్వంలో ప్రధానంగా అస్తిత్వ దృక్పథం కన్పిస్తుంది.

## 2.1. అస్తిత్వవాదం– ఆవిర్భావం:

ఆధునిక సాహిత్య సిద్ధాంతాలలో అస్తిత్వవాదం ఒకటి. అస్తిత్వవాదం అనేది మానవ ఉనికిని అన్వేషించే తాత్త్విక విచారణ రూపం. అస్తిత్వవాద తత్త్వవేత్తలు మానవ ఉనికి అర్థం, ప్రయోజనం, విలువకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలకు అన్వేషిస్తారు. అస్తిత్వవాదం అనే భావన 19,20 శతాబ్దపు ఐరోపా తత్త్వవేత్తలతో ముడిపడి ఉంది. అస్తిత్వ

వాదం అనేది వ్యక్తిగత స్వేచ్ఛ, వ్యక్తిగత బాధ్యత, స్వీయ ఆవిష్కరణ అలాగే జీవిత అర్థాన్ని నిర్ణయించటానికి ఈ అస్తిత్వ భావన దోహదపడుతుంది.

"అస్తిత్వవాదం మొదటి ప్రపంచయుద్ధం తర్వాత వెలుగులోకి వచ్చింది. మొదటి ప్రపంచ యుద్ధానికి, రెండవ ప్రపంచ యుద్ధానికి మధ్యకాలంలో ఫ్రాన్సులో మానవ మనుగడకు దుర్భరం కావడమే ఈ వాదం ఆవిర్భవానికి కారణం. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు, ఆ తర్వాత ఫ్రాన్సులో ఉండే అనిశ్చిత జీవన పరిస్థితుల వలన యూరప్ ఖండాలలో ఫ్రెంచ్ పౌరుని మనుగడ ఆ కాలంలో అత్యంత దుర్భరంగా మారిపోయింది. ఎవరికివారు తమ గమ్యాన్ని వెతుక్కుంటూ తన అస్తిత్వ రక్షణ కోసం పరుగు ప్రారంభించారు. ఒక వైపు ఆర్థికంగా పెట్టుబడిదారి దోపిడి, మరోవైపు జర్మన్ నాజీల దురాక్రమణ ఫ్రాన్సులో నెలకొంది. తద్వారా మనిషికి ఒంటరితనం ఏర్పడింది. నాజీలను ఎదిరించగలిగిన ధైర్యం, దేశభక్తి, కొందరిలో ఉన్నా, అనేకమందిలో నెలకొన్న నిరాశ, నిస్పృహల వల్ల ఆ ఆశయం నీరుగారిపోయింది. ఎవరికివారు తమకు దొరికినంత స్వేచ్ఛను అనుభవిస్తూ ఏదోవిధంగా జీవనాన్ని సాగించడమే జీవిత పరమార్థం అనే భావన ప్రతి ఒక్కరిలో ఏర్పడింది. వీటి ప్రభావం సాహిత్యంపై పడింది.

ఫ్రాన్సులో మొట్టమొదటిసారిగా వ్యక్తివాద తాత్విక దృక్కోణం సాహిత్య రూపం ధరించింది. డాడాయిజం, సర్రియలిజం మొదలైనవి మొదటిగా ఫ్రాన్సులో వచ్చాయి. 1930-50 మధ్యకాలంలో ఫ్రెంచ్ మేధావులు అక్కడ విభిన్నమైన, విచ్ఛిన్నమైపోయిన విలువుల మధ్య జీవిస్తూ వాటికి సంబంధించిన రచనలు చేశారు. మనిషి పుట్టుక, ఆ తర్వాత సంభవించే మృత్యువు వీటి మధ్య వున్న వ్యవధిలో వ్యక్తి బుద్ధిజీవిగా తాను ఏమి కావాలనుకుంటున్నాడు? కావలిసిన వాటికోసం ఏమి చేయాలి? వాటికున్న అవకాశాలు ఏమిటి? అనే అన్వేషణ వ్యక్తి తనను తాను తెలుసుకోవడానికి, అంటే తన అస్తిత్వాన్ని గుర్తెరగడానికి తోడ్పడింది. వీటన్నింటి వల్ల అస్తిత్వవాదం వ్యాప్తిలోకి వచ్చి, అభివృద్ధి చెందడానికి దోహదపడింది" **(తెలుగు కథ –స్త్రీల అస్తిత్వ జీవన చిత్రణ, వుడుము ఝాన్సీ, 2011,పుట:09-సిద్ధాంత గ్రంథం)**

ఈ విధంగా అస్తిత్వవాద ఆవిర్భావాన్ని గురించి చూడవచ్చు. ఈ అస్తిత్వ భావన అనేది తెలుగు సాహిత్యంలోని వివిధ సాహిత్య ప్రక్రియల్లో కూడా విరివిగా చూడవచ్చు. ఈ అస్తిత్వ

భావనను అఫ్సర్ కవిత్వంలో కూడా చూడవచ్చు. అలాగే అఫ్సర్ కవిత్వంలో గల అస్తిత్వవాద భావనను ఈ అధ్యాయంలో కూలంకషంగా వివరిస్తాను.

## 2.2. అస్తిత్వ పదం –వివరణ:

రెండవ ప్రపంచ యుద్ధానంతరం తెలుగు సాహిత్యంపై ప్రభావం చూపిన అంశాల్లో అస్తిత్వవాదం ఒకటి. అస్తిత్వవాదాన్ని ఆంగ్లంలో “Existentialism” అంటారు.

“అస్తిత్వం అంటే ఉండటం, బతికి ఉండటం, మెలకువగా ఉండటం, పనిచేస్తూ ఉండటం, ఆలోచిస్తూ ఉండటం, ఇలా కొన్ని డజన్ల రకాల స్థితులను తెలియచేస్తుంది. వీటన్నిటిలోకి ప్రధానమైనది 'జీవించి ఉండటం'. జీవించి ఉన్నవాడే మెలకువగా ఉంటాడు, తింటాడు, ఆలోచిస్తాడు, పనిచేస్తాడు ఇంకోటేదైనా చేస్తాడు. ఇవేవీ శూన్యంలో చెయ్యడు. తన పరిసరాలలోనే చేస్తాడు. అతను నివసించే భౌగోళిక పరిస్థితులు అతని అస్తిత్వంలో భాగమే. మైదానాల్లో, అడవుల్లో, ఎడారుల్లో, మంచుకొండల్లో ఎక్కడైనా నివసిస్తుండవచ్చు. వివిధ ప్రాంతాల్లో వివిధ జీవన స్థితి గతులుంటాయి. అవీ అతని అస్తిత్వంలో భాగమే. ఆ పరిస్థితులకు అతీతంగా అతని జీవితం ఉండదు”.**(అస్తిత్వం– చైతన్యం;కార్మికవర్గం, రావు కృష్ణారావు, 2023, పుట:09)**

మార్క్స్ మాటల్లో చెప్పాలంటే ‘ప్రగతికి మూలం భిన్నశక్తుల మధ్య ఘర్షణ, తద్మూలంగా ఉత్పన్నమయ్యే ఒక నూతన స్థితి. ఈ ఘర్షణే సామాజిక అస్తిత్వఘర్షణ. మార్క్స్ రచనల్లో మనిషి జీవన పరిస్థితులకు, మొత్తం మీద మనిషి అస్తిత్వానికి అత్యంత ప్రాధాన్యత ఉందని చెప్పవచ్చు.

“అస్తిత్వవాదానికి మూలపురుషుడు “కీర్కగార్డు”. ఈయన డెన్మార్క్ దేశానికి చెందినవాడు. “మానవుడు తన చుట్టూ ఉన్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత వ్యవస్థలను అర్థం చేసుకుంటూ, వాటితో మమేకమవ్వడానికి ప్రయత్నించి విఫలమవ్వడాన్ని ఆయన గుర్తించాడు. అంతేకాక వ్యక్తి మాటలకు, చేతలకు, సంబంధం లేకపోవడం గమనించాడు. అందుకే 'The philosopher of system is as a man like someone who builds a castle but lives next door in a shanty... the thoughts of a man must be the house in which he lives or it will become perverted' అని పేర్కొన్నాడు. ఆలోచన కంటే అనుభూతి ప్రధానం. ఆ అనుభూతి స్వరూపాన్ని చిత్తశుద్ధితో గ్రహించే ఆత్మపరీక్ష ముఖ్యం. ఈయన దృష్టిలో చిత్తశుద్ధి అంటే త్రికరణశుద్ధిగా జీవించడం. ఇలా త్రికరణశుద్ధిగా జీవించడమే ఈయన దృష్టిలో వ్యక్తిగా రూపొందడం (to become a person) అని అర్థం.

ఈ స్థితిలో వ్యక్తి తన చేతలకు, నిర్ణయాలకు బాధ్యత వహించాలి. ఇక్కడ ధర్మనిర్ణయం తన అస్తిత్వం మీద ఆధారపడి గాని, సిద్ధాంతం మీద గాని, వ్యవస్థ మీద గాని, హేతుబద్ధమైన ఆలోచన మీద గాని, తాత్కాలికమైన ప్రేరణ మీద గాని కాదు. ఇవన్నీ అస్తిత్వానికి ఉపాంగాలే తప్ప ప్రధానమైనవి కావు. కీర్కగార్డు దృష్టిలో అస్తిత్వం అంటే వ్యక్తి అంతరాల్లోంచి అద్భూతమై వ్యక్తిని ముందుకు నడిపించే అతనిని వైశిష్ట్యాన్ని అస్తిత్వం అంటారు".**(తెలుగు కథ –స్త్రీల అస్తిత్వ జీవన చిత్రణ, వుడుము ఝాన్సీ, 2011, పుట:22–సిద్ధాంత గ్రంథం)**

కీర్కగార్డుది ప్రధానంగా అస్తిత్వతత్వం అంటే మానవుని అస్తిత్వం దీనికి పునాది. అస్తిత్వం అంటే అయన దృష్టిలో జీవించడం కాదు. తనను తాను తెలుసుకొని జీవించడం. అంటే జ్ఞానంతో జీవించడం. జ్ఞానంతో జీవించడం వలన మానవునికి స్వతంత్రత లభిస్తుంది. తనకు తానే పునాది అవుతాడు. తద్వారా ప్రపంచ నాటకరంగంలో వ్యక్తిత్వం గల పాత్రను అభినయించగలుగుతున్నాడు.

షేక్స్పియర్ అన్నట్టు 'ప్రపంచం ఒక నాటకం. అందులో మనమందరం నటి నటులమే'. కాబట్టి మనిషి తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కోసం అనేక సందర్భాల్లో అనేక సార్లు మరణించడనికైనా తెగిస్తాడు. మానవునికి అస్తిత్వమే ప్రధానం అనేది లేకపోతే ఈ రోజు ప్రపంచం ప్రపంచీకరణ అనే మాటను కోల్పోయేదేమో. ఎందుకంటే తన అస్తిత్వం కాపాడుకోవడం కోసం ఎంత స్థాయికైనా వెలగల్గుతాడు.

భారతదేశంలో అస్తిత్వ ఉద్యమాలు రావడానికి కీర్కు గార్డ్ చెప్పిన భావమే ప్రధానం పనిచేస్తుంది. మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ కోవలోనే కృషి చేసిన వారు. నిచ్చిన మెట్ల సమాజంలో మనిషి మనుగడ కొనసాగించడానికి పునాదులగా తన కళ్ళ ముంగట కన్పించిన అద్భుతమైన స్థితి అస్తిత్వం. కానీ నేటి ప్రపంచం చదువుకున్న జ్ఞానవంతులు, చదవుకోవల్సిన జ్ఞానవంతులు ఈ భావాన్ని తప్పుగా అర్థం చేసుకొనే స్థాయి అప్పడప్పుడు కనిపిస్తుంది. నిజ జీవితాన్ని వదిలేసి నాటక రంగంలో పాత్రలాగా, కథలో పాత్రలాగే వెళుతున్నారు. కానీ అది మనిషి అంతర్భాగమైన జ్ఞానాన్ని వెలికితీయడం కోసం, తనను తానే వెలికితీయటం కోసం ముందుండి నడిపించడం కోసం అస్తిత్వం ప్రధాన భూమిక పోషిస్తుంది. త్రికరణ శుద్ధిగా ఈ విధానాన్ని నిర్వహించడానికి మనిషి సహాయ శక్తులు పాటిస్తాడు.

## 2.3. అఫ్సర్ కవిత్వం – అస్తిత్వ దృక్పథం:

అరిస్టాటిల్ అన్నట్లు 'మానవుడు సంఘజీవి. ఉదయం నుండి సాయంకాలం వరకు మనిషి అనేక పోరాటాలు చేస్తాడు. కొన్ని పోరాటాలు ఆకలిని తీర్చుకోవడం కోసం, మరికొన్ని డబ్బులు సంపాదించడం కోసం. ఈ క్రమంలోనే మనిషి మనుగడను ఏర్పరచుకుంటాడు. తనకు తెలియకుండానే తన జీవితమే ఒక వస్తువుకు వేదిక అవుతుంది. వీటిని సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించే స్పృహను కలిగిన వ్యక్తులే కవులుగా చలామణి అవుతుంటారు. కొంతమంది ఇతరులు చెప్పిన కవుల ద్వారా వస్తువును ఎంపిక చేసుకుంటున్నారు. మరికొంతమంది తాను అనుభవించిన, చూసిన జీవితాన్ని వస్తువుగా తీసుకుంటారు.

అఫ్సర్ తాను రాసిన రచనల్లో పైన చెప్పుకున్నా రెండు భావాలలోని అంశాలను పరిశీలించి వస్తువును ఎంపిక చేసుకున్నారు. అందుకే అఫ్సర్ కవిత్వంలో ఒక దుఃఖం, ఒక ఆనందం అంతర్భాగంగా వుంటాయి. అలాగే ఒక జననం, ఒక మరణం కూడా ఉంటాయి. సహజంగా కవిత్వంలో అన్ని అంశాలను చొప్పించడం కష్టం. కానీ అఫ్సర్ మాత్రం అన్ని అంశాలను చొప్పించారు.

కథ, నవల, కవిత్వం ఏ ప్రక్రియకైన వస్తువు అనేది రచనకు చాలా ముఖ్యం. వస్తువు వల్ల కలిగిన సంవేదన కవిని కుదిపివేయాలి. సామాజిక లోతుల్లో అనేక అంశాలను కవి సమాజం నుంచి  వస్తువును తీసుకోవడం జరుగుతుంది. అఫ్సర్ కవి ఏ ఒక్క వాదానికి చెందని కవిగా చెప్పవచ్చు.

కవిగా అఫ్సర్ చూసిన జీవితాన్ని, ప్రాపంచిక జీవితాన్ని తన కవితా వస్తువులోకి చెప్పడానికి ప్రయత్నం చేశారు. సమాజంలో వున్న అనేకమైన విభిన్న కోణాలను తన కవితల ద్వారా అనేక వేదికల్లో తనదైన గొంతుకతో తెలియజేశారు.

సాహిత్యంలో వస్తు–శిల్పాల గురించి త్రిపురనేని మధుసూదనరావు "సాహిత్యంలో వ్యక్తమయ్యే ప్రధాన భావాన్ని వస్తువనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు"**(సాహిత్యంలో వస్తు–శిల్పాలు; త్రిపురనేని మధుసూదనరావు, 1977, పుట:18)**

తెలుగు సాహిత్యంలో అఫ్సర్ ది ప్రత్యేకమైన స్థానం. కవిగా, ప్రముఖ కవిగా, ప్రపంచ కవిగా ప్రసిద్ధి పొందారు. కింది స్థాయి వర్గం నుండి ప్రపంచ స్థాయి వర్గం వరకు వున్న మనుషులు ఈయన కవిత్వంలో స్థానాన్ని పొందారు. అఫ్సర్ కవిత్వంలో వస్తు వైవిధ్యం అనేది

ప్రత్యేకమైన అంశంగా పరిగణించవచ్చు. ఈ వస్తువైవిధ్యాన్ని పరిశీలించడానికి ఐదు విభాగాలుగా వింగడించాను.

సామాజిక అస్తిత్వం, రాజకీయ అస్తిత్వం, ప్రాంతీయ అస్తిత్వం, మైనారిటీ అస్తిత్వం, స్త్రీ అస్తిత్వం అనే కోణాల్లో వున్నా తన కవిత్వంలో వస్తు వైవిధ్యాన్ని సామాజిక వాస్తవికత ఈ కింది విధంగా తెలుసుకొనవచ్చు.

## 2.3.1. సామాజిక అస్తిత్వం :

. సమాజం, సాహిత్యం అనేవి ఎప్పుడు ఒకదానిపై ఒకటి ప్రభావం చూపుతూనే ఉంటాయి. అవి పరస్పరాశ్రితాలు అని చెప్పవచ్చు. మనిషి సమాజంలో మాత్రమే మనిషిగా జీవించగలడు. అందుచేత అతని అస్తిత్వం ఎప్పుడూ సామాజికమైనదే! ఒక వ్యక్తి ఒకానొక జీవిత పరిస్థితుల్లో తన జీవిత కార్యకలాపాలను సాగించడమే అతని అస్తిత్వం అనుకున్నప్పుడు, ఆ అస్తిత్వం ప్రధానంగా మూడు విధాలుగా ఉంటుందని చెప్పుకోవచ్చు. మొదటిది మానవ సమాజ అభివృద్ధి క్రమంలో ఒకానొక సామాజిక వ్యవస్థ, లేదా చారిత్రిక దశ సమాజమంతటికీ ఉమ్మడిగా కల్పించే జీవన పరిస్థితులు. రెండోది సమాజంలో వ్యక్తి స్థానం రీత్యా అతను ఎదుర్కొనే జీవన పరిస్థితులు. మూడోది వర్గ సంబధమైన అస్తిత్వం. అందుచేత సామాజిక అస్తిత్వం పైన చెప్పుకున్నా మూడు అంశాలపై ఆధారపడి వుంటుంది. మనిషి నివసిస్తున్న సామాజిక వ్యవస్థ, సామాజిక సంబంధాలు మనిషి జీవితాన్ని నిర్ణయిస్తాయి. కాబట్టి మనిషి అస్తిత్వం సామాజిక అస్తిత్వంతో ముడిపడి వుంటుంది.

"సమాజానికీ, సాహిత్యానికీ ఎప్పుడూ విడదీయరాని సంబంధమే వుంది. సమాజం లేకుండా సాహిత్యం లేదు. ఏ కాలంలోని సమాజం గూర్చి తెలుసుకోవాలన్నా ఆ కాలంలో వెలువడిన సాహిత్యమే ఎక్కవ ఉపయోగపడుతుంది. అందుకే 'సమాజ దర్పణం సాహిత్యం' అన్నాడు ప్రపంచ ప్రఖ్యాత రచయిత మాక్సిమ్ గోర్కి. సమాజ హృదయమే సాహిత్యం. ప్రకృతి అందాలకు ఆవేశపడే మానవుడు దాని నిగూఢ శక్తులకు బెదిరిపోతాడు. అప్పుడు అతనిలో పెల్లుబికే దుఃఖాలు, కలలు, కోర్కెలు, కోపతాపాలు ఇవే సాహిత్యానికి పట్టగొమ్మలు. ఈ సమాజ హృదయం అజరామరంగా స్పందిస్తూనే వుంది". **(తెలుగులో ప్రగతిశీల కథా సాహిత్యం, డా. కాలువ మల్లయ్య, 2017 –పుట:13)**

## 2.3.1.1. వర్ణ వ్యవస్థ :

ఏళ్ళనాటి వర్ణ వ్యవస్థ నేటికి సమాజంలో కొనసాగుతూనే వుంది. భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక నిర్మాణం నిచ్చెన మెట్ల వర్ణ, కుల వ్యవస్థతోనే రూపొందించబడింది. ఈ వ్యవస్థలో వేలాది సంవత్సరాలుగా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, అంటరానితనం పెరగడానికి ప్రధాన కారణం ఈ వ్యవస్థను నిర్మూలించకపోవడం. పై వర్గాల వారు కింది వర్గాల వారిని అణిచివేయడం, వివక్షత చూపడం అనేది చేస్తూనే ఉన్నాము. అందుకే కవి సమాజంలో వున్న వర్ణ వ్యవస్థను గురించి చెపుతూ వర్ణ వ్యవస్థ వల్ల పడుతున్నా ఇబ్బందులను ఈ విధంగా చెప్తున్నారు

" నా మొదటి పాఠం ప్రేమ గురించి
నా ద్వేషం గురించి
నా గురించి
ఎవరు పోషించలేని నా పాత్ర గురించి
నన్ను రాయిని చేసి
నా నుదుట శాసనాలు రాసినవాళ్ళ గురించి
నా నరాల్ని తడివస్త్రంగా ధరించి
నా చెమటని తాగి త్రేన్చి
నా రక్తానికి మైలనంటించిన వాళ్ళ గురించి" **[అఫ్సర్ కవిత్వం–పుట:246]**

ఈ కవితలో వర్ణవ్యవస్థను తెలియజేసేశారు కవి. సమాజంలో కింద వర్గాల ప్రజల జీవనస్థితి ఏ రకం ఉందో ఈ కవితలో కన్పిస్తుంది. శాసనాలు రాయడం, తడి వస్త్రాలు, పూజలు, మడికట్టుకోవడం అన్నీ కూడా అగ్రవర్ణాల ప్రతీకలు. సమాజంలో వర్ణ వ్యవస్థ ఏర్పడి, మనషుల్లో మానవత్వం మంటగలిసి దళిత, బహుజనులను అంటరానివారుగా ముద్రవేశారు. అగ్రవర్ణాల స్వార్థం కోసం అమాయకమైన కింది వర్గ ప్రజలను సమాజానికి దూరంగా వెలివేశారు. సమాజంలో అగ్రవర్ణాల వారి కింద బహుజనులు వివక్షతకు గురిఅవుతున్న పరిస్థితి వివరించారు. నిరంతరం హింస, అవమానాలు, దోపిడీలతోపాటు అమానవీయమైన పరిస్థితులో జీవనం సాగిస్తున్నారు బహుజనులు.

'తోలు మందం' కవితలో వర్ణవ్యవస్థను గురించి వర్ణించబడింది. విదేశాల్లో భారతీయ ప్రజలను రంగుతో వ్యతిరేకిస్తున్న దుస్థితిని చెప్పారు.

"స్టేట్ స్ట్రీట్ మీద
నడుస్తున్నప్పుడు
"డాలర్ ప్లీజ్" అనే గొంతులో
పేదరికం వినిపించదు
దాని, నల్ల బలుపు పులిమొహంతో బెదిరిస్తుంది.
వొక కాకి
భీకరమయిన స్వరాన్ని
నల్లరెక్కల్లా చాచి
ఆకాశం వాకిలిని మకిలి చేస్తుంది.
వెంటాడండ్రా, ఈ నల్ల కాకుల్ని
కోయిలల్ని పేరడీ చేసే వాటి ఆకలి కేకల్ని!" **[అఫ్సర్ కవిత్వం–పుట:421]**

విదేశాలలో భారతదేశ ప్రజలను వర్ణాలతో వ్యతిరేకిస్తున్న పరిస్థితులు కవితలో కనిపిస్తుంది. విదేశాలలో భారతీయులను నల్లవాళ్ళుగా భావిస్తారు. అటువంటి దేశంలో భారతీయుల పరిస్థితి చాలా దుర్భరంగానే చెప్పాలి. వర్ణవ్యవస్థలో ఉన్నటువంటి తేడాలు మనుషుల మధ్య సంఘర్షణలకు కారణాలైతున్నాయి. మనుషులందరూ సమానమే అనే భావన ఎప్పుడైతే వస్తుందో అప్పుడే వ్యతిరేకత, వివక్షత విడనాడుతుంది. ఉద్యోగం కోసం దేశాలు దాటుతున్న భారతీయ ప్రజలు, విదేశాల్లో ఎదురుకుంటున్న వర్ణవివక్షతను చెప్పడం జరిగింది.

'నెత్తుటి చొక్కా స్వాగతం' కవితలో వర్ణ వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో ఏ రకంగా ఉందో హింసకు బలైపోయిన నల్లవాళ్ళ ఆర్తనాదాలు ఈ కవితలో కనిపిస్తుంది. (Montgomery రోజా పార్క్ మ్యూజియంలో 'The Fabrics of Racism' ప్రదర్శన చూసిన తర్వాత Lynching సంఘటనల చరిత్రని, ఆ సంఘటనల్లో వధించబడిన నల్లవాళ్ళ చొక్కాలని, వాటికి అతికించిన వందల పేర్ల ట్యాగ్ లను కవి అఫ్సర్ చూసి రాసిన కవిత.)

"కొత్త పదాల అందాన్ని అద్ది, హత్యని lynching అన్నారు. యింకో సారి అది encounter కావచ్చు. చట్టరాహిత్యపుటడవిలో పేరు తెలియని చెట్లకి వేలాడేసి, ప్రాణాల్ని చివరంటా వేటాడవచ్చు. నగరం నడిమధ్యలోనే యేదో వొక నిషిద్ధ మాంసం ఎరగా విసిరి,

యేకంగా మనిషినే నిషిద్ధ పదార్థం చేయచ్చు. పదమొక్కటే మార్తుంది, వేట అదే! హత్యా అదే! ”  **[అఫ్సర్ కవిత్వం–పుట:514]**

అమెరికాలో భారతీయులపై విచక్షణరహితంగాను దాడికి పాల్పడడం, నగరం నడి వీధుల్లో భారతీయుల చొక్కాలకు అతికించడం వంటి వివక్షతలు జరుగుతూనే ఉన్నాయి. విదేశాల్లో ఎదురుకుంటున్న వర్ణవ్యవస్థను ఈ కవితలో చెప్పారు. ఆ సంఘటన చూడ్డానికి అనేకమంది రావడం వాటిని చూసి వ్యవస్థలో భాగంగా మనుషుల మధ్య పేరుకుపోయిన చెడు స్వభావాన్ని మనిషిని దహించుకునే పరిస్థితుల్లో సమాజం ఉందని విదేశాల్లలో జరుగుతున్న వర్ణ వ్యవస్థలో వ్యతిరేకత, వివక్షత, హింస మొదలైన అంశాలను కవి ప్రస్తావన చేశారు.

‘బచ్ పనా’ కవిత్వంలో వర్ణ వ్యవస్థను తెలియజేశారు కవి.

“రాత్రి చుట్టపు చూపు కలల్లోనూ
ద్రోహాల వంచనల మోసాల కథల క్లిప్పింగ్స్.
నొక్క స్నేహరాహిత్యం మాత్రమేనా
వేల వర్ణాల మాయ?!
కాసింత ప్రేమ
యెప్పుడూ తెలుపు నలుపుల నిర్మోహ చిత్రమేనా?”

**[అఫ్సర్ కవిత్వం–పుట:560]**

ఈ కవితలో విదేశాల్లో వర్ణవ్యవస్థలో భాగంగా ప్రజలు ఎదురుకుంటున్న వివక్షతను కవి స్పందించారు. నలుపు, తెలుపు రంగులతో మనషులపై జరుగుతున్న వ్యతిరేకత పరిస్థితిని వివరించారు. మనిషిని మనిషిని ప్రేమించే గుణం వుండాలి కానీ ఈ వర్ణాలమాయలో మనిషి వివక్షత ఎందుకంటూ కవి ప్రశ్నిస్తున్నాడు. మనసులో పెరుగుతున్నటువంటి అహంకారం, ఆధిపత్యపోరు ఇవన్నీ కూడా  వర్ణవ్యవస్థకు కారణంగా చెప్పవచ్చు. ‘చిన్నప్పుడు ప్రపంచంలో అపుడప్పుడు తలుపు తీసి చూడు, ప్రాచీన దేశంలో, పూర్వ దేహంలోకి ఒకసారి తొంగి చూడు’ అని అఫ్సర్ వర్ణవ్యవస్థ వల్ల ఇబ్బంది పడుతున్న తీరును ప్రస్తావించారు.

## 2.3.1.2. మధ్య తరగతి జీవన చిత్రణ :

ప్రపంచం మొత్తం ఆర్థిక వ్యవస్థ మీద ఆధారపడి వుంది. అందులో మనిషి జీవితం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ జీవిస్తున్నాడు. దీనికి కారణం ఒక వైపు ప్రపంచీకరణ

ప్రభావం  కారణమని చెప్పవచ్చు. ఉపాధి లేక సరైన జీవితం గడపలేక కొట్టుమిట్టడుతారు. మధ్య తరగతి ప్రజల జీవనం సమాజంలో దుర్భర పరిస్థితిని ఎదురుకుంటారు. అటువంటి వారి జీవితాలను కవి అఫ్సర్ తన కవితలో మధ్య తరగతి జీవన చిత్రణ చేశారు.

'ఎండ కన్నులో' కవితలో మధ్యతరగతి జీవితంలో అనుభవిస్తున్న పేదరిక జీవితాన్ని విశ్లేషించారు.

" బాధల వెళ్ళను తడుముకుంటూ
విషాదాల్ని మడుచుకుంటూ
సిగరెట్ చితిపై పూలబతుకుల్ని
కల్చుకుంటాయి.
ఇరుకు నగరాల విషనయనాల చిత్తడి నేలలో
చిక్కుకున్న చూపులు
చీకటి నిశ్శబ్దలుగా పేరుకుపోతున్న జీవితాలు
రేపటికి పునాదులు తవ్వుకుంటున్న దారిద్ర్యం "          **(అఫ్సర్ కవిత్వం–పుట : 54)**

జీవితంలో కష్ట సుఖాలు సర్వసాధారణం. మానవ మనగడ ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. మనిషి జీవితంలో ఆర్థికపరమైన లేదా దారిద్ర్య కష్టాలు తొలగినప్పుడే మనిషి జీవితంలో మార్పులు వస్తాయి. సమాజంలో మధ్యతరగతి పేదరికంలో అనుభవిస్తున్న ప్రజల జీవన విధానం చాలా అస్తవ్యస్తంగా కొనసాగుతూ ఉంటుంది. సర్దుకుపోయే తత్వంతో చాలీచాలని జీతంలో ఆశలను అరికడుతూ బతుకు జీవనం చేస్తారు. ఈ తరుణంలోని వారి జీవితంలో మార్పులు సంభవిస్తాయి. నిత్యం బాధల బరువును మోస్తూ, విషాదాన్ని దిగమింగుకుంటూ ఇరుకు సందుల్లో జీవనాన్ని గడుపుతున్న పరిస్థితి ఈ కవితలో ప్రస్తావించారు.

## 2.3.1.3. హేతువాద దృక్పథం :

హేతువాద దృక్పథం వాస్తవాంశాల మీద ఆధారపడి వుంటుంది. సత్యాన్ని వెలువరించడం, భ్రమలను తొలిగించడం, ద్వేషాన్ని నిర్మూలించడం, మానవ హృదయాలను, మనస్సులను వికసింప చేయడం చేస్తుంది. సమాజంలో జరిగే అజ్ఞానపు విషయాలపై కవి అఫ్సర్  హేతువాద దృక్పథంతో స్పందించడం జరిగింది.

" దేవుడు మరణించలేదు" అనే కవితలో సమాజంలో దేవుడు పేరుతో అజ్ఞానంలో వెళ్ళిన మనుషులకు, అలాగే నమ్మకంతో ఉన్నవారిని మోసం చేస్తున్నటువంటి సందర్భాన్ని చెప్పడం జరిగింది.

"దేవుడు ఒక్కడే మరణించాడు
వెయ్యి దేవ్వుళ్ళు పుట్టుకొచ్చారు
ఎక్కడో గాలిమేడల మీద విహరించే దేవుళ్ళు
భూమ్మీద కోటానుకోట్ల వీర్యపు చినుకుల్ని వర్షించి వెళ్ళారు"

**(అఫ్సర్ కవిత్వం–పుట :83)**

దేవుడు అందరికి ఒక్కడే కానీ ఈ సమాజంలో కోటానుకోట్లు దేవ్వుళ్ళు ఆవిర్భవించారు. ప్రతి వాడకు, ప్రతి సందుకు ఒక దేవాలయాలను నిర్మించి దేవుళ్ళను సృష్టించారు. దైవం పేరుతో అనేక అరాచకాలు సృష్టిస్తున్నారు.

" తెల్లారే లేచింది మొదలు చేతి వేలుకి తొడిగిన ఉంగరమ్మీంచి
రాత్రి బాబ్బోయే ముందు రెండు లెంపలూ వాయించుకునేదాకా
మన పాపాల్ని మన శాపల్నీ గాడిదలామోయడానికి
ఖాళి పడిపోయిన ఆలోచన గదుల్ని నింపడానికి
మన అద్దాల అందాల మేడల గోడల మీద వురేసుకోవడానికి
ఎవడో ఏనాడో నొక్కి పారేసిన మన బలహీనపు గొంతుల్లోంచి
పిరికి ఉదారాల మీద చల్లగా జారేసుకోవడానికి
ఎప్పుడో వొంగి వోడిలిపోయిన మన నడుమ్మీద
అడ్డంగా ఆధారంగా నిలబెట్టుకోడానికి
ఏదైతేనేం, ఏదో ఒక దిష్టిబొమ్మ కావాలి"

**(అఫ్సర్ కవిత్వం–పుట :83)**

వర్తమాన సమాజంలో వీధికొక్క దేవాలయం, దేవుళ్ళు ఉద్భవిస్తున్నారు. అందరి దృష్టిలో ఒక్కడే దేవుడు. కానీ కులం పేరుతో, మతం పేరుతో దేవుళ్లను అవిచ్ఛినంగా వాడుకోవడం జరుగుతుంది. డబ్బు కోసం మనుషులను మతం పేరుతో, దేవుడు పేరుతో మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు. మనిషి తప్పులు చేసి చివరికి దేవుడి దగ్గరకు వచ్చి క్షమాపణ కోరుకునే దుస్థితి నిత్యం కనిపిస్తూనే వుంది.

మనిషి లేచినప్పటి నుంచి పడుకునే వరకు ఎన్నో పాపాలు చేస్తుంటున్నారు. అటువంటి మనిషికి నీతి నియమాలు లేకుండా దుర్మార్గపు మార్గంలో నడుస్తున్న వ్యక్తికి నీతి ఎక్కడ దొరుకుతుంది. భూమి మీద కొన్ని వేల కోట్ల దేవుళ్ళ దేవతలు ఇంకా పుట్టుకొస్తూనే ఉంటారు. కారణం మనిషిలో ఏర్పడిన మార్పు, ఆలోచన విధానం. ఎప్పుడైతే న్యాయం, ధర్మాన్ని అనుసరిస్తారో అప్పుడే నిజమైన మనిషిగా గుర్తించబడతాడు. మనిషిలో మార్పు రావాలని ఆకాంక్షిస్తున్నాడు కవి.

" దేవుళ్ళు దిగిరారు కామ్రేడ్
దేవుళ్ళు తయారయ్యే మట్టిబోమ్మలే
మనమే దిద్ది తీర్చే దిష్టి బొమ్మలు దేవుళ్ళు
మన అర్ధమూర్ఖత్వాలకూ మన అర్ధజ్ఞానానికి
మనమే తొడిగించిన పట్టు వస్త్రం – దేవుడు
మన భయాల్ని మన భ్రమల్ని దాచుకోవడానికి
మనమే కట్టుకున్న ఆలయం – దేవుడు" **(అఫ్సర్ కవిత్వం–పుట :84)**

అఫ్సర్ రచనల్లో హేతువాద ఛాయలు స్పష్టంగా కనిపిస్తాయి. కవి సమాజంలో చూసిన సంఘటన ఆయన జీవన విధానంలో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. దేవుని సృష్టించింది ఎవరంటే మానవుడే. తనను తాను ఒక రూపాన్ని సృష్టించుకొవడం జరిగింది. దేవుడు పేరుతో జరుగుతున్నటువంటి మోసాలను ఈ కవిత్వంలో చెప్పారు. మనిషి తనంతట తానే స్వయంగా, స్వేచ్ఛగా ఆలోచించాలిని, ఆ ఆలోచనల కారణాన్ని, సాక్ష్యాలను, అనుభవాలను ఆధారం చేసుకోవాలని హేతువాద నేపథ్యంలో ఆలోచన తీరు మారాలని చెబుతున్నారు. ఇటువంటివన్నీ కూడా మానవుని ప్రవర్తనలో భయాన్ని, భ్రమల్ని పోగొట్టుకోడానికి కారణం అవుతుంది. ఆధిపత్య ధోరణి కూడా దేవుళ్ళను సృష్టించిన విధానాన్ని ఈ కవితను చెప్పడం జరిగింది.

## 2.3.1.4. మానవతా దృక్పథం :

"ఇరవయ్యో శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన పాశ్చాత్య సిద్ధాంతాలలో మానవతావాదం ఒకటి. కాల్పనికోద్యమం లేవనెత్తిన వ్యక్తి స్వేచ్ఛ కంటే భిన్నంగానూ, విస్తృతమైన అర్థంతోనూ వాడుకలోకి వచ్చింది మానవతావాదం. వ్యక్తి స్వేచ్ఛను, భావ ప్రకటనా స్వేచ్ఛను మానవ మనుగడలకు, ఆలోచనలకు, జీవన విధానాలకు

సంబంధించి మానవతావాదం ప్రభావితం చేసింది. మానవతావాదం మనుషుల మధ్య పెనవేసుకున్న సాంఘిక దురాచారాల సంకెళ్లను తెంచడానికి ఉద్యమించింది. మానవత్వానికి అభ్యంతరమైన అన్నిరకాల అవరోధాల్ని ఎదుర్కోగలిగింది. మానవులందరికి స్వామ్యము, సామ్యము ఉండవలెనని ఎలుగెత్తి చాటినది. వ్యక్తి స్వేచ్ఛను బలపరిచినది. అంధ విశ్వాసాలకు స్వస్తి చెప్పి విజ్ఞాన చక్షుస్సు అందించినది. మానవతావాదానికి హేతువాదం కేంద్రబిందువు. సహేతుకమైన వైజ్ఞానిక జీవనసరళి మానవుల ఉన్నతికీ పరిపూర్ణత్వానికీ ఆధారమవుతుంది. మనుషుల అభిరుచులతోనూ, అభీష్టాలతోనూ ఆకాంక్షలతోనూ మానవతావాదం మమేకమై ఉంటుంది”**(జాషువా సాహిత్యం దృక్పథం-పరిణామం, ఆచార్య ఎండ్లూరి సుధాకర్, 2007, పుట:54)**

ప్రపంచీకరణ మానవ సమాజాన్ని మార్చేయటం ఒక పద్ధతి అయితే మానవ స్వభావాన్ని మార్చేయటం మరోప్రక్రియ. సమాజంలో మనిషి స్వార్థం, అసూయా తప్ప మనిషి మనిషికి సహాయం చేసే గుణం లేకుండా పోయింది. కాలం మారుతున్న ప్రపంచంలో మనిషికి  మానవత్వం లేకుండా జీవిస్తున్నాడు. అందుకే కవి అఫ్సర్ కవిత్వాన్ని పరిశీలిస్తే మానవతా దృక్పథం కన్పిస్తుంది. అఫ్సర్ కవిత్వంలో సామాజిక వాస్తవిక జీవితానికి సంబంధించిన మానవీయ చిత్రణలే ఎక్కువగా కనిపిస్తాయి.

“దుప్పట్లు కింద వణికిపోతున్న మానవత్వాని తట్టిలేపడానికి
ఉరికంబం ఎక్కిన లోపలి మనిషి వేళ్ళు తవ్వడానికి
లోలోపల చనిపోయిన ఎన్నో నమ్మకాల ఆఖరి ఆర్తనాదం ఇది
లోలోపల చెదిరిపోయిన
ఎన్నో మానవ ప్రతిబింబాల చిట్టిచివరి ఆక్రోశం ఇది
రాత్రంతా రోదిస్తుంది
స్వప్నిస్తున్న నిజలోకం అంచుమీద
ఒక మంచు గోళమై జారిపోతున్న స్వరంతో
ఆత్మనాభిలోంచి భూమధ్య రేఖకి విస్తరిస్తున్న స్వరంతో’

**[అఫ్సర్ కవిత్వం-పుట :121]**

సమకాలీన సమాజంలో మనిషి అజ్ఞానంలోనే జీవిస్తున్నాడనే చెప్పాలి. ఎందుకంటే స్వార్థపూరితమైన భావాలు కలిగి మనసులో ఇతరుల పట్ల మానవత దృక్పథం లేకుండా

తనను తాను మాత్రమే జీవిస్తున్నాడు. ప్రతి మనిషిలో మానవత్వం ఎప్పుడు పరిమళిస్తుందో అప్పుడే సమాజంలో ఒకరినొకరు కష్ట సుఖాలను పంచుకోగలుగుతారు. అఫ్సర్ కవికి మానవ సంబంధాల మీద వున్న ప్రేమ, మానవీయ విలువల మీద వున్న నమ్మకం స్పష్టంగా అతని కవిత్వంలో వ్యక్తమవుతాయి.

'ఒక గాయం, ఒక స్వప్నం, ఒక పుష్పం' అనే కవితలలో మానవత్వం, జ్ఞాపకాల గురించి, జీవితాన్ని గురించి వివరించారు.

" ఒక గాయం తెరుచుకోవాలి
చీకటి పడిన మనోభూమీ్మద ఒక సూర్య నేత్రం విచ్చుకోవాలి
లోపలి ఆత్మల మసక చీకట్లలో
మనల్ని మనమే ఆనవాలు పట్టలేనపుడు
సాయం సంధ్యాకాశాల సింధురాల్లోంచి
చీకటి కొండల్లోకి కోన రహస్యాల కోనల్లోకి
దారి మళ్ళుతున్నప్పుడు " **[అఫ్సర్ కవిత్వం–పుట: 142]**

ఈ కవితలో మానవ సంబంధాలు ఏ విధంగా అంతరించిపోతున్నాయో, భూమీ్మద మనుషులకు మనుషుల మధ్య అంతర్యం ఎలా ఏర్పడుతున్నాయో చెప్పారు. సమాజంలో మనిషికి మనిషి దూరమైపోతున్నాడు. వ్యక్తి అంతర్గత ఆలోచనలు కుట్రపూరితమైన స్వార్ధాన్ని పెట్టుకొని ఉండడం వల్ల మనిషికి, మనిషి పట్ల అంకితభావం లేకుండా మారిపోతున్నాడు. చిన్నప్పుడు మనిషి స్వేచ్ఛ జీవిగా ఉంటాడు. యవ్వన దశలో వచ్చినప్పుడు మనసులో అహం, అహంకారం మారి మనిషి స్వార్థపరుడిగా మారిపోతున్నాడు. మనిషి జీవితంలో సంభవిస్తున్నటువంటి మార్పులను మానవత్వం లేకుండా చేస్తున్నాయని కవి ఆవేదన చెందుతున్నాడు.

'చివరి సంధ్య' కవితలో తల్లిదండ్రుల వృద్ధ్యాప జీవితాన్ని తెలియజేస్తున్నారు.

" మరణం గూడు కట్టుకున్న దీపంలోంచి
పడమటి తలుపు మూసుకుంటున్న పగటి వెలుగు
అమ్మా,
ఈ దీపం నీడలో నేను
నేర్చుకున్న ఓనమాలు ఏ చీకటి కలుగుల్లోకి రాలిపోయాయి ?

నాన్నా,

నీ వెడల్పాటి భుజాల మైదానమ్మీద నేను

ఆడుకున్న ఆటలన్నీ ఏ బతుకు దృశ్యంలోకి ఇంకిపోయాయి? ”

**[అఫ్సర్ కవిత్వం–పుట :241]**

ఈ కవితలో తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటినుంచి పెంచి పెద్ద చేసి చివరికి వారు పెద్దవాళ్ళు అయ్యాక తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పట్టించుకోని స్థితిని చెప్పారు. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని ప్రతి తల్లిదండ్రులు వారి కోసం అహర్నిశలు శ్రమిస్తారు. బిడ్డలకి మంచి భవిష్యత్తు రావాలని ఎన్నో కలలతో జీవిస్తారు. చూస్తుండగానే పిల్లల ప్రపంచం వదిలి, పెద్దల ప్రపంచానికి వెళ్ళిపోతూ ఉంటారు. పిల్లలను గెలిపించడానికి తల్లిదండ్రులు ఎంతో శ్రమిస్తారు. చివరి దశలో తల్లిదండ్రులు పిల్లలపై ఆధారపడి ఉంటారు. కానీ వారిని రోడ్డున పడేస్తారు. చిన్నపుడు తల్లి మాతృ హృదయంతో పాలు ఇస్తుంది. తండ్రి తన భుజాలకు తోడు అవుతాడు. చివరికి తల్లిదండ్రులు మరణించాక పోగొట్టుకున్న కిరణాల మధ్య కొడుకు ఒంటరి జీవితాన్ని గడుపుతాడు. తల్లిదండ్రుల విలువలు వారు ఉన్నపుడు తెలియదు. వారు మరణించాక వారి విలువ తెలుస్తుంది. ఈ కవితలో తల్లిదండ్రుల గొప్పతనాన్ని గురించి వివరించారు.

‘అవును మైక్’ కవితను కవి మానవీయ చిత్రణ చేశారు.

“ మరణం కాసేపు

నీ యెదుట

యెవరూ యెవర్నీ పట్టించుకోని

హత్యల్లోకీ, ఆత్మహత్యల్లోకి

కాల్పుల్లోకీ, ఎదురు కాల్పుల్లోకి

ఆకలిలోకి, పిడచకట్టిన గొంతుల చావుల్లోకి

యెవరూ యెవరినీ పట్టించుకోని తనమే

అన్నిటికన్నా పెద్ద మరణం

కాదంటావా, మైఖేల్!” ” **[అఫ్సర్ కవిత్వం–పుట:423]**

మరణం అంటే ఏమిటి? చావు లేని మరణం అంటే ఏమిటి? అంటే వ్యక్తి చనిపోతే మరణం కాదు. సమాజంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తిని పట్టించుకోకపోవడం అనేది అసలైన

మరణం అంటాడు కవి. మనిషిలో మానవత్వం లేకుండా తన స్వప్రయోజనం మాత్రమే కోరుకునే వారికి అసలైన మరణం అని చెబుతున్నారు. కాలంతో పాటు మనిషి కూడా మార్పు చెందుతున్నాడు. మనిషి ప్రవర్తనలో ఉన్నటువంటి మార్పు కేవలం తనకు తానే జీవించాలి అనుకునే సంకుచిత భావాన్ని కలిగి ఉంటున్నాడు. మానవత్వం మరిచి ఇతరుల పట్ల జాలి, దయ, కరుణ వంటివి లేకుండా ఉంటున్నాడు. అదే అసలైన మరణం అంటూ కవి మనిషి పట్ల అసంతృప్తిని ప్రకటిస్తున్నాడు.

'అద్దంలో నిలబడి' కవితలో మానవత్వాన్ని గురించి వివరిస్తున్నాడు కవి.

" నీ చుట్టూ దట్టమైన అరణ్యంలా పేరుకున్న మనుషుల్లో వాళ్ళ కృత్రిమమైన నవ్వుల్లో వాటి నిస్సారమైన మండుటెండలో కాదు కాని.. నీలి నీలి ఛాయలో మాయ చేయని మబ్బుల్లో నిటారుగా నిలబడి ఆకాశంలో ఎక్కటంటే వొక్కటే సారి బిగ్గరగా ఏడ్చుకొని వచ్చేయ్ ఆ వచ్చే దారిలో నువ్వుంటావ్" **[అఫ్సర్ కవిత్వం-పుట:503]**

మానవత్వం అనేది మనషుల వ్యక్తిగత, సమాజ శ్రేయస్సును, ప్రగతిని పెంచే దిశగా పయనించాలి. సమాజంలో నైతిక విలువల మధ్య, సృజనాత్మకమైన జీవన విధానం కొనసాగాలి. అప్పుడే వ్యక్తికి, సమాజానికి అవినాభావ సంబంధం వుంటుంది. కవి అఫ్సర్ మనిషిని దట్టమైన అరణ్యంతో పోల్చుతున్నారు. కవితలో మనిషిని 'అరణ్యం' అనే ప్రతీక వాడడం జరిగింది. సమాజంలో మనిషిని మనిషిగా పట్టించుకునే స్థాయిలో లేరు. దట్టమైన అరణ్యంలా మనుషులు మనస్తత్వాలు ఉన్నాయని, మానవత్వం లేకుండా తనను తాను మాత్రమే సమాజంలో జీవిస్తున్నాడని, మనసులో ఎన్నో రంగులు పూసుకుంటూ బయట ప్రపంచంలో మంచివాళ్ళుగా నటించే వాళ్ళు చాలామంది సమాజంలో ఉన్నారని అందుకే కవి మనిషి మనిషిని ప్రేమించే దృక్కోణం రావాలని కోరుకుంటున్నాడు. మనసులో అల్లుకపోయిన చెడు ఆలోచనలు తొలగించుకుంటూ మనిషిలా బ్రతకాలని సామాజిక దృక్పథంతో కవి సమాజాన్ని లోతుగా పరిశీలిస్తూ మనుషుల మనస్తత్వాలను వివరించారు.

## 2.3.1.5. బహుజన దృక్పథం:

అఫ్సర్ బహుజనుల పట్ల జరుతున్న శ్రామిక దోపిడీని గురించి చెబుతూ సమాజంలో బహుజనుల జీవన స్థితిగతులను వివరించారు. బహుజనులంటే పీడిత వర్గానికి చెందిన వారిని బహుజనులుగా చెప్పవచ్చు. సమాజం శ్రమవిభజనపై ఆధారపడి, భౌతిక పరిస్థితులే ఆ సమాజ స్థితిగతుల్ని నిర్దేశిస్తుంటాయి. ఇలా నిర్దేశించడంలో పాలకుల, ఆధిపత్యవర్గాల

ప్రభావం పనిచేస్తుందని చెప్పేది సామాజిక వాస్తవిక దృక్పథమని, బహుజన దృక్పథం చెప్పవచ్చు.

"కవి తీసుకున్న వస్తువు ఒక వర్గాన్నికో, ఒక కులానికో, ఒక ప్రాంతానికో, ఒక మతానికో, ఒక జెండర్ లో చెందినట్లు పైకి కనిపించినా దానిలో చెప్పే సత్యానికి మాత్రం మానవీయ విలువలు ప్రాతిపదిక కావాలనే వాటితో బహుజన వాదం ముడిపడి ఉంది. ఏ సమాజంలో జీవిస్తున్న రచయితైనా తన దృక్పథాన్ని బట్టి రచన కొనసాగిస్తాడు. తీసుకునే వస్తువేదైన, దాని లక్ష్యం వైపు తీసుకెళ్తున్నాడో ఆ మార్గమే అ రచనా తత్త్వాన్ని, రచనా దృక్పథాన్ని తెలుపుతుంది." **(బహుజన సాహిత్య దృక్పథం –ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు –పుట:16)**

కవి అఫ్సర్ రాసిన 'నల్ల నినాదం' అనే కవిత బహుజన దృక్పథంతో రాసిన కవిత. వర్ణ వ్యవస్థలో శుద్ర వర్ణంగా చెప్పబడిన వాళ్లు అనేక కులాలుగా విభజించబడ్డారు. ఈ కులాలన్నిటికీ వృత్తులు ఆపాదించబడ్డాయి. వృత్తులన్నిటిలో శారీరక శ్రమ ఉంది. శుభ్రం చేసే అనేక పనులు ఈ కులాలకు అంటగట్టబడ్డాయి. వివిధ వృత్తులు పనిచేసే వాళ్లు కూడా కేవలం తమ శరీరాలను మాత్రమే ఉపయోగించి వృత్తి జీవనం చేస్తారు.

"నా తల కావాలని ప్రకటించబడింది
నొక మొండిదేహాన్ని
నా చేతుల్లో పెట్టి–
నేనంటే మొండెం తెగిన
మనిషినని చాటింపు వేయబడింది
నేను
చేతుల్ని లోహాలుగా మార్చి
రాళ్ళని పిండి చేస్తాను
చర్మాన్ని సాపు చేసి
బలిసిన కాళ్ళకి కవచాన్నవుతున్నాను
గొడుగునై వానతాళ్ళ నుంచి
అన్ని దేహాల్నీ కాపాడుకొస్తున్నాను" **[అఫ్సర్ కవిత్వం– పుట:247]**

వృత్తులపై ఆధారపడే శ్రమను చేసే వారికి శరీరమే ఉంటుంది. కానీ తలలు ఉండదనే ఒక ముద్ర ఉంది. తల, మొండెం అనేక శరీర నిర్మాణాలను ప్రస్తావించడం వల్ల ఈ సమాజంలో ఉన్న బహుజన శ్రామిక జీవితాలను గురించి చెబుతున్నాడు కవి. వృత్తులు చేసే వారికి తెలివి ఉండదని, బుర్ర ఉపయోగించరని కొంతమంది అంటారు. అయితే అటువంటి మాటలు శ్రామిక వర్గాన్ని బహుజన సమూహాల్ని కించపరచడం కోసమే అనే కోణంలో అర్థం చేసుకునే దుస్థితి ఏర్పడుతుంది. అధిపత్య సమాజం బహుజనులకి అప్పగించిన పనులన్నీ కూడా శారీరిక శ్రమతోనే కూడుకొని ఉంటుంది. కాబట్టి వృత్తి పని చేసే వారికి బుర్ర లేదని వారికి శారీరక శ్రమ మాత్రమే ఉందని అనడంలో ఒకలాంటి వివక్షతకి గురి అవ్వడం జరుగుతుంది.

బహుజన శ్రామికులు ఎంత శ్రమిస్తారో ఈ కవితలో దాగి ఉంది. చర్మంతో చెప్పులు తయారు చేయడం నుంచి, రాళ్లను కొట్టి ఇల్లు కట్టడం వంటి అన్ని పనులు దాదాపుగా బహుజనులే చేస్తారు. వీళ్ళు శ్రమను ఉపయోగించి కష్టపడతారు. ఆధిపత్య కులాలు బహుజన శ్రమను మాత్రమే చూస్తున్నారు గానీ ఆ శ్రమకు కారణం అయినా కుల, వర్ణ వ్యవస్థలు ఏమైతే ఉన్నాయో వాటిని చూడలేకపోతున్నారని కవి ఆవేదన చెందుతున్నాడు.

పోరాటం తిరుగుబాటు పేదరికానికి సంబంధించింది మాత్రమే కాదు. ఆ శ్రమకు పేదరికానికి మూలంగా ఉన్న కుల, వర్ణ వ్యవస్థల్లో చూడడం లేదనే విషయాన్ని ప్రశ్నిస్తున్నారు. కేవలం వర్గాన్ని చూడటం మాత్రమే కాదు. వృత్తుల శ్రమను గుర్తించాలని కవి ఆవేదన చెందుతున్నాడు. వృత్తి కులాల మీద ఆధారపడినటువంటి బహుజనుల శ్రమను గుర్తింపు ఇవ్వాలని కవి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

" చరిత్ర పుటలన్నీ
నా చెమటబిందువుల్తో రాస్తున్నవాళ్ళే
నన్ను మాత్రం మొండెం తెగిన విగ్రహాన్ని చేస్తున్నారు.
పరీక్షనాళికల్లో నా రక్తాన్ని ధారగా పోస్తున్నవాళ్ళే
నన్ను మాత్రం తలకీ మొలకీ కాకుండా చేస్తున్నారు
నా సర్వస్వాన్నీ తనలో వొంపుకొని
నా శిరస్సుని మాత్రం
వాళ్ళ పాదాల కింద నలుపుతున్నారు

వొట్టి తలల వెనుక కూర్చున్న
తలారుల వ్యూహాలన్నీ నాకు తెలుసు
నెత్తురంటని కళ్ళతో
చెమట తాకని చేతుల్తో
తెల్లవేళ్ళు రాస్తున్న చరిత్రల గురించి నన్నడక్కు"

**[అఫ్సర్ కవిత్వం– పుట:248]**

వృత్తి శ్రమనే చేస్తున్న బహుజనులు జ్ఞానం ఏదైతే ఉందో దానిని ఆధిపత్య కులాల వారు తమ పాదాల కింద నలిపిస్తున్నారని చెప్తున్నాడు కవి. ఈ సమాజం కోసం శ్రమ చేసే బహుజనులకు ఒక జ్ఞానం ఉంది. అట్లాగే వాళ్ళు చేసే పనుల వెనకాల ఒక సైన్స్ అండ్ టెక్నాలజీ దాగి ఉంటుంది. అటువంటిది వారికి జ్ఞానం లేదని చెప్పడంలో వారిని గుర్తించడం లేదని కవి చెబుతున్నాడు. చెప్పులు కుట్టడం, బట్టలు ఉతకడం, కుండలు తయారు చేయడం, రాళ్లను తయారు చేయడంలో ఒక సైన్స్ అనేది లేకపోతే, తెలివి అనేది లేకపోతే ఇవన్నీ ఎలా సాధ్యపడుతుంది. కాబట్టి ఆధిపత్య సమాజం వృత్తుల వారిని ఒక ప్రత్యేక స్థానాన్ని గౌరవాన్ని ఇవ్వాలని కవి ఆవేదన చెదుతున్నాడు. బహుజనలను విమర్శిస్తున్న వారిని కవి ప్రశ్నిస్తున్నాడు.

" లోకం తలకిందులైనా
నేను నా శిరస్సుపైనే
ఈ శరీరంపై సంచరిస్తానని నినదిస్తాను" **[అఫ్సర్ కవిత్వం– పుట: 248]**

వృత్తికారులపై ఎన్ని నిందలు వేసిన నా జ్ఞానంతోనే నిలబడతాను. నా శరీరాన్ని నీతలకాయలతో, నీ జ్ఞానంతో నేను మోయను. అట్లాగే నా శరీరం నా తలకాయతోనే, నా జ్ఞానంతోనే, నా ఆలోచనతోనే, నా స్పృహతోనే, నా చైతన్యంలోనే మోస్తాను ఇదే 'నల్లని నినాదం' అని పలుకుతున్నాడు. 'నలుపు' అనేది పీడితులకు, బహుజనలకు ప్రతీకగా వాడుతారు. ఒక సైద్ధాంతిక అంశాన్ని బహుజన తాత్వికతతో చెప్పినటువంటి కవిత. బహుజనుల జ్ఞానం పట్ల అపారమైన విశ్వాసంతో, అపారమైన గౌరవంతో ధిక్కారస్వరాన్ని కవి ప్రకటిస్తున్నాడు.

## 2.3.1.6. దళిత దృక్పథం:

సమాజంలో తరతరాలుగా అస్పృశ్యతకు గురై, మతంపేరిట, కులం పేరిట అణిచివేతకు గురై, వాటి మధ్య అంతరాలు, సంఘర్షణలు, వైరుధ్యాలతో సామాజికంగా,

రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా  సమాజానికి దూరంగా జీవిస్తూ అట్టడుగున బానిసత్వాన్ని అనుభవిస్తున్న వారు దళితులు. సమాజంలో వారి పట్ల వున్న వివక్షత వారిని సమాజానికి దూరంగా జీవించేలా చేస్తున్నాయి. నేటికి కూడా దళితుల జీవనం దుర్భరమైన స్థితిలోనే ఉందనే చెప్పాలి. సమాజంలో దళిత ప్రజల పట్ల వ్యతిరేకత  పోలేదనే చెప్పవచ్చు. అందుకే కవి అఫ్సర్ సమాజాన్ని తనదైన కోణంలో అధ్యయనం చేస్తూ, సమాజంలో దళితుల అస్తిత్వాన్ని తన కవిత్వంలో ప్రస్తావించారు.

అఫ్సర్ కవి రాసిన 'యానం వేమన ఏమనె' అనే కవితలో 'మాదేటి సుబ్రహ్మణ్యం' అనే దళితుని గురించి చెప్పిన కవిత. దళితుల జీవన విధానంలో జరుగుతున్నటువంటి వివక్షతను ఈ కవితలో ఆవేదన వ్యక్తపరుస్తున్నారు కవి.

"ఎవడు పుట్టిన ఆడదానికేగా
ఏ ఆడదైతేనేం
ఎవడు పుట్టినా రక్తంలోంచేగా
ఏ రక్తం అయితేనేం, మరి
నా ఇస్తిరి దూరంగా ఎందుకు పెట్టివి నా దొరా నా రాజా
అని ఈ భుమికెదురుంగా నిలబడి
సూర్యుడిలా నువ్వు నన్ను పొడుస్తూనే వుంటావా "

**[అఫ్సర్ కవిత్వం– పుట: 176]**

కవి యానం వెళ్ళినప్పుడు ఒక దళితుడు వేమన పద్యాలు, పల్లె పాటలు పాడుతూ ఇన్నాళ్ళుగా రాస్తున్న మీకు 'మా కష్టాలు కనిపించాయా' అనే మాటకు కవి హృదయం చలించి ఈ కవిత రాయడం జరిగింది. ఈ కవిత కాలానికి కారంచేడు సంఘటన, పాదిరి కుప్పం సంఘటన, చుండూరు సంఘటనలు జరిగి ఉన్నాయి. దళితేతరులు, దళిత రచయితలూ అప్పటికే విభిన్న ఉద్యమాలు, భావజాలాలు వెలబడ్డాయి. అటువంటి నేపథ్యంలో మాదేటి సుబ్రహ్మణ్యం ప్రశ్న కవిని ఆలోచింప చేశాయి. అందుకే కవి కవితలో దళిత అస్తిత్వ స్వరాన్ని వినిపించారు.

భారతదేశం వివిధ మతాలకు, విభిన్న కులాలకు, విభిన్న సంస్కృతులకు సమ్మేళన రూపం. అటువంటి దేశంలో దళితులు అంటరానివారుగా, అస్పృశ్యులుగా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. అందరికీ తల్లి ఒక్కటే. ఎవరు పుట్టిన స్త్రీకే పుడతారు. అటువంటిది

దళితులను ఎందుకు సమాజానికి దూరంగా ఉంచుతున్నారు. ఈ వ్యవస్థలో దళితులు కులం, జాతి, మతం, రంగు అంటూ వివక్షతకు గురవుతున్నారు. పుట్టిన ప్రతీ జీవి మనిషి రక్తం ఒకటే కదా, కానీ వర్ణాలు ఎందుకు? అంటూ కవి ప్రశ్నిస్తున్నాడు. సమాజంలో దళితుల పట్ల కవి గొంతెత్తుతున్నారు. నేటికి దళితులపై వివక్షత సమకాలీన సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. అగ్రకులాల ఆధిపత్యం దళితుల పట్ల వివక్షత భావం సమాజంలో పేరుకుపోయింది. దళితులు అంటే జాతిహీనులుగా ముద్ర వేయడం, సమాజానికి దూరంగా వెలివేయబడడం ఈ రకమైన వివక్షత దళితులపై జరుగుతూనే ఉన్నాయి. సమాజంలో దళితుల జీవనం మారలేదని దళితుల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కవి.

'శిరోముండనం' అనే కవిత తూర్పుగోదావరి జిల్లాలోని దళితులను శిరోముండనం చేయించడం వల్ల కవి దానికి ప్రేరణగా కవితను రాయడం జరిగింది.

" కాళ్ళకు కాళ్ళు
చేతులకు చేతులూ తెగతెంపుకొని
వొట్టి మొండేల మీద
వూరేగింపులు తీస్తున్నాం
పూటపూటకీ
మా గుడిసెల్లోంచి
మమ్మల్ని లాక్కువచ్చి
నడివీధుల్లో వస్త్రాలు అపహరిస్తున్నా
కిమ్మనడం లేదు చూసావా? " **[అఫ్సర్ కవిత్వం– పుట:267]**

1996లో తూర్పుగోదావరి ప్రాంతంలో దళితులకు శిరోమండనం చేయించిన ఘటన అందర్నీ కలిసివేసింది. రాజకీయ కుట్రల వల్ల దళిత యువకులను శిరోముండనం చేయడం జరిగింది. వాటికీ సంబంధించిన సమాచారం కథనాలుగా వెలువడ్డాయి. దళితులను చిత్రహింసలకు గురి చేశారు. ఎన్నికల సమయంలో రిగ్గింగ్ను అడ్డుకోవడంతో తమకు శిరోముండనం చేయించారని కొంతమంది ఆరోపణ చేయడం జరిగింది. ఇటువంటి సామాజిక వివక్షత దళితులపై అగ్రకులాధిక్యత కొనసాగుతూనే ఉంది.

రాజకీయ అధికారంతో అమాయక దళిత ప్రజలపై ధిక్కారాన్ని ప్రకటించి సమాజంలో వారికి అస్తిత్వం లేకుండా చేస్తున్న దుస్థితి కనిపిస్తుంది. దళితుల పట్ల

సాంఘికపరమైన వివక్షత నేటికి కొనసాగిస్తూనే వుంది. ఆర్థికపరంగా దయనీయస్థితిని వెనకబాటుతనాన్ని అనుభవిస్తున్నారు. అందుకే కవి 'వొక్క ఖద్దరు తప్ప ఇంకే రంగు కనిపించడం లేదు, నిజంగా నిజమే మాట్లాడతా తలవంచి అయినా' అంటూ రాజకీయ నాయకులు దళిత ప్రజల పట్ల సమాజంలో వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నటువంటి దృశ్యాన్ని కవితలో సామాజిక కోణంలో అధ్యయనం చేశారు.

" మొండిగా ఇంకెప్పుడు చిగురు వేయకుండా
నా తల్లివేళ్ళని తెంపేయకండి
అయ్యా
సామూహిక శిరోముండనం వేళయ్యింది
కాస్త తలలు వంచండి
లేదా
అరచేతుల్లో తలదాచుకొని నిలబడండి
వొక తల ఒక్కసారే కాదు
అనేక సార్లు ఖండించబడును " **[అఫ్సర్ కవిత్వం– పుట:269]**

సమాజంలో కుల అహంకారాలకు, దాడులకు, హింసలకు నేటికి దళితుల పరిస్థితి రుపుమాపలేదని చెప్పవచ్చు. దీనికి కారణం మనిషిలో ప్రజ్వలిస్తున్న స్వార్థం, అహంకారం, ఆధిపత్యం. దళితులను సమాజం నుంచి వెలివేయడం, అచివేయడం, వివక్షత చూపడం అనేది ఇంకా కొనసాగుతూనే వుంది. సామూహిక శిరోముండనం లాంటివి కూడా అక్కడక్కడ సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. మనుషుల్లో పేరుకుపోయిన కుల, మత, జాతి, వర్ణ భేదాల వ్యవస్థలో దళితుల పట్ల అగ్రకులాధిక్యతను, వ్యతిరేకతను కవి తూర్పుగోదావరిజిల్లాలో జరిగినటువంటి దళితుల శిరోముండనంపై కవితాత్మకంగా సామాజిక కోణంలో పరిశీలించారు.

'ఊరవతలి దుఃఖం' అనే కవిత దళిత సంఘీభావాన్ని తెలిపే కవిత. దళిత సామాజిక వర్గపు పరిస్థితిని ప్రతిబింబం చేసిన కవిత. దళితుల మీద జరిగిన దాడులను కొనసాగుతున్న వివక్షతను నిరసిస్తూ, దళితుల స్వరంలో నుంచి రాసినటువంటి కవితగా చెప్పవచ్చు.

"నువ్వు కారణాలు వెతుకుతున్నావు
నేను పోయిన ప్రాణాలు వెతుక్కుంటున్నాను

ఆయుధం చేతికి చిక్కినప్పుడు
నువ్వెప్పుడైనా వృధా చేశావా?
యుద్ధం కమ్ముకొచ్చినప్పుడు
నువ్వు ఏ పక్షమో నాకు తెలియదా?
ఇక ఈ చరిత్రని నేను
ఏకలవ్యుడి తెగిపోయిన బొటనవేలితో రాస్తున్నాను
ఇక్కడ నువ్వు చెప్పే సవాలక్ష కారణాలు
నీకు నిజమైతే కావుచ్చు.
నాకు మాత్రం అవి
హిమాలయాలకన్నా ఎత్తయిన అబద్దాలు" **[అఫ్సర్ కవిత్వం– పుట:249]**

దళిత సమాజాన్ని కులాధిపత్యంలో హతమార్చిన సమాజాన్ని కవి నిలదీస్తున్నారు. దళితుల మీద హత్యకాండ దేశంలో అనేక చోట్ల జరిగింది. కారంచేడు, చుండూరు మొదలైన సంఘటనలు దళితులను కారణాలను వెతుక్కుంటూ చంపబడ్డారు. అందుకే కవి 'ఏకలవ్యుడు తెగిపోయిన బొటనవేలుతో చరిత్రను తిరగరాస్తున్న' అని అంటున్నారు. చరిత్ర ఎప్పుడు కూడా ఆధిపత్య వర్గాల దృష్టి కోణం నుంచి రాయడం జరుగుతుంది. ఆధిపత్య పాత్రలన్నీ కూడా ఉదాతపాత్రులైతుంటాయి. పీడితుల చరిత్రను పిడితులై రాసుకోవడం గురించి చెప్తున్నాడు కవి. బాధ, ఆవేశం కలగలిపిన తీవ్రమైన భావాన్ని దళితులను చిత్రీకరించడం జరిగింది.

" నేనెవరైతేనేం
కాళ్ళు చేతులూ విరిచికట్టి
నన్ను తలకిందులుగా తగలబెట్టడానికి,
దేహాన్ని చుట్టకట్టి
నన్ను ఏ తుంగలోనో పారేయడానికి,
ప్రతి ఏడూ పంట కోసినట్టు
నా ప్రాణాల్ని నువ్వు కోసుకుపోవడానికి.
నా రక్తంతో తడిసిన కళ్ళతోనే
ఇంకా అబద్ధాలు చెప్పకు

నా కంఠాన్ని తెగ్గేసే కత్తితోనే

ఇంకా నా వెన్ను తట్టకు"  **[అఫ్సర్ కవిత్వం– పుట: 250]**

దళితుల అణిచివేత, దోపిడీ, హింసాత్మకమైన హత్యలు దారుణంగా దళిత సమాజాన్ని కలిచివేసింది. దానికి కారణం అగ్రవర్ణపు అహంకారం. కారంచేడు, చుండూరు సంఘటనలు దళిత సమాజాన్ని భయాన్ని గురిచేశాయి. రాజకీయ నాయకుల దౌర్జన్యం ఒకవైపు, అగ్రవర్ణాల దాష్టికం మరో వైపు. దళిత సమాజాన్ని చిన్నాభిన్నం చేస్తున్నాయి. దళితులపై దాడులకు సాక్ష్యాలు ఉన్నప్పటికీ నిజాన్ని అబద్ధంగా మార్చివేసి వ్యవస్థను తమ అధీనంలో పెట్టుకోవడం అనేది సమాజంలో కనిపిస్తుంది. చెట్టుకు కట్టేసి కాల్చిన కంచికచేర్ల కోటేశ్, కారంచేడు, చుండూరు లాంటి సంఘటనల గురించి కవి సామాజిక స్పృహతో దళితులపై జరుగుతున్నటువంటి దాడులను తన కవిత్వంలో ప్రతిపాదించారు.

" నీ అహంకారం గోతాముల్లో

కుళ్ళిన దేహాలన్నీ నా అక్షరాలే.

క్షమించు దొరా,

కవిత్వం నీ బాంచ కాదు

–అది శిరసెత్తిన నాగలి

కవిత్వం నీ వెన్నెల్లో ఆడపిల్ల కాదు

–అది చీకట్లో నల్లపులి

అసలు మాట చెప్పమంటావా చివరికైనా?

నిన్ను ఎలాగైనా సుఖపెట్టడానికి

నా కవిత్వం

ఈ దేశపు రాజ్యాంగం కాదు"  **[అఫ్సర్ కవిత్వం– పుట:251]**

పై కవితలో దళిత అస్తిత్వానికి ముందున్న కవిత్వం నిజ జీవితాన్ని ప్రతిబింబించిన తీరును చెప్పారు. భావ కవిత్వం అంటే దళిత అస్తిత్వ కవితలు రావడం కంటే ముందు ఉన్న భావుకతతో కూడిన కవిత్వం. అందుకే కవి 'కవిత్వం నీ వెన్నెల్లో ఆడపిల్ల కాదు, అది చీకట్లో నల్లపులి' అని అంటున్నారు. భావకవిత్వం రాసినప్పుడు అప్పట్లో ఒక రొమాన్స్ మాత్రమే పరిగణించబడింది. నిజ జీవితాన్ని ప్రతిపాదించలేదు. తిలక్ రాసినటువంటి 'అమృతం కురిసిన రాత్రిలో' 'కవిత్వం వెన్నెల్లో ఆడుకునే ఆడపిల్ల' దానికి బదులు కవి అఫ్సర్ కవిత్వాన్ని

'వెన్నెల్లో ఆడపిల్ల కాదు, అది నల్లపులి' అని అంటున్నారు. నలుపు పీడిత సమాజానికి ప్రతీక. కవి దళితుల పక్షాన నిలబడి, సమాజంలో దళితుల నిజ జీవితాల్ని ప్రతిబింబిచేలా తన కవిత్వాల్లో కవి కవిత్వీకరించారు.

'నెత్తుటి చౌక్కా స్వగతం' కవిత్వంలో దళితుల అణిచివేతను చెప్పడం జరిగింది.

" గొంతెత్తిన ఆ దళితుల్ని చంపి, గోతాముల్లో చుట్ట చుట్టి కట్టేశాం"

యింకో తురకని కనబోతున్న ఆ తురకదాని గర్భంలో పిండాన్ని శూలంతో పొడిచేశాం. జై హింద్!"

"తరిమి తరిమి కొట్టి మరీ చంపాం ఆ తురక వాణ్ని గోమాంసం కొని తీసుకు వెళ్తున్నప్పుడు!"

"మా గోమాతని యెట్లా ముక్కలు చేశాడో వాణీ అన్ని ముక్కలు చేశాం, తెలుసా?

**[అఫ్సర్ కవిత్వం– పుట:515]**

సమాజంలో దళిత, బహుజన, మైనారిటి ప్రజలను ప్రతిచోట అణచివేయడం జరుగుతుంది. ఆధిపత్యకులాల అహంకారం కింది వర్గాల ప్రజల జీవితాలను మార్చేస్తున్నాయి. వారిని చంపి గోతాముల్లో చుట్టిన సంఘటనను, అలాగే ముస్లిం స్త్రీ గర్భంతోనే ఉండగా గర్భంలో పిండాన్ని శులంతో పొడిచిన సంఘటన, ముస్లింలను గోమాంసం తీసుకు వెళ్ళిన్నపుడు తరిమి తరిమి చంపిన ఘటన ఇవన్నీ సమాజంలో ఉన్నటువంటి ఆధిపత్య వర్గాల వారు దారుణమైన హింసకాండను పాల్పడం జరిగింది. ఈ రకంగా సమాజంలో నిత్యం కులం, మతం అంటూ హింసను సృష్టించి దాడి చేయడం జరిగింది. వర్ణ వ్యవస్థలో కిందివర్గాల ప్రజల జీవన స్థితిని చెప్పారు కవి.

'రోహిత్ కోసమే కాదు' కవితలో సెంట్రల్ యూనివర్సిటీ దళిత విద్యార్థి రోహిత్ ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో ఈ కవిత రాయడం జరిగింది.

" నొప్పెడుతుందని చెప్పుకోలేని
నొకలాంటి రాత్రిలోంచి
యికోలాంటి రాత్రిలోకి వెళ్లిపోయావే తప్ప
రెండు కలల మధ్య
చావుని మాత్రమే అల్లుకుంటూ పోయావే తప్ప యెవరి చీకట్లోకి నువ్వు
నీ దేహంతో సహా గబుక్కున దూకేశావో,

యెవరి గోడల్ని

పిడిబాకులాంటి పిడికిళ్ళతో బాదుకుంటూ వుండిపోయావో"

**[అఫ్సర్ కవిత్వం– పుట:525]**

దళిత సమజం పట్ల వ్యతిరేకత ఇంకా కొనసాగుతూనే ఉంది. కిందివర్గ ప్రజలు ఎక్కడికి వెళ్లిన అడుగడుగున వివక్షత చూపడం అనేది సమాజంలో అడుగడుగునా కనిపిస్తూనే వుంది. వ్యవస్థలోని లోపాలు, అగ్రకులాల ఆధిక్యత మధ్య సన్నగిల్లుతున్నటువంటి తరుణంలో దళిత ప్రజల హక్కుల్ని పొందనీయకుండా కాలరాస్తున్నటువంటి సమకాలీన సమాజంలో దళితులపై దాడులు, వివక్షత జరుగుతూనే ఉన్నాయి.

రోహిత్ వేముల మరణం కూడా దేశాన్ని కలిచివేసిన సంఘటన. ఒక విద్యార్థి ఎన్నో ఆశయాలతో భవిష్యత్తును కలలు కంటున్నా తరణంలో కులవివక్షత కారణంగా ఒక విద్యార్థి మరణానికి దారితీసింది. విద్యార్థి హక్కుల్ని కాలరాస్తున్న వ్యవస్థ రోహిత్ మరణానికి కారణమైంది. దీనికి ప్రధాన సమస్య కులవ్యవస్థలో జరుగుతున్న వివక్షత. అగ్రకులాల ఆధిక్యత సమాజంలో కీలకంగా మారిపోయింది. రోహిత్ వేముల మరణం విద్యార్థి లోకానికి, దళిత సమాజానికి తీరని లోటుగా మిగిలిపోయింది. అందుకే కవి 'యి శరీరమంతా వురితాడై సలుపుతోంది నన్ను' అంటూ వ్యతిరేకత భావాన్ని ప్రదర్శిస్తున్నారు. వ్యవస్థలోని లోపాలని ఎండగడుతున్నారు.

## 2.3.1.7. నిరుద్యోగ సమస్య:

భారతదేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా వుంది. కానీ, విదేశాల్లో నిరుద్యోగానికి అడ్డం పట్టే పరిష్కార మార్గాలు ఉన్నాయి. సామాజిక భద్రతా వ్యవస్థ లేకపోవడం, పేదరికం వంటి కారణాలతో దేశంలో చాలామంది ప్రజలు కేవలం తమ ప్రాణాల నిలుపుకోవడానికి అవసరమైన మేరకే సంపాదించగలుగుతున్నారు. భారతదేశంలో చాలామంది నిరుద్యోగులు తమ కుటుంబాలపైనే ఆధారపడుతున్నారు. ఉపాధి కొరత కారణంగా, తక్కువ మంది చేయగలిగిన పనిని చాలామంది పంచుకుంటున్నారు. ఈ రకమైన సమస్యల వల్ల నిరుద్యోగం పెరిగిపోతుంది. కవి అఫ్సర్ 'డౌన్ టర్న్ : కొన్ని స్వగతాలు' అనే కవితలో కవి నిరుద్యోగ సమస్యను చిత్రించారు.

" అడుక్కోవడం ఒక ఫన్ కాదురా నా యబ్బ

ఇల్లు పోయింది

వాకిళ్ళు అసలే లేవు
పిచ్చి బంతాటల యుద్ధం అనే ఉద్యోగం వోడింది
ఇంతకు ముందు అప్పు అప్పనంగా పుట్టేదా
ఇప్పుడాదీ లేదు
అమ్మాతోడు,
ఈ క్రాస్ రోడ్డు మీద నిలబడి
ప్లేకార్డు మీద నేను చూపిస్తున్నా మాటలు
నా పెదవి మీద ఆత్మహత్య చేసుకోలేక
కక్కుతున్నా నెత్తుటి చుక్కలు ” **[అఫ్సర్ కవిత్వం-పుట:405]**

ఈ కవితలో వర్తమాన సమాజంలో నిరుద్యోగ పరిస్థితి ఏ విధంగా ఉందో చెప్పారు. విదేశాల్లో కొంతమంది తమకు ఉన్న ఉద్యోగం వుడిందని కొంతమంది ప్లే కార్డులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న స్థితిని కవి సామాజిక కోణంలో చెప్పారు. ‘ఉద్యోగం లేకపోతే బతుకు భారం అవుతుందని తెలిసి కూడా ఎలాగోలా బతికేయాలి’ అంటూ నిరుద్యోగ సమస్య చిత్రీకరించారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, కాలంతో పాటు జీవించాలని, చేసిన ప్రతి పనిలో సంతోషం ఉండేలా చూసుకోవాలని నిరుద్యోగ సమస్య వల్ల బాధపడే వారిని ఉద్దేశించి కవి చెప్తున్నారు. అడుక్కోవడంలో తప్పేముందని, ఇల్లు వాకిలి లేదంటూ నిరుద్యోగుల అస్తిత్వ గోడును వినిపిస్తున్నాడు కవి.

రాజకీయ నాయకులు చేస్తున్నటువంటి అన్యాయాన్ని దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం పరిష్కారం చెప్పకుండా తమ పాలన కాలంలో స్వలాభం మాత్రమే చూసుకుంటున్న పరిస్థితి ఇలా అంటున్నారు

“ఈ దేశంలో మొగుడు ముండాకొడుకు
ఎప్పుడూ శాశ్వతం కాదు
కనీసం మూన్నాళ్ళ ముచ్చటా కాదు
నా వుద్యోగం వూడిన మర్నాడే
వాడి కన్న పేగుల్ని నా మెడచుట్టూ వేలాడదీసి
ఎటో వెళ్ళిపోయాడు వాడి కడుపొక్కటే పట్టుకుని
ఎప్పుడో తగలడ్డాడు మళ్ళీ

నా దగ్గర డబ్బు వాసన వేసినప్పుడు "                    **[అఫ్సర్ కవిత్వం–పుట: 406]**

ఈ రకమైన ధోరణి రాజకీయ నాయకులు ప్రభుత్వం విధానాన్ని విస్మరించి సామాన్య జనాలపై ప్రభావం చూపిస్తూ, నిరుద్యోగ సమస్యల వల్ల యువకులు జీవన ఉపాధి లేక సమాజంలో పడుతున్న కష్టాలను ఈ కవితలో చిత్రించడం జరిగింది.

## 2.3.1.8. వలస జీవనం:

కవి అఫ్సర్ తన కవిత్వంలో సమకాలీన సమాజంలో వ్యక్తికి సమాజంతో వున్న సంబంధాన్ని గురించి వివరించారు. సమాజంతో కవికి వున్న అనుబంధాన్ని, బంధాన్ని తన కవిత్వ రచనల్లో ప్రస్తావన చేశారు. కవికి ఊరుతో వున్నా మమేకం సామాజిక అస్తిత్వ కోణంలో కవిత్వీకరించారు. అఫ్సర్ రాసిన 'తీరాలు వాటి గమ్యాలూ' కవితలో అస్తిత్వ దృక్పథాన్ని పరిశీలించినట్లయితే

"ఎంతమందిని దాటుకుంటూ వెళ్తావ్ యీ పొద్దు వాలేటప్పటికి? ఎన్ని మాటలు నిజంగా నీవే అనుకుంటావ్ యీ ధారాళమైన వాక్యాల ఆఖర్న– నిన్నెవ్వరూ అడగరు కాబట్టి నీ పొలిమేరల్లో ఇంకెవరూ నీ వూసే ఎత్తరు కాబట్టి నువ్వొక అంకెలానో, యింకేదో గుర్తింపు పత్రం కింద దాక్కున్న రహస్యంలానో, నీకూ తెలియదు, రాత్రి నిద్రపోయేటప్పుడు కచ్చితంగా సూర్యుడు తూట్లు పొడుస్తూ వస్తాడు నీలోకి–"   **[అఫ్సర్ కవిత్వం– పుట:463]**

ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశంలో వెళ్లినాక మన తీరాలు దాటుతున్నటువంటి క్రమంలో ఎంతో మందిని విడిచి వెళ్ళిపోతూ ఉంటాం. కొన్నాళ్ళకి వారిని మర్చిపోతూ ఉంటాం. కానీ విడిచిన నేల, ఊరు, జ్ఞాపకాలు ఎప్పటికీ మనసులోని వెంటాడుతూనే ఉంటాయి. అయితే వలస జీవనంలో పుట్టిన నేల మీద అభిమానం, ప్రేమ, ఆప్యాయతలు అన్నీ కూడా విడిపోవు. కాబట్టి ఏ తీరాల్లో చిక్కుముడిలో ఉన్నప్పటికీ తల్లి వంటి నేల మీద జ్ఞాపకాలు మదిలో ఎప్పటికీ ఊగిసిలాడుతూనే ఉంటాయని కవి భావన.

'ఇంటి వైపు' కవితలో అస్తిత్వ సంఘర్షణ పరిశీలిస్తే .....

" చాలా కాలం తరువాత వెళ్తున్నానా వూరికి,
ఇంటికి,
నా వుద్వేగాల తొలి ఆనవాళ్ళకి.
కంటి మీద యీ కునుకు బరువుగా వుంది
కాళ్ళ కింద యిప్పటి నేల కరుకుగా వుంది

కళ్ళు యింకో ఆకాశంలోకి యెగిరే పతంగిలా అస్థిమితంగా.

అక్కడందరికీ

అక్కడన్నిటికీ

నా యీ అలికిడి వినిపిస్తూనే వుందేమో!" **[అఫ్సర్ కవిత్వం– పుట:466]**

వలస జీవనం నుంచి తన పుట్టిన నేల వైపు నడుస్తున్నప్పుడు చాలా కాలం తర్వాత మనసులోని రగిలే ఉద్వేగాలతో వెళ్తూన్నా సన్నివేశాన్ని చెబుతున్నారు కవి. ప్రతి ఒక్కరికి ఊరు ఉంటుంది. ఏ కారణం చేత అయిన ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పటికీ ఎప్పుడో ఒక్కసారికైనా తన పుట్టిన నేలకి రాక తప్పదు. అటువంటి క్రమంలో ఎన్నో జ్ఞాపకాలు, ఉద్వేగాలు, మదిలో నెమరువేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రయాణాలు దూరాలు ఎన్ని చేసినా, ఇంటికి వెళుతున్న సమయంలో అడుగుల లెక్కపెట్టకుండా ఉండలేం. ఇంటికి ఎంత దూరంలో ఉన్నామా అనిపిస్తూనే ఉంటుంది. అదో తెలియని అనుభూతి. అస్తిత్వ కోణంలో జీవించే మనిషి భావాలు ఈ కవితలో కనిపిస్తుంది. అందరికీ వూరి మీద, ప్రేమ, జ్ఞాపకాలు స్నేహితులతో కలిసి అడుకున్న చెరువుగట్లు అన్ని కూడా ఇంటివైపు వెళ్తున్నటువంటి కవి జ్ఞాపకాలతో నడిపిస్తున్నాయని చెప్పవచ్చు.

'నీది కాని వాన!' అనే కవిత్వంలో అస్తిత్వాన్ని చెబుతూ వలస జీవనాన్ని చెప్పడం జరిగింది.

" తెల్లారు జాము వానలో తడుస్తూ

యిల్లూ ఊరూ వదిలి

పరిగెత్తుతూ వెళ్తాను, ప్రపంచం వైపు

నన్నలా పరిగెట్టించే ఈ ప్రపంచంలో

అసలేమైనా వుందో లేదో

వున్నా అది నాదో కాదో

వెతుక్కునే వ్యవధి కూడా

దొరకనివ్వని వుక్కిరిబిక్కిరిలో వెళ్ళిపోతాను"**[అఫ్సర్ కవిత్వం– పుట:469]**

జీవనోపాధినికై బతుకుదెరువు కోసం ఊరు దాటాక తప్పని పరిస్థితి. ఒకవైపు ప్రపంచీకరణ కూడా కారణమనే చెప్పాలి. అందుకే మనిషి ఊరు, ఇల్లు వదిలి తప్పనిసరిగా వెళ్ళడం జరుగుతుంది. తనకు తెలియని ప్రపంచంలోకి ప్రపంచం వైపు వెళుతున్న

సమయంలో అస్తిత్వ ఆనవాళ్ళకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రపంచంలో ఏమైనా ఉందా అంటే అది వెతుకులాటలోనే తన అస్తిత్వాన్ని వెతుక్కునే పరిస్థితి. పరిగెడుతున్న ప్రపంచంలో ఎన్నో బాధలు, కష్టాలు ఉన్నప్పటికీ కొట్టుమిట్టాడుతున్న మనిషి జీవనం ఏ విధంగా ఉందో 'నీది కాని వాన!'లో చెప్పడం జరిగింది.

'Take me home, country roads' అనే కవితలో అస్తిత్వ దృక్పథం కనిపిస్తాయి. తెలుగు ప్రసిద్ధ కవులు కవిత్వ శీర్షిక ఎంపికలో నూతన పద్ధతులను అనుసరించారు. అఫ్సర్ కూడా ఈ పద్ధతిలోనే వస్తు విన్యాసం కోసం లేదా భావాన్ని భావోత్మకంగా చెప్పడం కోసం ఈ నూతనమైన శీర్షికల ద్వారా తన భావాలను తెలియజేశారు. ఈ క్రమంలోనిదే 'Take me home country roads' కవిత

" మా వూరెలా వుందో గుర్తులేదు
అన్నీ విడిచి వచ్చిన వివస్త్ర ఆత్మ
వొంటి మీది తెల్ల వస్త్రం నా మనసుని విప్పదు
నీ భాషలోకి వొదిగిపోయాను
నా అన్ని వుద్వేగాలతో, నేనూ
నా ఆవేశాలతో " **[అఫ్సర్ కవిత్వం– పుట:395]**

'బ్రైస్' అనే విద్యార్థితో వెళ్ళినప్పుడు కవికి అతని చూశాక తన ఊరు ఎలా ఉందో, జీవనోపాధికోసం పుట్టిన నేల, వూరు వదిలి వచ్చినపుడు తన ఊరి జ్ఞాపకాల నెరవేసుకుంటున్నాడు కవి. 'అన్నీ విడిచి వచ్చిన వివస్త్ర ఆత్మ' విదేశీ భాషలోనే తన ఉద్వేగాలను వొదిగిపోయినా వలస జీవితాన్ని చెప్తున్నాడు కవి. తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో వలస వారి జీవనంలో ఒక భాగం. వారి జీవనాన్ని చిత్రించడం కోసమే అన్నీ విడిచి వచ్చినాననే మాటను ప్రయోగించినట్లు తెలుస్తుంది.

'నీరెండలో వూరు' కవితలో కవి అఫ్సర్ వూరు ప్రత్యేకతను చెప్పడం జరిగింది. శ్రీశ్రీ రాసిన 'బాటసారి' కవిత్వంలో ***'కూటికోసం, కూలికోసం పట్టణంలో బ్రతుకుదామని......*** అనే కవిత్వంలో వలస జీవనాన్ని చెప్పారు. పని చేయడానికి పట్టణానికి బయలుదేరిన ఒక పిల్లవాడు తల్లి మాటను లెక్క చేయకుండా వెళ్ళి అక్కడ పడిన ఇబ్బందులను కవి శ్రీశ్రీ చెప్పడం జరిగింది. అలాగే కవి అఫ్సర్ కూడా వలస అన్నది కేవలం శ్రామిక పని చేసుకునే వారు

మాత్రమే కాదు, తమ ప్రాంతాన్ని వదిలి ఉద్యోగం కోసం, చదులకోసం వెళ్ళిన వారు కూడా వలసలుగా భావిస్తున్నారు.

గ్రీకు సామ్రాజ్యాధిపతి అలెగ్జాండర్ కూడా ప్రపంచాన్ని జయించాలని ఎంతో ఆశతో ప్రపంచంపై దండెత్తి రావడం జరిగింది. అతను ఉన్న ప్రాంతంలో సంపాదన, ఐశ్వర్యం ఉన్నప్పటికీ ఇంక కావాలనే దృక్పథంతో ప్రపంచాన్ని జయించాలానే భావన వుండేది. ఇది ఒక రకంగా వలస జీవనమనే చెప్పవచ్చు. అందుకే అఫ్సర్ 'అ ఆకాశం ఈ ఆకాశం కాదు' అనే మాట వాడటం జరిగిందని చెప్పవచ్చు

" దిగాలు పడిన దేహాల మీద
వొక గోరువెచ్చని నీడని వొంపి
అ ఆకాశం ఈ ఆకాశం కాదు
ఈ పక్షులు ఈ పక్షులు కావు
ఆ చెట్టు ఈ చెట్లు కావు
ఏ వూరు ఇంకో వూరు కాదు
అప్పుడప్పుడు వెనక్కి చూడు
దాటి వచ్చిన వూరు ఏమంటుందో విను " **[అఫ్సర్ కవిత్వం– పుట: 400]**

జీవితం అంతర్గత ప్రవాహం లాంటిది. అది ఎప్పుడు మారుతూనే ఉంటుంది. ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతంకి వెళ్ళినప్పుడు అక్కడ భాషా, సంస్కృతి అన్నింటిని కూడా మమేకం కావలసిన పరిస్థితి ఉంది. పుట్టిన నేల వేరు, జీవిస్తున్నటువంటి నేల, పక్షులు ఆకాశం అన్ని వేరువేరుగానే ఉంటాయి. ఉన్న దానితో సర్దుకుపోతే జ్ఞాపకాల వొడిలో గతాన్ని దాచుకోవడమే జీవితంగా మారిందని చెప్తున్నాడు కవి. 'దాటి వచ్చిన ఊరు ఏమంటున్నాదో విను' అని అస్తిత్వ కోణంలో మాట్లాడుతున్నాడు కవి.

## 2.3.2. రాజకీయ అస్తిత్వం:

రాజకీయానికి, సమాజానికి, సాహిత్యానికి అవినాభావ సంబంధం ఉంది. రాజకీయం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది. అలాగే రాజకీయంగా ఏర్పడే అంశాలు సమాజాన్ని ప్రభావితం చేయకమానవు. వీటి ఫలితాలను సాహిత్యంలో చూడవచ్చు. సాహిత్యం రాజకీయ, సామాజిక పరిణామాలను ఒక ప్రత్యేక దృష్టికోణంతో వివరిస్తుంది. కాబట్టి సమాజానికి రాజకీయాలకు, సాహిత్యానికి అవినాభావ సంబంధం వుంటుంది.

"రాజ్యాన్నీ, దాని విధానాల్ని సమర్ధిస్తునో ప్రతిఘటిస్తునో, ప్రభుత్వాల అసమర్ధతనీ, అవినీతినీ, పాలకుల దగుల్బాజీతనాన్నీ ఎండగడుతూ వచ్చిన వస్తున్న కవిత్వమంతా రాజకీయ కవిత్వమే".**(కవిత్వం –చర్చనీయంశాలు, జి. లక్ష్మీనరసయ్య, 2021,పుట:340)** ప్రస్తుత కాలంలో నడుస్తున్న రాజకీయ విధానాలను, వాటికీ అనుగుణంగా మారుతున్న సమాజ పరిణామాన్ని గురించి అఫ్సర్ తన కవిత్వంలో వివరించారు. సమాజంలో కీలక పాత్ర వహించేది రాజకీయం. సమాజాన్ని నడిపించేది కూడా రాజకీయమే. అటువంటి క్రియశీలమైన విధానాలను పాటిస్తూ రాజకీయ పాత్ర వహిస్తాయి.

## 2.3.2.1. రాజ్య వ్యవస్థ:

భారతదేశం ప్రజాస్వామ్య దేశం. ఈ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు, నాయకులు కీలక పాత్ర వహిస్తాయి. దేశ రాజకీయ వ్యవస్థ తీరును, నాయకుల పనితీరు ' నేను ఒక సమూహం' కవితలో చెప్పడం జరిగింది.

"వాల్ పోస్టర్ల మీద కుళ్ళుతున్న వాగ్దానాల మధ్య
రోడ్ల మీద కాలుతూ తిరుగుతున్న శవాల మధ్య
నరాల మీద కత్తులు రువ్వుతున్న కన్నీటి సంగీతాల సర్పాల మధ్య
విగ్రహాల మీద ఆరిపోతున్న నెత్తుటి మరకల మధ్య
నవ్వుల మీద కప్పుతున్న సిమెంటు పొరల మధ్య
నేను
నేను నుంచి తెగి, తెగిపోతూ కనిపిస్తాను
కరచాలనం కోసం చాచిన నా చెయ్యి
కన్నీరెండిన ఎడారి అవుతుంది
నా పెదవి మీంచి ఎగుర్తూ వెళ్ళిన నవ్వుల తెల్ల పావురాయి
నెత్తుటి రెక్కలతో నేల రాల్తుంది" **(అఫ్సర్ కవిత్వం– పుట:66)**

ఈ కవితలో ఎన్నికల సమయంలో రాజకీయ నాయకుల వాగ్దానాలు గురించి, మోసాలను, రాజకీయ రణరంగంలో ప్రజలను హింసించే విధానాన్ని రాజకీయ పరిణామాల ఫలితాలను వివరించారు కవి. దేశ రాజకీయ నాయకులలో ఎటువంటి మార్పులు సంభవించడం లేదు. ప్రజలను దోచుకు తినడం, ప్రజాస్వామ్యంలో ప్రజలకు స్వేచ్ఛ లేని జీవితం ఇవ్వడం, హక్కులని పొందనీయకుండా ప్రజలను ఇబ్బంది గురిచేస్తున్న వ్యవస్థలోని

లోపాలను కవి ఇక్కడ చెప్పడం జరిగింది. ఈ వ్యవస్థలో మార్పులు రావాలి. వ్యవస్థలో మార్పులు రావాలంటే మనిషి చైతన్యంతో మెలగాలి అప్పుడే మార్పులు సంభవిస్తుందని కవి రాజకీయ నాయకులు దుస్థితిని వివరించారు.

## 2.3.2.2. ప్రభుత్వ విధానాలు:

'హంతకుడు మళ్ళీ వస్తాడా?' అనే కవితలో రాజకీయ నాయకులు దుర్మార్గులను కాపాడడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. దుర్మార్గులను కాపాడే క్రమంలో సామాన్య ప్రజలను హింసిస్తారు. నిజమైన హంతకుడిని వదిలి అమాయక జనాలపై నిందలు మోస్తారని అటువంటి సమాజంలో రాజకీయ నాయకుల తీరును ఇలా అంటున్నాడు కవి.

" హంతకుడి కోసం ఎక్కడెక్కడో గెలుస్తున్నారు
గాలి మీద నేరం మోపి
నెత్తుటి మరకల్ని ఆకాశంలో వెతుకుతున్నారు
నీడ మీద నిఘావుంచి
నేరగాడి మోకాలికింద దాక్కుంటున్నారు
ఇక్కడ జ్ఞాననేత్రం లోట్టబోయింది
కాలికింద బాట జారిపోయింది
దారి వెతికే కర్ర గుండె మీద ఖడ్గాలు దూస్తోంది"

**[అఫ్సర్ కవిత్వం– పుట:209]**

భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. దేశంలో రాజకీయాలు రాను రాను కలుషితమై, నేరపూరితంగా మారిపోతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే విధంగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో హింసకు అవకాశం లేదు. కానీ మన దేశంలో నేరపూరిత రాజకీయాల వల్ల ప్రజాస్వామ్యం అభాసుపాలవుతున్నది. అందులో నేరస్తులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారుల మధ్య నెలకొన్న అంతర్ సంబంధాలు మార్చేస్తున్నాయి.

హంతకుడిని శిక్షించాలంటే అధికారుల చేతుల్లో ఉంటుంది. కానీ వారిని కాపాడేందుకు ఉన్నత స్థాయిలో ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు, పోలీసులు అమాయక జనాల్ని హింసిస్తారు. వారు చేసే మరణకాండ వల్ల ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారు. నిజమైన హంతకుడిని వదిలి సామాన్య ప్రజలపై నిందను మోపడం,

హింసించడం మాత్రమే జరుగుతుంది. దీనికి ఎంతటి కారణం రాజ్య వ్యవస్థలో ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు. సమాజంలో వీటి ప్రభావం సామాన్య ప్రజలపై పడటం వల్ల వారి పరిస్థితి చాలా దీనంగా మారిపోతుందని కవి నిజమైన హంతకుడిని శిక్షపడేలా చేయాలనీ చెబుతున్నారు. వ్యవస్థలోని లోపాలను సవరించాలని ప్రశ్నిస్తున్నాడు.

"ప్రమాణం చేసి చెబుతున్నా
మీ ముందు రెపరెపలాడ్తున్న నిజాల మీద
మీరు వాడుతున్న పేపర్ వెయిట్లు మా శవాలే
శవాలకు ప్రాణం పోసి
సాక్ష్యం కక్కించేదాకా నిజం అబద్ధం
అబద్ధం నిజం
నిజం కుళ్ళిపోతున్న శవం
అబద్ధం పూలుచల్లుతున్న ఖద్దరు హస్తం" **[అఫ్సర్ కవిత్వం– పుట: 211]**

నేటి రాజకీయాల ఏకైక లక్ష్యం అధికారాన్ని సాధించడం. అన్యాయంగా, అక్రమంగా ఎలాగైనా సాధించి చేపట్టిన అధికారంతో అంతులేని సంపాదనను దోచుకోవడం, అధికారంతో దౌర్జన్యం చేయడం అనేది దేశ రాజకీయాల్లో కనిపిస్తుందని చెప్పవచ్చు. సమాజంలో నిజం కంటే అబద్ధమే నమ్ముతారు. నిజానికి అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చేస్తారు. రాజకీయ నాయకులు ఖద్దరు వేసుకుని ఎన్నో అన్యాయాలను చేస్తుంటారు. సాక్ష్యం లేకుండా అబద్ధాన్ని నిజంగా సృష్టించి హంతకుడిని కాపాడే పరిస్థితి ఉందని కవి సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నాడు. అధికార బలం, ఆర్థిక బలం ఇవన్నీ కలిపి హంతకుడిని శిక్ష లేకుండా చేస్తున్నాయి. అధికార దోపిడీతో అబద్ధాన్ని నిజంగా సృష్టించి తప్పు చేసిన వాడికి శిక్ష లేకుండా చేస్తున్న పరిస్థితి వుంది. అందుకే కవి దేశ రాజకీయ విధానాన్ని, రాజకీయ నాయకుల తీరుని ప్రశ్నిస్తున్నాడు.

'మొదటి ప్రేమపాఠం' అనే కవితలో సమాజంలో రాజకీయ నాయకుల తీరుని చెప్పారు. ఎన్నికల కోసం ప్రజలు నమ్మించి వాగ్దానాలు చేసే నాయకుల మోసాన్ని చెప్పడం జరిగింది.

" ఇన్నాళ్లు నీళ్లే కదా అనుకున్నాం
చాప కిందనే కదా వున్నయనుకున్నాం

మనల్ని మనం రహస్యంగా
జల సమాధి చేసుకుంటూ
జెండాల్ని ఆకాశంలోకి ఎగరేస్తూ వుండిపోయాం
మన చాపల్నీ
మనల్నీ మన గదుల్నీ ముంచెత్తి
మనల్నిలా వీధులపాలు చేస్తాయనుకోలేదు"

**[అఫ్సర్ కవిత్వం– పుట: 244]**

రాజకీయ నాయకులు ఎన్నికల ముందు సుతిమెత్తని మాటలు ప్రజలకు నమ్మించి, ఎన్నికల తర్వాత రాజకీయ నాయకులుగా చలామణి అయినప్పుడు సామాన్య ప్రజలను పట్టించుకోరు. ప్రజలు కూడా నాయకులు చెప్పింది విని మోసపోతూ ఉంటారు. చాప కింద నీరులా ప్రవేశించి, చివరికి ప్రజలకు దక్కాల్సిన వనరులను దక్కనీయకుండా చేస్తారు. ఇన్నేళ్ళ ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు పొందనీయకుండా చేస్తున్న వైఖరిని, సామాన్య ప్రజల జీవితాలు మారలేదని ఆవేదనతో వ్యక్తం పరుస్తున్నారు కవి. కనీసం *'ఇప్పుడైనా మాటలన్ని మాటలుగా, గోడమీద నినాదంలా స్పష్టంగా పలకడం నేర్చుకోవాలంటూ'* ప్రజాస్వామిక దేశంలో మార్పు రావాలంటూ కవి రాజకీయ నాయకుల ధోరణిని విమర్శించడం జరిగింది.

'అనుమానితుడి ఆత్మకథనం' కవితలో దేశ రాజకీయ నాయకుల పాలన గురించి ఇలా అంటున్నారు కవి

"తలపైని కాసింత నీడా ఇప్పుడింక యుద్ధభూమి
ఏ కారణమూ అక్కర్లేదు
వొకే వొక్క అనుమానంతో నిప్పులు కురిపిస్తావ్
దేశాన్నంతా వొక కటకటాలయంగా మార్చేస్తావ్
హింసలోని విపరీతానందాన్ని సరికొత్తగా అనుభవిస్తావ్
బూడిదైన బతుకుల్ని చూడవ్
పసికళ్ళపై రాలిన చివరి మట్టి కుప్పల్నీ చూడవ్
ప్రాణమున్న బొమ్మలతో ఆడుకోవడం నీకు భలే సరదా"

**[అఫ్సర్ కవిత్వం– పుట:272]**

రాజకీయ నాయకులు అధికార బలంతో ఏ మనిషినైనా హింసించగలరు శాసించగలరు కూడా. అనుమానం కలిగిన కూడా అతని జీవితం పై నిప్పులు కురిపిస్తారు. అడుగడుగు రక్తంతో తడుపుతూ దేశదేశాల మధ్య గొడవలు పెట్టగలరు. యుద్ధాన్ని సృష్టిస్తారు. యుద్ధంలో ఆగమైన జీవితాలను పట్టించుకోరు. కానీ హింసను ప్రేరేపించి విపరీతమైన ఆనందం పొందుతారు. మనిషి జీవితాన్ని ఒక ఆటవస్తువుగా ఆడుకుంటూ అధికార బలంతో సామాన్య జనంపై తమ ప్రతాపాన్ని ప్రదర్శిస్తారు. నాయకులు సామాన్య ప్రజల కష్టాలను తీర్చాలి కానీ సామాన్యుడిని అణచివేసే ప్రయత్నం చేయకూడదు. అధికార బలంతో జెండాలతో జీవిస్తూ భూమ్యాకాశాలపై అధికారం చలయించడం జరుగుతుంది. ప్రజల పరిస్థితిని పట్టించుకునే నాయకుడు కావాలి అంటూ దేశ రాజకీయ వ్యవస్థలో అధికారుల తీరు మారాలని కవి ఆశీస్తున్నాడు.

## 2.3.2.3. జాతీయ భావం :

జాతీయతకు సాహిత్యం ప్రేరకం. జాతీయత అంటే జాతికి విధేయంగా ఉండడం. జాతి పట్ల ఆరాధన భావం కలిగి వుండటం. సమాజంలో కులం, మతం వివక్షత చూపడం వల్ల ముస్లింలకు జాతీయత లేకుండా పోతుందని, తాము కూడా భారతీయులే అని ముస్లింల స్వరంలో నుంచి వారి బాధను వ్యక్తపరుస్తున్నారు కవి.

'ఇదే నా జాతీయగీతం' ఈ కవితలో దేశ జాతీయ గీతాన్ని గురించి అలాగే భారతదేశంలో జరిగే అన్యాయాల గురించి వివరించారు.

"నేను జాతి లేని వాణ్ణి
జాతీయగీతం పాడలేను
చిన్నప్పటి ప్రతిజ్ఞలన్నీ బట్టీయం పట్టలేను
నా చిన్నప్పుడు నేను ఈ దేశాన్ని ప్రేమించాను
ఈ మూడు రంగుల్ని నా గుండెల్లో పోదువుకున్నాను
ప్రభాత భేరి మోగించడానికి
పొద్దున్నే నిద్రలేపి బడికి పంపేది మా అమ్మా
రెండు చేతులూ శ్రద్ధగా ఆన్చి
ఏకాగ్ర నేత్రాన్ని జండాపై నిలిపి
కాళ్ళు నేలకు తాటించి

నా దేశాన్ని గురించి పడుకున్నాను నిజమే"   **[అఫ్సర్ కవిత్వం-పుట:134]**

దేశానికి స్వతంత్రం వచ్చి ఇన్నేళ్ళ సంవత్సరాల కాలంలో దేశంలో ఎటువంటి మార్పులు సంభవించలేదని కవి సమకాలీన సమాజంలోని పరిస్థితులను, సామాజిక పరిణామాలను అర్థం చేసుకుంటూ చెప్పడం జరిగింది. నిత్యం సమాజంలో కులం, మతం, జాతి, ప్రాంతం అంటూ వివక్షతలు ఎదురవుతూనే వున్నాయి. అంటే సామాజికంగా మనిషిలో మార్పు రాలేదని అర్థం. మనిషి సాంకేతికపరంగా అభివృద్ధి వైపుకు అడుగేస్తున్నప్పటికి, మనిషిలో మార్పు రాలేదని మతం చుట్టూ గోడలా నిర్మిస్తున్న సమాజాన్ని కవి ప్రశ్నిస్తున్నాడు.

స్వాతంత్రం కోసం ఎందరో అమరులు త్యాగాలు చేశారు. కానీ మనిషి ఎప్పుడో ఆ త్యాగాలను విస్మరించి మానవత్వం లేకుండా ఒక మనిషిని మరొక మనిషిని దహించుకునే పరిస్థితిని ఏర్పడింది. జాతి లేనివాడిగా సమాజం గుర్తిస్తున్నటువంటి వ్యక్తి జాతీయ గీతం పాడలేను అని సమాజంలో జరుగుతున్న వివక్షత రుపుమాపలేదని కవి ఆవేదన చేదుతున్నారు. మనిషిని మనిషిలా చూడని ఈ సమాజంలో మార్పు రావాలి, ఐక్యమత్యంతో వుండాలని  కవి చెబుతున్నారు. దైనందిన జీవితంలో ప్రేమ, సమానత్వం, సేవాభావాలపై ఆధారాపడిన సామాజిక పరిస్థితిని కలిగి వుండాలని కవి ఉద్దేశం.

" కానీ ఎట్లా?
కషాయాన్ని చూస్తే నాకు కారంచేడు గుర్తొస్తుంది
పచ్చటి పొల్లాలో చిమ్మిన రక్తం ధారలు కనిపిస్తాయి
పచ్చదనాన్ని చూసినప్పుడు నాకు రాయలసీమ గుర్తొస్తుంది
ఎడారి భూమ్మీద ఎందుడోక్కలి ఆరేస్తున్న రైతు కనిపిస్తాడు
పావురాయి తెల్లటి అ రంగుని చూసినప్పుడల్లా పాతబస్తియే గుర్తొస్తుంది"

**[అఫ్సర్ కవిత్వం- పుట: 135]**

ఈ కవితలో ఒక కవి కాషాయారంగుని, కారంచేడు సంఘటనను, పచ్చటి పొలాల్లోని రాయలసీమ కరువు ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలను, తెల్లటి రంగుని చూస్తే పాతబస్తీ ముస్లింలా జీవన విధానాన్ని చెబుతూ, కర్ఫ్యూ నీడలో మతం లేని క్రూరత్వాన్ని చెప్పారు. అలాగే అశోకుని ధర్మచక్రాన్ని చూస్తే జైలు జీవితాలను గురించి చెప్పారు. జాతీయ

జెండాలో ఉన్నటువంటి మూడు రంగులను ఒకొక్క వాస్తవిక సంఘటనలను చెప్పడం జరిగింది.

దేశచరిత్రలో మరువలేని సంఘటన కారంచేడు. ఎంతోమంది దళితుల పట్ల అగ్రవర్ణాల వారు మారణకాండను సృష్టించడం జరిగింది. పచ్చటి పొలాల్లో నరికేసిన సంఘటన దళిత ప్రజల్లో భయాన్ని కల్పించి దేశంలో మరువలేని సంఘటనగా మారింది.

ఒకప్పుడు రాయలసీమ ప్రాంతం రతనాలసీమగా ఉండేది. పచ్చటి పొలాలు ఉండేది. కానీ ఇప్పుడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతుంది. పచ్చదనం చూస్తే రాయలసీమ గుర్తు వచ్చేలా ఒకప్పుడు ఉన్నటువంటి రాయలసీమ, ప్రస్తుతం ఉన్నటువంటి రాయలసీమ కరువు ప్రాంతంగా మిగిలిపోయింది.

తెల్లటి రంగు గురించి చెబుతూ పాతబస్తీ ముస్లింల జీవన విధానాన్ని వర్ణిస్తూ హిందూ, ముస్లింల మధ్య మత విద్వేషాలపూరితమైన గొడవలను వివరించారు కవి. కర్ఫ్యూ నీడలో ఎంతోమందిని అణిచివేశారు. దీనికి కారణం ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు. సమాజంలో పేరుకుపోయిన కులం, మతం, జాతి, వర్ణం అన్ని కూడా వ్యవస్థలో మనిషిని అజ్ఞానంలో పడేస్తున్నాయి. హింసను సృష్టించేలాగా చేస్తున్నటువంటి పరిస్థితిని వివరిస్తున్నారు.

పై కవితలో కవి అఫ్సర్ మూడు రంగులను ప్రతీకలుగా తీసుకొని సామాజిక నేపథ్యంలో వివరించారు.

## 2.3.2.4. మత దృక్పథం:

"మతం మత్తుమందు అన్నాడు మార్క్స్. ఈనాడు ప్రపంచంలో ముఖ్యంగా భారతదేశంలో వివిధ మూల మధ్య ఘర్షణలే సెక్యులరిజంగా వర్ధిల్లుతున్న పరిస్థితి. మొదట మనిషి, తర్వాత మతం, కాని ఇక్కడ మొదట మతం, తర్వాతే మనిషిగా కొనసాగబడే ఒకానొక పరిస్థితి ఏర్పడింది. పాలకులు ఓట్లకోసం ముఖ్యంగా మతం పేరుతో మారణహోమాలు సృష్టించి పదవుల అధిష్టించడం, మతం పేరును ఓట్లను కొల్లగొట్టడం, రాజకీయ పార్టీలు వాటి మనుగడకు మకాన్ని బలమైన సాధనంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది.

ఏ మతాన్ని దువ్వి, ఏ మతాన్ని దూషించి తమ బలాన్ని నిలుపుకోవాలో పథకం వేసి అవసరమైతే రక్తపాకాన్ని సృష్టించి అయినా తమ అధికారాన్ని అంటి పెట్టుకోవడం నేటి

ప్రజాస్వామ్య రాజకీయం – మతం అన్నది ఈనాటిది కాదు. చరిత్ర మొదలయిన దగ్గర నుండి తెలివిగలవాళ్ళు సృష్టించిన ఓ అభూత కల్పన. మతం మానవుల నరనరాల్లో జీర్ణించుకపోయింది. ఒక మతాన్ని ఇంకో మతం, ఒక కులాన్ని ఇంకో కులం, ఒక వర్గాన్ని మరో వర్గం అధికారికంగా లోబరుచుకొని పరిపాలించడం కొన్ని శతాబ్దాలుగా కనిపిస్తున్న పరిస్థితి" **(ఆధునిక కవిత్వం –జూలూరు గౌరీ శంకర్:1993 పుట:09)** కవి అఫ్సర్ కూడా తన కవిత్వంలో మత దృక్పథం కూడిన కవితలు కనిపిస్తాయి.

'చివరి స్నానం' అనే కవిత మతకల్లోలంలో చంపబడ్డ యువకుని గురించి కవి చెప్తున్నాడు.

"వాన వెలిసిన చీకట్లో
అతని చివరిస్నానం గురించి ఆలోచిస్తే వస్తున్నాను
కడిగిన ముత్యంలాంటి
అతని వొంటిమీద ఎండిన నెత్తుటి చారికల గురించీ
మానని గాయాల తెరుచుకున్న నిజాల గురించీ
నొళ్ళంతా కళ్ళయిన ఎదురుచూసిన తల్లి గురించీ
పదహారేళ్ళ కాళ్ళ కింద హఠాత్తుగా చీలిపోయిన భూమి గురించీ"

[**అఫ్సర్ కవిత్వం–** పుట:311]

ఈ కవిత్వంలో ఒక విషాదాన్ని చెప్పారు. వానను ప్రతీకగా తీసుకొని సమాజంలో జరుగుతున్న మరణకాండను, హింసను గురించి తెలియజేశారు. మరణం ఎంత బాధాకరంగా ఉంటుందో ఈ కవితలో హృద్యత్మకంగా కవి చిత్రించారు. కొడుకు మరణిస్తే ఆ తల్లి హృదయం ఎంత గాయపడుతుందో విషాదాన్ని ప్రకటించారు. 'తల్లి ఒడిలోనే పడుకున్నట్టుగా ఆరడుగుల గోతిలో మట్టితో కప్పేస్తున్న' దృశ్యాన్ని కవి చీకటి విషాదాన్ని వేదన భరితంగా చిత్రించడం జరిగింది. మనిషి జీవితంలో చివరి స్నానం మరణించినప్పుడే చేయిస్తారు. మతం అనే ముసుగులో కొడుకుని పోగట్టుకున్న తల్లి ఆవేదనను, చివరి స్నానం వెనకాల బాధను చెప్పారు.

'కలయిక' కవితలో హిందూ ముస్లింల స్నేహ సంబంధాల మధ్య ఏర్పడిన వైరుధ్యాని ఇలా అంటున్నాడు కవి.

" ఉన్నట్టుండి

నౌక తుపాను ముంచెత్తింది
కొత్త టీచర్ మా మధ్య
ఓ గోడ కట్టాడు
అది అహంకారమో
ఆచారమో తెలీదు
నా ఏడ్పులు
రామస్వామి వెక్కిళ్ళు
కిటికీలోంచి వాలిన సూర్యకిరణాల నీడలో
మా కంటినీరు ముత్యమై మెరిసింది"        **[అఫ్సర్ కవిత్వం–పుట:319]**

ఈ కవితలో మతం తెలియని ఊహల వయసులో మతం అనే రంగును పూసి ఇద్దరి మధ్య వైరుధ్యాన్ని పెంచి మత సంఘర్షణకు దారి తీసినటువంటి కారణాలను తెలియజేయడం జరిగింది. హిందూ, ముస్లింలు అంటే భాయ్ భాయ్ గా ఐక్యత కలిగినటువంటి రెండు మతాలు. ఒకరిది మందిరం, మరొకరిది మసీదు ఉందని కూడా తెలియని వయస్సు. అటువంటి క్రమంలో టీచర్ వారి మధ్య భేదాలను ఎత్తిచూపుతూ ఇద్దరి మధ్య గోడలను కట్టిన తీరును, వారిద్దరి మధ్యలో వచ్చినటువంటి వైరుధ్యాన్ని చెప్పారు.

'గతకాలంలో గడిచిన స్నేహాలు మిగిలాయి, కానీ ద్వేషాలు ఒటమిన్చాయి' అంటూ కవి ఇద్దరి స్నేహితుల మధ్య ఏర్పడిన వారధిని చెప్పడం జరిగింది. మనుషులను విడగొడుతున్నటువంటి పాఠాలు వద్దని, దేవుడు ఒక్కడేనని, మనుషులంతా ఒక్కటేనని, దేవుడికి తేడాలు తెలియవని, మనిషి మానవత్వంతో మెలగాలని కవి సందేశాన్ని ఇస్తున్నాడు. వ్యవస్థల్లో జరుగుతున్నటువంటి లోపాలు మనుషులలో అసహనం పెరిగిపోయి చివరికి హింసకు దారి తీసేలా ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి మతకలహాలు లేని సమాజం రావాలని, మనుషులంతా ఒకటిగా ఉండాలని కవి ఆశిస్తున్నాడు. మతం వల్ల కలిగే భిన్నాభిప్రాయాలను సమదృష్టితో చూడడం అనేది జరగాలని కవి ఉద్దేశం.

## 2.3.2.5. ఎన్నికలు– వాగ్దానాలు:

ముఖ్యంగా రాజకీయ పార్టీలూ, అభ్యర్థులూ ఎన్నికల్లో చేసే ప్రచారం, దాని పద్ధతి, ప్రచార సాధనాలు, టెలివిజన్ చానళ్ళు, వాటి విధానాలు ఎన్నికలను కలుషితం చేయడమే కాకుండా క్రమంగా ఎన్నికలు పెనుభారంగా తయారైనాయి.

అభ్యర్థుల విషయంలోనే కాక ఎన్నికల్లో ఖర్చు రాను రాను పెరిగిపోవడమే కాక ఎన్నికలు సామాన్యులకు కాకుండా ధనికుల మాత్రమే పరిమితం అవుతుంది. ఖర్చు పెరిగిన కొద్ది ఆ డబ్బుకోసం బయటివారిపైన ఆధారపడటం జరుగుతుంది. ఖర్చు పెరిగిపోయి బయటినుంచి వచ్చే డబ్బుపైన ఆధారపడుతున్నారు. గెలిచినవాళ్ళు ఎవరికి సేవ చేస్తారు? ఎవరికి ప్రతినిధులుగా వ్యవహరిస్తారు? డబ్బిచ్చినవారికే కదా! ఆ విధంగా ఎన్నికలు వ్యాపారస్థులపరం అవుతుంది. ప్రజల సంక్షేమంపైన ప్రజాప్రతినిధుల దృష్టి తగ్గింది. ఒకరినొకరు తిట్టుకుంటూ శత్రువులా పోరాడుకుంటూ బాధ్యతారహితంగా వ్యవరించడంతో ఎన్నికల ధోరణినే మారిపోతుంది. ఓటర్లను ఎదో ఒకరకంగా ఆకర్షించడానికి ఉచిత పథకాలను ప్రవేశపెడుతూ ఓట్లను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేయడం సర్వ సాధారణమైపోయింది.

అందుకే కవి అఫ్సర్ 'నాకు మాటివ్వండి' అనే కవితలో రాజకీయ నాయకుల తీరును ప్రశ్నిస్తున్నాడు.

"ఎటు చూసినా మాటల వర్షమే
కుంభవృష్టి కురస్తున్నా
నా మీద ఒక్క చినుకూ తడవదే!
ఒకే మాటని రెట్టించీ ముట్టించీ
రోడ్డుని కలిపెస్తున్నారే వీళ్ళు
ఈ మాటల ఊరేగింపులో
నా మాటేవరికీ వినిపించదే!
నాకు ఎక్కడా మొహాలు కనిపించడమే లేదే
ఒట్టి మాటల చప్పుళ్ళు తప్ప" **[అఫ్సర్ కవిత్వం– పుట:164]**

దేశంలో రాజకీయ నాయకులు ఎన్నికల ముందు ప్రచారాల్లో భాగంగా ప్రజల దగ్గర ప్రసంగాలు చేస్తున్నప్పుడు ప్రజలను నమ్మించడానికి ఎన్నో అబద్దపు వాగ్దానాలు చేస్తూ ఉంటారు. ప్రజలను ఉద్దేశించే ప్రభుత్వ పథకాల గురించి చెబుతారు. ప్రతి రాజకీయ నాయకులు తాను గెలవడానికి ఎన్నో అబద్దాలు ఆడుతూ, ఆరాచకాలను సృష్టిస్తారు. ప్రజలు కూడా చెప్పిందంతా నిజమేనని అనుకోని నమ్ముతుంటారు. అందుకే కవి '*మాటల కుంభవృష్టిల వస్తున్నప్పటికీ సామాన్యుడి మాటలు ఈ మాటల ఊరేగింపులో ఎవరికి*

*వినిపించడం లేదని'* కవి రాజకీయ నాయకులను నిలదీస్తున్నాడు. సమాజంలో రాజకీయ నాయకులు వారి స్వార్థం కోసం, వారి సౌలభ్యం కోసం, స్వలాభం కోసం తప్ప ప్రజలకు దక్కాల్సిన హక్కులను పొందనీయకుండా చేస్తున్నారని కవి ఆవేదనతో వ్యక్తపరుస్తున్నాడు. దేశ రాజకీయ వ్యవస్థలో పాలకుల పాలనను ఈ కవితలో చెప్పడం జరిగింది.

## 2.3.2.6. అవినీతి:

'కొన్ని నిమిషాలు' కవిత రాజకీయ అవినీతిని గురించి వివరించిన కవిత.

" ఎప్పటికప్పుడు చావు కొత్త అద్దం తొడుక్కుంటోంది
చొక్కా మార్చినంత తేలిగ్గా
మాటల్ని విడిచేస్తోంది సర్కార్.
ఎవరి మాట ఎక్కడ కొలువు కుదురుతుందో
ఎక్కడ కొలువు తీరుతుందో
ఏ కొలువు మమ్మల్ని నిలువున్నా ముంచేస్తుందో
తెలియనే తెలియదు.
అ..యి...నా...
రెండు నిమిషాల్లోకి
మనిద్దరి చావులన్నీ మడత పెట్టేస్తున్నా" **[అఫ్సర్ కవిత్వం – పుట:542]**

దేశ రాజకీయం అవినీతి, అన్యాయానికి గురి అవుతుంది. సామాన్య ప్రజల బతుకులు రోడ్డున పడ్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలు కనీస అవసరాలైన తీర్చలేని స్థాయిలో ప్రభుత్వపాలన కొనసాగుతుంది. చొక్కా మార్చినంతగా తేలికగా ప్రభుత్వం మాట మారుస్తుంది. ప్రజలకు ఎవరి మాటలను నమ్మాలో, మరెవరిని నమ్మకుండా ఉండాలో తెలియని దుస్థితి. ప్రశ్నిస్తే ఏ పనికి వెనకాడకుండా దౌర్జన్యం చేస్తారు. అటువంటి పాలనలో సామాన్యుడి బతుకు జీవనం ఎలా సాగుతుంది. సమాజంలో మనిషి నిత్యం చావు, బతుకుల మధ్యనే కొట్టుకుంటున్నాడు. సామాన్యుల పట్ల జరుగుతున్న ప్రభుత్వాల వైఫల్యాల తీరును చెప్పారు కవి.

## 2.3.2.7. ఉగ్రవాదం :

సమాజంలో అసాంఘిక కార్యక్రమాలు చెపడుతూ ప్రజలను భయానికి గురి చేస్తూ హింసను సృష్టించే వారు ఉగ్రవాదాలు. ముంబైలో జరిగిన ఉగ్రవాద దాడులను కవి నిరసిస్తూ

రాసిన 'రాలేదు' కవితలో ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన భర్త చివరి చూపుల కోసం ఎదురు చూసే భార్య ధీనస్థితిని

" అమ్మ వీపు తలుపుకి అతుక్కుపోతోంది
ఇప్పుడే ఇదిగో
అనేసి వెళ్ళి చాలా సేపయ్యింది,
నాన్న ఇంకా ఇంటికి రాలేదు.
"అమ్మా"!?... ఆకలే,
వూళ్ళో ఏమవుతుందో తెలుసా?
ఎప్పుడూ ఆకలి ఆకలి...
నన్ను చంపి కొరుక్కు తినరా"
కేకేసి ఆ తర్వాత అమ్మ ఇలా గొణుక్కుంది
"ఇంకా కాలేదు
ఇంకా కాలలేదు.
కుప్పలుగా పోసిన శవాల కుప్పలు
మంటల దుప్పట్ల కింద
ఇంకా కాలుతున్నయి"
"47 నుంచీ " **[అఫ్సర్ కవిత్వం–పుట:431]**

ఈ విధంగా ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన తండ్రి తిరిగి రాలేదని తెలిసి తండ్రి కోసం కొడుకు, భర్త కోసం భార్య ఎదురుచూపులు చూస్తున్న దీనస్థితి ఈ కవితలో కనిపిస్తుంది. 2008లో ముంబైలో ఉగ్రవాదులు అనేక మందిని చంపడం జరిగింది.

నగరం నడిబొడ్డున ఎంతో మంది శవాలు కుప్పలుగా రాలిన క్షణాలు. అనుక్షణం ముంబై ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని భయంతో గడిపిన క్షణాలు అవి. నేటికి కూడా ఆ రోజును తలుచుకుంటే ముంబై ప్రజలు వణికిపోతున్న దుస్థితి కనిపిస్తుంది. కొడుకు ఉగ్రవాదదాడిలో కోల్పోయినటువంటి తండ్రి కోసం, భర్త చివరి చూపుల కోసం వెతుకుతున్న కళ్ళను గురించి వాస్తవిక దృక్పథంతో కవిత రాయడం జరిగింది. ఒక విషాద కవళికలను ఈ కవితలో చెప్పారు కవి.

## 2.3.2.8. యుద్ధం:

'నిన్ను వొడించే యుద్ధం' కవితలో అసహనాన్ని ప్రకటిస్తున్నాడు కవి. రాజకీయ నాయకుల పట్ల వ్యతిరేకతను చూపిస్తున్నాడు .

"ఇవాళ నువ్వు తాగుతున్నానీళ్ళలో నెత్తురూ
నువ్వు తినబోతున్న అన్నంలో
నిషిద్ధ మానవ మాంసాల తునకలూ విసిరి
వాళ్ళు ఆడుకుంటున్న ఆటలో
నువ్వే వోడిపోతావ్ ఎప్పుడూ!
నేనూ దేశాన్ని ప్రేమిస్తాను గాని
దాన్ని భక్తిగా తర్జుమా చేసుకోలేను యెప్పటికీ,
నువ్వు క్షమించకపోయినా సరే! " **[అఫ్సర్ కవిత్వం– పుట: 520]**

ఈ కవితలో అసంతృప్తినే ప్రదర్శిస్తున్నాడు కవి. యుద్ధం అంటే రెండు దేశాల మధ్య జరిగే సరిహద్దు పోరాటం. అటువంటి పోరాటంలో ఎంతో మంది సైనికులు బలయిపోతున్నారు. రాజకీయ స్వప్రయోజనాల కోసం రాజకీయ అస్తిత్వం కోసం యుద్ధాన్ని సృష్టిస్తారు. తినే తిండి, తాగే నీళ్లు అన్నీ కూడా నెత్తురుగా మార్చేస్తున్న పరిస్థితి. రాజకీయ నాయకులు చేస్తున్నటువంటి స్వార్ధంవల్ల, వారు ఆడించే ఆటల్లో అనేకమంది సైనికులు ప్రాణాలు పోగొట్టుకోవడం జరుతుంది. స్వార్ధానికి బలైపోతున్న సైనికుల జీవితాన్ని, రాజకీయ దుస్థితిని చెప్పారు.

యుద్ధం సమయంలో సైనికుడి విరోచిత పోరాటాన్ని 'చీలిన ఖడ్గం' కవితలో వివరించారు.

"రక్తసిక్త రణరంగంలో
నేల రాలిన వీరుడి పరాజయం హస్తాల్లా
తడసిన కట్టెల్లా
తెగిపడ్డ ద్వారాల్లా
ఆ రెండు చేతులు రెండు వొఠీ చేతులు
అభ్యంతరాల ఏకాంతంలో
అడుగెడ్తున్న నన్ను

నిలిపేస్తాయి అమాయకంగా" **(అఫ్సర్ కవిత్వం– పుట :09)**

యుద్ధం జరిగేటప్పుడు సైనికులు ఎంతో కష్టపడి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేస్తుంటారు. యుద్ధం ఆగే వరకు కంటిమీద కునుకు లేకుండా యుద్ధభూమిలో రక్త ప్రవాహంలో పోరాటం చేస్తూనే ఉంటారు. ఎంతోమంది సైనికులు మరణించడం జరుగుతుంది. సైనికుడి మరణం వల్ల వారి కుటుంబం ఎంత విచ్ఛిన్నమైపోతాయో కదా! నిజానికి ఈ వ్యవస్థలో యుద్ధమే లేకుంటే మనిషిని, మనిషిని దహించుకునే పరిస్థితిని ఉండేది కాదు. యుద్ధాలు కేవలం కొంతమంది రాజకీయ స్వార్థపరుల కోసం మాత్రమే. ఇరుదేశాల మధ్య తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం యుద్ధ భూమిని ప్రకంపించేలా చేస్తారు. రాజకీయ అస్తిత్వ కొనసాగుతున్నటువంటి ఈ రణరంగంలో మనిషి మానవత్వాన్ని మరచి క్రూర మృగంలా మారిపోతున్న దుస్థితి ఈ సమాజంలో కనిపిస్తుంది.

## 2.3.3 ప్రాంతీయ అస్తిత్వం:

నిర్దిష్టత స్థానికతల పునాదిగా గల సృజనను ప్రాంతీయ అస్తిత్వవాద సాహిత్యంగా చెప్పవచ్చు. "స్త్రీ, దళిత, మైనార్టీ వాదాలు 'అస్తిత్వ' దృష్టికి ఏర్పరచిన పునాదిని కేంద్రంగా చేసుకుని తమ ప్రాంతం విస్మృతికి గురైందని భావించి ఆ సాహిత్యాన్ని నలుగురుకీ తెలియపరచాలన్న దృక్పథంతో తమ ప్రాంత సాహిత్య వైశిష్ట్యాన్ని చెప్పాలనుకోవడం ప్రాంతీయ చైతన్యం. ఇందులో తమ ప్రాంత సాహిత్యమూలాలను, సాహితీకారుల సృజన నేపథ్యం, అభివ్యక్తిలో కనిపించే భేదం వంటివి ప్రధానపాత్ర వహిస్తాయి. 'ప్రాంతీయ చైతన్యం' విమర్శలో కంటే పరిశోధనలో ఎక్కువగా అవగాహనలోకి వస్తుంది. ఇందులో మరో ప్రాంతం కంటే తమ ప్రాంతం ఒక భావనలో, అవగాహనలో ఏ విధంగా ముందడుగు వేసి ఉందో చెప్పడం కనిపిస్తుంది. తెలంగాణాలో భావకవిత్వ ధోరణిలేదు అన్న మాట తొలిరోజులలో అంగీకరించినా భావకవిత్వశాఖలైన ఎలిజీ, మార్మికత, ప్రకృతి చిత్రణ తెలంగాణ నుండీ వచ్చాయని చెప్పడంలో పరిశోధకునికున్న ప్రాంతీయ దృష్టి/ చైతన్యమే కారణంగా కనిపిస్తుంది.

ఈ ప్రాంతీయత / ప్రాంతీయ స్పృహ / ప్రాంతీయ చైతన్యం ప్రాంతీయ అస్తిత్వ వాదంగా మారడానికి పరిణమించడానికి ప్రపంచీకరణ ప్రభావం ఒక నేపథ్య కారణమైంది. ప్రపంచీకరణ వల్ల కలిగే వేదన నేపథ్యంలో ఈ ప్రాంతీయ వివక్ష ఉపేక్ష, దోపిడీలు, అన్యాయాలు బాగా అర్థమయ్యే పరిస్థితి ఏర్పడింది. అందుకే ప్రపంచీకరణ వేదనను

అభివ్యక్తీకరించినా వెంటనే తమ మీద, తమ చుట్టూ జరిగే అన్యాయాలకు, వివక్షకు ఆధిపత్యానికి స్పందించటం ఆరంభించారు. ఆ స్పందనలో భాగంగానో, పరుల ఆక్రమణలతోనో అక్కరలను బలహీనతలను ఆధారం చేసుకుని భూములను కొనడం వల్ల బాధ జన సంస్కృతి భాషలు నష్టం కావడం వంటి వ్యధలు సాహిత్యంలో వ్యక్తమవుతున్నాయి. ఒక పద్ధతిలో ఉధృతంగా నిర్దిష్ట భావజాలంతో వెలువడుతున్న ఈ భావధారే అస్తిత్వ దృక్పథానికి కారణమైంది. ప్రపంచీకరణ మిగిల్చిన విషాదం నుండి తనను తాను వెతుక్కోవడం మొదలు పెట్టిన కళాకారుడు తన నేల ఔన్నత్యాన్ని చెప్పడానికి పూనుకున్నాడు. ఈ పూనికకు ప్రాంతీయవాదం అన్న భావన తోడై 'ప్రాంతీయ అస్తిత్వవాదం' సృజన విమర్శ రంగాల్లో విస్తృమౌతూ వచ్చిందని ముదిగంటి సుజాతా రెడ్డి అభిప్రాయపడ్డారు".(**సమకాలీన తెలుగు సాహిత్యం– సమాలోచన, భూక్య తిరుపతి: పుట–37**)

కవి అఫ్సర్ ప్రాంతీయ సృహతో అస్తిత్వ కోణంలో కవిత్వాన్ని రాశారు. తెలంగాణ ప్రాంతాన్ని, తాను పుట్టిన వూరు, నేల అన్నింటిని ప్రాంతీయ అస్తిత్వ దృక్పథంతో కవిత్వీకరించారు.

## 2.3.3.1. గ్రామీణ జీవన చిత్రణ:

ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం ఒక ప్రత్యేకస్థానాన్ని కలిగివుండి గ్రామీణ ప్రజల జీవితాలతో సన్నిహిత సంబంధాన్ని కలిగివుండేది. ఒక జీవనాధార వృత్తిగా, జీవన విధానంగానే కాక వ్యవసాయం మన ప్రజల సామూహిక జీవనానికి పునాదిగా కూడా వుండేది.

తెలంగాణ ప్రజల జీవనంలో అభివృద్ధి లేని సమాజంలో వారు జీవించడం కనీస అవసరాలైన వారికీ దక్కకపోవడం అనేది ఉండేది. ఆనాడు వైద్యం అందని పరిస్థితిని కవి చెప్పడం జరిగింది.

"కాళ్ళు చేతులూ రాక్షసంగా పట్టుకుని
ఆమె బాధనంతా అదిమిపెట్టాలని నలుగురి తాపత్రయం
ఊళ్ళోలేని డాక్టర్ల కోసం
నాన్న పేదకాళ్ళ ఉరుకులూ పరుగులూ
నా నాటు ప్రపంచం ఎలా తెల్లారిందో చూశావా?
మంత్రసాని నల్లచేతుల్లో చివరికో నెత్తుటి ముద్ద

సాయిబుల పేరూ నూ పెబువు పేరూ కలిసి పెట్టమని

కిరస్తానమ్మ గొంతెమ్మ కోర్కె "        **[అఫ్సర్ కవిత్వం– పుట:350]**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పడే కష్టాలను కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరణ చేశారు. పేదరికంతో గ్రామీణ ప్రాంతాల్లో జీవించే ప్రజలు కనీస అవసరాలు సౌకర్యాలు ఉండేవి కావు. పురిటి నొప్పులు వచ్చినా కూడా వైద్యం అందని పరిస్థితి. మంత్రసాని చేతులతోనే ప్రసవం జరిగేది. నాటు వైద్యాన్ని నమ్ముకుని జీవిస్తుండేవారు. వారి జీవితంలో వైద్య సౌకర్యాలు లేకపోవడం, ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను సరైన రీతిలో సౌకర్యాలు కల్పించకపోవడం ఇవన్నీ కూడా తెలంగాణ బతుకు చిత్రాన్ని వివరించారు. ఆనాటి తెలంగాణ బతుకు జీవనం దారుణంగా ఉండేది.

" పల్లె యెప్పుడూ జ్వరపీడిత దేహం
యే పొద్దయినా వొక్కటే దృశ్యం
వొక మలేరియా వ్యాధిపీడితుణ్ని
తొట్టిలో కూర్చోబెట్టుకుని
పట్నం వేపు పరుగుతీస్తున్న యెడ్లబండి.
తిరిగి సాయంత్రానికి అదే శరీరాన్ని శవంగా మార్చుకుని
తిరుగుముఖం పట్టిన విషాద పేటిక.
ఆ శవం దుప్పటి తీస్తే
అమ్మ ముఖం కనిపిస్తుందేమోనని
యెప్పుడూ ఓ భయం        **[అఫ్సర్ కవిత్వం– పుట:351]**

మలేరియా వ్యాధి తెలంగాణ ప్రజలను భయంతో నెట్టివేసిన తరుణంలో కనీసం వ్యాధి వచ్చిన వాడికి పట్నం తీసుకువెళ్లే సౌకర్యం కూడా లేకపోవడంతో ఎడ్ల బండి మీద తీసుకువెళ్లి దుస్థితి వుండేది. ఆ సమయంలో మధ్యలో మరణిస్తే అదే బండిలో శవాన్ని మోసుకొచ్చిన తీరును, బాధను తెలంగాణ ప్రజలు పడిన కష్టాలను తెలియజేశారు.

" నోటికందుతున్న ముద్ద
నాలుకలోంచి గొంతులోకి దిగేదాకా భయమే!
ఎత్తిపోసుకుంటున్న గళాసులోని నీళ్ళ ధారని
మధ్యలోనే యెవరో తెంపేసుకుని

వాళ్ళ గొంతుల్లోకి వొంపేసుకుంటారనీ భయమే!

అన్నీ నా నోటిదాకా వచ్చి వెళ్ళిపోయినవే మరి!

చివరికి స్వాతంత్ర్యం కూడా!

నా పంద్రాగస్టు

ఓ పెద్ద వెక్కిరింత కాదూ!

అందరూ మూడు రంగుల జెండాలు ఎగరేస్తున్నప్పుడు

నా శరీరం వొకే వొక్క నెత్తుటి రంగులో తలకిందులుగా

ఏ చెట్టుకొమ్మకో వేలాడుతోంది ” **[అఫ్సర్ కవిత్వం– పుట:352]**

స్వాతంత్ర్యం వచ్చినప్పటికి రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను సామాన్య ప్రజలు పొందలేకతున్నారు. రాజకీయ నాయకులు సామాన్యుడి రావాల్సిన దక్కాల్సిన హక్కులను పొందనీయకుండా చేస్తున్నటువంటి వైఖరిని కవి ధిక్కార స్వరంతో ప్రశ్నిస్తున్నాడు. ప్రజలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే వారికి అంతం చేయడం జరుగుతుండేది. ఈ క్రమంలో సామాన్య మానవుడు భయంతోనే జీవించేలా ఉండడం, దేశంలో ఇంకా సంపూర్ణ స్వాతంత్రం రాలేదని, ఆగస్టు పదిహేనులన్ని పెద్ద వెక్కిరింతగా ఉందని, మూడు రంగుల జెండా ఎగిరేసినప్పుడు నెత్తుటి రంగులో శరీరం చెట్టు కొమ్మకు వేలాడుతుందని దేశ రాజకీయ నాయకులు ప్రవర్తనను, అన్యాయాన్ని చెబుతూ అసహనాన్ని ప్రకటిస్తున్నారు.

“అధికారం మూసలో నేనొక బొమ్మని

తుపాకుల కొనమీద ఉరేసిన ప్రాణం నాది

చమటతో తడిసి నెత్తుటి నేలలో పొదిగిన విత్తు నాది కాదు

గాలిలా కాపలా కాసి

ఆకాశమంత కన్నుతో కాచుకుని

పెంచుకున్న ఏ మొక్క నాదికాదు

నా దేహాన్నంతా తనలో దాచుకుంటున్నట్టుగా

కాసిన ఏ కాయా నాదికాదు

అన్నీ వాడివే!” **[అఫ్సర్ కవిత్వం– పుట:352]**

రైతు కష్టపడి చెమటోడ్చి పండించిన పంటలో అధికారులు దోచుకోవడం, ప్రశ్నించిన వాడికి దౌర్జన్యం చేయడం రైతు శ్రమను పోలీసులు, పటేళ్ళు, పట్వారీలు

దౌర్జన్యంతో పంటలో కొంతభాగం దోచుకోవడం ఆనాడు వుండేది. తెలంగాణలో ప్రజలు అధికారులకు బానిసగా మారడం వల్ల ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడకుండా వారు చెప్పినట్టు చేయడం జరిగింది. ఒకనాటి బానిస వ్యవస్థ నేటికి ప్రభావం చూపుతూనే ఉంది. తెలంగాణలో రైతు జీవన చిత్రణ చేశారు అఫ్సర్.

"నేలమీద వేచే గాలి ప్రశ్న గుర్తుల కొడవళ్ళని
తిప్పుతూ ఊళ్ళని చుట్టింది.
వొంగి వొడిలిపోయిన బానిస దేహాలు
నిటారుగా నిల్చున్నాయి
రావుగారి ఇంటిముందు రాత్రిపగలు కాపలాల్లేవు.
పుట్లకొలదీ వడ్లు దంచి పోటు వేయడాల్లేవు
గుట్టలకొద్దీ వంట కట్టెలు పగలగొట్టేది లేదు
కనులెర్రజేయడాలూ పండ్లు పటపట కొరకడాలూ
చింతబరిసెలతోటి వీపు చితక్కొట్టడాలూ లేవు
యిప్పుడు బానిస ఆకలి నాలుకల ప్రళయం"

**[అఫ్సర్ కవిత్వం– పుట:354]**

ఈ కవితలో తిరుగుబాటు చైతన్యాన్ని చెప్తున్నాడు కవి. బానిస వ్యవస్థలో ఉన్న ప్రజలు సంకెళ్ళు తెంచుకొని సాయుధ పోరాట తిరుగుబాటుని చేయడం జరిగింది. ఒకప్పటిలా రావు, రెడ్ల ఇంటి ముందు కాపలా వుండటం, వడ్లు దంచి పోటు వేయడం, వంట కట్టెలు పగలగొట్టడం, కనులను ఎర్రజేయడం, చితక్కొట్టడం ఇవన్ని లేవు. ఇప్పుడు ఆకలి తిరుగుబాటు మొదలైందని, బానిస వ్యవస్థకు స్వస్తిపలికిన తీరును, సాయుధ పోరాటాన్ని చిత్రీకరించారు. ఆకలి బాధలే తిరుగుబాటు ప్రళయంగా మారాయని తెలంగాణ ప్రజల చైతన్యాన్ని విశ్లేషించారు.

## 2.3.3.2. రైతు జీవన చిత్రణ :

కవి తన రచనల్లో గ్రామీణ రైతు జీవితాలను వెల్లడించారు. రైతు కష్టపడి పండించిన పంటలో దళారుల మోసాలను గురిఅవుతున్న వారి పరిస్థితిని వివరించారు. రైతు నిరంతరం శ్రమిస్తూ పండించిన పంటను అన్యాయంగా లాక్కోవడం అనేది చాలా బాధాకరమనే చెప్పాలి. అటువంటి వారి జీవితాన్ని రైతు కష్టాన్ని గురించి తన రచనలో ప్రస్తవన చేశారు.

'నేను వొక మూడో ప్రపంచాన్ని' అనే కవితలో దళారులు రైతులను చేస్తున్న మోసాన్ని చెప్పిన కవిత.

" ఇక్కడ ప్రతి మట్టి రేణువూ నా చెమటలోంచి మొలకెత్తిందే
విత్తనమై
నేను నేలకడుపులో ముడుచుకుపోనిదే.
ఈ మొక్క మొలిచిందా?
రాత్రీపగలూ నేను వొళ్ళు కాయకాసేట్టు కష్టపడంటే.
ఈ కాయ కాసిందా?
ఎండుడొక్కల మీద పచ్చపచ్చని పైరు నా శరీరం కాదు.
బ్యాలెన్సు తప్పకుండా
నువ్వాడుకుంటూ వెళ్తున్న ఈ గట్లు
నా నరాలు కాదూ..
ఈ పొలంలోంచి
అవతలిపొలంలోకి గట్టు తెంపి
పొర్లించింది నీళ్ళు కాదు, నెత్తురే " **[అఫ్సర్ కవిత్వం-పుట.13]**

ఈ కవితలో రైతు శ్రమను వర్ణించారు. రైతు విత్తనాలు వేసినప్పటినుంచి పంట చేతికందేవరకు నిరంతరం శ్రమిస్తుంటాడు. రాత్రనకా, పగలనకా ఎండనక, వాననక కష్టపడి శ్రమించి పండిన పంటకు లాభం పొందే సమయానికి సరుకులను మార్కెట్లో అమ్మకానికి తీసుకు వెళ్లినప్పుడు దళారులు చేస్తున్నటువంటి మోసాలు అంతాఇంత కాదనే చెప్పాలి. చదవు రాని రైతులు దళారులు చెప్పిన ధరలకే తమ సరుకును అమ్మడం, వారు ఇచ్చిన డబ్బులే తీసుకుని రావడం లెక్కలు లేని మోసాలు ఎన్నో చేస్తుంటారు. రైతుల శ్రమను దోచుకుంటున్నటువంటి దోపిడీ వ్యవస్థని గురించి ఈ కవితలో చెప్పారు.

## 2.3.3.3. వృత్తి జీవనం:

'యీ గూటిలోకి' కవితలో మాడిసన్ లో వొక పాతకాలపు కఫే. ప్యారిస్ లో స్వేచ్ఛ కోసం ప్రాణాలు ధార పోసిన అమరుల స్మారకం దగ్గర కొంతమంది కవులు, చదువుకునే వాళ్ళు కబుర్లు చెప్పుకుంటూ అందరు ఒక గూటిలో చేరి తమ అభిప్రాయాలను పంచుకునే ప్రదేశం.

" యీ గుహ లోపలికి ఎవరు ఎలా
నడిచి వస్తారో తెలీదు
కొన్ని ఆశ్చర్యాలూ, కొన్ని విస్మయాలూ
కొన్ని సంతోషాల్లాంటి దిగుళ్ళూ
కొన్ని దిగుళ్ళ వంటి సంతోషాలూ
అనేక లిపులు భాష ఒక్కటే" **[అఫ్సర్ కవిత్వం– పుట:554]**

విదేశాలలో అమరుల స్థూపం వద్ద కవులు, ఉద్యోగులు, పనిచేసేవాళ్ళు గుంపుగుడి కొంత మంది సాధకబాధకాలను అక్షర రూపంలో రాస్తుండేవారు. అక్కడ వారందరూ వలస జీవనం పోగొట్టుకుంటున్న క్షణాలు. అనేక లిపులువున్న వారు ఉన్నప్పటికీ, వారి భాష ఒకటే. బాధలు, సంతోషాలు, దిగులు అన్నీ తమ కలంలో అక్షర రూపం దాల్చుతున్నాయి.

ఒక వడ్రంగి సుత్తిశానాన్ని కొన్ని కర్రముక్కలతో పద చిత్రాలను గీస్తూ తన వృత్తి జీవనం చెక్కుకుంటున్నాడు. అలాగే స్త్రీ దారం వుండల్ని రంగులతో తన ప్రతిరూపాన్ని అల్లుకుంటుంది. ఒక పరదేశి తన నేలను కలగంటూ అస్తిత్వం కోసం అంతర్గతంగా మాట్లాడుకుంటూ ఆలోచిస్తున్నాడు. *'ఎవరి నేల ఏదో, ఎవరి పలుకు ఎక్కడిదో, యీ దిగులు గూడు వచ్చాక అందరూ అశాంతి రెక్కల పిచ్చుకలు'* అంటూ విదేశాలలో వుంటున్న వారు తమ అస్తిత్వాన్ని వదిలి వచ్చిన వారి దుస్థితిని కవి వివరించారు.

## 2.3.3.4. తెలంగాణ ప్రజల బానిస వ్యవస్థ:

'తెలంగాణ 2002' అనే కవితలో తెలంగాణ పల్లెలోని ప్రజల బానిస వ్యవస్థ, పేదరికం కనిపిస్తుంది. ఈ కవిత దీర్ఘకవిత. తెలంగాణ ఆత్మకథనం. రాజకీయ, మైనారిటీ పేదల ఆవేదన, అణచబడ్డ వర్గాల ఆర్తనాదం, పోరాటం తిరుగుబాటు మొదలైన అనేక అంశాలు ఈ కవితలో ప్రస్తావించబడింది.

" కదులుతున్న ఉరికంబం నా వూరు
సూర్యచంద్రుల్ని వెలేసిన ఆకాశం నాది
చుట్టూ వీచే గాలి
అధికారం విసిరి ఉచ్చు.
ఇరుసు విరిగి కుప్పకూలి
చెల్లాచెదురైన బండి

విరిగిన చక్రాల మధ్య
తెగిన కాళ్ళ మధ్య యెప్పుడూ వో రక్తప్రవాహం
నెత్తురేదో చెమటేదో కన్నీళ్ళేవో తెలియని యేరు"

**[అఫ్సర్ కవిత్వం– పుట:349]**

ఆనాటి నిజంపాలనలో తెలంగాణ ప్రజలు బానిస వ్యవస్థలో మగ్గిపోవడం జరిగింది. ప్రభుత్వ అధికారులు, పటేళ్ళు, పట్వారీలు, పోలీసుల అధికారం కింద తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ లేని జీవులగా ఉన్నారు. అణిచివేత, దోపిడీ, దౌర్జన్యం, మానభంగాలు, హత్యలు అన్నీ సామాన్య తెలంగాణ ప్రజలపై చలాయించేవారు. అటువంటి వ్యవస్థలో తెలంగాణ ప్రజల జీవన విధానం అస్తవ్యస్తంగా ఉండేది. ఆనాటి బానిసత్వాన్ని తెలంగాణ ప్రజల జీవనాన్ని కవి తన కవిత్వంలో బానిస వ్యవస్థను గురించి చెప్పారు. ఊరు ఉరికంబంలా ఉందని, రాజకీయ పరిణామాల వల్ల గాలి కూడా వారి అధీనంలో ఉందని చెప్తున్నాడు. స్వార్థపు ప్రపంచంలో మధ్య సగటు మానవుడి పరిస్థితి బండి చక్రంలో ఇరుసులో చిక్కుకుందని, ఎప్పుడూ నెత్తురు ఉందో, చెమట ఉందో తెలియని దుస్థితిని రైతు శ్రామిక జీవనాన్ని చెప్తున్నాడు కవి.

## 2.3.3.5. నగర జీవన చిత్రణ :

ప్రపంచీకరణ మానవ జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తూ మానవ మనుగడకు ప్రమాదంలో నేట్టివేసిదనే చెప్పాలి. పల్లెలో జీవనాన్ని గడుపుతూ ప్రజలు తమకున్న పనిని వృత్తిని చేసుకుంటూ బతుకుతున్న వారి జీవితాలు ఒక్కసారిగా చీకటిలో పడేసిన్నట్టు అయింది. ఉపాధి కోసం నగరాలకు వెళ్ళినపుడు అక్కడి పరిస్థితుల మధ్య వారి జీవితాలను కవి నగరాల్లో పడే బాధలన్ని ఆవిష్కరించారు.

'సగం తెరిచిన స్వప్నంలోంచి' అనే కవితలో నగర జీవన చిత్రణ చేయడం జరిగింది.

"ఈ నగరమే ఒక అసంపూర్తి స్వప్నం
దీని రూపురేఖల్ని సరిదిద్దలేక
విసిగి వేసారి పోయిన ఎవడో శిల్పి
ఇలా ఈ మూల విసిరి
ఏటో వెళ్ళిపోయాడు
ఆ అర్ధస్వప్నాల తలుపుల్లోంచే
మనం వస్తున్నాం, పోతున్నాం" **[అఫ్సర్ కవిత్వం– పుట :118]**

ప్రపంచీకరణ ప్రభావం వల్ల గ్రామీణ ప్రాంతాలను వదిలి నగర జీవనానికి అలవాటు పడిపోతున్నారు. ఉద్యోగరీత్యా, పొట్టకుటి కోసం నగరాలకై వలస వెళ్తున్నారు. నగరంలో ఎవరికీ ఎంత కష్టమొచ్చినా పట్టించుకునే నాధుడే వుండరు. ఎవరి జీవితం వారిది. అటువంటి ఆధునిక ప్రపంచంలో మనిషి మరొక వ్యక్తిని పట్టించుకోకుండా పోతున్నాడు. సమాజంలో వచ్చిన మార్పులు, మానవ స్వభావాలు చెదరిపోయే పరిస్థితి కనిపిస్తుంది. నగర జీవితం వల్ల పల్లె జీవితాలు, వృత్తులు అంతమైపోతున్నాయి. దీనికంతటి కారణం ప్రపంచీకరణ ప్రభావం.

'The seedless' కవిత ప్రపంచీకరణ ప్రభావం గ్రామీణ ప్రాంతాలపై ఏ రకంగా చెప్పారు.

" నేల లేదు
విరగ్గాసి వొంగిపోయిన చేలు లేవు
వాటి మీద చిన మన చేతులు లేవు
మంచెలేదు
దాని మీద నిద్రించిన మన కలలు లేవు.
నది లేదు
అందులో తడిసిన మన పాదాలు లేవు" **[అఫ్సర్ కవిత్వం– పుట:501]**

సమాజంలో ప్రపంచీకరణ అన్ని రంగాల మీద దాని ప్రభావం చూపిస్తూ గ్రామీణ ప్రాంతాలపై కూడా ప్రభావం వుంది. పల్లెలో కళ్ళముందే పొలాలు ఎడారులుగా మారుతున్న పరిస్థితి. కారణం నదుల్లో, చెరువులో నీరు లేకపోవడం. దాని వల్ల వ్యవసాయం పల్లెలకు దూరం అవుతున్నాయి. ఎప్పుడైతే వ్యవసాయం స్తంబించిందో తమ బతుకులు కూడా ఎడారిలా మారిపోయాయని కవి చెప్తున్నాడు. టెక్నాలజీలతో ప్రకృతి దెబ్బతింటుంది. దాని ప్రభావం నదులలో నీళ్లు లేకుండా అయ్యాయి. ఫ్యాక్టరీల వల్ల నీళ్ల కూడా కలుషితమై వాతావరణంలో అనేక మార్పులు సంభవించి ప్రకృతిని దెబ్బతీసేలా ఉన్నాయి. గ్రామాలన్నీ కూడా బీడు భూములుగా మారాయి. పెట్టుబడిదారీ వ్యవస్థలు, ప్రైవేటీకరణ ప్రభావం మూలంగా పల్లెలన్నీ నశిస్తున్నాయి. గ్లోబలీకరణ సమాజంలో మనిషి అంతమైపోతున్నాడని అర్థమవుతుంది.

### 2.3.3.6. దోపిడి వ్యవస్థ:

దళారుల చేతిలో దోపిడీ వ్యవస్థకు గురి అయిన ప్రజల జీవన పరిస్థితుల తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వాన్ని చెప్పడం జరిగింది కవి.

"నువ్వు చూపిస్తున్న దృశ్యంలో
బొమ్మని కాను
నువ్వు ఆడిస్తున్న మాటల్లో
మాటని కాను
నేను మాట్లాడనింక
నేను ఆడిస్తానింక
నీ కాగితాల మీటల కింద నిక్కి
నీలిగి కూర్చుండను
ఎప్పుడో పుట్టిన ప్రశ్నకి సానబడుతున్నా
కొడవల్లిక్కిలా " **[అఫ్సర్ కవిత్వం– పుట:359]**

ఈ కవితలో చైతన్యాన్ని చెబుతున్నాడు కవి. సమాజంలో జరుగుతున్నటువంటి దోపిడి వ్యవస్థ, దళారుల చేతుల్లో ప్రజలు మోసపోతున్నటువంటి దుస్థితిని ప్రజలలో చైతన్యాన్ని నింపేలా చేశాయి. తిరగుబాటు ధోరణికి కారణమైంది. అందుకే కవి ఇలా చైతన్యంతో అంటున్నాడు. *'నువ్వు మూలన కూర్చుంటే నేను నిలబడతాను, బొమ్మలా ఉండమంటే ఊరుకోను, నువ్వు ఆడించే బొమ్మని నేను కాను'* అంటూ ఒక విప్లవాత్మకమైన తిరుగుబాటు ధోరణి మొదలైన తీరును చెబుతూ తెలంగాణ ప్రజలలో చైతన్యాన్ని గురించి చెప్పడం జరిగింది.

'నెత్తుటి నెమలీక' కవితలో తెలంగాణ పల్లె జీవనాన్ని చిత్రించారు. పల్లె జీవనం ఎలా ఉంటుందో ఒకసారి ఈ నగరం వదిలి పల్లెలకు వెళ్లాలని, చూడాలని కవి అంటున్నారు.

"ఎత్తయిన గోడల రాజప్రాసాదాల సుందర నందన వనాల
సెలయేటి పరుగులు విశాల రహదారులు నగరాన్ని దాటి
వొక్కసారి నా పల్లెలోకి నడిచి వెళ్ళు
కూలిన పూరిగుడిసెల
ఇరుకు రహదారుల కుప్ప కూలిన రైతు దేహాల్ని

ఇంకించుకుంటున్న శిథిలమయిన పొలాల బండరాళ్ళ ఎముకలు
ముందుకు పొడుచుకుని వచ్చిన ఏర్లూ
చెర్వుల నడుస్తున్న అస్తిపంజరాల
నను కన్న నా పల్లెలోకి ఆగి ఆగి
వెళ్ళు నీ అందమయిన కల కదా" **[అఫ్సర్ కవిత్వం– పుట:392]**

ఈ కవితలో తెలంగాణ బానిస వ్యవస్థను వివరించారు. ఆనాటి నిజం కాలంలో రజకారులు, పటేల్ లను చూసి ప్రజలు భయపడి జీవించేవారు. దొరలకు దండాలు పెడుతూ దొరల ఇంటి ముందు వంగి వంగి దండాల పెడుతూ బానిస వ్యవస్థలో జీవించేవారు. దొర ఇంటి ముందు కనీసం చెప్పులు కూడా పెట్టుకోకుండా, చేతితో పట్టుకొని వెళ్లే పరిస్థితిని బానిస వ్యవస్థలో ప్రజల జీవన విధానం ఏ రకంగా ఉందో ఈ కవితలో తెలియజేయడం జరిగింది.

ప్రజలను హింసించి వారు పండించిన పంటలను దోచుకునే దోపిడీ వ్యవస్థ వుండేది. అందుకే కవి 'నగరం దాటి పల్లెలకు వెళ్ళండి' అంటూ ఆవేదనతో చెప్తున్నాడు. పల్లె బానిస బతుకులను ఈ కవితలో విశ్లేషించారు. *'పల్లెలో కూలిన గుడిసెలలో కుప్పకూలిన రైతు శరీరం వుంటుంది. అలాగే పొలాలలో పని చేస్తున్న రైతు ఎముకలు కన్పిస్తాయి'* అని అంటున్నారు. తెలంగాణ ఆనాటి బానిస వ్యవస్థలో శ్రమను దోచుకుంటున్నా దోపిడీవ్యవస్థను, రైతు కష్టాన్ని చెప్పారు.

"కడుపునిండా ఆకలితో అర్ధరాత్రి ఇంటికొచ్చిన అన్నకి
కాస్త అంబలి పోసినందుకు
తెల్లారేటప్పటికి ఇల్లు ఇల్లంతా వల్లకాడయి
తల నీడ పోగొట్టుకున్న తల్లిబిడ్డలం కదా మేం!
తలుచుకున్న కొద్దీ తలపోతల్లో
తడిసి ముద్దయి పోతున్నాంలే ఇప్పుడు
కానీ...
నాదంతా నెత్తుటి తలపోత
అప్పుడప్పుడూ ఈ నెమలీకల్ని మరిచిపోతేనే బాగుణ్ణు "

**[అఫ్సర్ కవిత్వం– పుట:393]**

తెలంగాణ ప్రాంతంలో ఎంతోమంది యువకులు తమపై అధికార దోపిడీ చేస్తున్న వారికీ అణిచివేయాలని అడవిబాట పట్టిన వారిని పోలీసులు నక్సలైట్ల పేరుతో ఎన్కౌంటర్ చేయడం జరిగింది. 'ఆకలితో వచ్చిన బిడ్డకి కాస్త అంబాలి పోసినందుకు, ఇల్లు ఇల్లంత కాకుండా వల్లకాడులా' మార్చిన వైన్యాన్ని ఈ కవితలో వివరించారు. ఆనాటి వ్యవస్థలో అనేక హింసలు చేశారు. అమాయక ప్రజలు బానిస బతుకులో నేట్టివేయబడ్డారు. ఇందులో తెలంగాణ బానిస వ్యవస్థను, అస్తిత్వాన్ని గురించి చెప్పడం జరిగింది.

'తెలంగాణ 2009' కవితలో తెలంగాణ ప్రాంతాన్ని గురించి వివరించారు.

"దగాపడిన నేల
ఇంకోసారి నిట్టూర్చింది దీర్ఘంగా
ఇంత మోసాన్ని ఇంత కడుపు కోతని
ఇంత నిలువెత్తు దగాని
ఏ కడుపులో దాచుకోవాల
కొన్ని అలవాటయిన మరణాలు, భ్రూణ హత్యలు, ఆత్మహత్యలు
గాయపడి నెత్తురోడుతున్న నమ్మకాలు... వంచనలు
దళారీల పాలపుంత నా తెలంగాణా
వీరుల త్యాగఫలాలన్నీ కుళ్ళిపోయాయి" **[అఫ్సర్ కవిత్వం– పుట:428]**

భారతదేశంలో స్వతంత్రం వచ్చినప్పటికీ కూడా తెలంగాణ ప్రాంతాల్లో మాత్రం ఆనాడు బానిస వ్యవస్థ పోలేదు. రాజకీయ రణరంగంలో ప్రజలు అష్ట కష్టాలతో బానిస సంకెళ్లతోనే బతుకు పోరాటం చేశారు. ఎన్ని మరణాలు, ఎన్ని భ్రుణ హత్యలు, ఎన్ని రైతు ఆత్మహత్యలు జరిగాయో. దళారీ వ్యవస్థలో తెలంగాణ ప్రాంత ప్రజలు చీకటి ప్రపంచంలోనే ఉన్నారు. తెలంగాణ స్వతంత్రం కోసం, ప్రత్యేక రాష్ట్రంకోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన దుస్థితిని చెప్పారు. 1948 నుంచి 2009 వరకు తెలంగాణ ప్రాంత అన్యాయాన్ని గురించి చెప్పడం జరిగింది. ఆంధ్ర పాలకులు, తెలంగాణ ప్రజలకు తీరని నష్టాన్ని కలిగిస్తూ వనరులను దోచుకుంటున్న అంశాల ప్రస్తావన ఈ కవితలో చేశారు.

*'రాజకీయ బ్యాలెట్లో నెత్తురులను పారుతున్న సంఘర్షణలో వీరుల త్యాగాల ఫలితాన్ని కుళ్ళిపోయాయంటూ'* సమరయోధుల త్యాగాల ఫలితం లేకుండా పోతుందని కవి ఆవేదన చెందుతున్నాడు. వర్తమాన సమాజంలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలను

వివరిస్తూ, దగాపడిన నేలలో ఎన్నో ఏళ్ళుగా బానిస వ్యవస్థలో కూరుకుపోయిన సమాజం, తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం ఎన్నో ఉద్యమ పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని కవి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'రోజ్ రోటి' కవిత పల్లె బతుకుల్ని వివరించారు కవిత.

"సగం చిక్కిపోయిన వూళ్ళు
ఆరిపోతున్న చలి నెగడు ముందు కూర్చొని,
కట్టెపుల్లల చేతుల్ని నిప్పుల మీదికి తోస్తున్నాయి,
చెయ్యి కాల్తుందన్న భయం లేకుండా.
"ఎక్కడున్నాయి యీ కాసిని కట్టెలయినా?
పోనీ, యీ నాలుగు చేతులయినా?"
ముసలి చెయ్యి నిట్టూరుస్తోంది,
సగం ఖాళీ అయిన వూరు వైపు బలహీనంగా చూపు చాపి.
"వూరు సగం ఇళ్ళు, సగం వల్లకాడు. బతికి వున్న వాళ్ళు సగం శవాలు"
యింకో గొంతు పిడచకట్టిన స్వరంతో మూల్గింది.
ఆ మూలుగు వినపడ్డదా, నగరకథకుడా! అద్భుతమాంత్రికుడా! "

**[అఫ్సర్ కవిత్వం– పుట:551]**

ఈ కవితలో తెలంగాణలోనే పల్లె బతుకులు గురించి వివరించారు. ఈ సమకాలీన సమాజంలో పల్లె జీవనం అస్తవ్యస్తంగా మారిపోయిన తీరును చెప్తున్నారు. రాజుల కాలం నుంచి తెలంగాణ ప్రాంతం బానిస వ్యవస్థలను మధ్య ఆర్థికంగా వెనకబడి ఉంది. అయితే ఈ ప్రపంచీకరణ ప్రభావం వల్ల పల్లెలన్నీ అంతరిస్తున్నాయి. భూములు కూడా బీడుగా మారి ప్రజలు వలసవెళ్ళిపోతున్న దుస్థితి. రైతు జీవనం కొనసాగడం లేదు. వ్యవసాయానికి నీళ్ళలేవు. వ్యవసాయం లేకపోవడంతో పల్లెలన్నీ అంతరించిపోతున్నాయి. జీవనోపాధికై నగర ప్రాంతాలకు, పట్టణ ప్రాంతాలకు చేరడం జరుగుతుంది. ఇలా బతుకు జీవనం కోసం వెళ్ళిపోతున్న ప్రజలు పల్లెలన్ని ఖాళీగా మార్చేస్తున్నా పరిస్థితిని వివరించారు.

"నువ్వు చెప్పు, నేను వింటా, నీ బాంచ!
వినీ వినీ నా చెవుల్లో పుట్టలు మొలిచినయిలే!
నువ్వు గొంతు సవరించుకునేలోగా

నా వొళ్ళు వొంగి దండమయిపోయిందిలే!
ఇన్నాళ్ళూ నిన్ను పీరీలాగా మోశానా,
ఇప్పుడు నా కడుపు కర్బలా అయిపోయిందిలే!
చరిత్ర చొక్కాని తిరగేసి తొడుక్కుంటున్నా,
నన్ను దాచేసిన చిరుగు కంతల్లోంచి సూర్యుణ్ణి కంటున్నా.
కలల కళల మాయాదర్పణమా, కాసేపు పగిలిపో!"

**[అఫ్సర్ కవిత్వం– పుట:552]**

ఈ కవితలో దోపిడీ వ్యవస్థను చెప్పారు కవి. తెలంగాణలో నిజాంకాలంలో పటేల్ దొరలు, పట్వారీలు ప్రజలను బానిసలుగా చూడడం జరిగింది. పండించిన సంపాదన దోచుకుని భయపెట్టేవారు. బానిస వ్యవస్థలో మగ్గి వొంగి దండాలు పెట్టె ఆనాటి పరిస్థితులలో తెలంగాణ ప్రాంతానికి దక్కాల్సిన వనరులు దక్కనీయకుండా చేసిన అన్యాయాన్ని, పేదరికాన్ని చెప్పడం జరిగింది.

## 2.3.3.7. ఉద్యమ చైతన్యం:

ఆనాటి నిజాం సంస్థానంలో నిచ్చెన మెట్ల అధికార వ్యవస్థ ఉండేది. రాజుకు ప్రజలకు ఎలాంటి ప్రత్యక్ష సంబంధాలు ఉండేవి కావు. నిజాంరాజులు పాయగాళ్ళు, జాగీర్దార్లు, జమీందార్లు, మత్తేదార్లు, దేశ్ పాండేలు, పటేల్, పట్వారీలు మొదలైన వారి కింద తెలంగాణ రైతుల బాధ చెప్పుకింద నలిగిన బతుకులా మారింది. రాజు నిర్ణయించిన శిస్తు కంటే జాగీర్దార్, జమీందార్లు ప్రజలపైన విధించిన శిస్తు తమ ఖర్చులకుపోను ఎక్కువ వసూలు చేసేవాళ్ళు. మత్తేదార్లు పటేల్ పట్వారీలు రైతుల్ని పీడించి పన్నులు వసూలు చేయటం, చిత్రహింసలు పెట్టడం వంటివి భయబ్రాంతులకు గరిచేయడంతో నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఏకమయ్యారు. అప్పుడే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వచ్చింది.

"గెలిచానో ఓడానో తెలీదు
నెత్తురోడాను పోరాడాను
ఉరికంబాల్ని వెక్కిరించాను
కాలరాత్రి పూసిన కటిక చీకట్ని తుడిచాను.
ఆయుధాల్ని ఎదిరించాను
దేవిడీల లెవీల కుట్రలన్నీ ఛేదించాను

1920కీ 1944కీ మధ్య ఎన్ని బేగారీ పరుగులు...

గుండెనిండా కడివెండి

నను కన్న నా నేలని

వొంటినిండా హత్తుకున్నాను" **[అఫ్సర్ కవిత్వం– పుట :354]**

ఈ కవితలో విప్లవ చైతన్యాన్ని ప్రస్తావించారు కవి. సాయుధ పోరాటంలో ప్రజలు బానిస సంకెళ్లు తెంచుకోవడానికి, కటిక చీకట్లను ఆయుధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగారు. పోరాటంలో చావో, బతుకో అనుకొని, కన్న నేలను నమ్ముకొని పోరాటం చేశారు. కుట్రపూరితమైనటువంటి రాజకీయాలు చేసినప్పటికి, ప్రతి పల్లెలో ఒక ఎరుపు రంగు పూసుకున్నాయని, ప్రతి అడుగు ఎర్ర రంగై ప్రవహించిందని విప్లవాత్మకమైన భావాలు, విప్లవాత్మక చైతన్యాలు సంభవించిన తీరును, ప్రజలు అనుభవించిన స్థితిని విప్లవ తిరుగుబాటు ధోరణిని ప్రస్తావించడం జరిగింది.

"ఊరినిండా

పదారేళ్ళ యవ్వనం నా పల్లెకి శాపం

ఏ బిడ్డకీ పదారేళ్ళు రాకూడదని

శాపం పెట్టుకుంటోంది ప్రతి తల్లీ.

మూతిమీద సన్నటి మీసం రేఖ కనిపిస్తే భయం

అది శరీరాన్ని కట్టిపడేసే సంకెల.

ఖాకీ కళ్ళల్లో అనుమానాల ముళ్ళు

యవ్వనం అంటే మెరుపుల కల కాదిక్కడ

నోరు తెరిచిన జైలు" **[అఫ్సర్ కవిత్వం– పుట:356]**

అమాయక ప్రజలపై అధికారులు పెత్తనం చలయించడం వల్ల ప్రజలలో తిరుగుబాటు ధోరణి మొదలైంది. అడవి బాట పట్టిన కన్న బిడ్డలు విప్లవానికి నాంది పలికారు. కమ్యూనిస్టులుగా మారి దౌర్జన్యాన్ని పాల్పడుతున్నటువంటి అధికారులను అరికట్టే ప్రయత్నంలో అడవిలోకి వెళ్లి ఎర్రజెండా బాటవైపు నడవడం జరిగింది. అధికార దాహంతో పోలీసులు అడవిబాట పట్టిన వారిని అణిచివేశారు. పదహారేళ్ల వారు ఎవరైనా కనబడితే వారిని అనుమానంతో నక్సలైట్లు అనే ముద్ర వేసి హింసించేవారు.

అందుకే కవి ఇలా అంటున్నాడు. *'తల్లి బిడ్డల మూతి మీద మీసం కనిపిస్తే భయం వేస్తుందని'* కవి ఇక్కడ అధికారుల అణిచివేతను చెబుతూ ఆనాటి ప్రజల భయాన్ని, బతుకు పోరాటంలో ఎంతోమంది బలైపోయిన యువకుల దుస్థితి వివరించారు.

## 2.3.3.8. అణిచివేత:

తెలంగాణ ప్రాంతంలో నిజాం కాలంలో రజాకార్లు, పోలీసులు, ప్రభుత్వ అధికారులు అధికార దౌర్జన్యంతో ప్రజలను అణిచివేతకు గురిచేసేవారు. అఫ్సర్ ఆనాటి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితిని, ప్రజల దుస్థితిని చెప్పడం జరిగింది.

"పెదవి విప్పకూడదు
కాలు కదపకూడదు
కళ్ళ కింద తడిని చంపెయ్
మోచేతి నీళ్ళ మీద బతికేవాడికి
యేం చూసుకుని పొగరు?
వొంగివొంగి దండాలతో వొంగిపోయిన వెన్నెముక
నిటారుగా ప్రశ్న గుర్తు కాకూడదు
నదుల్ని మింగేస్తారు
వున్న వూరు దాటించి
పక్కవూరికి నీళ్ళని తరుముతారు
కరెంటు స్థంభాలు దిష్టిబొమ్మలలవుతాయి"

**[అఫ్సర్ కవిత్వం– పుట:358]**

ఈ కవితలో రాజకీయ వ్యవస్థను, అలాగే నాయకులు ప్రజల పట్ల ప్రవర్తిస్తున్న వైఖరిని చెప్తున్నాడు కవి. ప్రశ్నించేవాడిని అధికార బలంతో చిదిమేయడం. సామాన్య మానవుడు జీవితం బానిస వ్యవస్థలో దండాలు పెడుతూ కురుకుపోవడం. ప్రజలకు దక్కాల్సిన హక్కులను పొందునీయకుండా చేయడం. నాయకులు అధికారదాహంతో నదుల్ని సైతం మింగేస్తున్నటువంటి దుస్థితి. తెలంగాణ పల్లెలు వెలుగులేని చీకటిగా మారిన వైన్యాన్ని, కరెంటు స్తంభాలన్నీ దిష్టిబొమ్మల నిల్చున్న స్థితిని, పొలానికి నీళ్లు లేక ఎడారిగా మారిన భూములు, తెలంగాణ ప్రజలకు దక్కాల్సిన నీళ్ళు పక్క ప్రాంతానికి పంపడం, తెలంగాణ ప్రజల బతుకులో తీరని అన్యాయాన్ని, బానిస వ్యవస్థను చెప్పారు.

## 2.3.4. మైనారిటీ అస్తిత్వం:

తెలుగు సాహిత్యంలో అస్తిత్వ ఉద్యమాలు ఊపందుకున్న కాలంలో స్త్రీవాదం, దళితవాదం తర్వాత వచ్చిన వాదమే ముస్లింల మైనారిటీ వాదం. మైనారిటీవాదం సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకున్నది. సమాజ పరిస్థితులను బట్టి తమ జీవితాల్లో సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలో వైవిధ్యమైన జీవితం వుందని, అల్ప సంఖ్యాక వర్గం కావడం వల్ల అభద్రత భావం నెలకొందని భావిస్తున్న ముస్లింలు తమ మనోభావాల ఆధారంగా ప్రతిఫలిస్తు వస్తున్న సాహిత్యమే మైనారిటీ వాద సాహిత్యం.

"ప్రపంచంలో ఎక్కడ ఉగ్రవాద కార్యక్రమాలు జరిగినా, ఆ ఉగ్రవాదుల్లో ముస్లిం పేర్లు కనిపించినా, అందరి ముస్లింలపై అనుమానపు చూపులు చూస్తున్నారనే అభిప్రాయం వినిపిస్తుంది. భారతదేశంలో ముస్లింలు రెండవ స్థానంలో ఉన్నప్పటికీ, వారి కంటే తర్వాత స్థానంలో ఉన్న వారికున్నంత స్వేచ్ఛ ముస్లింలకు లేదనే అభిప్రాయం బలంగానే వినిపిస్తుంది.1992 డిశంబరు 6వ తేదిన బాబ్రీ మసీద్ కూల్చివేత తర్వాత 2002లో గుజరాత్‌లో జరిగిన మత కల్లోలాలు ముస్లింలలో అభద్రతా భావాన్ని పెంచాయి. బాబ్రీ మసీదు కూల్చివేత జరిగినప్పటి నుంచి ముస్లిం సమాజంపై ప్రపంచవ్యాప్తంగా జరుగుతన్న భౌతిక, సాంస్కృతిక దాడులు భారతదేశంలోని ముస్లింలను కూడా వెంటాడుతున్నాయి. ముస్లిమేతర సమాజం నుంచి గుచ్చుకునే ప్రశ్నల ముళ్లు ముస్లింలను ఆత్మన్యూనత భావనలోకి, అపరాధ భావనలోకి నెట్టేస్తున్నవి.

ముస్లింల దేశభక్తి శంకించబడింది. స్వదేశంలోనే పరాయి వాళ్ళుగా బ్రతక వలసిన దుస్థితి యేర్పడింది. వారి పట్ల వివక్షత, అణచివేత సాధారణ విషయలుగా మారాయి. ముస్లింలు తమని ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడటం జరుతుతుందని, దానికోసం ప్రతిచోటా దేశభక్తిని నిరూపించుకోవలసి వస్తుందనీ వాదిస్తున్నారు. తాము ముందు భారతీయులమని గుర్తించాలని వాదిస్తున్నారు."**(తెలుగు సాహిత్యంలో ముస్లింవాదం, 2013-అజ్గర్ అలీ మొహమ్మద్- అంతర్జాల వ్యాసం)**

బాబ్రీ మసీదు కూల్చివేత, అడుగడుగునా ఎదుర్కొంటున్న వివక్షత, అభద్రతా భావం ముస్లిం సమాజాన్ని ఆలోచించేలా చేశాయి. ముస్లిం సమస్యల్ని, భయానక స్థితిని, తీవ్రమైన ఒడిదుడుకులను తమ అస్తిత్వాన్ని వెతుక్కుంటున్న పరిస్థితి వుంది. అఫ్సర్ కూడా సమాజంలో ముస్లిం ప్రజల జీవితాన్ని, అస్తిత్వ నేపథ్యాన్ని వాస్తవిక దృక్పథంతో వివరించారు. వారు

పడుతున్న అవమానాలను వేదనా భరితంగా ముస్లింల స్వరంలో నుంచి విన్పించారనే చెప్పవచ్చు.

## 2.3.4.1.మతోన్మాదం:

"మైనారిటీవాదంలో ముస్లింల గాయాల అభివ్యక్తి వుంది కాని అది కొందరు అభిప్రాయపడ్తున్నట్లుగా, గుర్తిస్తున్నట్లుగా మతవాసన వెయ్యటంలేదు. మతోన్మాదాన్ని వ్యక్తం చెయ్యటంలేదు. భారతదేశపు విశాలమైన దేశీయ సమాజంలో భాగంగా గుర్తింపబడకపోవడం అనే ఆవేదన, అందరిచేత కాకున్నా కొందరి లెక్కల్లో దేశద్రోహులుగా తప్పుడు ప్రచారం చెయ్యబడుతున్న బాధ మైనారిటీవాదంలోని ముస్లిం సాహిత్యంలో వ్యక్తమౌతున్నది. మరికొందరు పరిగణిస్తున్నట్లుగా మైనారిటీవాదం కేవలం కాషాయమూకలకు వ్యతిరేకంగాను, ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగాను లేస్తున్న సాహిత్యోద్యమం కాదు. కాని మతోన్మాద శక్తులు చూపే వివక్ష, అంటగట్టే దేశద్రోహత్వం, జరిపే హింసకు కుమిలిపోతూ బయటకి వ్యక్తం చేసే వేదన మైనారిటీ కవిత్వంలో కన్పిస్తుంది".**(ముల్కి-ముస్లిం సాహిత్య సంకలనం, వేముల ఎల్లయ్య&స్కై బాబా,2005,పుట:93)**

'నిర్వీరామ పాదం' కవితలో బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం ఈ దేశపు ముస్లిం సమాజం మానసిక స్థితిని, అలాగే అస్తిత్వ సంఘర్షణ ముస్లిం నేపథ్యం గురించి రాసినటువంటి కవిత .

"రామ పాదుకల్నీ మోసీ మోసీ అలసిపోయాను
నాకో కొత్త పాదం కావాలి
లాఠీలు విరిగిన చప్పుళ్ళు విన్న పాదం కావాలి
గుడ్డికళ్ళ మీద తెరుచుకున్న అద్దంలో నీడల యుద్ధం
బారులు తీరిన దేహాలు
శరీరాల్ని కప్పుకున్న ఆగ్రహం
గాల్లోకి ఎగిరిన రాళ్ళు గురిపెట్టిన తుపాకులు
చెదరిన జనసమూహం " **[అఫ్సర్ కవిత్వం– పుట:231]**

భారతీయ ముస్లింల మానసిక స్థితిని పరిస్థితిని వివరించారు. దేవుని పేరుతో జరిగినటువంటి ప్రచారం ముస్లిం సమాజంలో అభద్రతా ఏదైతే ఉందో కవి ఇక్కడ చెప్తున్నాడు.

దేశవ్యాప్తంగా చెలరేగిన హింస దేవుని పేరిట కొనసాగుతున్న మరణకాండ ఇక చాలని, కవి మతోన్మాదం పట్ల చెలరేగుతున్నటువంటి హింసను స్వస్తి పలకాలని కవి చెప్తున్నాడు. దేవుని పేరున ఉన్నటువంటి ఇంకో కొత్త పాదం రావాలి. ఆ పాదం కూడా హింస లేనటువంటి పాదం కావాలి. ప్రశాంతమైన జీవితాన్ని గడిపేలా ఉండాలని, అటువంటి పాదాలు కావాలని కవి ఆశిస్తున్నాడు.

ఎంత హింసరేగి ఆ ప్రదేశం అంతా హింసాత్మకంగా మారిందో ఒక భావ చిత్రం చూపించడం జరిగింది. బాబ్రీ మసీద్ కూల్చిన సంఘటన, ముస్లిం సామాజిక స్వరంలో నుంచి చుట్టూ నెలకొని ఉన్న అభద్రతా భావాన్ని, అశాంతిని తొలగించే కొత్త పాదాల్ని కోరుకుంటున్నాడు కవి. హింసలు లేని మానవత్వం కలిగినటువంటి పాదాన్ని తీసుకురావాలని, మనుషుల మధ్య చలరేగిపోతున్నటువంటి హింసను తగ్గించాలని కవి ఇలా అంటున్నాడు.

"శాంతిని కోరుకుంటున్నాడు.
అన్నీ నిషిద్ధ వస్తువులే
ముఖ్యంగా నా పేరు. మరీ ముఖ్యంగా నా దేహం
ఇవాళ ఈ హింస చివర నేను
క్రూరహస్తాల క్రీడలో అలిసిపోయిన ఆటబొమ్మని"

**[అఫ్సర్ కవిత్వం– పుట: 233]**

ముస్లిం సమాజంలో చుట్టూ నెలకొని ఉన్న అభద్రత ఈ సమూహం మొత్తం అభద్రతను మోస్తుంది. పుట్టుక, బతుకు, శరీరం అన్నీ కూడా అభద్రతాలో ఉందని ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని, పరాయికరణ, బాధ ఇవన్నీ కూడా తీవ్ర దుఃఖాన్ని ఆవేదన కలిగిస్తున్నాయని అల్లోకల్లోలమైన ఒక మానసిక స్థితి, అస్తిత్వ ప్రశ్న ఈ కవిత్వంలో కనబడుతుంది.

" ఎక్కడ ప్రవేశం లేని వాన్ని
దేశమే లేనివాణ్ణి
ఎవరి ఆదేశాల కోసమైనా తలవంచేవాణ్ని
కచ్చితంగా
ఇన్నాళ్ళూ పాదుకలు మోస్తున్నవాణ్ని

ఇప్పుడేమో దేశాలూ ప్రవేశాలూ అక్కర్లేదు

ఆవేశకావేషాలు తప్ప

నా వుద్రేకం నా వుద్వేగం

నా ఆలోచన నా అనుభూతి అంతా నిషిద్ధం”**[అఫ్సర్ కవిత్వం– పుట:232]**

భారతీయ ముస్లింల మనోగతాన్ని కవి చెప్తున్నాడు. లౌకిక దేశంలో హిందూ ముస్లింలు ‘భాయ్ భాయ్’ అనే నినాదం కింద, భుజాలు, భుజాలు కలుపుకొని బతికిన సమాజాన్ని ముందుకు తీసుకొచ్చారు కవి. ఇన్నాళ్లుగా ‘రామ పాదుకల్ని మోస్తున్న వాడిని’ అంటూ కవి ముస్లింల పరిస్థితిని చిత్రించారు. ముస్లింల ఆస్తిత్వం చుట్టూ నెలకొని ఉన్న అభద్రత, నిషేధాలు, రాజకీయాలు అన్ని కూడా ముస్లింల పరిస్థితిని మార్చేస్తున్నాయని, దేవుని పేరు మీద జరిగిన రాజకీయాల్ని, భావజాలాన్ని సంబంధించిన సంఘర్షణను అస్తిత్వ కోణంలో చెప్పడం జరిగింది కవి.

## 2.3.4.2. మైనారిటీల వివక్షత:

‘అగర్ జిందో మె హై’ అనే కవితలో ముస్లింల అస్తిత్వాన్ని గురించి చెప్తున్నాడు కవి.

“ ఏ చరిత్రా లేని నాకు

చరిత్ర పాఠం ఒక్కటే భలే ఇష్టం

నాకు మతం లేదు

కులం లేదు

జాతీయం అంతకన్నా లేదు

గతం లేదు

వర్తమానం లేదు

భవిష్యత్తు అంతకన్నా లేదు

అయినా

నా చరిత్ర పాఠలు

నేను మరిచిపోలేని పాత పద్యాలు ” **[అఫ్సర్ కవిత్వం– పుట: 179]**

ఈ కవితలో కులం, మతం, జాతి లేదని, అలాగే వర్తమాన, భవిష్యత్తు లేదని ముస్లింల అస్తిత్వాన్ని చెప్తున్నాడు కవి. సమాజంలో ముస్లింల గురించి తిరస్కార భావం, ద్వేషం, అనుమానాలతో పాటుగా దేశద్రోహులుగా చూడబడడం జరుగుతుంది. ముస్లింలు

సాధారణ మనుషులుగా పరిగణించడం లేదు. ఇటువంటి సమాజంలో ముస్లింలు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నారని, అడుగడుగునా వివక్షతను ఎదుర్కొంటున్నారని చెప్తున్నారు కవి.

"వందేమాతరంలో నా తరం లేదు
జనగణమనలో నా జనం లేరు
కంఠ నాళాలు తెగిపోయాయి
నా గొంతు జెండాలా పురా విచ్చుకోదు
నా ఆగుస్టూ పదిహేనులన్ని
స్మశానవాటికలోనే" **[అఫ్సర్ కవిత్వం– పుట : 180]**

ముస్లింలను మతోన్మాదులు చూస్తున్న సంఘటనను ఈ కవితలో చెప్పారు. అందుకే వందేమాతరంలో తరం లేకుండా పోయిందని, జనగణమనలో జనం లేరని, ఆగస్టు పదిహేనులన్ని తమకు స్మశానవాటిక లాంటిదని కవి సమాజంలో మైనారిటీల అస్తిత్వం లేకుండా పోతుందని, సమాజంలో ముస్లింలను ఒక టెర్రరిస్టులుగా మాత్రమే చూస్తున్నారే తప్ప వారిని మనుషులుగా పరిగణించట్లేదని, వారికి దేశభక్తి మీద అభిమానం, దేశంకోసం ప్రాణాలు కూడా ఇచ్చేటటువంటి దేశభక్తి ఉందని దానిని గ్రహించలేకపోతున్నా దుస్థితిని, సమాజంలో ముస్లిం జీవన పరిస్థితిని, ముస్లింల అస్తిత్వం లేకుండా పోతుందని, ముస్లిం ఎదుర్కొంటా సమస్యలను, వివక్షతను చెప్పారు కవి

'మొదటి ప్రేమ పాఠం' కవితలో ముస్లింల ఆవేదనను ప్రకటించారు.

" పుట్టీ పుట్టగానే వెలివేయబడ్డవాణ్ని
పుట్టీ పుట్టగానే
ఈ భూమిని మలినం చేసిన వాణ్ని
నాకంటూ గుప్పెడు భూమిలేనివాణ్ని
ఏ దేవుడైనా ఏ ప్రవక్తయినా
నాకు ఆకాశాలు రాసిచ్చాడు తప్ప
గుప్పెడైనా భూమి ఇవ్వలేదు కదా!
మీరు చెప్పిన ఆత్మ పాఠాలో
ఆకాశ పాఠాలో శ్రోతలా వినడం తప్ప
నేనేం చేశానని? " **[అఫ్సర్ కవిత్వం– పుట : 245]**

ఈ కవిత్వంలో మైనారిటీ అస్తిత్వాన్ని చెబుతున్నాడు కవి. ముస్లింలు కడుపులో ఉండగానే వేలియబడుతున్నారు. సమాజంలో ఎక్కడికి వెళ్ళిన వివక్షత తప్పడం లేదు. ఈ సమాజం అగ్రవర్ణాల వారికి ప్రాధాన్యత ఇస్తుందని ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు. 'దేవుడైనా, ప్రవక్తయినా ఆకాశాలు ఇచ్చారు తప్ప, తమకు జీవించడానికి గుప్పెడు భూమి ఇవ్వలేదని' అస్తిత్వ పథకాన్ని ఎగరేస్తున్నాడు కవి. తమకంటూ ఎటువంటి అస్తిత్వం లేదని సమాజంలో ముస్లింల స్వరాన్ని ప్రకటిస్తున్నాడు కవి.

'ఆజా' అనే కవిత ముస్లిం పరిస్థితిని వివరిస్తుంది.

"శవాలు రాలుతున్నాయి
పీఠాలు మారుతున్నాయి
అన్నీ ముద్రలే మాకు
మా హృదయాలకు తాళాలు వేశారు
చెవులకు వాగ్దానాల పోగులు చుట్టారు
మా కళ్ళమీదే మసీదులు కూలిపోయాయి
అయినా నిద్రపోతూనే వున్నాం ప్రశాంతంగా "

**[అఫ్సర్ కవిత్వం– పుట:271]**

ఈ కవిత్వంలో ముస్లిం స్థితిగతులు తెలుస్తుంది. సమాజంలో వారికి ఎక్కడికి వెళ్లిన ముద్ర వేస్తున్నారు. వారి పట్ల వ్యతిరేకత భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ముస్లింలంటే ఒక దేశద్రోహులుగా సమాజంలో పరిగణించబడుతున్నారు. ఎవరో కొంతమంది చేసిన పనికి ఇంకా వ్యతిరేకతను అనుభవించాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. సమాజంలో కుల సంఘర్షణ, మత సంఘర్షణ అనేది జరుగుతూనే ఉంది. అయితే మతోన్మాదం చెలరేగినప్పుడు మసీదులను కూల్చడం, దేవాలయాలను ధ్వంసం చేయడం ఇటువంటి వాటి వల్ల మతకల్లోలం' జరుగుతుంది. దానివల్ల ఎంతో మంది అమాయకప్రాణాలు కూడా బలైపోతున్న దుస్థితి. రాజ్య వ్యవస్థలో నాయకులు పీఠాలు ఎక్కి సామాన్యుడి బాధలను, కష్టాలను పట్టించుకునే పరిస్థితిలేదని కవి వాస్తవ దృక్పథంతో చెప్పడం జరిగింది. ముస్లింలకు అస్తిత్వ గుర్తింపు లేదని కవి వాపోతున్నాడు. సమాజంలోని మైనారిటీ ప్రజల దుస్థితిని కళ్ళకు కట్టినట్లుగా కవి చిత్రించారు.

'ఆకాశం వొడిలో' అనే కవితలో ముస్లింల చీలికను తెలియజేస్తున్నాడు కవి.

" నన్నిక్కణ్నించి చీల్చవద్దు
ఇక్కణ్నించి ఎక్కడెక్కడికో
తరిమి తరిమి తరిమి
ఏ తీరానికో విప్పిరి కొట్టొద్దు
నేను తీరాల్ని చెరిపేస్తున్న అలని
నిజంలోకి నడిచివెళ్తున్న కలని
ఇక్కడే
ఈ ఆకాశం కిందనే నన్నుండనివ్వు" **[అఫ్సర్ కవిత్వం– పుట:296]**

ఈ కవిత్వంలో అస్తిత్వాన్ని కోరుకుంటున్నాడు కవి. సమాజంలో ముస్లింలను చీల్చవద్దని, తమకంటూ ఒక అస్తిత్వం ఉండాలని కోరుకుంటున్నాడు కవి. అందరికీ ఉన్నట్టే తమకు చోటు ఉండాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సమాజంలో మానవత్వ కోణంలో ఆలోచించాలేగాని కుల, మత బేధాలు లేకుండా తమకు అందరిలానే చూడాలనే ఆవేదన వ్యక్త పరచడం జరిగింది.

'ముట్టడి' అనే కవితలో ముస్లింల మనోవేదనను తెలియజేశారు.

"పగబట్టిన పరాయీ ముద్రల కింద
వెంటాడి వేధించిన అవమానాల్ని,
నన్నూ నా తల్లి ప్రియసీ
కొలిచే కొలమానాల్ని,
నన్నెప్పటికీ
నమ్మలేని జాతీయగీతాల్ని
వందేళ్ళకైనా నన్ను పాడని
వందేమాతరాల్ని" **[అఫ్సర్ కవిత్వం– పుట:302]**

ఈ కవితను సమాజం పట్ల కవి అసహనాన్ని వ్యక్తపరుస్తున్నాడు. దేశాలకు దేశాలు మధ్య రాజకీయ అనుబంధంతో మతం అనే ఒక మహమ్మారిని అంటగడుతూ యుద్ధ వాతావరణం సృష్టిస్తూ మనుషుల మధ్య హింసను రెచ్చగొట్టి మనుషుల ప్రాణాలతో ఆడుకోవడం జరుగుతుంది. సమాజంలో జీవిస్తున్నటువంటి ముస్లింలను ఉగ్రవాదులుగా

ముద్రతో, వివక్షత పూరితమైన భావం ఇంకా వీడలేకుండా ఉండడానికి కారణం రాజకీయ నాయకుల చేస్తున్నటువంటి అరాచకాలు.

నేటికి సమాజంలో ముస్లింలకు  తరతరాలుగా అస్తిత్వం లేకుండా జీవిస్తున్నారు. దేశంలో ఉన్నటువంటి ముస్లింలు భారతీయతను, దేశ ఐక్యతను, దేశభక్తిని కలిగినప్పటికీ ముస్లింలను వివక్షత తప్పడం లేదు. ఇటువంటి సమాజంలో కవి తమకంటూ ఆస్తిత్వం గుర్తింపు లేదని  'వందేళ్లయిన తమని కాపాడని వందేమాతరాన్ని పాడాలేనని అసహనాన్ని ప్రకటిస్తున్నాడు. ఈ కవిత్వంలో ముస్లింల గోడును సమాజంలో వారి పరిస్థితిని మానవీయ కోణంలో చెప్పారు.

## 2.3.4.3. అభద్రతా భావం:

'నాకే జన్మభూమీ లేదు' అనే కవితలో మైనారిటీల అస్తిత్వం కోరుకుంటున్నాడు కవి. సమాజంలో ముస్లింల పరిస్థితి ఏ రకంగా ఉందో ఈ కవితలో వివరిస్తున్నారు.

"దేశ దేశాలు పట్టుకు తిరుగుతున్నాను
అన్ని దేశాలూ నావే అనుకుంటున్నాను
ఊరురూ ఇల్లిల్లూ నాది నాదనే అనుకుంటున్నాను
ఏ తుమ్మెదా నా చిరునామా చెప్పదు
ఇక్కడేక్కడో నా కాళ్ళ కింద నేలని
కుంకుమ చేతులు కోసుకెళ్ళిపోతున్నాయి
అక్కడెక్కడో కూలిన గోపురాల దుమ్మంతా"

**[అఫ్సర్ కవిత్వం– పుట: 202 ]**

అస్తిత్వవేదన ఈ కవిత్వంలో కనిపిస్తుంది. మైనారిటీ ప్రజలు కేవలం ఉగ్రవాదులుగానే ఇప్పటి సమాజంలో చూస్తున్నారే తప్ప ఎక్కడికి వెళ్లిన వారికి వివక్షత తప్పట్లేదు. అటువంటి నేపథ్యంలో వారి జీవనస్థితి అస్తవ్యస్తంగా మారుతుంది. దేశ దేశాలు తిరిగిన తమకు అస్తిత్వం లేకుండా అయిపోతుందని ఆవేదనను కవి ప్రకటిస్తున్నారు. సమాజంలో వారు గురవుతున్న వివక్షత తమపై ప్రభావం కొనసాగుతుందని, అస్తిత్వం లేని జీవితంగా మారిపోయిన విధానాన్ని, అస్తిత్వం కోసం వెతుకులాడుతున్న ముస్లిం జీవితాన్ని చూపిస్తున్నాడు కవి.

"ఉన్నచోటే పవిత్రమనుకుంటున్న వాణ్ణి

ఎక్కడెక్కడో అంటిముట్టని బట్టలా విసిరేయొద్దంటాను
నాతో నన్నే భాగించమంటాను
నా నవ్వులూ నా ఏడ్పులూ
నా అవమానాలూ నా అనుమానాలూ
నా మానభంగాలూ హత్యలూ
అన్నీ మీవి కూడా అంటాను
నా తల్లి ఉమ్మనీరుని ఉమ్మి చేయొద్దంటాను"

**[అఫ్సర్ కవిత్వం– పుట:203]**

రాజ్యాలు, రాజకీయాలు వద్దని, కేవలం తలదాచుకోవడానికి నేల ఉంటే చాలని ఈ కవితను కవి అస్తిత్వ కోణంలో రాయడం జరిగింది. ఉన్నచోటే పవిత్రంగా జీవిస్తున్న వారికి వివక్షత, మానభంగాలూ, హత్యలు తప్పడం లేదని, అవమానాలు, అనుమానాలు చేయవద్దని తమకంటూ ఆస్తిత్వం వుండాలని ముస్లిం స్వరంలోనుంచి మాట్లాడుతున్నాడు కవి.

## 2.3.4.4. పేదరికం:

'రెండు భుజాల మధ్య' ముస్లిం సాంప్రదాయంలో భాగమైన కవిత. మసీదులో, ఈద్గాలో సామూహిక ప్రార్ధన సందర్భంలో చేసే ప్రక్రియ. ప్రార్థనలో భాగంగా అందరు వరుసలో నిలబడినప్పుడు ఒకరి భుజానికి ఇంకొకరి భుజానికి అనిచ్చే నిలబడాలని చెప్తుంటారు. భుజం, భుజం తాకుతూ ఒకరి పక్కన ఒకరు భుజాలు అనుకోని నిలబడడం సాంప్రదాయం. అలా దగ్గర దగ్గర ఉన్న' రెండు భుజాలు మధ్య అంతరాల గురించి చెబుతూ ముస్లింల స్వరాన్ని ఈ కవితలో వినిపిస్తున్నాడు కవి.

"దేవుడు గుర్తుకు రావడం లేదు
పక్కనే
దేవుణ్ని తలుచుకుంటున్న మనిషిలోంచి
పేదరికం గుప్పుమంటోంది
ఉతికి ఉతికీ చావబాదినా
ఆ తెల్లచొక్కాలోంచి
మాపుచారల చాట్నుంచి
అత్తరు పూసిన మురికి

నా చుట్టూరా దడి కడుతోంది ”          **[అఫ్సర్ కవిత్వం– పుట:315]**

ముస్లిం సమాజంలో ఉన్న ధనిక, పేద అంతరాలను గురించి చెప్పిన కవిత. ముఖ్యంగా పేదరికాన్ని చెప్పిన కవిత. ఇస్లాం ప్రకారం దేవుని దృష్టిలో అందరూ సమానులే. మసీదులో రాజులైన, నిరుపేదలైన పక్కపక్కగా నిలబడి భుజానికి భుజానికి ఆనించి ప్రార్థన చేస్తారు. అ భుజాల మధ్య ఉన్న ఆర్థిక అంతరాన్ని, మధ్య ఉన్న దూరాన్ని ఈ కవితలో చెప్పడం జరిగింది.

## 2.3.4.5. అనుమానాలు:

'రెండో విభజన' అనే కవితలో కవి ముస్లింల అస్తిత్వాన్ని, సమాజంలో ముస్లింల పరిస్థితిని తెలియజేస్తున్నారు.

“అబద్ధం పుట్టినప్పుడే చరిత్ర జీవచ్ఛవమైంది
అబద్దం రెక్క తొడిగినప్పుడే
మన ప్రశాంత మైదానాలన్నీ శవాల గుట్టలయ్యాయి
అప్పట్నించీ
మనమే మన శవాలకు
అనాథ వాహకులమయ్యామని
ఇప్పుడెవరూ బోనెక్కి సాక్ష్యాలు చెప్పక్కర్లేదు**[అఫ్సర్ కవిత్వం– పుట: 235]**

ముస్లింల తరాలు మారుతున్న వారిపై మోపబడిన నింద తొలగించబడడం లేదని, కడుపులో ఉండగానే ఉగ్రవాదులుగా ముద్ర వేస్తున్న దుస్థితి కన్పిస్తుంది. మతం పేరుతో జరుగుతున్న మారణకాండ ఎంతో మంది అమాయకుల ప్రజలు బలైపోతున్న దృశ్యాన్ని కవి వాస్తవిక దృక్పథంతో వివరించడం జరిగింది. చీకటి ప్రపంచంలో, ముసుగుల నీడలో జీవితాలను దాచుకుంటున్న ముస్లింల జీవనాన్ని చెపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళవుతున్న ఈ వ్యతిరేకత భావం పోలేదని, దేశ రాజకీయాల ప్రభావం ముస్లింలపై ఉండడం వల్ల మతవిద్వేషాలను, హింసను సృష్టించడం జరుగుతుందని కవి చెప్తున్నాడు. ఇటువంటి చర్యల పట్ల ప్రజలలో ఐక్యత లేకుండా మనిషి మనిషినే దహించుకునే అజ్ఞానపు దృక్పథం కనిపిస్తుంది. మతం, జాతి అంటూ అనేక సాంఘిక చర్యల వల్ల వారి జీవన విధానంలో విభజన ఏర్పడుతుందని, ముస్లింల గోడును వినిపిస్తునాడు కవి.

“అమాయక అర్థజ్ఞాన అర్థసత్యాల

అర్థ అబద్దాల పగిలిన అద్దాల వృథా ప్రశ్నర్థకాలు?
మనిషి రాక్షసి అయినా సరే
దేహం కుప్పకూలిన గోపురమైనా సరే
దేహం శిథిలమైన మసీదైనా సరే
ఇన్ని యుగాల అంతరాత్మ ప్రభోదాల ప్రార్థనలన్నీ"

**[అఫ్సర్ కవిత్వం– పుట: 236]**

పై కవితలో చైతన్యాన్ని కోరుతున్నాడు కవి. సమాజంలో మనిషి క్రురంగా జీవిస్తున్నాడు. ఎన్నో అసత్యాలు పలుకుతూ, అనేక మోసాలను ఒడిగడుతున్నాడు. మనిషిలో వికృతవైన్యాన్ని ఈ కవితలు ద్వారా తెలియజేశారు. అందుకే అవి నవచైతన్యం కావాలని మనిషిలో మార్పు రావాలని చెబుతూ *'రండి రక్త మాంసాలు లేకుండా సరికొత్త ప్రపంచ పటాన్ని తెగిన నరాల్తో అణగారిన గారిని ఆత్మలతో నిర్మిద్దాం'* అంటూ మనిషికి చైతన్యాన్ని కల్పిస్తున్నారు. సమాజంలో ఎంతోమంది ప్రజలు అధికారం కింద నలిగిపోతున్నారని, మనిషి మానవత్వం లేకుండా క్రూరంగా ఉన్నాడని మనిషి ప్రవర్తనను తెలియజేశారు.

## 2.3.4.6. మైనారిటీ స్త్రీ వేదన:

'ఒక ఖడ్గ స్వాగతం' కవితలో ముస్లిం స్త్రీ ఆవేదన కనిపిస్తుంది.

" నాకు దేవుడు అంటే శాంతి
దేవుడంటే కరుణ
దేవుడంటే ప్రేమ
అంతే కదమ్మా నువ్వు నేర్పింది నేను నేర్చుకుంది
పవిత్రమాసం రాత్రిళ్ళంతా కంటి మీద వల్తున్న నిద్ర తెరల్ని చిల్చీ
పెద్దవాళ్ళంతా ఎం చదూతున్నారో
చిన్నాళ్ళమై మేం ఏం వింటున్నామో తెలిసేది కాదు గాని
కుట్టడానికి వచ్చిన దోమలను కూడా
గొప్ప మానవ హృదయంతో దేహన్నప్పగించి"

**[అఫ్సర్ కవిత్వం– పుట : 182]**

ముస్లింల పండగలలో 'రంజాన్ పండుగ' విశిష్టమైన పండుగ. ఆ మాసంలో కఠోర నియమ నిబంధనలతో ఉంటారు. పవిత్రమైన మాసంగా ఆరాధిస్తారు. చీమకు కూడా హాని

కలిగించరు. అటువంటిది బిడ్డను పోగొట్టుకున్న తల్లిని కవి అడుగుతున్నాడు. 'గుండెల్లో దిగబడిన కత్తులు నెత్తుటి దానం కోరుతున్న కాదనలేదు, వద్దని వారించలేదు' అంటూ కవి బిడ్డను పోగట్టుకున తల్లి ఆవేదనను చెప్పడం జరిగింది.

"రాజకీయం మతమో
మతం రాజకీయమో
మతం నేరమో
రాజకీయం నేరమో నాకు తెలీదు
నాకు నేర్పిన శాంతివచనాలన్నీ
కరుణమయుడైన అల్లా!" **[అఫ్సర్ కవిత్వం– పుట: 184]**

మతకల్లోలం రాజకీయ ప్రమేయం లేకుండా ఉండవని అలాగే మతం ముసుగులో రక్తపాతాలను సృష్టిస్తున్నారని, ఈ మతకలహాలు వల్ల అనేకమంది చంపేయడం జరుగుతుందని. మతం వల్ల జరుగుతున్న మరణ హోమానికి రాజకీయ ప్రభావం ఉంటుందని, అందుకే హిందూ, ముస్లింల మధ్య నిత్యం గొడవలు జరుగుతూనే ఉంటాయని ఈ కవితలో ఐక్యత లేని సమాజంలో జరుగుతున్నటువంటి నెత్తుటి స్పర్శను ఈ కవితలు చెప్పడం జరిగింది.

## 2.3.4.7. మైనారిటీల పౌరసత్వం:

'జంగమం' కవితలో ముస్లింలకు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎదురయ్యే వివక్షతను వివరించారు.

"పాస్పోర్టులు అంతర్జాతీయ అబద్ధాలు
లోపలి నిజ పౌరసత్వాన్ని దాచేస్తాయి
నెత్తిమీద వొక ఆకాశమ్ముక్కని అతికించి
ఆ అద్దంలోంచి నన్ను చూస్తాయి
అనుక్షణం మారే నా ఇంటి నంబరు
నా పత్తా చెప్పనే చెప్పదు.
ఏనాడో లాపతా అయినవాణ్ని
నువ్వు గీసిన సరిహద్దుల మధ్య
వొదిగే దేశం కాదు నాది

జంగమం నా నిజస్థావరం

జంగమ కల నా ఇలాకా"                **[అఫ్సర్ కవిత్వం– పుట :410]**

ఈ కవితలో సమకాలీన సమాజంలో ముస్లింల పరిస్థితి చాలా దారుణంగా మార్చేస్తున్న దుస్థితి కనబడుతుంది. విమానశ్రయంలో ముస్లిం పేరు చూస్తే, ముస్లింలను చూస్తే అనుమానంతో వారిని విచారించి ప్రశ్నలు అడగడం, వారిని అనుమానపు కోణంలో చూడడం అనేది అడుగడుగును ఎదుర్కొంటున్న వివక్షతకు ముస్లింలు మానసికంగా కృంగిపోతున్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా కూడా ప్రతి చోట ముస్లింలు అస్తిత్వం లేకుండా అయిపోతుంది. వివక్షతను అనుభవిస్తూ తరతరాలుగా ఉంటున్నారు. సరిహద్దులు గీసిన మధ్య కొట్టమిట్టాడుతూన్న పరిస్థితి. అంతర్జాతీయంగా విమర్శకు గురి అవుతున్న ముస్లింల అస్తిత్వమే ప్రధాన నేపథ్యంగా ఈ కవిత్వంలో వివరించాడు.

'నా పేరు' కవితల ముస్లింల ఆత్మఘోష వినిపించారు కవి.

"నమ్మరా బాబూ నమ్మరా నన్ను

యీ పాస్పోర్టు సాక్షిగా

యిందులో వున్న నా అయిదారేళ్ల కిందటి నెరవని

నా మీసాల నా తలవెంట్రుకల సాక్షిగా

నమ్మరా, నేనేరా అది! "                **[అఫ్సర్ కవిత్వం– పుట:561]**

ఈ కవితలో ముస్లింల ఆత్మవేదన కనిపిస్తుంది. ప్రతి ముస్లిం ఎయిర్ పోర్ట్ లో ఎదురుకుంటున్న సమస్యను చిత్రీకరించారు కవి. ముస్లింలు ఎక్కడికైనా వెళ్ళినప్పుడు వారిని చూసి అనుమానం పడుతారు. పాస్పోర్ట్ లో ఉన్నది వారే అన్నా నమ్మరు. వారిని పూర్తిగా విచారించినాకే పంపుతారు. ముస్లిం అంటే ఉగ్రవాదులుగానే ముద్ర వేస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా సమాజం వారిని అనుమానపు కోణం నుంచి చూస్తున్నారే తప్ప వారిని సాటి మనుషులుగా ఎక్కడ కూడా గుర్తించలేని స్థితిలో ముస్లింలు వున్నారని కవి అవేదన చెందుతున్నారు.

"పేరు చివర మహమ్మదో అహమ్మదో షేకో

సయ్యదో ఖానో వున్నా నేను మంచి బాలుణ్ణిరా.

కాగితం తుపాకీని చూసినా

మూర్ఛపోయే అమాయకుణ్ణిరా

నమ్మరా నన్ను నమ్మరా" **[అఫ్సర్ కవిత్వం– పుట:561]**

ప్రతి ముస్లింకి పేరు చివర షేక్, అహమ్మద్, సయ్యద్, ఖాన్ ఉంటది. ఆ పేరుతోనే వ్యతిరేకత భావం ఏర్పడుతుంది. ఇటువంటి పేర్లలో కూడా ముస్లింలు అవమానించబడుతున్నారు. తరాలు దాటుతున్న ముస్లింలపై అనుమానాలు మాత్రం పోవడం లేదు. తమని తాము నిరుపించుకేందుకు తమకంటూ ఎటువంటి అస్తిత్వం లేదని తమ కూడా మనషులమే అంటూ, తమ పేరు వెనకాల ట్యాగ్ లను చూసి అనుమానించవద్దని కవి ముస్లిం ఆవేదనను, చెప్పారు.

## 2.3.4.8. దేశభక్తి:

"భారతదేశంలో అంతర్భాగమైన ముస్లిం ప్రజానీకం దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక వికాసం కోసం అసమానమైన త్యాగాలు చేస్తున్నారు. "భారత స్వతంత్ర సంగ్రామంలో అఫద్ బేగం, బద్రుద్దిన్ తాజ్జీ, మౌలానా మదానీ, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ లాంటి వారు భాగస్వామ్యం పంచుకున్నారు. అసఫాఖుల్లా, షాయుబుల్లాఖాన్, బందో లాంటి వీరులు తమ ప్రాణాలు ఈ దేశ విముక్తి కోసం తృణంగా అర్పించారు. దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత దేశ రక్షణ కోసం జరిగిన యుద్ధంలో బ్రిగేడియర్ ఉస్తాన్ కంపెనీ కమాండర్ అబ్దుల్ హమీద్, మేజర్ ఖమర్ షేక్, మేజర్ బి.ఎస్. ఇబ్రహీం లాంటి వీరులు అసువులు బాసారు. అబ్దుల్ కలాం లాంటి సైంటిస్టులు దేశ వికాసం కోసం కృషిచేస్తున్నారు."**(సమకాలీన తెలుగు నవలా సాహిత్యంలో విభిన్న వాదాలు పరిశీలన, డా.జి.ప్రకాశరావు,2016,పుట:176)**అయినప్పటికి భారత మైనారిటీల త్యాగాలు, దేశాభివృద్ధిలో వారి భాగస్వామ్యం గూర్చి చర్చించక పోవడం శోచనీయం. ముస్లింలను విదేశీయులుగా, దేశద్రోహులుగా చూపించడం జరుగుతుంది.

"దేశాలు లేనివాణ్ణిరా
కన్న దేశమే తన్ని తరిమేసిన వాణ్ణిరా
తల్లీ తండ్రీ తాతా ముత్తాతా అందరికి అందరూ వున్నా
వొంటి మీది చొక్కా మాత్రమే మిగిలిన వాణ్ణిరా
నమ్మరా నన్ను నమ్మరా
నేనొట్టి ఆవారానిరా
నేనొట్టి పాగల్ గాణ్ణిరా" **[అఫ్సర్ కవిత్వం– పుట:562]**

ముస్లింలకు అస్తిత్వం లేదని, ఏ దేశం వారికీ స్వేచ్ఛ లేదని కవి చెప్తున్నాడు. తలిదండ్రులు, తాత ముత్తాతలు మూలాలు ఉన్నప్పటికీ తమకంటూ ఏ అస్తిత్వం లేదని. దేశాలూ పట్టుకొని తిరుతున్న గుర్తిపులేదని ముస్లింల ఆత్మనివేదన తెలియజేశారు కవి. ఇటువంటి వ్యతిరేకత అనేది ఉండకుండ వుంటే తాముకూడా అందరిలానే పరిగణించే వాళ్ళం అంటూ ముస్లింల ఆత్మ శోకాన్ని చెప్పడం జరిగింది.

## 2.3.4.9 . బాల కార్మికుల శ్రమ:

ముస్లిం జీవన విధానంలో వారు పేదరికం అనుభవిస్తున్న వారికీ దేవుని పట్ల విశ్వాసం అనేది పోదు. బాల కార్మికుల శ్రమను ఇలా అంటున్నాడు కవి.

" శరీరమనే ఓ పనిముట్టుని
ఏ సైకిల్ షాపులోనో
ఏ గొడుగు కిందనో పడేసి
నీదాకా పరిగెత్తుకొస్తున్న లేతకాళ్ళు..
వాటికేమీ తెలీదు
చుట్టూరా తెగిపోతున్న
ఊపిరి తీగెల ఆనవాళ్ళేమీ కనిపించవు
ప్రేమలూ బంధుత్వాలూ బంధాలూ
అన్నీ వొక్కసారిగా తెగిపోయి" **[అఫ్సర్ కవిత్వం– పుట:316]**

'అత్తరు పరిమళించింది కానీ చూస్తే, శ్రమ తాలుకు మురికి అట్టే వుందని' అనిపిస్తుంది. భుజాల మధ్య పేదరికపు దూరాన్ని చెప్తున్నాడు కవి. ఈ పేదరికంలో శ్రమలో ఉన్న సరే, ప్రార్థన పిలుపు వింటే మాత్రం ఏ పని చేస్తున్నా పనిముట్లు అక్కడే వదిలి అందరూ ప్రార్ధనలో నిమగ్నం అయిపోతారు. ముస్లిం సమాజంలో పేదరికం ఉంది. శ్రమ ఉంది. అలాగే బాల కార్మికులు చేస్తున్నటువంటి శ్రామిక శ్రమ కూడా ఉందని బాల కార్మికుల గురించి అంటున్నాడు కవి. దేవుని పట్ల ఒక అంకిత భావాన్ని ఇక్కడ చెప్పడం జరిగింది. దేవుని పట్ల విశ్వాసం ఉందని చేస్తున్న పనిని వదిలేసి మసీద్ కి రావడం అనేది వారిలో వున్నా ఐక్యతకు నిదర్శనం. ఈ భుజాలు సాటి మనిషికి ఆసరాగా నిలబడాలని కవి సందేశం ఇస్తున్నారు. ఏ భుజం శాశ్వతంగా ఉండదని, అవి రాలిపోక తప్పదని కవి చెప్తున్నాడు. ముస్లింల జీవన తాత్వికత ఈ కవితలో కన్పిస్తాయి.

## 2.3.5. స్త్రీ అస్తిత్వ దృక్పథం:

సామాజిక వ్యవస్థలో స్త్రీకి ఉన్నత స్థానం వున్నప్పటికి వారిపై పురుషాధిక్య ప్రపంచం దాడి చేస్తుందనే చెప్పాలి. స్త్రీలపై అనేక విధమైన హింస, రకరకాలుగా వివక్షతలు, అణిచివేత, దోపిడీ అన్ని స్త్రీల మీద జరుగుతున్నాయి. "స్త్రీవాద దృక్పథమంటే స్త్రీల జీవితాల్లోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలని పురోగామి దిశగా మలుపు తిప్పగల దృక్పథం అని అర్థం. ఈ దృక్పథం కలిగిన సాహిత్య ప్రక్రియ ఏదైనా స్త్రీ వాద సాహిత్యం అవుతుంది"**(సమకాలీన తెలుగు నవలా సాహిత్యంలో విభిన్న వాదాలు– పరిశీలన డా. జి.ప్రకాష్ రావు–2016: పుట –40)** కవి అఫ్సర్ తన రచనల్లో సమాజంలో స్త్రీల మీద జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నారు.

## 2.3.5.1. స్త్రీలపై పురుషాధిక్యత :

'ఆమె మరణం' కవితలో స్త్రీ జీవితాన్ని ఆవిష్కరింపజేశారు. స్త్రీ పుట్టినప్పటి నుంచి వైవాహిక బంధాన్ని, అలాగే మరణాన్ని, చివరి వరకు స్త్రీ వేదన ఎలా ఉంటుందో ఈ కవితలో చెప్పారు.

" ఆమె రోజు వెయ్యి మరణాలు చూసింది
పొద్దుటి అద్దంలో తన అందాల్ని
ఆ తర్వాత మూడు ముళ్ళ చుట్టూ బిగుసుకున్న బంధాల్ని
అహంకారం కమ్ముకున్న రెండు కళ్ళన్నీ
తొలి యవ్వనాల ప్రేమల్ని ఉబ్బిన గర్భాన్ని
దాచుకున్న కలల్ని చూసింది
ఆమె కాలానికి, జీవితానికి తలుపు మూసుకుంది
రాజీ పడిన కలల శిథిలాల్ని ఎవరికీ అప్పగించకుండానే
నిజంగా అప్పుడే ఆమె కొత్త జీవితంలోకి
తనదైన వసంతంలోకి ప్రవేశిస్తోంది
హేమంత శిధిల పత్రదేహాన్ని భూమ్మీద విడిచి" **[అఫ్సర్ కవిత్వం–పుట: 92]**

సమాజంలో స్త్రీలు పడుతున్న బాధలు అంతాఇంత కాదనే చెప్పాలి. పుట్టినప్పుడే ఆడపిల్లలకి ఆప్యాయతలు, ప్రేమలు తక్కువగా ఉంటాయి. వైవాహిక బంధంలో మూడు ముళ్ళు పడ్డాక సంసారం జీవితంలో నలిగిపోతూ, కుటుంబ బాధ్యతలను మోస్తూ పిల్లలను ఒక వైపు, భర్తను

ఒక వైపు కుటుంబ భారాన్ని మోస్తూ జీవితాన్ని అంకితం చేస్తుంది. అన్నింటిలో రాజీ పడుతూ కుటుంబ గౌరవాన్ని పెంచుతూ స్వేచ్ఛ లేని జీవనంలో గడుపుతూ ఉంటారు. అటువంటి స్త్రీ పురుషాధిక్యత సమాజంలో స్త్రీలకు సమానమైన గౌరవం ఉండడం లేదు. తన జీవితంలో ఏర్పడుతున్నటువంటి కష్టసుఖాలను సముద్ర కెరటాలలో ఈదుతూ ఉంటుంది. ఇలా చివరికి తన మరణం వరకు ఓర్పుతో, సహనంతో తన కష్టాన్ని భరించే స్త్రీగొప్పతనాన్ని అద్భుతంగా చిత్రీకరించారు కవి.

## 2.3.5.2. భ్రూణ హత్యలు:

భారతీయ కుటుంబాల్లో స్త్రీల కంటే పురుషులకే ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి వుంది. కుటుంబంలోనే స్త్రీ, పురుషుల మధ్య వివక్ష చోటుచేసుకున్నది. స్త్రీ, పురుషుల మధ్య సామాజిక, ఆర్థిక, అసమానతలు ఉన్నాయి. కుటుంబంలో సామాజిక, ఆర్థిక స్థితిగతులు పురుషుల ఆస్తిగా, స్త్రీని బాధ్యతగా భావించే సాంప్రదాయం కొనసాగుతున్నది. స్త్రీని ఆర్థికభారంగా భావించే సామాజిక పరిస్థితి స్త్రీ పాలిట శాపంగా మారిందని భావించవచ్చు. పుట్టబోయే బిడ్డ 'ఆడశిశువు' అని తెలియగానే గుట్టుచప్పుడు కాకుండా గర్భస్రావానికి పాల్పడుతున్నారు.

'భ్రూణ హత్యల భూమ్మీద' అనే కవితలో సమాజంలో విపరీతంగా పెరిగిపోతున్న ప్రధాన సమస్య భ్రూణ హత్యలు. ఈ హత్యలు కొన్ని కుటుంబాల ఒత్తిడి వల్ల, లైంగిక సంబంధాల వల్ల కూడా సమాజంలో విపరీతంగా పెరిగిపోతున్న దృశ్యాన్ని కవితలో చెప్పడం జరిగింది.

" తెల్లారకపోనూవచ్చు
ఉదయించే సూర్యుడికీ
చీకటి ఆకాశంలోనే అబార్షన్ జరగొచ్చు
మా భూమ్మీద తల్లులకు
పిల్లల చిగురుటాకు శరీరాలు కాదు
గాలి బురాల్లాంటి ఆకలి కడుపులు కనిపిస్తాయి
తెల్లని చిర్నవ్వులు కాదు
బోసిగా నవ్వుతూన్న రూపాయిబిళ్ళ కనిపిస్తుంది " **(అఫ్సర్ కవిత్వం–పుట : 77)**

కుటుంబం నుండే ఆడపిల్ల పెంపకంలో నిర్లక్ష్యానికి, వివక్షకు గురికావడం జరుగుతుంది. కుటుంబం నుండి మొదలైన వివక్షకు, నిర్లక్ష్యం, చిన్నచూపు స్త్రీని అభివృద్ధికి, వారి

సాంస్కృతిక, సాంఘిక, ఆర్థిక, సామాజిక వికాసానికి దూరం చేస్తున్నాయి. సమస్యల విషవలయంలో చిక్కుపోయిన స్త్రీని అభివృద్ధి, సంక్షేమం ఆశించిన మేరకు జరగలేదు. ఆడపిల్లల్ని కించపరచడం సామాజిక రుగ్మత అయింది. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, ఆడబిడ్డను పోషించే స్థోమత లేక ఆడ శిశువులను విక్రయించడం లేదా చంపేయడం జరుగుతుంది.

తనకు పుట్టబోయే బిడ్డ మగవాడై ఉండాలని ముందే నిర్ణయించుకుంటున్నాడు మనిషి. తన వంశానికి వంశోద్ధారకుడు కావాలనే కారణంతో ముందుగానే ఆశలు, కలలు కంటున్నాడు. ఆడ పిల్లలు పుడితే వారికి అసంతృప్తి. ముందుగానే ఆడపిల్లనా? మగ పిల్లాడా? అని తెలుసుకున్నప్పుడు ఆడపిల్లలైతే అబార్షన్ చేస్తున్న దుస్థితి కనిపిస్తుంది. ఆ పిల్లలను పురిటిలోనే నెత్తుటి ముద్దగా మార్చేస్తున్న వైన్యాన్ని ఈ  కవితలో తెలియజేశారు కవి.  ఆడ, మగ అనే వివక్షత వల్ల మనిషి మానవత్వం లేని మృగంగా మారిపోతున్నాడు. కడుపులో పెరుగుతున్నటువంటి పసికందును ఆడపిల్ల అని తెలియగానే వెంటనే చంపేయడం జరుగుతుంది.

ఒకవైపు పురుషాధిక్యత ఆడపిల్లలను సమాజం నుంచి దూరం చేస్తున్నాయి. చెత్త కుప్పలో పసి హృదయాలను చిదిమేయడం ఈ సమాజంలో మనం నిత్యం గమనిస్తున్న విషయమే. ఇటువంటి అపోహలు మారాలంటే ప్రభుత్వాలు కూడా ఆడపిల్లల గురించి సహకారాలు చేయాలి. వారి సంరక్షణ పూర్తి బాధ్యత వహించాలి. అప్పుడే ఈ భ్రూణ హత్యల రూపుమాపవచ్చు. ఈ కవిత్వాన్ని హృదయాత్మకంగా చెప్పారు.

'నిద్రకు వెలియై' కవితలో తల్లి గర్భశోకం కనిపిస్తుంది. భ్రూణ హత్యల దుస్థితిని కవితలో వివరించడం జరిగింది.

" తల్లి గర్భంలోంచి
నేల మీద పడకముందే
నెత్తుటి ముద్దగా మారిన
ఒక పసికందు ఆక్రందన
వినిపిస్తోంది
ఈ రాత్రి నిద్ర నన్ను
బహిష్కరించింది

ఈ చీకటి నన్ను
పగటి రాక్షసత్వలలోకి
నెట్టేస్తోంది ”                    **(అఫ్సర్ కవిత్వం–పుట :51)**

సమాజంలో విపరీతంగా జరుగుతున్నటువంటి ప్రధాన సమస్య ఈ భ్రూణ హత్యలు. ఆడపిల్లలు పుడుతున్నారని ముందుగా తెలుసుకొని గర్భంలోనే చంపేయడం, నెత్తుటి ముద్దగా ఉన్న ఆ పసికందులను చెత్తకుండీలో పారేయడం ఇటువంటివి చాలానే జరుగుతూనే ఉన్నాయి.

“ సగం కలలను గుప్పిట పెట్టుకొని
కోటికాంతులను కళ్ళల్లో దాచుకొని
భూమ్మీద పడిన దేహాన్ని
ద్వేషం ఛురిక వెయ్యిగా చీల్చి
ఆడుకుంటున్న రాత్రి
శవం కుడా కన్నీరుగా కరిగిపోతుంది
స్మశానం కూడా నిట్టూర్పు విడుస్తుంది ”     **(అఫ్సర్ కవిత్వం–పుట :52)**

ఆధునిక టెక్నాలజీలతో అబార్షన్ చేసి పురటిలోనే బిడ్డను చంపవేయడం జరుగుతుంది. సమాజంలో వంశోద్ధారకుడు కోసం మగ పిల్లలను కోరుకుంటున్నారు. ఆడపిల్లలు పుడితే తల్లిని ఎన్నో హింసలకు గురి చేస్తారు. స్త్రీ, పురుష వ్యత్యాసాల వల్ల సమాజం ఒక అంధకార యుగంలో వెళ్ళిపోతున్నట్టుగా కవి ‘భూమి మీద పడిన దేహాన్ని చూసి శవం కూడా కన్నీరు కారుస్తుందని’ చెప్పడంలో కవి సామాజిక కోణంలో భ్రూణ హత్యల సమస్యల మీద కవిత్వీకరించారు. ఆడ, మగ అనే లింగ వివక్షత లేని సమాజం రావాలి. అప్పుడే ఇటువంటి భ్రూణ హత్యలను నివారించవచ్చు అని అంటున్నాడు కవి.

## 2.3.5.3. మాతృ వేదన :

‘కలలు తెగిపడ్డ చప్పుడు’ కవితలో ఖమ్మం జిల్లా కొండపల్లి ఖిల్లా దగ్గర1983లో ముగ్గురు పిల్లలు తల్లి కళ్ళముందే కొండ మీద నుంచి జారిపడి చనిపోయినప్పుడు కవి రాసిన కవిత. ఆ సన్నివేశాన్ని హృద్యత్మకంగా చిత్రించారు.

“ రాళ్ళల్లో
కూలిపోయిన చెట్ల కొమ్మల్లో  చిక్కుకొనీ

నీళ్ళల్లో
గుండెలు బాదుకుంటున్న కెరటాల్తో
కొట్టుక వస్తున్న లేత ఎముకలు
ఆమె గుండెల్లో పోడుచుకుంటాయి
రోడ్లల్లోంచీ
దీపస్తాభాల్లోంచీ
మొలుచుకు వచ్చే మృత్యువు
సవత్తల్లిలా
క్రురంగా గొంతు నులిమేస్తుంది "          **[అఫ్సర్ కవిత్వం–పుట :27]**

ఈ కవితలో తల్లి విషాద ఆత్మవేదన కనిపిస్తుంది. ముగ్గురు బిడ్డలు ఒకేసారి తన కళ్ళ ముందే చనిపోయినప్పుడు ఆ తల్లి హృదయం ఎంత తల్లడిల్లిపోతుందో ఆ సంఘటన చూసి కవి రాసిన కవిత. ఒక్కసారిగా ఆ తల్లి ప్రపంచం శూన్యంగా మిగిలిన దుస్థితి. కన్న కలలు తెగిపడ్డాయి. స్వప్నాలన్నీ కుడా ఉరితిసినట్టుగా వర్ణించడం ఎంత బాధాకరమో ఈ కవిత చదివినప్పుడు పాఠకునికి అర్థం అవుతుంది. పసి హృదయాలను చూసి రక్తపు మడుగులో తల్లి గుండెలను బాదుకుంటూ తల్లడిల్లిపోతున్న సంఘటనని మానవీయ కోణంలో స్పందించారు. బిడ్డలు లేని ఆ తల్లి మనసు ఎంత గాయపడుతుందోనని కవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కవితలో  వస్తువు విషాదాన్ని తీసుకోవడం జరిగింది.

'ఫాతెహ' కవితలో తల్లి మరణం గురించి వివరించిన కవిత.

" రక్తమాంసాలిచ్చిన ఈ పిల్లలు
తనపైన ఇంత మట్టి అయినా
పోస్తారో పోయరో అనుకుంటూ
జీవితాన్నంతా ఆరడుగుల్లో
కుదించుకున్న ఆ పిచ్చితల్లి
ఎదురుచూస్తూ వుంది
'ఫాతెహ పడో పడో' అని!"          **[అఫ్సర్ కవిత్వం–పుట:322]**

సమాజంలో మనిషి మానవత్వం లేకుండా జీవిస్తున్నటువంటి వైన్యాన్ని చెప్పడం జరిగింది. తలిదండ్రులను పట్టించుకునే పరిస్థితి లేదు. వృద్ధాప్యంలో తల్లి మరణిస్తే కనీసం

కని పెంచిన బిడ్డలు తమపై గుప్పెడు మట్టి పోస్తారో లేదో అంటూ తల్లి మరణ ఆవేదనను, తల్లి తన జీవితాన్ని ఆరడుగుల నేలలో సమాధి చేసుకుంటున్నటువంటి పరిస్థితిని వివరించారు. సమకాలీన సమాజంలో తల్లిదండ్రులు వృద్ధాప్యంలో వున్నప్పుడు కొడుకులు గాని, కూతుర్లు గాని పట్టించుకునే పరిస్థితి లేదు. మానవత్వం, విలువలు లేకుండా మైమరిచిపోతున్న సమాజంలో మనిషి బతుకుతున్న జీవితానికి స్థానం ఇవ్వకుండా పోతున్నాడు.

ప్రపంచీకరణ జీవనయానంలో జీవిస్తున్నటువంటి వారి పరిస్థితులను చూస్తే తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వేయడం లేదా రోడ్డు మీద పడేయడం వారిని అనాథగా మిగిలుస్తున్నటువంటి సమాజం ఇది. చిన్నప్పుడు కనిపెంచిన తల్లిదండ్రులు చివరి దశలో కొడుకులతోడు, నీడ లేకుండా వారిని వదిలేయడం జరుగుతుంది. ఇటువంటి దుస్థితి నిత్యం మనం చూస్తూనే ఉంటాం. మానవత్వం లేని జీవితం జీవితమేనా, తల్లిదండ్రులను చూడని కొడుకులు ప్రవర్తిస్తున్న తీరులను కవి సామాజిక కోణంలో వివరించారు.

## 2.3.5.4. స్త్రీ స్వేచ్ఛ :

స్త్రీకి స్వేచ్ఛ అనేది అన్ని రంగాలలో సమానత్వం పొందటానికి, సామజిక చైతన్యాన్ని పెంపొందించటానికి స్వాతంత్ర్య భావన పెంచుకోటానికి అవసరం. స్త్రీ వ్యక్తిత్వ వికాసం పెరిగినప్పుడు తమ జీవితంపై నిర్ణయాధికారం కలిగి ఉంటారు. అప్పుడే నిజమైన స్త్రీలకు స్వేచ్ఛ లభిస్తుంది.

'ఒక అశాంతికి' అనే కవితలో స్త్రీ వేదన, స్త్రీ గొప్పతనాన్ని వివరించారు.

" హృదయ మైదానాల నుంచి తిన్నగా
మానవ ఎడారుల్లోకి నడిచివచ్చి
పురుషుడి మేధాలో తరాలుగా
తరగని అహంకారం చీకట్లకింద
నలిగినపోయిన ఒక చివరి పరిమళం
వూపిరాడకుండ వోరుసుకుపోతుంది నన్ను
ఆ కాళ్ళ పారాణి, ఆ షెహనాయీ మధుర గీతాలు
ఆ రాత్రి మధురోహాల మందహాసాల అలల పలకరింతలు
ఒక దృశ్య సముద్ర నామీంచి పొంగింది

ఆమె గుండెల్లోంచి పొంగే మహా సాగరఘోష

తెరలుగా విస్తురించిన అద్భుత సంగీత లహరులే వినిపిస్తాయి

ఎన్ని విషాదాల విషమ మలుపులు దాటి" **[అఫ్సర్ కవిత్వం–పుట: 111]**

స్త్రీకి పెళ్లి అయ్యాక స్వేచ్ఛను కోల్పోతుంది. పురుషుడి అహంకారానికి, ఆధిపత్యానికి బలైపోతుంది. అతడి కింద ఒక ఆటవస్తుగా మారిపోతుంది. ఎలాంటి భారాలైనా మోస్తుంది. కాళ్ళకి పారాణి, మధుర గీతాలు, ప్రేమ పలకరింపులు ఇవన్నీ కొన్ని రోజుల తర్వాత అంతమైపోతాయి. జీవితం చీకట్లో గడపాల్సిన పరిస్థితి వస్తుంది. అనాదిగా స్త్రీని ఒక బానిసగా తప్ప ఆమెకు మనసు ఉందని గుర్తించలేకపోతున్నారని దీనికి కారణం పురుషాధిక్యత అహంకారమేనని కవి ఆవేదనతో చెబుతున్నారు. ఎన్నో విషాద నిప్పు కణికలను దాటుతూ చివరికి ఆమె తీరం చేరుతుందని, ఆమె మరణిస్తుందని స్త్రీ పడుతున్న బాధల గురించి, స్త్రీ జీవితాన్ని వివరించారు కవి.

### 2.3.6. అఫ్సర్ కవిత్వం – ఇతరంశాలు :

అఫ్సర్ కవి రాసిన కవిత్వంలో అస్తిత్వభావననే కాకుండా సమాజంలో మరికొన్ని విషయాల పట్ల స్పందించడం జరిగింది.

### 2.3.6.1. మానవ సంబంధాలు:

'ఆ చిన్ని పాదం' కవితలో మానవ సంబంధాలను గురించి వివరిస్తున్నాడు కవి.

" ఆగిపోవడం తప్పేమీ కాదు,

యెవరో విధించిన శిక్ష కూడా కాదు

కాసేపు నిన్ను ఆపాలని ఎందుకనుకుందో జీవితం

వెనక్కి చూస్తావ్ నువ్వు చూస్తూ వుండు

చూస్తూ వెనక్కి వెళ్ళినా వెళ్ళు,

కాలం

నిన్ను వెనక్కి పంపాలనే అనుకుంటే వెనక్కీ వెళ్లి రా

కాస్త ప్రేమగానే వెళ్ళు" **[అఫ్సర్ కవిత్వం– పుట :480]**

జీవితంలో ఎప్పుడూ ముందు అడుగే వేయవద్దు, అప్పుడప్పుడు వెనకడుగు కూడా వేయాలి అని అంటున్నాడు కవి. గెలుపు కోసమే చూడవద్దు, ఒక్కోసారి ఓటమిని కూడా అంగీకరించే గుణం కలిగి ఉండాలి. అప్పుడే సమాజం ఏంటో అర్థం అవుతుంది. ప్రతి

మనిషికి ముందుకు వెళ్ళాలని, సమాజంతో పోటీపడాలని తపన ఉంటుంది. ఆ క్రమంలో తన అస్తిత్వాన్ని కోల్పోతున్నా విషయాన్ని గ్రహించలేకపోతున్నాడు. కాలం వెనక్కి పిలిస్తే తప్పకుండా వెనుకడుగు వేయాలి. అప్పుడే కోల్పోయిన ప్రపంచాన్ని అర్థం చేసుకోగలుగుతాం. గ్లోబలీకరణ ఎప్పుడైతే మానవ సమాజంలో ప్రవేశించిందో మనిషి వెనక ప్రపంచాన్ని చూడడమే మానేశాడు. ప్రతి ఒక్కరు ప్రపంచంలో వెనక్కివెళ్లాల్సిన పరిస్థితి వుంది. అటువంటి ప్రపంచంలోనే ప్రేమలు, ఆప్యాయతలు, జ్ఞాపకాలు, ఉద్వేగాలన్నీ మిళితమై ఉంటాయని మానవ సంబధాలను చెబుతున్నాడు కవి. ఇవన్నీ కూడా మనిషికి ముందుకు వెళ్లే ప్రయత్నంలో అన్నిటిని కోల్పోతున్నాడని అందుకే కవి 'నీ దూరంలోకి నేనూ, నా దగ్గిరలోకి నువ్వూ వచ్చి, వొకే వొక్క అడుగు అవుతామా యెప్పుడైనా' అంటూ మనిషి జీవితాన్ని చిత్రించారు.

## 2.3.6.2. ఒంటరితనం :

మనిషి జీవితంలో ఒంటరి జీవితం శూన్యాన్ని మిగిలిస్తుంది. కవి అఫ్సర్ ఏకాంతాన్ని మనిషి జీవితంలో వచ్చే మార్పులను కవి చెప్పడం జరిగింది. 'అక్షరం ఏకాకి కాదు' అనే కవితలో అక్షరం గొప్పతనాన్ని చెప్తున్నాడు కవి. మనిషికి ఒంటరి అవుతాడు, కానీ అక్షరం ఒంటరి అవ్వదు అని అంటున్నారు కవి.

" కన్నీరు కారుతున్న పసి చెక్కిళ్ళ నుంచి
మనిషి నుంచి మనిషిలోకి ప్రవహిస్తూ
కనుమరుగవుతున్న మానవతా రహదారుల నుంచి
భవిష్యత్తును దురాక్రమించుకుంటున్న ఇసుక ఎడారుల నుంచి
అక్షరాన్ని నువ్వు విడదీయ లేవు **[అఫ్సర్ కవిత్వం-పుట:108]**

మనం ఎక్కడ ఉన్నా, ఏ దేశంలో ఉన్నా మన ఆశలు, మన ఆశయాలు మన జ్ఞాపకాలు మన వెంటనే వెంటాడుతూ ఉంటాయి. ఆ క్రమంలోనే జ్ఞాపకాలు అక్షరంగా మారి వాటికి ప్రాణం పోస్తాయి. 'అందుకే మనిషి మారొచ్చు గాని అక్షరం మారదు' అని అంటున్నాడు. సమాజంలోని మనిషి మానవత్వాన్ని మంటలో పడేస్తూ, బాంధవ్యాలను మర్చిపోతున్నారు. దీనికి కారణం ప్రపంచీకరణ ప్రభావం ఉన్నప్పటికీ మానవ విలువలు అంతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనిషిలో ఉందని కవి చెప్తున్నాడు. అందుకే అక్షరం అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఉపయోగపడుతుంది. మనిషిని ఎప్పుడూ కూడా

ఒంటరితనాన్ని నుంచి దూరం చేస్తుంది. అందుకే కవి అక్షరం గొప్పతనాన్ని ఇలా అంటున్నాడు.

"అక్షరం నువ్వు వాటేసుకున్న స్వప్నం
అక్షరం నువ్వు పారేసుకున్న బాల్యం
అక్షరం నువ్వు రాల్చుకున్న యవ్వనం" **[అఫ్సర్ కవిత్వం-పుట:108]**

అక్షరం ఎన్నో కలలకి అలాగే మనం నడయాడిన బాల్యం వర్తమాన సమాజంలో జీవిస్తున్న సాధకబాధలు అన్ని అక్షరంతోనే ఉపసమనం లభిస్తుంది. కవులు తమ ఆలోచల్ని అక్షరంతోనే వ్యక్తపరచడం జరుగుతుంది. అక్షరంతో ఏకాంతం అనేది ఉండదని, అక్షరం తోడు పలికే హితులు లాంటిదని కవి విస్తారంగా వివరణ చేశారు. మనిషికి ఏకాంత సమయంలో తోడు ఉండేది అక్షరమని వాటికి ఎటువంటి అభ్యంగ స్నానాలు, కన్నీటి స్నానాలు అవసరం ఉండదని అక్షరం గొప్పతనాన్ని చెప్తున్నాడు కవి.

' వొక చెరువ – వొక క్షమాపణ' కవితలు ఒంటరి జీవితం గురించి ప్రస్తావించారు.

"దగ్గరే... పెద్ద దూరం కాదు
దూరమే... అంత దగ్గిర కాదు.
వొంటరినై
నొక నిలువెత్తు ప్రశ్న గుర్తులా నడుస్తూ పోతున్నప్పుడు
నిన్నటిదేదో క్షణం
పొరలు పొరలుగా తనని తాను విప్పుకుంటూ వుంటుంది"

**[అఫ్సర్ కవిత్వం-పుట:477]**

దూరాలు ఎప్పుడు దగ్గర అవ్వలేవు. ఒంటరి ప్రపంచంలో దూరం ఎప్పటికీ దూరంగానే ఉంటుంది. ఆత్మ చింతనలో ముడిపడిన ఊహలతో క్షణకాలాన్ని దాటుతుంది. అటువంటిది నలుగురి నవ్వుల మధ్య ఒంటరితనం భారం అవుతుంది. జీవితంలో క్షమాపణలు కూడా ఉండాలి. లేకుంటే దూరాలు ఎక్కువై క్షమించలేని గుణం లేకపోతే మనిషి జీవితంలో పరాజీతుడిగానే మిగులుతారు. అందుకే ఒక క్షమాపణ గుణం కలిగితే దూరాలు దగ్గరవుతాయి, మన చుట్టూ ప్రపంచం వేరే ఉన్న, మనస్తత్వాలు దగ్గర అవుతుంది. లేకుంటే జీవితం ఒంటరి పక్షిలా ఏకాకిగా మిగులుతుందని, సహృదయంతో ప్రతి మనిషి

స్పందించాలని, జీవితంలో క్షమాపణ లేని చోట జీవితం ఒంటరితనం అవుతుందని కవి భావన.

## 2.3.6.3. మరణం :

మానవుని ఉనికిని బెదిరించేది మరణం. పుట్టిన ప్రతి జీవికి మరణం అనేది సహజం. అటువంటి మనిషి జీవితంలో మరణం ఒక విషాదాన్ని మిగిలిస్తుంది. అందుకే కవి సామాజిక కోణంలో మనిషి జీవితలో జరిగే విషాదాన్ని తన కవిత్వంలో వివరించారు.

'నిజంగా మరణం' కవితలో మరణం అంటే ఏమిటో వివరించారు.

" ఒకమాట నిలువునా చీలినచోట
ఒక దృశ్యం నిర్లిప్తంగా నిష్క్రమించిన చోట
ఒక మనిషి నిశ్శబ్దంలోకి వేలియబడిన చోట
నిజంగా మరణం
హత్యలో
ఆత్మహత్యలో
భ్రూణహత్యలో
కాదు మరణమంటే" **[అఫ్సర్ కవిత్వం–పుట:153]**

మరణం అనేది మనకు మనమే చేసుకోవడం హత్య లాంటిది కాదు. భ్రూణహత్యలు లాంటి హత్యలు మరణం కాదని, మరణం అంటే ఎప్పుడైతే మనిషి విశ్వాసం కోల్పోయినప్పుడు, ఇతరుల హృదయాలను గాయపరిచినపుడు, ఇతరుల పట్ల మానవత్వం లేకుండా ఉన్నప్పుడు, ఒక మనిషిని నిశ్శబ్దంలో వెలివేసినప్పుడు నిజమైన మరణం వస్తుందని కవి మరణం అంటే ఏంటో తెలియజేశారు. సహజ మరణాలు మరణం కాదని మరణం అంటే విశ్వాసనీయంగా లేనప్పుడు నిజమైన మరణం వస్తుందని కవి చెప్తున్నాడు. వాస్తవిక దృక్పథంలో చెప్పారు.

'తల వెనుక చిన్న దీపం' అనే కవితలో మనిషి మరణం గురించి తెలిపే కవిత. మనిషి జీవితం ఏంటి? ఏదో ఒక రోజు అందరూ చనిపోవాల్సిందే. అటువంటి జీవితంలో ఎందుకు ఈ అలజడులు, ఆర్భాటాలు. మనిషి బ్రతికి ఉన్నప్పుడు తెలియని విలువలు, మనిషి మరణించాక మనిషి విలువ తెలుస్తుందని కవి మరణాన్ని గురించి చెబుతున్నాడు.

" చివరి నూక మీద పాదం మోపి

వూపిరికి రెక్కలు కడుతుంది మరణం

ఏ లెక్కా తేల్చకుండానే

గొంతు నులుపుకుంటూ

ఆవలి ఆకాశానికి ఎగిరిపోతుంది లోపలి చిలక

బరువెక్కిన కన్నీళ్ళ వెక్కిళ్ళు మిగిలిపోతాయి"

**[అఫ్సర్ కవిత్వం–పుట: 199]**

మనిషి మరణించాక వారి జ్ఞాపకాలు వెంటాడుతూనే ఉంటాయి. కన్నీటి బిందు రూపంలో వస్తూనే ఉంటాయి. మనిషి ప్రాణం విలువ లేకుండా పోయింది. పక్కనే ఉన్నటువంటి మనిషిని జీవించినప్పుడు పట్టించుకొని సమాజం, మనిషి మరణించాక మాత్రం కన్నీటి బిందువులు కెరటాలా ఏగేసి పుడుతాయని మనిషి మరణం గురించి వివరిస్తున్నారు.

" కాలమో మరణమో

జ్ఞాపకాన్ని దహనం చేయలేదు కదా

మళ్ళీ లేవలేని నిద్రలోంచి

నవ్వుతూ వుంటారు...

ఎప్పటికీ వాళ్ళు

మన మనసుయెల దిగని పసిపిల్లలే " **[అఫ్సర్ కవిత్వం–పుట: 199]**

మరణించిన వ్యక్తి కాలం మారిన మనిషి జ్ఞాపకాలు సహజంగా జీవితంలో ఎప్పటికీ తొంగి చూస్తూనే ఉంటాయి. ఎప్పటికీ వాళ్ళు మనసుల్లో చిన్నపిల్లలులాగే జీవించే ఉంటారు. మనిషి మరణం తర్వాత పరిస్థితిని ఈ కవితలో చెప్పారు.

## 2.3.6.4. స్మృతి కవితలు :

కవిత్వంలో అసంఖ్యాకంగా స్మృతి గీతాలు, కవిత్వాలు ఉన్నాయి. సహచరులు మరణించినప్పుడు, మహాకవులు మరణించినపుడు సమాజంలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తులు చనిపోయినప్పుడు స్మృతి కవిత్వాలు రాస్తారు. "స్మతి' అంటే తలపు, ధర్మ శాస్త్రము, బుద్ధి, అలంకారవి శేషము, స్మరణము, ఎరుక, ఒక సంచారి విభాగము, జ్ఞాపకము, అభిలాష అని నిఘంటువు అర్థము. ఇంగ్లీషులో 'ఎలిజి' అంటారు."**(ఆధునిక కవిత్వం– జూలూరు**

**గౌరీ శంకర్–1993– పుట:71)** అఫ్సర్ కవి కూడా తన కవిత్వాల్లో స్మృతి కవిత్వం రాయడం జరిగింది.

## 2.3.6.4.1. సర్వేశ్వర దయాళ్ సక్సేనా :

'అంతిమస్పర్శ' కవితలో హిందీ విప్లవ కవి 'సర్వేశ్వర దయాళ్ సక్సేనా' అతను మరణించినప్పుడు స్మృతికి ఈ కవితను రాయడం జరిగింది.

" అస్తిత్వం ఎక్కడో వదులుకుని
చిలక్కొయ్యలకు వేలాడుతున్న మనషులు
క్షణక్షణ కీకారణ్యాల సమూహాల్లోకి
దారితప్పుతూ
జార్చుకున్న అడుగులకేసి
దిగులుగా చూస్తూ వెచ్చటి కన్నీళ్ళ వేళ్ళతో
గతం చెక్కిళ్ళను నిమురుకుంటూ
ఏ తీరంలోకి ఇంకిపోయావో నువ్వు " **[అఫ్సర్ కవిత్వం– పుట : 06]**

ఈ కవితలో కవి మరణాన్ని విషాదంగా వివరించారు. కటిక ఆకలితో ఉన్నవాడు ఆకలి కోసం పోరాటం చేస్తున్న దృశ్యాన్ని అలాగే, అస్తిత్వాన్ని వదులుకొని మనుషులు చిలక్కొయేలా వేలాడుతున్న పరిణామాన్ని, చీకట్లో వెలుగులను బాధలో చిరునవ్వులను పట్టుకున్న కవి ఇక లేదు అంటూ కవి విషాదాన్ని, కవి లేని లోకాన్ని చూడలేనట్టుగా దీన కవిత్వాన్ని చెప్పడం జరిగింది. ఇది స్మృతి కవితగా చెప్పవచ్చు. మరణించిన కవి మరణాన్ని ఎంతో బాధాకరంగా చిత్రించారు. ఏ కవైనా ప్రపంచానికి తన కలంలో బంధిస్తాడు. కవి మరణించినపుడు రాయడం జరిగింది.

## 2.3.6.4.2. ఫైజ్ అహ్మద్ ఫైజ్ :

" చీకటి తెరల్లోంచి
సహకార ఆకాశాల రహస్యాలను
అక్షరాలతో ఆవిష్కరించిన నువ్వు
ఎడారిగా మారిన గుండెల్లో
తడారిన గొంతుకల్లో
నిశ్శబ్దంగా నిండు వెలుగుల వర్షాలు

కురిపించిన నువ్వు"                    **(అఫ్సర్ కవిత్వం–పుట : 56)**

మనిషి కవిగా, కవి అనంత శక్తి సంపన్నమైన కవిత్వం రూపాంతరం చెందడం ఒక గొప్ప కళాక్రమం. మానవ సారాన్ని తన హృదయ శక్తిగా గుర్తించడం. మానవసార సాధనలో దాన్ని అద్భుత కవిత కళాఖండంగా ఆవిష్కరించారు. ఈ రకమైన ధోరణి కవుల్లో ఉన్నప్పుడు కవి మరణించిన వారి కలం నుండి జాలువారిని అక్షరాలు ఎప్పటికీ జీవిస్తాయి. అందుకే ఇక ఇలా అంటున్నాడు కవి 'ఎడారిగా మారిన గుండెల్లో నిండు వెలుగు వర్షాలులాగా ప్రతిఫలించేటట్టు' చేయడం జరిగింది. ఈ కవిత్వం ప్రధానంగా అభ్యుదయ కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్ మరణించినప్పుడు రాసిన స్ఫూర్తిదాయక స్మృతి కవిత్వం.

## 2.3.6.4.3. సఫ్దర్ హస్మి :

' అబద్ధంలో నెత్తుటి మరక' అనే కవితలో భారతదేశంలో స్ట్రీట్ థియేటర్ కి ప్రాచుర్యం తీసుకొచ్చిన వామపక్ష కళాకారుడు సఫ్దర్ హాష్మి స్మృతి కోసం రాసిన కవిత. 1989లో 'హల్లాబొల్' ప్రదర్శన చేస్తుండగా పోలీసులు సఫ్దర్ హాష్మిని హత్య చేయడం జరిగిన సంఘటనను కవితగా చెప్పారు.

" అద్దాన్ని చూస్తే భయం
బాలట్ పెట్టెల అక్రమ సంతనాలు
మొహమ్మీద రంగులు మారే జండాలు
పగలే చీకటి మొహాన్ని తగిలించుకుని
బజాప్తా తిరుగుతున్న భల్లుకాలు
వీధుల మీద ఆరేస్తున్న ఎండురెక్కల ఎడారిన దేహాలు"

**[అఫ్సర్ కవిత్వం–పుట:60]**

ఈ కవితలో రాజకీయ వ్యవస్థను, రాజకీయ నాయకులు ఎన్నికలు జరిగేటటువంటి బ్యాలెట్ అక్రమాలు ఒక పార్టీ నుంచి మరో పార్టీకి అధికారం కోసం ప్రాకులాడడం. ఎన్నికల ప్రచారంలో భాగంగా వాగ్దానం ఇవ్వడం. పేదవాడి బతుకుపై అధికారం దౌర్జన్యం చేయడం. నాయకులు ఖద్దరు బట్టలతో కనిపించే రాబందు వంటివి వారని, నినాదాలతో పలికే మాటలు వోట్టి అబద్ధపు మాటలని రాజకీయ నాయకుల పరిస్థితిని దేశ రాజకీయాల్లో జరుగుతున్న లొసగులను రాజకీయాల వల్ల సామాన్య ప్రజల పరిస్థితిని ఈ కవితలు చెప్పారు.

## 2.3.6.5. ప్రపంచీకరణ :

1990లలో ప్రారంభమైన సరళీకృత ఆర్థిక విధానాలు మానవ జీవిత నమూనాలను ఊహించని రీతిలో మార్చివేశాయి. ఆర్థిక, రాజకీయ రంగాలలో మార్పులు వస్తున్నా సాంస్కృతిక రంగంలో గాఢమైన, ప్రమాదకరమైన మార్పులు వస్తున్నాయి. వస్తు వినియోగ సంస్కృతి పెరిగాక ప్రపంచీకరణలో భాగంగా బహుళజాతి కంపెనీల వస్తువులు పల్లెల్లోకి ప్రవేశించడంతో చేతివృత్తులు లేకుండా పోవడంతో బ్రతుకులు ఛిద్రమవుతున్నాయి. ప్రపంచీకరణ పల్లె జీవితాన్ని ఎంతగా ప్రభావితం చేసిందంటే టిష్యు దగ్గరనుండి ఎలక్ట్రానిక్ యంత్ర పరికరాల వరకు, ఆట వస్తువులు నుండి వివిధ ఫ్యాషన్ డిజైన్ల వరకు, వాటర్ బాటిల్స్ వరకు సమస్త వస్తు సముదాయం మార్కెట్ నిర్దేశానుసారం పల్లెల్లో దొరుకుతున్నాయి. దీనికి కారణం ప్రపంచీకరణ అనే చెప్పాలి.

అందుకే కవి ప్రపంచీకరణ మానవ జీవితంపై ప్రభావం చూపించిన తీరు 'సంక్షోభ గీతం' అనే కవితలో చెప్పడం జరిగింది.

"మనం ఇప్పుడొక సంక్షోభ రేఖ మీద ప్రయాణిస్తున్నాం
మనం నడుస్తున్న దారి
ఏ క్షణాన్నయినా చీలిపోవచ్చు
ఆద్యంతాలు తెగిపోయిన
తుదీ మొదలూ చీలిపోయిన మనల్ని
ఒక చర్మం భారంగా మోసుకెల్తుతుంది
అపుడప్పుడు గాయలుగా చీలిపడుతున్న
విచ్ఛేదనల్ని కప్పెట్టే అచ్చాదనలు కుడా వుండనే వున్నాయి"

**(అఫ్సర్ కవిత్వం–పుట :71)**

ఇది దేశ ఆర్థిక వ్యవస్థని గురించి చెప్పిన కవిత. నిజంగా దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోతున్న దృశ్యాన్ని కవి సామాజిక కోణంలో వివరించడం జరిగింది. ఈ ప్రపంచీకరణ ప్రభావం వల్ల ఆర్థిక పరిస్థితులు మనిషిని అతలాకుతలం చేశాయి. మానవ సంబంధాల్లేని సమాజంగా మారిపోతున్న దృశ్యాన్ని విశ్లేషించడం జరిగింది. తీగలపై నడుస్తున్న పరిణామాన్ని దేశ ఆర్థిక వ్యవస్థను గురించి చెప్పడంలో కవి శైలి నైపుణ్యం కనిపిస్తుంది. దేశంలో ఏర్పడుతున్నటువంటి సంక్షోభాన్ని ఆర్థిక పరిస్థితిని వివరించారు.

గాలిపటం దారం తెగిపోతే ఏ రకంగా పట్టు తప్పిపోతుందో మానవ ప్రపంచం కూడా ఏలాంటి ఆధారాలు లేకుండా మానవీయ విలువలు లేని ప్రపంచంగా మారుతుందని గాలిపటాన్ని ప్రతీకగా చెప్పారు.

'Globalitis' అనే కవితలో ప్రపంచీకరణ ప్రభావం సమాజంలో ఎలా ఉందో ఈ కవితలు తెలియజేస్తున్నారు.

" అన్నీ ముంగిటికొచ్చాయి
వాకిలి ముందే
ప్రపంచం సంతలా.
అన్నీ రూపాయలైపోయాయి
నొక్క నేను తప్ప
అన్నీ అమ్మకానికి సిద్ధం
అన్నీ శాసనాలైపోయాయి శ్వాసకి
రవంత చోటు లేదు
గాలి ఆడడం లేదు.
ప్రపంచం మరీ ఇంత చిన్నదైపోతుందనుకోలేదు"

**[అఫ్సర్ కవిత్వం–పుట :304]**

సమాజం ఎంత అభివృద్ధి చెందుతుందో మనం చూస్తూనే వున్నాం. సాంకేతిక యుగంలో మనిషి జీవిస్తున్నప్పటికీ మానవ ప్రపంచంలో అనేక మార్పులు సంభవించాయి. ప్రతి వస్తువు కూడా తమ వాకిట్లో వస్తున్నాయి. దీనికి కారణం ప్రపంచీకరణ. ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. రూపాయి విలువతోనే ప్రతీది ముడిపడి ఉంటుంది.

గ్లోబలీకరణ అనేది ప్రతి మనిషిలోనూ, ప్రతి సంస్థపై విపరీతమైన ప్రభావాన్ని చూపెడుతుంది. మానవ సంబంధాలు మంట కలిసేలా దీని ప్రభావం ఉంది. చివరికి గ్లోబలీకరణలో 'ప్రపంచం గాలి ఆడకుండా చిన్నది అయిపోతుందని' చెబుతున్నాడు కవి. కాలంలో వచ్చిన మార్పులు మానవ సంబంధాలను చిన్నాభిన్నంగా చేస్తున్నాయి. మార్కెట్ సంస్థలు ఇలా ఎన్నో ప్రతిదీ మనిషి జీవితాన్ని కొలమానం చేస్తున్నాయి. ఈ ప్రపంచీకరణలో మానవుడు వస్తువులా అమ్ముడుపోతున్నాడని, ప్రపంచీకరణ ప్రభావం మనిషి జీవితంపై ఏ రకంగా ఉందో ఈ కవితలో తెలియజేయడం జరిగింది.

'స్వప్నాంతం' కవితలో ప్రపంచీకరణ నేపథ్యంలో సాగుతున్న కవిత.

" పచ్చపచ్చని నా పల్లె వొడిలోకి
యంత్రభూతం
ఉరుకులూ పరుగులూ నాకు గుర్తే.
స్వచ్ఛమైన తడిమట్టి పరిమళాల మధ్య
ఆయిల్ కృత్రిమ వాసనలూ గుర్తే.
కాగితప్పడవల్ని మోసుకెళ్లే వాన సెలయేళ్ళలో
విరిగిన ఏడురంగుల నకళ్ళు
నా కళ్ళు!
ఇక్కడి తొలి అడుగులోనే
నా పల్లెని పోగొట్టుకున్నాను" **[అఫ్సర్ కవిత్వం–పుట:328]**

ప్రపంచీకరణ ప్రభావం నగరాలకే కాకుండా పల్లెలపై సైతం ప్రభావం చూపించిందనే చెప్పాలి. పల్లెలు అంటే ప్రకృతికి నిలయాలు. అటువంటి ప్రకృతి అలవాలమైన పల్లెల్లో జీవిస్తున్నటువంటి రైతులు, కుల వృత్తులపై ఆధారపడే ప్రజలకు జీవనాధారం లేకుండా అయిపోతున్న దుస్థితి చెప్పడం జరిగింది. పెట్టుబడిదారులు, యంత్రాలు, ఫ్యాక్టరీలను ప్రవేశపెట్టి ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. మనిషి మనుగడ కూడా జీవకోటికి ప్రమాదంలో నెట్టివేయబడుతున్నటువంటి దృశ్యాన్ని చెప్పారు. పల్లెలో సెలయేళ్ళు, కాగిత పడవలు మోసుకెళ్లే పరిస్థితి ఇప్పుడు లేదుని, పల్లెలన్నీ తొలి అడుగుల్లోని పోగొట్టుకున్నానని కవి ప్రపంచీకరణ ప్రభావం మూలంగా అంతరించిపోతున్నటువంటి పల్లె గురించి చెప్తున్నాడు.

ఈ గ్లోబలీకరణ కాలంతో పాటు మనిషి జీవితం కూడా మార్పులు సంభవించేలా ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి సంబంధం లేని పరిస్థితి ఉందని అందుకే కవి 'నా ప్రతి అడుగులోనూ, ఒక నెత్తుటి మడుగునే చూస్తున్నాను నేను' అంటూ చెబుతున్నాడు.

## 2.3.6.6. పిల్లల ప్రపంచం:

'పిల్లల భాషలో జీవితం' అనే కవితలో సాధారణంగా ప్రపంచం మొత్తాన్ని పెద్ద వాళ్ళ దృష్టి నుంచి ఆలోచిస్తూ నేర్పిస్తాం తప్ప, ప్రపంచానికి నిర్దిష్టమైన దృష్టి కోణం ఉందని పరిశీలిస్తే అర్థమవుతుంది. అదేప్పుడు కూడా బలవంతుల పక్షాన, పిల్లలు పెద్దలు అంటే పెద్దల పక్షం నిలబడుతూ ఉంటుంది. అలాగే స్త్రీలు, పురుషులు వచ్చేసరికి పురుషుల పక్షాన

ఉంటుంది. ఎక్కడ కూడా పురుషులకు ఎత్తుకు సరిపోయే కార్లు, పురుషుల శరీర నిర్మాణం సరిపోయో అనేకరకాల టెక్నాలజీ సంబంధించినవే ఉంటుంది. స్త్రీలకు సంబంధించినటువంటి వస్తువులు ఉండవు. ప్రపంచంలో పిల్లల జీవితాన్ని ఆవిష్కరణ చేశారు. పిల్లల దృష్టికోణం నుంచి చూడడం జరిగింది.

"ఆకాశాన్ని ఎప్పటికీ
ఎటువైపుకీ జరపలేమన్నదే వాళ్ళ బాధ
పలక మీద వెన్నెల్లా జారే వాళ్ళ గీతల్లోంచి"**[అఫ్సర్ కవిత్వం– పుట:254]**

పిల్లలు స్వచ్ఛమైన వాళ్లు. వాళ్ల ప్రపంచం చాలా చిన్న ప్రపంచం. అది పెద్ద వాళ్ళకి అర్థమవుతుందా? అంటే అర్థం కాదనే చెప్తున్నారు. పిల్లల ప్రపంచాన్ని అర్థం చేసుకోగలిగిన శక్తి పెద్దలకు లేదనే కవి ఇక్కడ పిల్లల ప్రపంచంలో నుంచి మాట్లాడుతున్నారు.

"నవ్వులు అర్థమైనంత తేలిగ్గా
వాళ్ళ ఏడ్పులు తెలియవు
మాటలు తెల్సినంత తేలిగ్గా కన్నీళ్ళూ తెలియవు
వొక్క మాటతోనే
అంతా తెలిసిపోతే బావుంటుంది కానీ
వెలిసిపోయిన రంగుల అడివిలో అసలు రంగేమిటో తెలీదు"

**[అఫ్సర్ కవిత్వం– పుట:254]**

పిల్లల్ని అర్థం చేసుకోకపోవడంతో పాటు పెద్దవాళ్ళు తప్పటడుగులు వేస్తూ ఉంటారు. అలాగే పిల్లల మనసులో అనేక ప్రశ్నలు ఉంటాయి. చాలా ఆలోచనలు ఉంటాయి. చాలా భావాలు కూడా వ్యక్తపరుస్తూ ఉంటారు. అర్థం చేసుకునే స్థితిలో మనం ఉండలేము. పిల్లల విషయంలో ఇంకా ఎదగని పెద్దల మనస్తత్వం లేదా ఒక స్థితిని విమర్శ ఈ కవితలో కనబడుతుంది. పలక మీద వెన్నెల, ఉయ్యాల దిగిన తర్వాత, ఊహల రెక్కలు దిగిన తర్వాత, మబ్బుల మీద నుంచి కాళ్ళ పోతున్న రెక్కలు ఇలాంటి పదాలు పసితనం నిండిన మృదువైన వాక్యాలు ఈ కవిత నిండా కనిపిస్తాయి. భావుకత్వ వ్యక్తీకరణ కనిపిస్తుంది.

## 2.3.6.7. స్వాతంత్రం :

' స్వాతంత్ర్యం ఫైజ్' కవితలో స్వాతంత్రం వచ్చి డెబ్బైఐదు ఏళ్ళు అవుతున్నప్పటికీ సమాజంలో ఎటువంటి మార్పు రాలేదని కవి ఆవేదనతో ఇలా అంటున్నాడు.

" కుష్టు పట్టిన ఈ ఉదయం కోసమేనా
అన్ని నెత్తుటి కాల్వలు పరించాం!
అంతగా నిరీక్షించాం
కాదు కాదు! కానే కాదు.......
ఈ బలహీనమైన కాంతిపుష్పం కోసం కాదు
మనం కన్నీటి సముద్రాలు అధిగమించింది!
ఇది కాదు నేస్తం
మనం ఆశించిన ఉదయం
దూరదూరాలను విస్తరించిన
శిధిలాకాశాల దినవందనం" **(అఫ్సర్ కవిత్వం–పుట : 57)**

భారతదేశం బ్రిటిష్ వారి అధీనంలో ఉన్నప్పుడు భారతీయ ప్రజల జీవనస్థితి బానిస వ్యవస్థల్లో ఉండేది. సూర్యుడే అస్తమించని రాజ్యాన్ని చీకటి ఖండంగా మిగిల్చిన పరిస్టితి. బానిస వ్యవస్థలో మగ్గి చీకటి జీవితాలను గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా భారత స్వతంత్రం కోసం పోరాడారు. బ్రిటిష్ వారిపై వ్యతిరేకత చూపించి సామ్రాజ్యాన్ని అంతం చేయడం జరిగింది. భారతీయులకు స్వేచ్ఛ, స్వతంత్రం రావాలనే కాంక్షతో వీరోచిత పోరాటం చేశారు. అటువంటి సమాజంలో మార్పు ఏమైనా వచ్చిందా? ఇటువంటి కుష్ట సమాజం కోసమేనా ఎన్నో ఏళ్ళుగా కష్టపడి సాధించుకున్న స్వాతంత్రం అని కవి ప్రశ్నిస్తున్నారు.

సమాజంలో జరుగుతున్నటువంటి ఎన్నో ఘోరాలు, దాడులు, మోసాలను, అవినీతి, అన్యాయం, అరాచకాలు అన్నీ కూడా సమకాలీన సమాజాన్ని భ్రష్టు పట్టించే విధంగా చేస్తున్నాయి. ఇటువంటి స్వేచ్ఛ, స్వతంత్రం లేని రాజ్యం మళ్ళీ చీకటి సామ్రాజ్యంగా ఏర్పడుతుందని, మనిషి మానవత్వం లేకుండా జీవిస్తూ తన స్వార్థానికి మనిషిని దహించడం జరుగుతుంది. సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను కవి స్వాతంత్రం వచ్చినప్పటికీ ఎటువంటి మార్పులు రాలేదని ఇటువంటి ఉదయాల కోసమేనా అనేక మంది ప్రాణ త్యాగాలను చేసింది అంటూ వీరుల త్యాగం ఫలితం లేకుండా పోతుందని మార్పులేని సమజాన్ని నిలదిస్తున్నాడు కవి అఫ్సర్.

## ముగింపు :

అఫ్సర్ సామాజిక కవి. తన కవితా వస్తువులను వాస్తవిక దృక్పథంతో కవిత్వ రచన చేయడం జరిగింది. కవి సమాజాన్ని అర్థం చేసుకోకపోతే కవిత్వ రచన చేయడం కష్టం. అఫ్సర్ రాసిన కవిత్వంలో నిత్య నూతనంగా వస్తువుల ఎంపిక అనేది కనిపిస్తూనే ఉంది. సామాజిక అస్తిత్వాన్ని, ప్రాంతీయ అస్తిత్వాన్ని, రాజకీయ అస్తిత్వాన్ని, మైనారిటి అస్తిత్వాన్ని, స్త్రీల జీవితాన్ని, దళిత, బహుజన దృక్పథాన్ని, మనిషిని, మనిషి జీవితాన్ని, ప్రేమని, దుఖాన్ని, జ్ఞాపకాలను, సామాజిక పరిస్థితులను, ఆర్థిక పరిస్థితులను ప్రపంచీకరణను మొదలైన అనేక అంశాలను సామాజిక కోణంలో నుంచి వాస్తవ దృక్పథంతో కవిత్వ రచన చేయడం జరిగింది. ఆధునిక సాహిత్యంలో తనకంటూ ప్రత్యేకత సాధించారు కవి అఫ్సర్.

# మూడవ అధ్యాయం

# ప్రసేన్ కవిత్వం – దళిత దృక్పథం

## 3.0. పరిచయం:

ఖమ్మం కవులలో ఒకడిగా ప్రసేన్ వర్తమాన సాహిత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించారు. ప్రసేన్ కవిత్వంలో ప్రగతిశీల భావాలు, వాస్తవిక సామాజిక దృక్పథం మనకు కనపడుతుంది. కొన్ని ఆలోచనలు భిన్నంగా వున్నప్పటికీ స్థూలంగా చూసినప్పుడు సామ్రాజ్యవాదంపైన దాని యుద్ధాలపైన, ప్రపంచీకరణ ప్రభావాలపైన తనదైన శైలిలో కవిత్వీకరించారు. దేశంలో అమానవీయంగా వున్న కుల వ్యవస్థపై తీవ్ర స్వరాన్ని వినిపిస్తాడు. మతతత్వాన్ని ఎండగట్టడం, మనువాదాన్ని తూర్పారపట్టడం, మానవీయత మృగ్యమౌతున్న తీరును, చరిత్ర పట్ల వుండాల్సిన చూపును, స్త్రీ, పురుష సంబంధాలలోని అసంబద్ధతనూ సమాజంలోని కన్నీళ్ళను, దుఃఖాన్ని అభివ్యక్తీకరించిన తీరు చాలా హృద్యంగా వుంటుంది. శ్రామీక జీవుల దోపిడీని గురించి ఆవేదన చెందడం అతని కవితలో కనిపిస్తుంది. స్త్రీలపై జరుగుతున్న అమానుషదాడులను చిత్రించాడు. సమాజంలో వాస్తవికతను అర్థం చేసుకుంటూ కవిత్వం ద్వారా ప్రశ్నించారు.

## 3.1.దళిత పదం అర్థం:

" 'దళనము' అంటే భేదించుట అని 'దశమ' అంటే ఆధిక్యము, పరిమాణము, సేన, సవదాహము అని 'దళితము' అంటే ఖండింపబడినది, భేదింపబడినది, చీల్చ బడినది, వికసించినది, విరిసినది, ఆర్ద్రీకృతము, సగముగా చేయబడినది. అంటే దీన్నిబట్టి 'దము' అన్న పదము నుండి ఉద్భవించినదే 'దళితుడు' అని చెప్పవచ్చును.

దుఃఖాన్ని అనుభవిస్తున్నవాడు దళితుడు, చాతుర్వర్ణ వ్యవస్థ అనెడి ఉక్కు పాదము క్రింద అణగద్రొక్కబడినవాడు దళితుడు, నకాల్ని దానాలుగా చేసి బట్టలు నేసేవాడు, బట్టలుతికేవాడు, యంత్ర భూకాల కోరలు తోమేవాడు, ఎర్రటెండలో కొండలను పగలేసి బండలను పిండే సుర్తి దళితుడు, భూమిని దున్ని బంగారు పంటల్ని పండించేవాడు. దొరతనాల విషపడగల క్రింద జీవిస్తున్నవాడు దళితుడు, కాలంతోపాటు మారుతున్న

ఆధునిక సమాజంలో కూడా అణగద్రొక్కబడుతున్న వాడు, దొరతనాలకు ఎదురు తిరిగి విల్లంబులు ఎక్కు పెడుతున్న వాడూ దళితుడే.

దరిద్రాన్ని అనుభవిస్తున్నవాడు దళితుడే. పిడికిలెత్తి ప్రశ్నిస్తున్నవాడు దళితుడే. సంపదను సృష్టిస్తున్న సృష్టికర్త దళితుడే. ముష్టి బ్రతుకును ఈడుస్తున్న వాడు దళితుడే. సమష్టి రాజ్యంపై ఢమరుకము మ్రోగించనున్నది దళితుడే. ఇలా ఆధునికంగా 'దళితుడు' అన్న పదానికి అనేక అర్థాలు చెప్పుకుంటూ పోవచ్చును.

దళితుల గురించి దళితుల విముక్తి గురించి, వారి సమస్యల సాధన కోసం అనేక ఉద్యమాలు జరిగాయి. అనేక రకాల సమస్యలు పోరాట రూపాన్ని కూడా ధరించాయి. వీటన్నింటిని ఎప్పటికప్పుడు, దళితుల ప్రతి కదలికకు సాహిత్యం సృష్టించబడుతూనే వస్తోంది. దళితులు సమాజంలో భాగం, శ్రమజీవులు వారే. వారి సమస్యలకు మార్గం, వారికి విముక్తి కూడా సమాజం మారినప్పుడేనన్నది సత్యం, చారిత్రక సత్యం".**(ఆధునిక కవిత్వం, జూలూరు గౌరీశంకర్, పుట:29)**

## 3.2. దళిత దృక్పథం– నిర్వచనం:

భారతీయ సమాజం మిగతా సమాజాల కంటే నిర్మాణంలో ఎన్నో వైరుధ్యాలను, సంక్లిష్టతలను కలిగి ఉన్న సమాజం. మిగతా సమాజాలలో లేని వర్ణం, కులం భారతీయ సమాజంలో కనిపిస్తుంది. ఆ కులం కూడా వేలాదిగా శాఖోపశాఖలుగా విస్తరించింది. దీనివల్ల భారతీయ సమాజంలో అనేక అంతర్వులు ఏర్పడ్డాయి.

"పంచమ కులస్థులుగా ముద్రవేసి, ఊరికి దూరంగా నెట్టబడి, నీచమైన వృత్తులు అంటగట్టి, వారిపట్ల అస్పృశ్యతను పాటిస్తూ వారిని కనీసమానవులుగా గుర్తించలేదు భారతీయ సమాజం. దీనికి పూర్వజన్మలో చేసుకున్న 'కర్మ'లే కారణమని ఒక అభూతకల్పనతో కూడిన కర్మసిద్ధాంతాన్ని ప్రచారంచేసింది. దీనివల్ల ఎన్నో ఏళ్ళుగా ఎన్నో తరాలు పంచములు ఊరికి దూరంగా, ప్రధాన జీవన స్రవంతికి దూరంగా బతుకులు వెళ్లదీస్తూ వచ్చారు. ప్రాచీన సాహిత్యంలో కనబడుతున్న కొన్ని దళిత పాత్రలు కూడా వర్ణాశ్రమ ధర్మ పరిరక్షణలో భాగంగా నిర్మించిన పాత్రలే రామాయణంలో శంబూకుని వధించడం, శూద్రునికి తపస్సు చేసే హక్కు. అధికారం లేదని చెప్పడానికే 'మనుధర్మశాస్త్రం' లాంటి గ్రంథాలు ఇటువంటి వాటిని శాసనాలుగా చేశాయి.

ప్రాచీనకాలం నుంచి భారతీయ సాహిత్యంలో వర్ణవ్యవస్థను నిరసించిన కవులు లేకపోలేదు. అయితే అది భక్తిమార్గంలోను, తాత్విక దృక్పథంతోనూ జరిగింది. శ్రీకృష్ణదేవరాయల ఆముక్తమాల్యదలో మాలదాసరి వృత్తాంతం ఇందుకు ఉదాహరణ. తెలుగులో వేమన, పోతులూరి వీరబ్రహ్మం, అన్నమయ్య వంటివారు ఈ అస్పృశ్యతా దురాచారాన్ని ఖండించారు." **('సమాంతర' ఆధునిక కవిత్వ వ్యాసాలు –శిఖమణి – పుట :06)**

దళితులు అంటే ఎవరు అనే విషయం మీద కొంత మంది రచయితలు నిర్వచనాలు ఇచ్చారు.

"కులవ్యవస్థ కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అణచివేయబడిన శ్రామికులే దళితులు" – **కె. సత్యనారాయణ**

"మనిషి మనుగడకు కనీస అవసరాలైన కూడు, గుడ్డ, గూడు నోచుకోని నిర్భాగ్యులు. ఊరికి దూరంగా ఉండి ఉనికిని కోల్పోయినవాళ్ళు, సభ్య ప్రపంచంలో సరైన సంబంధాలు లేని వాళ్ళు, నిత్యపీడితులు, నిత్యతాడితులు, అవమానాలకు, అత్యాచారాలకు గురవుతున్నవాళ్ళు" – **ఎండ్లూరి సుధాకర్**

"తరతరాలుగా అస్పృశ్యతకు గురై, మతం పేరిట, సాంస్కృతికంగా హీనంగా చూడబడి విద్యాసౌకర్యాలు కరువై సమాజంలో ఉంటూ కూడా ప్రధాన జీవన స్రవంతికి దూరమై ఆర్థికమైన అణచివేతకు, శ్రమదోపిడీకి గురైనవాళ్ళు" – **కె. కె. రంగనాథచార్యులు**

"దళితులంటే సాంఘిక దోపిడికి గురి అవుతున్నవాళ్ళు, అస్పృశ్యులుగా పరిగణింపబడుతున్నవారు, నీచవృత్తులుగా భావింపబడుతున్న వృత్తులు చేసుకుంటున్నవారు, శారీరక శ్రమపై ఆధారపడి బతుకుతున్నవారు" – **ఎస్వీ సత్యనారాయణ**

శిఖామణి ప్రకారం – "అస్పృశ్యత ఉన్న కులాలనే దళితులుగా గుర్తించవచ్చు."" "దళితులంటే ఎస్.సి. ఎస్.టి. బి.సి మైనారిటీ మతస్తులు. అంతా కలిపి దళితులే"? – **జి. లక్ష్మీనరసయ్య. (శిఖామణి సాహిత్యం – దళిత దృక్పథం, గుఱ్ఱం మాధవరావు: పుట :48 సిద్ధాంత గ్రంథం)**

దళితులంటే ఎవరు అనే విషయం దళిత సాహిత్యం రాస్తున్నవాళ్ళలో ఎక్కువమంది ఏదో ఒక సందర్భంలో ప్రస్తావించారు.

## 3.3. ప్రసేన్ కవిత్వం – దళిత దృక్పథం:

దళిత సాహిత్యాన్ని దళితులే కాక దళితేతరులు కూడా రచించడం జరిగింది. దళితవాద సాహిత్యంలో దళితవాద దృక్పథంతో దళితేతరులు రచనలు చేసినప్పటికీ వారిని కూడా దళిత రచయితలుగానే గుర్తించడం జరిగింది. ప్రసేన్ కూడా ఈ కోవకి చెందినవాడే. ప్రసేన్ కవి కులరీత్యా దళితుడు కానప్పటికీ సమాజంలో దళితుల పట్ల జరుగుతున్న దాడులు, వివక్షతల పట్ల స్పందించారు. ప్రసేన్ కవిత్వంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక దృక్పథంతో పాటుగా దళిత దృక్పథం కూడా కనిపిస్తుంది.

దళితులు కులపరంగా, ఆర్థిక, సాంఘిక అణచివేతలకు గురవుతున్నామనే నిరాశా నిస్పృహల నుండి ధిక్కరించే స్వభావాన్ని అలవరచుకొంటూ, ఆత్మగౌరవంతో బ్రతకడానికి నూతన చైతన్యంతో తిరుగుబాటు ఉద్యమాలు చేయడం జరిగింది. “తెలుగు సాహిత్యంలో దళిత స్పృహ ఒక బలమైన చైతన్యంగా నిలబడటానికి కొన్ని శతాబ్దాల చరిత్ర ఉంది. జీవితానుభవం నుండి పొందిన స్పందన, నిరసన, సంస్కరణ, ఉద్ధరణ, విమర్శ, విజ్ఞాపన, సంఘటన, ప్రతిఘటన అన్న దశలు దళిత చైతన్య పరిణామ క్రమంలో కనిపిస్తాయి. సమాజంలోకాని సాహిత్యంలోకాని ఏ చైతన్యం హఠాత్తుగా రాదు. అణచివున్న స్పృహను, నివురుగప్పిన నిప్పులావున్న చైతన్యాన్ని కొన్ని సంఘటనలు బయటకు తెస్తాయి.

1968లో కృష్ణాజిల్లా కంచకచర్లలో చిన్న దొంగతనం చేసాడనే కారణంతో కోటేశు అన్న దళితుణ్ణి కట్టేసి కాల్చడం" మొదలుకొని చిత్తూరు జిల్లాలోని పదిరికుప్పం, ప్రకాశం జిల్లాలోని కారంచేడు, చీమకుర్తి, గుంటూరు జిల్లాలోని నీరుకొండ, చుండూరు, మెదక్ జిల్లాలోని ఔదత్పూర్, కర్నూలు జిల్లాలోని వేంపెంట, పశ్చిమగోదావరి జిల్లాలోని పిప్పర, తమిళనాడులో కీలవేన్మణి, ఉత్తర ప్రదేశ్ లో కాన్పూర్, నారాయణపూర్, బీహార్ లో బేల్చి, పాట్నా, కర్ణాటకలో కంభాలపల్లి, హర్యానాలో జజ్జర ఇంకా మహారాష్ట్ర, గుజరాత్, త్రిపుర... ఇంకా చరిత్రలో కనిపించని అత్యాచారాలు, అవమానాలు వీళ్ళకే రిజర్వ్ చేయబడ్డవిగా జరిగిన దౌర్జన్యాలు, మండల కమీషన్ అమలుకు వ్యతిరేకంగా దోపిడీకులాల నిరసన దళితుల మరింత సంఘటితం కావడానికి కారణమైనాయి”.**( సమకాలీన తెలుగు నవలా సాహిత్యంలో విభిన్న వాదాలు – పరిశీలన, డా.ప్రకాశరావు, పుట–137)** ప్రసేన్ కవి తన కవిత్వంలో దళితుల జీవన స్థితిని తెలియజేశారు.

### 3.3.1. కుల వ్యవస్థ:

సమాజంలో వ్యక్తి సామాజిక స్థాయిని కులం నిర్ధారిస్తుంది. ఈ కుల వ్యవస్థ వల్ల కింది వర్గాల ప్రజలు అస్పృశ్యతను అనుభవిస్తున్నారు. నిమ్నకులాలకు సంబంధించిన వారిని సమాజానికి దూరంగా ఉంచే పరిస్థితి ఏర్పడింది. కులం ఒకప్పుడు సమాజం సంఘటితంగా ఉండేందుకు దోహదం చేసిన ఆధునిక కాలంలో సమాజం విచ్ఛిన్నం కావడానికి కారణమవుతోంది. కులాలు ఉపకులాలు, వాటికున్న వివిధ వృత్తులు, ఆచార వ్యవహారాలు విభిన్న కులాల మధ్య ఘర్షణకు దారితీసే పరిస్థితులున్నాయి. కొన్ని కులాలకే ప్రత్యేక అర్హతలున్న కారణంగా కులవ్యవస్థ కొన్ని సందర్భాల్లో ఆర్థిక, సామాజిక అసమానతలను సృష్టించింది. ఈ అసమానతల వల్ల సమాజంలో ఘర్షణలు మొదలయ్యాయి. సమాజంలో కులవ్యవస్థ వల్ల ఏర్పడుతున్న రుగ్మతలను ప్రసేన్ తన కవిత్వంలో చెప్పారు.

'కన్నీటి నది దోచుకెళ్లిన నావ నా పద్యం' ఈ కవితలో కుల వ్యవస్థలో వైరుధ్యాలను వివరించారు కవి

"కులము కన్న శీలము గొప్పది....ట
పెదబాలశిక్షలోనే చదుకున్న జ్ఞాపకం
నా కులానికే శీలం లేదుకదా
మరి కులం గొప్పదా శీలం గొప్పదా
బలే అదృష్టం నా కులం పేరు చెపితే
లంజతనం గుర్తొస్తుంది
భోగం వేషాలు! భోగం దానా! భోగం మేళం!" [ప్రసేన్ సర్వసం–పుట:303]

కుల అస్తిత్వ రాజకీయాలు సమాజంలో ఎంత ప్రభావం చూపిస్తున్నాయో ప్రసేన్ కవిత్వం చదివితే అర్థం అవుతుంది. కుల వ్యవస్థలోని వైరుధ్యాన్ని, అలాగే కులం అనే మహమ్మారి పీడనలో నలిగి సమాజపు పోకడలను అర్థం చేసుకొని అసహనాన్ని ప్రకటిస్తాడు కవి. సమాజంలో కుల వ్యవస్థలోని లోటుపాట్లను కవి ప్రశ్నిస్తున్నాడు. 'కులాభిమానం ఉండటం తప్పు కాదు, కులా దురాభిమానం ఉండడమే తప్పు' అన్న అంబేద్కర్ మహాశయుని మాటలకు తార్కాణంగా ఆత్మగౌరవాన్ని చాటుకోవడంలో కవి ప్రసేన్ ముందున్నాడని చెప్పవచ్చు. అందుకే కవి 'కులము కన్నా శీలము గొప్పది, నా కులానికి శీలం లేదు కదా మరి

కులం గొప్పదా శీలం గొప్పదంటూ' తాత్వికతను మాట్లాడతారు. సమాజంలో దళితుల పట్ల వ్యతిరేకత, విపక్షత కొనసాగుతుండడం వల్ల కిందివర్గాల ప్రజలు వెలియబడుతున్నారు.

కవికి కులపీడన పట్ల ఉన్న భావావేశం, తన లాంటి పీడిత వర్గానికి జాగ్రత్త చేయాలన్న ఆకాంక్ష కవి రచనలో పీడిత స్వరాన్ని వినిపిస్తారు . 'గజ్జేకట్టిన వాడ కర్ణుని' అంటూ కులాన్ని తిట్టుగా మార్చిన అధిపత్య వర్గాన్ని నిరసిస్తూన్నాడు కవి.

'తాత్విక తండ్లాట' కవితలో కుల వ్యవస్థ గురించి వివరించారు.

"నేనలా నడిచి వెళ్తుంటానా
నిర్లిప్తత దారై పరుచుకుంటది
బాటపొడవు చెట్టూ చేమా నిరసనగా
నుదురు చిట్లిస్తాయి
ఎవరో నన్ను కులం పేరుతో తిట్టిన వినికిడి
చిన్నబోయి అవమానం
మడికట్టిన అంటునీళ్లతో
దాహం తీర్చుకుంటుంది.
అందుకే ఐ ఉండవచ్చు
వాడు నన్ను కులం పేరుతో దూషించెను" [ప్రసేన్ సర్వసం–పుట:27]

ప్రపంచ దేశాలలో కులమనది చాలా తక్కువ దేశాల్లో ఇమిడి ఉంది. మన దేశంలో మాత్రం సమాజంలో లోతుగా పాతుకుపోయింది. ఈ కులవ్యవస్థలో రెండు రకాల ప్రభావాలు ఉన్నాయి. ఒకటి ప్రజలను వారి వృత్తులను, వారి జీవన విధానాలు ఉన్నతమైనవి వారికి అధిక సామాజిక హోదాను ఇవ్వడం, మరికొన్ని కుల సమూహాలను నీచమైనవిగా తక్కువ స్థాయి సామాజిక హోదా కలిగించడం జరుగుతుంది. ఇటువంటి వ్యత్యాసాలు భారతీయ సమాజంలో కనిపిస్తుంది. సమాజంలో కొన్ని కులాల పేర్లతో దూషించడం కూడా జరుగుతుంది. ముఖ్యంగా దీన్ని కిందివర్గాల వారిని కులం పేరుతో దూషించడం అనేది సహజంగా గమనిస్తూ ఉంటాం. దీనికి కారణం సమాజంలో కొన్ని కులాలను తక్కవ స్థాయి చూడడమే. సమాజంలో కులం పేరుతో జరుగుతున్న అన్యాయాన్ని చెప్పారు.

'అతడు ఆమే మినహా సమాజమా!' అనే కవితలో దళిత ప్రేమికుల మధ్య అడ్డుగోడల మారిన కుల వ్యవస్థను చెప్పడం జరిగింది.

“ వాళ్ళిద్దరూ ఒకే జెండాగా రెపరెపలాడారు !

సామాజిక స్పృహతో ప్రేమలో మునిగితేలిన ముద్దూ ముచ్చట్లకు అదాటున కులం

గురుతొచ్చింది. వ్యక్తిగతం కాని ఊసులూ గుసగుసలూ సరిహద్దులై వేర్పాటలు

పాడాయి. ప్రేమ స్పృహ ఎప్పుడూ అంతేనేమో !

వాళ్లిరువురూ ఒకే సిద్ధాంతానికి కార్యకర్తలయ్యారు! సమాజంలోనే కాపురం, పురుళ్ళ,

పెళ్లిళ్లు, సవత్తాడలూ, షేర్లు, కార్లు, రోగాలూ, చావులూ, తద్దినాలున్నూ,

ప్రేమలోనూ సిద్ధాంతంలో అబద్ధాలు తియతీయని తాజా కబుర్లూ కాకర్లూ !

వాళ్లిద్దరూ దళిత వాడవాడలా చెడ తిరిగారు! చరిత్రలోకి గులకరాళ్లు విసిరి చెదిరిన

తేదీల అలలను విని కేరింతలు పెట్టి కాగితప్పడవల” [ప్రసేన్ సర్వసం–పుట:199]

ఈ కవితలో కులవ్యవస్థలోని దళితుల స్థితిని వివరించారు. సమాజంలో దళిత ప్రేమికులు ప్రేమించబడడానికి కులం అడ్డు వస్తుందని కవి చెప్తున్నాడు. కులవ్యవస్థలో భాగంగా దళిత ప్రేమికులపై నిత్యం దాడులు జరుగుతూనే వున్నాయి. సమాజంలో దళిత ప్రేమికులకు ఆదరణ లభించదు. దళితులంటేనే అంటరానివారిగా చిత్రించిన సమాజంలో దళితుల ప్రేమను ఒప్పుకునే స్థితిలో లేదు. అటువంటప్పుదు కులాధిపత్యంతో వారిని చంపేయడం లేదా సమాజం నుంచి వారిని వెలివేయడం జరుగుతూనే వున్నాయి. దళితులపై వ్యతిరేకత ఏర్పడిందని, సమాజం దళిత ప్రేమికులకు చోటు ఇవ్వలేదని, దళిత ప్రేమికుల మధ్య కులం అడ్డుగా నిలుస్తుందని, వారిని సమాజం ప్రేమించలేదని లేదా అంగీకరించదని అటువంటప్పుడు అతడు ఆమే సమాజమూ వేరు వేరునే కదా! అంటూ కవి సమాజంలో దళిత ప్రేమికులకు, సమాజానికి మధ్య తేడాను చెప్పారు.

‘ఓవర్ కాస్ట్’ కవితలో ప్రేమికుల మనోవేదన కనిపిస్తుంది. కులవ్యవస్థ కారణంగా వ్యతిరేకత వల్ల ఇద్దరు ప్రేమ త్యాగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముందు ఇద్దరు ఒకటే, చివరికి ఇద్దరు ఒకటి కాకుండా చివరికి లేకుండా అయిపోయినా పరిస్థితిని చెబుతూ దీనికి కారణం కులవ్యవస్థ వాళ్ళిద్దరి మధ్య అడ్డుగోడగా మారిందంటూ కుల వ్యవస్థను నిరసిస్తున్నాడు కవి.

“అతనూ ఆమె ఒకటిగానే ఉన్నారు

కులం హక్కు

దాస్యం గుణం

ఏదో సమాధి

అతన్నీ ఆమెనీ అపార్థం చేసారు.

తాళి బొట్టు

మూడు నోళ్లు

ఆరు రాళ్లు

అతడూ ఆమె ఎవరికీ లేరు" [ప్రసేన్ సర్వసం–పుట:19]

కులం అనే వ్యవస్థలో వివక్షత ఎదురుకుంటున్న పరిస్థితిని చెప్పారు కవి. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగాను కులాస్తిత్వ రాజకీయ ప్రభావం ఉంటుంది. కులం, మతం, జాతి అంటూ మనుషుల మధ్య వివక్షత వల్ల మనిషికి మనిషికి దూరం ఏర్పడుతుంది. అందుకే కవి కులం ప్రభావం మూలంగా విడిపోయిన ప్రేమికుల గురించి చెప్పారు.

## 3.3.2. సాంస్కృతిక కుట్రలు:

'కుట్ర' కవితలో దళితవాడలకు, ఊరికి మధ్య దూరం తగ్గుతున్నాయని కవితలో వివరించారు.

" గుళ్ళో అమ్మోరికి దండమెట్టినందుకే కదా

దూరంగా తరిమింది

ఇప్పుడు సరే ఊరెందుకు ఏకాకిగా

మిగిలింది

ఒకటొకటే ఒకటొకటే

వెలుపలివైపే ఊరంతా ఎందుకు కదిలింది

ఎవరెవరికి దూరం

ఈ దూరం కొంత ప్రశాంతంగానే ఉంది

తేడాల్లేవు దూరాల్లేవు

ఇప్పుడు ఊరినే కదా విసిరేసింది

అయినా ఊరికీ వాడకూ అంటుకోగల దూరమే" [ప్రసేన్ సర్వసం–పుట:196]

సమాజంలో వాడకు, ఊరికి మధ్య భౌగోళికంగా దూరం తగ్గిందేమో అనే కోణంలో ఆలోచిస్తే సాంస్కృతిక కుట్ర ప్రభావం మూలంగా దూరం పెరిగిందనే చెప్పవచ్చు. దళితులను

అగ్రవర్ణాల వారు అంటరానితంతో చూడడం, దేవాలయాలకు ప్రవేశం లేకుండా చేయడం, సమాజానికి దూరంగా వెలివేయడం, అగ్రకులాధిపత్యంలో అనేక సంస్కృతిక దురాచారాలతో దళిత సమాజాన్ని ఊరికి దూరంగా వుంచడం అన్ని కూడా దళితులపై జరిగిన వివక్షత. ఒకప్పుడు దళితులను వెలివేసినవి వాడలుగా నిలిచాయి. ఇప్పుడెందుకు వూరు ఏకాకిగా మిగిలిందంటూ దళితుల పట్ల జరిగిన సంస్కృతిక కుట్రను బహిర్గతం చేస్తున్నాడు కవి.

### 3.3.3. అంటరానితనం:

ప్రాచీన కాలంలో కులవ్యవస్థ ఏర్పడి, సామాజిక అంతస్థులలో పైనున్న కులాలు తమకంటే కింది కులాల పట్ల అంటరానితనాన్ని పాటించడం మొదలయ్యాక సహజంగానే అంటరానితనానికి, పరాయీకరణకు, వివక్షకు గురయ్యే కులాలను ఇతరులు ఒక విధమైన ద్వేష భావంతో చూడడం, వారిని పరాయి వారిగా పరిగణిస్తూ శత్రుపూరితంగా వ్యవరించడం జరిగింది. సమాజంలో దళితులను అంటరానితనంతో చూస్తున్నారని కవి ఆవేదన చెందుతున్నాడు.

'అంటరాని పాదం' కవితలో దళితుల గురించి వివరించిన కవిత.

"అమ్మెక్కడ నాన్నెక్కడ ఎవరిక్కడ
ఊరెక్కడ వాడెక్కడ నేనిక్కడ
మనిషెక్కడ మనసెక్కడ కులుపిక్కడ
నన్ను తాళ గ్రంధంగా వేదమంత్రంగా మార్చిన మాంత్రికుడెవరు
నా సంస్కృతికి నేనే రంగులెందుకు తొడిగాను
జంజెంపోగులవెనుకా అగ్రహారాలు వాకిట్లో ఎందుకీ అబద్దాలు'
నేను నేనైనందుకు ఎంత సిగ్గూశరమూ " [ప్రసేన్ సర్వసం–పుట:239]

ప్రసన్ కవిత్వంలో దళితవాద దృక్పథం లోతుగా కనిపిస్తుంది. వ్యంగ్య వైచిత్రితో అగ్రవర్ణాల దురహంకారాన్ని ఖండిస్తాడు కవి. అగ్రకులాల ఆధిపత్య పోరు దళిత సమాజాన్ని కలిచివేస్తుంది. అంటరానితనంలో సమాజం నుంచి దూరంగా వెలివేస్తున్నాయి. ఈ అగ్రవర్ణాల సంస్కృతితో దళితులని అంటరాని వారిగా, వెలివాడ బతుకులుగా మార్చాయి. దీనికంతటికీ కారణం అగ్రకులాల ఆధిపత్యమనే చెప్పాలి. మంత్రాలు, పూజలు ఒకప్పుడు బ్రాహ్మణులకు అంకితమయ్యాయి. చివరికి దళితులపై వివక్షత మొదలైంది. నేటికి కూడా

దళితుల పట్ల వ్యతిరేకత పోలేదు. వారిని వెలివేయబడ్డవారిగానే చూస్తున్నారు. ఇంకా సమాజానికి దూరంగా వేలియబడడం జరుగుతుంది. దళితుల అస్త్విత్వం లేకుండా పోయింది. సంస్కృతి, సాంప్రదాయాలు దళితులను సమాజం నుంచి దూరంగా వెలివేస్తున్నాయని, దళితుల పట్ల ఆధిపత్య కులాల భావజాలాన్ని కవితలో ఆవిష్కరణ చేశారు. అనునిత్యం దళితుల మీద జరిగే దాడులను కూడా చెప్పడం జరిగింది.

### 3.3.4. దళిత స్త్రీ జీవన చిత్రణ:

సామాజిక వ్యవస్థలో స్త్రీకి ఉన్నత స్థానం ఇస్తూనే, మరో వైపు నిర్బంధనకు గురి చేయడం జరుగుతుంది. దళిత, అట్టడుగు వర్గాల స్త్రీలపై పెత్తందారులు జరిపే దురన్యాయాన్ని కవి ప్రశ్నిస్తున్నాడు. దళిత స్త్రీల అణిచివేత, దోపిడీ అన్ని కూడా ఉన్నత వర్గం దోచుకోవడం వారికీ అన్యాయం చేయడం సమాజంలో నిత్యం కనిపిస్తూనే ఉందని చెప్పాలి.

'తల్లి రాయని వీలునామా' కవి దళిత స్త్రీల జీవన చిత్రణ చేశారు కవి.

" ఎర్రదీపం గూట్లో రెక్కవిప్పిన గువ్వలన్నీ ఏ మూర్చబిళ్ళలను మెడలో
వేసుకుని దేబిరించాలోనని తెర వెలుపల సాంస్కృతిక కుట్ర అయిష్టంగా
సఫలమవుతూనే వుంది !
పెళ్ళీకాని తల్లులారా !
భర్తలను వెలివేసిన అమ్మలారా
కులం గోడలు దూకి గర్భాలను
మోసిన దళిత మాతలారా ! [ప్రసేన్ సర్వసం–పుట:195]

ఈ కవితలో దళిత స్త్రీలను గురించి చెప్పారు. సంస్కృతిలో భాగంగా దళిత స్త్రీలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తున్నాడు కవి. కుల వ్యవస్థలో ప్రబలి ఉన్న సాంఘిక ఆచారాలు దళిత స్త్రీలకు అంటరాని జీవితంలో కట్టిపడేస్తున్నాయి. ఆచారాలు, సంప్రదాయాలు దళితుల అస్తిత్వం లేకుండా చేస్తున్నాయి. సామాజికంగా, సాంస్కృతికంగా సవర్ణ హిందూ పురుషాధిక్యత వ్యవస్థ తమ మహిళల్ని పకడ్బందీగా పితృస్వాయ్య చట్రంలో బంధించి, మహిళల నోరులేని జంతువులుగా మార్చిన దుస్థితి కనిపిస్తుంది. అందుకే కవి *'కొన్ని వేల నోళ్లను కొన్ని కోట్ల ఖండ్రింపులను పోగు చేయండి'* అంటూ దగాపడ్డ బతుకు జీవనంలో విప్లవాత్మకమైన మార్పు రావాలని కవి చైతన్య దృక్పథాన్ని తెలియజేశారు.

### 3.3.5. దళితుల బానిస వ్యవస్థ:

'అద్దంలో దళితుడి దిగులు' అనే కవిత బానిస వ్యవస్థలో మగ్గిన దళిత బతుకుల్ని చిత్రించారు కవి.

" అద్దం ముందు దళితుడు
అన్నీ తొలగించాననుకున్నాక
పొరలన్నీ పాయలు పాయలుగా వలిచాననుకున్నాక
అద్దంలోంచి వెనుతిరిగినపుడు
కుడిభుజం మీంచి
అడ్డంగా జారి వేళ్ళాడే దారప్పోగులు
వెన్నెముకమీద నిలవ్వ
అద్దం పిలవబోయి నోరు మూసుకుంది
దళితుడై వెనుతిరిగిన దళితుడ్ని
అద్దం పిలవనేలేదు" [ప్రసేన్ సర్వసం–పుట:247]

సమాజంలో కింది వర్గాల పరిస్థితి చాలా దారుణంగానే ఉందని చెప్పవచ్చు. ఆధిపత్య భావజాలంతో కురుకుపోతున్న సమాజంలో కింది కులాలను అణిచివేయడం జరుగుతుంది. దానితో దళితులు బానిస బతుకులుగా జీవిస్తున్నారు. దీని కారణం పేదరికం, కులం, అంటరానితనం మొదలైనవి. తరాలు మారిన దళితుల ఆస్తిత్వం లేకుండా పోతుంది. దళితులను మనుషులుగా ఎందుకు గుర్తించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నాడు కవి. దీనికి కారణం అగ్రకులాల ఆధిపత్యం కింద దళితులు బానిస వ్యవస్థ చట్రంలో ఇమిడిపోవడం. అందుకే దళితులకు బానిస వ్యవస్థ పోవాలంటే ఇంకా వందేళ్ళు పడుతుందని కవి ఆవేదన ప్రకటిస్తున్నాడు.

దీనికి కారణం సమాజంలో దళిత స్థితిగతులు మారకపోవడం, వారిని సమాజంలో ఆదరించకపోవడం, అడుగడుగున వివక్షత ఎదుర్కోవడం. అందుకే కవి 'దళితులని చూసే చూపు మంచిది కాదని చెబుతూ దళితులని మిమ్మల్ని మీరు చూసుకునే అద్దాన్ని మార్చుకోమని సూటిగా చెప్తున్నాడు' కవి. సమాజంలో దళితులను చూసే దృక్పథాన్ని కవి చెప్పడం జరిగింది.

### 3.3.6. దళితులపై దాడులు:

'ఏదీకాదు' కవిత్వ సంపుటిలోని 'సెకండ్ కమింగ్' కవిత దళిత దాడులను గురించి రాసిన కవిత.

"ఎన్ని శవాలు గడ్డివాముల్లో
ఎన్ని కాళ్ళూ చేతులూ తుంగలో
నిప్పుల్లో నెత్తుట్లో పొలాల్లో
ఎన్నెన్ని వాడలు ?
నేనేకదా శవాల్లో.....
చెట్టిపుడు వేళ్ళ చేతులతో
తన ఉనికిని వెతుక్కుంటోంది
మూసుకుంటున్న గోడలమధ్య
ఐదో గోడను ఆవిష్కరించాలి" [ప్రసేన్ సర్వస్వం–పుట:211]

కారంచేడు, చుండూరు లాంటి సంఘటనలు దళిత సమాజాన్ని చిన్నాభిన్నం చేశాయి. అగ్రకులాల ఆధిపత్యం దళితులను అన్యాయంగా అణిచివేయడం జరిగింది. తెలుగు నేల మీద జరిగిన దాడులలో కారంచేడు, చుండూరు సంఘటనలు దేశం మొత్తాన్ని కదిలించి వేశాయి. ఈ సంఘటనలు ప్రధానంగా మంచి నీటి సమస్యతో మొదలై క్రమంగా దళితుల మారణకాండకు దారి తీశాయి. అధిపత్య కులాల వారు దళితుల పట్ల ఆమానుషమైన వ్యతిరేకతను చాటుతూ, హింసకు పాల్పడ్డారు. కారంచేడులో దళితులను చంపి నెత్తుటి కాల్వలను పారించారు. శవాలన్నీ గడ్డి వాముల్లో, తుంగల్లోను, పొలాల్లో పడేసిన దుస్థితి చరిత్రలో మరవలేని సంఘటన. సమాజంలో దళితులపై జరిగిన దాడులను కవి ప్రశ్నిస్తున్నారు.

ఆంగ్లేయుడైన డయర్స్ భారతీయులపై జలియన్ వాలాబాగ్ లో చేసిన దాడిని కవి ప్రసేన్ ప్రేరణగా తీసుకోని ఆంధ్రదేశంలో జరిగిన దళితుల దాడి 'చుండూరు హత్యకాండను' 'హరిజన్ వాలాబాగ్' ఈ కవితలో ప్రస్తావించడం జరిగింది.

" ఒక శవయాత్ర నడిచింది
నిప్పున్నా లేకున్నా
పొగచితిలోదే కదా

నిండు చూలాలిగా ఉబ్బిన చావుగోనె
సాక్ష్యం చెబుతుందా
తెగిన దేహాన్ని తడిమి
పదును ప్రయాణం చేస్తుందా
ఒక వల్లకాడు పిలిచింది
గాలి వేటుకు జలదరించిన
ఒంటరి ప్రమిద కాళ్ళ దగ్గర
ప్రాణాలు ముడుచుకున్న కొన్ని కాయాలు
చితిలోంచి నడిచిపోయాయి
చిరిగిన చరిత్ర పేజీలను వెదజల్లుతూ
ఒక స్మశానం అంటుకుంది ” [ప్రసేన్ సర్వస్వం–పుట:228]

కారంచేడు సంఘటన మరవక ముందే చుండూరు సంఘటన దళిత సమాజాన్ని దేశవ్యాప్తంగా కలిచివేసింది. అయితే ఈ చుండూరు హత్యకాండలో అగ్రవర్ణాల వారు దళిత యువకులను చంపి, శవాల్ని గొనె సంచిలో తీసుకువెళ్ళి తుంగభద్ర నదిలో పారేయడం జరిగింది. మూడు రోజులపాటు శవాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఆధిపత్య కులాలకు చెందిన కొంతమంది దళితులపై విచక్షణ రహితమైన దాడులను చేశారు. ఈ సంఘటన కేవలం అక్కడి స్థానికులకే కాకుండా దేశమంతా సామాజిక ఉద్యమాలకు ఊపిరి పోసినట్టు అయింది. చుండూరు సంఘటనలో మరణించిన దళితుల గురించి కవి సామాజికవేత్తగా, దళిత కవిగా, బహుజన కవిగా ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలు మారిన దళితులపై దాడులు రూపుమాపట్లేదని, నిత్య అధిపత్య భావజాలంతో సమాజం రగిలిపోతుందని దళితుల పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారని, కారంచేడు, చుండూరు, లక్ష్మింపేట అనేక ప్రాంతాల్లో దళితులపై విచక్షణ రహితంగా దాడులను జరిపిన సంఘటనలు దళిత బతుకుల్లో చీకటి శకంగా మిగిల్చాయని చెప్పవచ్చు.

### 3.3.7. వివక్షత:

సమాజం ఎంత అభివృద్ధి మార్గం వైపు పయనిస్తున్న దళితుల పట్ల వ్యతిరేకత అనేది పోవడం లేదనే చెప్పాలి. అడుగడుగున దళితుల పట్ల వివక్షత కొనసాగుతూనే వుంది. దళిత కులాలపై అగ్రకుల ఆధిపత్యం చలాయిస్తునే వున్నారు. సామాజికంగా, రాజకీయంగా,

ఆర్థికంగా దళిత సమాజాన్ని వెనక్కి నెట్టి వేయడం జరుగుతుంది. సమాజంలో దళితుల పట్ల కొనసాగుతున్న వివక్షతను కవి తన కవిత్వంలో వివరించారు.

'ఐదో గోడ' కవితలో కవి దళితుల పట్ల దాడులు ఇంకా రూపుమాపలేదని ఇంకా జరుగుతూనే వున్నాయని కవి అవేదన వ్యక్తం చేస్తున్నాడు.

"రవ్వంతైనా మార్పులేదు
అచ్చుగుద్దినట్టు గతమే ఇవాళ
మడిబట్ట తడి పొగరుకు ఏ రంగూ వెలిసిపోలేదు. ఎవరో ఎవరి అనాధ శిశువునో
ఎవరి గుమ్మం ముందో గుడ్డల్లో చుట్టి వదిలిపోయారు గతంలోలానే.
అదే చనుబాల జోల
పురిటి చావిడిలోంచి అదే పాత జన్మ వాసన
లక్షన్నొకటోసారి బాలింత పరివళం
బొడ్డు రాలిపడ్డ చప్పుడు
అంతా గతంలోలానే" [ప్రసేన్ సర్వసం–పుట:204]

సమాజంలో కులవ్యవస్థలో మార్పు రాలేదు. దళితుల పట్ల వివక్షత కొనసాగుతునే వుంది. వెలివేసిన బతుకుల్లో వెలుగు రానీయకుండా చిదిమేస్తున్నారు. సమాజం ఇంతలా మార్పు చెందుతున్నప్పటికీ, సాంకేతిక యుగంలో ప్రవేశిస్తున్నప్పటికీ మనుషుల మధ్య ముఖ్యంగా దళితుల పట్ల అగ్రకులాధిపత్యాలు అంటరానితనాన్ని కొనసాగిస్తూనే వున్నాయి. నేటికీ కూడా కులాధిక్యత, అంటరానితనం, వివక్షత సమాజంలో కిందివర్గాల ప్రజలను వెలివేస్తూన్నాయి. మనుషుల మధ్య పేరుకుపోయిన అసంఘటిత భావాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తున్నాయని చెప్పవచ్చు. దళితులు ఇతర కులాలతో పాటు తమకు కూడా హోదా, గౌరవం దక్కాలని ఆశిస్తున్నప్పటికీ సమాజంలో తమను కూడా కలుపుకోవాలని, అంటరాని వారిగా చూడొద్దని దళితుల పక్షాన మాట్లాడుతున్నాడు కవి. మార్పులేని సమాజంలో అన్ని గతంలానే వున్నాయని సంతృప్తి తెలియజేస్తున్నారు కవి.

" బుల్లి బుల్లి పాదాలిపుడే
గుడ్డల్ని కాళ్ళతో తన్నేస్తున్నాయి.
కొత్తగా ముసుగులు తీయడమంటే
కత్తులు దూయడమే మరి !

ఇక అరచేతుల్లోకి మొహం కూరుకుపోదు"   [ప్రసేన్ సర్వసం–పుట:205]

దళితులకు తమకు గౌరవం పెరిగి, తాము ఇతరులకు ఏ రకంగాను తీసిపోమని, తమకు తాము తీసుకుపోవద్దని తక్కువ కాకుండా చూస్తున్న బ్రాహ్మణ సమాజానికి, సామాజిక నిర్మాణం మీద కత్తుల దూయడం మొదలుపెట్టినాక ఇక తలలు దించుకోవటం బానిస వ్యవస్థ ఉండవంటూ దళిత చైతన్యాన్ని కోరుకుంటున్నారు కవి.

'   దేవిడీకి దూరంగా' దళితుల పట్ల వివక్షతను చెప్తున్నాడు కవి.

"మా పల్లె
తన్నడానికి ముసుగులే లేనివాళ్ళు
దేహాల నెక్కడ దాచుకోగలరు
జీవపేటికలను మోస్తూ
ఎవరీ కాందిశీకులు ఎక్కడికి వలస
పగటి నవ్వుమీంచి జారిపోయే
చీకటికి దుఃఖ చారికలు మిగలవు
రెప్పలు కుంపట్లయిన జీవితాలకు
రాత్రులు రహస్యాలు చెప్పవు
ఎవరికైనా ఇల్లెందుకుండదు
నీడ తల్లెందుకుండదు"   [ప్రసేన్ సర్వసం–పుట:234]

సమాజానికి దూరంగా, మనుషులకు దూరంగా వేలియబడ్డ వారు దళితులు. ఈ కులవ్యవస్థలో దళితులకు స్థానం లేకుండా పోయింది. అస్తిత్వగొంతుక మూగ బోయినట్లైంది. వారికి ఇల్లు, వాకిలి, వాడ, నీడ ఏమీ లేకుండా సమాజానికి దూరంగా కులాధిక్యత ప్రపంచంలో దళిత బతకులు బానిసలుగానే జీవిస్తున్నాయి. తరాలు మారుతున్నప్పటికీ నేటికి దళితుల జీవన విధానంలో మార్పు రాలేదు. ఆధిపత్య కుల భావజాలాలు వారిని అంటరానితనంతోనే చూడడం జరుగుతుంది. సమాజంలో దళితుల అస్తిత్వాన్ని చెప్పడం జరిగింది.

## 3.3.8. ప్రభుత్వాల వ్యతిరేకత:

'సింగిల్ కాలం వార్త' దళితులపై జరిగిన దాడి మారణహోమానికి కారణమైన చుండూరు సంఘటనను తన వృత్తిలో భాగంగా రాసిన కవిత. దళితుల మీద అతి క్రూరంగా

జరిగే దాడులను, దళితులను ప్రాణహరణ క్రమాన్ని అగ్రవర్ణాలు అవిచ్ఛిన్నంగా సాగిస్తున్నప్పుడు ఆ వార్తలను ప్రపంచానికి అందక ముందే చూసే చదివే అవకాశం పత్రికల్లో పనిచేస్తున్నపుడు కవికి వుండడం వల్ల దళితుల మీద దాడిని గురించి మానవీయ కోణంలో రాయడం జరిగింది. అదే సింగల్ కాలం వార్త.

" ఇది వార్తే కాదు విశేషమేమీలేదు
అక్షరాలా నత్తిదీపం చీకట్లో గుణింతాలను నెమరేస్తుంది మత గ్రంథం
వక్కొమ్మిస్తే మ బుక్కొమ్మిస్తే రు
దదీర్ఘమే డాగ్గుడి
కూలగొట్టే కాలబెట్టో కాలోచెయ్యో విరగదీసో
గుడిసెలు తొక్కిన గుడి దీర్ఘం
నలుగురి ఆచూకి నలుగురికే తెలుసా
వెళ్ళినవాళ్ళు ఉండీ లేనివాళ్ళేనా
ఊపిరి జాడ శవాలకే తెలుసా
పగలగొట్టి పాడుచేసీ తలో మొండెమో వేరుచేసి
పుంజీడు ప్రాణాలికలేవు
అయినా అంతా సవ్యంగానే వుంది.
అన్నీ ఆన్ డ్యూటీ హత్యలే "          [ప్రసేన్ సర్వసం–పుట:223]

సమాజంలో దళితులపై జరుగుతున్న దాడులు నియంత్రించేందుకు ప్రభుత్వాలు దళిత హక్కులకు పరిరక్షణకై కొన్ని చట్టాలను రూపొందించడం జరిగింది. కానీ ఆ చట్టాలు దళితులను కాపాడవు. ఏ చట్టాలు కాపాడాలో ఆ చట్టమే దళితులపై హత్యకు పూనుకుంటాయి. అగ్రవర్ణాల వారిని అధికార బలం, రాజ్యాధికార యంత్రాంగం కంటికి రెప్పలా కాపాడుతున్నటువంటి క్రమంలో దళితుల పట్ల దాడులు జరుగుతున్న పరిస్థితిని చెబుతున్నారు కవి.

" పరిహారమూ కన్నీళ్ళూ వచ్చేవుంటాయి పల్లకీల్లో
దళారీ తలారులు తడిలేని ఉప్పునీళ్ళు చల్లారు
చితిమీద
ఊరు చిటపటలాడ్తోంది

ఐనా ఇది వార్త కానేకాదు ” [ప్రసేన్ సర్వసం–పుట:223]

దళితుల హత్యలు రాజ్యాంగాధికారం వల్లనే జరుగుతున్నాయి. కారణం అగ్రకులాల వారు అధికార యంత్రాంగాన్నే తమ గుప్పెట్లో పెట్టుకోవడం. దళితులపై జరిగిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికోసం ప్రభుత్వాలు ఎక్స్‌గ్రేషియాతో ప్రత్యక్షమవుతారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోరు. అటువంటి క్రమంలో రాజకీయ నాయకులు బాధాతో నటిస్తారు. ఆ దాడికి జరిగినటువంటి సంఘటన ఏ కోణం నుంచి వచ్చిందనే విషయాన్ని పట్టించుకోరు. రాజ్యాంగ యంత్రంగా వ్యవస్థలో లోపాలను కవి చెబుతున్నారు. సమాజంలో అగ్రకులాల ఆధిపత్యాన్ని ఖండిస్తున్నాడు కవి.

## 3.3.9. దళితులపై భాష ప్రభావం:

కవి ప్రసేన్ సమాజానికి దూరంగా జీవిస్తున్న దళితులకు అగ్రవర్ణాల భాష వల్ల ఏర్పడే ఇబ్బందులను తెలియజేశారు. సంస్కృత భాష వల్ల వారు పడే స్థితిని కవి సామాజిక దృక్పథంతో వివరించారు.

‘మాతృభాష మారువేషం’ దళిత భాషను విశ్లేషణ చేయడం జరిగింది.

“ఏ భాష ఏ యాస
ఏ గ్రాంథీకం ఏ గ్రామ్యం
నా కిపుడు సందేహాల్లేనేలేవు!

నత్తినత్తిగా ఎలాస్టిక్ అక్షరాలతో నేను కొత్తమాట తడబడుతున్నపుడు ఉచ్చారణలేని పదాలు నిప్పుల స్నానం చేసాయి కదా మీ భాష కోసం నా అర్థాన్ని బియ్యం గింజల పలకమీద జంజెం కట్టిన ఉంగరంతో రచించారు కదా!

నూనెలో లేని అక్షరాలు
ఏం పలికాయో తెలీదు
పెదబాలశిక్ష నాయాసలో ఎందుకులేదో
మాతృభాష చుట్టపు చూపెందుకయిందో !” [ప్రసేన్ సర్వసం–పుట:207]

ఆధిపత్య వర్గాలు మనిషితనాన్ని, సంపదని, హక్కుల్ని దళితుల నుంచి వేరు చేయడమే కాదు దళిత సంస్కృతిని దళితులను కాకుండా చేస్తుంది. ఆధిపత్య సమాజం సంస్కృతిని దళితులపై ప్రభావం చూపడంతో దళితుల భాష, నుడికి, నుడికారానికి విలువలు లేకుండా పోయింది. దళితుల పట్ల జరిగిన ఈ సాంస్కృతిక దాడిని దళిత కవిత్వం ప్రశ్నిస్తుంది.

సంస్కృత భాష పట్ల వ్యతిరేకతను చూపిస్తుంది. అలాగే పెద్ద బాలశిక్షలో పండితుల భాష ఉంటుంది. పండితులకు మాత్రమే అర్థమయ్యే రీతిలో ఉంటుంది. కానీ అధిక సంఖ్యాకులైన బహుజనులకు స్థానం లేకుండా అయిపోయింది. దానికి కారణం అగ్రకులాల సాంస్కృతిక కుట్ర అనే భావించవచ్చు.

"ఏ భాష మాట్లాడాలి ఏ యాస రాయాలి
ఏ ప్రాస పాడాలి
అణుమాణాల్లేవు!
నా శ్రార్ధం నా పిండాకూడు
స్పష్టంగా పలకడమూ గ్నాపకమే
తప్పుడు ఉచ్చారణ
అరచేతి నెత్తుటి పూవుగా
మారడమూ గ్జాపకమే
గోడఖుర్చీ వీపుమీది వాత గీతలూ
బుగ్గమీది పంతులోరి మొరటుసంతకమూ
దవడల మధ్య పగిలిన
పలుకురాళ్ళ పలకరింతలూ అన్నీ జ్నాపకమే" [ప్రసేన్ సర్వసం–పుట:208]

దళితులు తమకి పలకడంలో తప్పులు దొర్లినప్పుడు పాఠశాలలో చిత్రహింసలు తప్పవు. పంతులు కొట్టడం, అలాగే గోడ కూర్చి వేపించడం ఇటువంటి అనేక హింసలు పడుతుండేవారు. దీనంతటి కారణం పండితుల భాష, సంస్కృతి వల్ల దళితులకు ఇబ్బందులు ఉండేవి. తమకి రాని బ్రాహ్మణ భాష వల్ల పడే ఇబ్బంది చెప్పారు కవి.

" మార్కులు రాని మాతృభాష నాది
ఇప్పుడు ఏ అక్షరాల్ని దిద్దాలి
ఏ ఏ మాండలికాన్ని బట్టీపట్టాలి
ఏ సమాధానం అప్పజెప్పాలి
నాకు సందేహాల్లేవు ! " [ప్రసేన్ సర్వసం–పుట:207]

దళితుల తమది కానీ భాషను నేర్చుకునే సాంస్కృతిక విద్య వాతావరణాన్ని, భావజాలంతో చిత్రించారు కవి. ఆధిపత్య కులాల కింద, కింది కులాల వారు సంస్కృత

భాషకు లొంగిపోవడం వల్ల మూలాలు మర్చిపోవడం జరుగుతుంది. ఒక భాష మరొక భాష పై ప్రభావం ఉంటుంది. అటువంటి క్రమంలో బ్రాహ్మణ భాష, దళిత భాషా సంస్కృతిపై విధ్వంసం జరిగినప్పుడు సంస్కృతి నశిస్తుంది. ఈ రకమైన భావజాలాన్ని దళిత భాషపై జరుగుతున్న దాడిని గురించి చెబుతున్నారు కవి.

## 3.3.10. దళితుల అస్తిత్వ గొంతుక:

'మాలవాడలో గణితం' కవితలో దళితుల అస్తిత్వ గొంతును వినిపిస్తున్నాడు కవి.

"ఎవర్ని వాళ్ళు చెరిపేసుకోవాలి
అందర్ని అందరు కొట్టేసుకోవాలి
కొందర్ని కొందరు ఊడ్చేసుకోవాలి
అందరిని కొందరు తుడి చేయాలి
ఉమ్మితో తుడిచిన అక్షరం అరచేతిలో ఇమిడిపోతుంది
కోరలు కోరలు కోరలు... మనుషులు
లేబర్రూంలోంచి బైటకి పారిపోయే ప్రసవవేదన "

[ప్రసేన్ సర్వస్వం–పుట:214]

సామాజిక అసమానతలు, సమాజ రుగ్మతలు దళితుల పట్ల వ్యతిరేకత, హింస జరుగుతున్న పరిణామాన్ని ఈ కవిత్వంలో చెప్పారు. అలాగే దళితులలో బానిసత్వ సమాజపు గోడలను బద్దలు కొట్టాలంటే ఇంకావందేళ్లు పడుతుందని దళిత వాడల్లో జరుగుతున్నటువంటి క్రూరత్వాన్ని, హింసను చెప్పడం జరిగింది. అందుకే కవి 'లోపల పాములు పుట్టలు పెట్టే చూపులు, నిద్రలో చాటుమాటుగా చేతుల్ని ఆయుధాలుగా పొడిగించే కొరలులాగా' చూస్తున్న దళితుల పట్ల వ్యతిరేక, సమాజంలో వారి జీవన విధానంలో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మాలవాడలో ఉన్నటువంటి దళితుల పట్ల గుణింతాలు వినిపిస్తున్నాడు కవి.

## 3.4. ప్రసేన్ కవిత్వం – సామాజిక స్పృహ:

ప్రసేన్ కవిత్వంలో దళిత దృక్పథంతో పాటుగా సామాజిక నేపథ్యంలో రాసిన కవిత్వాలు కూడా సామాజిక కోణంలో అధ్యయనం చేయడం జరిగింది.

## 3.4.1. మత దృక్పథం:

భిన్నత్వంలో ఏకత్వంగా వున్నా భారత దేశం అన్నీ కులాలకు, మతాలకు, జాతులకు నిలయం. అటువంటి ఈ దేశంలో మతం ముసుగులో జరుగుతున్న అరాచకాలను, అమానవీయ సంఘటనలను, మనషుల మధ్య అవి సృష్టించే అలజడులను, మతతత్వ విధానాలను 'క్రీ.పూ.1992 డిసెంబర్ 6' అనే కవితలో బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం పరిణామాలను తెలియజేశారు కవి.

"మనిషి పుడతాడని మనిషి ఎదుగుతాడని మనిషి దేవుడవుతాడని అందరూ అబద్ధాన్ని నటిస్తున్నారు. అప్పుడెప్పుడో అమ్మనడిగాను నాదేమతం అని. దేహంలోని ప్రతి నెత్తుటి బొట్టునూ ప్రశ్నించాను. అణువణువునూ నిలదీశాను. అమ్మ ఏదో చెప్పింది. అర్థం కాలేదు నాకు. నన్ను నేను తవ్వుకున్నాను. కవలలను కలిపి కుట్టిన పచ్చిపేగును కోస్తున్నారెవరో. పురిటి వాసన రుచి తెలియక సెంటు పులుముకుంటున్నారెవరో రంపంతో ఇంకొక దెబ్బా హైస్సా... వెయ్యరపోటూ హైస్సా.... పగిలిన అద్దాలలో ప్రతిబింబాలను పలుకరిస్తూ దయ్యాల భాషలోకి మంత్రాల ననువదిస్తూ మాటలకు గుణింతాలు చెరిపేసి మరియొక దెబ్బా హైస్సా.... మరియొక పోటూ హైస్సా..." [ప్రసేన్ సర్వసం పుట:219]

1992 డిసెంబర్ 6 భారతీయ సామాజిక చరిత్రలో మర్చిపోలేని సంఘటన జరిగింది. భిన్న మతాల, భిన్న సంస్కృతుల శాంతియుత జీవన విధానంలో మతవిద్వేషం విధ్వంసంగా సాగిన రోజు. దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన రోజు. హిందూ ముస్లింల మధ్య ఐక్యత అంతరించి యుద్ధ వాతావరణం సృష్టించడం జరిగింది. బాబ్రీ మసీదు కూల్చడం అంటే కేవలం కట్టడం కాదు, మానవజాతి ఔనత్యాన్ని ప్రలోభంలో పడేయడం జరిగింది. భారతీయ ముస్లింల అస్తిత్వం తీవ్ర సంక్షోభాన్ని చీకటిలో నెట్టి వేయడం జరిగింది. మనిషి మతమైపోతున్నాడని, మనిషి మత విద్వేషమై ప్రజ్వరిల్లడానిని కవి ఖండించారు.

" మనిషి చిరిగిపోయాడా మాంసం తునకలతో దేహాన్ని అల్లడం సాధ్యంకాదు. మనిషి సిగ్గుపడుతున్నాడా దేశాన్ని నగ్నంగా చేసి చూద్దాం. మనుషులను ఒకటొకటిగా వలిచేద్దామా లోపల చెదలు పుట్టలు తప్ప విగ్రహాలుండవు" [ప్రసేన్ సర్వసం–పుట:219]

బాబ్రీ మసీదు కూల్చివేత ఘటన భారతీయ గౌరవాన్ని మంటలో పడేసినట్టుంది. అప్పటివరకు సోదరుల్లా ఉన్న హిందూ ముస్లింల మధ్య మంటలు చెలరేగాయి. మతం మంటల్లో భారతీయ సమాజం మండిపోయేలా చేసింది. అపారమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం

జరిగింది. మనుషుల మధ్య వ్యతిరేకత ఏర్పడ్డాయి. ఈ రకమైనటువంటి మతోన్మాద సంఘటన వల్ల హిందూ ముస్లిం మధ్య ఐక్యతను కోల్పోయి హింసకు కారణమైంది.

"చెవులు మూసుకోండి ఇక్కడ దిక్కులు పిక్కటిల్లే నిశ్శబ్దం పరుచుకుంది. ఒక ట్రెండ్మూడ్నాలుగైదారేడెనిమిత్తంబై వెయ్యిట్రెండు క్షమించండి నాకింతకు మించి లెక్కరాదు. ఈ శవాలు మతాలవి కావు మనుషులవి. ఆ పక్కనే చేతుల్లో చేతులేసుకుని కూలిపోయిన ఇద్దరు దేవుళ్ళ ఇంటి పేర్లేమిటో.... పది యుగాల నడకలో దారి పోగొట్టుకున్న చివరి శవాన్ని నేనేనా... నన్ను పెకిలించారు.. నేను శిథాలయమయ్యాను"

[ప్రసేన్ సర్వసం పుట:220]

మతం పేరుతో మనుషులు ఆదిమ సమాజంలోకి వెళ్లిపోతున్నారనే వేదనను వ్యంగ్యాత్మకంగా వెల్లడించారు. కళ్ళ ముందు మానవ జీవన విధానాలు కూలిపోతున్న పరిస్థితి, అలాగే మానవ విలువలు శిథిలమైన పరిస్థితిని కవి సామాజిక వాస్తవిక చిత్రణ చేస్తూ ఆవేదనతో దు:ఖాన్ని, ధిక్కారాన్ని నిరసన గళాన్ని వినిపించారు కవి.

'సాతాను సంస్మరణలో ఏశోబు ఎలజీ' కవితలో మతం గురించి చెప్పబడిన కవిత.

"దేశానికి ఇంత పసుపూ కుంకుమా
పచ్చికోడిగుడ్డూ పెరుగన్నం ముద్దా ఎక్కించేసాను
ఆ అంధత్వంలోంచి మొలిచిన నమ్మకాలనూ
పిలకలు పెట్టే మంత్రాలనూ పందేరం పెట్టాను
రాకాసుల్లాగా వికటాట్టహసిస్తున్నాయి.
క్రూరదృక్కులను గుచ్చుతున్నాయి.
మాంత్రికుని నాలుక చివరి నత్తిలాగా
తత్తరలాడుతున్నాయి" [ఎవరికి వర్తిస్తే వారికి-పుట:99]

సమాజం సాంకేతిక యుగంలో ఉన్నప్పటికీ జనాలలో మత దృక్పథం ఇంకా విడనాడ లేకపోయిందని చెప్పవచ్చు. మతం సమాజంలో హింసను రెచ్చగొట్టేలా మారిందనే చెప్పాలి. ఇంకా మూఢనమ్మకాలతో మనిషి ఉన్నాడంటే అజ్ఞానంలో జీవిస్తున్నట్టే. మతం పేరిట హింస చెలరేగుతూనే ఉన్నాయి. దేశంలో మత ప్రభావం ఎక్కువగా ఉందని, నమ్మకాలలో మనిషి జీవితం మూఢత్వంలో అంతరించిపోతుందని, నిత్యం సమాజంలో అడుగడుగున మనిషి మతంతోనే జీవిస్తున్నాడని కవి చెప్తున్నారు.

"దొరికిందంతా మతం హోమంలో పరిచి
యాగఫలంతో జనాభాను ప్రక్షాళన చేసి
స్వేచ్ఛ కాళ్ళముందుంచాను.
' ఏమిటివన్నీ నాకు కిరీటాలా,
వీటితో నాకేమి ప్రయోజనం అడిగింది దేశం
సమాధానం నాకూ దొరకలేదు తెలియలేదు
జనం లేరు, ధర్మం లేదు, దేశమూ లేదు " [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:99]

మతం, కులం, జాతి అంటూ సమాజంలో మనుషుల పట్ల వ్యత్యాసాలను సృష్టిస్తున్నారు. దేశంలో మనిషి, మనిషిగా జీవించకుండా విబేధాలతో ఉంటూ మనిషికి మనిషి వ్యతిరేకంగా ఉంటున్నాడు. మతం అనేది సంస్కృతికి సంబంధించిందే తప్ప వ్యతిరేకత కాదు కదా. అటువంటప్పుడు ఎందుకు మనిషిని మతమౌఢ్యంలో హింసకు కారణమవుతున్నాడని మనిషిని మతం మార్చేస్తున్న పరిస్థితులను చెబుతున్నాడు కవి.

'స్మశాన సరాగం' అనే కవితలో మతం గురించి చెప్పారు.

"మతం నీ మెడచుట్టూ కైదండై
నీ కళ్లలోకి గారంగా చూపులు పోస్తూ
పెదాలను కాదౌనౌనౌనులతో జుర్రేస్తూ
గన్నాయి నొక్కులు నొక్కిందా
అవి తుపాకుల బుల్బు గీతాలు
పెనుగాలులతో దీపశిఖల నృత్యాలు
జాలి వగల తాకిడికి వెలుగంతా ఆవిరి
మతం ఇక అంతా మన రాజ్యమేననీ
వాడింక హలాలుడేననీ " [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:44]

సమాజంలో మత ప్రభావం ఏరకంగా ఉందో ఈ కవితలో కనిపిస్తుంది. మత సంఘర్షణ వల్ల యుద్ధాలు చేయక తప్పడం లేదు. సమాజంలో కూడా అదే స్థాయిలో మార్పు వచ్చింది. మనుషుల్లో పాతుకుపోయిన బలమైనది మతం. ఈ మతోన్మాదం వల్ల ఎంతోమంది ప్రాణ నష్టాన్ని చేకూర్చే విధంగా వుంటాయి. సర్వసమానత్వాన్ని ఇమడకుండా మతం అనే

రంగును పుసుకుంటూ భిన్న దృక్పథాలతో మనుషులపై అమానుష విచక్షణ రహిత దాడులు జరిగే అవకాశాలు వున్నాయని అంటున్నాడు కవి.

## 3.4.2. హేతువాద దృక్పథం:

హేతువాదం సమగ్రమైన జీవన తత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని చెబుతుంది. స్వేచ్ఛగా ఆలోచించడం చేయాలి. అంటే మత గ్రంథాలను, ప్రవక్తలను, ప్రసిద్ధ గ్రంథాలను, ప్రఖ్యాత మేధవులను ప్రమాణంగా తీసుకోని వారి ఆలోచన మీద ఆధారపడకుండా ఆధునిక విజ్ఞాన శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించగలగాలి. ఒక విధంగా శాస్త్ర విజ్ఞానం హేతుబద్ధమైనదే. ఈ కవితలో ప్రసేన్ సమాజంలో మతం ముసుగులో జరుగుతున్న అవివేకమైన విధానాన్ని 'చంపుడు పందెం' కవితలో హేతువాద దృక్పథంతో వ్యంగ్యాత్మకంగా రాయడం జరిగింది.

"దేవుళ్ళందరూ ఆటలాడుతున్నారు
ఆడ మగ దేవ దేవీ మత ప్రాంత విభేదాల్లేవ్
అందరు దేవుళ్ళూ పోటీకి అర్హులే
కొందరు పుంజూదంలో
నిషిద్ధాక్షరిని రిమిక్స్ చేసారు
చంపుడు పందెం చిక్కలేదు
ఇంకొందరు ఆట మధ్యలో
కొత్త రూల్ రుద్దేస్తున్నారు
కొందరు అంపైర్లతో ఆడిస్తుంటే
మరికొందరు జట్లనే స్వాప్ చేస్తున్నారు" [ప్రసేన్ సర్వస్వం–పుట:95]

దేవుళ్లకు, మనుషుల మధ్య జరుగుతున్న వైరుధ్యాన్ని వివరించారు. అయితే దేవుళ్ళు పేరుతో జరుగుతున్న కుల, మత, జాతి, ప్రాంతీయ భేదాలను విమర్శిస్తున్నారు కవి. దేవుళ్ళపై జరుగుతున్న హింసకాండను కవితలో చెప్పడం జరిగింది.

"ఏ దేవుడు మనిషిని ఓడించలేదు
ఏ మనిషి దేవుడిని ఆడించలేదు" [ప్రసేన్ సర్వసం–పుట:98]

సంప్రదాయాలను గోడకు వేలాడదీసిన తీరు, సమాజంలో మనుషుల మధ్య ఆలోచన ధోరణి తీరు మారాలి అంటూ, దేవుళ్ళు పేరుతో మతానికి అంటగట్టేసి హింసను సృష్టిస్తున్న

సమాజంలో మానవత్వం పరిమళించాలి. మనిషికి, మనిషికి మధ్య ఔన్నత్యం కలిగినప్పుడే సమాజం మార్పు చెందుతుందని, సమాజంలో మత సంఘర్షణలు జరుతున్న నేపథ్యాన్ని చెప్తున్నారు కవి.

'మాజీ మనషులు' కవితలో మనిషి జీవితాన్ని ఆవిష్కరిస్తున్నాడు కవి. సమాజంలో మతోన్మాదం ఎలా ఉందో ఈ కవితలో వివరించారు.

"మనిషికైతే ఆరే అడుగులు, దేవుడికేమో ఎకరాలెకరాలే. నీకూ నాకూ జోపడ్ మట్టి. రామునికైతే కాశ్మీరు నుంచి కన్యాకుమారి, వ్యూహాల ఊహలలో సమాధుల మధ్య కూడా లెక్కలే. నాదేశం ఇపుడు రామకోటి రాస్తోంది. నేనింకా ఎలిజీలే రాస్తున్నందుకు నన్ను క్షమించండి. ప్రాయశ్చిత్తంగా పేరు మార్చుకోవాలి. ఎవరో ఒకరు ఓ కత్తి పోటివ్వకపోరు. దేశంలో మనుషులు ఒకరి కళ్ళలో ఒకరు చరిత్రను దేవులాడుకుంటున్నారు. త్రేతాయుగంలో మరిచిపోయిన ఓనమాలను ధరవిలో దిద్దుకుంటున్నారు."

[ప్రసేన్ సర్వసం–పుట: 216]

సమాజంలో మనుషుల కన్నా విగ్రహారాధనపై ఎక్కువగా ఆసక్తి చూపటం జరుగుతుంది. రాయిలాగా మారిన మనిషి జీవితంలో తలరాతలు మారడం లేదనే చెప్పాలి. నిత్యం అర్థాకాలి చావులతో కొట్టుమిట్టాడుతూ జీవనం చేస్తున్న పరిస్థితి. మనుషులకు లేని స్థావరాలు ఈనాడు దేవుళ్ళకు ఎకరాల ఎకరాల భూములు ఉంటున్నాయి. గుడి గోపురాల్లో నివసిస్తున్న దేవుళ్ళకు ఇస్తున్నా ప్రాధాన్యత, మనుషులకు లేకుండా పోతుంది. ఈ రకమైన మతోన్మాద శక్తుల మధ్య మనిషి జీవనం అస్తవ్యస్తంగానే కొనసాగుతుంది. దీనిపై రాజకీయ ప్రభావం కూడా ఉందనే చెప్పాలి. *'రహస్యంగాలే చావు బతుకుల మధ్య రాజముద్రికలైనందుకు.... అందరూ రండి....రాముడికి సున్తీచేద్దాం'* అంటూ ఒక అసంఘటిత భావాన్ని ప్రకటిస్తున్నాడు కవి.

మతం పేరిట జరుగుతున్నటువంటి దుర్మార్గ చర్యలు దేవుడున్నాడో లేడో వాటి కోసం ఎన్నో ఆడంబరాలు చేస్తున్నారు. కానీ మనిషి జీవన పరిస్థితిని మాత్రం పట్టించుకోని దుస్థితి ఈ సమాజంలో వుందని, సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలని ఒక చైతన్యవంతమైన ఉదయం రావాలని, మనిషిలో మానవత్వం పరిమళించాలని ఆశిస్తున్నాడు కవి.

సమాజంలో మనషుల్లో మూఢత్వం అనేది ఇంకా రుపుమాపలేదు. శాస్త్ర సాంకేతిక రంగంలో జీవిస్తున్న ఇంకా మూఢనమ్మకాలు అనేవి సహజంగానే వున్నాయి. దీనికి కారణం మనషుల్లో పెరుగుతున్నా అజ్ఞానం.

కవి ప్రసేన్ తన కవిత్వంలో 'దేవుడు నేనూ ఓ గుసగుస' కవితలో మూఢత్వాన్ని తెలియజేశారు.

"ఎక్కడికీ వెళ్లేది లేదు
గమ్యమూ లేనిదే
నిజమైన దారి
చేర్చాల్సిన చోటులేనిదే
అసలు సిసలు రహదారి.
ఎక్కడికీ వెళ్లేది లేదు.
దేవుడైతే దయ్యమూ మనమే
దయ్యమైతే దైవధ్యూషణా మనమే
ఎక్కడికీ వెళ్లేది లేదు.
వేరెక్కడికీ వెళ్లేది లేనే లేదు
ఉన్నచోటే అన్నీ ఉన్నాయ్.. ఉంటాయ్ "

[ఎవరికి వర్తిస్తే వారికి–పుట:37]

సమాజంలో ఒకపక్క విశ్వాంతరాలను చేదిస్తున్న తరుణంలో మరొక వైపు మూఢనమ్మకాలతో ప్రాణాలు హరించడం అనేవి నేటికి జరుగుతూనే ఉన్నాయి. కంప్యూటర్లు ఇంటర్నెట్, రాకెట్లు, శాటిలైట్ లు వంటివి అభివృద్ధి చెంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరుగులు తీస్తున్న కాలంలో కూడా కొంతమంది మూఢనమ్మకాల ఊబిలో పడుతున్న దుస్థితి సమాజంలో మనకు కనిపిస్తూనే ఉంది. కానీ వాస్తవిక సామాజిక వైఫల్యంగానే చెప్పాలి. ఈనాడు వున్నా సామాజిక రుగ్మతల వల్ల సమాజం అనుకున్నంత స్థాయిలో అభివృద్ధిలో లేదని చెప్పాలి. మనిషి చేసే పనుల వెనకాల దైవాన్ని పేరు పెట్టడం అనేది ఒక సామాజిక రుగ్మత మూఢత్వంగానే చెప్పడం జరిగింది.

ఏదైనా సాధించినప్పుడు గాని లేక వైఫల్యాన్ని కారణమైనప్పుడు దేవుడినే కారణం చేస్తూ మాట్లాడుతుంటారు. వ్యక్తి చేసిన కష్టం కనబడకుండా దైవ ఖాతాలో పడుతుంది. దానికి

కారణం మూఢనమ్మకం. అందుకే కవి 'ఎక్కడికి వెళ్ళేది లేదు ఉన్నచోటనే అన్ని ఉంటాయి' అంటూ మానసిక స్థితిని మార్చుకోగలిగితే ఎటువంటి సమస్యలు ఉండవు. వ్యక్తిగత వైఫల్యాలకు దైవత్వ మూలాలను చెప్పేవారి కోసం ఈ కవిత రాయడం జరిగింది.

## 3.4.3. రాజకీయ దృక్పథం:

ప్రపంచ రాజకీయాలు వివిధ దేశాలలోని మానవ సంబంధాలను ప్రభావితం చేస్తాయి. రాజకీయాలు దౌత్యం చట్టాన్ని రూపొందించడం, ప్రజా వ్యవహారల నిర్వహణకు వివిధ దేశాలతో దౌత్య సంబంధాలను కలిగి వున్నాయి. అలాగే దేశాల మధ్య వైరుధ్యాలు అన్ని అంతర్జాతీయ రాజకీయాలల్లో భాగమే. అయితే దౌత్యం, ఒప్పందాలు, వాణిజ్య ఒప్పందాల వంటివి ఒక దేశానికి మరో దేశంతో స్నేహ భావాన్ని కలిగి ఉండడానికి సంబంధాలను కలిగి ఉంటాయని చెప్పవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలూ వాటి స్వభావాన్ని, అభివృద్ధి చెందుతున్న దేశాల విధానాలను కవి ఈ 'మూడో ప్రపంచ యుద్ధం' కవితలో తృతీయ ప్రపంచ దేశాలను దోచుకోవడానికి పాల్గొన్నటువంటి సందర్భాన్నీ వివరించారు.

" దేశాల దేముంది
ప్రపంచ పటాల్లో పడుంటాయి అచేతనంగానే
మనుషులంతా సరిహద్దు రేఖలుగా పరుచుకుంటున్నారు కదా!
నాటకాలన్నీ తెరవెనుకే సాగుతాయి
పాత్రధారులూ అసలు రూపాన్ని గ్రీన్ రూముల్లో భద్రంగా దాచుకునే వస్తారు.
అంతా 'బ్లాక్ ట్రాజెడీ'
నోమేన్స్ లాండ్లో వేషాలు మార్చిన ఒప్పందాల రద్దీ
రణరంగంలోకి మనల్నెవరు నెట్టారో మనకు తెలీదు
మన చేతిలో ఆయుధం ఎలా మొలిచిందో కూడా తెలీదు "

[ప్రసేన్ సర్వసం–పుట:217]

సామ్రాజ్యవాద దేశాలు, తృతీయ ప్రపంచ దేశాలను దోచుకోవడానికి యుద్ధోన్మాదానికి పాల్పడ్డాయి. అమెరికా తన ఆధిపత్యం కొనసాగించేందుకు గల్ఫ్ దేశాలను నిర్వీర్యం చేసింది. ఇరాన్, ఇరాక్ వంటి దేశాలపై యుద్ధాన్ని ప్రకటించింది. మరోవైపు చైనా, రష్యాలు కూడా చాలా సార్లు యుద్దాన్ని ప్రకటించాయి. ఈ యుద్ధోన్మాదం వెనకాల రకరకాల ఆధిపత్యాలున్నాయి. అందుకే కవి నాటకాలన్నీ తెరవెనకనే సాగుతాయంటూ నిరసించి

గళమెత్తుతున్నాడు కవి. రాజకీయ ఆధిపత్య సంబంధాల్లో జరుగుతున్నటువంటి రహస్య సంబంధాల గురించి వివరిస్తున్నాడు. దేశాల మధ్య అంతరుధ్యాన్ని ప్రకటిస్తున్నారు కవి.

" జెండాలను బుడ్డ గోచిలుగా దోపుకుని
దేశాలే మానవ సరిహద్దులు దాటి దొంగ పర్యటనలు చేస్తుంటాయి.
ముఖాల్లో మర్మాంగాలుంటాయని పాత యాత్రికులకు తెలీదు
అద్దాలంటే వాళ్లకు భయం
రణరంగ స్థలం మీద
నా విడి భాగాలను ఒక్కటొక్కటిగా పోగు చేస్తున్నాను"

[ప్రసేన్ సర్వసం–పుట:218]

రాజకీయ పరిణామాల్లో జరిగే ఆధిపత్య భావజాలాన్ని కవి ప్రశ్నిస్తున్నాడు. అధికార బలంతో ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారు. దేశదేశాల మధ్య అంతర్గత రాజకీయాలను చేస్తూ ఆధిపత్య అడుగుజాడల్లో ప్రజలకు చోటు ఇవ్వకుండా ఉంటున్నారు. ఈ రకమైన ధోరణి అంతర్జాతీయ రాజకీయ పరిణామానికి కవి నిరసిస్తున్నాడు. రాజకీయ నాయకులు పెట్టే ప్రతి సంతకాలలో దేశదేశాల భవిష్యత్తులను తిరగరాస్తూ, సరిహద్దుల సమరంలో శంఖాన్ని పూరిస్తున్నారని అందుకే కవి బహుజన దృక్పథంతో 'శవాలను కలిపి కుట్టే చర్మకారుడి కోసం వెతికీ వెతికీ నేను వాడ వాడనూ పెనవేసే శిధిలాన్నయాను' అంటూ గళం ఎత్తుతున్నాడు కవి.

'అనగనగా అననివ్వొద్దు' అనే కవిత రాజకీయ సంబంధించినది.

"కులాంతర మతాంతర
మనసాంతరాలు చూసాం
రాజకీయాంతరాలకేం కొదవలేదిక్కడ
విశ్వాసాలను ద్రోహంతో
పీటముడి కట్టి కదిలే పీడదుగులు
జనం కాదంటారన్న మౌఢ్యం తప్ప
అటోఇటో ఎటో కదలవు కదా
ఎవడో వేటు పదును పెట్టాలి
ఎవడో బతుకు ధారపొయ్యాలి

మనం అడ్డంగా కోసుకుతింటాం"    [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:53]

సమాజంలో కుల, మత, జాతి అంటూ అనేక భేదసాదృశ్యాలు నిత్యం జరుగుతూనే వున్నాయి. వాటి పరిణామంతో రాజకీయ నాయకుల పాలన సామాన్యుడిపై భారం పడుతుంది. నాయకుడిగా ఎవరో ఒకరు రాక తప్పదు. అటువంటప్పుడు రాజ్య వ్యవస్థలో ప్రజల స్థితిగతులు మారవు. రాజకీయ నాయకులు మాత్రం స్వలాభంతో ఎదుగుతారు. విశ్వసనీయంగా మాట్లాడి, అన్యాయంగా దోచుకుంటూ, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి రాజ్యధికారులుగా చలామణి అవుతున్నారు. ప్రజలు పాలకుల చేతిలో మోసపోతూ పేదరికంలోనే మగ్గి హక్కులను పొందకుండా చేస్తున్నటువంటి దుస్థితి రాజ్య వ్యవస్థలో కనిపిస్తుంది.

'ఓ ఆధ్యాత్మిక రాజకీయ ప్రవచనం' రాజకీయ భవిష్యత్తును తెలిపే కవిత.

"రాజకీయ రాతల్లో పూలూ తేనెలు
రికామీ రశ్మూలూ పుప్పొడులూ
అలతి అలతి వెన్నెలలూ నిషిద్ధం
పాలకుడికి మేకులు దింపాలి
కరడాల కాపీలాంటి కటిక రాజ్యాంగం రాయాలి
ఎక్కాల పుస్తకంలాంటి నీతి శతకం గీయాలి
కొంచెం అడవీ ఒకటీ అరా తుపాకీ చిలకరించాలి
కులం గురించి కుమిలిపోవాలి "    [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:58]

ఈ కవితలో కవి రాజకీయ నాయకుల పాలన పట్ల వ్యతిరేకతను చూపుతూన్నాడు. రాజకీయ వ్యవస్థలో నాయకుడు ఎలా ఉండాలో చెప్పారు. పాలించే పాలకుడికి ప్రశ్నించాలి. కటిక రాజ్యాంగం రాయాలి. నీతి శతకం గీయాలి. కులం గురించి కుమిలిపోవాలి. తుపాకీ చిలకరించాలంటూ విప్లవాత్మకమైన భావజాలాన్ని చెబుతూ రాజకీయ వ్యవస్థలో లోపాలను ఎండగడుతున్నారు. సమాజంలో వ్యవస్థీకృతమైన పాలన రావాలంటే పాలకులు మారాలి. వారి చేతులోనే రాజ్యవ్యవస్థ అంతా కేంద్రీకృతమై ఉంటుంది. కాబట్టి సమాజంలో మార్పు రావాలంటే పాలకులలో మార్పు ఎప్పుడైతే వస్తుందో రాజ్య వ్యవస్థ మారుతుంది.

" ఆయుధమైనపుడు
రాజు వస్తాడు పోతాడు.

బంటూ వస్తాడు పోతాడు

మతం వస్తది... కానీ పోదు

రాజ్యం వచ్చినా రాకున్నా

పోనే... పోదు

పూర్ణాహుతిలో

విశ్వాసం దగ్ధమవుతున్నపుడు

స్వాహా అనడమే

ప్రజాస్వామిక వాంగ్మూలానికి

ప్రేమలేఖ

మమ అనడమే

ప్రమాణ స్వీకారానికి

వీలునామా ” [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:60]

ఎన్నికలలో భాగంగా చెప్పిన మాటలు, వాగ్దానాలు మళ్ళీ వెనక్కి తీసుకోవడం రాజకీయ నాయకులు దగ్గర ఉంటుంది. రాజకీయంగా ఎన్నికలలో గెలవడానికి అనేక వాగ్దానాలను ప్రచారంలో మాట్లాడతారు. ప్రజల పట్ల ఎటువంటి సానుభూతిని కలిగి వుండరు. అయితే వ్యవస్థలో ‘రాజు వస్తాడు పోతాడు. బంటు వస్తాడు పోతాడు. కానీ మతం వస్తది కానీ పోదు. అలాగే రాజ్యం అనేది ఎప్పటికీ వచ్చిన రాకుండా పోనే పోదు’ అంటూ రాజకీయ వ్యవస్థ లోపాలను, పాలకుల పట్ల అసంతృప్తిని కవి తెలియజేస్తున్నారు.

‘క్రితం తర్వాత’ కవితలో రాజకీయ అస్తిత్వాన్ని తెలియజేస్తుంది కవిత.

“ఒకానొక నిష్ఫలిత యాగం లోంచి

అనియంత్రిత మహాయుగం లోంచి మొలుచుకొచ్చిన మురికి గోడలు

ఎగుళ్ళతో దేహాన్ని కడుక్కుంటాయి

జన్మభూమిని వెతుక్కుంటూ వెళ్లిపోయే

జలపాతం చప్పుడుతో

ఆఖరి కాంతికిరణాన్ని శ్వాసిస్తూ

అప్పుడిక ఆ క్షణం అప్పుడే పుట్టినట్టు కనపడవచ్చు”

[ప్రసేన్ సర్వస్వం–పుట:174]

సమాజం సాంకేతికయుగంలో దినదినాభివృద్ధి చెందినప్పటికీ వ్యవస్థలో, మనుషులలో మార్పులు సంభవించడం లేదు. దీనికి కారణం రాజ్యాంగ వ్యవస్థ లోపాలు. వ్యవస్థీకృతమైన రాజ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించబడిన ప్రజల హక్కులను పొందనీకుండా చేస్తున్నటువంటి రాజకీయ నాయకుల మోసాలు. ప్రజల జీవన విధానంలో కనీస సౌకర్యాలు అయిన కూడు, గూడు, నీడ లేకుండా జీవిస్తున్నటువంటి దుస్థితి సమాజంలో చూడవచ్చు. అవినీతి, గుండాయిజం ఇవన్నీ కూడా సమాజాన్ని సంక్షోభంలో నెట్టివేస్తాయి. సామాజిక వాస్తవిక కోణంలో ఈ కవితలో చెప్పడం జరిగింది.

"ఈ మధ్యనే భవిష్యత్తులో వందల హత్యలు జరిగాయి
రేపు గతంలో వందల హత్యలు జరుగుతాయి
సకల అరాచకాలకీ గుర్తుగా
సకల ప్రారంభాలకీ గుర్తుగా
మళ్లీ కొత్త వలయాన్ని చుట్టుకునే కాలం
జీవన శిథిలాల మధ్య గబ్బిలంలా వెళ్లాడుతుందా ?
లైట్ హవుస్ స్వయంగా సముద్రంలోకి నడిచి వెళుతుందా?"

[ప్రసేన్ సర్వస్వం –పుట:174]

సమాజంలో అనేక కుట్రపూరితమైన హత్యలు, మోసాలు నిత్యం జరుగుతునే వున్నాయి. మనిషి జీవితం కాలగమనంపైన ఆధారపడుతుంది. అటువంటి జీవితంలో ఎన్నో మరణ మృదంగాలను సృష్టిస్తున్నారు. భవిష్యత్ కాలంలో జరిగే వందల హత్యల గురించి చెప్తున్నాడు కవి. భవిష్యత్ చరిత్రను కాలరాస్తున్నా పరిస్థితిని హింసను, చెబుతూ, మనిషిలో మార్పు లేనంతవరకు రానున్న సమాజంలో ఎన్నో అరాచకాలు సంభవించే పరిస్థితి వుందని కవి భవిష్యత్ సందేశాన్ని ఇస్తున్నాడు.

"రెండు ధృవాల మధ్య కూల్చిన గోడలో
ఆఖరి నియంత పెదవి మీద వణికిన నిరంకుశ శాసనాలో
రంగు కమ్మిన ఆహంకార శ్వేత దీపాలో
ఎక్కడైనా ఎప్పుడైనా
ఆకాశాన్నీ, భూమినీ, గాలినీ, సముద్రాన్నీ, కన్నీళ్ళనూ
ఎవరు దిగ్బంధనం చేస్తారు

ఖండఖండాలుగా చీలిపోతున్నప్పుడల్లా
ఇపుడొక మహార్ణావం చెలరేగుతుంది
బిందువు బిందువుగా కరిగిపోతున్నప్పుడల్లా
ఇపుడొక ఆకాశ స్వప్నం విరబూస్తుంది "          [ప్రసేన్ సర్వసం–పుట:176]

ఈ కవితలో సమాజంలో అసమానతలు పెరగడం, మనిషికి మనిషికి మధ్య గోడలాగా ఏర్పడడం జరిగింది. ఒకవైపు రాజ్య వ్యవస్థలో సంభవిస్తున్నటువంటి మార్పులు. అధికారం, డబ్బు, అవినీతి ప్రాతిపదిక మీద జీవన ప్రమాణాలు ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అన్ని కూడా ఖండ ఖండాలుగా, ఆకాశం, నీరు, గాలి చీలిపోతున్నటువంటి పరిస్థితి, మనుషుల్లో పెరిగిపోతున్న అధికార అంధత్వాన్ని, అహంకారాలను కవి సమాజంలో జరుగుతున్న పరిణామాలను సామాజిక వాస్తవిక దృక్కోణంలోంచి చెబుతున్నారు.

" అధికారం ఇస్తే ఒక్కొక్కరు
ఒక్కొక్క రుమేనియా, నెత్తురుమేనియా
కారణాలు ఏవైనా కారణాలు ఏవైనా కారణాలు ఏవైనా
సిద్ధాంతాలు ఏవైనా సంస్థాగతాలు ఏవైనా
కొత్త పూలమొక్కని సృష్టించడమే సృజనాత్మకత
నాడీ మండలంలో కొత్త ప్రకంపనాలను కదిలించడమే విప్లవీకరణ"

[ప్రసేన్ సర్వస్వం–పుట:177]

రాజ్యాంగ వ్యవస్థలో ప్రతి పదవులకు అత్యున్నతాధికారాలు లభిస్తాయి. అధికారాన్ని అన్యాయమైన చోట చూపించకుండా, న్యాయమైన వాటి మీద చూపిస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. నెత్తుటి సంద్రాన్ని సెలయేరుగా పారిస్తారు. ప్రత్యేక సౌర్వభౌమాధికారం ఇవ్వడంలో సిద్ధాంతాలను, సమస్త గతంలోనూ జరుగుతున్న లోపాలు సవరించలేని స్థితిలో ఉన్నటువంటి వ్యవస్థ సామాన్యుడుపై పడుతున్న భారాన్ని, అధికారమనే యంత్రాంగ చట్టంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని కవి వివరిస్తున్నారు.

"రెండు జీవితాలు ఒకటిగా శ్వాసించడమే సమిష్టితత్వమా ?
ఒకే అద్దంలో రెండు ప్రతిబింబాలా ?
ఇక్కడ స్వార్థానికి తావు లేదు

అద్వైతం మతమే కాదు

గహనాటవిలో దారిమరిచిన జంతువులం కాము మనం

ఇది మనిషి నుంచి మనిషిలోకి ప్రవాసం

నాగరికత మన విజయ దరహాసం ” [ప్రసేన్ సర్వసం–పుట:178]

మనిషిని మనిషిగా జీవించాలే తప్పా అటవిక జంతువులాగా ప్రవర్తించవద్దని నాగరిక జీవనంలో జీవిస్తున్న మనిషి ఆలోచనలు కూడా కొత్త దృక్పథంతో మానవీయ కోణంలో ఆలోచించాలి. దుస్వార్థానికి బలైపోతూ, వినాశనానికి దారులు తొక్కుకుంటూ విస్ఫోటానికి దారి తీయకుండా శాంతియుతమైన ప్రపంచంలో జీవించాలని శాంతియుత సందేశాన్ని కవి ఈ కవితలో చెప్పారు.

“ శాసించడమే దైవత్వం అనుకుంటే

సైతాన్ కూడా విగ్రహ ప్రతిష్టాపనకు అర్హుడే

ముక్కుతూ మూల్గుతూ వూపిరి పీల్చడమే స్వేచ్ఛ అనుకుంటే

మరణానంతర సీమలో విహరించే వూహలూ కవితలే

ఒకపొలికేక సంగమం కోసం

నినాదాలకు అక్షరాభ్యాసం చేసి” [ప్రసేన్ సర్వస్వం–పుట:179]

సమాజాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని శాసించడమే లక్ష్యంగా అనుకోవడం స్వార్థం అనుకుంటున్నాడు కవి. రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను స్వేచ్ఛ ప్రపంచంలో మనిషి ఆనందంగా జీవించగలగాలి. వాటిని పొందగలగాలి. అప్పుడే ప్రజాస్వామ్యంలో తనకంటూ ఒక స్థానాన్ని గుర్తింపు చేసుకుంటాడు. కానీ సమాజంలో దీనికి విరుద్ధంగా పాలన వ్యవస్థలో జరుగుతున్నటువంటి లోపాలు వీటికి వ్యతిరేకంగా ఉన్నాయి. మనిషిలో పెరిగిపోతున్న స్వార్థం ఇతరులకు అన్యాయాన్ని చేస్తున్నాయి. మానవత్వం లేకుండా దాడికి పాల్పడడం జరుగుతుంది. మనిషి కలిసి మెలసి మెలగాలి లేకుంటే చరిత్రలో జ్ఞాపకాలు కూడా నిప్పుల సెగలుగా మారే అవకాశం ఉందని విప్లవాత్మకమైన దృక్పథంతో కవి చెప్పడం జరిగింది.

“నడక మానిన రహదారులను నట్టేట ముంచుదాం

సుడిగుండాలపై నడిచే జలవిద్యను అభ్యసిద్దాం

నిర్జన ప్రదేశాలను జనసమ్మర్ధం చేద్దాం

రాజీల్లేని బేరాల్లేని

ఓ ఉదయ పవనాన్ని

ఓ ఉద్యమ వనాన్ని సృష్టిద్దాం

వినిపిద్దాం ఓ శిశిరానంతర గీతాన్ని" [ప్రసేన్ సర్వసం–పుట:180]

రాజకీయ నాయకులు అంతర్గత రహస్యాలు స్వార్థపు కిరీటాలతో నడిచే దారులు కాకుండా అందరూ నడవగలిగే దారిలో మంచి కలిగి ఉండాలని, లేకుంటే రాజీలేని, బేరాలు లేని ఉదయపనాన్ని సృష్టించాలని, లేకుంటే ఉద్యమ బాట వైపు మొగ్గు చూపాలంటూ నూతన సమాజాన్ని నిర్మించాలని, రాజ్య వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, సామాన్యుల పట్ల జరుగుతున్నటువంటి అధికార దాడిని స్వస్తి పలకాలని ఒక చైతన్యాన్ని చెప్పడం జరిగింది. 'పరస్పరం' కవిత రాజకీయానికి సంబంధించినది.

"ఎందుకొచ్చారో చెప్పరు

రహస్యాల నుంచి రతి భంగిమలదాకా

ఉపన్యాసాలిచ్చి ఎన్సైక్లోపీడిస్తారు

ఏం చెప్పాలో చెప్పరు

రాజకీయాల వెనక

రాలిన పుట్టుకల పోస్ట్ మార్టం

రాస్తూనే వుంటారు

ఎవరెనరో ఎలా వేరుచేస్తాం

ఎందుకెందుకో ఎలా లెక్కచూస్తాం

అబద్ధం చెక్కలేను " [ప్రసేన్ సర్వసం–పుట:238]

సమాజంలో రాజకీయ ప్రభావం ప్రజల మీద ఎక్కువగానే వుంది. ఈ రాజకీయ వ్యవస్థలో అనేక మోసపూరితమైన కుట్రలు జరుగుతున్నాయి. నాయకులు పాలన సమర్థవంతంగా నిర్వహించకపోయిన, సమాజంలో నీతులు చెప్తూ, ప్రజలకు హామీలను ప్రకటిస్తారు. చెప్పాలనుకున్న విషయాన్ని బహిర్గతం చేయకుండా అబద్ధపు మాటల వాగ్దానాలు మాట్లాడతారు. ఎంతో మంది ప్రాణాలును అపహరిస్తారు. గెలుపు పోరాట సమరంలో సామాన్య మానవుని బతుకులు చిదిమేస్తారని రాజకీయ నాయకుల పరిస్థితిని సామాన్య మానవునికి దక్కని హక్కులను గురించి ఈ కవితలో చెప్పడం జరిగింది.

'బనియా' అనే కవిత గాంధీజీని నిందించినప్పుడు రాసిన కవిత.

" సిగ్గుతో చితికిపోయి శీర్షిక ఖాళీని పూరించలేదు

స్త్రీలూ – కులమూ – తిట్లూ – నా తాతా

ఈ కవితకు రెండో పేరు

మహాత్ములకీ తల్లులుంటారు.

ఆ గర్భాలకే నా నమస్కారం

గ్రీనో కులాన్నో అవమానించకుండా

అవమానాలను వ్యక్తం చేయలేనప్పుడు

మనుషుల్ని ధ్వంసం చేయాలి" [ప్రసేన్ సర్వసం–పుట:243]

భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీని కులం పేరుతో దూషించడం వల్ల కవి ఆవేదనతో రాశారు. కులం అనే పేరుతో తిట్టడం కన్నా, కులం పేరుతో ఉన్నటువంటి మనుషుల ఆలోచనలను ధ్వంసం చేయాలి అంటున్నాడు. సమాజంలో కులవ్యవస్థను నిరసిస్తున్నాడు కవి.

"కులానికి కట్టేసి తిట్టినా

తల్లికి కట్టేసి తిట్టినా

రెండో చెంప చూపుదాం

నువు నేర్పిన సహనాన్ని మేం నీమీదే ప్రయోగిస్తాం" [ప్రసేన్ సర్వసం– పుట:244]

ఈ కవితలో కులం పేరుతో తిడుతున్న వారిని ప్రతిఘటిస్తూ రెండో చెంప చూపిద్దాం అంటూ గాంధేయ సిద్ధాంతాన్ని చెబుతూ గాంధీజీ ఒక చెంప చూపిస్తే మరో చెంప చూపించారు. అటువంటి ప్రసేన్ కవి కూడా రెండో చెంపని కూడా చూపించాలి అంటూ అసహనాన్ని ప్రకటిస్తున్నారు కవి.

"ఈసారి కులంలేని తల్లి కనాలి నిన్ను

ఈసారి

రెండు చెంపల్నీ పగలగొట్టేందుకు

నువు ఆధునికంగా పుట్టు తాతా !

ఈసారి

నువు 'హాఫ్నేకెడ్ ఫకీర్' గా కాదు తాతా

జాతి జాతంతా సిగ్గుతో చచ్చేందుకు

ఆకాస్త గుడ్డకూడా లేకుండా రా తాతా! ” [ప్రసేన్ సర్వస్వం–పుట:244]

సమాజం కుల వ్యవస్థలో అంధకార చీకట్లో ఉందని చెప్పాలి. ఆధునిక సమాజంలో కూడా కులం పేరుతో మనిషిని దూషించడం వలన కవి ఆవేదన చెందుతున్నాడు. అటువంటి దృక్పథం పోవాలంటే కులం లేని సమాజంలో పుట్టాలని, గాంధీని ఆధునికంగా పుట్టించాలని, సమాజంలో కుల నిర్మూలన చేయాలనీ తన ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.

‘ఉరితీయబడుతున్న వర్ణమాల’ కవిత వరవరరావు ‘భవిష్యత్ చిత్రపటం’ పుస్తకం నిషేదానికి గురైనప్పుడు రాసిన కవిత.

“రాజ్యాంగం సాక్షిగా

ఓ సోలెడు అక్షరాలు

మీ జోలెలో భిక్ష వేస్తారు పొదుపుగా వాడుకోండి

కలాల నాలుకల మీద ప్రశ్నార్థకాలు పుట్టించకండి”

సమాధానాలు సచివాలయాల్లో

రహస్యంగా పాతివేయబడతాయి

ప్రసవించబోతున్న తల్లులారా

ఆగండి

ప్రభుత్వ అనుమతి కావాలి

పుట్టిన పసికందుకు

స్తనాలు అందివ్వాలనుకుంటున్నారా [ప్రసేన్ సర్వసం–పుట:290]

పౌరులు బాధితుల అగ్రహానికి దుఃఖానికి కరగని వ్యవస్థలు రాజ్యాంగ వ్యవస్థలో లేవని ఆరోపిస్తున్నారు. సమాజంలో అసమానతలు పెరగడానికి కారణం రాజ్యాంగ పట్ల వ్యతిరేకత, అధికారదాహంలో, అహంకారంలో ప్రజలపై ధ్వజమెత్తి అన్యాయంగా వారిని హింసించడం జరుగుతుంది. రాజ్యాంగ వ్యవస్థలో ప్రభుత్వ అధికారుల పట్ల వ్యతిరేకతను చూపుతున్నాడు కవి. అధికార దౌర్జన్యంతో సమాజంలో సామాన్యులపై అన్యాయంగా అధికారాన్ని చూపడం, వ్యవస్థలో ఉన్నటువంటి లోపాలను గురించి కవి ప్రశ్నిస్తున్నారు. ప్రసవించే మహిళలు అర్జీలు పెట్టండి లేకుంటే పుట్టబోయే బిడ్డకు కూడా అనుమతి నిరాకరిస్తారంటూ వ్యంగ్యాత్మక ధోరణిలో కవి ప్రభుత్వ వ్యవస్థల లోపాలను చెప్తున్నారు.

"మీ ఆవిడతో పడక సుఖం పొందాలనుందా

పర్మిషన్ తెచ్చుకోండి

ఖద్దరుతోనో ఖాకీతోనే ఎటెస్ట్ చేయించండి

పిచ్చి పావురమా "                    [ప్రసేన్ సర్వసం–పుట:290]

స్త్రీ, పురుష కలయికను కూడా పర్మిషన్ కావాలంటూ కవి ధిక్కార స్వరాన్ని ప్రకటిస్తున్నాడు. రాజకీయ నాయకులు పోలీసు వ్యవస్థలో జరుగుతున్న దుర్మార్గం కారణంగా ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న దుస్థితి. దీనికి కారణం అధికార యంత్రాంగమే. ప్రధానంగా రాజకీయ వ్యవస్థ లోపాలను సవరించలేని పరిస్థితిలో ఉందని, ప్రశ్నించే హక్కు సామాన్యుడికి లేకుండా పోయిందని కవి ఆత్మ నివేదన చేసుకుంటున్నాడు.

"ఇక్కడ చావూ – పుట్టుకా ఏదీ నీ స్వంతం కాదు

నువు చూసే దృశ్యం నువు పీల్చేగాలి

నువు కూర్చే పదమూ అన్నిటిమీదా రాజముద్రలుండాలి

ఒక్కడ బలపాలు పెన్సిళ్ళు పెన్నులు అన్నీ రద్దే

ఇసుక పలకలమీద ఓనమాలు దిద్దారా

వేళ్ళు నరికివేయబడతాయి

మీ అక్షరాభ్యాసాలు

భవిష్యత్కవితా చిత్రపటాలు కావని హామీ ఇవ్వండి "  [ప్రసేన్ సర్వసం పుట:291]

రాజ్యవ్యవస్థలో అధికార బలం ఎక్కువగా ఉందనే చెప్పాలి. సమాజంలో సామాన్య మానవుడు ప్రశ్నించే హక్కు లేదు. అన్యాయాన్ని ప్రతిఘటించాలన్న రాజ్య వ్యవస్థ తప్పు పడుతుంది. అధికార దాసోనికి బలైపోయిన సామాన్యుడు పుట్టుక చావు అన్నీ కూడా అతని సొంతం కాదు అంటూ ప్రశ్నించారు కవి. సమాజంలో అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ ఒకపక్క పోలీసు, మరొక పక్క రాజకీయ నాయకులు సామాన్యుడు జీవితాన్ని అస్తవ్యస్తం చేయడం జరుగుతుంది. సమాజంలో జరిగే అన్యాయాన్ని, సామాన్యుల జీవితాలను, రాజ్యవ్యవస్థ లోపాలను కవి ఈ కవితలో ఇక్కడ ఆవిష్కరింపజేశారు.

'మహాభారతం' కవితా ఖండికలో కవి ప్రసేన్ రాజకీయ నీతిబాహ్యాన్ని బట్టబయలు చేశారని చెప్పవచ్చు.

" ఇక్కడ

రాజకీయ యొక
శకుని మామ నవ్వు
ప్రజాస్వామ్య మొక
ఖద్దరు తిరుగుడు పువ్వు
అందుకు – అందుకు
నాకో కలం కావాలి
పందొమ్మిదవ పర్వం రాయాలి" [రక్తస్పర్శ –పుట:78]

1980వ దశకంలో జాతీయ రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలు సంక్లిష్టత, సంక్షోభాలతో కూడి ప్రజలను అతలాకుతలం చేశాయి. జాతీయ రాజకీయాలలో నియంత పోకడలు హత్యలకు దారి తీశాయి. ప్రాంతీయ రాజకీయాలలో అధికార కుల మార్పిడి, దాని ఫలితంగా కారంచేడు సంఘటనలు, ఈ సంక్లిష్ట పరిస్థితులు నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, కుల పిచ్చిని, మతమౌఢ్యాన్ని పెంచి పోషించాయి. ఈ పరిస్థితులు కవిని కలిచివేశాయి. మహాభారతంలోని కుటిల రాజనీతి కంటే తక్కువేమి కాదని, రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టి రాజులై, రారాజులై ఏలుతున్నారని అందుకే *"నాకో కలం కావాలి, పందొమ్మిదవ పర్వం రాయాలి"అంటూ* రాజకీయ నాయకుల తీరును ప్రశ్నిస్తున్నారు కవి.

"రాజ్యము గద్దరూ... మనము" అనే కవిత ప్రజా కవి గద్దర్ మీద దాడి జరిగినప్పుడు ప్రసేన్, గౌరీ శంకర్, వంశీకృష్ణ రాసిన దీర్ఘ కవిత. ఈ కవిత ఆక్స్ పర్డ్ యూనివర్శిటీ వారి వందేళ్లు తెలుగు సాహితీ సంపుటిలో చేర్చడం జరిగింది.

"రాజ్యం మఫ్టీలో తిరుగుతోంది
జాగ్రత్తహో జాగ్రత్త
గాలివలె నీరువలె కుక్కవలె
దొంగవలె
రాజ్యం సర్వాంతర్యామి
స్వర పేఠిక మీద ఉక్కుపాదం
బలికి చెప్పిన వామనుడి పదం
మోసుకొచ్చిన ఆకాశవాణి వార్తలో
రాగం అపశృతి

అధికారిక ప్రకటనలో

తప్పుడుకూతలు

రాజ్యహింస ఇక్కడ"                    [ప్రసేన్ సర్వస్వం-పుట:309]

ఈ కవిత్వంలో రాజ్యం మీద కవి అసహనాన్ని వ్యక్త పరుస్తున్నారు. రాజ్య వ్యవస్థలో మూసుగులను, లోపాలను వివరిస్తున్నాడు. రాజ్యాధికారంతో అన్యాయంగా అమాయకులైన ప్రజలపై దౌర్జన్యం చేస్తూ నిజాన్ని అబద్దంగా అబద్దాన్ని నిజంగా తప్పుడుగా చిత్రిస్తూ హింసను సృష్టించడం దోచుకోవడం అనేది జరుగుతుంది. 'రాజ్యం సర్వాంతర్యామి' అంటూ ప్రజాస్వామ దేశంలో సామాన్యుడికి స్వేచ్చ, న్యాయం లభించకుండా పోతుందని రాజ్య వ్యవస్థలో లోపాలను ఎండగడుతున్నాడు. రాజ్యం మఫ్టిలో తిరుగుతుందని అన్యాయాన్ని హింసను చెబుతూ నాయకులు కేంద్రీకృతమైన అధికారాన్ని చేతిలో పెట్టుకొని ప్రజలపై అరాచకాలను సృష్టించడం జరుగుతుందని రాజ్యంలో జరిగే పరిణామాలను చెప్తున్నారు కవి.

"క్షమించు నాకు టాటా ఉప్పు కావాలి

రాజ మోచేతిమీంచి జారిన విస్కీ కావాలి

అందులోకి అమెరికా గ్యాస్ సోడా

సోడా కావాలి

నంజుకోవడానికి దేశవాళీ పాట

కావాలి

నేనిప్పుడు మే మిప్పుడు

హింసను ఆనందిస్తున్నాం

రాజ్యం సమాధి మీద

తొలిపలుకు చెక్కడం కోసం

పలు అలంకారాలూ,

శే.......??? ణాలు

వెతుకుతున్నాం..."                    [ప్రసేన్ సర్వస్వం-పుట:309]

రాజ్యం ప్రవేటీకరణ చేతిలో కేంద్రీకృతమవుతున్న దృశ్యాన్ని చెప్తున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ధనవంతుల చేతిలోనే రాజ్యం కీలుబోమ్మగా మారిపోతుంది. అపుడు సామాన్య మానవుడికి దక్కాల్సిన హక్కులను కోల్పోతున్నాడు. ప్రశ్నించే హక్కు లేకుండా పోతుంది.

హింసరాజ్యంగా తయారువుతుంది. దీనికి కారణం రాజకీయ నాయకుల పాలన. రాజ్యంలో అవినీతి, అధికార దాసోహనికి నాయకులు రాజ్యాన్ని మరొకరి అధీనంలో వుంచడం జరుగుతుంది. దీనివల్ల సామాన్యుడి జీవితం పై భారం పడుతున్న విషయాన్ని చెబుతూ 'మేమిప్పుడు హింసను ఆనందిస్తున్నాం' అంటూ ఆవేదనను ప్రకటిస్తున్నాడు కవి. ప్రశ్నించే అధికారం లేనప్పుడు బానిస బతుకు జీవించే పరిస్థితి వస్తుందని కవి అంటున్నారు.

"నిధి చాలా సుఖమూ... రాజ్యసన్నిధి
చాలా సుఖమా
మముచావమని చెప్పకే సీతమ్మతల్లీ
గోపాల గోపాల... గద్దర్
కోసమొచ్చావా గోపాలకా
ఆయాసం వచ్చేలా అయిదారు
తూటాలు పేల్చానే
అయినదేదో అయినదీ
ఉందిలే మంచీకాలం" [ప్రసేన్ సర్వస్వం–పుట:312]

ఈ కవితలో రాజ్యాన్ని, రాజ్యాదౌష్ట్యాన్ని, రాజ్య క్రౌర్యాన్ని, రాజ్య హింసను ప్రశ్నిస్తున్నాడు కవి. రాజ్యం బలపడే కొద్దీ పాలన నిరంకుశత్వం, నియంతత శక్తిగా మారుతుంది. రాజ్య వ్యవస్థలో అధికారం, డబ్బు అనేవి చాలా కీలకంగా మారిన పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యవస్థలో చేస్తున్న అన్యాయాలను అక్రమాలను నిలదీస్తున్నాడు కవి. భవిష్యత్ కాలాన్ని నిర్ణయిస్తూ విప్లవాత్మకమైన చైతన్యాన్ని మార్పుని కోరుకుంటున్నాడు. రాజ్య వ్యవస్థలో జరుగుతున్న అన్యాయాలను, హింసను వ్యతిరేకిస్తున్నారు. వామపక్ష భావజాలంతో కవి చెప్తున్నారు.

## 3.4.4. వామపక్ష భావజాలం:

వామపక్ష రాజకీయాలు ఒక విధంగా ఇవి రాజకీయ సిద్ధాంతాల పరిధిని వివరిస్తాయి, మద్దతిస్తాయి, అలాగే సాధించాలని కోరుకుంటాయి. ఈ వామపక్ష రాజకీయాలు సమాజంలోని వెనకబడిన వర్గాల వారికీ అండగా వుంటూ అన్యాయమైన అసమానతలను తగ్గించాలని భావిస్తుంటారు. అధికార వర్గాలు ఈ భావజాల వర్గాన్ని అణిచి వేయడానికి

నిరంతరం ప్రయత్నిస్తుంది. ఇటువంటి ప్రయత్నంలో భాగంగానే భూటకపు ఎన్కౌంటర్ ల విధానాన్ని, వాటిని అమలు పరిచే అధికార వర్గాన్ని కవి ఈ కవితలో ఇలా వివరించారు.

"ఒక శవం మాట్లాడుతోంది
ఎన్ కౌంటర్ వెనుక రహస్యం
చెప్పమంటోంది
నెత్తుటి ముద్దనయినా
పోగొట్టుకున్న వాళ్ళ కివ్వమంటోంది
శవాలకి మాటనిచ్చిననాడు
ఉత్తుత్తి మాటలకి పాటల
రూపమిచ్చినవాడు
పల్లెటూరి పాటలకి ఉద్యమ
పరిమళాన్నిచ్చినవాడు " [ప్రసేన్ సర్వస్వం–పుట:314]

రాజ్యాంగ యంత్రాంగాన్ని ప్రశ్నిస్తే అధికార బలంతో ఏమైనా చేయగలరు. వ్యవస్థలో జరుగుతున్న లోపాలను, రాజకీయ నాయకుల అక్రమాలను, అవినీతిని, అన్యాయాన్ని ఎదిరించే వారికి జీవితమే లేకుండా చేస్తున్నటువంటి పరిస్థితి సమాజంలో కనిపిస్తుంది. ఎన్కౌంటర్ పేరుతో ఎంతోమందిని చంపడం జరిగింది. అన్యాయాన్ని ప్రశ్నించే అధికారం లేనప్పుడు ఉద్యమాల బాట వైపు నడిచిన ఎంతోమంది ఎన్కౌంటర్ కి బలైపోయిన దుస్థితి కన్పిస్తుంది. రాజ్య వ్యవస్థలో ఉన్నటువంటి లోపాలను 'చంపేయండి... చంపేయండి,, గిద్దల్ని చంపేయండోహో.." అంటూ వ్యవస్థలోని లోపాలను వెలికితీస్తున్నాడు కవి. రాజ్యంలో ప్రశ్నించే అధికారం లేదు. ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు మొదలైనవి అన్ని రాజ్యాంగం కల్పించబడిన హక్కులు. కానీ వీటిని పొందనీయకుండా సామాన్య ప్రజలపై అధికార దౌర్జన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. 'వేస్తే ప్రశ్నలు రాజ్యమే వేయ్యాలి రాజ్యమే సమాధానం ఇవ్వాలి' సామాన్యుడికి చోటు లేదంటూ రాజ్యాధికారాన్ని ప్రశ్నిస్తున్నాడు కవి.

1975 దశకంలో ఆవిర్భవించి 80 వ దశకంలో సన్నగిల్లిన విప్లవ కవిత్వ ధోరణి ఆధునిక కవులపై కొంతవరకు ప్రభావం చూపించింది. ఆనాటి సామాజిక వ్యవస్థను 'సంకెళ్లు' అనే కవితా ఖండికలో ఇలా అంటున్నారు కవి–

"అడవుల పాఠశాలలో

అస్త్ర విద్యల ఓనమాలు దిద్దుకున్న
భావియుగపు పిడికిళ్లను
పిరికి సంకెళ్ళెం చేయగలవు
కష్టాల కడలిలో కన్నీటి సుడిగుండంలో
విషాదాన్ని అద్దుకున్న
గుండె ఓ అడవి
అది విప్లవ కర్మాగారం
నిరాయుధులైన తమ్ములకు
నా చేతులను తుపాకులుగా
దానం చేస్తాను
గుండెను కోసి గులాబిగా చేసి
నా తల్లి పాదాలకు అభిషేకం చేస్తాను [రక్తస్పర్శ–పుట:82]

ఈ కవితలో కవి అడవులను విప్లవ యోధులను తయారు చేసే పాఠశాలలుగా, కర్మాగారాలుగా చెప్పుతూ రాజ్యం ఎన్ని సంకెళ్ళు వేసిన ఎన్ని నిర్బంధాలు విధించిన ఏమి చేయలేదని విప్లవకారులకు ఆయుధాలు లేని సందర్భాలలో కవి తన చేతులను ఆయుధాలుగా దానం చేస్తానంటున్నాడంటే రాజ్యం పెట్టే నిర్బంధపు ఇబ్బందులలో స్నేహహస్తం అందించి మనోధైర్యం ఇస్తానని తన కవితా వాక్యాలతో వాగ్దానం చేస్తున్నాడు కవి.

'ఎదురు కాల్పులు' అనే కవితలో విప్లవాత్మకమైన భావాన్ని చెప్పడం జరిగింది.

" రహస్యం నిషిద్ధమైన చోట
పాటా మాటా పల్లెనూ అడివినీ
ఏకం చేస్తాయి
కవులూ కథకులూ
వేణువులూ వీణలే అవుతారు
అకారణంగా కొన్ని దేహాలు
శవాలవుతాయి
తూటాల రాక్షసరాగమే

పాటకచేరి పెడుతుంది.

చెవుల్లేని గుండెలతో "                    [ప్రసేన్ సర్వస్వం–పుట:189]

అడవంటే విప్లవానికి నాంది. పోరాటం ఉద్యమం అణిచివేత అన్ని కూడా విప్లవానికి కారణభుతాలైతాయి. ఆధిపత్యం ఎక్కడ మొదలవుతుందో అక్కడ పాట, మాట, పల్లె, అడవి ఏకం అవుతాయి. కవులు, కథకులు, కళాకారులు ఉద్యమానికి ఉపిరిపోస్తారు. కారణం లేకుండానే కొంతమంది శవాలుగా మారుతారు. రాక్షసతూటలో ఎంతోమంది బలైపోయిన దుస్థితి చెప్పారు. ఈ కవిత విప్లవాత్మకమైన చైతన్య పోరాటం కోసం ప్రాణత్యాగాలను చేసిన వారి గురించి కాల్పులో జరిగే అణిచివేతను చెప్పడం జరిగింది.

## 3.4.5. ప్రపంచీకరణ :

ప్రపంచీకరణ వలన ప్రపంచం ఒక కూ గ్రామంగా మారింది. ఈ ప్రపంచీకరణ ప్రభావం పల్లె నుండి పట్టణాల వరకు, వ్యక్తిగత జీవితం నుండి సామాజిక జీవనం వరకు అన్ని జీవన, సామాజిక రంగాలపై దినీ ప్రభావం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

"ప్రపంచీకరణను విశ్లేషించి చూస్తే సమస్త జీవనరంగాలను అతిదారుణంగా ప్రభావితం చేస్తున్న అతిసాధారణ విపత్తు. ఆర్థిక అభివృద్ధి పేరుతో పాశ్చాత్య సంస్కృతులను అనుసంధానిస్తూ చేసే దోపిడీ. స్వేచ్ఛా వ్యాపారం పేరుతో ఆంక్షలను సడలిస్తూ మార్కెట్ల మధ్య పోటీపెట్టి ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చే ఒక కుట్రగా, ఇది ఒక వర్తమాన విధ్వంసంగా అవగాహన చేసుకోవచ్చు. దీనిని బట్టి ప్రపంచీకరణ అంటే ఆర్థిక విశ్వీకరణ, లేదా నయా ఉదారవాద ప్రపంచీకరణ అని అర్థం. స్పష్టంగా చెప్పాలంటే కార్పొరేట్ సంస్థల ఆధిపత్యాన్ని ప్రదర్శించేదిగా ప్రపంచీకరణను విశదీకరించి చెప్పవచ్చు.

ప్రపంచీకరణ ఈనాడు అన్ని రంగాలను స్పృశించి, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక రంగాల గమనశీలతే దీనికి ఆధారంగా రూపుదిద్దుకుంది. ప్రపంచీకరణను ఏ కోణంనుండి చూసినా అనువర్తిత దృక్పథాలు కనిపిస్తాయి. సామాజిక వేత్తలకు సామాజిక ప్రక్రియగా, ఆర్థికవేత్తలకు ఆర్థిక ప్రక్రియగా, రాజనీతిజ్ఞులకు రాజకీయ ప్రతిచర్యగా, చరిత్రకారులకు చారిత్రక పరిణామంగా ఇలా పలు రంగాల వారికి భిన్నరూపాలలో ప్రదర్శితమవుతుంది". **(సమకాలీన తెలుగు నవలా సాహిత్యంలో విభిన్న వాదాలు– పరిశీలన , డా. జి. ప్రకాశరావు, పుట –272)**

'తల్లి రాయని వీలునామా' కవితలో ప్రపంచీకరణ ప్రభావం సామాన్య మానవుని జీవితం మీద ఎలా  పడుతుందో చెప్పడం జరిగింది. 1991లో ఈ దేశంలోకి ప్రవేశించిన నూతన ఆర్థిక విధానాల రూపకల్పన, గ్లోబలైజేషన్ దాడిని కూడా ప్రసేన్ తీవ్రంగా విమర్శించారు.

"తృతీయ ప్రపంచ దేశాలన్నీ డబ్బీన్లయ్యాక
ఏమున్సిపల్ వార్డు మెంబరూ ఏమి చేయలేక
అరచేతు లెత్తేస్తాడు
అప్పటికి మన పురపాలక సంచాలకులంతా
ఏదో ఓ ధరకి మన గుడిసెల్ని అమ్మేస్తాన్రోరేయ్
అక్కడో కార్బయిడ్
ఇక్కడో కోలా
కర్మాగారాలన్నీ మన్నెత్తురు పిండుకుని
మహాకోలాలుగా మారకముందే
మన శ్రామికుల ఉత్పాదక శక్తులన్నీ
ఎవరు కొంటాడో చూడండి
గ్లోబీకరణంలో మనం గోళ్లే గిల్లుకోవాలిక
ఏమీ తోచక మన సపోటా, మన నారింజ
మన సంపెంగ ఫలపుష్ప తోటలన్నీ మీదా
కాపలా కూలీలమై పోతాం "                    [ప్రసేన్ సర్వస్వం-పుట:193]

ప్రపంచీకరణ ప్రభావం భారతదేశ వ్యవసాయ రంగం మీద పడింది. రైతాంగం పెద్ద మొత్తంలో ఆత్మహత్యల బాట పట్టింది. బీటీ కాటన్ పత్తి విత్తనాలు మోనోశాంటో పురుగులు మందులు పత్తి రైతుల బతుకులను చిద్రం చేశాయి. వరల్డ్ బ్యాంకు నిధుల పేరుతో ఇచ్చిన డొల్ల పూరిత అభివృద్ధి దేశాన్ని నిండా ముంచింది. ఇటువంటి అనేక పరిణామాలు భారత ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయి. గ్లోబల్ పరిణామాన్ని కవిత్వంగా కవి రాయడం జరిగింది. *"అప్పుడెప్పుడో మట్టిని జొన్నకంకికి నీ వాన నీళ్ళను తగరం పొట్లాలు చేశాం ఇప్పుడు గంజినీలను డ్రై ఫుడ్ డబ్బాలు చేస్తున్న ఆ పొగ కొట్టా రూపాయి శవాల్ని దేశం మీద డాలర్*

*కులముగా చల్లుతుంది దేశం ఇప్పుడు విదేశమే అంటాడు".* **(సిక్కి పూర్తి–ప్రసేన్ రచనా వివేచనా : పుట –213)**

## 3.4.6 .మధ్య తరగతి జీవన చిత్రణ:

సమాజంలో మధ్యతరగతి జీవన పోరాటం అంత ఇంతా కాదనే చెప్పాలి. నిత్యం సంఘర్షణ పడుతూ ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తారు. ప్రతి దానికి సర్దుబాటు చేసుకుంటూ కుటుంబాన్ని గడుపుతారు. ఉన్న జీవితంలోనే కొట్టుమిట్టాడుతూ నిత్యం జీవన సమరం చేస్తారు. ఒక వైపు ధనవంతులుగా కాకుండా, మరోవైపు పేదరిక జీవితాన్ని అనుభవించలేక ఆర్థిక ఇబ్బందులతో మధ్య తరగతి జీవనం కొనసాగుతుంది. కవి ప్రసేన్ కూడా సమాజంలో మధ్య తరగతి వారి జీవితాలను తన కవిత్వంలో చెప్పడం జరిగింది.

'నీలినీడలు' అనే కవితలో మధ్యతరగతి జీవన చిత్రణ చేశారు కవి.

"జీవితం కాగితంపై కాల చక్కని గీసిన గీతలు
ఈ రాతలు–
ముద్దుగా పేర్చుకున్న బొమ్మరింటి గోడలపై
అనుభూతులు కాలేని అనుభవాల నీడలు
వెన్నెల వెల్ల వేసిన గోడకు అంటిన మసి–
జీవితం
కన్నీటి కొలనులో కాగితంపడవ
ఫలించని కోర్కెలను కలల్లో స్థలించే
నా మెదడొక వ్యభిచారి
మనసుతో లేచిపోయింది"     [రక్తస్పర్శ–పుట:68]

సమాజంలో రెండు వర్గాల ప్రజలు ఉంటారు. ఒకరు ధనిక వర్గం. రెండవది పేదరికం. మధ్యతరగతిలో కుటుంబాలకు కష్టాలు అనుభవించే వారికే తెలుస్తుంది. అందులోని కష్టాలు, బాధలు అనుభవాలు అడుగడుగున ఎదురయ్యే సమస్యలు బయటపడని కోరికలు సర్దుబాటులోనే సగం జీవితం గడుస్తుంది. అటువంటి వారికి బయటపడని భావోద్వేగాలు అన్నీ కూడా ఎదురవుతాయి. మధ్యతరగతి జీవితం సమాజంలో కురుక్షేత్రంగా ఉంటుంది.

"బాధల చితిలో మోదపు చిల్లర ఏరుకునే

పేదరికం– ఆకలిమంట
గుండెను కరిగించి
మెదడును మాడ్చేసి ప్రేగును పిండేసి
గాలి స్పందనకే పిల్లనగ్రోవి మీట దొరుకుతుందనీ
నేటి నిట్టూర్పులే రేపటి వసంతాలు కావాలనీ
కనురెప్పల జోలెవిప్పి
ఆశగా...... ఆర్తిగా ..” [రక్తస్పర్శ–పుట:69]

మధ్యతరగతి ప్రజలు ముఖ్యంగా ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటారు. ఈ కవితలో పేదరిక జీవితాన్ని ఆవిష్కరింపచేస్తున్నారు కవి. సమాజంలో కొంతమంది కనీస అవసరాలు కూడు, గూడు, గుడ్డ వీటి కోసమే ఇంకా పోరాటం చేస్తూనే ఉన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్ళు అయినప్పటికీ ఆకలి బాధలు అర్తనాదాలు ఇంకా సమాజం నుంచి పోలేదనే చెప్పవచ్చు. రాజ్య వ్యవస్థలో జరుగుతున్నటువంటి లోపాలు పాలకుల అసంతృప్తి ఇవన్నీ ఒక సామాన్య మానవుని జీవితాన్ని అతలకుతలం చేయడం జరుగుతుంది. ఈ కవితలో మధ్యతరగతి జీవితంలోని ప్రజల జీవన స్థితిని చెప్పారు కవి.

## 3.4.7. వ్యంగ్యానుకరణ:

“Ironyని తెలుగులో వ్యంగ్యం అంటున్నారు. అంటే కవి తన భావాన్ని వ్యంగ్య వ్యక్తీకరణంగా మార్చాలి. అందుకు అవసరమయిన భాషా నిర్మాణాన్ని సమకూర్చుకోవాలి. కోపాన్నీ, అసహ్యాన్నీ, బాధనీ శక్తివంతంగా ధ్వనించడానికి వ్యంగ్యం మంచి సాధనం. వ్యంగ్యం కవిత్వేతర సాహిత్య రూపాలలో కూడా కనిపించినా కవిత్వంలోనే దీన్ని మంచిగా ఉపయోగించే అవకాశం వుంది. శ్రీశ్రీ, కాళోజీ, శివసాగర్లాంటి కవులు వ్యంగ్యంను శక్తివంతంగావాడారు”**(కవిత్వం–చర్చానీయంశాలు– జి.లక్ష్మీనరసయ్య:2021.పుట :76)**

ప్రసేన్ శ్రీశ్రీ మహాప్రస్థానంలోని 'ఐ' కవితా ఖండికను వ్యంగ్యానుకరణ (పేరడీ) చేస్తూ రాసిన గీతం "సినిమాటోబయోగ్రఫి”. ఈ గీతం సినిమాల ప్రభావం, సినిమా వాళ్ళ ప్రభావం సమాజంపై ఏ విధంగా వుందో పేరడీగా రాశాడు.

శ్రీశ్రీ:
భూతాన్ని, యజ్ఞోపవీతాన్ని,
వైప్లవ్య గీతాన్ని నేను!

స్మరిస్తే పద్యం
అరిస్తే వాద్యం
అనల వేదిక ముందు అస్త్రనైవేద్యం!
ప్రసేన్:
బూతుని, కామోద్రేకాన్ని,
గుప్తాంగ విన్యాసాన్ని నేను!
డోలు వాయిస్తే విప్లవం
కాలు జాడిస్తే నర్తనం
వలువ వేదిక మీద వస్త్ర సన్యాసం!

(సిక్కిపూర్తి ప్రసేన్ రచనా వివేచన–పుట:200)

శ్రీశ్రీ భూతాన్ని ,యజ్ఞోపవీతాన్ని పవిత్రతకి గుర్తుగా చెప్పడం జరిగింది. ప్రసేన్ బూతుని, కామోద్రేకాన్ని సినిమావాళ్ళ లైంగిక విచ్చలవిడితనానికి గుర్తుగా చెప్పారు. సినిమావాళ్ళు ప్రేక్షకుల బలహీనతలను ఎలా సొమ్ము చేసుకోవాలి? అశ్లీల సినిమాల వల్ల యువకులు ఎలా నిర్వీర్యం అవుతున్నారు? సినిమా వాళ్ళ జీవితాలు వాళ్ళ విచ్చలవిడితనం సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో చెబుతూ అసహ్యం, ఆశ్లీలం నా మార్గమంటూ లైంగిక పదాలతో హేళన చేస్తూ వ్యవస్థని ప్రశ్నిస్తున్నాడు.

1997 ఏప్రిల్ 6వ తారీఖున కొందరు అనుమానితులు గద్దరుపై తన ఇంటిముందే హత్యాయత్నం చేశారు. ఇది రాజ్యం చేసిన హత్యాయత్నమని కవి ప్రసేన్, జూలూరి గౌరీశంకర్, వంశీకృష్ణ కలిసి రాసిన దీర్ఘ కవిత 'రాజ్యము గద్దరూ.. మనమూ' ఈ కవితలో ప్రారంభ వాక్యాల వ్యంగ్యానుకరణ (పేరడీ)ని పరిశీలిద్దాం –

" ఆదియందు రాజ్యముండెను!
ఆదియందు గద్దర్
లేకుండెను!!
ఆదియందు మనం
ఉండియూ లేకుండెను!!! [ ప్రసేన్ సర్వసం–పుట:309]

ఈ వాక్యాలు బైబిల్ కొత్త నిబంధన యోహాను సువార్తలోని మొదటి మూడు వాక్యాలకు పేరడీ.

"ఆదియందు వాక్యముండెను

వాక్యము దేవుని యొద్ద ఉండెను

వాక్యము దేవుడై యుండెను

ఆయన ఆదియందు దేవుని

యొద్ద ఉండెను" [ప్రసేన్ సర్వసం–పుట:312]

బైబిల్ వాక్యాల వ్యంగ్యానుకరణతో సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రవేటీకరణ పేరుతో ప్రపంచబ్యాంక్ కనుసన్నల్లో వర్ధమాన దేశాల్లో ప్రశ్నించే గొంతులను ఎలా నులుముతుందో ధ్వనింపజేశారు. ఈ దీర్ఘ కవితలోని భాగాలను ఆదిపర్వము, సుందరకాండ, తొలి ఆశ్వాసము, ఆధునిక భారతం, అపసంహారమనే శీర్షికలతో ఎక్కిరింపు ధోరణితో రాజ్యాన్ని ఎండగట్టారు. ఈ కవితలో సందర్భానుచితంగా వివిధ రకాలైన కవితలను వ్యంగ్యానుకరణ చేశారు.

"కాల్చిందెవరూ కాలిందెవరూ

వెన్నెలా ఓ వెన్నెలా

సాక్ష్యమెవరూ! ద్రోహులెవరూ

చెల్లెలా ఓ చెల్లెలా"

రాజ్యం మరణం గచ్ఛామి

రాజ్యం స్మరణం హత్యామి"

నిధి చాలా సుఖమూ.... రాజ్య సన్నిధి

చాలా సుఖమా" [ప్రసేన్ సర్వసం–పుట:314]

అంటూ పేరడీలతో రాజ్యాన్ని, రాజ్య దౌష్ట్యాన్ని, రాజ్య క్రౌర్యాన్ని, రాజ్య హింసను చెప్పారు. రాజ్యం బలపడేకొద్దీ పాలన నిరంకుశత్వ, నియంత శక్తిగా తయారవుతుందని ప్రసేన్ వ్యవస్థలో వున్న లోపాలను వ్యంగ్యంగా చెప్పడం జరిగింది.

### 3.4.8. మానవత్వం :

ప్రాచీన సాహిత్యంలో మానవతా దృక్పథం ఉన్న పద్ధతి వేరు. ఆధునిక కాలంలో దానికి భిన్నంగా ప్రదర్శింపబడింది. అంటే ఆధునిక సాహిత్యం ఎక్కువ భాగం మానవ మనుగడ ఆధారంగా సృష్టింపబడింది. అందులో మానవత ముఖ్య భూమిక వహించింది. అలాంటి సహజత్వమే బహుకాలం మానవుల హృదయాలలో స్థిరంగా ఉంటుంది. ఈ విధమైన కోణంలో అభ్యుదయ సాహిత్యం కొనసాగింది. నేడు సమాజంలో మానవీయ

విలువలకు చోటు లేకుండా పోయింది. స్వార్థం, అసూయ మనిషిని యంత్రంలా మార్చేసి సాటిమనిషిని కూడా గుర్తించలేని విధంగా చేస్తున్నాయి.

మనుషుల మధ్య ఉండాల్సిన ఆప్యాయతలు మాయమవుతున్నాయి. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలవుతున్నాయి. మనుషులు యాంత్రికంగా మారుతున్నారు. ప్రపంచీకరణ మనస్తత్వాలను చుట్టిముట్టి సంబంధాలను తెంచేస్తుంది. ఆర్థిక సంపాదనలోపడి మనిషి మానవీయ విలువలను వదులుకోవడమే కాకుండా కుటుంబ సంబంధాలను పరిత్యజిస్తున్నాడు.

కవి 'తాతయ్య చేతి కర్ర' కవిత మానవ దృక్పథంతో రాసిన కవిత. వృద్ధుడైన తాతయ్యకు ఆసరాగా వున్న చేతికర్రను ఉపయోగాన్ని వర్ణించిన తీరు ఈ కవితలో కనిపిస్తుంది.

" ఎన్నిక సందేహాలను మోసిందో
ఈ చేతికర్ర
ప్రశ్నార్థకంలా వంగిపోయింది
గుప్పెడు బొగ్గుల్ని గుండెల్లో దాచుకుని
తాతయ్య వన్నెముకై ఒరిగిపోయింది
ఎత్తుపల్లాల మృత్యు విశ్రాంతిని తడుముకుంటూ
ఆగమ్యానికి నిర్లిప్తంగా సాగనంపే
కట్టుడు కన్ను ఈ చేతి కర్ర
" నా వయసు పూసిన కొమ్మ
నా కోసం కట్టెగా మారిన గాంధారి"
అంటూ చేతికర్ర తల నిమిరేవాడు తాతయ్య
నిమిరిన చేతుల్లో తన తలను ఉంచి
గబగబా ముందు నడుస్తూ
దారిచూపే జోడయిందీ ఈ చేతికర్రే " [ప్రసేన్ సర్వసం –పుట: 258]

వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరికి చేతి కర్ర అనేది అవసరం ఏర్పడుతుంది. ఆ చేతికర్ర సహాయంతోనే వారు నడవగలుగుతారు. అ చేతికర్ర లేకుంటే ఆ వయసులో ఏ పని చేయలేరు. ఆ చేతికర్రే వారికీ ఆధారం. ఎన్నెన్ని బాధలు, సందేశాల ప్రపంచంలో ఆ చేతికర్ర వృద్ధులకు

ఆసరాగా ఉంటుంది. తమకు తామే స్వయంగా ఆ కర్ర సహాయంతో నిలబడగలరు నడవగలరు. ఆ వయసులో చేతికర్ర తప్పనిసరి అవసరం ఉంటుందని అందుకే కవి 'కట్టెగా మారిన గాంధారి' అంటూ చేతికర్రను చెప్పడంలో ఎంత మానవీయ కోణం దాగివుందో ఈ కవితలో కనిపిస్తుంది .

"తాతయ్య లేకున్నా
నిన్న మొన్నటి దాకా పాతింటి అటకమీది
చేతి కర్ర కడుపులో
తాతయ్య గుండె భద్రంగానే ఉంది
చివరకు
కొత్తింట్లో పాలు పొంగిన పొయ్యిలో
మంటయింది ఈ చేతి కర్రే
ఎన్ని కన్నీళ్ళను దిగమింగిందో ఈ చేతికర్ర
ఇల్లంతా పొగకమ్ముకుంది" [ప్రసేన్ సర్వసం–పుట:259]

వృద్ధాప్యంలో ఉన్నవారికి బిడ్డలు తోడుగా నిలబడాల్సిన సమయానికి పట్టించుకోకుండా వారిని తిడుతూ కసురుకుంటారు. వారి పనులను చేయడానికి సాహసించరు. అటువంటి సమయంలోనే వారికి కర్ర సహాయాన్ని పట్టుకోవాల్సి వస్తుంది. చేతికర్ర ఒడిలోనే ఆ బాధలను దిగమింగుతారు. ఆ కర్ర సాయంతోనే వారు పనులు చేసుకోగలుగుతారు. 'ఆటక మీద ఉన్నటువంటి ఆ చేతికర్ర పాత ఇంటిలో భద్రంగా ఉంచారు. ఎపుడైతే కొత్త ఇంటికి వెళ్ళినప్పుడు ఆ చేతికర్ర పొయ్యిలో మంట అయిందంటూ' కవి తాతయ్య మరణాన్ని కన్నీటి భారంగా చెప్పారు. తాతయ్య లేనప్పటికీ అ చేతికర్రను చూస్తే తాతయ్య తమతో ఉన్నారనే ఒక భావనను చెప్పారు. సమాజంలో వృద్ధులను ఆసరగా నిలబడే చేతికర్ర గొప్పతనాన్ని మానవతా దృక్పథంతో వివరించారు.

'రెంద్రెండ్లు రెండు' కవితలో మనుషుల మధ్య బేధాన్ని చెప్పారు.

" ఒక పువ్వు కొన్ని ముళ్ళు మాట్లాడుకున్నాయి
మొక్కలన్నీ గాయపడ్డాయి
ఒక చినుకూ ఒక కిరణం పోట్లాడుకున్నాయి
హరివిల్లు నిట్టనిలువునా విరిగింది

గాలి అలలూ వెదురు పొదలూ పెనవేసుకున్నాయి
సన్నాయి పాట కన్నీళ్లను దిగమింగింది
చీకటి మెరుపూ బెదురు భయమూ జంటకట్టాయి
మిణుగురు భుజం తట్టివెళ్తోంది
మనిషి మనసూ మానసి మనుషుడూ కలిసి పొదిగారు
గుండె పిగిలి రెండు నదులు నేలరాలాయి
జాహ్నవీ జాహ్నవీ నీ చెవులన్నీ మూసేయి
ఇద్దరు మనుషులు కల్సి మెల్సి మసిలారు ! "[ప్రసేన్ సర్వసం –పుట 190]

సమాజంలో మనిషి మరొక మనిషిని పట్టించుకునే స్థితిలో లేదు. ఎవరి జీవితంలో వారు నిమగ్నమై వున్నారు. మానవత్వం లేని సమాజంలో జీవిస్తున్న కాలం ఇది. అనునిత్యం ఒకరిపై మరొకరికి ఒర్వలేనితనం, ఈర్ష, కుట్రలతో పెనవేసుకుంటున్న పరిస్థితి. ఈ తరుణంలో మానవ జీవన మనుగడా ఎలా సాధ్యపడుతుంది? మానవత్వం లేని రాక్షస సంహార జీవన చట్రంలో మనిషి మనిషిని కలుపుకొలేక పోతున్న పరిస్థితి మనషుల మధ్య అంతర్యాన్ని చెప్పడం జరిగింది. మానవ సంబంధాలు లేని ఈ చీకటి సమాజంలో మనిషి కురుకుపోతు జీవిస్తున్నాడని అహంకారం, అధికారం, డబ్బు ఇవన్నీ మనుషుల మధ్య బేధాన్ని సృష్టిస్తున్నాయని క్రమంగా మనిషి మానవత్వం లేకుండా సమాజంలో జీవిస్తున్నారని కవి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

'శత్రువుకో ప్రేమలేఖ' కవితలో ఆర్ద్రత, మనషుల పట్ల మమకారం కనిపిస్తుంది.

" అద్సరేకానీ మనం ఎందుకు ఘర్షణ పడుతున్నామో నీకైనా తెలుసా
నన్ను నువ్వో నిన్ను నేనో ఎవరు ఎవర్ని చంపినా ఆత్మహత్యే కదా !
గుండెలో చెలమ తవ్వుకుని ఏతమెత్తిన బండెడంత ప్రేమ నిసర్గ ఏదీ
నేల బుగ్గలను బూట్ల పాదాలతో చిదిమేయడం ఏం న్యాయం చెప్పు!"

[ప్రసేన్ సర్వస్వం–పుట:183]

సమాజంలో నిత్యం అనేక పరిణామాలు జరుగుతున్నాయి. అందులో మనిషి సంఘర్షణ పడుతూ వున్నాడు. ఎందుకి సంఘర్షణ? దేనికోసం? ఎవరు ఎవరిని చంపిన ఆత్మహత్యల్లే కదా! అంటూ మనిషి మనిషిని చంపకోవడమే జరుగుతున్న వ్యవస్థలో మనిషి స్థానం ఎక్కడ ఉంది. అధికార దూరహంకారంతో చిదిమేయడం ఎంత అన్యాయం?

సమాజంలో మనుషుల ప్రవర్తనలో మార్పు లేని తీరును కవి ప్రశ్నిస్తున్నాడు. మానవత్వం లేని సమాజం హింసకు కారణమౌతుంది. ప్రపంచ దేశాల యుద్ధం వల్ల హిరోషిమా లాంటి దేశాలు అన్యాయంగా దేశ రాజకీయాలకు బలైపోయాయి. అందుకే కవి సంఘర్షణలు దేనికోసం అంటూ మనిషి జీవితాన్ని ఆవిష్కరింపజేశారు.

'శవ పరీక్ష' కవితలో సమాజంలోని మనిషి జీవనం గురించి చెప్పడం జరిగింది.

" మరో మూడొందల ఏళ్లకు గానీ ఈ భూమ్మీద మనిషి పుట్టడని కోతుల అంచనా. తను విసిరిన బూమరాంగ్ తనకే తగిలి దేవుడు భూతమవుతాడు. చేపల్ని ఎరవేసి జాలరిని పట్టింది సముద్రం. ఉప్పునీటిలో వల తనను తానే నానుకుంది. గుడిసెలో లాంతరు పట్టపగలే పారిపోయింది. ఒకడి వెనుక ఒకడు నిలబడి రెండ్రూపాయల స్మగుల్డ్ ఎర్రచందనం కొంటారు. చిల్లుకుండలో ప్రతిరాత్రీ కన్నీళ్ళు నిండుతుంటాయి"

[ప్రసేన్ సర్వసం –పుట:206]

సమాజంలో మనిషి జీవనం దేనిమీద ఆధారపడుతుందంటే ఆర్థిక వ్యవస్థ అనే చెప్పాలి. ఆర్థిక వ్యవస్థలో మనుషులు కొట్టుమిట్టాడుతూ మనుషులుగానే మరచిపోతున్నారు. డబ్బు అనే మాయజాలంలో మనిషి తనని తాను మరిచిపోయి చేయకూడని పనులు చేస్తున్నారు. అనేక ఆసాంఘిక కార్యకలాపాలలో భాగం అవుతూ అన్యాయంగా దిగజారుతున్నారు. అసూయతో, ఈర్ష్యతో రగిలిపోతూ మరొకరి దాహించుకుపోతున్నాడు. ఇటువంటి అనేక హింసాత్మకమైన చర్యలు సమాజాన్ని భ్రష్టు పట్టించే పరిస్థితి సమాజంలో ఏర్పడిందని చెబుతున్నారు కవి. మరో మూడు వందల ఏళ్ళకు గాని మనిషి పుట్టడని, మానవత్వం లేని సమాజంలో మనిషి పతనమైపోతున్నాడని కవి చెబుతున్నాడు.

## 3.4.9. సాంకేతికత:

ప్రస్తుత కాలంలో సాంకేతిక రంగం మన జీవితాలను సమూలంగా మార్చివేస్తుంది. కని విని ఎరుగని రీతిలో సాంకేతిక రంగంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ సమాచార సాంకేతిక యుగ ఫలాలను భవిష్యత్ తరాలకు అందించడానికి శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఆధునిక నాగరికత అభివృద్ధికి సాంకేతికత గొప్ప సహకారాన్ని అందిస్తుందని చెప్పవచ్చు. సాంకేతిక సామర్థ్యంగా వున్న దేశాలూ ఆర్థికంగా బలంగా మారుతున్నాయి. ఆధునిక కాలంలో సాంకేతిక విజ్ఞానం భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని చెప్పవచ్చు. సాంకేతిక రంగాన్ని గురించి కవి తన కవితలో ఈ విధంగా ప్రస్తావించారు.

"హమ్ యాప్ కె హై కౌన్" కవిత కంప్యూటర్ సాంకేతిక దృక్పథాన్ని సంబంధించింది కవిత.

"నీ ఎనభై ఏళ్ళను యాపులోకి నెట్టేస్తే
నువ్వే యువ తోపూ యంగ్ తో పున్నరా..
అన్నింటికీ యాపులే
యాప్ హీ జీవన్ హై యాప్ హీ జీత్ హై
యాప్ లోనే సత్యముంది
నిత్యమూ యాపు ఉంది
కిల్లర్ యాపూ హారర్ యాపూ
లవ్ యాపూ లవ్ మేకింగ్ యాపూ
నవ్వుల యాపూ కన్నీళ్ళ యాపూ
సబ్ చెల్తా హై సబ్ మిల్తా హై" [ఎవరికి వర్తిస్తే వారికి-పుట:71]

ప్రపంచమంతా కూడా ఆధునిక సాంకేతిక టెక్నాలజీతో నడుస్తుంది. ప్రతిదీ యాప్లతోనే జరుగుతున్నాయి. యాప్ ద్వారా అందహీనుడిని అందగాడిలా, మిస్ ఇండియాగా, వృద్ధుడిని యుక్త వయసువాడిగా, సన్నగా ఉన్న వారిని సిక్స్ ప్యాక్ ఇలా ఎన్నో రకరకాల విషయాలను క్షణాలలో యాప్లతో మార్చేస్తున్నారు. ప్రతిదీ యాప్ ద్వారానే చేసుకునే విధానం టెక్నాలజీల రూపొందించడం జరుగుతుంది. ఇటువంటి అన్ని యాప్ ఉన్నప్పుడు, మనిషిలో మానవత్వాన్ని గురించి చెప్పినప్పుడు మానవత్వాన్ని సంబంధించిన యాప్ లేవని, ఇంకా ఎందుకు రాలేదంటూ కవి సామాజిక కోణంలో మనుషుల పట్ల పెరిగిపోతున్న అసహనాన్ని వ్యక్తం చేస్తూ మానవత్వం లేకుండా ఉన్నాడని మానవత్వానికి సంబంధించిన యాప్లు రావాలని ఆశిస్తున్నాడు.

"అద్సరే గానీ ఇంతచేసి నిర్భయాలోచనల్ని బొందపెట్టే
యాపెందుకు లేదూ...
ఆ పసిబిడ్డని చిదిమేసే మగబుద్దిని తెగనరికే
పెందుకు లేదూ..
ముళ్ళ మాటలను వెన్నెల పూలుగా మార్చే
యాపెందుకు లేదూ..

మనసు మురికినీ మెదడు వెకిలినీ కడిగేసే

యాపెందుకు రాదూ..

దుఖం లేని కన్నీళ్ళు రాని వేదన తెలియని

లోకాన్నిచ్చే యాపూ నువ్వెక్కడ

పాస్వర్డ్ లేని లాకవ్వని హాంగవ్వని అబద్ధం కాని

ఓ మానవీయ యాప్ ఏదీ" [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:71]

అన్నింటి మార్చే శక్తి యాప్ లకు వచ్చాయి కానీ, చెడు ఆలోచనలని అంతమొందించే యాప్ ఎందుకు రాలేదు. అలాగే పసిబిడ్డలను హత్యచారం చేసే మగబుద్ధిని నరికే యాప్ ఎందుకు లేదని, మనస్సులో పేరుకుపోయిన మురికి ఆలోచనలు కడిగేసే యాప్ లేవని, దుఃఖం రానీయకుండా చేసే యాప్ లేవని కవి మానవీయ కోణంలో సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని చెడుని అంతమొందించడానికి యాప్ రావాలని కవి చెబుతున్నాడు. కోరికలను, దుర్మార్గాలను, వైపరీత్యాలను అంతమంచి యాప్ లు ఉంటే బాగుండేదని కవి సామాజిక నేపథ్యంలో చెప్పడం జరిగింది.

"మానస షట్ డవున్" అనే కవితలో మనిషికి, మెదడు ఉన్న సంబంధాన్ని కంప్యూటర్ భాషలో వర్ణించారు.

"మనసెప్పుడూ ఆఫ్ లైన్లో

మెదడుతో డిస్కనెక్టివిటీ కోసం

రెండరింగ్ అవుతూనే వుంటుంది.

ఆలోచన టాంపరింగ్ అయేందుకు

బగ్ ని మింగి

హ్యాక్ అవుతూనే వుంటుంది

అంతరాత్మ ప్రోగ్రామింగ్ సేవ్ కాని

జీరో వన్ జీరో సహిత డాట్ ల కుప్పతో

హ్యాంగ్ అవుతూనే ఉంటుంది " [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:65]

మనం ఏదైనా విషయాలను ప్రస్తావించేటప్పుడు కొన్ని కోడింగ్ లాంగ్వేజ్ లో మాట్లాడడం జరుగుతుంది. ఇతరులకు అర్థం కాకుండా అలాగే సమాజంలో బహిర్గతం చేయలేని కొన్ని మాటలను కోడ్ లాంగ్వేజ్ లో చెప్పడం జరుగుతుంది. కవి కూడా ఈ

కవితలో మనసుకు మెదడుకు సంబంధించిన విషయాలను సాంకేతిక పరిభాషలోనే చెప్పారు. ఈ రకమైన ఆలోచన, కొత్త అనుభూతి ప్రసేన్ కవిత్వంలో కనిపిస్తుంది. మనిషి మనస్సు, ఆలోచనలను, అంతరాత్మలను, గుండె చప్పుడులను, కోరికలను కంప్యూటర్ లాంగ్వేజ్ తో చెప్పడం నూతన పద్ధతి నిర్మాణం ఈ కవితలో ప్రసేన్ శైలికి నిదర్శనంగా చెప్పవచ్చు.

## 3.4.10. యుద్ధాలు:

'తెరవకూడని తెలుపు' యుద్ధాన్ని గురించి వివరించిన కవిత.

"యుద్ధమంటే
వీరమాతల వీరపత్నుల కార్ఖానాకదా
అంది అమ్మ దుబం
చావు భయంలోంచి
పుట్టెడు ప్రేమ పుట్టుకొస్తోంది
అంటోంది సైనికుడి భావుకత్వం
వద్దోద్దు అదొక సాతాను, శాటనూ
నసిగాడు మతపెద్ద
నెత్తురేమిటి మనిషి కంపుకొడుతోంది
అంది యుద్ధపిపాసి ఆకలి
దేవుడు దయ్యంతోనూ
ఇద్దరూ కలిసి మనిషితోనూ కలబడడమే యుద్ధం [ప్రసేన్ సర్వసం–పుట:296]

యుద్ధం దేశాల మధ్య శాంతిభద్రతను రక్షించడం కోసమే. యుద్ధంలో సైనికులు మరణ త్యాగాలకు విరోచిత పోరాటం చేస్తారు. ఎంతోమంది తల్లులకు తీరనిగాయాలు, భార్య పిల్లల ఆర్తనాదాలు యుద్ధం వల్ల సంభవిస్తాయి. దేశ రక్షణ కోసం తప్పని పరిస్థితిలో యుద్ధంలో చావడానికి వెనకాడని సైనికులు వీరోచిత పోరాటాలు చేస్తారు. యుద్ధంలో గెలుపోటములతో నిమిత్తం లేకుండా ఇరు పక్షాలు తీవ్ర కష్టనష్టాలకు గురవుతాయి. యుద్ధం చేసే గాయాలు మానడానికి చాలా కాలం పడుతుంది. విశ్వం కుగ్రామమైన ఈ ఆధునిక యుగంలో ఏ మూలన ఏ చిన్నపాటి ఘర్షణ జరిగినా దాని ప్రభావం మిగతా ప్రపచమంతటిపైనా పడుతుంది. అత్యధిక ప్రజానీకం బతుకులను ఛిద్రం చేసే ఈ వినాశకర యుద్ధాలు కొందరికి మాత్రం లాభాల పంట పండిస్తాయి. యుద్ధంలో దిగిందెవరో,

యుద్ధాగ్నిని రాజేస్తున్నదెవరో అర్థమైతే యుద్ధం వల్ల లబ్ధి చేకూరేదెవరికో అవగతమవుతుంది. లిబియా, ఆఫ్ఘనిస్థాన్, ఉక్రెయిన్ ఇలా ఆధునిక ప్రపంచ రాజకీయ చరిత్ర అంతా యుద్ధాలతో కూడిన పెట్టుబడిదారి దేశాల దురాగతాలే అని చెప్పవచ్చు.

## 3.4.11. కరోనా ప్రభావం :

ప్రపంచ విపత్తుగా సంభవించిన కరోనా ప్రభావం అన్ని జీవన, సాంకేతిక రంగాలపై పెను ప్రభావాన్ని చూపించింది. ఒక విధంగా జీవన పరిస్థితులు అన్ని దుర్భరంగా మారాయి. ప్రపంచం కూడా ఆర్థికంగా పెను సవాళ్ళను ఎదురుకుంది. ఈ భయంకరమైన పరిస్థితిలో మనిషి మనుగడ అసాధ్యం అనుకున్నారు. కానీ కాలంతో పాటు ప్రతి ఒకటి మారుతుందని శాస్త్రవేత్తలు నిరుపించగల్గారు. కారోనా కాలంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారాయి. ఈ కారోనా కాలం నాటి జీవన పరిస్థితులను గురించి కవి ఈ 'పిక్చర్ అభీ కుచ్ బాకీ నహి హై దోస్త్' అనే కవితలో కరోనా గురించి వివరించారు.

"ఆసుపత్రులలో గతరోగుల ఆత్మలే
మందులచీటీలు రాస్తుంటాయి
మార్చురీకి చుట్టపుచూపుండదని
మృతదేహం గుండెతట్టి హామీ ఇస్తుంది
సేవల త్యాగాలను తట్టుకోలేక
వైరస్ సహజీవనాన్ని తెంపుకుని
వ్యాధికి మాస్క్ కట్టేసింది
ఐసోలేషన్ వెలిని భరించిన
సామాజిక దూరం
మనిషి వెకిలితనాన్ని కావులించుకుంది" [ఎవరికి వర్తిస్తే వారికి-పుట:84]

ప్రపంచమంతా తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్న పరిస్థితి అందరికీ తెలిసిందే. సాధారణంగా ఎప్పుడైనా ఏదైనా ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఏవో కొన్ని దేశాలకు, రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉండేది. కానీ ప్రస్తుతం వచ్చిన కరోనా సంక్షోభం ప్రపంచంలో అందరికీ మీద ప్రభావం చూపుతూ, అందరినీ విపత్తులోకి నెట్టివేసింది. ప్రపంచ యుద్ధాలు జరిగినప్పుడు కూడా అన్ని దేశాల ప్రభావం లేదు గాని వైరస్ ప్రభావం ప్రపంచం మొత్తంపై పడిందని చెప్పాలి.

మహమ్మారి కరోనా వల్ల మనిషికి, మనిషికి సామాజిక దూరం పాటించడం, ఐసోలేషన్ లో జీవించడం, అనాధలుగా చనిపోవడం వంటివి వైరస్ ప్రభావం వల్ల జరిగింది. మాస్కులు వేసుకునే తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటరానితనం జీవించడం జరిగింది. కరోనా వైరస్ నియంత్రించేందుకు పోలీసులు, వైద్యులు, మునిసిపాలిటీ వర్కర్ ఎంతోమంది శ్రమించారు. వైరస్ బారినపడి మరణిస్తే అంటరానివానిగా, ముట్టుకోకుండా అనాధ శవాలుగా పారేసిన దుస్థితి వచ్చింది. సమాజంలో కరోనా వైరస్ మనషుల జీవితాలను చిన్నభిన్నం చేసినటువంటి పరిస్థితి కవి చెప్పడం జరిగింది.

'ఎవడి చావు వాడిదే' ఈ కవితలో కూడా కరోనా వైరస్ గురించి చెప్పడం జరిగింది.

"సమూహానికీ ఏకాంతానికీ నడుమ
క్రిమినడకలో శ్వాసకు తడబాటు
తన చేష్టలే తన మరణవాంగ్మూలాలని తెలిసీ మనిషి ఆత్మహత్య
ఐసొలేషన్లో లబ్ డబ్ లు
మృత్యుస్తుతిగీతాలకు రాగాలు కూరుస్తున్నాయి
మురికి మరణం వాక్సిన్ తో కరచాలనానికి నమస్కారం పెట్టి
సగం జీతం అడిగింది.
లాక్డవున్లో పనిముట్లు కదల్లేక
ఆకలిచావుతో సహజీవనాన్ని వెతుక్కుంటున్నాయి "

[ఎవరికి వర్తిస్తే వారికి–పుట:86]

ప్రపంచాన్ని గడగడలాడించిన వైరస్ కరోనా. ఈ కరోనా వైరస్ వల్ల మనిషికి మనిషికి సామాజిక దూరం పెరిగింది. మాస్కులతో గడపాల్సిన స్థితి. మృత్యువు వెంటాడింది. శవాలు గుట్టలు గుట్టలుగా రాలిపడ్డాయి. అంతుచిక్కని వ్యాధి మనిషిని దాహనం చేశాయి. కొన్ని జీవితాలు ఐసోలేషన్ లోనే భయానికి గుండెలు ఆగిపోయిన పరిస్థితి. కర్ఫ్యూ నీడలో ప్రజలు జీవనోపాధి లేక ఇళ్లకే పరిమితం కావడంతో, పేదరికంలో ఆకలి చావులు, ఆర్తనాదాలు, ఎక్కడిక్కడే మరణాలు సంభవించాయి.

"రాజ్యం చేతులెత్తేసి
తాళంచెవులను క్వారెంటైన్ క్లోరోక్విన్లోకి తోసిరాజంటే
బతుకు సునామీ సడలింపులు

పరీక్షలకు నో చెప్పాయి

మాస్క్ మొహంమించి తీసి ముక్కుకూ నోటికీ కట్టుకుంటే

బుద్ధి శానిటైజ్ అయి వైరస్ వైరం తెల్లజెండా ఊపుతుంది.

కాళ్ళకు దూరాలు లొంగిపోయి మైలురాళ్ళకు చెప్పులు తొడిగాయి

ఊళ్ళమధ్య కంచెల్లో ఆలింగనాలు చిక్కుకుని

ఆత్మదుర్భర వెలి సడలింపులు నటిస్తున్నాయి " [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:86]

కరోనా కాలంలో ఎక్కడి ప్రజలు అక్కడే ఆగిపోవడం జరిగింది. వలస ప్రాంతాలకు వెళ్లిన వారు తిరిగి తమ ప్రాంతానికి వెళ్లే క్రమంలో ఆకలితో మరణించిన పరిస్థితి వచ్చింది. కాలినడకన వేల దూరాలు లెక్క చేయకుండా రాత్రింబవళ్ళు నడుస్తూ ఎన్నో కష్టాలు పడాల్సిన దుస్థితి వచ్చింది. ఒక ఊరికి మరొక ఊరికి కంచెలు వేయడం జరిగింది. అటువంటి సంక్షోభంలో రాజ్యం కూడా మనోధైర్యం తప్పా, ప్రజల కష్టాలను తీర్చే లేకపోయింది. మాస్కులతో, శానిటైజర్లతో జీవితం గడపాల్సిన దుస్థితి సమాజంలో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. కరోనా సంక్షోభంలో సామాన్య మానవుడి జీవితాన్ని చెప్పారు.

## 3.4.12. ప్రతీకాత్మకం :

'రోడ్డు' కవితలో రోడ్డు ప్రత్యేకతను చెప్పారు. రోడ్డు అంటే కేవలం నడిచే దారి కాదు అనేకమంది జీవితాలు రోడ్లమీద ఆధారపడి ఉంటాయని సామాజిక కోణంలో రోడ్డు గురించి ఆవిష్కరణ చేశారు.

" ఏరియల్ షాట్ లో

దారి కనుక్కోండి చూద్దాంలా

చుట్టూ చుట్టుకున్న త్రాచు

ఉదయం చేతులు చాచి

చీకటి తొలగిస్తే

ఒళ్ళు విరుచుకుంటుంది రోడ్డు" [రక్తస్పర్శ–పుట: 66]

కవి ప్రసేన్ రోడ్డును వివిధ అంశాలను ఆధారభూతులుగా చిత్రిస్తే, రోడ్లను అజంతా మృత్యువుకు, మృత్యు అస్తిత్వానికి ప్రతీకగా తీసుకొని కవిత్వకరించారు. అజంతా కవి రాసిన 'స్వప్నలిపి' కావ్యంలో 'రోడ్లుకు నమస్కారం' కవితా ఖండికలో ఇలా అంటున్నాడు కవి–

'రోడ్లు నా ప్రాణం

రోడ్లు నా రహస్య సంకేతాలు
రోడ్లు నా జీవన వ్యాకరణం
రోడ్లు నా సర్వస్వం
రోడ్లు నా ఇతివృత్తం
రోడ్లు లో నా చందస్సు
రోడ్లు నా నిఘంటువు" [రక్తస్పర్శ–పుట:194]

అంటూ రోడ్డు గొప్పతనాన్ని వివరించారు.

అలాగే ప్రసన్ రోడ్డుమీద రాసినటువంటి 'రక్తస్పర్శ' కవిత్వ సంపుటిలో ఇలా చెప్తున్నాడు. రోడ్డంటే ఇడ్లీబండివాడు, పాన్ షాప్, మందుల షాప్, పుట్ పాత్ మొదలైన చిన్న చిన్న వ్యాపారులు జీవనం కొనసాగిస్తారు. ఎంతోమందికి రోడ్డు ఆసరాగా వుంటుంది. రోడ్డు ప్రత్యేకతను చాటుతూ సమాజంలో మధ్యతరగతి ప్రజల జీవన విధానం రోడ్డు మీదనే ఆధారపడి వుంటాయి. అటువంటి రోడ్డు మీద కవిత్వంగా మలిచిన తీరు కవిత శైలికి నిదర్శనంగా చెప్పవచ్చు. రోడ్డును ప్రతీకగా తీసుకోని సామాజిక కోణంలో ఆవిష్కరణ చేశారు.

" రోడ్డు శీలంలేని పతివ్రత
జర్దాకిళ్ళీ మరకల పుట్టుమచ్చలు
మతం కత్తికార్చిన రక్తపు పెట్టు మచ్చలు
రోడ్డు స్దన్యాన్ని పీల్చి ఓరాయి బలిస్తే
దేవత వెలిసిందని మూర్ఖత్వం
పసుపు కుంకుమార్చనల కారం పూస్తే
రోడ్డు డ్రైనేజి కళ్ళతో ఏడ్చింది" [రక్తస్పర్శ–పుట: 66]

మతం పేరిట జరుగుతున్న మూఢత్వాన్ని విమర్శించారు కవి. మనిషి రోడ్డు మీద ఒక రాయి పెట్టి కుంకుమ,పసుపు చల్లితే రాయిని దేవుడిగా పూజిస్తారు. మనుషుల్లో మూఢత్వం ఇంకా పోలేదని చెప్పాలి. నేటికి కూడా ఇటువంటి విగ్రహారాధన చాలానే జరుగుతూనే ఉన్నాయి. రూపం లేకుండా దేవుడిని సృష్టిస్తున్నారు. కానీ మనిషిని మనిషిని పట్టించుకోకుండా మూర్ఖత్వంలో తనను తాను దహించుకుంటున్నాడని గాని మనుషులను మనిషిగా చూడలేకపోతున్న పరిస్థితి చెప్పారు. రాయికి ఇస్తున్నటువంటి ప్రాధాన్యత మనిషికి ఇవ్వడం లేదని చెబుతున్నారు.

" రోడ్డు గుండెల్లో గునపాల్దింపి
మంత్రులకు స్వాగతం పలుకుతాయి.
జెండాలు
రోడ్డొక పెద్ద సోషలిస్టు
రూపాయి నోటుకు
చెమట బొట్టుకూ
పేవ్ మెంటే సరిహద్దు
నినాదం నల్లబాడ్జి తొడుక్కొని
గుంపుగా సాగుతుంది" [రక్తస్పర్శ-పుట:66]

రాజకీయ నాయకులు గురించి వివరిచిన కవిత. ఎన్నికలలో భాగంగా నాయకులు రోడ్లపై రోడ్ షోలు, ప్రచారాలు ఎన్నికల భాగంగా జెండాలు రోడ్లపై పాతేయడం జరుగుతుంది. రోడ్డు వారికి జనాన్ని ఏకం చేస్తూ ఉందంటూ రాజకీయ నాయకులను గురించి చెప్తున్నారు. రోడ్డుని ఏ విధంగా వారు ఉపయోగించిన తీరును చెప్తున్నారు. చూడగలిగిన మనసుంటే రోడ్డు ఒక మహాకావ్యం, దివ్యదృశ్యం అని అంటున్నారు కవి. సామాజిక నేపథ్యంలో రాసిన కవి ప్రసేన్ రోడ్డు మీద జీవితాలను గురించి వివరించారు.

## 3.5. ప్రసేన్ కవిత్వం– స్త్రీ దృక్పథం :

సమాజంలో స్త్రీ అన్ని రంగాల్లో ముందు ఉన్నారు. కానీ పురుషాధిక్య ప్రపంచంలో వారికంటూ ప్రత్యేక స్థానం లేకుండా పోతుంది. సామాజికంగా, రాజకీయకంగా, ఆర్థిక పరంగా స్త్రీ అణిచివేతకు, దోపిడీకి గురి అవుతుందని భావించవచ్చు. అణిచివేతకు గురి అవుతున్నా స్త్రీ విముక్తి కోసం తపన పడుతుంది. స్వీయ చైతన్యాన్ని, ఆత్మాభిమానాన్ని స్వేచ్ఛను కోరుకుంటుంది స్త్రీ.

సమాజంలో స్త్రీ పడుతున్న కష్టాన్ని చూసి కవి ప్రసేన్ స్త్రీ దృక్పథంతో స్త్రీల పట్ల బాధ్యత, కరుణ, స్నేహాన్ని తన కవిత్వంలో చూపించారు. ప్రసేన్ కవి ఒకచోట 'నాకిద్దరు తల్లులు' అని అంటారు. తన తల్లిని, భార్యని ఒకే దృక్పథంతో చూడడం గమనిస్తే ప్రసేన్ కి స్త్రీల మీద ఎంత గౌరవం వుందో తెలుస్తుంది. అందుకే ప్రసేన్ కవిత్వంలో స్త్రీ పడుతున్న పరిస్థితిని వివరించారు.

### 3.5.1. మధ్య తరగతి స్త్రీ జీవన చిత్రణ:

'చెవుల సంతలో' కవితలో ఇరికింట్లో కాపురం చేస్తున్న స్త్రీల బాధలను తనదైన దృష్టి కోణం నుంచి వివరించారు కవి ప్రసేన్.

" ఈ మంచం
భూమిలోకి కూరుకుపోతే బావుండు
ఆ కదలికల్లో
ఒక సిగ్గు ఒక ఇరుకు
దేహమంతా ముడి వేసుకుని
ఒకే మూటగా కట్టుకుని
నాపైన ఓ బరువు ఒక అబాధ్యత
ఆపై చెవులు రిక్కిస్తున్న అందరూ
నేనేమో కిందెక్కడో పాతాళంలో
ఉత్తి మంచం మూలుగులా మిగిలి
వెక్కిళ్ళలా పగిలి
సుఖాన్ని శబ్దంగా విస్తరిస్తూ పంచి పెడుతూ
కిర్ క్రిరు కిర్ కిర్ ర్
ఇతనేమిటి... నా దేహాన్ని శబ్దదృశ్యం చేసి నన్నొక బహిరంగ తాత్పర్యాన్ని
చేసి సిగ్ సిగ్గు మనసుకీ దేహానికీ
శబ్దాన్ని గదిలో కట్టేసే నా పిచ్చిగానీ పగలంతా గది తూములను ఎంత మూసినా
తలుపు సందులను పూడ్చినా తూములు ఛిద్రాలు మనసుకు కదా!

[ప్రసేన్ సర్వస్వం–పుట:232]

మధ్యతరగతి కుటుంబంలో ప్రతి స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. ఆర్థిక అసమానతలపైనే ఆధారపడుతుంది మనిషి జీవితం. అయితే ఈ కవితలో ఇరికింటిలో కాపురాలు చేస్తున్న స్త్రీలు వారి అవేదన ఈ కవితలో కనిపిస్తుంది. సంసారం చేస్తున్న స్త్రీలు తమపై పురుషాధిక్యత సమాజం వారిని పాతాళంలో తోక్కేస్తుందని, అలాగే పెళ్లి అనే తంతులో సాముహిక అత్యాచారం జరుగుతుందని, మంచం శబ్దాలతో తన పరువును బహిర్గతం చేస్తున్నారని స్త్రీలు పడుతున్న ఆవేదనను, సంసార బాధ్యతలను, వారు మోస్తున్న

బరువులను కవి స్త్రీల బాధను ఈ కవితలో చెప్పారు. సాధారణంగా ఇరుకింటిలో పడుకోవడమే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో భార్యాభర్తల సంసారం చేయాలంటే స్త్రీ మనసు ఎంత బాధ పడుతుందో, స్త్రీ మనసు ఎంత చలించిపోతుందో, మగాడికి ఎటువంటి సిగ్గు ఉండదని కానీ ఆ శబ్దాలకు స్త్రీ మనసు గాయం అవుతుందని మధ్యతరగతి కుటుంబంలో స్త్రీలు పడుతున్న ఆవేదనను ఆవిష్కరింపజేసారు.

" ఈ మంచం నోరు
పడిపోతే బావుండ్ను
నేను కింద ఎక్కడో పాతాళంలో
ఆపైన అతనూ సమాజమూ
కరకు శబ్దమూ చప్పుడూ
చప్పుడేకదా అశ్వశక్తి
శబ్దమేకదా భావప్రాప్తి
మంచాలు విరగడమే ఘనకార్యమైనచోట
ఆడతనమంతా గుర్రపు గిట్టల కిందే
సుఖమంటే ఆభావమే ముభావమే
పైనమాత్రం లోకం పట్టనట్టు
అతనూ మనువూ వాత్సాయనుడూ
నా కిక్కడ సామూహిక అత్యాచారం
నేనెక్కడో... బయటెక్కడో
నా చేతుల్తో
కనిపించని సమాజం చెవులు మూస్తూ..." [ప్రసేన్ సర్వస్వం–పుట:233]

స్త్రీలపై పురుషాధిక్యతను చెబుతున్నారు కవి. సంసారం అనే బంధంలో స్త్రీ పాతాళంలో వెళ్తుంది. మగాడు సమాజంలో పైపైనే తిరుగుతుంటాడు. శబ్దమే కదా! అనుకుంటే స్త్రీకి మనసు ఉంది. స్త్రీకి పరువు ఉంది. సంసారం అనేది నాలుగు గోడల మధ్య జరిగే ప్రక్రియ. కానీ ఇరుకు ప్రపంచంలో తన పరువు బయటపడుతుందని స్త్రీ హృదయాన్ని, వేదనను వివరించారు. భార్యాభర్తల కలయికను ఎన్ని విషాదాలు మల్చుకొని వుంటాయో ఈ కవితలో చెబుతూ తెల్లారి అందరి ముఖాలు చూట్టాలంటే సిగ్గుపడుతూ ఏ మాత్రం

పట్టింపలేని మగాడి ఆకలికి బలే ఇల్లాలి మనసును ఆవిష్కరింపజేసారు. భర్తతో సాన్నిహిత్యంగా గడప లేనితనం, లైంగిక జీవిత గోప్యతను కాపాడుకోలేని కఠిన వాస్తవాన్ని కవితగా మలచిన తీరు ప్రసేన్ కవిత శైలికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఉమ్మడి కుటుంబంలో ఇల్లాలి సంసారిక క్రియను రహస్యంగా దాయలేని స్థితిని అద్భుతంగా దృశ్యమానం చేస్తాడు కవి.

## 3.5.2. మాతృత్వం:

'కన్న కొడుకు కన్ఫెషన్' కవితలో తల్లి పట్ల తమ బాధ్యతలను అరకొరగానే నెరవేర్చుతున్న కొడుకులంతా తమ తల్లులు తలుచుకొని బెంగపడక తప్పని స్థితిని వివరించాడు కవి.

" ఎన్నోళ్ళ క్రితమైతేనేం
నేనేకదా మా అమ్మను కన్నది
పురిటి నొప్పులూ పేగు తెగిన బాధా
నాకు మచ్చుకైనా తెలీదు
అన్నీ అమ్మే పడింది
అమ్మను నేనేకదా పెంచిందీ పోషించిందీ
చందమామ రావే జాబిల్లిరావే అని
అన్నప్రాశన ముగించి
పాలబువ్వ తేనేలేదు
అమ్మ చెంగులమీద ధారనై
ఎన్నిసార్లు లాలిపోసానో
జోలపాడి మాయచేసిందీనేనే
బారసాలకు పేరు తెచ్చిందీ అమ్మేకదా
అమ్మకు నేనే పేరు పెట్టాను
అమ్మకు తండ్రిని నేను " [ప్రసేన్ సర్వస్వం –పుట :236]

ఈ కవిత చదువుతున్నప్పుడు పాఠకుడి మనసు కరిగిపోతుంది. ఎందుకంటే తల్లులు పిల్లలను నవమాసాలు మూసి పెంచి వారిని పెద్ద వాళ్ళుగా చేసి ఆ కొడుకు మీదనే ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు బాధ్యతను మరిచిపోయిన కొడుకులను చూసి తల్లి పడుతున్న

ఆవేదనను చెప్పారు. చిన్నప్పుడు పిల్లల్ని ఆకలి ఉంటే అన్నం తినిపించడానికి ఏడుపు ఆపడానికి చందమామను చూపెడుతూ గోరుముద్దలు తినిపిస్తారు. అటువంటి తల్లి ఆశయాలకు నిలవలేని కొడుకుల పరిస్థితిని ఈ కవితలో విరిస్తున్నాడు. బాధ్యతలను విస్మరించి జీవిస్తున్న కొడుకు పరిస్థితిని ఈ కవితలో చెప్పారు.

" ఆ నుదుటి ముడతల్లో
కొట్టేసిన వాక్యాన్నయాను
తప్పటడుగుల్లో దొర్లిపడి
అమ్మ దుఃఖాన్నయాను
జబ్బునపడి అమ్మను మంచంపట్టించాను
దేశాలుపట్టి అమ్మను రోడ్డెక్కించాను
నాన్న జేబులో చేయిపెట్టి
అమ్మను దొంగనూ చేశాను
ఏ పరిహారినికో నేను పాపాన్ని
ఏ శిక్షకో నేను నేరాన్ని "            [ప్రసేన్ సర్వసం–పుట:237]

పిల్లలకి తల్లిదండ్రులు వారి కష్టాలు చెప్పరు. వారు పడుతున్న బాధలు పిల్లలకు తెలియనివ్వరు. నవ్వులతోనే ఉన్నప్పటికీ బాధలను కష్టాల కడలిని, విషవలయాలను దిగమింగేస్తుంటారు. అటువంటి తల్లి వేదనను పట్టించుకోని ఎంతో మంది కొడుకులు బాధ్యత లేకుండా ఉన్నారని 'పురిటి గదిలో అమ్మకు జరిగిన ద్రోహాన్ని నేను, నన్నిక్కడ నాటి పందిరిగా తనను తాను అల్లుకుంది అమ్మ...భూదేవి' అంటూ తల్లి గొప్పతనాన్ని చెబుతూ తల్లిని భూదేవితో పోల్చడం జరిగింది. భూదేవి ఎంత చెడ్డవారిని కూడా ఆదరిస్తున్నట్టే కన్నా తల్లి కూడా కొడుకు ఎంత బాధ్యత లేకుండా వున్నప్పటికీ తల్లి ఓర్పుతో, ప్రేమతో అదరిస్తుందని అంతటి సహనపరురాలు అంటూ తల్లి గొప్ప హృదయాన్ని తెలియపరుస్తున్నాడు కవి.

### 3.5.3. స్త్రీలపై అశ్లీల పద ప్రయోగం:

అనాది కాలం నుండి స్త్రీ పరిస్థితి సమాజంలో చాల దారుణంగా వుంది. స్త్రీల పట్ల సమాజ ప్రవర్తన ఎప్పటికప్పుడు మారుతూనే వుంది. అన్ని కాలల్లోను సమాజంలోనూ స్త్రీల పట్ల ఆంక్షలు ఉంటూనే ఉన్నాయి. సమాజంలో పురుషాధిక్యత ఏర్పడిన నాటి నుంచి స్త్రీలు

శారీరంగా, మానసికంగా పురుషుల కన్నా తక్కువ శక్తిగల వారనే భావం వ్యాప్తిలోనికి వచ్చినది. స్త్రీలకు దేనిమీదా హక్కులేకుండా చేసి అన్నింటిపైన పురుషస్వామ్యం పట్టును సంపాదించుకుంది. సమాజంలో స్త్రీలను బూతుపదజాలంతో తిట్టడం, స్త్రీలకు మాత్రమే తిట్లు వర్తించే విధంగా వుండడం అనేది సమాజంలో కనిపిస్తుంది. స్త్రీలను ఉద్దేశించి తిడుతున్నా సమాజాన్ని కవి ప్రసేన్ తన కవితలో ప్రశ్నిస్తున్నారు.

'భూతద్దంలో భూతర్థం అను బ్రేక్ లెస్ పోయెం' అనే కవితలో అశ్లీల పదజాలాన్ని వాడుతూన్నా సమాజాన్ని ఈ కవితలో చెప్పారు.

"లంజకొడకాలో ఎవరు లంజదుది అతడా ఆమెయా... దొబ్బేయమన్నపుడో దెం తీసి మిం పెట్టి మింగేయమన్నపుడో తిట్టెవరిది బలుపెవరిది అతడిదా ఆమెదా. అశ్లీలాలన్నీ ఆమెవి ఆమెకే ఆమెయే ఐనపుడు అంగాలే ఆగ్రహ పదబంధాలైనపుడు బలిపశువులెవరు ఆమెయా అతడా. తోటి కాపురాన్ని హాక్ చేయడమే కావ్యమైనపుడు బూతు ఓ క్లాసిక్. వావిలోంచి వరసను తీసేయడమే సరసం ఐనపుడు బూతు ఓ మతం"

[ఎవరికి వర్తిస్తే వారికి-పుట:67]

ఈ కవితలో సామాజిక వాస్తవికతను తెలియజేశారు. సహజంగా మాట్లాడుతున్నప్పుడు స్త్రీలను ఉద్దేశిస్తూ తిట్టడం చేస్తారు. అయితే అసభ్య పదజాలాన్ని వాడినప్పుడు కారకుడు స్త్రీనా? పురుషుడా? గమనించదగ్గ విషయం. పురుషుల్ని తిట్టినప్పుడు స్త్రీ సంబంధించిన వారితోనే తిట్టు వస్తుంది. కానీ పురుష సంబంధించిన వాటిలో ఎందుకు తిట్టు ఉండదు. నాన్నకు కాని, అన్నకు కాని, భర్తకు కాని ఎందుకు తిట్టు ఉండదు. ఎందుకంటే స్త్రీలను చూసే తాలూకా భావాలు ఇక్కడ కనిపిస్తాయి.

ఆడవాళ్ళని ఉద్దేశించి బూతు మాట్లాడినప్పుడు బూతులు మాట్లాడకూడదు అనేది కూడా ప్రశ్నే. కాకపోతే సమాజంలో స్త్రీకి హక్కు లేకుండా పోయిందని చెప్పాలి. కవి ప్రసేన్ ఈ బూతులపై కవిత్వం రాయడమే అనేది ఎంత ఆలోచన శక్తి పరుడో అర్థమవుతుంది. సామాజిక కోణంలో నిత్యం వ్యవహారించే, సహజంగా వాడుకునే మాటలు కవిత్వంగా మలిచిన తీరు సామాజిక దృక్పథంలో చెప్పారు.

## 3.5.4. స్త్రీలపై అంటరానితనం :

స్త్రీలకు నెలసరి సమయంలో వారికి మైలగా భావించడం, వారిని దేవాలయాలకి, దూరంగా ఉంచడం సమాజంలో స్త్రీలను అంటరానివాళ్ళుగా చిత్రీస్తారు. కవి ఒక విద్యార్ధినికి

నెలసరి రావడంతో పాఠశాలకి రానీయకుండా బయట ఉంచిన దుస్థితిని మానవీయ కోణంలో స్త్రీల పక్షాన స్పందించడం జరిగింది.

'ఓ నా బట్టా! ముట్టుకో!" కవితలో స్త్రీల బాధలు చెప్పారు.

"అదొక ఎర్రనది.
అదొక అరుణ గంగ
అదొక రుధిర యమున
అదొక నెలసరి బ్రహ్మ
ఇది ఓ తిట్టు ఆత్మ కథ
ఉండచుట్టి చాటుగా దాపెట్టి
విసిరేసిన ప్యాడ్ అనే బట్ట తిట్టు వ్యధ
కోపాన్ని నొప్పినీ
అసహనాన్నీ తిట్టుగా మోస్తున్న ఆత్మ కథ
బడి పీరియడ్ లకీ బాడీ పీరియడ్లకూ
తేడా తెలియని అజ్ఞానాన్ని
ఆమెకు ప్రసాదించిన
మనమ్ కదా అంటరానివాళ్ళం.." [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:73]

మనిషి జ్ఞానం అంతరిక్షం వైపు పయనిస్తున్న తరుణంలో స్త్రీల విషయంలో మార్పురాని సంకుచితత్వాన్ని ఎదగలేకపోతున్న ఈ సమాజాన్ని చూసి కవి ఆవేదన చెందుతున్నాడు. అక్కడెక్కడో బైటుండే అమ్మాయిల్ని బడిలోపలి రానివ్వకూడదని వాష్ రూంలో తీసుకెళ్లి లోదుస్తులు విప్పించారనే వార్త తెలిసి కవి రాసిన కవిత.

స్త్రీలకు నెలసరి వచ్చే క్రమంలో మైలగా భావిస్తారు. స్త్రీలు ఎంత ఆవేదన పడుతున్నారో, ఎంత నొప్పిని భరిస్తున్నారో వారికే తెలుసు. కానీ సమాజం చెడుగా గుర్తిస్తుంది. కానీ కవి మాత్రం 'అదొక ఎర్ర నది, అదొక అరుణ గంగా, అదొక నెలసరి బ్రహ్మ' అంటూ వర్ణించడం జరిగింది. స్త్రీల విషయంలో కవి గొప్ప మానవతా మూర్తిగా కనిపిస్తున్నారు. చిన్నపిల్లలకు ఎటువంటి అవగాహన, తెలివి కూడా లేని స్థితి వారిది. బడి పీరియడ్లకు, బాడీ పీరియడ్లకు తేడా తెలియని వయస్సు. అటువంటిది అర్థం చేసుకోకుండా, అవగాహన చేసుకోలేని సమాజం కదా నిజమైన అంటరానివాళ్ళు అంటూ ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు కవి.

" పాపం ఆ పిచ్చి టీచర్నేమీ అనకండి
ఆమెకూ ఆ మూడురోజులున్నాయి
అమెకూ
అంటుముట్టుమైలలున్నాయి
పీడకురాలి రూపంలోని పీడిత ఆమె" [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:73]

ఒక స్త్రీ అయి ఉండి కూడా ఆడపిల్లల బాధలు అర్ధం చేసుకోకుండా విచక్షణ రహితంగా ప్రవర్తించిన తీరును చెప్పారు. టీచర్ కూడా ఒక స్త్రీ. ఆమెకు కూడా మూడో రోజులు ఉన్నాయని అంటూ మైలలు వున్నాయని, ఆమె పిడీతురాలని టీచర్ పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నాడు.

" ఆ రక్తంలోనే పుట్టి దాంతోనే స్నానంచేసి
అందులోనే ప్రవహించి బయటకొచ్చిన నీకు ...మరకలేంట్రా
నీకు ఒళ్ళంతా మరకేగా
నీదేహం మీది నీ ఆత్మలోపలి
నీ అణువణువునా పేరుకున్న మరకనేం చేస్తావ్..
నువ్వొక నిలువెత్తు ఎర్ర మరకవేగా
నాకులాగే నాలాగే
బట్టా నువ్వూ సెంటునేం " [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:74]

ప్రతి మనిషి స్త్రీల రక్తం నుంచి పుట్టిన వాడే. అప్పుడే లేని మైల స్త్రీలకు మూడు రోజుల్లోనే దాగివుందా? అంటూ ప్రశ్నిస్తున్నాడు కవి. ఒళ్లంతా మరకలతో జీవిస్తున్న ఆ మరకని ఏం చేస్తావ్ ? ఎర్ర మరకగా నిలువెత్తు జీవిస్తున్న నువ్వు కూడా నాలాగనే అంటూ స్త్రీల పట్ల చేస్తున్నటువంటి హింసను మానవీయ దృక్పథంలో చెబుతున్నారు.

"ఈ రక్తపుదినాన
వ్రతాలకూ యాగాలకూ దైవదర్షనానికీ
నేను పనికిరానన్నపుడే అసలు నేరం జరిగిపోయింది
నన్ను ముట్టుకోవడం మైల అన్నపుడే అసలు
పాపం మూటగట్టుకున్నావ్
పచ్చడి జాడీని తగలకూడదన్నపుడూ

తులసి చెట్టును తాక కూడదన్నపుడూ
దోషాలన్నీ జరిగిపోయాయి..."                [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:74]

స్త్రీలకు నెలసరి సమయంలో వ్రతాలకు, యోగాలకు, దైవ దర్శనాలకు దూరంగా ఉంచుతారు. కనీసం పచ్చడి జాడిని తగలనీయకుండా చేస్తారు. తులసి చెట్టుకు తాకానీయకుండా అరాచకమైన ఆచారాలతో వారిని ఇబ్బంది పెడతారు. వారు చేసుకున్న కర్మ కాదు కదా? ఎందుకు బాధపడాలి? దేవుడు సృష్టించిన దానిని స్త్రీలేం చేస్తారు ? అసలు ఈ పాప దోషాలు అప్పుడే కదా జరగాయి అంటూ సాంఘిక వ్యవస్థలోని చెడు ఆలోచనలు ఎండబెడుతున్నాడు కవి. స్త్రీల పట్ల జరుగుతున్నా వివక్షతను చెబ్తున్నారు.

"ఆ విద్యార్థినులకేమీ తెలీదు
కాళ్ళ మధ్య పుండుగురించీ
ఆ పుండులోపలి నదీ ప్రవాహాల గురించీ
ఆ నెత్తుటి పాప పుణ్యాలూ
పవిత్రాపవిత్రతల గురించీ
వాళ్ళకేమీ తెలియదు
రోడ్ల మీదా వెలివాడల్లో కులకురుక్షేత్రాలలో
పారుతున్న నెత్తురెవరికీ కనపడదు కానీ
ఆ పాప లెహంగా మీది మరక మాత్రం
అందరికీ దృశ్యమే..
అది బహిష్టు కాదు అంతర్ ఇష్టు
అది దూరం కాదు దగ్గరితనం
అది బయటుండడం కాదు లోపల విస్తరించడం" [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:75]

నెలసరి అవుతుందని విషయం కూడా తెలియని అమాయక ఆడ పిల్లలు, కాళ్ల మధ్య జరిగే ప్రక్రియ ఉద్దంతావగహన లేకుండా ఉన్నటువంటి విద్యార్థినుల నెత్తుటి పాప పుణ్యాలు, పవిత్రత తెలియని అమాయక పిల్లలను నిందించడం సరైన పద్ధతి కాదు. స్త్రీల విషయంలో కనిపించే తప్పు రోడ్డుమీద, వెలివాడలో, కుల కురుక్షేత్రాలలో జరిగే నెత్తుటి ప్రవాహం కనపడదు. కానీ స్త్రీల లేహంగాల మీద మరక మాత్రం అందరికీ కనిపిస్తుంది. కుల వివక్షతను పోల్చుతూ, సమాజంలో స్త్రీల పట్ల మానవత్వం లేని మనుషులను ప్రశ్నిస్తున్నాడు కవి. ఒక

స్త్రీ మరొక స్త్రీల విషయంలో తాను పడే బాధను, కూతురు లాంటి వయసు వారికి ఓదార్చకుండా, మానవత్వం లేకుండా లోదస్తులు విప్పిచారనే విషయాన్నీ బాధాకరంగా కవి హృదయాన్ని కదిలించే విధంగా కవిత రాయడం జరిగింది. ఈ కవిత ప్రతి స్త్రీ పడే వేదనను చెప్పడం జరిగింది.

## 3.5.5. లైంగిక దాడి:

సమాజంలో స్త్రీలకు ఉన్నత స్థానం ఇవ్వడం జరిగింది. కానీ సమాజంలో నిత్యం స్త్రీలపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. చిన్నపిల్లలను, వృధ్యాప్యంలో వున్నా వారిని కూడా లైంగిక దాడులు పాల్పడడం అనేది నిత్యం చూస్తేనే వున్నాం. అటువంటి సమాజంలో స్త్రీ జీవన గతి ఏ రకంగా వుంటుందనే ప్రశ్న రావాలి. నిర్భయా లాంటి ఎంతో మంది స్త్రీలు అత్యాచారానికి గురి అవుతున్నారని కవి ప్రసేన్ నిర్భయా మీద జరిగిన లైంగిక దాడిని సామాజిక నేపథ్యంలో వివరించారు.

'భారతీ శిక్షాందేహీ' ఈ కవితలో నిర్భయా గురించి చెప్పారు కవి.

" ఆ అమ్మాయి కూడా
ఎన్నో విజ్ఞప్తులు
కన్నీళ్ళతో చేసి ఉంటుంది కదా
బస్సు సాక్షిగా
ఆ అమ్మాయి కూడా
ప్రాణమాన భిక్ష
రోదిస్తూ కోరే ఉంటుంది కదా
నడిరేతిరి సాక్షిగా
ఆ అమ్మాయికి వాళ్ళు
ఇన్ని డెత్ వారెంట్లు జారీ చేయలేదుకదా
ఏ వారెంటూ లేకుండానే
క్రూరత్వాన్ని కుప్ప పెట్టారుగా
రాజధాని సాక్షిగా " [ఎవరికి వర్తిస్తే వారికి–పుట:101]

దేశవ్యాప్తంగా సంచలం సృష్టించిన ఢిల్లీ నిర్భయ సంఘటన 2012 డిసెంబర్లో జరిగింది, ఆమెపై అత్యంత దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె చాలా క్షోభను

అనుభవిస్తూ ప్రాణాలు వదిలిన సంఘటన దేశాన్ని అంతా కలిచి వేసింది. ఆరుగురు వ్యక్తులు కలిసి రాత్రి సమయంలో దేశ రాజధానిలో అత్యాచారం చేశారు. ఆమెను కొట్టి బస్సులో పైశాచిక ఆనందం పొందిన ఘటన హృదయాలను కదిలించిన సంఘటన. అటువంటి అమానవీయమైన సంఘటనను కవి మానవత్వంతో స్పందిస్తూ రాయడం జరిగింది.

"పేరుకున్న రాక్షసత్వమూ
పోగుచేసిన నిర్దాక్షిణ్యమూ
ఒకే ఒక్క రాతిరిలో
మానవత్వాన్ని తుత్తునియలు చేసాయి
కదా క్రూ డ్రయివర్ సాక్షిగా
మరిప్పుడెందుకిన్ని వాయిదాలు....
ఇన్నిన్ని విచారణలు రాజ్యాంగం సాక్షిగా
ఏది క్షమాభిక్ష.. ఏది చట్టపరిధి..
ఏది తక్షణ న్యాయం... మైనరోడి మేజర్ నైచ్యం సాక్షిగా
ఆ బస్సును బోనెక్కించి
అడగండి యువరానర్
వాయిదాలను శాశ్వతంగా
వాయిదా వేయమనే చెపుతుంది" [ఎవరికి వర్తిస్తే వారికి-పుట:101]

మానవత్వం లేకుండా ఒక స్త్రీని అత్యంత దారుణంగా అర్ధరాత్రి హింసించి చంపేయడం జరిగింది. ఆ ఆరుగురు నిందితుపట్ల రాజ్యాంగం వాయిదాలు వేస్తూ వచ్చింది. వారిని ఉరి తీయడానికి మూడుసార్లు డెత్ వారెంట్లు జారీ చేసిన చివరికి మూడవ సారి అమలు అవ్వడం జరిగింది. ఒకరు మైనర్ కావడంతో శిక్ష అనుభవించి విడుదల చేయడం పట్ల అసహనమే మిగిలిందని సరైన న్యాయం జరగలేదని కవి చెప్తున్నాడు.

"ఆ నాటి రాతిరి చీకటిని
భగద్గీత మీద ఒట్టేసి అడగండి మిలార్డ్
నల్ల కన్నీళ్ళను
మీ పాదాల మీద కుమ్మరించి
అభిషేకంతో న్యాయం చెయ్యమనే

అడుగుతుంది ఆమె మిత్రుడి ప్రేమ సాక్షిగా
నీపేరు చట్టమే
నీకు న్యాయం చేయలేకపోవడాన్ని
ఏ పేరుతో తిట్టాలో
మరి భాష దొరకడంలేదు సరికదా నిర్భయా...''

[ఎవరికి వర్తిస్తే వారికి-పుట:102]

ఆరోజు రాత్రి జరిగిన సంఘటన, మిత్రుడి ప్రేమ వేదన, అలాగే తనపై నిర్భయ చట్టం రూపొందించిన తనకు న్యాయం చేయాలని స్థితిని కవి ఆవేదతో ఏ పేరుతో తిట్టాలో కూడా తెలియదని కవి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ స్త్రీలపై హత్యలు, ఆత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ తర్వాత దిశ వంటి ఇంకా ఎంతో మంది ఆడపిల్లలు అత్యాచారానికి గురిఅవుతునే వున్నారు. ప్రతిక్షణం సమాజంలో చట్టాలను అధికారంతో మార్చేస్తున్నారు. నిర్భయా మీద జరిగిన వాస్తవిక సంఘటనని స్పందిస్తూ ఈ కవితను రాశారు.

## 3.5.6. వేశ్య జీవన చిత్రణ:

సమకాలీన సమాజంలో స్త్రీ జీవన పోరాటంలో భాగంగా వేశ్య వృత్తిని చేపట్టడం జరుగుతుంది. కుటుంబ అర్ధిక పరిస్థితులు సరిగ్గా లేకపోవడం దానికి ప్రధాన కారణం అనే చెప్పాలి. వ్యభిచారం అంటే – "సమాజం అంగీకరించిన వివాహ పద్ధతులను ధిక్కరించి కామవృత్తిని ఇవ్వడానికి, కేవలం డబ్బు సంపాదించే ఉద్దేశ్యంతో స్త్రీ అనేకమంది పురుషులతో అక్రమ సంబంధాన్ని కలిగి ఉండటమే వ్యభిచారం'' అని నిర్వచించవచ్చు.**(స్త్రీ వాద కవిత్వం–భాష,వస్తు,రూప, నవీనత –డా.ఎం. ఎం. వినోదిని –పుట:204)**

కవి ప్రసేన్ రాసినటువంటి 'రక్తస్పర్శ' కవిత్వ సంపుటిలో 'పెద్దలు రాసిన పద్దుల్లో ఎక్స్' అనే కవిత్వం వేశ్య జీవన చిత్రణ చేశారు కవి. ఆధునిక తెలుగు కవిత్వంలో వేశ్య జీవితాల మీద కొంతమంది కవులు రాయడం జరిగింది వారిలో కొంతమంది తమ కవిత్వంలో ప్రస్తావన చేశారు.

పట్టాభి రాసిన 'ఫిడేల్ రాగాల డజన్' కావ్యంలో 'భోగందాన' కవిత ఖండికను పరిశీలిస్తే

" ఓ భోగందానానీవు

సంఘానికి వేస్టు పేపరు బాస్కటువా ?

మన్ను మషాణము పడ్డవేయబడ్డ దిబ్బవా?" [సిక్కిపూర్తిపుట: 196]

వాస్తవికతను ఒక దృశ్యంగా మలచి కళ్ళముందు నిలబెట్టారు. కవి శైలికి నిదర్శనం.

అలాగే ఆలూరి భైరాగి 'చీకటి నీడలు' కావ్యంలో 'వేశ్య' కవితా ఖండికలో ఇలా అంటున్నాడు కవి–

"నీ తళతళ మెరిసిన గాజులు నీ గిల్టు చంద్రహారం?

అణాపూలు, కానీ తాంబులం నలిగిన చీరలు, చీకటి ముసుగులు

ఇదా నీకు జీవితమిచ్చిన బహుమానం?

ఈ సౌందర్య ప్రపంచపు దానం? బురదతోడ చేసిన బొమ్మా

నిన్ను చూసి కాదమ్మా నా కోపం నీ బ్రతుకుటద్దమందున

సిగ్గులేక ప్రతిబింబించిన మానవ జీవితాల భీభత్సం" [సిక్కిపూర్తి– పుట:196]

వేశ్యవృత్తిలో స్త్రీ జీవితం బలైపోతున్నా దుస్థితిని వివరించారు. మానవ జీవితాలను ఇటువంటి వృత్తికి కారణమైన వారి పట్ల వ్యతిరేకత చూపిస్తున్నాడు కవి.

అలిశెట్టి ప్రభాకర్ 'ఎర్ర పావురాలు' కావ్యంలో 'వేశ్య' కవితా ఖండిక.

"తను శవమై ఒకరికి వశమై

తనువు పుండై ఒకడికి పండై

ఎప్పుడూ ఎడారై ఎందరికో ఒయాసిస్సై...." [ప్రసేన్–రచనా వివేచనా–పుట: 196]

పై మూడు కవితా ఖండికలు తెలుగు సాహిత్యంలో వేశ్యల జీవిత చిత్రణపై రాయబడినవి.

వేశ్య జీవిత చిత్రణపై ప్రసేన్ రాసిన కవితా ఖండిక "పెద్దలు రాసిన పద్దుల్లో ఎక్స్"

" కన్నెతనం పట్టా పుచ్చుకొని

అంగసౌష్టవ అదనపు అర్హతతో

వేతనం కోసం

పడమట జారిన సంధ్యలోంచి

పుట్టి

రాత్రులను వెలిగిస్తుంది

విషాదాన్ని కనురెప్పల మాటున అదిమి" [రక్తస్పర్శ –పుట:73]

పై నాల్గు కవితా ఖండికలను పరిశీలించినప్పుడు వాటిలో వ్యక్తీకరణ వైచిత్రి లేదా అభివ్యక్తి వైచిత్రి స్పష్టంగా కన్పిస్తుంది. సి. నారాయణరెడ్డి మాటల్లో చెప్పాలంటే "చెప్పదలచుకొన్న విషయమును భావనా బలముతో గాక ఊహాలంబనముతో చెప్పుట, ఆ చెప్పెడిరీతి సూటిగా హృదయమునకు హత్తుకొనునట్లు కాక మేథకు గిలిగింతలు పెట్టినట్లుండుటను వ్యక్తీకరణ వైచిత్రి" అంటారు. **(సిక్కిపూర్తి–ప్రసేన్ రచనా వివేచనా–పుట:197)**

వేశ్యల జీవిత చిత్రణను ఎవరు కవిత్వీకరించిన హృదయం చలించిపోవడమే కాదు, మెదడు ఆలోచనల పరంపరతో ఛిద్రమవుతుంది. ఈ సమాజంలో పెద్దలు వేశ్యలకు ఒక వృత్తి ఇచ్చారు. ఒక కులానిచ్చి ఆ వృత్తి చేసుకుంటూ, ఆ కులంగా బ్రతకమన్నారు. ఒకానొక కాలం ఆ వృత్తికి సామాజిక హోదా నిచ్చింది. మరొక కాలం ఆ వృత్తిని హీనంగా చూసింది. సమాజం పెద్దలు కామవాంఛ తీర్చుకునే రక్త మాంసాల వస్తువులుగా తయారు చేసింది. వాళ్ళకు మనస్సుంది, దానికి భావనలుంటాయని, వాళ్ళకు మెదడుంది వాటికి కొన్ని ఆలోచనలుంటాయని, వాళ్ళకు శరీరముంది, దానికి ప్రాకృతిక జీవితముంటుందని మరిచింది సమాజం. వాళ్లను సంఘం వైభోగం తీర్చే భోగ వస్తువుగానే చూసింది. అందుకే కవి తన కవిత చివరి వాక్యాలలో ఇలా అంటున్నాడు కవి–

"పాపాల్ని భరిస్తున్న భగవంతుని హుండీ
బ్రోకర్రాజులు పెట్టుబడి
సంఘం చేతి రుమాలు
విటుడ్ని శిలువలామోస్తున్న క్రీస్తు" [రక్తస్పర్శ –పుట:74]

వేశ్యల జీవితాలలోని విషాదాలను, విలాపాలను, ఆకలి బాధలను వాస్తవ దృక్పథంతో వర్ణించాడు కవి ప్రసేన్.

## 3.5.7. స్త్రీ మానసిక వేదన:

'చెవుల సంతలో' కవితలో స్త్రీ మానసిక వేదనను మానవతా దృక్పథంతో రాశారు కవి ప్రసేన్.

" శరీర అరల్లోంచి
నేనే శబ్దమై బయటికి విన్పిస్తున్నట్టు
ఈ వడ్రంగి బెజ్జాల కారుకూతలు
రేపు అత్త మామ ఆడబిడ్డ మరుదుల

కళ్ళలో వినపడవూ ప్రతిధ్వనులై

నా దేహం కుక్కిమంచంలా కనపడదూ ”      [ప్రసేన్ సర్వస్వం–పుట:232]

భార్యాభర్తల సంసార బాంధవ్యంలో కలయిక అనేది సహజం. అటువంటి సమయంలో స్త్రీ ఇరికింటిలో పడుతున్న ఆవేదన కనిపిస్తుంది. నవ్వారి మంచంలో కిర్రుమనే శబ్దాలకు పసికట్టే సమాజపు నీడల్ని దాచేస్తూ చెవుల్ని మూసేయ్యాలనుకునే ఒక అమాయక స్త్రీ ఆవేదన మానవతా దృక్పథంతో రాయడమే కవి గుండె గదిలో తడి ఆరని తపన కనిపిస్తుంది. మానవీయ కోణంలో సమాజపు నీడలో స్త్రీ మనసుని, పరువుని  ఆకళింపు చూసుకుని కవి ఈ కవితలో మానవత్వాన్ని చెప్పడం జరిగింది.

'గుక్క పట్టిన నవ్వు' కవితలో స్త్రీ గుండెలో నిండిన విషాదాన్ని ఈ కవితలు చెప్పారు.

“ గుండెలో నీళ్లు కుక్కుకుంటే

కళ్లు పొర్లిపోతాయి మరి

దుఖాన్ని నవ్వుతో అలంకరించడం హింసే మరి

నిజంగా నిజం నవ్వంతా దుఖమే

నీ దుఖం మూటను

నా భుజం మీదకు వాల్చేసి

నువు కన్నీళ్ళు లేని తడినవ్వు నవ్వుతూనే ఉండవూ !

గాయం పరిమళించే విషాదాన్ని

నీలోనే తెలుసుకున్నాన్నేను

నిన్ను తెలిసాకే

నవ్వు గుక్కపట్టడం విన్నాన్నేను ”      [ప్రసేన్ సర్వస్వం–పుట:231]

ఈ కవిత్వం చదివితే పాఠకులకు 'ఏడిస్తే గుక్క పట్టడం తెలుసు కానీ, నవ్వితే కూడా గుక్క పట్టడం' అనే వింత అనిపిస్తుంది. స్త్రీవాదం ఆధునిక తెలుగు సాహిత్యంలోకి వచ్చాక కొన్ని అనుభూతి కోణాలకు వాటి అభివ్యక్తిని బలమైన వ్యక్తీకరణ లభించింది. అలాగే పురుష కవులు కొందరు స్త్రీల అనుభవాలను, బాధలను, విషాదాల్ని కవిత్వ వస్తువులుగా తీసుకోవడం జరిగింది. అటువంటి క్రమంలో కవి ప్రసేన్ కూడా స్త్రీలు పడుతున్న ఆవేదనను తనుకూడా ఒక స్త్రీవాదిగా స్త్రీల తరపున కవిత్వం రాశారు. అందుకు ఉదాహరణ ఈ కవిత 'గుక్క పట్టిన నవ్వు'.

గుక్క పట్టిన ఏడుపులను చూసాము గాని నవ్వు వెనక దాగిన దు:ఖాన్ని వేదన భరితంగా ఈ కవిత్వంలో చెప్పాడు. ప్రతి నవ్వు వెనకాల ఒక విషాదం అల్లుకొని ఉంటుందని, గుండె నిండా బాధలతో జీవిస్తున్న స్త్రీ పరిస్థితిని వివరించారు. స్త్రీల నవ్వు వెనకాల ఉండే బాధలను దుఃఖాలను కవి చెప్పారు.

**ముగింపు:**

ప్రసేన్ కవి సాహిత్య రంగంలో సమాజాన్ని సామాజిక అధ్యయనం చేస్తూ వాస్తవిక సంఘటనల పట్ల స్పందిస్తూ రచనలు చేయడం జరిగింది. నిజాన్ని నిర్భయంగా ప్రకటిస్తూ కవిత్వంలో తనదైన శైలిని వ్యక్తీకరించారు. ప్రసేన్ కవిత్వంలో దళిత, బహుజనుల పట్ల దాడులను, స్త్రీల పట్ల జరుగుతున్న పురుషాధిక్య భావజాలాన్ని, స్త్రీల మానసిక ఆవేదనను అలాగే అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను, ప్రపంచీకరణ ప్రభావాన్ని సామాజిక స్పృహను మొదలైన అనేక విషయాలను తన కవిత్వంలో ప్రస్తావించడం జరిగింది. ఈ విధంగా సమాజాన్ని తనదైన కోణంలో అధ్యయనం చేస్తూ సామాజిక నేపథ్యంలో నుంచి కవిత్వం రాయడం జరిగింది.

# నాల్గవ అధ్యాయం

# సీతారాం కవిత్వం – సామాజిక దృక్పథం

## 4.0. పరిచయం:

అఫ్సర్, ప్రసేన్ లతో పాటు ఎనభయ్యో దశకంలో 'రక్తస్పర్శ' సంకలనంతో సాహిత్య రంగంలోకి అడుగు పెట్టిన కవి సీతారాం. తన సహకవులకు భిన్నమైన రచన శైలితో తనదైన ప్రత్యేకతను  చాటుకున్నారు. కొంతమంది తెలుగు కవుల కవిత్వాలలో కనిపించని రాజకీయ, సామాజిక చైతన్యం సీతారాం కవిత్వంలో కనిపిస్తుంది.

సాహిత్యం సామాజికమైనది. సమాజంలో జరిగే మార్పులు సాహిత్యంలో ప్రతిఫలించటం సహజం. కవి రాసే రచన సమాజానికి మేలు చేసేదిగా ఉండాలన్నది ఆధునికతలో వచ్చిన మార్పు. కవి తన అనుభవంలో ఉన్న సామాజిక స్పృహ నుండి విశ్లేషించడం శాస్త్రీయ దృష్టి అనిపించుకుంటుంది. సమాజంలో ఉత్పన్నమయ్యే సమస్యలను వాటి పరిష్కార మార్గాలను కల్పించే ప్రయత్నం చేసేది సామాజిక దృక్పథమని చెప్పవచ్చు. ఏ కవికైనా ఉండవలసిన ముఖ్యమైన లక్షణం సామాజిక స్పృహ. సమాజాన్ని అన్ని కోణంలో పరిశీలించి, సమాజ స్థితిగతులను, వ్యవస్థలోని లోపాలను అభివ్యక్తికరించడానికి కవికి సామాజిక అవగాహన అనేది తప్పనిసరిగా ఉండాలి.

హితేన సహితం సాహిత్యం. సాహిత్యం సమాజ హితాన్ని కాంక్షిస్తుంది. సమాజ హితమంటే సమాజంలోని సర్వజనుల హితమని అర్థం. సమాజంలోని ప్రజల అజ్ఞానాన్ని, దారిద్ర్యాన్ని పారద్రోలి నిజమైన వికాసాన్ని, ప్రబోధాన్ని ఇచ్చే శక్తి కవిత్వానికి ఉంది. దానిలో భాగంగానే నిన్న జరిగిన విషయాలతో నేటి అనుభూతులను రంగరించి రేపటి స్వప్నాలతో అనుసంధానిస్తూ రచయితలు తమ కలం బలంచే సామాజిక చైతన్యం దిశగా రచనలు సాగిస్తారు. ఆ క్రమంలోనే కవులు, రచయితలు సమాజ స్థితిగతులను, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపే ప్రయత్నం చేస్తారు. అందులో భాగంగానే వర్తమాన కాలపు వివిధ అంశాలను ప్రస్తావించడంతో పాటు సమాజాన్ని ప్రతిబింబించేలా సమకాలీన ప్రజల జీవన విధానాన్ని కూడా చిత్రీకరిస్తారు.

“సమాజ ప్రభావానికి మనుషులందరూ ఒకేరకంగా గురికారు. సామాజిక వాస్తవికత పట్ల అందరూ ఒకేరకంగా స్పందించరు. ఆయా మనుషుల పాదార్థిక వాస్తవికతకి అనుగుణంగానే వారి స్పందనలు, ప్రవర్తనలూ ఉంటాయి. ఇది వేడి ప్రభావానికి అన్ని పదార్థాలు ఒకేరకంగా మారకపోవటం లాంటిది. ఒకే వేడికి వెన్నకరుగుతుంది. గుడ్డు గట్టిపడుతుంది. పాలు ఆవిరౌతాయి. వేడి వల్ల ఇవన్నీ తాకితే కాలడం సాధారణమైనప్పటికీ కరగటం, గట్టిపడడం, ఆవిర్వటం అనేది మాత్రం వాటి వాటి ధాతు ధర్మానికి అనుగుణంగానే జరుగుతుంది. కనుక వేడి వివిధ పదార్థాల ధాతు ధర్మాలకు లోబడి వాటిని ప్రభావితం చేసినట్లే సమాజం మనుషుల్ని వారి ప్రత్యేక మానసిక వాస్తవికతకి లోబడి ప్రభావితం చేస్తుంది. అంటే ఒక మనిషి లోపలి నిర్దిష్ట మానసికతతో నిమిత్తం లేకుండా ఆ మనిషిని సమాజం మార్చలేదు. సమాజానికి మనిషికి ఉన్న ఈ గతితార్కిక సంబంధం కవులకీ సమాజానికీ మధ్య ఉన్న సంబంధానికీ వర్తిస్తుంది.

ఈ కారణంగానే ఒకే సామాజిక వాస్తవికతలో జీవించిన వివిధ కవులూ రచయితలూ వివిధ రకాలుగా స్పందించడం చూస్తాం. శ్రీశ్రీ సామ్యవాద ధోరణిలో స్పందిస్తే, కృష్ణశాస్త్రి కాల్పనిక వాదిగా స్పందించాడు. చలం స్త్రీవాదిగా సృజనగావించాడు. విశ్వనాథ సత్యనారాయణ సంప్రదాయ సనాతనవాది కోణం నుంచి స్పందించాడు. గోపీచంద్ మనస్తత్వ కోణం నుంచి వాస్తవాన్ని విశ్లేషించాడు. బైరాగి ఆధునిక సమాజపు ఆధ్యాత్మిక లేమిని ఎండగట్టాడు. ఇంచుమించు ఒకే కాలంలో ఉన్న వీరంతా ఒకేరకంగా స్పందించక పోవటానికి కారణం ఏంటి? తమ చుట్టూ ఉన్న వాస్తవికత వీరిని వారి వారి మానసిక వాస్తవికతకు లోబడే ప్రభావితం చెయ్యటం. ఆయా కవుల మానసిక వాస్తవికతకీ, వారి కాలపు సామాజిక వాస్తవికతకీ మధ్య జరిగే పరస్పర రసాయనిక చర్యే వారి కవిత్వ వాస్తవికతకు కారణం అవుతుంది.

తమ సమకాలీన వాస్తవికత పట్ల వివిధ కవులు స్పందించే తీరుతెన్నులు వివిధంగా విభిన్నంగా ఉండడంలో ఈ పరస్పరత కీలకపాత్ర పోషిస్తుంది. శ్రీశ్రీకి శ్రీరంగం నారాయణబాబుకీ– నగ్నమునికీ, ఇస్మాయిల్ కు – శివారెడ్డికి, వేగుంట మోహనప్రసాద్ కు – దృక్పథాల పరంగా శిల్పపరంగా టోన్ పరంగా ఉన్న కాంక్రీట్ విభిన్నత – సమకాలీనత పట్ల వారి గతితార్కిక సంబంధం నుంచి వచ్చిందే. ఇతర పద్యకవులు జాతీయోద్యమాన్ని కీర్తిస్తున్న సమయంలో జాషువా కులవివక్ష గురించిన వేదనను పలికించటం వెనుక కూడా

ఇదే సూత్రం ఇమిడి ఉంది. విప్లవకవులు ఎంతోమంది విప్లవోద్యమాన్ని అన్ కండీషనల్గా వైభవీకరిస్తుంటే హెచ్చార్కె త్రిపురనేని శ్రీనివాస్, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, దాని అప్రజాస్వామిక ధోరణుల్ని, అపరిపక్వతని విమర్శించారు." – ( **కవిత్వం చర్చనీయాంశాలు –జి. లక్ష్మి నరసయ్య– పుట :176**)

## 4.1. సీతారాం కవిత్వం–సామాజిక దృక్పథం:

సీతారాం కవి సమాజాన్ని తనదైన దృష్టికోణంలో అధ్యయనం చేస్తూ, తన చుట్టూ వున్న పరిసరాల ప్రభావాన్ని, అనుభవాన్ని, సామాజిక వాస్తవికతను కవిత్వ రూపంలో వ్యక్తీకరించారు. మృత్యువు నేపథ్యంలోంచే రాజ్యాన్ని గురించీ, రాజ్యహింసను గురించీ, ప్రజాస్వామ్యం చేత చెలామణీ అవుతూన్న బూటకాలను బట్టబయలు చేయడం, తెలంగాణా వాస్తవికతను తెలియజేయడం, కుల, మతాల నిర్మాణాల వెనుక దాగిన క్రౌర్యాన్ని చూపించడం, ఫాసిజాన్ని నిలదీసి ప్రశ్నిచడం, పెట్టుబడిదారీ విధానాన్ని గురించీ సామ్రాజ్యవాదాన్ని గురించీ మూడో ప్రపంచ దేశాలలో వస్తువులుగా మారుతూన్న కోటానుకోట్ల నిండు ప్రాణాలను గురించీ అగ్రరాజ్యాలు పట్టిన అజ్ఞాతపు చెరలో ఆఖరి శ్వాసలు పీలుస్తూన్న ప్రాణికోటీ పంచభూతాలను గురించీ స్త్రీ, పిల్లలు, పక్షులు, చెట్లు, ప్రకృతి అన్నీ కూడా సామాజిక సమాజపు మౌలిక ఆలంబనలు. కవిత్వంలో వచ్చే సమస్త ఆలంబనల స్వభావాన్ని కనుక నిశితంగా పరిశీలిస్తే కవి సీతారాం కవిత్వం అవగతం అవుతుంది. బాహ్యలోకానికీ, అంతర్లోకానికీ మధ్య జరిగే సంఘర్షణ కవి కవిత్వపు ప్రత్యేకతకు పునాది అవుతుంది.

### 4.1.1. మానవతా దృక్పథం:

"ప్రపంచ సాహిత్యంలో మానవతా దృక్పథం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కనిపిస్తుంది. మానవత అనే తాత్త్వికాంశం లేని సృజనాత్మక సాహిత్యం చాలా అరుదుగా ఉంటుంది. తత్త్వశాస్త్రంలో మానవతావాదాన్ని విశ్వజనీన తత్త్వంగా పరిగణించారు. కాబట్టి అది తత్త్వశాస్త్రనితో సరితూగ గల ఉత్తమాదర్శం. భాషా సాహిత్యాలలో ముఖ్యంగా ఆధునిక యుగంలో మానవతావాదం విభిన్న దృక్పథాలతో, వివిధ ధోరణులతో ప్రతిబింబిస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్యం కూడా ఇతర భాషా సాహిత్య ప్రక్రియల్లాగే మానవతా భావాన్ని స్ఫురింపజేస్తుంది." (**ఆధునిక తెలుగు కవిత్వంలో –మానవతావాదం విభిన్న ధోరణులు – జి.అరుణ కుమారి ;పుట :07**)

దిగంబర కవి చెరబండరాజు "మానవత్వం మాత్రం ప్రతిరోజూ ప్రతిక్షణం పుట్టిచచ్చే వెలుగుకిరణం" అని అంటారు. ఈ మానవతావాద సిద్ధాంతసారం మానవ సంక్షేమం. ఈ సిద్ధాంతం నైతికంగా సమాజ పురోగమనాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తుంది. మానవజాతి శ్రేయస్సు నాశించి వ్యక్తిగత పరిణామానికి బాటలు వేస్తుంది. కవి సీతారాం సమాజంలో మానవుని ఉనికి అర్థం చేసుకుంటూ, మారుతున్న మనిషి విలువలను, మానవ సంబంధాలను అన్నింటిని పరిశీలించి మానవత్వంతో కూడిన కవితలు రాయడం జరిగింది.

'ఈ రాత్రి నీకోసమొక దీపం వెలిగిస్తాను' అనే కవిత సమాజంలో హెచ్.ఐ.వి బారిన పడినటువంటి వారి వ్యక్తుల గురించి రాయడం జరిగింది.

"ఇది మానవ రోగ నిరోధక శక్తిని విధ్వంసం చేసే
వైరస్ సమస్య మాత్రమే అయితే
చేసేందుకు దైహిక బాధకంటే
మానసిక బాధనే అధికంగా పడతానామో చెప్పు
నీ జీవితపు చివరి నిమిషాన
మృత్యువు నీ దరిచేరిన సమయాన
నీకు ఒక్క వీడ్కోలు ముద్దైనా ఇవ్వకుండా" [కుప్పం కవితలు –పుట:55]

సమాజంలో హెచ్ఐవి బారిన పడ్డ వారిపై కవి సీతారాం మానవతా దృష్టితో వారిని మానసిక వేదనకు గురి కాకుండా వారికి ప్రోత్సాహిస్తూ వారికీ మనోధైర్యాన్ని కలిపిస్తున్నారు. జీవితపు చివరి క్షణంలో, మృతువ్యు దరిచేరినప్పుడు కనీసం వీడ్కోలు ముద్దు కూడా ఇవ్వకుండా ఆ వైరస్ అడ్డు నిలిచిందా అంటూ ఎంతో హృదయత్మకంగా చెప్పడం జరిగింది.

'ఒకడు... ఇంకొకడు... దూ.. దూ' అనే కవితలో మనిషిలో పెరిగిపోతున్న అహాన్ని గురించి చెప్పారు.

"ఈ ప్రపంచమంతా అర్థాను స్వారంరాబాబూ
ఈ భాషలు ఎటుపోతే మనకేంగాని
మనం మనుషులంరా బాబూ
మహామేథావులవేమీకాదు
మీ అమ్మ నుదుటికుంకుమ బొట్టేరా బాబూ
ఈ వర్ణమాలంతా

ఆ ఎర్రటి బొటన వేలంత బొట్టులోనే మన బతుకంతా"

[కుప్పం కవితలు –పుట:60]

ఈ కవితలో మనిషి తనకంటే గొప్పవాడు ఎవడు లేడు అనే గర్వాన్ని చెప్తున్నాడు. ఈ ప్రపంచమంతా అర్ధానుస్వారంగా ఉంది. భాషల కోసం, కులాల కోసం, మతాల కోసం, ప్రాంతాల కోసం కొట్టుకుంటూ జీవిస్తున్న సమాజం ఇది. సమాజంలో మానవత్వం పరిమళించాలి. అందరినీ సమానంగా చూడాలని ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా జీవించాలని, మనిషి అహాన్ని వదులుకొని సమానత్వాన్ని కలిగి ఉండాలని కవి ఆశిస్తున్నారు.

"పుట్టిన ఊర్లో హెచ్చులు కొట్టకు
అవకాశం వచ్చి ఈ విశ్వవిద్యాలయాని కొచ్చాం
లేకపోతే
మన ఊళ్లో మాత్రం
ప్రొఫెసర్లు కాగలిగిన వాళ్ళు లేక కాదు
వాళ్ళు ఇటేపు రాకపోవడంవల్లే
నువ్వు నీలాగా
నేను నాలాగా..." [కుప్పం కవితలు –పుట:61]

ప్రతి ఒక్కరికి ప్రతిభ అనేది ఉంటుంది. కొన్ని పరిస్థితులు వారికి అడ్డుగా మారడం జరుగుతుంది. కవి విశ్వవిద్యాలయంలో ఉద్యోగం చేస్తున్న వాళ్ళు గొప్పవాళ్ళు అని, వ్యవసాయం పనిచేస్తున్న వాళ్ళు తక్కవ అని అనుకోకూడదు. ఏదో ఊరి వాళ్ళు తమ వైపుకు రాలేకపోయారు కాబట్టి ఈ ఉద్యోగం లభించిందని, అదే ఊరి వాళ్ళు కూడా అతనితో పాటు చదువుకుని ఈ రంగానికి వచ్చి ఉంటే వాళ్లు కూడా ప్రొఫెసర్లు అయ్యే ప్రతిభ ఉండేదని, అందరిని సమానంగా గౌరవించాలి. సామాజిక కోణంలో ఉద్యోగులను, ఉపాధి లేని వారి గ్రామీణుల మధ్య వ్యత్యాసాన్ని చెప్పారు కవి.

**'గాలి తప్ప ఇంకేమి...'** అనే కవితలో కవి మనిషి జాడను వెతుక్కున్న పరిస్థితి కనిపిస్తుంది.

"ఎవరిని వెతుక్కుంటూ బయలు దేరావో నువ్వు
ఏ మనిషి చిరునామాని కొంగున కట్టుకుని
ఆచూకి అడుగు తున్నావో

ఎంత దూరం పోయినా

మనిషి జాడ దొరకదు నీకు

ఎంత ముందుకు పోయినా మనిషి దొరకదు[ఇదిగో ఇక్కదిదాకే–పుట:55]

ఈ కవిత మానవత్వానికి సంబంధించినది. కవి సమాజంలో మనిషి చిరునామా లేదని, ఎంత దూరం వెళ్ళిన మనిషి జాడ కనబడదని, అందరూ వెళ్ళిపోయారు అంటూ కవి మనిషిలో మానవత్వం చనిపోయిందని, స్వార్దం, అసూయా, మాత్రమే కలిగి వున్నాయాని ఇతరుల పట్ల మంచితనాన్ని చూపించే దృక్పథం లేదని తనని తానే స్వార్ధంగా జీవిస్తున్నాడని మనిషిలో మానవత్వం అంతరించిపోయిన దుస్థితిని వివరించడం జరిగింది.

**'పోనీలే ఇక......'** అనే కవితలో స్నేహితుడి మరణాన్ని వేదనాత్మకంగా చెప్పారు కవి.

"దొరికిన తాడేదో ఒకటి పట్టుకుని

నువ్వూ వచ్చేయ్

ఎవరికీ చెప్పొద్దు

మనం ఆచ్చి పోతున్నామని

పోనీలే ఎవరికో ఒకరికి

ఒక్కమాట రాసి పెట్టి వచ్చేయ్

ఎవరూ చూడకుండా

మిగిలిన శోకపూరిత కాళ్ళనీ

చేతుల్నీ ఇక్కడికే తెచ్చుకుని తుడుచుకుందాం" [సన్నాఫ్ మాణిక్యం –పుట:28]

స్నేహితుడి మరణాన్ని కవితలో తెలియజేయడం జరిగింది. ప్రపంచంలో అందమైన లోకం రంగులు రంగులుగా ఉంటుంది. అనుభవిస్తే ఆనందం లేకపోతే నిస్పృహ. మానవ మనగడనే మనిషి ఇష్టపడతాడు. బతుకున్న జీవితంలో ఒక్కసారిగా చీకటి కమ్మేస్తుంది. మనిషి అజ్ఞాతంలో వెళ్ళిపోతున్నాడని చెప్తున్నాడు కవి. అలాగే మానవత్వాన్ని గురించి తెలియజేస్తున్నాడు.

"పసుపూ కుంకుమా పేలాలు

తాళాలు తప్పెట్లూ

ముందుకు నడుస్తున్న నిప్పుల కుండ

ఎవరికీ కనిపించకుండా

మనుషుల చుట్టూ నిలిచిన పర్వతాలను
తొలుచుకుంటూ వచ్చేయొచ్చేయి
పోనీలే అన్నీ వదులుకునిక
శోకం చుట్టిన పేగుల ముద్దని
దయగా తెంపుకుని"                    [సన్నాఫ్ మాణిక్యం–పుట:28]

వివాహాన్ని వెయ్యేళ్ళ పంటగా భావిస్తారు పెద్దలు, పిన్నలు జన్మజన్మాల అనుబంధంగా తలుస్తారు. అలాంటప్పుడు చెట్టా పట్టాలేసుకుని 'ఆచ్చి' పొయ్యే శుభ ముహూర్తంలో ఈ అమంగళాల భావనలు ఎందుకు అంటూ కవి ప్రశ్నిస్తున్నాడు. కవిత చివరి ఇలా చెబుతునారు కవి

"ఆ ఆంతరంగిక మిత్రుడి చూపుకోసం ఆక్కుండా
దొరికిన రైలేదో ఎక్కి నిద్రిస్తూ వచ్చేయ్
గాయాలన్నీ తుడుచుకుని"                    [సన్నాఫ్ మాణిక్యం–పుట:28]

అంటూ ప్రేయసికి కబురుపెడతాడు. కాని తనకుండాల్సిన ధైర్య సాహసాలు, తెగింపు, పట్టుదలల్ని ప్రేయసికే ఆపాదించి తన దౌర్బల్యాన్ని సూచించాడు. ఈ కవితలో కవి సమాజంలో మనుషులు పెరిగిపోతున్న అసహనాన్ని గురించి తెలియజేస్తున్నాడు. మనిషిని మనిషి మధ్య వ్యత్యాసం జాలి, దయా, కరుణా లేకుండా ఉన్నారని మానవత్వం లేదని కవి ఆవేదనగా చెప్తున్నాడు. 'శోకం చుట్టిన పేగుల ముద్దుని దయ తెంపుకొని' రావాలంటూ కవి దుఃఖ భరితమైన ఆవేదనలు ప్రకటిస్తున్నాడు.

## 4.1.2. హేతువాద దృక్పథం:

తెలుగు సాహిత్యంలో హేతువాద భావజాలం వేమన నుంచి బలంగా ప్రారంభమైంది. వేమన గొప్ప హేతువాద కవి. "వేమన గురజాడకు, శ్రీశ్రీకి, చెరబండ రాజుకు మార్గదర్శకుడయ్యాడు. వేమన మార్గంలో హేతువాదాన్ని బలంగా తీసుకెళ్ళిన వాళ్ళు త్రిపురనేని రామస్వామి చౌదరి, తాపీ ధర్మారావు, మహాకవి గుఱ్ఱం జాషువా, శ్రీశ్రీ, ఆరుద్ర, కూడా హేతువాద భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళారు. హేతువాద భావజాలాన్ని ప్రచారం చేసిన వాళ్ళే కవులుగా, మహాకవులుగా ముందు కొచ్చారు" **(త్రిపురనేని హేతువాద సాహిత్యం – డా. కత్తి పద్మారావు –అంతర్జాల వ్యాసం)**

కవిత్వం కవిత్వం కోసం కాకుండా సమాజహితం కోసం, మానవాభ్యుదయం కోసం, మానవతా స్ఫూర్తి కోసం, సమసమాజ నిర్మాణం కోసం రాసిన హేతువాదులు తెలుగు సాహిత్యంలో బలంగా వున్నారు. వర్తమాన కవి అయిన సీతారాం కూడా హేతువాద దృక్పథంతో కవిత్వం రాశారు.

**'ఆ కవిత–1'** కవితలో హేతువాద దృక్పథంతో కనిపిస్తుంది.

"శవం దేవుడి చెవులో వొంటేలు పోసింది. తన మొలకున్న పాత పద్యంలాంటి గుడ్డ పేలికతో మెడని బిగించింది. మళ్ళీ ఏమయ్యిందో, ఏమనుకుందో కాఫీ గరిటతో చెవుని పిండుకుని మూత్రాన్ని గటగటా తాగింది. దేవుడు కిసుక్కున నవ్వాడు. బుగ్గన కారాకిళ్ళీ నెత్తుటి మడుగుగా రోడ్డు మీద బస్సొకటి అదుపుతప్పి చచ్చిన కుక్క మీదనే అదుపు తప్పి మరోసా నడిచింది" [ఇదిగో ఇక్కదిదాకే–పుట:61]

ఇటువంటి కవితలు కొత్త వరకు విమర్శనాత్మకమైన ధోరణిలో కనిపించిన హేతువాద దృక్పథంతో చూస్తే ఒక ఆధునికమైన ధోరణి కనిపిస్తుంది. ప్రతి మనిషి చావు పుట్టుకతో జీవితం ముడిపడి ఉంటుంది. అటువంటిది 'శవం దేవుడు చెవిలో వొంటేలు పోయడమంటే' కవి వాడిన ఈ పదాలు పాఠకునికి కొంతవరకు సందేశంలో పడేలా చేస్తాయి. శవమేంటి దేవుడు చెవిలో వొంటేలు పోయడమేంటి? అనేక ప్రశ్నలు పాఠకుని మనసులో ఆలోచనలో పడేస్తుంది. ఒక తాత్విక నేపథ్యాన్ని, సిద్ధాంతాన్ని, అన్వేషణను ఈ కవితలో చెప్పడం జరిగింది.

## 4.1.3. మత దృక్పథం:

ప్రస్తుత కాలంలోని సామాజిక వ్యవస్థలో మతం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రాచీన కాలం నుండి చూస్తే జ్ఞానం సంపాదనలో కూడా మత వర్గీకరణ చూడవచ్చు. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశంలో నేటికి మత సంఘర్షణ అనేది జరుగుతునే వుంది. ప్రస్తుత సమాజంలో రాజకీయ నాయకులు మతాన్ని ఒక సాధనంగా తమ స్వ ప్రయోజనాల కోసం వాడుతున్నారు. సాహిత్యంలో మత ప్రాతిపాదికన అనేక రచనలు వెలువడ్డాయి. ఇందులో భాగంగానే కవి సీతారాం కూడా తన కవితలో మత దృక్పథాన్ని గురించి వివరించారు.

**'వాగ్గేయ దుఃఖం'** కవిత మత సంఘర్షణకు సంబంధించిన కవిత. మతం మనుషుల మధ్య రక్తం ప్రవహింపచేయడానికి కవి నిరసిస్తున్నారు.

"ప్రవహిస్తోంది కదా

రాముడు కాలువలు తీసిన నెత్తురు
ఇక సీతమ్మ వారేం చేస్తారు
హే అల్లా ! హే రామ్!! అంటుందా
చివరికి దొరకాలి మనవస్తు వేదో
జాతి గుండెలమీద నర్తించిన ఆ పాదం
తొక్కిన ప్రాణంలోంచి పెగిలిన ఆర్తనాదం
ఎవడిక్కావాలిప్పుడు
హస్తినలో ఉందా
నాకోసం ఉంటానందా
కరకర సేవకుల్లారా బయలుదేరండి
చివరికి దొరకాలి మన వస్తువేదో
దేహంలో ఎక్కడో చిన్నపిల్లలా దాక్కుని" [S/o మాణిక్యం-పుట:25]

చాందస్త హిందూ సభలు, సమాజాలు ముస్లిం చాందస సంఘాలు పరస్పరం చేసిన ప్రచారం ఉంది. దీనికి తోడు ముస్లింలు పరాయివాళ్ళని బోధించే వలసవాదుల చరిత్ర ముస్లిం ద్వేషానికి కారణమైంది. మహ్మద్ అలీజిన్నా 'ద్విజాతి సిద్ధాంతం' ఈ దేశం ప్రజలను రెండు జాతులుగా విడగొట్టింది. నిజానికి దేశ ప్రజలు రెండు జాతుల వాళ్ళు కాదు. అనేక జాతులు, తెగలు కులాలు కలిపి ఏర్పడినదే ఈ భారతదేశం. కానీ కేవలం ముస్లిం, హిందువు అన్న విభజన వల్ల ఇక్కడ రెండు జాతులు మాత్రమే ఉనికిలో ఉన్నాయన్న భ్రమ కలుగుతుంది. అనేక ఘర్షణల కారణంగా పాకిస్తాన్ ఆవిర్భావం జరిగింది. ఆ తర్వాత నిర్మాణాత్మకంగా హిందూత్వ తీవ్రవాదం బలపడింది. ఆ తర్వాత రాజకీయ పార్టీలు బలపడడానికి అయోధ్యలో బాబ్రీ మసీదును వివాదాస్పదంగా మార్చివేసింది. కరసేవకు పిలుపునిచ్చింది. దేశ వ్యాప్తంగా మతకలహాలు జరిగాయి. మసీదు విధ్వంసంతో మరింత తీవ్ర రూపం ధరించింది. ఈ విధంగా జరుగుతున్నటువంటి మత సంఘర్షణ వల్ల మనుషులలో పెరిగిపోతున్నా మతమౌఢ్యాన్ని కవితలో చెప్పడం జరిగింది.

**'ఇలా చివరికి మతాలమయ్యం కదా'** అనే కవితలో కవి మత యుద్ధాలతో మనిషి జీవనస్థితి ఏ విధంగా ఉందో చెప్పారు.

"ఈ దేశంలోకి ఓనాదెప్పుడో రైలెడు

శవాలొచ్చాయని తెలిసిన తరువాత
"నాలో నాకే తెలీని మనిషి ఉన్నాడని తెలిసింది
ఒకటిని రెండుచేసి పోయాడా పాలకుడు
మనం ఒకళ్ళమే రెండు కావచ్చుట్రాని
ఏ పెద్దయ్య కూడా నన్నో చెంపదెబ్బ కొట్లేదు
ఏ బాబాయీ మందలించలేదు
వేర్లు పడ్డందుకు
అంతా పంచుకున్నాం సమానంగానే
ద్వేషాన్ని కూడా సరిగ్గా పంపుకున్నాం అటూ ఇటూ
ఆ దిక్కు నుంచి ఒక రైలువచ్చాక గానీ" [S/o మాణిక్యం-పుట:78]

పదవుల కోసం దేశాన్ని రెండు ముక్కలుగా చేసి ఈ ఏర్పాటు వాదాన్ని, మతాన్ని అధికారిక రాజముద్రగా, స్వార్ధపు చరిత్ర కోసం మనుషులు కాకుండా మతాలుగా మార్చాడని కవి అంటున్నాడు. రెండు మతాల మధ్య ఈర్ష్య, అసూయ, ద్వేషం, వైరాగ్యం మారి రైలు నిండిన శవాలతో దేశాలు సరిహద్దులు ఊపిరి అయిన పరిస్థితిని వివరించారు. భారత దేశానికి పాలించిన ఆంగ్లేయులు హిందూ ముస్లింల మధ్య గొడవలను పెట్టడం జరిగింది. బాబ్రీ మసీదు కూల్చివేత తరవాత మనషులు రెండు మతాలుగా ఏర్పడ్డారు. బాబ్రీ మసీదు కూల్చడం వల్ల హిందూ ముస్లింల మధ్య ఐక్యత లేకుండా మతోన్మాదంతో ఎంతోమంది చనిపోవడం జరిగింది. రైలలో శవాలను మోసుకోచిన సంఘటనను హింసాత్మకమైన పరిణామాలను చోటు చేసుకున్న పరిస్థితులను వివరించారు కవి.

" చరిత్రకోసం మనం కొందరం
హిందువుల మయ్యాం
ముస్లింలమూ అయ్యాం
కానీ, మనుషులం కాలేక పోయాం
ఎవరి పదవుల కోసమో
మనం చిక్కటి నెత్తుటి మతాలమయ్యాం" [S/o మాణిక్యం-పుట:77]

మనుషులలో చనిపోయిన మానవత్వాన్ని గురించి చెప్తున్నాడు కవి. మత విద్వేషాల మానవ విభజనను మతం కంటే మనిషి దిగజారిన స్థితిని చెప్పారు. మనిషిలో ఈ విద్వేషాలు

తొలగించలేని తీవ్ర స్థితిని చేరింది ఈ రుగ్మత. రాజకీయ క్రోధాన్ని చెప్పడం జరిగింది. రాజకీయ నాయకుల స్వార్థం వల్ల ప్రజలలో విభజన కారణమయ్యాయి. వ్యవస్థలో ఉన్న లోపాలు మనుషుల మధ్య మతసంఘరణకు కారణమైంది. స్వార్థ ప్రయోజనాలకు మాత్రమే చరిత్రకోసం  హిందూలయ్యం ముస్లింలయ్యం, చివరికి మతములయ్య అంటూ కవి నాయకుల పట్ల వ్యతిరేకత చూపుతున్నాడు.

## 4.1.4. అనుభూతి దృక్పథం:

"అనుభూతి కవిత్వంలో ఈ అనుభూతి ఏమిటి? అనుభూతి అనే పదాన్ని చాలా అర్థాల్లో వాడుతున్నారు. "అనుభవం" అని ఒక అర్థం. 'Feeling' అని మరో అర్థం. కాని, అనుభూతి అంటే అవి రెండూ కావు. ఇవి రెండూ కలిసే బిందువు. భౌతిక ప్రపంచమూ, మనిషి అంతరంగ ప్రపంచమూ, వీటి రెంటి కలయిక. విషయీ, (subject), విషయాల (object) సమ్మేళనం. అనుభవం సమిష్టి కావచ్చు. అనుభూతి ఎప్పుడూ వైయక్తికమే. అనుభవ వస్తువు ఒకటైనా, ఎవరి అనుభూతి వారిది. అది ఎప్పుడూ కొత్తగా ఉంటుంది. ఒకరి అనుభూతిలా మరొకరి అనుభూతి ఉండదు. ఈ నవనవోన్మేషమైన అనుభూతిని ఆవిష్కరించటమే కవి కర్తవ్యం".**(ఈ మాట వ్యాసం –అనుభూతి కవిత్వం –ఇస్మాయిల్)**

'మాతృక మనసదే మరి!' అనే కవితలో మనసు అనుభూతి దృక్పథాన్ని సీతారాం కవి వివరించారు.

"ముఖమంతా దుఃఖం చేసుకుని
విలపించే కొద్దీ
సగమే నవ్వి వొదుల్తుంది నన్ను
నన్నేలా నవ్వావు మానసమా అని
బతుకు రహస్యాలన్నీ విప్పుతాను
తడి బట్టలు, శోకం, ఋణాల మీద
వేళ్ళాడే పాత కలలూ అన్నీ నిమురుకుంటూన్న" [S/o మాణిక్యం –పుట:19]

నిరాశ, మృత్యువు ఈ కవితలో కనిపిస్తుంది. మనిషి జీవితంలో కలల్ని, జ్ఞాపకాలను వెళ్ళిపోతున్న వైన్యాన్ని గురించి చెప్పడం జరిగింది. మనిషి జీవితాన్ని ఆవిష్కరించారు కవి. మరణ ప్రతీకలను వాడుతూ ఇలా అంటున్నాడు కవి. 'తడి బట్టలు, శోకం, వేలాడే పాత కలలు' అంటూ మనిషి చనిపోతే స్నానం చేయించడం, కన్నీటి పర్యంతంలో కూరుకుపోవడం

ఇవన్నీ కూడా మరణానికి సూచించడం జరిగింది. 'కలలు ఉంటే ఎవరో ఒకరు కలలోకి రావడం, కలలు లేని నిద్ర అంటే నిద్రపోని రాత్రులని' మనిషి మరణాన్ని చెబుతున్నారు కవి.

'ఏవో కొన్ని కన్నీళ్ళు' అనే కవిత అనుభూతి ప్రధానమైన కవిత. గతంలో జరిగిన సందర్భాన్ని తెలుసుకొని తత్సంబంధమైన బాధని అనుభూతినిస్తున్నట్లు తెలుస్తుంది. కవి సీతారాం ఈ సంపుటిలో అనుభూతిని, వ్యక్తిగత అనుభవాభివ్యక్తిని నిర్వహించిన తీరు విశ్లేషించుకోదగినదిగా ఉన్నదని చెప్పవచ్చు.

"దుఃఖానికి ముందే
కళ్ళు తుడుచుకున్నాను.
కానీ,
ఈ దుస్సహ కన్నీటి బరువెలా మోయను
నా మానసాంతర పుటలోని స్మృతీ!" [S/o మాణిక్యం -పుట:85]

దుఃఖానికి ముందే కళ్ళు తుడుచుకోవడమనే భారమైన భావంతో కవితను ప్రారంభించడంతోనే కట్ట తెగిన చెరువు నుండి, వరద వెల్లువెత్తినట్టు అనుభూతి ముంపుకు శ్రీకారం చుట్టాడు కవి. దుఃఖం కలుగక ముందే కళ్ళు తుడుచుకోవడంలోని ధ్వని సహృదయుణ్ణి కళ్ళు చెమర్చేలా చేస్తుంది. రాక తప్పని దుఃఖాన్ని ఆపుకోవడానికి ముందుగానే సిద్ధపడటమనే అర్థం, అనుభూతి అంచులకు తీసుకుపోతుంది.

"ఈ దుస్సహ కన్నీటి బరువెలా మోయను" అనే వాక్యంలో ఎంత ప్రయత్నించినా, ఎంతగా సహనాన్ని తోడు తెచ్చుకున్నా భరింపజాలని కన్నీటికి కారణమైన వేదనను మోయలేని నిస్సహాయత హృదయాన్ని బరువెక్కిస్తుంది.

"పాత్ర మరణించిన చోట
ఒకానొక కథ ముగిసిన కాలాన
ఇక పాత్రని బ్రతికించలేని కథకుడు
పలికిన చోటనే
బెట్రోలూసీ సినిమాలోని చివరిరాజీ!" [S/o మాణిక్యం-పుట:85]

అనుభూతి ప్రధానమైన కవితలలో పాఠకులకు లభించే ప్రయోజనం కేవలం తనలో నిద్రాణమైన ఉదాత్త భావనలను ప్రోది చేసుకోవడమే. అనుభూతి వాద కవులు తమ కవిత్వం ద్వారా సాధించవలసిన ప్రయోజనమూ కూడా అదే.

'ఒక తల్లి' కవితలో మాతృ హృదయాన్ని ఆవిష్కరింపజేసారు కవి.

"గర్భాల మధ్యనుంచుని
పుట్టని కలల మొహాల మీద
కిళ్ళీలుమ్మాలి
కడుపులకెక్కడ తగుల్తానో ననీ
కలలెక్కడ పగుల్తాయోనని భయం
అది సరే
నువ్వెందుకిక్కడకొచ్చావ్ ?
కడుపులు దాచుకోలేని తల్లుల మధ్యకని ఒక ప్రశ్న
కలలు పుట్టడాన్ని చూస్తాను" [S/o మాణిక్యం -పుట:107]

సమాజం సాంకేతిక యుగంలో అభివృద్ధి రంగం వైపు అడుగులు వేస్తుంది. మనిషి ఆరోగ్యంగా జీవించడానికి వైద్యరంగం సహాయపడుతుంది. మనిషి ఆయుప్రాణాలు పెరిగినప్పటికీ వృద్ధుల సంఖ్య పెరిగిపోయింది అని చెప్పవచ్చు. గర్భంలో శిశువులను ఎలా దాచుకుంటారో వారి అల్లరిని శిశువు కావాలని ఆశతో ఎంతో కష్టం ఉన్నప్పటికి తల్లులు బిడ్డలకు జన్మనిస్తుంది. మాతృమూర్తి గొప్పతనం ఈ కవితలో కనిపిస్తుంది.

"నీ పువ్వులాటి నవ్వూ కావాలి
ఏ తలుపులు తెరచుకుని వస్తావోగానీ
ఈ నిప్పులమీద నువ్వు కాలేందుకు
నీ కోసమొక కంచం కొనాలి
నీ కోసమొక నులకమంచమూ కొనాలి
మేమింకా పరుగులెత్తాలి
మా కలలన్నీ నీ కిచ్చి
అన్నీ చేసీ చేసి
ముసలితనంతో అలిసిపోవాలి" [S/o మాణిక్యం -పుట:108]

బాధ్యతలు, బరువు వృద్యాపంలోనూ తప్పని తల్లిదండ్రుల గురించి చెప్తున్నాడు కవి. ప్రతి తల్లిదండ్రులు తను పుట్టబోయే బిడ్డల కోసం అనేక ఆశలతో ప్రణాళికలను వేసుకుంటారు, కలలు కంటారు. పిల్లలతో ఆడుకోవడం తమ ఆశయాలను పిల్లల్లో

చూసుకోవడం ఇవన్నీ కలలు కంటున్న ప్రపంచంలో పిల్లల బరువు బాధ్యత ప్రపంచంలో వృద్ధాప్యం వచ్చేస్తుంది. వృద్ధాప్యం జీవితం ఏవిధంగా ఉంటుందో చివరి క్షణాల గురించి మానవీయ కోణంలో చెప్పారు.

## 4.1.5. రాజకీయ దృక్పథం:

1980 తరువాత కవిత్వ నినాదాలు గోడల మీద, ప్రజల నాలుకల మీద సజీవంగా రాజకీయలు మోస్తున్న దశలో కవి సీతారాం తమ గొంతుని విన్పించారు. వ్యవస్థలో పేరుకుపోయిన జుగుప్స, అధికార దౌర్జన్యం, కింది వర్గాల అణిచివేతకు కారణమైన రాజకీయ నేపథ్యాలను తన అనుభవాలకు కవిత్వ అభివ్యక్తికి దారులు వేయడం జరిగింది. రాజకీయ ముసుగులో జరుగుతున్న అన్యాయాన్ని తన కవిత్వం ద్వారా తెలియజేస్తున్నారు.

**'కవిత్వ విలువని 21% తగ్గించాన్లే'** రాజకీయ దృక్పథాన్ని తెలిపే కవిత.

"ఇద్దరు టోపీలు
ఇద్దరు ఓటు బుట్టలు
రెండు స్వతంత్ర అభ్యర్థుల హత్యలు
ఎనిమిది నెత్తుర్ల చుక్కలు
ఓ పది తొలిసంజ రాలిన
ఆకాశ లలాటాలు
తిన్న ధన మాన ప్రాణాల్నే తింటూ తింటూ
పగ్గాలు పట్టుకున్న జెండాలు
ఏమీ తోచనప్పుడు కెలికే మందిరాలు
ఏదైనా తోచినప్పుడు కూలే మసీదులు
2.77 ఎకరాల మేరకు విస్తరించిన
కులమతాలు
విడిపోయి పోతున్న అన్నాదమ్ముల శవాలు " [S/o మాణిక్యం–పుట:21]

ఈ కవితలో గత రెండున్నర దశాబ్దాల్లో జరిగిన కులాల మధ్య, మతాల మధ్య జరిగిన కుమ్ములాటలు, మత కలహాలు, బాబ్రీ మసీదు కూల్చివేతలు, దళితులపై జరిగిన అత్యాచారాలు, ముఖ్యంగా కంచికచర్ల కోటేసు సజీవదహనం, కారంచేడు, నల్లగొండ, పాదిరి కుప్పం, హత్యాచారాలు, గృహదహనాలు, ఊచకోతలు, దళితుల మధ్య వర్గీకరణ చిచ్చు

రగిలించి పాలకవర్గాలు చేస్తునటువంటి వ్యవస్థలోని లోపాలను చెప్పారు కవి. మారిపోతున్న అస్థిరత్వంలో కొట్టుకుపోతున్న మానవ విలువల్ని, సామాజిక వ్యవస్థను చెప్పడం జరిగింది. రాజకీయ వ్యవస్థలోని పాలకులు చేస్తున్నటువంటి అవినీతి రాజకీయాలను చెప్పడం జరిగింది. రాజకీయమంటేనే హత్యగా మారుతుంది. అధికారం, డబ్బు, పలుకుబడితో ఎదుటివారిని అణగదొక్కే ప్రయత్నం చేయడమే రాజకీయ వ్యవస్థలో జరుగుతుంది.. సమాజంలో మనిషి ఆధిపత్య భావజాలంతో మానవత్వాన్ని మరిచి హింసించే ప్రయత్నం చేయడం జరుగుతుంది.

**'అనుభవ గీతంలోకి**..' అనే కవితలో భావుకత కనిపిస్తుంది.

"ఓనాటి సాయంకాలం ఆమె వేళ్ళు
చదరంగం బల్లమీద వేగంగా కదిలినప్పుడు
నా పావులన్నీ ఓటమి అంచుల మీద పోరాడుతూ
పరాజయం నీడలోకి కూలాక
ఆమె గెలుపుని
నా ఓడిపోయిన 'పెదవుల్తో నవ్వాను
ఈ పేదకళ్ళు తన గెలుపుని కలగనటం చూశాక
ఆమె హృదయనేత్రం నా విజయాన్ని స్వప్నించింది" [S/o మాణిక్యం – పుట:24]

ఈ కవితలో కవి సమన్వయ తాత్వికుడి ప్రేమభావాలు ఎంత లోతుగా ఉంటాయో, ఉండాలో చెప్పారు. ప్రేయసి గెలిస్తే ప్రియుడు విజయం సాధించినట్లుగా ఉహకల్పన చేయడం జరిగింది. ఎంతటి వాస్తవవాదికైనా, ఉద్యమకారుడికైనా ప్రేమ అనేది వుంటుంది. ప్రేయసి విజయంలో తన విజయాన్ని ఆనంద పొందడమంటే ఈ రకమైన ధోరణి కవిలో భావుకత పెంచే విధంగా పాఠకులకు కనిపిస్తుంది. మనిషి యదార్థ జీవితంలో ఉండాల్సిన సహృదయత కలిగి వుండాలి.

## 4.1.6. స్త్రీ దృక్పథం:

శతాబ్దాల తరబడి కొనసాగుతున్న పురుషాధిపత్యం, స్త్రీల మీద అమలవుతున్నా హింస, రకరకాల వివక్షలు, అణిచివేతలను తీవ్రంగా నిలదీస్తూ భావజాలరంగంలో స్త్రీ చైతన్యం స్థిరపడింది. 70వ దశాబ్దం నుంచి దేశ రాజకీయాలలో వచ్చిన మార్పులు వివిధ సామాజిక ఉద్యమాలు, వాటి ప్రభావం వీటన్నిటి నుంచి వర్తమాన స్త్రీవాద ఉద్యమ చరిత్ర ప్రారంభమవుతుంది. స్త్రీల సామాజిక జీవనం చుట్టూ అల్లుకుని ఉన్న అణచివేత, పీడన,

అధికార స్వభావాల గురించి ఈ ఉద్యమం ఒక బలమైన చర్చను సమాజం ముందుకు తీసుకువచ్చింది. రాజకీయ సిద్ధాంతాల్లో స్త్రీల సమస్యలు నిర్లక్ష్యం చేయబడటాన్ని అణచివేత, అధికార స్వభావాలు సూక్ష్మస్థాయిల్లో కూడా సాంఘిక వ్యవస్థల్లో అమలవుతూ వుండటాన్ని ప్రశ్నించింది స్త్రీవాద ఉద్యమం. స్త్రీవాద దృక్పథమంటే స్త్రీల జీవితాల్లోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలని పురోగామి దిశగా మలుపు తిప్పగల దృక్పథం అని అర్థం. ఈ దృక్పథం కలిగిన సాహిత్య ప్రక్రియ ఏదైనా స్త్రీవాద సాహిత్యం అవుతుంది.

'సూపర్ మోడల్' అనే కవితలో స్త్రీని మార్కెట్ వస్తువు చేసిన పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల వున్న తీవ్ర వ్యతిరేకతను కవి సీతారాం ఈ కవితలో చెప్పడం జరిగింది.

" నువ్వేమైనా సూపర్ మోడేల్ వా
నువ్వేమైనా సిండీ క్రాఫోర్ట్ వా
లిండా ఎవాంజిలిస్టా,
పోనీ పాలినా పొరిజ్కో వావా
నీకేమైనా ప్రాచ్య సౌందర్యముందటే ?
చూపించగలవా దేన్నైనా
సౌందర్యంతో చుట్టలు చుట్టి
నీ తెల్లటి చర్మంమీద గజ్జీ తామర మందూ
రాసుకుంటూ ప్రమోట్ చేయగలవే
కొద్దిగా దరహసించగలవటే
నీ దంతరక్షణ రహస్యం చెపుతూ
నువ్వేమైనా మహా అన్దగ తైవా ?
నిన్ను అమ్ముకునేందుకు
అంచేత నిన్నీ సంసారపు డస్ట్ బిన్లో
వేసాను..." [S/o మాణిక్యం–పుట:29]

స్త్రీని కేవలం సమాజంలో వస్తువుగా మాత్రమే పరిగణిస్తున్నారు. సంసారం తప్ప మరే పనికి వెళ్లరాదని పురుషాధిక్యత ప్రపంచంలో స్త్రీని కట్టిపడేస్తున్నారు. మన దేశంలో వేదకాలంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉండేది. అందుకే మన పెద్దలు "స్త్రీలు ఎక్కడ పూజించబడతారో– అక్కడ దేవతలు ఉంటారు" అని చెప్పారు. అనంతరం మారిన

పరిస్థితులలో మాతృస్వామ్యం నుంచి పితృస్వామ్యం ఏర్పడింది. మధ్యయుగం నాటికి మహిళలను వంటింటి కుందేళ్ళుగా, కేవలం సంతానాభివృద్ధికి, తమకు శారీరక సుఖాల్ని అందచేసే ఆటబొమ్మలుగా మార్చివేశారు. మహిళలపై అడుగడుగునా ఆంక్షలు విధించేవారు. సంసారం అనే ఊబిలో స్త్రీ నలిగిపోతున్న దృశ్యాన్ని ఈ కవితలో చెప్పడం జరిగింది.

"ఓ రైలు ప్రయాణికుడి సందేహానికి?" కవితలో స్త్రీలు సమాజంలో ఎదుర్కొంటున్న పరిస్థితిని చెప్పడం జరిగింది.

"పొత్తిళ్ళలో పువ్వులాంటి పాప
లేత చిరునవ్వు కాసేపు
లేత ఎరుపూ కొంచెం సేపే
నవ్వుకి ఆకలి లేదు
పాప ఏడ్చిందంటే ఆకలికి పిలుపునిచ్చిందనే
ఎదురుగా ప్రయాణికులూ – పులులూ
ఇంతమందిలో పాలు పట్టటమెట్లా? " [S/o మాణిక్యం–పుట:50]

పురుష అహంకార సమాజంలో స్త్రీల బలహీన స్థానాన్ని చెప్పే కవిత. సమాజం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రగతి వైపు నడుస్తున్న మానవునిలో మార్పు రాలేదంటూ ఒక స్త్రీని చూసే కోణంలో ఇప్పటికీ ఈ సమాజంలో మార్పులేదంటూ కవి ఆవేదన చెందుతున్నారు. రైలులో ప్రయాణిస్తున్న తల్లి బిడ్డకి పాలు ఇవ్వాలంటే ఎదురుగా కూర్చొని వున్న పురుషులు ఆమె వైపు చూస్తున్న విషయాన్నీ గ్రహించిన తల్లి బిడ్డకి పాలు ఎలా పట్టించాలనే సనివేశాన్ని చిత్రించారు కవి. సాధారణంగా కవికి సామాజిక అవగాహన అనేది చాలా ముఖ్యం. కవి సీతారాం సమాజ అవగాహన లేకపోతే ఇటువంటి కవితలపై దృష్టి చేయడం కష్టమే. అయితే సమాజంలో స్త్రీల ఇబ్బందినీ కవి చెప్పడం జరిగింది. రైలు ప్రయాణంలో పసిబిడ్డతో ఉన్న తల్లి బిడ్డ లేత ఏడుపుకి పాలు ఇవ్వాలంటే ఎదురుగా ఉన్న మగవారిని చూసి ఆ తల్లి పాలు ఎట్లా ఇవ్వాలి? వారి చూపులు దాటి బిడ్డకు ఏలా ఆకలి తీర్చాలి అని అక్కడ పడుతున్న ఇబ్బందిని చెప్పడం జరిగింది.

"పులులు చూస్తున్న కొద్దీ
ఆమె వస్తువుగా మారుతుంది
పోనీ, నువ్వు

పాలు నిండిన వక్షాలనే అనుకున్నావా ?

అవి,

పసి కందుల

అన్నం ముద్దలూ కావచ్చు"          [S/o మాణిక్యం-పుట:50]

పసిబిడ్డకి ఆకలి తీరుస్తున్న తల్లికి చూసే చూపుల్లో కూడా మగవారిని వారు కూడా ఒకప్పుడు తల్లి ఒడిలో పాలు తాగినవారే కదా! ఆ నిజాన్ని మరిచిపోయి అది ఒక స్త్రీ శరీరంగా కేవలం మాంసపు ముద్దలా లేక పాలు నిండిన వక్షోజాలుగా చూస్తున్న వారికీ కవి పులులుగా వర్ణించడం జరిగింది. ఈ కవిత్వంలో స్త్రీ వక్షోజాలను 'పసి పిల్లల ఆకలి ముద్దలుగా' అనడంలో కవిలో మానవత్వం ఎంత దాగి ఉందో ఈ కవితను బట్టి తెలుసుకోవచ్చు.

**'రెండు పాత్రలూ– ఒక కత్తీ'** అనే కవితలో స్త్రీలపై పురుషాధిక్యత దృక్పథాన్ని వివరించారు.

"సహజంగా ప్రతి పురుషుడు కొడుకిని ఆశిస్తాడు

తన స్త్రీలందరికీ కొడుకిని కలిగించాలనుకుంటారు

అప్పుడే నేనూ అంటాను

నీ అగ్రహారగ్ర ఉరగావేశానికి కారణమయ్యే మాటను

నువ్వూ నీ పుంలింగమూ, పుంసత్వమూ

నిర్వీర్య వీర్యమూ సిగ్గుతో చితికిపోయే మాట

నీకు కలగ పోతేనేం కొడుకు

దానిక్కలగరా అని"       [S/o మాణిక్యం -పుట:95]

స్త్రీలపై సంతానం కోసం అందులో మగ సంతతి కోసం జరిగే ఒత్తిడి, నింద అంతాఇంత కాదు. సంతానం కలగటంలో స్త్రీ పురుషుల ఇరువురి భాగస్వామ్యాన్ని శాస్త్రం స్పష్టం చేస్తూ ఉంది. కాని మనిషి అజ్ఞానంతోనో, దురహకారంతోనో స్త్రీదే తప్పని నిర్ణయించేస్తాడు. అలాంటి దురహంకారానికి ప్రశ్నే ఈ కవిత. సహజంగా ప్రతి పురుషుడు కొడుకుని ఆశిస్తాడు. స్త్రీల పట్ల జరిగే అమానుష వివక్ష వర్తన గర్హనీయం. స్త్రీ బాధల వ్యధలను గుర్తించే హృదయం కొరవడటమే స్త్రీల కన్నీళ్ళకు కారణం. సమాజంలో ప్రతి ఒక్కరు కొడుకునే కావాలని అనుకుంటారు తప్ప ఆడపిల్లలను కోరుకోరు ఇటువంటి వ్యవస్థలో స్త్రీలు హింసకు గురి అవుతున్నారు అని చెప్పవచ్చు. కవి సామాజిక నేపథ్యంలో స్త్రీల పట్ల జరుగుతున్నా దాడులను  వివక్షతను ఖండిస్తున్నాడు.

**'పంకజవల్లి కన్నీళ్లు'** అనే కవితలో భర్త శవం కోసం విమానాశ్రయంలో నిలబడి ఎదురు చూస్తున్న స్త్రీ దుఃఖాన్ని చెప్పారు.

"నీ శవం సాక్షిగా నువ్వు మరణించిన మాట చెప్పు
చావు కబురెవరో చెపితే
నీ కోసం ఏడుద్దామని కళ్లు సిద్ధం చేసుకున్నాన్లే
ఫార్మాలిన్లో చచ్చిన చేపలాగా, కప్పలాగా
నువ్వుంటావని వూహించానా
ఏ వచ్చీపోయే విమానంలోనూ నీ శవపేటిక దిగక
మనిషి రాకపోతే పోయే
తన శవాన్నైనా పంపక పోయాడా
అంటూ
ఆ విమానాలు దిగే స్థలంలో నిలబడి చూస్తున్నా"

[S/o మాణిక్యం–పుట:69]

గ్రామాల్లో పని దొరక్క చాలా మంది నగరాలకు, విదేశాలకి వలస వెళ్తుంటారు. అన్నం పెట్టే రైతులు కూలీలుగా మారుతున్నారు. భవన నిర్మాణ కార్మికులుగా, పారి శుధ్య కార్మికులుగా, హోటల్ కార్మికులుగా, మెకానిక్‌లుగా, షాపు కార్మికులుగా, తోపుడు బండ్లపై, ప్లాట్‌ఫార్మ్‌లపై చిరువ్యాపారస్తులు, హమాలీలుగా, రవాణా కార్మికులుగా, ఇండ్లలో పనిచేసేవారిగా, సెక్యూరిటీ గార్డులుగా కుటుంబం గడవడం కోసం దేశం కానీ దేశంలో ప్రాణాలను పణంగా పెట్టి కష్ట పడుతారు. చివరికి ప్రాణాలు పోతే కనీసం శవం కూడా తమ స్వస్థలానికి రాని పరిస్థితి. కవి విదేశాలలో పనికి వెళ్ళిన భర్త శవం కోసం భార్య కన్నీళ్ళతో ఎదురుచూసే బాధను మానవీయ కోణంలో చెప్పడం జరిగింది.

## 4.1.7. దళిత దృక్పథం:

సీతారాం కవి సామాజిక కోణంలో తన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ, సామాజిక అంశాల పట్ల స్పందిస్తూ రచనలు చేశారు. దళితుల మీద దాడులను కవి తనదైన గొంతును వినిపించారు.

"దొరికిన శ్వాసల్ని చనిపోయిన మనుషుల్ని
సంచిలో వేసుకుంటున్నాను

గోనె సంచులు విప్పమన్నావుగా
చూడు తలలెవరివో, మొలలెవారివో
ఈ చేతులకు తండ్రెవరు తండ్రి
కాళ్లకు తల్లెవరు తల్లీ"        (సీతారాం సాహిత్యం –పుట:181)

'నా ఇంటి పేరు చుండూరు' కవితలో దళిత యువకులను చంపి గోనె సంచులో కట్టేసి పడేసిన దుస్థితిని చిత్రించారు. సీతారాం కవిత్వంలో దళితుల పట్ల సానుభూతి కన్పిస్తుంది. దళిత సమాజాన్ని అణిచివేతకు గురి చేస్తున్న అగ్రకులాల వారిని కవి ప్రశ్నిస్తున్నాడు. చనిపోయిన యువకుల అవయవాలు కూడా గుర్తు పట్టలేనంతగా ఉన్నాయని చేతులకి తండ్రి ఎవరో, కాళ్ళకి తల్లి ఎవరో అని దళిత సమాజం పట్ల ఆవేదనను వ్యక్తపరుస్తున్నాడు కవి.

## 4.1.8. ప్రాంతీయ దృక్పథం:

"ప్రాంతీయవాదం ప్రధానంగా స్థానికులపై వేరే ప్రాంతం, భాష, మతం, సంస్కృతుల వారు ఆధిపత్యం చలాయించడం వల్ల పుట్టుకొచ్చింది. 'స్థానీయ' భావన నుండి 'ప్రాంతీయ' భావన పుట్టుకొస్తుంది. ఇది ఆధిపత్యం, అణచివేత, వివక్షలతో ముడిపడి ఉన్న భావన. "సజాతీయమైన రంగంలో భిన్నమైన శారీరక, సాంస్కృతికపరమైన లక్షణాలు కలిగి తనదైన సొంతబాణీ ఉన్న 'ప్రాంతం' అనే పదం నుంచి ప్రాంతీయతత్వం ఏర్పడింది".**(సమకాలీన తెలుగు నవలా సాహిత్యంలో విభిన్నవాదాలు–పరిశీలన,జి. ప్రకాశ రావు,పుట:194)**

'ఇక ఎంత మాత్రమూ' కవితలో అభివృద్ధి లేని కుప్పం ప్రాంతాన్ని వివరించడం జరిగింది.

"ఎవరూ తలకెత్తుకోరు
ఎంతకీ కదలదు
చలనమూ లేదు
సంచలనమూ కనిపించదు
ఎండిపోయిన పూలకాడల్లాంటి చేతులు
దిగులుగా ఊగుతాయి
రేపటిని కలగనలేని కళ్ళు
నిన్నని మరచిపోయిన కళ్లు
నేటిలోనే నీటితోనే

నడుస్తున్న కాళ్లు

కుప్పం.........”                                                    [కుప్పం కవితలు –పుట:01]

కవి సీతారాం కుప్పంలో ఉండటం వల్ల అక్కడి పరిస్థితిలో ప్రజల జీవన విధానం భౌగోళిక అంశాలు సామాజిక అవగాహన చేసుకోవడం జరిగింది. చలనం, చైతన్యం, అభివృద్ధి లేని కుప్పం గురించి అభివృద్ధికి దూరంగా ఉన్నటువంటి ప్రాంతాన్ని వివరించడం జరిగింది.

‘కుప్పం టైలర్’ కవితలో రాత్రి పగళ్ళు నిరంతరం పనిచేసే టైలర్ జీవితాన్ని ఆవిష్కరింపజేశారు.

“కుప్పంలో చొక్కా కుట్టించుకోవడం

నీకు తెలుసా

సైజు తెలియని జీవితాలు ఇవి

అందరికీ ఒకే చొక్కాకుడతాను

అవతల బెంగుళూరూ

ఇవతల మదరాసూ

నాలా చొక్కాకుట్టగలిగిన టైలర్ని

నేనొక్కణే.....”                                        [కుప్పం కవితలు –పుట:02]

బట్టలు కుట్టే టైలర్ వారివి సైజు తెలియని జీవితాలు. వారి జీవితాలాగా వారు బట్టలు కుట్టడముంటుంది. టైలర్ కి ఎన్ని చెప్పినా తనకు తెలిసినంటే బట్టలు కుడతాడు. కొత్తదనం లేని టైలర్ జీవితాన్ని ఆవిష్కరింప చేస్తున్నారు కవి. తన చుట్టూ జరుగుతున్న అభివృద్ధిని పట్టించుకోనితనాన్ని. కుప్పం తెలుగు, తమిళ, కన్నడ భాష రాష్ట్రాల సంగమం. అటువంటిది పక్క రాష్ట్రాల అభివృద్ధి చెందినప్పటికీ కుప్పం ఇంకా అభివృద్ధి చోటు లేకుండానే ఉందని కుప్పం అభివృద్ధిలో వెనుకబడినతనాన్ని చెబుతున్నారు కవి.

‘కుప్పం పార్కు’ కవితలు కుప్పం చుట్టూ ఉన్నటువంటి ప్రాంతాల నుంచి ప్రజలు వస్తువులు కొనడానికి, అనారోగ్యంతో హాస్పిటల్ కి వస్తూ ఉంటారు. వచ్చినవారు చెట్ల నీడలో సేద తీర్చడానికి కూర్చుంటారని ఆ పార్కులో విశిష్టతని చెప్పారు కవి.

“మా ఇంటి ముందే

రెండడుగుల దూరం

పొరుగూళ్ళు అన్నీ కలిసొచ్చి
కుప్పంలో కూర్చుంటాయి
బిడ్డని ప్రసవానికి తీసుకొచ్చే తండ్రీ
కోడల్ని ఇంటికి పంపుతున్న అత్తా
సరుకులు సగమే కొనుక్కోగల
చే సంచులూ
ఓ నాలుగైదు నీడనిచ్చే చెట్లు
ఇదేమీ లుంబినీ పార్కు కాదు
బుద్ధ పూర్ణిమా కాదు
పుగాకు కాడల్ని ప్రేమగా దాచుకున్న
చేతులు పలకరించుకుంటాయి ఇక్కడ
అందరిదీ ఒకే గాధ" [కుప్పం కవితలు –పుట:03]

కుప్పం పార్కు పల్లెల నుంచి వచ్చిన వారికి నీడనిస్తుంది. అ ప్రాంతలో అన్ని సరుకులు దొరకని పరిస్థితి కూడా వుంటుంది. అభివృద్ధి లేకపోవడం దీనికి ప్రధాన సమస్య. వచ్చినవారు సేద తీర్చుకోవడం, సాధక, బాధకాలు చెప్పుకోవడం పార్కులో చేస్తారు. అందరి బాధలు ఒకే విధంగా ఉంటాయని కుప్పం పార్కుని వర్ణిస్తూ అక్కడి ప్రజల జీవన గాథని చెప్తున్నాడు కవి. 'ఇదేమి లుంబినీ పార్కు కాదు, బుద్ధ పూర్ణిమ కాదంటూ' కుప్పం పార్కు ని వర్ణించాడు కవి. పక్క రాష్ట్రాలు నగరాలుగా అభివృద్ధి చెందుతుంటే కుప్పం మాత్రం అంధకార చీకట్లోనే అనాభివృద్ధిగా ఉందని భౌగోళికంగా చూసిన దృశ్యాలను వివరించారు.

'జీవితం చాలా చిన్నది, దానిని మరింత చిన్నదిగా చేయకండి' అనే కవితలో ఆర్టీసీ బస్సుల గురించి, కండక్టర్ గురించి చెప్పిన కవిత.

"నీ కండక్టరున్నాడు చూడు
వాడిక్కొంచెం నోరుజాస్తి
చిల్లర తిరిగివ్వడు
నువ్వేమో సురక్షిత ప్రయాణమనే చెపుతావ్
అసలు
ప్రయాణమే ప్రమాదంరా బాబూ

అందుకే మేమెటూ బయల్దేరడం లేదు
బయలెల్లామే అనుకో
పొద్దుగూకే సరికి
నీ ఎర్ర బస్సులోనో
పల్లె వెలుగులోనో
ఇల్లు చేరుతాం"                    [కుప్పం కవితలు –పుట:09]

అనాభివృద్ధిగా ఉన్నటువంటి ప్రాంతాన్ని వివరించారు కవి. ప్రభుత్వాలు రోడ్డులు సరిగా వేయకపోవడం, పాత బస్సులను నడిపించడం వల్ల ప్రయాణ కాలంలో ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ఇక్కడ చెప్పారు. ఊరు, ఇల్లు, రాష్ట్రం, దేశం ఇలా అన్నిటిని సామాజిక కోణంలో చూసినప్పుడు ఇతర ప్రాంతాల అభివృద్ధి, అనాభివృద్ధి తెలుస్తుంది. ఈ కవితలో పల్లె జీవితాన్ని అద్దం పట్టేలా చిత్రీకరించారు. 'ఎర్ర బస్సు పల్లె వెలుగులో పొద్దుగూకే సరికి ఇల్లు చేరుతాము, ఆవులపాలు పితుక్కునేందుకు కోడిపిల్లలను కప్పెట్టుకునేందుకు' అంటూ పల్లె వాతావరణం చిత్రచారు కవి.

'ప్యాలెస్ రోడ్' అనే కవితలో రోడ్డు గొప్పతనాన్ని చెప్తున్నాడు.

"ఈ రోడ్డు నేనే నిర్మించాను
రోమీయ నగరనిర్మాణం జరిగే కాలంలోనే
నేనిక్కడ దారులు పోశాను
నా రాజభవనంలోకి నడిచేందుకు
నగర సందర్శనానికి నలుగురు నడిచేందుకు
ఈ రాజమార్గాన్ని నేనే వేశాను
ఇప్పుడు ఈ రోడ్లన్నీ
ప్రపంచ బ్యాంకు దళారుల
దారులయ్యాయి ......"                    [కుప్పం కవితలు –పుట:13]

ఈ కవితలో అంతర్జాతీయ దృక్పథాన్ని కవి వివరించారు. ఆనాటి రోమియో పట్టణ నిర్మాణ కాలంలోనే కుప్పంలో ప్యాలస్ రోడ్ నిర్మాణ దారులను ప్రవేశపెట్టడం జరిగిందని, కానీ అవి ఇప్పుడు ప్రపంచ బ్యాంకు దళారులకు మాత్రమే దారులుగా మారిన వైన్యాన్ని చెబుతున్నారు. నాటి భవనాలు శిథిలమైనస్థితిలో ఉన్నాయని గుర్తు చేయడం జరిగింది.

రియల్ ఎస్టేట్ దళారుల భాగవతాన్ని చెప్పడం జరిగింది. మనిషి పోయేటప్పుడు భూమిని తీసుకువెళ్లడు. బ్రతికినప్పుడు భూమిని తనది అన్న భావనతో ఉంటాడు. భవనాలు, నగరాలు నిర్మించిన రాజులు చక్రవర్తుల కాలంతో పాటు కలిసిపోయారు. భూములు కొని నాది, నీది అనుకునే వారికి ఉద్దేశించి కవి 'ధరణి నవ్వింది' అంటూ అనే ప్రయోగం చేయడం జరిగింది.

'అతడ్నిక కలుసుకోలేను....' కవితలో రాళ్లకు, నీళ్లకు పోలిక చేసిన కవి తీరు, సీమ దుస్థితిని తెలియజేశారు.

"నిన్ననే కలిశాను అతన్ని
ఒక మిలీనియం క్రిందట
ఉర్లగడ్డ విత్తనాలు
కందులు కొన్ని మూటగట్టుకుని
బయలుదేరాడు పొలానికి
ఇద్దరమూ ఊసులాడుతూ
రాబోయే కాలంలోనైనా నాలుగు దుక్కుల
వానలు పడాలని
నాలుగు కుంటలు పండాలని
కలగన్నాం......" [కుప్పం కవితలు –పుట:17]

నీళ్లు లేని ప్రాంతంలో పంటలు పండక, రైతు జీవనం ఏ విధంగా అస్తవ్యస్తంగా అవుతుందో చెప్పారు. సీమ ప్రాంతంలో నీళ్ళు లేక రైతు పేదరికంలో మగ్గిపోతున్న దృశ్యాన్ని రైతు జీవన చిత్రణ చేయడం జరిగింది. నీళ్లు లేక ప్రాంతంలో కరువు సంభవించిన దుస్థితి కనబడుతుంది. సీమ ప్రజల జీవన పరిస్థితిని వివరిచారు. కరువు వల్ల ప్రజలు ఇబ్బంది పడుతూ నీళ్లు లేని ఆ ప్రాంతాంలో కన్నీళ్లు బాధలు చెప్పడం జరిగింది.

## 4.1.8.1. అస్తిత్వం:

'అనంతంలో పాతాకపోయి' అనే కవితలో కరువు సంభవిస్తున్న సరే అక్కడి మనుషులు తమ పుట్టిననేలను వీడని దృశ్యాన్ని చెప్పారు.

"అందిన గడ్డి పరకలను మేస్తూ
దప్పికను దొరికిన నీటితోనే తీర్చుకుంటూ
పితికినప్పుడు కొన్నిపాలను చేపుతూ

అక్కడక్కడే తిరుగాడుతుంటాయి

అప్పుడప్పుడూ మేతకు వదిలితే

పెద్ద బావుల్లోకి దూకి ఆత్మహత్యలకు పాల్పడతాయి" [కుప్పం కవితలు –పుట:21]

కరువు సంభవించడం వల్ల జంతువులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. దొరికిన గడ్డిని మేస్తూ, ఏదో దొరికిన నీళ్లతోనే గొంతు తడుపుకుంటూ, నీళ్ల కోసం తవ్విన బావుల్లో ఆవులు మరణించడం జరుగుతుంది. నీళ్లు లేని బావిలో పడిపోవడం జరుగుతుంది. ఎన్ని కష్టాలు వచ్చినప్పటికి కుప్పం ప్రజలు మాత్రం ఆ ప్రాంతాన్ని వీడరని చెప్పడం ఈ కవితలో కన్పిస్తుంది. ఈ రకంగా కుప్పం ప్రజలు తమ అస్తిత్వాలను వదులుకొని వెళ్ళరని కవి చెప్తున్నాడు.

### 4.1.8.2. సంస్కృతి:

'కన్నీటి గంగమ్మ' అనే కవితలో  నీళ్ల కోసం గ్రామ దేవతలకు పూజించే పూజలు గురించి, సంస్కృతి గురించి చెప్పడం జరిగింది.

"బతుకులు బాగయ్యే దారి చూపమని

భక్తులు పసుపు కుంకాలతో వస్తారు

గంగమ్మ దీవెనలు కోరుతూ

కోడిపుంజుల్ని ఇచ్చినా గొర్రెపొట్టేళ్ళను కోసినా

వెనకేసిన నాలుగు రాళ్ళను

కానుకలుగా పెట్టినా

నెత్తురు ఎంతయినా చూస్తుంది

కానీ,

నీరైపారదు

వాళ్ళకంటి నీరూ తుడవదు" [కుప్పం కవితలు –పుట:24]

ఈ కవితలో గంగమ్మ జాతరను, సంస్కృతిని చెబుతూ నీళ్లు లేక అక్కడి ప్రజలు పడుతున్న కష్టాలను విశ్లేషించారు. వర్షాలు రావాలని గంగమ్మ తల్లిని కోడిపుంజులు, గొర్రెలు, మేకలు వంటివి సంస్కృతిలో భాగంగా బలి ఇవ్వడం జరుగుతుంది. వర్షాలు లేక నీళ్ల కోసం ఎదురుచూసే వారి కన్నీళ్లు కష్టాలు మారవంటూ కరువు ప్రాంత ప్రజల జీవన స్థితిని చెప్పారు.

తమ బతుకులు బాగుపడే దారిని చూపించడానికి దేవతలను పూజిస్తున్న కుప్పం ప్రజల పరిస్థితిని వివరించారు.

'మరికొద్ది క్షణాల్లో...." అనే కవితలో మానవీయ కోణంలో చిత్రించడం జరిగింది.

"ఇంత ప్రేమ పెట్టండ్రా బాంబులు పెట్టకండి
పసిపిల్లలు తిరిగే చోట
వాళ్లనవ్వులు పూలై పరిమళిస్తున్న చోట
నలుగురు కలిసిన చోట
నాలుగు ఆప్యాయపు మాటలు మాట్లాడుకొనే చోట
ఇంత అనురాగం పెట్టండ్రా బాంబులు పెట్టకండి" [కుప్పం కవితలు –పుట:28]

శాంతి సందేశానికి నిలువెత్తు నిరదర్శనం ఈ కవిత. కుప్పం ఫ్యాక్షనిస్టుల గురించి చెబుతున్నారు కవి. వారు బాంబులు పెట్టే చోట ప్రేమలను, ఆప్యాయతలను పెట్టండని శాంతియుత ప్రపంచాన్ని కోరుకుంటున్నారు కవి. రాయలసీమ ప్రాంతం ఎప్పుడు కూడా ఫ్యాక్షనిస్ట్ ప్రభావం ఎక్కువ వుంటుంది. సమాజంలో బాంధవ్యాలు తరిగిపోతున్నాయని బాంబుల ప్రపంచాన్ని కవి నిరసించిన తీరు విశాల మానవీతకు దర్పణంగా నిలుస్తుంది. మనిషి విజ్ఞానం పెరిగే కొద్దీ విలువలతో కూడిన సంస్కారం రావాలని, విజ్ఞానం వినాశనానికి దారి తీయొద్దు అంటున్నాడు కవి.

"పట్టుమని పాతికేళ్లయినా దాటని పసికందులురా వాళ్లు
మమత తప్ప మతమంటే ఏమిటో తెలియని వాళ్లు
కలవడమే తప్ప విరిగిపోవటం ముక్కలవటం
అంటే తెలియని వాళ్లు
చూదు ఏమయ్యారో!
తానెందుకు మరణించాడో తనకైనా తెలియాలికదా! [కుప్పం కవితలు –పుట:31]

ఈ కవితలో కవి బాంబుల పేలుళ్లు కారణంగా అమాయకమైన చిన్న పిల్లలు, ముసలివాళ్ళు ఆడపిల్లలు అందరూ చనిపోతారు. అటువంటి పేలుదు ఎందుకు? ఎవరి కోసం ఆధిపత్యపోరులో ఎందరో అమాయకులు బలైపోతున్న దుస్థితిని చెప్పడం జరిగింది. ఎందుకు చనిపోయమో కూడా తెలియని లేతహృదయాల ఆర్తనాదాలను చెప్పారు. బాంబులు పెట్టిన చోటే మీకు ఇష్టమైన దేవతలను తలుచుకొండి అంటూ మానవతా దృక్పథం తో చెప్పారు.

భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం కూడిన దేశం అటువంటిది కుల, మతాల కుంపటిలో మనిషి మనిషిని దాహించేలా ఉండకూడదని, పసిపిల్లల హృదయాలను తిరిగే చోట నెత్తురు పారవద్దని, పిల్లలు ఉండే చోట అనురాగం, మమతలు పంచాలి కానీ బాంబులు కాదని బాంబుల ప్రపంచాన్ని మానవత్వంతో శపించాలని ఈ ప్రపంచాన్ని వాత్సల్యంతో ప్రేమించాలని కవి శాంతి సందేశం ఇస్తున్నారు.

## 4.1.8.3. కరువు:

'రాతి పూల బతుకులు' అనే కవిత రైతు దమనీయ స్థితిని చెప్పారు కవి.

"రాతిగుట్టల్ని
పూలరాసులుగా మారుస్తారు వాళ్ళు
చినిగిన గోనెసంచుల్లో
పిగిలిన పాత పంచెల్లో
మూటలుగా కట్టుకొని
మార్కెట్లోకి వస్తారు వాళ్ళు
పగిలిన పాదాలకు రక్షలుండవు కుప్పలు పోసిన పూలకు లక్షలూ రాలవు
పూలను మాత్రమే మనకిచ్చి తమ పొలాల కాడ
పూలతొడిమల్లాగా రాలిపోతారు వాళ్ళు" [కుప్పం కవితలు –పుట:39]

రాళ్ళనేలలో పూలు పండించినా బతుకులు పుష్పించని కుప్పం రైతుల దేహాలపై చారికలు కట్టిన కన్నీళ జీవన చిత్రణ చేసారు. ఒకప్పుడు అన్నదాతలుగా కీర్తించబడింది ఆంధ్రదేశం. అయితే కాలానుగుణంగా కరువు సంభవించడం, వర్షాల్లేకపోవడం, పంటలు పండగ రాయలసీమ ప్రాంతం కరువు ప్రాంతంగా మారిపోయింది. ఒకవైపు ప్రపంచీకరణ ప్రభావం. మరో ప్రకృతి వైపరీత్యాలు మూలంగా రైతులు వ్యవసాయానికి దూరమయ్యారు. రైతు, రైతు కూలీల జీవితానికి సానుభూతి వ్యక్తపరుస్తున్నాడు కవి.

"కుప్పం కవితలు" అనే కవితా సంపుటిలో 'ఆకులమ్మి' కవితలో తమలపాకులు అమ్మే వారి కలలను, ఆకలి బాధలను తెలియజేశారు.

"ఆకులమ్మి
నూకలు కొనుక్కుంటాను ఈ పూటకు
ఆకలేస్తుందని అంటానేగాని

అన్నం పెడతానని ఇటీవల కథానాయికల్లో
ఏ ఒక్కర్తి ఓ ఇంపైన పాటైనా పాడదు
ఆకలనిపించినప్పుడల్లా
నాలుగాకులు నములుతాను
రెండు వక్కపలుకుల్ని కూడా
పలుకురాళ్ళలాగా
దుఃఖపు గింజల్లాగా
పంటికింద నలగకుండానే
ఆకలి నానుతూ ఉంటుంది
ఆకులు అమ్మితేనే కదా
నూకలో లేక రూకలో
లేక పచ్చజొన్నలో
వచ్చేది......" [కుప్పం కవితలు –పుట:40]

బస్టాండ్లో తమలపాకులు అమ్ముతున్నటువంటి వ్యక్తి కన్నీటి బతుకు చిత్రణ చేయడం జరిగింది. తమలపాకులు అమ్మితేనే గాని ఆకలి బాధలు తీరని పరిస్థితి. అమ్మిన వాటిలోనే జొన్నలు, నూకలు కొనాలని భవిష్యత్ కలలు కంటున్న స్థితిని చెప్పారు. ఆకులు అమ్ముడు పోకపోతే ఆకులు వాడిపోతాయి. ఆకులాగే కలలు కూడా పూర్తికాకుండానే అసంపూర్ణంగా ఉండిపోతాయని జీవితంలో ఆశలను, కోరికలను, కలలను చెప్పారు. ఆకలితోనే యుద్ధం చేసే పరిస్థితి, పేదరిక బతుకులు ఈ కవితలో కనిపిస్తాయి.

### 4.1.9. గ్రామీణ జీవన చిత్రణ:

కవి సీతారాం గ్రామీణ జీవితంలోని సహజత్వాన్ని ఏ మాత్రం కల్పనలు లేకుండా అద్భుతంగా చెప్పారు. గ్రామీణ జీవితంతో విడదీయలేని అంశం శ్రామిక జీవనం. శ్రమైక జీవన సౌందర్యమంతా గ్రామాల్లో స్పష్టంగా దర్శమిస్తుంది. శ్రమలోంచే సమస్త సంస్కృతి రూపుదిద్దుకుంది. శ్రమలోంచే నాగరిక ప్రపంచం ఆవిష్కృతమైంది. విలువ కట్టలేని అమూల్య సంపద శ్రమ. గ్రామీణ రైతుల మనస్తత్వాన్ని వెల్లడించడంతోపాటూ, మానవ జీవన తాత్వికతను సైతం ధ్వన్యాత్మంగా వ్యక్తీకరిస్తారు కవి.

'పోట్టి les Mots' అనే కవితలో గ్రామీణ జీవనాన్ని చిత్రించారు కవి.

“ పశువుల వాసన కొట్టంలోకి
గడ్డివాముల కడుపుల్లో బంగారంలా దాచిన
జనపకట్టల్ని
నీ యిష్టమొచ్చిన ఎద్దుకింత పెట్టు
నువ్వూ యింత తిను
నాటి గంగడోళ్ళను నిమురు
మళ్ళీ పరిచయం చేసుకో నిన్ను నువ్వు
కర్తూ, ఆర్తూ, కాడీ కాలం అన్నీ నువ్వే
వెనక్కి పరిగెత్తు
ఊరు దగ్గిరే
పొలిమేర దగ్గరే
నగర శివార్ల లోనే
పొలం చూస్తోంది పద”                    [S/o మాణిక్యం –పుట:57]

పల్లె జీవన విధానాన్ని చెప్పారు కవి. గ్రామీణ ప్రాంత వ్యవసాయాన్ని పల్లె జ్ఞాపకాలను మళ్ళి తన బాల్య స్మృతుల్లో చేరుకుంటున్నాడు కవి. ఉపాధికోసం నగరాలకి వెళ్ళిన వూరి జ్ఞాపకాలలో మళ్ళి వెళ్ళు అంటున్నాడు కవి. ములుగుర్ర, ఆరుద్ర పురుగులు, మట్టి పేజీలు, పశువుల గొట్టం, కుడితిగాబు, గడ్డివాములు అన్ని కూడా గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయానికి, పశువుల కోసం ఉపయోగించబడే వస్తువులుగా కవి చెప్పడం జరిగింది. నగర జీవితాన్ని విడిచి ఒకసారి పల్లె బతుకులో తొంగి చూడమంటున్నాడు కవి.

“నారుమళ్ళ పచ్చటి నవ్వుల్లోకి
కాలవల వరవడి వడివడి మాటల్లోకి
నీటిపాయల మెలికల్లోకి
తుమ్మచెట్ల నీడలకింద నిదురించని
నీటి బుర్రల్లోకి
కూలీలొంచిన వడ్డాణాల నడుముల మీద
వేళ్ళాడే సూర్యకిరణ హారంలోకి..”                    [S/o మాణిక్యం –పుట:57]

పల్లెలంటే ప్రకృతికి నిలయాలు. పచ్చటి పొలాలు, సోయగాలతో కళకళలాడుతూ ఉంటుంది. పనిచేసే కూలీలు పల్లె పాటలు, శ్రామిక పాటలు పాడుతు కష్టాన్ని మరిచి పని చేస్తారు. శ్రమను తెలియకుండా కష్టపడతారు. కవితలో అలసిన తుమ్మ చెట్ల నీడలో నిద్రిస్తూన్న దృశ్యాన్ని చెప్పారు. నిజానికి పొలాల్లో శ్రమచేసి పనిచేస్తున్నప్పుడు అలసటతో హాయిగా నిద్ర పడుతుంది. గ్రామీణ ప్రాంతంలో పని చేసే కూలీల నడుములను వడ్డాణంతో సూర్య కిరణాలను హారంతో పోల్చడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల స్త్రీ కూలీలను వర్ణిస్తూ పల్లె ప్రకృతిని, రైతులను శ్రమను చెప్పారు కవి.

## 4.1.10. మధ్య తరగతి జీవన చిత్రణ:

'మానవుడు చనెను' కవితలో మధ్య తరగతి జీవనాన్ని చిత్రీకరించారు కవి.

"మనిషిని నమ్మిన దార్శనికుడు
చనిపోయెను
ఒక అధిమానవుడ్ని స్వప్నించి
శ్వాసించి
దేవుడ్ని చంపెను
అవును దేవుడు మరణించెను
మానవుడూ మరణించెను
కాలం వెనుదిరిగెను
మున్నీరు కార్చెను కన్నీటిని ఏడ్చెను
ఉక్కు పాదములు మొలిచెను" [S/o మాణిక్యం –పుట:32]

వస్తువులు గూర్చి తెలుసుకోవచ్చు. వాటి ధర్మాలను తెలుసుకోవచ్చు. వాటితోని కలిగే ఉపయోగాలను తెలుసుకోవచ్చు. మనిషి స్వభావమును అంచనా మాత్రమే వేయగలం. ధనవంతులున్నారు. పేదవాళ్ళున్నారు. అటు ధనవంతులు కాకుండా, పేదవాళ్ళు కాకుండా వున్న వర్గమే మధ్య తరగతి ప్రజలు నిత్యంపడే బాధలను గూర్చి వివరించిన అద్భుత కవిత 'మానవుడు చనెను'. అందులోని కొన్ని కవితా పాదాలను చదివితే మనకు అర్థమయ్యేవి మనిషి కన్నీళ్ళే. ఈ మనుషుల మంచి కోసమే రాజ్యపాలన అంటారు. పెట్టుబడిదారి విధానంతో ప్రజలను అణిచివేసిన తీరుకు ఆవేదన చెందుతారు కవి.

'తమిళ గీతం' అనే కవితలో కవి మధ్యతరగతి జీవన చిత్రణ చేసారు.

"ఎందుకు గుర్తొచ్చావో గానీ,
మన మధ్య తరగతి మొండిగోడల
పెచ్చులూడిన ఆరకిరుకు గదుల్లో
అయిదారేడేసిమందిమి అలాగే
వుంటూ వుండే వాళ్ళం కదనే!
ఆ 76/A జీరాలో
ఆదో కలా కాదు.
పీడకల అంతకన్నా కాదు
గుర్తొస్తే కన్నీరూ రాదు
గీతూ!
నీ చిరుగు గౌన్లు మసి పాతలమ్యాయా
పట్టీలు తెగిపోయేంతగా కాళ్ళు లావయ్యాయా
పొద్దున్నే కడుపుల్లోకి ముడుచుకున్నా చేతులకిందకు"

[S/o మాణిక్యం –పుట:81]

మధ్యతరగతి జీవనాన్ని చెబుతూ వారు అనుభవించే దుర్భర జీవితం, అనుభవించే కష్టాలును వివరించారు. సమాజంలో ధనిక, పేదరికం రెండు వర్గాలు ఉన్నాయి. ధనవంతుడు విలావంతమైన జీవనాన్ని పొందుతారు. కానీ మధ్యతరగతి ప్రజలు మాత్రం మధ్యలోనే కొట్టుమిట్టాడుతూ ఉంటారు. ఇరుకిల్లులు, మొండి గోడలు ఏడూ ఎనిమిది మంది జీవించడం అనేది ఈ మధ్యతరగతి ప్రజలకే సాధ్యమవుతుంది. ప్రతి దానికి సర్దుకుపోయే గుణం కలిగి ఉంటారు. విలాసవంత జీవితాన్ని పొందలేక, ఇటు పేదరికం అనుభవించలేక ఉన్నదానితోనే సర్దుకుపోతూ జాగ్రత్త పడుతూ ఉంటారు.

"మీనాన్న ఇంకా ఆ తక్కువ ఖరీదు సిగరెట్లుతో
తన ఊపిరితిత్తులు సెచ్చబెట్టుకుంటున్నాడా
తన కాలాన్ని, ప్రాణాన్ని కళ్ళలో ఉమ్మేస్తున్నాడా
ఇంతకీ మీ మాలావు అమ్మేం చేస్తోంది
తాను జయలలితననీ
తన నవగ్రహాలు గతి తప్పారు కనుకే

మీ నాన్నకి పెళ్ళాన్నయ్యానని నిందించుకుంటోందా

లేక

చద్దన్నం పోపు పెడతూ మీ నాన్నని అరుస్తోందా" [S/o మాణిక్యం–పుట:82]

మధ్యతరగతి జీవితంలో అనేక చీకటిగాథలను వివరించాడు కవి. ధనవంతులకు సేవ చేయడం, అలాగే తక్కువ ఖరీదు సిగరెట్టూ వాడడం వల్ల అనారోగ్యానికి గురివ్వడం. ఇవన్నీ కూడా మధ్యతరగతి ప్రజల్లో భాగంగా కనిపిస్తాయి. ఇంటిని నడపాలంటే తక్కువ ఖర్చు చేస్తూ పొదుపు చేయడం అనేది జరుగుతూ ఉంటుంది. మాసిన బట్టలు వేయడం వంటివి మధ్యతరగతి బతకుల్లో కనిపిస్తుంది.

"మీ ముగ్గురక్క చెల్లెళ్ళూ కలిసి

చేతకాని మీ నాన్న నింకా తిడుతున్నారా ?

మీకేమీ ఇవ్వలేకపోయినందుకే

ఎముక ఎముకలోనూ సిగ్గుతో చచ్చిపోయేకా తండ్రీ

ఆ కళ్ళలో పశ్చాత్తాపం గుర్తొస్తే

ధనం మీద ఉచ్చపొయ్యాలనిపిస్తుంది.

డబ్బేకదా కావల్సింది మీకు

కానీ నేరుగా మానాలమ్ముకోలేరు మీరు

మాటలతో రోజూ ఒక ప్రాణాలు మరొకరు తీసుకుంటారు

నీ తండ్రి నిస్సహాయతని వెక్కిరింతలో శిక్షిస్తూ" [S/o మాణిక్యం– పుట:82]

మధ్య తరగతి కుటుంబంలో తండ్రి సరైన జీవితాన్ని ఇవ్వలేకున్నా స్థితిని వర్ణించిన తీరు కనబడుతుంది. ఆస్తులు ఇవ్వలేని తండ్రిని తిడుతూ, డబ్బే జీవితంలో అధిక ప్రాధాన్యతను ఇస్తున్నటువంటి పరిస్థితిని చెప్పడం జరిగింది. డబ్బును మనిషి సృష్టించాడు. ఆ డబ్బే మనిషిని పిచ్చివాడిని చేసి తనవైపుకు ఆకర్షించుకుంటుంది. డబ్బులు ఎంత ఉన్నప్పటికీ ఇంకా కావాలని ఆశ ఉంటుంది. కానీ చాలు అని మాత్రం చెప్పలేరు. డబ్బు కోసం ఎంతటి నీచమైన చేయరాని పనులు చేయడానికి సిద్ధపడతారు. మధ్యతరగతి ప్రజలలో ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ, మధ్యతరగతి తండ్రి అనుభవిస్తున్నా కష్టాలను ఈ కవితలో చెప్పడం జరిగింది.

## 4.1.11. వృత్తి జీవనం:

సమాజంలోని ప్రజలు, జీవనభృతి కొరకు చేపట్టే పనులకే వృత్తులు అంటారు.ఈ వృత్తులు, ప్రజల అభీష్టం మేరకు, నైపుణ్యాలపై లేదా వంశపారంపర్యంగా వస్తున్న జీవన శైలిపై ఆధారపడి వుంటాయి. కవి సీతారాం 'కుప్పం కాబ్లర్' అనే కవితలో చర్మకారుల వృత్తులను గురించి చెప్పడం జరిగింది.

"ఈ చెట్టు కిందే
మాతాత గూటం పాతాడు
దీని నీడలోనే మా అయ్య నడిచాడు
నేనూ ఇక్కడే పాతుకు పోయాను పాతికేళ్ళుగా
అరిగిన చెప్పుల్ని చదవగలను నేను
తెగిన ఉంగటాలు చూసి చెప్పగలను
మీరెలాంటి వాళ్ళో
మీ బూట్లకి పాలిష్ చేస్తున్నప్పుడు వినగలను
మీ పాదాల వంకర నడకలను "     [కుప్పం కవితలు –పుట:50]

చర్మకారుని మనోగతాన్ని తెలియజేస్తుంది కవిత. చెట్టు కింద తరతరాలుగా తాతలు, తండ్రులు చేసే వృత్తినే చేసుకుంటూ చెప్పులు కుడుతున్న చర్మకారున్ని జీవితాన్ని చిత్రించారు కవి. తన దగ్గరకు చెప్పులు కుట్టించే వారి మనస్తత్వాలు తెలుసుకొని వారి చెప్పులు కుట్టి ఇచ్చేవారు. డబ్బులిస్తే చెప్పులు కుట్టిస్తారు. చర్మకారుడు బూట్లు, పాలిష్ చేసేటప్పుడు ఏ తరంగాలు వస్తాయో, ఆ తరంగాలు చర్మకారునికి వినిపిస్తాయి. ఆ తరంగాల వల్ల చెప్పుల సవ్వడి విని ఆ చెప్పు తోడుకున్న వాని మనస్తత్వాన్ని తెలుసుకొనగలడన్న విషయాన్ని కవి సీతారాం గ్రహించారు.

"రేపిక్కడే టాటావాడు మీకు స్వాగతం చెపుతాడు
రిలయెన్సోడు బూటు క్లినిక్ తెరుస్తాడు
నాకొడకల్లారా!
ఇక తిరగండి వాడి చుట్టూ
ఎందుకు బతుకుతార్రా

నన్ను బతికించుకోకుండా?

ఎట్లా బ్రతుకుతార్రా

నా నీడను సైతం చంపి" [కుప్పం కవితలు -పుట:50]

అన్ని పట్టణాల్లో బహుళ జాతి సంస్థలు నెలకొన్నాయి. కుప్పంలో కూడా నెలకొంటాయని వృత్తికారులు చేసే ప్రతి వస్తువును తయారు చేసి మార్కెట్లో అమ్ముతున్నారు. అందులో చెప్పులు కూడా టాటా కంపెనీ చెప్పులు, రిలయన్స్ బూట్లు మార్కెట్లో వచ్చిన కూడా మిగతా ప్రాంతాల్లో అంతరించిన కులవృత్తులను ఈ ప్రాంతాల్లో కూడా అంతరిస్తున్నాయని అవేదన వ్యక్తం చేసారు కవి.

'ఆవలి ఇంత + అంతనూ...' కవితలో ప్రపంచీకరణ ప్రభావం పల్లెలపై ఏ రకంగా ఉందో కవి చెప్పారు.

"వొట్టి సబ్సిడీలకే నిదరోతానా

కేవలం బీడీ డ్యాన్స్ లకే రెప్పలు మూస్తానా

నిరంతరం మేల్కొనే ఉంటాను

మాతాత పాతనారుమడి మల్టీప్లెక్స్ మారింది కనుక

మా పశువుల బీడు" [కుప్పం కవితలు -పుట:52]

మానవ జీవితాల్లో ప్రపంచీకరణ ప్రభావం ఎలా వుందో వివరించారు. పల్లెల్లో దాని ప్రభావం మూలంగా పొలాలన్నీ కంపనీలు, మల్టీప్లెక్స్ గా తయారు చేసిన దుస్థితిని చెప్పారు. భూములన్నీ అంతరించిపోయి పొలాలు బీడులుగా మారిన వైన్యాన్ని వివరిస్తున్నారు. నిద్రవస్థలో వున్న ప్రపంచం ఒక్కసారిగా మేలుకొని పరిస్థితి ఏర్పడింది. ప్రపంచీకరణ ప్రతి పల్లెపై, మనిషిపై తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ విధ్వంసాన్ని సృష్టిస్తున్న దానిని గురించి చెప్పడం జరిగింది.

### 4.1.12. శ్రామిక జీవనం:

'యామనూరు రాళ్ళు' అనే కవితలో యామనురు ప్రాంతంలో రాళ్లను డ్రెస్సింగ్ చేసే పని అనేక మందికి జీవన ఆధారం. వారిని జీవితాన్ని ఈ కవితలో రాయడం జరిగింది.

"నాకు రోజూ ఓ ఆకలి పిలుపు వినిపిస్తూంటుంది

అక్కడి చింతచెట్ల నీడల క్రింద

పదాలను చెక్కుతున్న కవుల్లాగా

రాళ్ళను ముందేసుకుని

తమకు కావలసిన తిండిగింజల్ని

రాళ్ళలోంచి తొలుస్తూ ఉంటారు వాళ్ళు

పలకల రాళ్ళను పసిపిల్లల్ని లాలించినట్లు

అటూ ఇటూ తిప్పి వాటికి డ్రస్సింగ్ చేస్తుంటారు

అవసరమైన వరకే రాయిని తొలగించటం

కన్నా కళ ఏముంటుంది?

అవసరమైన మేరకే రాళ్ల నుంచి గింజల్ని

వొలవడం కన్నా సౌందర్యం మరేముంటుంది?

ఆ రాళ్ళు" [కుప్పం కవితలు –పుట:34]

రాళ్ళను డ్రెస్సింగ్ పనిచేసే వాళ్లు బతుకు చిత్రాన్ని ఈ కవితలు ఎంతో అర్ద్రతతో మానవీయ కోణంలో చెప్పారు. రాళ్లను చెక్కుతూ తమకు కావలసిన కన్నీటి తిండి గింజల్ని కోసం కష్టపడుతున్న పరిస్థితిని చెప్పారు. ఆ రాళ్లలో ఐశ్వర్యరాయ్ బుగ్గలంతా నున్నగా వున్నాయని సౌందర్యాత్మకంగా చిత్రించారు. కష్టపడుతున్న శ్రామికులు రాళ్ళను పగలగొట్టి జీవనాన్ని గడుపుతున్న వారిని చెప్పారు.

'నల్ల పూలవనం' అనే కవితల తోటమాలిని గురించి చెప్పారు కవి.

"నల్లప్పంటే

నీలాకాశాన్ని చొక్కాగా ధరించినవాడు

మేఘమై మొక్కలమీద కదిలేవాడు

అతడు నడిచేదే శ్రీనివాసవనం

తెల్లటి నవ్వుతో

పసిపిల్లాడిలా మొక్కల మధ్యతిరుగుతాడు

ఏ మొక్కకి ఏంకావాలో ఈ నల్లప్పకే తెలుసు

ఏ పువ్వు ఎప్పుడు పూయాలో ఆదేశిస్తాడు

ఏ కుసుమం ఏ రంగు తీసుకోవాలో నిర్ణయిస్తాడు

తానూ ఓ నల్ల సీతాకోక చిలుకై" [కుప్పం కవితలు –పుట:36]

తోటమాలి వ్యక్తిత్వాన్ని, ఆయన స్వభావాన్ని ఎంతో విలక్షణంగా స్వభావోక్తి అలంకారంలో చెప్పారు. నల్లప్ప ద్రావిడ విశ్వవిద్యాలయంలో తోటమాలి. ఈ నల్లప్ప తెల్లటి నవ్వుతో మొక్కలపై మేఘమై కురిసిన విధానాన్ని, మొక్కలు మనుషులుగా మారాలని, మనుషులు పూలమొక్కలై పరిమళించాలని అంటున్నారు. తోటమాలి పువ్వు మొక్కల మధ్యనే తిరుగుతూ ఉంటాడు. కవి ఆశాజీవి కనుక మనుషులంతా పూలమొక్కలై పరిమళించాలని, ప్రతి మనిషి ఇలా మొక్కల్ని ప్రేమతో పెంచితే 'పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు' అవుతాయని ఆశించాడు. మనషులంతా కలిసుండాలని ప్రభోధించారు కవి.

## 4.1.13. వామపక్ష భావజాలం:

**'ఆకాశం వాడి వేలిముద్ర'** కవితలో విప్లవ వీరుల గురించి రాయడం జరిగింది.

"అన్నా పొద్దెక్కి పోయింది
అమ్మ కంచంలో అన్నంతో
నీ కోసం చూస్తూ ఉంటుంది
ఇంత నిద్ర నువ్వెప్పుడూ పోలేదు
లే!లే!లే!
నాన్నకు నీ మీదున్న కోపమంతాపోయింది
ఆచూకి చెప్పమని వాళ్ళు ఆయన పీక
నులిమారు" [ఇదిగో ఇక్కడిదాకే –పుట:18]

తెలంగాణ పల్లెలలో ప్రగతివాద ఉద్యమం వైపును ఆకర్షితులై అనేకమంది విప్లవ వీరులు పోరాటాలు చేస్తూ, సామాజిక న్యాయం కోసం, అన్యాయాన్ని ఎదరిస్తూ, ఉద్యమం వైపు నడవడం సాగించారు. యువకులు కూడా ఉద్యమ బాటలో చైతన్యం కోసం పోరాటాలు చేయడం జరిగింది. అస్తిత్వం కోసం పడరాని పాటులు పడుతూ బానిస వ్యవస్థలో మగ్గిపోతున్న జీవితాలలో వెలుగు కోసం పోరాట మార్గాన్ని వైపు నడవడం జరిగింది. అయితే వ్యవస్థలో చదువుకున్న యువతను అనుమానంగా చూస్తూ ఎంతో మందిని కమ్యునిస్టులుగా ముద్రలు వేసి ఎన్కౌంటర్ చేయడం జరిగింది. ఈ ఎన్కౌంటర్ జరిగిననప్పుడు తల్లులు తమ పిల్లలే కావచ్చు అని తల్లడిల్లిపోతున్న దృశ్యాన్ని కవి వామపక్ష ధోరణిని వివరించారు.

'అడవి' కవితలో ఉద్యమకారుల గురించి చెప్పారు

"పాతపడిన తూటాలు

ఆత్మ కథలు రాస్తాయి అడివిలో
రక్షక బటుడి అడుగుల్లో బీడీ కాల్తూనే వుంటుంది
అడివో వ్యవస్థ అడివి నా తల్లి
ఒక భాగం సహారా, మూడొంతులు పోలీసు కవాతు
చెట్లని కాటేసిన క్యూలెక్స్ దోమలు
నెత్తురు కార్చే పేర్లు ఇవేవీ చూపదు
యుగాలుగా నడిచొచ్చే విప్లవవీరుల్ని చూపిస్తూంది" [రక్తస్పర్శ–పుట:96]

అడవి అంటే నిశ్శబ్దం. అడవిలోనే కొంతమంది జీవితాలు ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా విప్లవకారులు తలదాచుకునే ప్రదేశం. సమాజంలోని రాజ్య వ్యవస్థ పట్ల పాలకుల పట్ల వ్యతిరేకతతో కొంతమంది విప్లవ బాటపడతారు, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రజలను దోచుకుంటున్నటువంటి వ్యవస్థలో న్యాయం కోసం నిలబడడానికి వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలకు తోడుగా వుంటారు. అటువంటి పరిస్థితిలో పోలీసులకు ఉద్యమకారుల మధ్య సంఘర్షణ ఉండడంతో సమాజానికి దూరంగా అడవిలోనే తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంటారు. అడవి గోప్పతాన్ని వివరించారు కవి.

"కళ్ళు తెరువన్నా
నీ వళ్ళంతా తూరుపు ఆకాశంలా మారిందేం
నీ పావురం రెక్క ఎర్ర బడింది
చిలుక మెడకి రాత్రి నువ్వు కట్టిన లాంతరు ఆరిపోయింది
కంజర మీద నీ కంఠనాళాలు
గల గల్లాడు తున్నాయి" [ఇదిగో ఇక్కడిదాకే –పుట:18]

ఉద్యమ పోరాటంలో కొన్ని మరణాలు స్ఫూర్తిదాయకంగా చైతన్య వంతులుగా కనిపిస్తాయి. సమాజంలో పేడించే వాళ్ళు ఉన్నంతవరకు పీడనకు గురి అవుతూనే ఉంటారు. ఈ రెండిటి మధ్య జరుగుతున్న సంఘర్షణలో అనేకమంది విప్లవబాట వైపు నడుస్తూ, వేల పిడికిళ్ళు తయారయ్యే పరిస్థితిని గురించి వివరించారు. అవి అవడానికి కారణం బానిస వ్యవస్థ. సూర్యోదయంలో గాయపడి ఉదయాన్ని, గాయంలో విప్లవ సమూహాన్ని చూస్తున్నాడు కవి. 'రెక్కలు ఎర్రబడింది' అనడంలో ఉద్యమానికి వూపిరి పోసినట్టుగా, చైతన్య వంతంగా, స్వేచ్ఛ కోసం పోరాడే విప్లవ గాయాన్ని చెబుతున్నారు కవి.

"ఎప్పుడు లేస్తావో ఎక్కడ నీ గొంతు
అమ్మ వొడిలో నెత్తుటి పాటలు నేర్చుకుంటుందో
వాళ్ళు మళ్ళీ ఇటొస్తున్నట్టున్నారు
నీ గుండెను నాకు చుట్టుకొనిపోతున్నా"[ఇదిగో ఇక్కడిదాకే –పుట:18]

మరణం పలికిన త్యాగం విస్తరించిందని, అవసరానికి బయటకి వస్తుందని కవి భరోసా ఇస్తున్నారు. అందుకే కవి ఇలా అంటున్నాడు 'నువ్వు విడిచిపెట్టిన ఆయుధం ఇప్పుడు నా చేతుల్లో ఉంది' అంటూ ఉద్యమం ముందుకు సాగుతుందనే ఆశయాన్ని, చైతన్యాన్ని కల్పిస్తున్నారు. పీడించే వాళ్ళు ఉన్నంతకాలం సమాజంలో ఉద్యమ చైతన్య రూపం దాల్చుకుంటుందని, స్వేచ్ఛను నిర్బంధిస్తే, న్యాయాన్ని అతిక్రమిస్తే పోరాటం ఆగదని విప్లవాత్మకమైన భావాలతో చెప్పడం జరిగింది.

'**నువ్వు నాలాగే**' అనే కవిత విప్లవ దృక్పథంతో చెప్పడం జరిగింది.

"తూటా నాకు తగిలితే
నువ్వెందుకు నెత్తురవుతావో
ఒకమాటని నేనేలా పలుకుతానో
పడమటి పాడెమీద కాలిన సూర్యుడ్ని
నువ్వూ నేనూ
ఊదాకుంకుమగా బరిణెల్లోకి ఎత్తుకుంటాం ఎందుకు
మంచు పర్వతాల తెల్లపాదాల దగ్గర
ఇద్దరికీ చలే
ఇన్ని చేసి
రక్త పుష్పాలమవుదామంటే
నెత్తుటి మొక్కలమై శ్వాసిద్దామంటే
ఆయుధాలమై అడవులో తిరుగుదామంటే
వొద్దంటావేమిటి...."  [ఇదిగో ఇక్కడిదాకే –పుట:38]

ఈ కవిత విప్లవ వీరుల జీవనాన్ని సూచిస్తుంది. అడవి విప్లవానికి పునాది. అడవి విప్లవానికి తల్లిలాంటిది. అటువంటి అడవి తల్లి ఒడిలో ఎంతో మంది బిడ్డలు తూటాలకు బలైపోయిన దుస్థితి కనిపిస్తుంది. సమాజంలో పెరిగిపోతున్నా అసమానతలు రాజకీయంగా,

ఆర్థికంగా, సామాజికంగా సామాన్యుడి మీద ఆధిపత్యాన్ని, దౌర్జన్యాలను ప్రతిఘటించాలంటే విప్లవ బాటపట్టాలి. విప్లవ బాటా పట్టిన వీరులెందరో అడవులలో నెత్తుటి ఆయుధాలతో పోరాటం చేసిన పరిస్థితిని, విప్లవ చైతన్యాన్ని కవి వివరిస్తున్నాడు.

**"లోపల్లోపల్లోపలికి......"** అనే కవితలో విప్లవాత్మకమైన భావాలను చెబుతూ జీవిత నేపథ్యాన్ని చెప్పారు కవి .

"ఇది కవిత్వమూ కాదు. వచనమూ కాదు. ఇదొట్టి మోనాలాగు ముందుమాట, బతుక్కి చివర్న నేను రాసిన ముందు మాట. ఎవడి బతుకు వాడికో ఉద్యమం. నాలో నూట పది తుపాకులున్నాయి. టన్ను తూటాలున్నాయి. అడవులూ వున్నాయి. ఆందోళనా సముద్రాలున్నాయి. తలలు తెగిన జనాలున్నారు. జననాంగాలు లేనివాళ్ళూ వున్నారు. ఇవి నావికావు మావి. [సన్నాఫ్ మాణిక్యం–పుట:22]

జీవితం ఒడిదుడుకుల ప్రవాహం లాంటిది. నిరంతర సంఘర్షణ కొట్టుమిట్టాడుతుంది. జీవితం అనుకున్నట్టుగా సులువుగా సాగదు. ప్రతిక్షణం సవాలుగా మారుతుంది. కవి సమకాలీన సమాజంలో తన చుట్టూ జరుగుతున్న సంఘటనలను సామాజిక కోణంలో జీవనం నుండి పరిశీలన చేసి వ్యక్తీకరించిన విషయాలను ప్రస్తావించారు. ఎవరి జీవితం వాడికో ఉద్యమ స్వరం లాంటిది. అన్వేషణలు, ఆందోళనలు, ఆవేదనలు ప్రతి మనిషి జీవితంలో ఎప్పటికీ ప్రతిబింబిస్తూనే వుంటాయి. అదే అసలైన ఎడతెగని జీవితం అంటూ జీవన పోరాటాన్ని చెప్పారు.

"నా చేతికి ఒక తుపాకి అతికించండి. నాలోంచి తుపాకులు మొలవనీయండి. నేను ఉప్పెనవుకానో వొల్టి నీటి మీద చిట్లిపోతానో. నాలో ఎవరూ అగ్నిపర్వతాన్ని దించిపోతారో ఎవరు ఆ విద్యుత్తేజో విరాజమానులై నన్ను ఆవహిస్తాదో ఆవాహన చేస్తారో. ఎప్పుడు నా వెన్నెముక సముద్రమైన ఆకాశాన్ని లొంగ దీసుకుంటుందో. తన కెరటాల ఉక్కు చేతులతో అందుకే ఈ ఎదురుచూపు " [సన్నాఫ్ మాణిక్యం–పుట:22]

కవి ఇక్కడ విప్లవానికి నాంది పలుకుతున్నాడు. ఇందులో కవి ఆవేశం ఆక్రోశం, ఆవేదన కనిపిస్తుంది. వ్యవస్థ పట్ల వున్న అసంతృప్తి, అన్యాయం తుపాకిని పట్టేలా చేస్తున్నాయి. ఉద్యమానికి ఊపిరి అవుతుంది. వ్యవస్థపట్ల వున్న అసమానతలు విప్లవా బాట వైపు నడిచే విధంగా కారణమైతున్నాయి. కవి సీతారాం కూడా సమాజంలో ప్రబలి వున్న లోపాలపై తన కవితల ద్వారా ధ్వజమెత్తారని చెప్పవచ్చు.

## 4.1.14 . ప్రపంచీకరణ:

ప్రపంచీకరణ అనేది వాణిజ్యం, సాంకేతికత ప్రపంచాన్ని పరస్పరం అనుసంధానం చేసి పరస్పరం ఆధారపడిన ప్రక్రియను సూచిస్తుంది. ఇది ఏర్పడిన ఆర్థిక సామాజిక పరివర్తనలను కలిగి ఉంటుంది. ప్రపంచీకరణ అనేది ఆధునిక ప్రపంచం నిర్వచించే దృగ్విషయంగా ఉద్భవించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు, సమాజాలు, సంస్కృతులు మరియు రాజకీయాలను ప్రభావితం చేస్తుంది. ప్రపంచీకరణ ప్రభావం దేశ సమాజం మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క వివిధ అంశాలను రూపొందించడంలో ప్రత్యేకించి ముఖ్యమైనది. ప్రపంచీకరణ మనిషి నుంచి మనిషిని విడదీస్తుంది. వ్యవస్థ నుంచి వ్యక్తిని వేరు చేస్తుంది. ఒక స్వార్ధపూరిత యంత్రంగా మారుస్తుంది. కవి సీతారాం ప్రపంచీకరణ ప్రభావం వల్ల మారుతున్న మనిషి జీవన విధానాన్ని చెప్పారు.

ప్రపంచీకరణ రూపాయిలు డాలర్లుగా మారి మనిషి నాగరికత లేకుండా చేస్తున్న డబ్బు అనే ఊబిలో కొట్టుమిట్టాడుతున్నాడు మనిషి.

"ఆర్థిక నిట్టూర్పుకి పెన్ను విరిగి
ఇక్కడ ఎంత చెమటోడ్చినా రూపాయిగా
ఇంకి పోతుందని
కుంచెం కుంచెం కుంచించుకు పోతోందని
జీవితం కురచై పోతుందని
మళ్ళీ ఓ ఆర్థిక నిట్టూర్పు విడిచి మరీ
ఈ కష్టమేదో ఆయా దేశాల్లో పడితే
జీవితం గారెముక్కై నేతిలో పడితే
పెట్రోడాలర్ల నూతుల నించి
అదృష్టపు దీనారాలు, రియాద్ లూ" [S/o మాణిక్యం – 40]

పెట్టుబడిదారీ వ్యవస్థ స్థిరపడింది. ప్రపంచీకరణ ప్రభావం ఎక్కువైంది. డబ్బు రాజ్యమై దానికి ఆకర్షితులై విదేశాలకు వెళ్లి కష్టపడుతున్న పరిస్థితిని చెప్తున్నాడు కవి. ప్రపంచ కన్నా సమాజంలో మనిషి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు దేశ దేశాలను దాటుతూ శ్రామిక జీవనాన్ని చేస్తున్నాడు. విదేశాలలో మరణించిన కూడా అతని శవాన్ని

మాతృదేశానికి కుటుంబానికి తిరిగి పంపకపోయిన దుస్థితి ఈ కవితలో కనిపిస్తుంది. సమాజంలో ఎంతోమంది విదేశాలకు వలస వెళ్తూ ఉంటారు. పంకజవల్లి లాంటి వారెందరో భర్తలను పోగొట్టుకున్న స్త్రీలు, బిడ్డలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు చాలామంది ఉన్నారని చెప్పవచ్చు. ఈ ప్రపంచీకరణలో మనిషి జీవనం ఎలా కొనగుతుందో చెప్పారు కవి.

## 4.2. సీతారాం కవిత్వం – ఇతరంశాలు:

సీతారాం కవిత్వంలో సామాజిక దృక్పథంతో పాటుగా ఇతరాంశాలు కూడా కన్పిస్తాయి. సీతారాం కవిత్వం నిండా మృత్యువు వేదనలే కన్పిస్తాయి. వీటితో పాటుగా మానవ జీవితం, ఒంటరితనం, ప్రణయతత్వం, వివక్షత, దుఖం వంటి మొదలైన అంశాలను వీరి కవిత్వంలో చూడవచ్చు.

### 4.2.1. మానవ జీవితం :

మానవ జీవితాన్ని వర్ణించే రెండు పరస్పరం అనుసంధానించబడిన దృగ్విషయాలు వైఫల్యం మరియు విజయం. సాధారణంగా, మన జీవితం సానుకూల మరియు ప్రతికూల పార్శ్వాలను కలిగి ఉంటుంది. ఈ వాస్తవాన్ని విస్మరించలేము. వైఫల్యం ఒక విషాదం అని ఎవరైనా అనుకుంటే, అతను ఒత్తిడి మరియు నిరాశకు గురవుతాడు. ప్రతి వైఫల్యం అనుభవంలో భాగమే. వైఫల్యాలు ముఖ్యమైనవి ఎందుకంటే ఇది విజయాన్ని మరింత మెచ్చుకోవడం నేర్పుతుంది. మానవ జీవితంలోని ప్రతి రంగం నిరంతర పురోగతి. మనిషికి భరించలేనిదిగా అనిపించే అనేక వైఫల్యాలు మరియు సంక్లిష్టతలు ఉంటాయి.

**'సత్రతిల్ వొరు రాత్రి'** అనే కవిత బ్రతుకులో భంగపడిన మనసులోని వైఫల్య గీతాలను మనుషుల కోసం మరో లోకంలోకి వెళ్తున్న మనిషి అంతరంగంలోని రోదన స్పష్టంగా వినిపిస్తున్నాడు కవి.

"ఈ ఆధరాతిరి పాటలు పాడుతోంది
జీవన వైఫల్యాలను తలపోస్తోంది
శిథిలాల గురించి చింతిస్తోంది.
ఎవరు?
సగంకూలిన మొండిగోడల్ని ఆనుకుని
బచ్చలి పండ్లని తలదిండ్లు చేసుకు
ఎవర్నెవరు బ్రోవమని చెప్పాలనీ కీర్తనలు [ఇదిగో ఇక్కడిదాకే–పుట:16]

ఈ కవితలో మనిషి జీవన వైఫల్యాన్ని గురించి చెబుతూ మనిషి జీవితం అంధకార చీకటిలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు జీవితాన్ని పాటగా అలపిస్తున్న సందర్భాన్ని వర్ణిస్తున్నాడు కవి. రాజుల కాలంలో వారికి ఆనందం కలగజేయడానికి కవులు పాటలు పాడేవారు. దేవుళ్ళ కోసం పాటలు పాడారు. కానీ ఈ తరంలో పాటలు, మాటలు మరిచిపోయమంటూ జీవిత వైఫల్యాన్ని గురించి, మారిపోయిన కాలాన్ని గురించి కవి అన్నిటిని తిరస్కరిస్తూ జీవితాన్ని ముందుకు నడపాలని కవి అంటున్నాడు.

**'ఊదా పడవ'** కవితలో మానవ జీవన ప్రమాణాన్ని వివరించారు.

"ఎంతకీ తీరం తగలదు
అసలీ నదికి హొద్దుందో లేదో
ఇంతమందిని
ఈ పడవలో చేసుకుని బయలు దేరాను
నీటి మీద పడవ నడుస్తూనే ఉంది
నీళ్ళలోనూ ఎత్తు పల్లాలుంటాయి
ఇది ప్రవాహం
కదలకుండా మనం నిలబడ్డా
అదేకదుల్తుంది మనల్ని భుజానేసుకుని
తీరం దాటి పోతుంది తెలియకుండానే
నీళ్ళలోనూ ఎగుడుదిగుళ్ళుంటాయి
రాళ్ళూ రప్పలూ
కప్పలూ ముత్యపు చిప్పలూ ఉంటాయి" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:29]

ఈ కవితలో మనిషి జీవితంలోని ఒడిదుడుకుల కష్టాలను పడవను ప్రతీకగా తీసుకొని రాయడం జరిగింది. అయితే జీవన ప్రయాణంలో సుఖ దుఃఖాలు ప్రతి వ్యక్తికి సంభవిస్తాయి. ఆ కష్టాల కడలిని దాటుకుంటూ ముందుకు వెళ్ళాలి. వెళ్లే క్రమంలో అనేక ఒడిదుడుకుల ప్రవాహాన్ని ఎదురవుతాయి. మనిషి ఆలోచనలను అలజడను పెంచుతుంది. నిశ్శబ్దమైన వాతావరణంలో ఒక్కసారిగా తుఫాన్ లా ప్రవేశిస్తుంది. అటువంటి అలజడులను దాటాలంటే సంకల్ప బలం అనేది ప్రతి వ్యక్తిలో చాలా ముఖ్యం.

ఉదారంగు అంటే రెండు రంగుల కలయిక అని చెప్పవచ్చు. ఎరుపు రంగు కలిస్తేనే ఆ రంగు వస్తుంది. అటువంటిది కవి ఉదా పడవ అనడం అంటే ప్రకృతిలో నీలం అంటే శూన్యం అని అర్థం. ఎరుపు పుట్టుకకు, విప్లవానికి సంకేతం. ఉండి లేకపోవడాన్నీ కలిసిపోయే దాంట్లో కలిపితే ఉదారంగు. అందుకే కవి 'ఉదా పడవ' అయిందని కవి ప్రతీకను వాడుతూ జీవితాన్ని' వివరించారు.

**'నేను మరణించను'** కవితలో జీవితంలో ఎదురైయే సమస్యను గురించి చెప్తున్నాడు కవి.

"నేనూ మృత్యువునే
ఇక్కడ చావునై బ్రతుకున ఐ
విలపించేది మాత్రం నా నువ్వు
ఆందుకే దేనినీ అక్వేషించొద్దు బాబు
దేనినీ ఆహ్వానించొద్దు
మృత్యువు వినా ఇక్కడేదీ పలకదు
నస్ను పిలువు మృత్యువుని ఫిలువు
చావుని నోరారా మనస్ఫూర్తిగా నమ్మను
మరణం ఓటమి కాదు
బ్రతుకు వై ఫల్యమైన చో ట
ఒకే ఒక్క పిలుపు చాలు
నిన్ను కౌగిలించుకోవడానికి
నా గర్భంలోకి నిన్ను పీల్చుకోపడానికి"

[ఇదిగో ఇక్కడిదాకే-పుట:33]

మనిషి జీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను మనోధైర్యంతో ఎదుర్కొంటూ సాధించాలే తప్పా నిరాశ పడవద్దు. జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేదంటే నిస్సహ పరిస్థితికి వెళ్ళకుండా ధైర్యంగా నిలబడాలని కవి మనోధైర్యం ఈ కవితలో కనిపిస్తుంది. వర్తమాన సమాజంలో యువత ఎన్నో కలలు, జీవిత లక్ష్యాలు, ఆశయాలతో ఉంటున్న కాలం ఇది. అటువంటి క్రమంలో అనుకున్నది సాధించలేకపోతే నిరాశతో జీవితం అయిపోయినట్టుగా అనుకుంటున్నారు. కొంతమందైతే ఆత్మహత్యలకు పాల్పడడం

జరుగుతుంది. అందుకే కవి జీవిత వైఫల్యాలను కూడా ఆహ్వానించాలని కవి సందేశం ఇస్తున్నాడు.

**'నట్టానడి సంద్రంలో**...' అనే కవితలో కవి గెలుపు, ఓటమిల గురించి వివరించారు.

"గెలుపుకి చేరువుగానూ వస్తావు
ఓటమి చీకట్లోనే అడుగులు కూరుకు పోతుంటే
అదో రకమైన ఆందోళన
గుండె నెవరో నములుతున్నంత బాధ
సముద్రానికి భయపడి దూరంగా పోయి
నాలుగు రాళ్ళతో దాన్ను దుర్ని గురిచూసి కొడ్తావు
నెత్తుటి నీళ్ళు చిందాయనీ
సముద్రంమీద గెలిచా ననీ
అరవడాన్ని నే నెలా సహించను
కెరటాలకు సముద్రం భయపడుతుందా" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:50]

జీవితం అనేది ఓ సముద్ర ప్రయాణం లాంటిది. అందులో పడితే గెలవడానికి ప్రయత్నించాలి. కానీ ఓటమిని ముందే అంగీకరించకూడదు. చివరి క్షణం వరకు కెరటాలను, అలల ప్రవాహాలను దాటుకుంటూ ముందుకు వెళ్లాలి. అప్పుడే జీవిత విలువ, కష్టం విలువ తెలుస్తుంది. ఓటమికి ముందే చేరువైతే జీవిత లక్ష్యం వైపు అడుగులు వేయలేరు. గెలుపే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు నడవాలి. లేకుంటే నట్టడి సంద్రంలో మునిగిపోతారని జీవిత సారాన్ని ఈ కవితలో జీవిత గమ్యాన్ని చెప్పారు. సముద్రం వద్ద మనిషి చేసే అకృతాలను వివరిస్తూ సముద్రం ఏ పిడికిలలోను ఒదగదని కవి అంటున్నాడు. ఎంతటి మనిషి అయినా సముద్రం ముందు ఒక్కసారైనా ఒడిపోక తప్పదు. మౌనంగా భరించిన సముద్రం మన ముందు ఓడిపోతుందని అనుకోవడం భ్రమ. చూస్తుండగానే సూర్యుడు కూడా ఆకాశంలోకి వెళ్లి పోతాడు. అంతమాత్రాన ఉదయించక మానాడు కదా! సముద్రం కూడా అంతే, ఆ విశ్రాంతంగా ఆటుపాట్లతో ఆలోచిస్తూ ఒడ్డును తాగుతుందని చెప్పడం కవి లోతైన పరిశీలన తెలుస్తుంది.

**'హరిత నవ్వు'** కవితలో బాల్య జీవితాన్ని అలాగే వృద్ధాప్య జీవితాన్ని చెప్పడం జరిగింది. ఏ కవి రచనలు చేసే వారైనా బాల్యాన్ని అమ్మను కవిత్వం చేయకుండా ఉండలేరు. సీతారాం కవి కూడా తన బాల్యపు జీవనాన్ని చెప్పడం జరిగింది.

"దుమ్ములో ఆడుకుంటున్నప్పుడు
చెవుల్లో ఆత్మలా నవ్వారా
పళ్ళూడిన అరణ్యంలా
ముసలి నదిలా నవ్వుతుందీ పిల్ల
పచ్చటి ఆకుల మధ్య
సూర్యుడు మరచిపోయిన కిరణంలా
ఇదిక్కడే మిగిలిఉందింకా
పెదవి విప్పుతున్నప్పుడల్లా
పూవు పూస్తున్న మెత్తని ధ్వని
గాలి నీయదు కాని
వికసించి వ్యాపించిన పూల పుప్పొడి
దేహమంతా వొణుకుతుంది..." [సన్నాఫ్ మాణిక్యం –పుట:17]

బాల్యాన్ని వస్తువుగా స్వీకరించి జీవితాన్ని తాత్విక దృష్టితో వ్యక్తం చేయడం ఈ కవితలోని ప్రత్యేకత. 'జీవితమే ఒక ఆట' అని తాత్వికులు చెప్తుంటారు. ఇదే దృక్పథాన్ని 'దుమ్ములో ఆడుకుంటున్నప్పుడు / చెవుల్లో ఆత్మలా నవ్వారా' అనే వాక్యాలలో చూడవచ్చు. ఆత్మ నిర్మలమైనదని, అది వాస్తవాన్ని అద్దంలో ప్రతిబింబంలా చూపిస్తూ మనల్ని ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటుందనేది అనుభవంలోని విషయమే. అయితే ఈ వాక్యాల్లో తాత్విక నేపథ్యాన్ని మనం అర్థం చేసుకోవాల్సి ఉంది. మానవుడు బాల్యంలో మట్టితో ఆడుకోవడమనే ప్రస్తావనతో మట్టి బొమ్మైన మానవుడు, అదే మట్టితో ఆడుకొని చివరకు అదే మట్టిలో మట్టై పోతాడనే సత్యాన్ని, ఆత్మ ప్రబోధిస్తుందని నిగూఢంగా వ్యక్తీకరించబడింది.

## 4.2.2. ప్రణయ తత్వం:

భావ కవిత్వంలో ప్రధాన వస్తువైన ప్రణయ కవిత్వంను కవి సీతారాం భావుకతతో రాయడం జరిగింది. కవి సీతారాం కవిత్వాన్ని పరిశీలించినప్పుడు భావ కవిత్వ దృక్పథం

కనిపిస్తుంది. ప్రేయసి, ప్రియుడు మధ్య వున్న ఆత్మీయమైన ప్రేమ స్వభావాన్ని తన కవితలో చెప్పారు.

"సగం తుంచిన బిస్కెట్ ముక్క" అనే కవిత ప్రణయవేదన కనిపిస్తుంది

" గడపలో కూర్చున్నాను
నా వెనుక
గదిలో ఆమె గొంతు
ఎప్పుడొచ్చిందో తెలీదు
తల తిప్పుదును కదా
నా చేతిలో
ఆమె తింటూ తింటూ ఉన్న
బిస్కట్ ముక్క
పిచ్చివాడ్ని
రాత్రంతా నిఘంటువులు
వెదికాను" [S/o మాణిక్యం –పుట:30]

ప్రేయసి తాను తింటున్న బిస్కెట్ను అది కూడా సగభాగాన్ని తుంచి ప్రియుని చేతిలో పెట్టిందనుకొంటే ఏమని అర్థం చేసుకోవాలి? భావకవి కృష్ణశాస్త్రి గారిలా 'ఇది ముగియబోని యే అర్థమెరుగరాని/వేసటేలేని వెర్రి అన్వేషణమ్ము' **[సీతారాం సాహిత్యం విశ్లేషణ వ్యాసాలు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పుట:173]** అని అనుకోవాలి. ఈ కవితలో ఆకలిదప్పులు, అర్థమైనంతగా ప్రేమ కనిపిస్తుంది. ప్రేయసి ప్రియుడుతో ప్రేమ తత్వాన్ని తెలిపే కవిత. భావ కవిత్వ దృక్పథంతో ప్రణయతత్వాన్ని విరహ వేదనను చెప్పారు. తన ప్రేయసి తలవంచుకోవడం, ప్రియురాలు వెనకాలే ఉండటం, ఆమె తింటున్న బిస్కెట్ ముక్కను ఇవ్వడం ఇవన్నీ కూడా ప్రణయతత్వంలో కూడినవి. కృష్ణశాస్త్రి, రాయప్రోలు వంటి వారు అనేకమంది వారందరూ భావకవిత్వానికి ఆద్యం పోశారు. సీతారాం కవి కూడా భావకవిత్వంతో కూడిన కవితలు రాయడం జరిగింది.

### 4.2.3. దాంపత్య బంధం :

మనిషి జీవితంలో దాంపత్య జీవితం అనేది ముఖ్యమైన ఘట్టం. భార్య, భర్తలు ఒకరిని ఒకరు అర్దం చేసుకుంటూ అనురాగంతో, ఎన్నో కలలతో జీవిస్తూవుంటారు. అటువంటి

జీవితంలో ఉహించని సంఘటనలు ఏర్పడినప్పుడు ఒక్కసారిగా జీవితం చీకటిగా మారుతుంది. భర్త మరణం తరువాత భార్య దీనస్థితిని తన కవితలో చెప్పడం జరిగింది.

**'ఎలా ఉన్నావు'** కవిత భర్త మరణాంతర ఆత్మఘోషని వినిపిస్తున్నాడు కవి.

"వర్షం పడ్తోందిప్పుడు
ఎక్కడుంటావు తడవకుండా
ఎక్కువసేపు వర్షంలో తడవకు
అప్పట్లా నేను ఇంద్రధనుసుమీదే ఉన్నాను...
అక్కడే ఉండి నన్ను పిలవకు
చీకటి పడిందిప్పుడు
భద్రంగా ఇల్లు నన్ను తలచుకుంటూ దారితప్పకు
పాప చూస్తూ ఉంటుంది" [ఇదిగో ఇక్కడిదాకా –పుట:31]

ఈ కవితలో భార్యాభర్తల అనుబంధాన్ని వివరించాడు కవి. మరణం తర్వాత పై లోకానికి వెళ్ళిన భర్త తన భార్య తలుచుకుంటూ ఎదురుచూస్తున్న కళ్ళకి ఆప్యాయంగా అంటున్నాడు కవి. భర్త మరణం తర్వాత ఆ స్త్రీ ఒంటరి జీవితాన్ని గడపాలి. భర్త లేని లోటు, దుఃఖం, బాధ చీకటి జీవితాన్ని గడపాలి. బిడ్డకి తండ్రి లేని లోటుతనం. భర్త కోసం ఎదురుచూసే కళ్ళకు నిరాశ తప్ప, చీకటి తప్ప ఇంకేం లేదని కవి శూన్యాన్ని చెబుతున్నాడు. దేవుని తలచుకుంటూ బాధతో వున్న భార్య దీనస్థితి ఈ కవితలో చెప్పడం జరిగింది. కవిత చివరిలో 'బొట్టు బిళ్ళ సరిగ్గా దిద్దుకొని పాపని జో కొడుతూ ఉండు' అన్న పాదాలలో బొట్టు బిళ్ళ ముత్తైదువతనానికి సూచిస్తుంది. ఆమె దాన్ని ధరించినంతకాలం తాను సజీవుణ్ణేనన్నా అలౌకిక విశ్వాసాన్ని వ్యక్తపరచడం జరిగింది. భార్యాభర్తల ప్రేమానురాగం ఈ కవితలో కనిపిస్తుంది.

'అతనూ – ఆవిడా' అనే కవితలో భార్యాభర్తల అనురాగం చెప్పడం జరిగింది.

"అతనూ చనిపోతాడు.
ఆమెకంటే ముందో వెనకో
ఇచ్చేవి ఏనీ లేక తలదించుకుని
కన్ను మూస్తాడు
పోతూ పోతూ ఈ లోకానికి ఒక మాట

చెప్పుకుంటాడేమో

మా ఇద్దర్నీ అక్కడే కాల్చండి

అది చెట్టవుతుంది

నేను నీడనవుతాను అని"                    [S/o మాణిక్యం –పుట:78]

కవి జీవితంలో తల్లికి దేవత స్థానం లభించింది. ప్రేయసి స్థానం కూడా తక్కువేమి కాదు. ఆమెను చెట్టుగా విశాలత్వానికి ప్రతీకగా, తీయ్యని అనుభూతులన్ని, అనుభవాన్ని ఇచ్చే మమతామయిగా, కరుణామయిగా చిత్రించారు కవి. భార్యకు ఉదాత్త రూపాన్ని కల్పించి, తాను ఆమె తోడును ఉంటూ, నీడగా ఉంటూ తన జీవితాన్ని సార్ధకం చేసుకుంటున్నటువంటి దాంపత్య జీవితాన్ని చెప్తున్నారు. బాధల బంధాలను తెంచుకున్న మృతువ్యు ఒడిలోకి చేరిన కడు పేదల జీవితాలను తాత్వికతతో చెప్పడం జరిగింది. స్త్రీ, పురుష సంబంధాన్ని విడదీయలేని బంధంగా సందేశాన్ని ఇచ్చారు. భార్యాభర్తలు ఇద్దరు ఒకరికి ఒకరు చెట్టు నీడలా, వెలుగు చీకటిలా జీవించే దాంపత్య జీవితాలు వారిదని అంటున్నాడు కవి. అటువంటి జీవితంలో ఒకరిని విడిచి మరొకరు ఉండలేరు అంటూ 'మా ఇద్దర్నీ అక్కడే కాల్చేండి' అంటూ చెట్టు నీడలా అవుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు కవి.

## 4.2.4 . మాతృత్వం:

భౌతికంగా బిడ్డకు జన్మ నివ్వటమేకాక పోషణ, పెంపకం, విద్యా బుద్ధులు చెప్పటం అన్నీ మాతృత్వ సహజ లక్షణం. తల్లికి కొడుకు మీద ఉన్న ప్రేమ, అలాగే కొడుకుకు తల్లి పై ఉన్న ప్రేమ కవి సీతారాం వివరించారు. తల్లికోసం ఆరాటపడే బిడ్డ ఆవేదనను చిత్రించారు.

**'సన్నాఫ్ మాణిక్యం'** కవితలో తల్లి ఆత్మ కథన వేదన కనిపిస్తుంది.

"రూపాయికి చెప్పులొస్తాయా ఎక్కడైనా

మూడు మైళ్ళు పోనూ రానూ

చదువే, నా చెప్పుల్లేని పాదాల సాక్షిగా

నేను ఇప్పటికీ నిరపరాధినే

కనిగిరి సిరిపురంలోనైనా రూపాయికి చెప్పులమ్ముతారా ?

నావి మనిషి కాళ్ళే కనక

ముళ్ళు కొట్టి, రాళ్ళు తగిలీ

ఎప్పుడైనా నెత్తురు కళ్ళజూడని రోజుందా

అమ్మా ! ఒకే అరుపు ముల్లు కుచ్చుకున్నప్పుడల్లా

అరికాళ్ళలో ముళ్ళని పొదిగి నడచిన మనిషిని నేనే" [S/o మాణిక్యం –పుట: 63]

చెప్పులులేని దినస్థితిని వర్ణించాడు కవి. చెప్పులు లేకుండా బడికి వెళ్లిన దారుల్లో కంచముళ్ళు తగిలి నెత్తురు వస్తున్నా దృశ్యాన్ని, ఆ నెత్తురు చుక్కలే ఆరుద్ర పురుగులుగా వర్ణించారు. రూపాయలకు చెప్పులు దొరుకుతుందా? అంటూ దాచుకున్న ఒక రూపాయితో అయినా చెప్పులు కొనాలి అనుకుంటాడు కవి. చిన్నప్పుడు ముళ్ళు గుచ్చుకున్నప్పుడు ఏదైనా ఒక ప్రమాదం జరిగిన వెంటనే 'అమ్మ' అని పిలుపునిస్తాం. ఒకవైపు పేదరికం మరొకవైపు అమ్మ ప్రేమని చెప్పడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో బడికి వెళ్ళే పిల్లకు చెప్పులు లేకుండానే వెళ్తారు. కాలినడక దుమ్ము దూళ్ళితో వెళ్తుంటారు. ముళ్ళు గుచ్చుకునప్పుడు మట్టినే పూస్తారు. ఈ రకంగా కవి తన చిన్ననాటి బాల్య జీవితాన్ని చెప్పారు.

"దేముడికొక చీరెముక్క

మా అమ్మ కాళ్ళకి సరిపోయే బంగారు చెప్పులు

అమ్ముతారా కొంటానని కొంటూనే ఉన్నా

మా అమ్మ కాళ్ళకి సరిపోయే చెప్పులు అమ్ముతారా ?"

[S/o మాణిక్యం –పుట:63]

ఎవరికైనా తల్లి సాక్షాత్తు దైవమే. అందుకే కవి మాతృదేవతకు చీరా, కాళ్లకు చెప్పులూ కొనాలనీ ఆకాంక్షిస్తూ, కొనలేకపోతున్నాననే బాధతో మధనపడుతున్నా పరిస్థితిని వివరించారు. ఒక్కరూపాయతో తల్లికి చీరముక్కా రాదు, అదికాకుండా కాళ్లకి సరిపడే బంగారు చెప్పులూ దొరకవు. ఇక్కడ 'చీరముక్కా' 'బంగారు చెప్పులు' చాలా అర్థవంతమైన పదాలుగా కనిపిస్తాయి. కొడుకు గుండెల్లో గూడుకట్టుకున్న చిరకాల వాంఛలు – కనీసమైన కోరికలు కూడా తీర్చలేకపోతునాన్న ఆవేదన అతని గుండెను పిండేసే విధంగా వుంది.

## 4.2.5. వృద్ధాప్యం:

మనిషి జీవితంలో చివరిదశ వృద్ధాప్యం. వృద్ధాప్యం అంటే అలసిన శరీరానికి విశ్రాంతి. ఉరుకుల, పరుకుల జీవితానికి విరామం. మలిదశలో చికుచింత లేకుండా గడపడం జీవన చక్రంలో సహజం. అయితే వృద్ధాప్యంలో మనిషి జీవితం చాలా దుర్భరంగా కొనసాగుతుంది. నేటి సమాజంలో వృద్ధాప్యంలో వున్న వారిని ఆదరించడం లేదు.

ఈసడింపులు, చీదరింపులు, భౌతిక దాడులు లాంటివి ఎన్నో జేరుగుతునే వున్నాయి. అందుకే కవి సమాజంలో వృద్ధాప్యం పరిస్థితిని చూసి  ఈకవిత రాయడం జరిగింది.

**'శిధిల సమాధి'** కవితలో సమాధిలోని వృద్ధుడి ఎముకల గూటి వర్ణన కనిపిస్తుంది.

"గుండె విప్పి ఏడవను
నుపు గిచ్చినా అరవను
దుమ్ముపట్టి
పళ్ళమధ్య ఇరికిన చాలియా
పాను నమిలిన పళ్ళూ మిగులుతాయి
కళ్ళుండవు
నేను ఎముకల్లో దాక్కుని దోబూచులాడతాను[ఇదిగో ఇక్కడిదాకే-పుట:13]

మరణించిన వృద్ధుడు సమాధిలో ఉండే పరిస్థితిని ఈ కవితలో కనిపిస్తుంది. సమాధిలో సాధారణంగా చర్మం ఉండదు. ఎముకలు మాత్రమే వుంటాయి. బతికివున్నప్పుడు దగ్గర చేయలేరు కదా. కళ్ళుఉండవు. పళ్ళు ఉండవు. గుండె విప్పి ఏడవలేరు, గిచ్చిన అరవలేరు. అటువంటి పరిస్థితిల్లో సమాధిలో ఉన్నటువంటి ఎముకలపై ముద్దు పెట్టగలరా? అంటూ మనిషి మరణించిన తరవాత సమాధిలో వున్నటువంటి దుస్థితిని వివరించారు కవి. ఎముకలతో మాట్లాడిస్తున్నాడు కవి. ఆధునిక కాలంలో మనిషి ప్రకృతిని చూసి ఆనందాన్ని పొందుతున్నాడు. అలాగే కాలగమనంలో ప్లాస్టిక్కు పరమానందంగా భావించి ఆర్టిఫిషియల్గా తయారు చేసుకున్న వస్తు సామాగ్రిని చూసి గ్రహనానందంగా, నయనాందంగా అనుభూతి పొందుతున్నారు. కానీ కవి సీతారాం శవాన్ని చూసి, దాని అందాన్ని వర్ణిస్తూ చివరకు పుర్రె మనిషి చిరునవ్వు చిహ్నంగా భావించటం జరిగింది. జీవిత సత్యాన్ని చెప్పారు కవి.

**'ఈ నీడ కరగదు'** అనే కవితలో మనిషి వృద్ధాప్యంలో చావుకు ఎలా దగ్గరవుతాడు. చివరి గడియల్లో ఆ మనిషి స్థితిగతులను వివరించారు కవి.

'ఒక్కడ్నే దిగులు దిగులు
మరీ ఒక్కడినే ఏ తోడు లేక
కుక్కి మంచంలో ఉచ్చపోసుకొని
చింకి చాప మీద ఉమ్మికొని' [ఇదిగో ఇక్కడిదాకే-పుట:39]

వృద్ధాప్యంలో మనిషి పరిస్థితి చాలా దారుణంగా వుంటుంది. మృత్యువుతో పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఒంటరితనం, అనారోగ్యం, బాధలు అన్ని కూడా మనిషికి చావుకు దగ్గర చేస్తుంది. కవి ఈ కవితలో మనిషి వృద్దాప్య జీవితాన్ని ఆవిష్కరించారు. ప్రతి మనిషి జీవితంలో వృద్దాప్యం అనేది వుంటుంది. అటువంటి క్రమంలో మనిషి పరిస్థితిని సామాజిక కోణంలో అధ్యయనం చేసారు కవి.

**'అంతమ్మ బ్రతికే ఉంది'** ఓ వృద్ధురాలి మరణాన్ని గురించి చెప్తున్నారు కవి.

"అనంతమ్మ చనిపోదు.
అంతమ్మ మరణించింది
అమ్ముమ్మరీ మాటలు రావు
తప్పిపోయిన గొర్రెను ఎవరు వెతికేరు
మంచు కళ్ళతో
ఒకముసలిది రెండింటికిలేచి
రాత్రిగుండెమీద చావుని ఉమ్ముతుంది
కాళ్ళు బార్లా జాపి
రాత్రి చుట్టల్ని కాల్చి కాల్చి
రానున్న కలల్ని బూడిదచేసి" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:42]

కవి వస్తువులను తీసుకునే దృక్పథం గమనిస్తే సమాజం పట్ల కవికున్న అవగాహన తెలుస్తుంది. అయితే ప్రతి ఇంట్లో వృద్ధులు ఉంటారు. వారు వయసు పైబడి ఉన్నప్పటికీ ప్రతి విషయాన్ని ఆలోచించనాత్మకంగా చెప్తారు. ఇంట్లో ప్రతి పనులకైనా అవగాహన కల్పిస్తూ ఉంటారు. వారు కూడా ప్రతిదీ జాగ్రత్తగా గమనిస్తూ ఉంటారు. వారి గొప్పతనం, అలాగే వారులేని లోటుతనాన్ని చెప్తున్నాడు కవి.

## 4.2.6. మృత్యువు :

అలిసెట్టి ప్రభాకర్ "మరణం నా చివరి చరణం కాదు" అన్నట్టు కవి సీతారాం కూడా మరణాన్ని విస్తారంగా రాశారు. మరణం గురించి రాయడమంటే నిరాశకు చేరువవడం కాదు. మరణాన్ని వాస్తవిక దృష్టితో అంచనా వేయడమనే చెప్పాలి. 'నా తరువాత ఏమైనా ఉంటుందా, నాకంటూ ఎవరైనా మిగిలేరా' అనడంలో కవి సీతారాం మరణ సందర్భపు వేదనని, తార్కికతను విభిన్న కోణంలో వ్యక్తీకరించారు.

'ఇదిగో ఇక్కడిదాకే' కవితలో కవికి, సమాజానికి మధ్య సంఘర్షణ కనిపిస్తుంది. సమాజంలో యాంత్రిక జీవనానికి మనిషి అలవర్చుకుంటున్న స్థితిని, అందులోని చీకటి కోణాలను వివరించారు,

"వెళ్ళిపోయానని
మళ్ళీరానని నిరాశా వద్దు
ఇదిగో ఇక్కడిదాకే
ఈ మూల మలుపు వరకే
మామూలుగా బజారెళ్ళి వచ్చినట్లుగానే
ఎప్పుడో మొదలైన పయనం ఇది
ఎక్కడికెక్కడికో పోయి తిరిగి రావాలికదా
విడిచిన బట్టలు ఉతకమని చెప్పలేదు
మామూలుగా ఉతికేయండి
కన్నీళ్ళలో జాడించి పిండేరుసుమా
బతుకుని మోసుకు పోతున్నాను
మీ శోకాలు వినపడుతున్నాయి
మీ కన్నీటి నదులు వెనకే పంపిస్తున్నారు
మీరిన్నాళ్ళూ కట్టేసిన సముద్రాల్ని వదులుతున్నారు
వచ్చాను కనుక పోక తప్పదు" (ఇదిగో ఇక్కడి దాకే –పుట:01)

'ఇదిగో ఇక్కడి దాకే' అంటూ మరణం మృదంగానే వినిపిస్తాడు కవి. పుట్టిన ప్రతి మనిషికి, జీవికి మరణం తప్పదు. మరణమే జీవితంగా చెబుతున్నాడు కవి. చావు, పుట్టుక మధ్య సాగిన ప్రయాణమే జీవితం. అటువంటి జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలి తెలిసి ఉండాలి. అందుకే కవి 'ఎక్కడికి పోలేదు ఇక్కడి దాకనే' అంటూ హితాన్ని పలికిస్తున్నాడు. మీ దగ్గరికి వచ్చాను కనుక వెళ్లక తప్పదని, వెళ్తున్నది మళ్లీ తిరిగి రావడానికేనని అంటూ ముగిస్తాడు కవి.

'ఒక మనిషి చివరి మాట' మనిషి జీవితంలో మరణం తర్వాత ఆత్మనివేదన ఈ కవితలో కనిపిస్తుంది.

“ఇప్పుడు కాకపోయినా ఏదో వొకరోజు అందరినీ నా చూపుతో పలకరించు కుంటూ పోతాను మండలచుట్టూ చేరిన దీన వదనాల్లో నీముఖం కనిపించక వెతుకుతూనే ఉంటాను ఎంతకీ నువ్వు కనిపించక ఆఖరి నవ్వు నవ్వితే గుండె చిట్లుది కదా ఉన్నీటి గింజలు తెల్లమబ్బుల భూముల్లో పడి ఇంద్ర ధనుసులు పండుతాయి ఆకాశం అమాంతం మీద కూలుతుంది ముక్కుల్లొంచి గాలి కాళ్ళు బయటకి వస్తాయి దాని చిటికెన వేలు మాత్రం మిగులుతుంది లోపలి మాట లోపల్నే వచ్చిందా? వస్తానందా? కబురు పంపారా ఏమో! ఎక్కడుంటావో తెలిస్తేగా ఎవరైనా పట్టించుకుంటేనా అప్పటికీ ఎప్పటిదో' ఎర్రనెగటివ్ మిగిలినోట్లోంచి రక్తంగా...! జన్మ మాధుర్యమే పగుల్తుందో జీవన విషాదమే కురుస్తుందో ఇప్పుడేమీ అడగొద్దు....” [ఇదిగో ఇక్కడి దాకే-పుట:58]

మరణం జీవితంలో తీరని వ్యధ. ఎన్నో ఆశయాలు, ఎన్నో కోరికలు, జ్ఞాపకాలు ఒక్కసారిగా నిర్లిప్తంగా మాయమైపోతుంటాయి. అనుకున్న జీవితం ఒక్కటైతే అనుకోకుండా సంభవించే జీవితం ఒకటి. ఈ రెండిటి సమన్వయంలో మనిషికి మరణం వెంటాడుతూనే వుంటుంది. అందుకే కవిత శీర్షికలో ‘ఒక మనిషి చివరి మాట’ అంటున్నారంటే తానులేని లోకంలో ఆత్మ నివృత్తిని చేసుకుంటున్నాడు. జీవితంలో చివరి మాట మాట్లాడాలంటే మరణాన్ని సూచిస్తుందంటూ కవి చెప్పడం జరిగింది.

‘చావులేని మొక్క’ అనే కవితలో మృత్యుని గురించి చెప్పడం జరిగింది.

“ఎవడు కావులించుకుటాడు
చావుని వీలాగా నాలాగా
దాని చీరె మడతల్లో ఎవడు దాక్కుంటాడు
దాని సిగలో బతుకు పువ్వుని గుచ్చి
చప్పట్లు కొట్టే వాచెవడు
మంచం చుట్టు పది మందీ
కళ్ళలో ఖాళీ చూపు తెల్లగా
చిట్ట చివరి మాట తెగక” [ఇదిగో ఇక్కడి దాకే-పుట:56]

జీవితంలో ఎవరు కూడా చావు రావాలని కోరుకోరు. అందరూ బతకడానికి అనేక కష్టాలు పడుతుంటారు. మరణం అంటేనే ఒక రోదన. ఉప్పొంగే కన్నీటి సంద్రం లాంటిది. అటువంటిది మనిషి కన్నీళ్లు కెరటాన్ని ఎవరు మాత్రం ఇష్టపడతారు. ఎవరు కూడా దాన్ని

ఆహ్వానించారు. మరణం అంటేనే శూన్యత. శూన్యాన్ని భర్తీ ఎప్పుడూ కూడా చేయలేం. ప్రతి మనిషి జీవితంలో మరణం అంటకుండా ఉండదు. కాబట్టి కవి మనిషి జీవితంలో మృతువ్య వేదన చెప్తున్నారు.

'అనుకోకుండా వెళ్తున్నా....' కవితలో కవి మనిషి మరణాన్ని చెబుతున్నాడు.

"చూపుల చేతికి అందకనే
దూరంలోకి జారిన మనిషిని వెతకాలి
చేజేతుల మారిన జీవితపు మూల మూలల్ని
అన్వేషించాలిప్పుడు
ఎవరికి దొరికేడు మనిషి
ఒక్క చావుకి తప్ప" [సన్నాఫ్ మాణిక్యం–పుట:51]

మనిషి జీవితంలో అనుకోకుండా ఎన్నో సంఘటనలు సంభవిస్తాయి. చావు కూడా మనిషి జీవితంలో తెలియకుండానే హఠాత్తుగా వస్తుంది. మనిషి చావుకి తప్ప మరెక్కడా దొరకడు. జీవించినంత కాలం తన మన అనే వ్యతాసం. మతం, రంగు, డబ్బు, అధికారం, స్వార్థం, మోసం అంటూ అనేక స్వభావాలతో జీవించినప్పటికీ చావు నుంచి మాత్రం తప్పించుకోలేరు. ప్రతి మనిషికి మరణం తప్పదు. మరణించినప్పుడు ఇవేవీ తనకు తెలియవని, తన వెంట రావని దీనిని మనిషి గ్రహించలేకపోతున్నాడని కవి చెప్తున్నాడు.

"నూలు పోగైనా లేని ఈ దేహం
ఆడదా ? మగదా ?
అవునూ ఇంట్లోంచి ఎవరు పోయారు
కంట్లోంచి ఎవరైనా వస్తారా ఇక
ఎక్కడికి పోయారు ? ఎందుకొస్తారు" [సన్నాఫ్ మాణిక్యం–పుట:51]

మరణ శోకానీ గురించి చెప్తున్నారు కవి. దుఃఖం వ్యధచీకటి మనిషిని కృంగదీసేలా చేస్తాయి. మరణించిన వ్యక్తి కన్నీటి రూపంలో ఎవరైనా వస్తారంటూ, వెళ్ళిన వారు మళ్ళీ ఎందుకు తిరిగి వస్తారంటూ కవి తనకు తనే ఆత్మనివేదనం చేసుకుంటున్నారు కవి.కన్నీళ్ళ బాధను, ఒంటరితనం, ఆవేదన ఈ కవితలో కనిపిస్తుంది.

### 4.2.7. దుఃఖం:

'కొండ కింద ఇల్లు' కవితలో సమాజ కన్నీటి దుఃఖాన్ని నిరాశని, నిస్పృహాల్ని, వేదనల్ని అంతమొందించడానికి ఎవరో ఒకరు తప్పని సరిగా మహాబోధిలా బయలుదేరుతారని కవి ఈ కవితలో తాత్విక వైరాగ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

"బౌద్ధసన్యాసీ
మహా బోధివి కావా నువ్వు
వేదనా వట వృక్షపు
మూల వేరు ఏదో నీకు తెలీదా
గుండె కొండని ఎంత తవ్వినా తరగదు
అది ఇంటి చుట్టూ పలలా వాలి
నిన్ను వదలదు
కలే ఆది దుస్స్వప్నమే ఆది
మోహ పూరిత జీవనోద్యాన వనం
కూలినా చేతులు జారినా
ఎడారిగా మారినా
మభ్య పెడుతూనే వుంటుంది "      [ఇదిగో ఇక్కడిదాకే-పుట:2]

ఈ కవితలో ఒక తాత్వికమైన దార్శనీకతను చెప్తున్నాడు కవి. మృత్యువేదనలో పడి నలిగిపోతున్న హృదయాన్ని బాధలను, భారాలను, మోయడానికి బౌద్ధ సన్యాసి లాగా మారాలంటూ సమాజానికి సందేశం ఇస్తున్నాడు. నిరాశ, స్పృహలతో కొట్టుమిట్టాడుతున్న కన్నీళ్ళను సహృదయంతో ఓదారుస్తున్నాడు కవి. జీవన తాత్వికమైన గీతాలాపన చేశారు.

'చివరకు మిగిలేది' ఈ కవితలో మనిషి మరణం తర్వాత భూమిపై ఉండే మనుషులతో అనుబంధాల్ని, నీడల్ని, జాడాల్ని తెగిపోయిని తీగల్ని చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

"నాతరువాత ఏమైనా వుంటుందా
నాకంటూ ఏవరేనా మిగిలేరా
చివరి సన్నివేశం తరువాత ఏమిటి
చీకటి తప్ప ఇంకేమీ ఉండదా

నా జాడా నావునికీ
ఎవరికైనా తెలుస్తుందా
నిజంగా నాకు ఏమైనా మిగులుతుందా
నా అనుకున్న వన్నీ నాకోసమే ఉంటాయా,
నాకు నచ్చిన వన్నీ
నేను చూసిన ప్రతిదీ మళ్ళీ
నా చూపుని వెతుక్కుంటుందా" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:4]

మనిషికి చావు, పుట్టుక అనేది సహజం. అయితే బతికి ఉన్నప్పుడు ఉన్న అనుబంధాలు, చనిపోయిన తర్వాత అనుబంధాలు అలానే వుంటాయా? తనకంటూ ఏమైనా మిగిలిందా? అంటూ కవి విషాదాన్ని ప్రకటిస్తున్నాడు. మరణం తర్వాత చీకటి తప్ప ఇంకేం ఉండదా? తనకంటూ ఎవరైనా మిగిలారా? నా జాడ ఉనికి ఏమైనా ఎవరికైనా తెలుస్తుందా? బతికిన జీవితంలో అనుకున్నది, మరణం తర్వాత ఏమైనా మిగిలి ఉంటుందా? అంటూ మరణం తర్వాత మనిషి ఆత్మకథనం కవి మృత్యువుతో మాట్లాడుతున్నాడనే చెప్పాలి. ఒక ఆత్మనివేదన ఎలా ఉంటుందో ఈ కవితలు చెప్పడం జరిగింది.

" ఇంకారాలేదని ఎదురు చూసే
చిరుగు చీరల ఇల్లాలింకా అక్కడే ఉంటుందా
నాన్నేదో తెచ్చాడని సంచులు వెతిక
పిల్లల చేతివేళ్ళూ లేత చూపులూ ఇంకా ఉంటాయా
రెప్పలు పిప్పుదామంటే ఎంతకీ తెరుచుకోవు
చివరికి ఏముందో చూద్దామందే
కళ్ళలో గంపలు గంపలుగా చీకటి
నన్ను వొదలనని మాట ఇచ్చిన
దుఃఖాన్ని ఒక్కసారి తడుముకుందామంటే" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:4]

మరణం తర్వాత మళ్లీ ఒక్కసారి సంసార బంధాన్ని నెమరు వెసుకున్నట్లయితే ఎలా ఉంటుందో మనిషి ఆత్మని గురించి, పునర్జన్మ సిద్ధాంతాన్ని ప్రాతిపాదికను దగ్గరగా ఉంటుందని కవి ఆలోచన. భార్య,బిడ్డలపై ఆవేదన మరణం తర్వాత ఈ కవితలో కనిపిస్తుంది. జీవికి, నిర్జీవికి మధ్య అనుబంధం కోసం పడే తపన కనిపిస్తుంది. అందుకే కవి 'ఒకే ఒక్క

మాట చెపుదామంటే, ఊపిరి ముడి ఊడదేం' అంటూ ఆత్మ సంఘర్షణ భరితమైన వేదనను చెప్పడం జరిగింది.

**'అనివార్యం'** కవితలో దుఃఖాన్ని వివరించారు కవి.

"ఆనందంలాగే
దుఃఖమూ శాశ్వతం కాదు
వేల వాయు లీనాలు ఏడుస్తాయి
అర్ధ రాత్రి చీకటిలో
ఒకటీ రెండు ఫియానోలు
సముద్రాలవుతాయి దేహంలో
బధిరుడు సముద్రాన్ని వింటాడు
ఎవరూ ఎవరి దుఃఖాన్నీ తుడవరు
కళ్ళు మాత్రం కురుస్తాయి
కోల్పోయిన కాలాన్ని తలచుకుని
మహాసంగీతపు వొత్తిడిలో
ఇక్కడనుంచే పయనమవుతాం
ఆకాశాల్లోకి
అనంతాల్లోకి ఆగాధాల్లోకి" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:20]

మనిషికి ఆనందంలాగే దుఃఖం సహజం. అనేక బాధలు వస్తూ ఉంటాయి. జీవితం సుఖ దుఃఖమే కదా! అటువంటిది కష్టాల్లో కన్నీళ్లు ఎప్పటికీ తప్పదు. నిత్య మానవ జీవితంలో ఒడిదుడుకుల ప్రవాహ సంవేదన జరుగుతూనే ఉంటుంది. అటువంటప్పుడు ఒకరి బాధలను మరొకరు పంచుకునే స్థితిలో ఉండరు. ఒకరి కష్టాన్ని మరొకరు తీర్చలేరంటూ జీవితంలో కష్టాలు, కన్నీళ్లు, నిరాశ సహజమే అంటాడు కవి. కోల్పోయిన జీవితాన్ని గతాన్ని మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉన్న జీవితంలో కష్టాలు సుఖాలను ఎదురుకోవాల్సిందే. అంటే భవిష్యత్ కార్యాచరణ చేయడం జరిగింది. జీవితమే ఒక అంధకార చీకటిలో పడిపోకుండా వెలుగుల్లో ప్రయాణించాలని వెలుగు బాటలో నడవాలని కవిత నిర్దేశం చేస్తున్నాడు.

**'ఏడుపు పుట్టినప్పుడు'** ఈ కవితలో మరణించిన శిశువుని సంబోధించడం ద్వారా బిడ్డకు పోగొట్టుకున్న తల్లి వేదన ఈ కవితలో కనిపిస్తుంది.

"అమ్మకేం తెలుసు
నువ్వే మోసం చేస్తావని
అమ్మకి మాత్రం ఏం తెలుసు నిజానివై
అమ్మనే తింటావని
వాస్తవానివై అమ్మని కన్నీట్లో విడుస్తావని
లేత చావుపై అమ్మ కంటి గూట్లోంచి
ఎగురుతూ పోతావని [ఇదిగో ఇక్కడిదాకే-పుట:06]

ఈ కవితలో పసిబిడ్డ మరణాన్ని హృదయాత్మకంగా చిత్రించారు. బిడ్డను పోగొట్టుకున్న తల్లి ఆవేదన ఈ కవితలో కనిపిస్తుంది. పిల్లలంటే ప్రతి తల్లిదండ్రులకు అపారమైన ఇష్టం. ఎన్నో కలలను పిల్లలు కడుపులో ఉన్నప్పుడే ఊహించుకుంటారు. ఎన్నో ఆనందాలను మోస్తూ ఉంటారు. అటువంటిది బిడ్డ పుట్టగానే చనిపోతే ఆ మాతృశోకం, మాతృహృదయం ఎంతలా గాయాపడుతుందో వివరించారు. ఒక్కసారిగా కొండంత భారం భుజాలపై మోస్తున్నట్టుగా, మనసు నిండా బాధ ఆవేదన పుట్టుకొస్తుంది. ఏ పసిపిల్లలను చూసిన తన బిడ్డ కూడా అలాగే ఉండేవాడెమో అనే కోణంలో ఆలోచిస్తూ ఉంటారు. తల్లి మాతృ హృదయాన్ని, వేదనను వివరించారు.

"అమ్మ కంటి కవ్వానికి అంటిన
కన్నీటి వెన్నానురుగు ఎవరు తినాలిరా
నాచిన్ని కృష్ణుడా ఉట్టిమీద వెన్న ఎవరు తినాలి
అమ్మ పక్కలో ఖాళీ
అమ్మ పక్కలో పొత్తిళ్ళలో ఎవరూ లేరు
నువ్వే కనువిప్పి అమ్మని చూస్తే
అమ్మనొదిలి పోయే వాడివా
అమ్మ లేనాడా
అమ్మని అమ్మని చేయడానికి
మళ్ళీరా " [ఇదిగో ఇక్కడిదాకే-పుట:06]

ఈ కవితలో మాతృవేదన గుండెలను పిండేసేలా వినిపిస్తాడు కవి. 'ఉట్టిలో వెన్న ఎవరు తినాలి? అమ్మ పక్కన ఖాళీ పొత్తిళ్ళలో ఒంటరితనాన్ని, అమ్మ వేదనను చూసి ఉంటే

కానరాని లోకానికి వెళ్లే వాడివి కాదుకదా, మళ్లీ అమ్మను అమ్మా చేయడానికి మళ్లీరా' అంటూ దీని గాథను, తల్లి హృదయ వేదనను వ్యక్తపరుస్తున్నారు కవి. తల్లికి బిడ్డ లేని లోటును చెప్పారు . ఏ తల్లికైనా పుట్టిన బిడ్డ మరణిస్తే ఆ బాధ వర్ణతీతం. దుఃఖ సముద్రంలోనే మునిగిపోతారు. అటువంటిది బిడ్డ తన ఒడిలో లేనడనే వేదన తల్లి హృదయాన్ని కట్టిపడేస్తుంది. కవి మాతృ వేదన కవితలో కనిపిస్తుంది.

**'నేను నువ్వు శవము'** ఈ కవితలో విషాద ప్రహాసనాన్ని చెబుతున్నారు కవి.

"శవం ఈదుతుంది చూడూ
న్నాస్వామి రంగా నా శవమే
మునక్కుండా పైకి తేలుకుంటూ
ఈ నీళ్ళమీద పోతోంది చూడూ
శవం ఎగురుతుంది" [ఇదిగో ఇక్కడిదాకే-పుట:24]

ఈ కవితలో గుండెవిలసిపోయేంత విషాదాన్ని సంవేదనగా నివేదిస్తుంది. విషాదానికి ప్రహాసనం జత అయినప్పుడు విషాదానికి మించిన విషాదం తాలూకు బరువు పాఠకుల్ని కృంగదీస్తుంది. శవం ఈదడం, శవం ఎగరడం, శవం కూలడం వంటి పదాలు కవి అభివ్యక్తికి నిదర్శనం. కవి బహిర్గతమైన వస్తువు గురించి రాయకుండా. అంతర్గతమైన అర్థాలు ఉండే వస్తువును ఎన్నుకోవడంలో కవి ప్రత్యేకమైన శైలిగా గుర్తించవచ్చు.

## 4.2.8. పేదరికం:

ఆరుద్ర గారు *"మన ప్రజాస్వామ్యం మేడిపండు...మన దరిద్రం రాచపుండు"* అన్న మాట అక్షర సత్యాలు. ఎందువల్లనంటే స్వాతంత్ర్యం తరువాత కూడ భారతదేశంలో పేదరిక నిర్మూలన సాధ్యం కాలేదు. ప్రభుత్వాలు ఎన్ని మారినా, శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాలతో పోటీ పడి అభివృద్ధిలో పరుగులు పెడుతున్నా సామాన్యుల బతుకులు మారడం లేదు. మధ్యతరగతి వర్గాలు అన్నవి మెల్లగా పేదరికంలోకి జారిపోతున్నాయి. ఒకప్పుడు దేశ ఆర్థిక ముఖ చిత్రంలో ఉన్నత వర్గం, ఎగువ మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి, పేదలు, నిరుపేదలు ఉన్న వర్గాలు ఉండేవి. కానీ ఇప్పుడు రెండే వర్గాలుగా ఆర్థిక చిత్రపటం కనిపిస్తోంది. ఉన్నత వర్గం, పేద వర్గం. ఈ పేదలలో కటిక పేదలు అనే వర్గం అలాగే ఉండడం విశేషం. కవి సీతారాం సమాజంలో ఉన్న పేదరిక పరిస్థితులను చూసి కవిత రాయడం జరిగింది.

**'1190'** అనే కవితలో పేదరికాన్ని గురించి వివరించిన కవిత.

"సముద్రాన్ని ముద్దాడుదూ గాని
ఒకటో తారీఖున
గదిలోకి వచ్చిన సంద్రాన్ని
సంగీతపు పెట్టెని చేసి
పెదవులతో మీటుదూగాని
ఆ తీరం నుంచి అమాతం
కదిలి వచ్చిన ఆ నీటి ముండకి ఒక్క నీటి చుక్కని
అప్పుగా ఇద్దూగాని
తీరాలు లేకకాదు నిన్ను తాకేది
నీ పసితనాన్ని చూసి బెంగపడే అమ్మే సముద్రం"

[ఇదిగో ఇక్కదిదాకే–పుట:36]

ఈ కవితలో పేదరికాన్ని సూచిస్తుంది. మధ్యతరగతి కుటుంబాల్లో అప్పుల బాధలు భరించలేనంతగా బాధిస్తుంటాయి. ఒకటో తారీకు వస్తుంటే గుండెల్లో భయం. ఆ భయం వెనుక బాధలు మనిషిని దహించుకునేలా ఉంటాయి. మధ్యతరగతి జీవన బాధల్లో ఉన్నటువంటి ప్రజలు పడుతున్న కష్టాలను కవి చెప్పడం జరిగింది. అవసరానికి తీసుకున్నా అప్పు తీర్చలేక, కుటుంబాన్ని నడపలేక పేదరికంలో మనిషి మగ్గిపోతున్నాడని కవి పేదరిక జీవితాలో ఉన్నటువంటి ఆర్ధిక పరిస్థితిని వివరించడం జరిగింది.

## 4.2.9. వివక్షత :

సమాజంలో అడుగడుగున వివక్షత అనేది కనిపిస్తూనే వుంది. ఒక వ్యక్తి పట్ల అనుచితంగా వ్యవహరించడం లేదా వ్యక్తిగత గుర్తింపు అంశాల ప్రాతిపదికన వారికి (ఇతరులతో సమానంగా) అవకాశాలను తిరస్కరించడం వంటివాటిని 'వివక్ష'గా నిర్వచించవచ్చు. సమాజంలో ఉన్నత వర్గం వారికే వ్యత్యాసాలు ఉండవు. కానీ పేదరికం ఉన్నవారికి వివక్ష అనేది ఎదురవుతూనే వుంటుంది. సమాజంలో ఉన్నటువంటి వివక్ష ఎలా ప్రభావం చూపిస్తుందో కవి తన కవితలో చెప్పారు.

'గుడ్నై ట్టీచర్' అనే కవిత ఆత్మ కథానాత్మక కవిత. ప్రతి టీచర్ పిల్లల సున్నితత్వాన్ని గుర్తించకపోతే వారి వేదన ఏ స్థాయికి చేరుతుందో తెలిపిన కవిత.

నా చుట్టూ ఉన్న పిల్లల్లో నేనొక్కడ్నేగా
మంచి బట్టలు లేనివాడ్ని
కాళ్ళకు చెప్పుల్లేక మట్టి తొడుక్కున్నవాడ్ని
నెల నెలా డబ్బులు ఇవ్వలేక వాళ్ళలాగా
నీ ప్రేమకి దూరమయ్యాను
మా అమ్మ రెండు చేతులూ జోడించి
శిరసు కూడా వంచి నిన్ను గౌరవిస్తుంది కదా
నన్ను చూడగానే కోపం కలుగుతుంది మీకు" [S/o మాణిక్యం –పుట:47]

బడిలో ఒక టీచర్ విద్యార్థుల పట్ల వ్యతిరేకతను చూపించిన విధానం ఈ కవితలో కనిపిస్తుంది. బడిలో అందరూ సమానం అనుకుంటారు. కానీ వారి సామాజిక హోదను బట్టి కూడా తారతమ్యాలు చూపుతారని వేదన ఈ కవితలో చెప్పడం జరిగింది. విద్యార్ది పేదరికం టీచర్ కి అడ్డుగా ఉందని తెలుస్తుంది. విద్యార్థి తల్లి టీచర్ దగ్గరికి వెళ్ళినప్పుడు శిరస్సు వంచి నమస్కారం చేసిన, సరైన తీరుగా చూడకపోవడమనేది ఆవేదన కనిపిస్తుంది. దీనంతటికీ కారణం ఒక ధనిక, పేదరికం అనే ఒక వ్యత్యాసం వల్ల కనబడుతుంది. పేదవాళ్ళ పట్ల టీచర్ చూపుతున్నటువంటి ప్రవర్తనను ఈ కవితలు చెప్పడం జరిగింది. అందరినీ సమానంగా చూసే దృష్టి కోణంలో తనని కూడా చూడాలని కవి విద్యార్ధి పట్ల సానుభూతి చూపుతున్నాడు. విద్యార్ది ఏదైనా చెబితేనే తెలుసుకుంటారు. అటువంటప్పుడు సహృదయత నిండిన మనసును టీచర్ కలిగి ఉండాలి. పేద విద్యార్ధి పట్ల జరిగిన వ్యతిరేకతను చెప్పారు కవి.

## 4.2.10. రాజ్య వ్యవస్థ:

'తెగిన అక్షరాలు' రాజ్య వ్యవస్థలో జరుగుతున్నటువంటి లోపాలను కవి వివరించారు,

"పంచనదుల్లో పారుతున్న రక్తం
ఖలిస్తాన్ జెండాకు సూలు కొరత
మగ్గాలమీద మినీ బాంబులు
సింహాళాన్ని జేబుగా కుడ్తున్న రాజకీయ దర్జీ
దొంగోటు వేసే అదృశ్యం
దీపావళి చితిమీద నలభై మంది వధ

వెలేస్తున్న పండగలు

పరవాన్నంలో కుళ్ళినదేహంలా తేలే జీడిపప్పు

బంగారు దేవాలయంమ్మీద

రాబందుగా ఎగుర్తున్న పావురం" [రక్తస్పర్శ-పుట:102]

రాజ్య వ్యవస్థలో ఉన్నటువంటి పాలకులు చేస్తున్నటువంటి దౌర్జన్యాలు సామాన్య జనజీవనానికి ఇబ్బందికరంగా మారుతున్నాయి. సమాజంలో ఉగ్రవాదుల దాడులు, రాజకీయ నాయకులు దొంగ నోట్లు, అవినీతులను ఎండగాడుతున్నాడు కవి. ఎంతో చమత్కారకంగా సాహిత్యంలో పెద్దన్న రాసినటువంటి మన చరిత్రలోనే పాత్రలను ప్రతీకలుగా తీసుకొని ఈ కవితలో ప్రవరుడు వరూధిని, ప్రతీకగా తీసుకొని కవిత్వీకరణ చేయడం జరిగింది. సమాజంలో అవినీతితో, అధికారంతో ప్రదరిస్తున్నా తీరు సామాన్య జీవన జీవనానికి ఆటంకంగా మారుతున్నా పరిస్థితిని చెప్పారు.

## 4.2.11. అధికార దౌర్జన్యం:

సమాజంలో నిత్యం సామాన్యుడి జీవితంపై అన్యాయం జరుగుతూనే వుంటుంది. రాజకీయపరమైన, ఆర్థికపరమైన, సామాజికపరమైన అంశాలలో మానవుని జీవితం అన్యాయంగా అధికార దోపిడీ, అణిచివేత నిత్యం జరుగుతుంది. కవి సీతారాం సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నినిస్తున్నారు.

'మూడు స్వరాలు' అనే కవితలో అన్యాయాన్ని చిత్రీకరించారు.

"నేరుగా నేరంలోకే ప్రవేశించాను

ఇక ఏమూడో డిగ్రీల జవాబులు చెప్పించే

దేహాన్ని నొప్పించే, నిజాన్ని కక్కించే

శ్రమలు వదిలిపెట్టండి మీరు

ఎంతో కొంత అతనికే ఇచ్చాను ముడుపులు

ముమ్మాటికీ ఎంతయినా ఆ అంతే యిచ్చాను

నా బ్యాంకుల బ్యాలెన్సుల్ని ఊడి ఊడ్చి

చేజేతులారా మూటగట్టి ఇచ్చేశాను

నావద్ద ఆధారాలనేకం ఉన్నాయి కూడా

నేను అతనికే ముమ్మాటికీ అతనికే

నా మొత్తాన్నీ వొప్పగించాను"                    [S/o మాణిక్యం -పుట:34]

ఈ కవితలో నేరం చేయని సామాన్య మానవుడికి నేరాలు మోపుతూ అనేక శిక్షలు వేసి, అనేక డిగ్రీలలో ఉపయోగించి హింసిస్తూంటారు. కొట్టడం, తిట్టడం అనేక బూతు పదజాలం వాడుతుంటారు. అవినీతిని జరుగుతున్నా వ్యవస్థలో ప్రశ్నించే అధికారం సామాన్యుడికి లేకుండా పోయింది. ప్రశ్నిస్తే అనేక నేరాలను వేసి అన్యాయంగా హింసించడం జరుగుతుంది. ఈ రకమైన దుస్థితి సమాజంలో కనిపిస్తూనే వుంటుంది. అధికారబలంతో దౌర్జన్యం చేస్తున్న వారికి ఎదురు తిరగలేక భయంతో ప్రజలు ఏమి అనలేక నేరాలను అనుభవిస్తుంటారు.

## 4.2.12. పర్యావరణం :

పర్యావరణం భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి.  ఇది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. పర్యావరణంలో జీవనానికి హాని కలిగించే భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయి. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోంది.

**'పార్కింగ్ ప్లేస్'** కవితలో మనిషి తన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని నాశనం చేసుకొని తనకు తానే కష్టాలు కొని తెచ్చుకుంటున్నా పరిస్టితిని వివరించారు.

"ఆకులూ కొమ్మలూ నరుక్కుని
మిగిలి పోయిన మనకు
పట్టు పరికిణీ బుట్టలాగా పచ్చగా
విప్పుకుని నీడవుతుంది పిచ్చి చెట్టు
మనమీద ఎండ చినుకు పడకుండా
అరవై చేతులతో ఆకాశాన్నిమూసి
ఆడుగుతుంది                    [ఇదిగో ఇక్కడిదాకే-పుట:46]

ప్రకృతి మనిషి ఉనికిని కాపాడుతుంది. ప్రకృతిలో ఉండే చెట్టు, చెమ్మ, గాలి, నీరు వాతవరణం మనిషి జీవనానికి ఆధార భూతాలు. కానీ మనిషి చెట్లను నరికి వేస్తూ ప్రకృతికి ఆటంకం కలిగిస్తున్నారు. దానివల్ల ప్రకృతి నాశనం అవుతుంది. ఆ చెట్టు వల్ల గాలి, నీడ అవసరం అవుతుంది. ఆ చెట్టు మళ్ళీ పెరిగి నలుగురికి నీడగా మారుతుంది. అట్లే చల్లదనాన్ని

ఇస్తుంది. పిల్లలకు పెద్దలకు ఆడుకోవడానికి, కబుర్లు చెప్పడానికి నీడ అవసరం అవుతుంది. అటువంటి ప్రకృతిని మనిషి నాశనం చేస్తూ పర్యావరణానికి హాని కల్పిస్తూ, ప్రకృతి వినాశనానికి దారితీసేలా చేస్తున్నాడంటూ కవి ప్రకృతి పట్ల జరుగుతున్నా విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.

## 4.2.13. ప్రతీక:

సీతారాం కవి 'గుర్తింపు లేని గోడ' అనే కవితలో గోడనీ ప్రతీకను తీసుకోని మనిషిని గురించి చెప్తున్నాడు కవి.

"ఎప్పటిలాగానే తెల్లవారుతుంది –
వీధిని సహరా కాస్తున్న గోడ కొత్తగా కనిపిస్తుంది
నిన్నటి కన్నీళ్ళు లేవు, నెత్తుటి మరకల్లేవు
రాత్రి ఒంటరిగా ఉండే గోడకు నేస్తాలు లేరు
తనముందు దీపస్థంబం పురుగుల్ని తింటున్నా అడుగైనా కదల్చదు
మొఖంమ్మీదకు కాలు లేపి
వేన్నీళ్ళు కార్చే కుక్కని ఆప్యాయంగా అంగీకరిస్తుంది" [రక్తస్పర్శ–పుట:94]

గత, వర్తమాన, భూత కాలాలకు గోడ సజీవ సాక్ష్యం. గోడ అందరినీ ఆదరిస్తుంది. కానీ గోడకు ఆధారం లేదు. ఈ గోడ మీద స్నేహితులు మాట్లాడుకున్నారు. ప్రేమికులు ప్రేమించుకున్నారు. ఈ గోడ నీడనే బాల్యం ఆడుకున్నది. ఊరి పెద్దలు కుల తీర్పులో మానం వేలం పాటైంది. ఇక్కడే న్యాయం గొంతు పిక్కుంది. గోడ ఒంటరి అయిందంటూ కవి గోడ ప్రత్యేకత చెప్తున్నాడు. గోడకు నోరు ఉంది. అదే నక్సలైట్లే దేశభక్తులంటుంది. గోడే కవిత్వమై నిలబడుతుంది. మంచు పువ్వులా వర్షిస్తుంది. తుపాకి గొట్టల నినాదం అవుతుందని కవి చలనం లేని గోడకు అని వినబడుతాయి, చుడగలుగుతుందని చెప్తున్నారు.

ప్రొఫెసర్ కాశీం అన్నట్లు "కవి సీతారాం కవిత్వంలో వస్తువు కళాత్మకమవుతుంది. కవితాత్మకమవుతుంది. అది గోడైనా, అడవైనా, అమరవీరుడైనా, వెంటాడే కలమైనా కవిత్వమై తీరవలసిందే"**(సీతారాం సాహిత్యం విశ్లేషణ వ్యాసాలు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పుట:178)** గోడ మనిషికి ప్రతీక. చలనం లేని మనిషికి రూపంగా కవిత్వాన్ని చెప్పారు.

**ముగింపు:**

ఆధునిక తెలుగు సాహిత్యంలో సీతారాం కవి దృక్పథం చాలా భిన్నమైనదిగా కనిపిస్తుంది. వేగుంట మోహన్ ప్రసాద్ గారి ప్రభావం సీతారాం కవి మీద ఉండటంతో మృత్యువు వేదన వారి కవిత్వాల్లో కన్పిస్తాయి. **ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు** అన్నట్లు "ఎప్పుడు బడితే అప్పుడు నిజమైన కవిత్వం రాదు. మనసు, మనిషి అనుభూతితో తడిసిపోవాలి. పగటికి, రాత్రికీ తేడాలేని సమయం కావాలి. కనులు తెరిచీ కానని దృశ్యంలో కొత్తదృశ్యం కనిపించాలి. ఊరికే రాయడం కోసం రాయలేదు. సీతారాం కూడా అంతే. కవిత్వం అనుభూతితో తడిసిపోవడమే కాదు, మునిగిపోతాడు. కవిత్వాన్నికీ, తనకీ తేడాలేకుండా కదిలిపోతాడు" **(సీతారాం సాహిత్యం విశ్లేషణ వ్యాసాలు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పుట:296)** సీతారాం కవి కవిత్వ రచనలు సామాజిక దృక్పథంతో కన్పిస్తాయి.

# ఐదవ అధ్యాయం

# అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– భాషా పరిశీలన

## 5.0. భాష – నిర్వచనం:

ఒక రచయిత భాషను గురించి పరిశీలన చేస్తున్నామంటే ఆ రచయిత భాషలో ప్రత్యేకత ఉండాలి. అఫ్సర్, ప్రసేన్, సీతారాం రాసిన కవితా రచనల్లో భాషా ప్రయోగం ప్రత్యేకత వారి కవితల్లో కనిపిస్తుంది. ఈ కవుల రచనలను పరిశీలిస్తే పాఠకుడికి అర్థం అవుతుంది. వారు వాడిన పద ప్రయోగంలో సాధారణ భాషను ఉపయోగిస్తూ, మాండలిక పద ప్రయోగాలను తక్కవగా వాడుతూ, వాడుక భాషలో కవిత్వ రచన చేయడం జరిగింది.

"మానవుడికి ఉన్న అమూల్యమైన శక్తి భాష మాట్లాడగలగడం, భాష, మాట్లాడలేని మానవుడు లేనట్లే భాష మాట్లాడగలిగిన మానవేతర ప్రాణి ఏదీ లేదు. మెదడులో గాని ముఖయంత్రంలో గాని లోపాలున్న కొద్దిమందికి తప్ప మిగిలిన మానవులందరికీ మాట్లాడే శక్తి ఉంది. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాలని బహిర్గతం చెయ్యడానికి నోటి ద్వారా చేసే ధ్వనులే భాష, మనకు తెలియని భాష ఒకరు వ్యవహరిస్తున్నప్పుడు మనం వినేవి ఆ వ్యక్తి నోటి ద్వారా చేసే రకరకాల ధ్వనులే. ఆ భాష తెలిసినవారికి ఆ ధ్వనుల అర్థం బోధపడుతుంది; తెలియనివారికి వాటి అర్థం బోధపడదు. కాబట్టి భాష అంటే కొన్ని ధ్వనుల సముదాయమేనని దీనివల్ల తెలుస్తుంది. కోతులు, పశుపక్ష్యాదులు కూడా భయం, ప్రేమ, కోపం, ఆకలి మొదలైన భావాలని సూచించడానికి అరుపులు అరుస్తాయి. అయితే మానవభాషకీ, పశుపక్ష్యాదుల అరుపులకి మధ్య ఎంతో భేదం ఉంది. జంతువుల అరుపులలో ఏడెనిమిది లేక పది కన్న ఎక్కువ రకాలు ఉండవు. కాని మానవభాషలో రకరకాల ధ్వనులు కలిసి మాటలుగా ఏర్పడడం, రకరకాల మాటలు కలిసి రకరకాల వాక్యాలు ఏర్పడడం ఉంది. అందువల్ల జంతువుల అరుపులలో కన్న మానవభాషలో వైవిధ్యం చాలా ఎక్కువగా ఉంది".
**(ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు –పి.ఎస్ . సుబ్రహ్మణ్యం; పుట :03)**

## 5.1. అన్యదేశ్యాలు (Foreign):

"ఏ భాషలోనైనా పదాలు దేశ్యాలు (indigenous), అన్యదేశ్యాలు (Foreign) అని రెండు రకాలుగా ఉంటాయి. మూలభాషల నుంచి సంక్రమించినవి దేశ్యాలు; తదితరాలు

అన్యదేశ్యాలు. భాషలో కొత్తపదాలు చేరడానికి ముఖ్యమైన కారణం ఆదానం (Borrowing). సాధారణంగా ఒకభాషను మాట్లాడే ప్రజలు భౌగోళికంగా సమీపవర్తి భాషల నుంచిగాని, సాంఘిక, రాజకీయ, మత, సాంస్కృతిక, వాణిజ్య సంబంధాల వల్ల దూరవర్తిభాషల నుంచిగాని కొత్త పదజాలాన్ని గ్రహిస్తారు. ఒక భాషావ్యవహర్త ఒక వస్తువునుగాని, ఒక భావాన్నిగాని సూచించడానికి తగినపదం తన భాషలో లేనప్పుడు తనకు సన్నిహిత సంబంధం గల వ్యవహర్త భాషలో ఆపదం ఉంటే దాన్ని స్వీకరిస్తాడు. పరిపాలనా వ్యవస్థలో పరిపాలకుల భాషలోని పదజాలం పరిపాలితుల భాషలో చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వాణిజ్య సంబంధాల వల్ల భాషలు పదాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటాయి. ఇలాటి పదాలను బట్టి భాషా వ్యవహర్తల సంబంధ స్వభావాన్ని ఊహించవచ్చు"**(తెలుగు భాషా చరిత్ర, భద్రిరాజు కృష్ణమూర్తి, 2022,పుట:314)**

అఫ్సర్, ప్రసేన్, సీతారామ్ కవిత్వంలో వాడిన భాషా స్వరూపాన్ని ఈ అధ్యాయంలో తెలియజేశాను.

## 5.1.1. అఫ్సర్ కవిత్వం– ఆంగ్ల భాషా పదాలు:

**యాసిడ్** :

- "నిర్భయంగా నిస్సంకోచంగా

  **యాసిడ్** వెకిలి నవ్వుల పలకరించినా" [అఫ్సర్ కవిత్వం – పుట: 12]

**పారిస్** :

- **పారిస్** విధులలో

  వ్యాపారుల అంకెల గారడీలో [అఫ్సర్ కవిత్వం – పుట: 22]

**క్యాలండర్** :

- గాలులను తిట్టుకుంటూ

  గోడ మీద **క్యాలెండర్** [అఫ్సర్ కవిత్వం – పుట: 44]

**టేబుల్**:

- ఆత్మహత్య చేసుకుంటుంది

  **టేబుల్** మీద పుస్తకం [అఫ్సర్ కవిత్వం –పుట: 45]

**సిగరెట్:**

- విషాదాల్ని మడుచుకుంటూ

  **సిగరెట్** చితిపై పూలబతుకుల్ని [అఫ్సర్ కవిత్వం – పుట: 54]

**కర్ఫ్యూ :**

- అడుగులు జరవిడుస్తున్నా మంటల దేహాల మీదా

  అంతటా **కర్ఫ్యూ** [అఫ్సర్ కవిత్వం – పుట: 64]

**వాల్ పోస్టర్:**

- అంగాంగం నేను నా అస్తిత్వాన్ని రాల్చుకుంటూ పోతాను

  **వాల్ పోస్టర్ల** మీద కుళ్ళుతున్న వాగ్దానాల మధ్య [అఫ్సర్ కవిత్వం –పుట: 66]

**సర్కస్ :**

- ఒకే వేలాడుతూ వుండిపోతాం

  **సర్కస్** తీగమీద నడుస్తున్న [అఫ్సర్ కవిత్వం –పుట: 71]

**అబార్షన్:**

- ఉదయించే సూర్యుడికీ

  చీకటి ఆకాశంలోనే **అబార్షన్** జరగవచ్చు [అఫ్సర్ కవిత్వం –పుట: 77]

**కాపిటల్:**

- తారకమంత్రమైతేనేం

  **కాపిటల్** అయితేనేం! [అఫ్సర్ కవిత్వం –పుట: 84]

**ప్లాట్ ఫామ్ :**

- బావురమని రోదిస్తున్న నిశ్శబ్దం

  **ప్లాట్ ఫా**మ్మీంచి వెనుదిరిగినప్పుడు [అఫ్సర్ కవిత్వం – పుట: 85]

**సొల్యూషన్:**

- పగిలిపోయిన ఆత్మ పెంకుల్ని

అతికించే **సొల్యూషన్** చావు ఒక్కటే అయినప్పుడు [అఫ్సర్ కవిత్వం –పుట: 85]

**బ్లాక్ బోర్డు:**

- గోడల మీద కన్నుగీటే బొమ్మలు

  **బ్లాక్ బోర్డుల** మీద రచించిన [అఫ్సర్ కవిత్వం –పుట : 159]

**సిజేరియన్:**

- మాటలుగా వెతుక్కుంటున్నాను

  గుండెకి **సిజేరియన్** చేసైనా సరే [అఫ్సర్ కవిత్వం –పుట: 165]

**లాఠీ:**

- నాకో కొత్త పాదం కావాలి

  **లాఠీ**లు విరిగిన చప్పుళ్ళు విన్న పాదం కావాలి [అఫ్సర్ కవిత్వం –పుట: 231]

**లాకప్:**

- ఇదొక విశాలమైన **లాకప్** [అఫ్సర్ కవిత్వం –పుట: 232]

**మార్కెట్:**

- **మార్కెట్** లో

  అంతా ఫ్రెష్ గా వుండాలి [అఫ్సర్ కవిత్వం –పుట: 305]

**సైకిల్:**

- శరీరమనే ఓ పనిముట్టుని

  ఏ **సైకిల్** షాపులోనో [అఫ్సర్ కవిత్వం –పుట:316]

**టీచర్:**

- వొక తుపాను ముంచెత్తింది

  కొత్త **టీచర్** మా మధ్య [అఫ్సర్ కవిత్వం –పుట: 319]

**ఆయిల్:**

- స్వచ్ఛమైన తడిమట్టి పరిమళాల మధ్య

**ఆయిల్** కృత్రిమ వాసనలూ గుర్తే [అఫ్సర్ కవిత్వం –పుట: 328]

**లైబ్రరీ :**

- తప్పటడుగుల్ని నెమరేసుకో

  **లైబ్రరీ** గోడ మీద ఏ తెల్లచేతులో [అఫ్సర్ కవిత్వం –పుట: 387]

**యూనివర్సిటీ:**

- **యూనివర్సిటీ** స్క్వేర్ లో

  ఆమె చివరిపాట పడి [అఫ్సర్ కవిత్వం –పుట: 405]

**నెంబర్:**

- అనుక్షణం మారే నా ఇంటి **నంబరు**

  నా పత్తా చెప్పనే చెప్పదు [అఫ్సర్ కవిత్వం –పుట:410]

**చికెన్:**

- తాగి పారేసే కాఫీ కప్పు కోసం

  సగం తిన్న **చికెన్** నగెట్ కోసం [అఫ్సర్ కవిత్వం –పుట: 421]

**ప్యాసింజర్:**

- మైదానాల్లోంచి ఎగురుకుంటూ వస్తాడు యముడు

  వీడేప్పుడూ వన్ వే **ప్యాసింజర్** [అఫ్సర్ కవిత్వం –పుట: 432]

**థియేటర్:**

- **థియేటర్**

  నన్ను అనువదించే యంత్రం [అఫ్సర్ కవిత్వం –పుట:447]

**సర్కార్:**

- చొక్కా మార్చినంత తేలిగ్గా

  మాటల్ని విడిచేస్తోంది **సర్కార్** [అఫ్సర్ కవిత్వం –పుట:542]

**ఎయిర్పోర్ట్ :**

- యీా **ఎయిర్పోర్ట్** దాటాక

  ఎవరూ నా మొహం కూడా చూడరురా [అఫ్సర్ కవిత్వం –పుట: 562]

**మిస్టరీ :**

- యింకా కొంత అలవాటు పడని రహస్యమో

  నిన్నొక **మిస్టరీ** వరదగుడి చేసేదేదో వుంది నీలో [అఫ్సర్ కవిత్వం –పుట:641]

## 5.1.2. ప్రసేన్ కవిత్వం– ఆంగ్ల పదాలు:

**ట్రాన్స్ ఫారం :**

- హఠత్తుగా అదృశ్యమై

  **ట్రాన్స్ ఫారం** తీగలకు వేళ్ళాడుతున్న పావురమా [ప్రసేన్ సర్వస్వం –పుట: 177]

**మైక్రోసాఫ్ట్ :**

- మనసున మల్లెల మలలుగెనే

  **మైక్రోసాఫ్ట్** మజ్జిగన్నం [ప్రసేన్ సర్వస్వం –పుట: 181]

**ప్రోగ్రామింగ్ :**

- బుజ్జగింపు **ప్రోగ్రామింగ్**

  వానజల్లుల డోలలుగానే [ప్రసేన్ సర్వస్వం –పుట: 181]

**పాస్ వర్డ్:**

- గుండె కింది తడి కోసం వెతికితే

  **పాస్ వర్డ్** అడిగింది! [ప్రసేన్ సర్వస్వం –పుట: 182]

**డస్ట్ బిన్ :**

- ఈ తృతీయ ప్రపంచ దేశాలన్నీ **డస్ట్ బిన్ల**య్యాక [ప్రసేన్ సర్వస్వం –పుట: 193]

**మున్సిపల్ :**

- ఏ **మున్సిపల్** వార్డు మెంబరు ఏమి చేయలేక [ప్రసేన్ సర్వస్వం –పుట: 193]

**రిజిస్ట్రేషన్ :**

- గౌతమీపుత్ర శాతకర్ణి **రిజిస్ట్రేషన్** రద్దుచేస్తూ ఓ పిటిషన్ దాఖలైంది

[ప్రసేన్ సర్వస్వంపుట:195]

**ఆటోగ్రాఫ్ :**

- దళితులూ తల తెగిన ఊపిరిలున్నూ

  తీర్పుల **ఆటోగ్రాఫ్** లు చెక్కుతున్నది [ప్రసేన్ సర్వస్వం –పుట: 195]

**డ్రై ఫూడ్:**

- ఇప్పుడు గంజినీళ్ళనూ, **డ్రై ఫుడ్** డబ్బాలు చేస్తున్నాం[ప్రసేన్ సర్వస్వం –పుట: 202]

**డాలర్ :**

- ఆ పొగగొట్టం రూపాయి శవాల్ని దేశం మీద **డాలర్** పూలుగా చల్లుతోంది.

[పుట: 202]

**ఫోర్జరీ:**

- దేశం మీద **ఫోర్జరీ** కేసు పెట్టాలి [ప్రసేన్ సర్వస్వం –పుట: 203]

**బ్లాక్ ట్రాజెడి:**

- గ్రీన్ రూముల్లో భద్రంగా దాచుకునే వస్తారు

  అంతా **బ్లాక్ ట్రాజెడి** [ప్రసేన్ సర్వస్వం –పుట: 217]

**చెక్ పోస్ట్:**

- **చెక్ పోస్ట్** గా మారి ముద్దర లేస్తుంది [ప్రసేన్ సర్వస్వం –పుట: 217]

**డ్యూటీ:**

- అయినా అంతా సవ్యంగానే వుంది

  అన్నీ అన్ **డ్యూటీ** హత్యలే [ప్రసేన్ సర్వస్వం –పుట: 223]

**కరెన్సీ :**

- బహుషా నిజమే కామోసు

  **కరెన్సీ** నోరున్న చెవిటి [ప్రసేన్ సర్వస్వం –పుట: 225]

**పర్మిషన్:**

- మీ ఆవిడతో పడక సుఖం పొందలనుందా

  **పర్మిషన్** తెచ్చుకోండి [ప్రసేన్ సర్వస్వం –పుట: 290]

**అసెంబ్లీ :**

- కలం పట్టిన గులాబీ పువ్వా

  **అసెంబ్లీ** వాకిట విరియకు [ప్రసేన్ సర్వస్వం –పుట: 291]

**ఐ లవ్ మై కాస్ట్:**

- ఎంత జరిగినా ఊరు వాడా ఏనాడూ ఏకం కాలేదు మరి

  **ఐ లవ్ మై క్యాస్ట్** [ప్రసేన్ సర్వస్వం –పుట: 303]

**ఆఫీస్ :**

- అనువాద వివాదాల **ఆఫీస్** స్ట్రీట్ ఫైట్ల నడుమ [ప్రసేన్ సర్వస్వం –పుట: 305]

## 5.1.3. సీతారాం కవిత్వం–ఆంగ్ల పదాలు:

**ప్రమోట్:**

- నీ తెల్లటి చర్మం మీద గజ్జి తామర ముందూ

  రాసుకుంటూ **ప్రమోట్** చేయగలవే **[s/o మాణిక్యం –పుట: 29]**

**ప్లాట్:**

- ద్వేషమునే నగరములు శ్వాసించెను

  కుగ్రామములు **ప్లాట్ల**య్యెను [s/o మాణిక్యం –పుట:31]

**కంప్యూటర్ :**

- పని నడిచిన కాలిబాటమీద

  నీ **కంప్యూటర్** పాదం మోపు [**s/o** మాణిక్యం –పుట:58]

**సిగరెట్:**

- పక్షవాతపు నోరూ చెయ్యీ తిరగక

  **సిగరెట్** తాగటం మానమని [s/o మాణిక్యం –పుట: 78]

**బులెట్:**

- సువ్ దక్కవనే కదా

  వాడలా పిస్తోల్లోంచి **బుల్లెట్** గా దూసుకొచ్చిందీ [s/o మాణిక్యం –పుట:86]

**ప్రొఫెసర్:**

- శవాన్నిక మేరీకి అప్పగించి నవ్వుతాను **ప్రొఫెసర్లాగా**

  [ s/o మాణిక్యం –పుట 121]

**వైరస్ :**

- నేనిప్పుడు నిర్జీవ **వైరస్** నయ్యాను [ s/o మాణిక్యం –పుట: 129]

**ప్రోటో జువాలజీ :**

- గజిబిజి **ప్రోటో జువాలజీతో** ఆశ అంతిమ [s/o మాణిక్యం –పుట:130]

**ఇమ్యునాలజీ:**

- **ఇమ్యునాలజీ** ఇప్పుడిక బయో అభయోకేమిస్టులు [s/o మాణిక్యం –పుట:130]

**జిరాక్స్ :**

- ఎక్కడో దేవతల బొమ్మల్ని **జిరాక్స్** తీయిస్తున్నాను [s/o మాణిక్యం –పుట:130]

**కరెంట్:**

- ఇప్పుడు కుడా నువ్వక్కడే కుర్చుని ఉన్నావా

ఇక్కడ కూడా రోజు **కరెంట్** పోతుంది [s/o మాణిక్యం –పుట:137]

### 5.1.4. అఫ్సర్ కవిత్వం– ఉర్దూ భాషా పదాలు:

**పహారా:**

- కనురెప్పవై **పహారా** కాయాలి
  నువ్వే నీ ప్రశ్నకు [అఫ్సర్ కవిత్వం – పుట:12]

**చౌరస్తా :**

- అతికిస్తున్న కృత్రిమ శాంతి
  బతుకు **చౌరస్తాలో** అడుగడుగునా [అఫ్సర్ కవిత్వం – పుట: 65]

**బేరీజు :**

- అక్షరం కదిలకల్లో లాభ నష్టాలు **బేరీజు** వేస్తాం [అఫ్సర్ కవిత్వం – పుట:96]

**ఖరీదు :**

- పాటకు పాటవినే చెవికీ **ఖరీదు**
  రూపాయి గుప్పెట్లో భూమి [అఫ్సర్ కవిత్వం – పుట:96]

**ఖద్దరు :**

- మూర్ఖుడి అదేశాల్లేవు
  **ఖద్దరు** చుట్టుకున్న పాముల్లేవు అత్యాశ నాలికల్లేవు [అఫ్సర్ కవిత్వం – పుట:124]

**పరాయి :**

- శరీరం కదలికల్లో
  **పరాయి** నీడలు కనిపిస్తాయి [అఫ్సర్ కవిత్వం – పుట:129]

**బట్వాడా:**

- మాసిపోయిన మాటలు భావాన్ని **బట్వాడా** చెయ్యవు[అఫ్సర్ కవిత్వం – పుట:131]

**కవాతు:**

- క్షణానికోసారి తీతువు పిట్ట

  తలచుట్టు **కవాతు** చేస్తుంది [అఫ్సర్ కవిత్వం – పుట: 149]

## 5.1.5. ప్రసేన్ కవిత్వం– ఉర్దూ భాషా పదాలు :

**ఖైదు :**

- **ఖైదు** కట్టిన రహస్యాలు పూరించిన

  బహిరంగ ధిక్కారాన్ని [ప్రసేన్ సర్వస్వం –పుట:174]

**సైతాన్:**

- శాసించడమే దైవత్వం అనుకుంటే

  **సైతాన్** కుడా విగ్రహ ప్రతిష్టాపనకు అర్హుడే [ప్రసేన్ సర్వస్వం –పుట: 179]

**కసమ్ :**

- అందరి **కసమ్** నేనేప్పుడు నీ వాడ్ని కనంటోంది [ప్రసేన్ సర్వస్వం –పుట:186]

**బారిష్ :**

- వో **బారిష్** కి పానీ ...వో కాగజ్ కి కష్తి [ప్రసేన్ సర్వస్వం –పుట:213]

## 5.1.6. సీతారాం కవిత్వం– ఉర్దూ భాషా పదాలు:

**ఫిర్యాదు:**

- ఇన్ని మాటల మానం పోయకైనా

  ఎవడైన్నా **ఫిర్యాదు** చేశాడా [s/o మాణిక్యం –పుట:27]

**జమా :**

- **జామా** ఖర్చుల లాభ నష్టాల వ్యాసాలు నాకెందుకు [s/o మాణిక్యం –పుట:125]

## 5.1.7. అఫ్సర్ కవిత్వం–సంస్కృత భాషా పదాలు :

**అరణ్యం :**

- నన్ను నేను ఏకాకి మేకుకి దిగ్గోట్టుకుని

ఆలోచనల **అరణ్యంలో** పారేసుకోవడం కాదు [s/o అఫ్సర్ కవిత్వం – పుట:88]

**నేత్రాలు:**

- గర్జించిన మహారణ్యాలు
  కన్విప్పిన మహానగర **నేత్రాలు** [అఫ్సర్ కవిత్వం – పుట:123]

**కర్కశత్వం:**

- వధ్యశిల మీద ఒక సజీవ కాంతం చుట్టూ
  బిగుసుకుంటున్న ఉరితాళ్ళ **కర్కశత్వానికి** [అఫ్సర్ కవిత్వం –పుట:125]

**ఘోషించిన:**

- కళ్ళలోంచి వాలే చూపులు భాషగా మారవు
  సముద్రం **ఘోషించినా** తీరం కదలదూ, మెదలదూ [అఫ్సర్ కవిత్వం –పుట:131]

**శపథం :**

- తెగనరికినా సరే, ఉరికంబాలకు
  ఇక దేహదానం చేయనని అడవి **శపథం** చేసిందట [అఫ్సర్ కవిత్వం –పుట: 213]

**ప్రళయఘోష :**

- కళ్ళజోడు మీద నెత్తురు చిమ్మింది
  వొక **ప్రళయఘోష** చివర నిశ్శబ్దం మిగిలింది [అఫ్సర్ కవిత్వం –పుట:232]

**వస్త్రాలు :**

- నాదొక ప్రాణాంతక జనన యుద్ధం
  శూన్య **వస్త్రాలు** కప్పుకున్న కలల్లోకి [అఫ్సర్ కవిత్వం –పుట:261]

## 5.1.8. ప్రసేన్ కవిత్వం– సంస్కృత భాషా పదాలు:

**అగ్ని శిఖలు:**

- హాయిగా మరో జన్మలోకి పయనించడమే
  వీరుల చితిమీది **అగ్ని శిఖలే** ఆయుధాలై [ప్రసేన్ సర్వస్వం –పుట: 272 ]

**కురూపి:**

- నవ్వు అందాన్నే తడిమిన అంధత్వం నాది

  ఎంత **కురూపి** ఈ సౌందర్య దృష్టి [ప్రసేన్ సర్వస్వం –పుట: 230]

**భవనం:**

- చిల్ల పెంకుల

  తడి **భవనపు** కిటికీలో [ప్రసేన్ సర్వస్వం –పుట: 285]

**సర్ప వ్యూహాలు:**

- రణరంగం చదరంగంలో

  పావులన్నీ పాములై **సర్పవ్యూహాలు** పన్నుతుంటే [ప్రసేన్ సర్వస్వం –పుట:267]

**గృహం:**

- బాధా ఊబి నీ మౌనం

  అవిటి మాటల శిధిల **గృహా**లలో [ప్రసేన్ సర్వస్వం –పుట: 269]

**దేహం :**

- వేరే తూటాలెందుకు

  **దేహంలో** నల్ల కన్నీళ్ళును నింపుకో [ప్రసేన్ సర్వస్వం –పుట: 271]

## 5.1.9. సీతారాం కవిత్వం– సంస్కృత భాషా పదాలు:

**కర్కశం:**

- కాదు ఒంటరివి

  పోన్లే **కర్కశమైన** దయతో [s/o మాణిక్యం – పుట: 36]

**రౌద్రం:**

- అకటా ! అయ్యో !! హయ్యో

  నటుడి భ్రుకటి మీద **రౌద్రమై** నిలిచిన నిజమా [s/o మాణిక్యం –పుట:42]

**నిర్ఘాంతం :**

- పీకలమీదకు వస్తుంటేనే

  **నిర్ఘంతం** [s/o మాణిక్యం –పుట:77]

**శోకం:**

- మెలికల కల కలల వరుస

  వరుస ముందు దీనంగా నిలిచిన **శోక**పూరిత కాళ్లు [s/o మాణిక్యం –పుట:75]

**అగ్రహారం:**

- అప్పుడే నేనూ అంటాను

  నీ **అగ్రహార**గ్ర ఉరగావేశానికి కారణమయ్యే మాటలను

  [s/o మాణిక్యం –పుట: 95]

## 5.1.10. సీతారాం కవిత్వం– తమిళ భాషా పదాలు:

**నీ ఎన్న పోంగే** :

- మా మూలు మనిషి బాబూ చెట్టియార్

  '**నీ ఎన్న పోంగే**' అని భారతి అడుగుతున్నాడు చెప్పు [s/o మాణిక్యం –పుట: 69 ]

## 5.1.11. అఫ్సర్ కవిత్వం– పారశీక భాషా పదాలు :

**ఫర్మానా :**

- పగలనివ్వరు గుండెని కుడా

  **ఫర్మానా** రావాల్సిందేనట [అఫ్సర్ కవిత్వం – పుట:309]

## 5.2. ధ్వని పరిణామం :

ప్రాచీన సాహిత్యం ఉన్న ఏ భాషను పరిశీలించినా భాష కాలక్రమంలో మారుతుందనే విషయం తెలుస్తుంది. ఉదాహరణకు వాఁడు, మూఁడు, తూఁగు మొదలైన పదాల్లో ఉన్న అరసున్న ఆధునిక భాషలో లోపించింది. "ఒక భాషలో ఒక కాలంలో ఉన్న ఒక ధ్వని తరువాత కాలంలో ఒకటిగాని లేక అంతకన్న ఎక్కువ ధ్వనులుగా మారటాన్ని ధ్వనిపరిణామం" (Sound Change) అంటారు. (సుబ్రహ్మణ్యం, పి. ఎస్. 1997: 22)

### 5.2.1. వర్ణ సమీకరణం :

వేరువేరు అచ్చులు పొరుగు అచ్చుల ప్రభావం వలన మార్పు చెందడాన్ని వర్ణ సమీకరణం అంటారు. ఈ వర్ణ సమీకరణం రెండు విధాలు 1. పరవర్ణ సమీకరణం 2. పూర్వవర్ణ సమీకరణం.

### 5.2.1.1. పరవర్ణ సమీకరణం :

చివరి అచ్చు వలన ముందు అచ్చు మార్పు చెందడమే పరవర్ణ సమీకరణం.

**ఉదా:**

| | |
|---|---|
| మాటలు – మాట+ లు | [అఫ్సర్ కవిత్వం – పుట : 126] |
| చూపులు – చూపు+లు | [అఫ్సర్ కవిత్వం – పుట : 126] |
| రెక్కలు – రెక్క + లు | [అఫ్సర్ కవిత్వం – పుట : 141] |
| సూదులు – సూది +లు | [అఫ్సర్ కవిత్వం – పుట : 176] |
| పుట్టలు - పుట్ట +లు | [అఫ్సర్ కవిత్వం – పుట : 150] |
| సమాధులు – సమాధి +లు | [అఫ్సర్ కవిత్వం – పుట : 225] |
| ముదుపులు – ముదుపు + లు | [s/o మాణిక్యం > పుట:34] |
| గొలుసులు – గొలుసు + లు | [s/o మాణిక్యం > పుట:51] |
| ముడులు – ముడి +లు | [s/o మాణిక్యం > పుట:79] |
| కోకిలలు – కోకిల +లు | [ప్రసేన్ సర్వస్వం> పుట:174] |
| మృత్యువులు – మృత్యువు+లు | [ప్రసేన్ సర్వస్వం> పుట:174] |
| కాయాలు – కాయ+లు | [ప్రసేన్ సర్వస్వం> పుట:228] |

### 5.2.1.2. పూర్వ వర్ణ సమీకరణం :

ముందు అచ్చుతో చివరి అచ్చు ప్రభావం చెంది మార్పుని పొందడాన్ని పూర్వ వర్ణ సమీకరణం అంటారు.

**ఉదా:**

| | |
|---|---|
| వెలుగుని – వెలుగు + ను | [అఫ్సర్ కవిత్వం – పుట : 488] |
| చొక్కాని – చొక్కా + ను | [అఫ్సర్ కవిత్వం – పుట : 504] |
| మనిషిని – మనిషి + ను | [అఫ్సర్ కవిత్వం – పుట : 177] |
| నీడని - నీడ + ను | [అఫ్సర్ కవిత్వం – పుట : 202] |

కవిని – కవి + ను [ప్రసేన్ సర్వస్వం – పుట : 226]

## 5.2.2. వర్ణ వ్యత్యయం :

ఒక పదంలోని రెండు ధ్వనులు పరస్పరం స్థానం మార్చుకోవడం వర్ణవ్యత్యయం అని అంటారు.

**ఉదా:**

నవ్వులాట – నవ్వుటాల [ప్రసేన్ సర్వస్వం – పుట : 303]

## 5.2.3. స్వరలోపం :

పదంలో అచ్చు లోపించడాన్ని "స్వరలోపం" అంటారు.

**ఉదా:**

మాటల్తో – మాటలతో [అఫ్సర్ కవిత్వం – పుట : 164]

చిర్నవ్వు – చిరునవ్వు [అఫ్సర్ కవిత్వం – పుట : 147]

కాన్క – కనుక [అఫ్సర్ కవిత్వం – పుట : 150]

వెల్తురు – వెలుతురు [s/o మాణిక్యం > పుట:24]

## 5.2.4. స్వరభక్తి :

సంయుక్తవర్ణాల మధ్యలో స్వరాన్ని చేర్చి సంయుక్తతను విడగొట్టడం లేదా ఉచ్ఛారణ క్లేశాన్ని తొలగించడం స్వరభక్తి.

**ఉదా':**

మర్యాద – మరియాద [అఫ్సర్ కవిత్వం – పుట :634 ]

రాత్రి – రాతిరి [అఫ్సర్ కవిత్వం – పుట : 48]

## 5.2.5. వర్ణాగమం :

ఒక అక్షరాన్నిగాని, ఒక వర్ణాన్నిగాని పదమధ్యంలోగానీ, అంతంలోకానీ చేర్చి అభివృద్ధి కావించటం. సామ్యం వల్లగానీ, ప్రామాణికం కాదనే భావంవల్లగానీ కొత్తవర్ణాలు పదంలో చేరడాన్ని వర్ణాగమం అంటారు.

**ఉదా:**

నడిరేయి – నడికిరేయి [అఫ్సర్ కవిత్వం – పుట : 251]

## 5.2.6. లోప దీర్ఘత:

ఒక పదాన్ని ఉచ్చరించేటపుడు ఒక వర్ణం లోపించినపుడు దాని ముందు వర్ణానికి దీర్ఘం రావడం. ఒక అక్షరం బలహీనమై లోపిస్తే ఆ లోపాన్ని పూర్తిచేయడానికి దాని పూర్వస్వరం దీర్ఘమౌతుంది.

**ఉదా:**

కొసరు – కోరు [అఫ్సర్ కవిత్వం – పుట : 87]

## 5.3. అర్థ పరిణామం :

"భాషాపరిణామం ప్రధానంగా రెండురకాలు అవి: (1) భాషకు బాహిర రూపమైన శబ్దస్వరూపంలోను నిర్మాణంలోనూ జరిగే మార్పు. (2) పదజాలానికి సంబంధించినట్టి అర్ధంలో కలిగే మార్పు. దీన్నే అర్థపరిణామము (semantic change) అంటాం. పదస్వరూపం మారినప్పుడు అర్థంకాని, అర్థవిపరిణామం జరిగినప్పుడు పదస్వరూపంగా మార్పు చెందాలనే నియమం లేదు. కాబట్టి భాషా పరిణామంలో శబ్దాపరిణామాలు భిన్నాలేకాని పరస్పరాశ్రయాలు కావు. భాషలో గోచరించే పరిణామం ముఖ్యంగా అర్థపరిణామం, ఎందుకు జరిగిందో నిరూపించలేము. కాని అది ఎలా జరిగిందో మాత్రం వివరించవచ్చు. తెలుగులో జరిగిన అర్థపరిణామ స్వరూపాన్ని తెలుసుకోవడానికి ముందు అర్థతత్వాన్ని గురించి కొంతగ్రహించడం అవసరం.**(తెలుగు భాషా చరిత్ర – భద్రిరాజు కృష్ణమూర్తి, పుట:442)**

భాషాపరిణామంలో ధ్వనులమార్పుకు సంబంధించి ధ్వనిసూత్రాలను ప్రతిపాదించినట్లు భాషాశాస్త్రజ్ఞులు అర్థపరిణామానికి సంబంధించిన సూత్రనిర్ణయం చేయడం సులభసాధ్యం కాదు. సాధారణంగా భాషలో జరిగే అర్థపరిణామ విధానాలు గుర్తించవచ్చును. కాని అర్థపరిణామ హేతువుల్ని మాత్రం నిర్ణయించలేము. ఈ శతాబ్దాదిలో Breal అనే ఫ్రెంచి భాషాశాస్త్రజ్ఞుడు (Breal, 1900) భాషల్లో జరిగే అర్థపరిణామాన్ని కొన్ని రకాలుగా వర్గీకరించాడు." **(తెలుగు భాషా చరిత్ర –భద్రిరాజు కృష్ణమూర్తి, పుట:461)** అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవుల కవిత్వంలోని జరిగిన అర్థపరిణామాన్ని ఈ కింద స్థూలంగా వివరిస్తాను.

### 5.3.1. అర్థవ్యాకోచం (Extension of meaning or generation of meaning) :

ఒక దశలో పరిమితార్ధబోధకమైన ఒక పదం అర్థవిస్తృతిని పొంది జాతివాచకమైనప్పుడు ఆపదంలో కలిగిన పరిణామం అర్థవ్యాకోచం.

**ఉదా**:

- **గంగ** = భాగీరథి – [నీరు]

  మనుధర్మపు **గంగ** నీటితో శుద్దమయిన అక్షరాల్ని [అఫ్సర్ కవిత్వం > పుట:625]

### 5.3.2. అర్థసంకోచం (Restriction of meaning or specialisation):

విస్తృతార్ధమున్న ఒకపదానికి పరిమితార్థ మేర్పడినప్పుడు జరిగిన పరిణామానికి అర్థసంకోచమని అంటారు.

**ఉదా:**

- **చీర =** అందరూ ధరించే వస్త్రం ఆడవారి వస్త్రం – [ఆడవారి వస్త్రం]

  ఇంటింటికో మొలతాడు గుమ్మానికో జనతా **చీర** [ప్రసేన్ సర్వస్వం> పుట:206]

- **ఉద్యోగం =** ప్రయత్నం –

  [జాబ్]

  **ఉద్యోగం** కవిత్వం మీద జీవితం మీదా అసహ్యాన్ని

  ద్వేషాన్ని పెంచింది.. ఎంత ఏహ్యత ఈ ఉప సంపాదకత్వం

  [ప్రసేన్ సర్వస్వం> పుట:304]

### 5.3.3. అర్థగౌరవం (Elevation of meaning or amelioration) :

ఒక కాలంలో నిందార్థంలో లేదా సామాన్యార్థంలో వాడబడే పదాలు విశిష్టార్థబోధకాలైనప్పుడు ఆ పదాలకు అర్థగౌరవం ఏర్పడిందని గుర్తించడం పరిపాటి. దీన్నే అర్థోత్కర్ష అనికూడా అంటారు

**ఉదా:**

- **మర్యాద** = హద్దు

  [గౌరవం]

అవతల నువ్వు చాలా **మర్యాద**గా

ఎంతో గౌరవప్రదమైన పదాల మధ్య [అఫ్సర్ కవిత్వం > పుట:634]

## 5.3. 4. అర్థాపకర్ష (Degradation of meaning or pejoration):

రూఢిలో మౌలికార్థానికి నష్టంకలిగి పరిహాసార్థంలోగాని, నిందార్థంలోగాని, నిమ్నార్థంలోగాని జరిగిన అర్థపరిణామానికి అర్థాపకర్ష అని అంటారు.

**ఉదా:**

- **ముండ** : వితంతువు

[ఒక తిట్టు]

తక్కుతూ తారుతూ నడుస్తుంది పిచ్చి**ముండ** [అఫ్సర్ కవిత్వం > పుట:189]

## 5.3.5. లక్ష్యార్థసిద్ధి (Transfer of meaning):

భాషలో సాధారణంగా అనేక పదాలకు ఆధారాధేయ, కార్యకారణ, అంగాంగి, ఏకదేశాది సంబంధంవల్ల లక్ష్యార్థాలు ఏర్పడి రూఢికెక్కడం సహజం. తెలుగులో లక్ష్యార్థసిద్ధిపొందిన పదాలు చాలా ఉన్నాయి.

**ఉదా:**

- **దాహం:** దహించుట, తపించుట (దప్పిక, పానీయం)

మళ్ళీ **దాహం** తీర్చమని నీ ముందు దోసిలి ఎత్తాను[అఫ్సర్ కవిత్వం > పుట:175]

- **సూది:** సూచిక (సూది మందు)

**సూది** మొన చాలు

ఒక కత్తి చివరి అంచు చాలు [s/o మాణిక్యం > పుట:112]

## 5.3.6. అలంకార ప్రయోగం :

అలంకార ప్రియత్వంతో అలంకారికంగా చెప్పటం అంటే ఉపమానానికి ఉపమేయార్థం సంక్రమించటం.

**ఉదా:**

- **పచ్చి అబద్ధం :**

  దేహముద్ర సాక్ష్యాలు పలవరిస్తాయి

  రహస్య బహిరంగ సభ **పచ్చి అబద్ధం** [అఫ్సర్ కవిత్వం > పుట:175]

## 5.3.7. సభ్యోక్తి (Euphemism):

సభలోగాని కొందరి సమక్షంలో గాని ప్రత్యక్షంగా వాచ్యం చేయకూడని పదాల (అశ్లీలాలు, అశుభారకాలు) అర్థాన్ని పరోక్షంగాగాని నూతన పదబంధకల్పనల వల్లగాని తెల్పేవిధానానికి సభ్యోక్తి అనిపేరు. తెలుగులో అశుభంగా భావింపడే మరణాన్ని తెలుపడానికి అనేక సభ్యోక్తులున్నాయి. కీర్తిశేషులగు, కాలమగు, కాలధర్మమగు, దివంగతులగు, శివైక్యము పొందు మొదలైనవి. అశ్లీలంగా భావింపబడే ఒంటికి, రెంటికి (ఈపదాలుకూడా మొదట సభ్యోక్తులుగా ఏర్పడినవే) తెలిపే పదాలు చాల ఉన్నాయి. వీటిలో మాండలిక భేదాలుకూడా ఎన్నో ఉన్నాయి.

**ఉదా:**

- **కన్ను మూశాడు** : చనిపోవు

  ప్రేక్షకుడు **కన్ను మూశాడు** [అఫ్సర్ కవిత్వం > పుట:239]

## 5.3.8. మృదూక్తి :

కఠినమైన లేదా బాధాకరనమైన విషయాలను మృదువైన మాటలలో చెప్పటం మృదూక్తి.

**ఉదా:**

- **తులసి నీళ్ళు పోయడం:**

  స్పార్టర్ దుఃఖంతో గుక్కపట్టినపుడు

  **తులసి నీళ్ళే పోయాలి** [ప్రసేన్ సర్వస్వం> పుట:224]

## 5.3.9. వస్తు పరిణామం :

ఒక పదం భాషలో మిగిలినా అది సూచించే వస్తువు రూపం, నిర్మాణం మొ॥ వాటిలో కాలక్రమేణా చాలా భేదం రావచ్చు. ఇదే వస్తుపరిణామం. ఇది కూడా ఒక రకమైన అర్థవ్యాకోచమే.

**ఉదా:**

- **ఇల్లు:** గడ్డితో చేసిన ఇల్లు (అన్ని రకాలైన ఇల్లు)

- నా **ఇల్లు** వొక జంగమ కల
  ఇప్పటికిప్పుడే కంటాను [అఫ్సర్ కవిత్వం > పుట:410]

- **ఆయుధం** : విల్లు, గద, కత్తి ( తుపాకి, ఫిరంగి, రైఫిల్ )

  నెత్తురు తప్ప మాట్లాడని నేల మీద
  **ఆయుధాలు** కరచాలనం చేసే శూన్యంలో [అఫ్సర్ కవిత్వం >
  పుట:312]

## 5.4. ధ్వన్యనుకరణపదాలు (onomatopoetic words):

కాకి, మేక, గురక, డప్పు(వాద్యవిశేషం) ఇత్యాది నామవాచకాలు కొన్ని; ధామ్మని, టపీమని బుడుంగుమని, ఇత్యాది క్రియావిశేషణాలు కొన్ని: గణగణ, గుడగుడ, కుతకుత, కిచకిచ, పరపర, ఇత్యాది ఆమ్రేడితక్రియావిశేషణరూపాలు కొన్ని నేటి తెలుగులో ఉన్నాయి. కాని శబ్దానుకృతులైన ఇట్టి పదాలసంఖ్య అతి స్వల్పం. **(తెలుగు భాషా చరిత్ర –భద్రిరాజు కృష్ణమూర్తి, పుట:443)**

### 5.4.1.అఫ్సర్ కవిత్వం– ధ్వన్యనుకరణ పదాలు :

**ఇరుక్కుంటూ ఇరుక్కుంటూ:**

- అశాంతనేత్ర జలపాతాల్లోంచి
  **ఇరుక్కుంటూ ఇరుక్కుంటూ** [అఫ్సర్ కవిత్వం – పుట : ౦5]

**క్షణ క్షణ:**

- చిలకోయ్యలకు వేలాడుతున్న మనుషులు
  **క్షణ క్షణ** కీకరణ్యాల సమూహాల్లోకి [అఫ్సర్ కవిత్వం – పుట : 06]

**పక్క పక్క:**

- ఆ ముడతలు తేరిన చేతులు

  **పక్క పక్క**నే కదుల్తూ [అఫ్సర్ కవిత్వం – పుట : 08]

**శూన్యానికీ శూన్యానికీ :**

- కడుపులోంచి దారాలు తెంపుకొని

  **శూన్యానికీ శూన్యానికీ** నడుమ [అఫ్సర్ కవిత్వం – పుట : 09]

**కొమ్మలు కొమ్మలు:**

- గాయపడిన చెట్లు

  **కొమ్మలు కొమ్మలు**గా [అఫ్సర్ కవిత్వం – పుట : 14]

**తడి తడి :**

- **తడితడిగా** తగులుతున్న జ్ఞాపకంలా

  మౌనంగా హింసిస్తున్న రాత్రి [అఫ్సర్ కవిత్వం – పుట : 19]

**చేయి చేయి:**

- దూరాలు కలిసే చోట

  **చేయిచేయీ** కలిపి [అఫ్సర్ కవిత్వం – పుట : 20]

**యుగ యుగ :**

- చిన్న శబ్దానికి ఉలిక్కిపడుతుంది

  **యుగ యుగాల** నిద్రలో [అఫ్సర్ కవిత్వం – పుట : 23]

**వెక్కి వెక్కి:**

- వాలిపోతాయి

  **వెక్కి వెక్కి** ఏడ్వలేక [అఫ్సర్ కవిత్వం – పుట : 25]

**అలసి అలసి**:

- సందేహాల కారడవుల్లోకి దారి తప్పుతూ

**అలసి అలసి** ఆకాశం వొడిలో [అఫ్సర్ కవిత్వం – పుట: 54]

**మళ్ళీ మళ్ళీ :**

- చిట్లుతున్న సవ్వడి

  **మళ్ళీ మళ్ళీ** [అఫ్సర్ కవిత్వం – పుట: 70]

## 5.4.2.ప్రసేన్ కవిత్వం– ధ్వన్యనుకరణ పదాలు :

**సాగానీ సాగానీ :**

- ప్రవహించడం నేర్పిన మానస పరవరమా

  **సాగనీ సాగనీ** అలలనీ అలొచనలనీ [ప్రసేన్ సర్వస్వం –పుట:175]

**బిందువు బిందువు:**

- ఇప్పుడొక మహార్ణవం చెలరేగుతుంది

  **బిందువు బిందువు**గా కరిగిపోతున్నప్పుడల్లా [ప్రసేన్ సర్వస్వం –పుట:176]

**గొణిగీ గొణిగీ :**

- వాళ్ళెల్లప్పడు అంతే

  రహస్యాలను **గొణిగీ గొణిగీ** బహిరంగ సభ పెట్టిపోతారు!

  [ప్రసేన్ సర్వస్వం –పుట:197]

**తుంపర తుంపర:**

- దృశ్యాలు **తుంపర తుంపరులు**గా రాలిపడుతున్న [ప్రసేన్ సర్వస్వం –పుట:200]

**బుల్లి బుల్లి :**

- **బుల్లి బుల్లి** పాదలిపుడే గుడ్డల్ని కాళ్ళతో తన్నేస్తున్నాయి

  [ప్రసేన్ సర్వస్వం –పుట:205]

**కరిగి కరిగి :**

- కాళ్ళు తెగిన మాటల చిత్రపటం

  **కరిగి కరిగి** కాగితాల మానం మీద [ప్రసేన్ సర్వస్వం –పుట:283]

## 5.4.3. సీతారాం కవిత్వం– ధ్వన్యనుకరణ పదాలు:

**తడుచుకుని తడుచుకుని:**

- నేనంటే అందరికీ భయమే

  **తుడుచుకొని తుడుచుకొని** [s/o మాణిక్యం – పుట :19]

**పర పరా :**

- ఇహవరాన్ని

  **పర పరా** పరామ్మని కోసే కాలం [s/o మాణిక్యం – పుట:61]

**పోలేక పోలేక:**

- ఏమి తోచనప్పుడు

  ఎటూ **పోలేక పోలేక** [s/o మాణిక్యం – పుట:72]

**రంగు రంగు**

- సింహ ద్వారానికి నగిషిలు చెక్కిన టేకు కర్రల

  **రంగు రంగులు** దిద్దిన [s/o మాణిక్యం – పుట:90]

**తట్టి తట్టి:**

- నీ వెనుకే మూసిన ఆకాశపు తలుపుల్ని

  **తట్టి తట్టి** అలసిన చేతులు విరుగుతాయిగాని [s/o మాణిక్యం – పుట:99]

**జాతి జాతి:**

- **జాతి జాతి** నంతటినీ వెతికేడా

  అన్వేషించాడాట్రా నీ తండ్రి [s/o మాణిక్యం – పుట:102]

**దిగులు దిగులు :**

- అరచేత్తో తనకున్న కలని నిమురుకుంటున్న

  తల్లిని చూసి **దిగులు దిగులు** గుండెకు [s/o మాణిక్యం – పుట:107]

**నీరు నీరు:**

- నల్లటి బావుల్లో

  **నీరూ నీరూ** పెనవెసుకొనీ [s/o మాణిక్యం – పుట:60]

## 5.5. జంట పదాలు :

జంట పదాలను సాహిత్యకారులు ఇలా" భాషలో సౌందర్యం కొరకు ఉపయోగించే పదాలు(**"దళిత కథా సాహిత్యం, మాండలిక భాషా పరిశీలన, 2014:193)** పేర్కొన్నారు. తెలుగు భాషకు సౌందర్యాన్ని అందించిన పదాలలో జంట పదాలు ఎంతో ప్రత్యేకమైనవి. వెంటవెంటనే ఉపయోగించబడి మాట్లాడే ., రాసే భాషకు అందాన్ని చేకూర్చే విధంగా జంట పదాలు ఉంటాయి. ఈ పదాలను జంటగా కాకుండా ఒంటరిగా ఊహించడం కష్టం. అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవులు వారి రచనల్లో జంట పదాలను కూడా ఉపయోగించారు.

### 5.5.1. అఫ్సర్ కవిత్వం– జంట పదాలు:

**రక్త సిక్త :**

- **రక్తసిక్త** రణరంగంలో

  నేలరాలిన వీరుడి పరాజయ హస్తాల్లా [అఫ్సర్ కవిత్వం – పుట :09]

**పనీ పాట :**

- రాలిపడిన ఆకు

  **పనీపాటా** లేని సోమరి చెయ్యిలా [అఫ్సర్ కవిత్వం –పుట :22]

**జిలిబిలి:**

- ఒక దగా, తెలివైన మోసం

  మిలమిల మెరిసే **జిలిబిలి** వెలుగుల [అఫ్సర్ కవిత్వం –పుట :30]

**అణిగి మణిగి :**

- పగలంతా **అణిగి మణిగి**
- కాళ్ళ కింద వొళ్ళు హునమైన రోడ్డు [అఫ్సర్ కవిత్వం –పుట : 31]

**ఎలాగోలా** :

- రోజంతా వెంటాడే తిండివాసన

  **ఎలాగోలా** కరుణించి పరిగిగేత్తవే కాలమా ! [అఫ్సర్ కవిత్వం –పుట : 189]

**తప్పులు వొప్పులు:**

- దాచిన కొద్దీ దాగని నిప్పు దేహం

  **తప్పులు వొప్పులు** తప్పనివే మొహం [అఫ్సర్ కవిత్వం –పుట : 195]

**వుక్కిరి బిక్కిరి:**

- పెద్దవాణ్ణయి నేనేమి రాయలేని

  వాక్య సందోహాలు నన్ను **వుక్కిరి బిక్కిరి** చేస్తాయి [అఫ్సర్ కవిత్వం –పుట : 254]

**పోస్తారో పోయారో:**

- తనపైన ఇంత మట్టి అయిన

  **పోస్తారో పోయారో** అనుకుంటూ [అఫ్సర్ కవిత్వం –పుట :322]

## 5.5.2. ప్రసేన్ కవిత్వం– జంట పదాలు:

**పాట మాట :**

- రహస్యం నిషిద్ధమైన చోట

  **పాట మాటా** పల్లెనూ అడవినీ [ప్రసేన్ సర్వస్వం –పుట: 189]

**కల్సి మెల్సి :**

- ఇద్దరు మనుషులు **కల్సి మెల్సి** మసిలారు [ప్రసేన్ సర్వస్వం –పుట: 190]

**అక్రమో సక్రమో** :

- బేరసారాలకూ **అక్రమో సక్రమో** సంబంధాలు లెక్కల

  [ప్రసేన్ సర్వస్వం –పుట: 215]

**అసలు సిసలు:**

- నెత్తుటి కళ్ళాపి వేలిసిపోవడం

**అసలుసిసలైన** సమాధానం [ప్రసేన్ సర్వస్వం –పుట: 229]

## 5.5.3. సీతారాం కవిత్వం– జంట పదాలు:

**ఎప్పుడైనా ఎక్కడైనా:**

- ఎగజిమ్ముతుంది

  **ఎప్పుడైనా ఎక్కడైనా** [s/o మాణిక్యం – పుట:17]

**అటూ ఇటూ :**

- ఇద్దరమూ **అటూ ఇటూ**

  గాయపరుచుకోలేక [s/o మాణిక్యం –పుట: 24]

**కష్ట నష్టాలు:**

- కలకాలంగా కలాలున్నాయి గానీ

  **కష్ట నష్ట** కోప శాప తాప కాలాల్లో [s/o మాణిక్యం –పుట: 34]

**నిన్నూ నన్నూ :**

- ఎవరు చూడాలి **నిన్నూ నన్నూ**

  అచ్చూ నీలాగే ఏడుస్తాను [s/o మాణిక్యం –పుట: 60]

**సూపర్ డూపర్:**

- మహా రియాలిటిలో **సూపర్ డూపర్** [s/o మాణిక్యం –పుట: 130]

## 5.6. అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవిత్వం– సంధులు:

సంధి అంటే కూడిక అనీ అర్థం. ఒక పదానికి మరొక పదానికి సన్నిహితంగా చేర్చి పలికేటప్పుడు భాషా సంప్రదాయాన్ని బట్టి కొన్ని ధ్వని మార్పులు జరుగుతాయి. ఆ మార్పులను 'సంధి' అంటారు.

## 5.6.1.1. సంస్కృత సంధులు:

### 5.6.1.1. సవర్ణ దీర్ఘ సంధి:

మహారణ్యం – మహా+అరణ్యం = సవర్ణ దీర్ఘ సంధి

[అఫ్సర్ కవిత్వం > పుట: 123]

మహాత్మ – మహా+ఆత్మ = సవర్ణ దీర్ఘ సంధి

[ప్రసేన్ సర్వసం > పుట :243]

ఖండాంతరము – ఖండ+ అంతరము = సవర్ణ దీర్ఘ సంధి

[సన్నాఫ్ మాణిక్యం > పుట :31]

**5.6.1.2.గుణ సంధి:**

సూర్యోదయం – సూర్య + ఉదయం = గుణసంధి [అఫ్సర్ కవిత్వం > పుట: 92]

**5.6.1.3. యణాదేశ సంధి:**

ప్రత్యేక్షం – ప్రతి +అక్షం = యణాదేశ సంధి [అఫ్సర్ కవిత్వం > పుట: 303]

స్వాగతం – సు+ ఆగతం = యణాదేశ సంధి [ప్రసేన్ సర్వస్వం > పుట: 101]

**5.6.1.4. వృద్ధి సంధి :**

ఏకైక – ఏక+ ఏక = వృద్ధి సంధి [అఫ్సర్ కవిత్వం > పుట: 303]

ఏకైక – ఏక+ఏక = వృద్ధి సంధి [s/o మాణిక్యం > పుట:123]

**5.6.2.తెలుగు సంధులు :**

**5.6.2.1. ఉత్వ సంధి :**

నాలుగడుగులు – నాలుగు + అడుగులు = ఉత్వ సంధి [అఫ్సర్ కవిత్వం > పుట: 529]

నన్నిక్కడ – నన్ను+ ఇక్కడ = ఉత్వ సంధి [ప్రసేన్ సర్వస్వం > పుట: 237]

అతనెవరో – అతను + ఎవరో = ఉత్వ సంధి [s/o మాణిక్యం > పుట: 34]

**5.6.2.2. ఇత్వ సంధి :**

రాత్రంతా – రాత్రి + అంతా = ఇత్వ సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:182 ]

కాకెంగిలి – కాకి + ఎంగిలి = ఇత్వ సంధి [ప్రసేన్ సర్వస్వం > పుట: 184]

ఏదైనా – ఏది + ఐనా = ఇత్వ సంధి [s/o మాణిక్యం > పుట: 34]

**5.6.2.3. అత్వ సంధి:**

వొకానొక – ఒక +ఒక = అత్వ సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:370 ]

మాయమ్మ – మా + అమ్మ = అత్వ సంధి [ప్రసేన్ సర్వస్వం > పుట: 185]

మాటేదో – మాట+ఎదో = అత్వ సంధి [s/o మాణిక్యం > పుట: 20]

#### 5.6.2.4. త్రిక సంధి:

ఎక్కడ – ఏ+ కడ = త్రిక సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:314 ]

ఇక్కడ – ఈ + కడ = త్రిక సంధి [ప్రసేన్ సర్వస్వం > పుట: 272]

ఇచ్చోట – ఈ + చోట = త్రిక సంధి [s/o మాణిక్యం > పుట: 144]

#### 5.6.2.5. గసడదవాదేశ సంధి:

**తల్లిదండ్రులు –** తల్లి + తండ్రి –గసడదవాదేశ సంధి [ప్రసేన్ సర్వస్వం > పుట: 220]

#### 5.6.2.6. ద్విరుక్త టకార సంధి:

కట్టెదుట – కడు + ఎదుట = ద్విరుక్త టకార సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:418 ]

#### 5.6.2.7. ఆమ్రేడిత సంధి :

ఊరూరు – ఊరు + ఊరు = ఆమ్రేడిత సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:202 ]

ఇల్లిల్లూ – ఇల్లు + ఇల్లు = ఆమ్రేడిత సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:202 ]

#### 5.6.2.8. టుగాగమ సంధి :

చిగురుటాకు – చిగురు +ఆకు = టుగాగమ సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:78 ]

ఎండుటాకులు – ఎండు + ఆకులు = టుగాగమ సంధి [అఫ్సర్ కవిత్వం > పుట:149]

## 5.7.అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవిత్వం– సమాసాలు:

సమాసాన్ని సంప్రదాయ, వైయాకరణులు, ఆధునిక భాషావేత్తలు ఎంతో విపులంగా చర్చించారు. అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవులు రాసిన కవితా సంపుటాలలో గుర్తించిన సమాసాలు కింద వివరించబడ్డాయి.

#### 5.7.1. అవ్యయీభావ సమాసం :

**నిర్వచనం :** "అవ్యయీభావ సమాసం పూర్వపదార్థ ప్రధానంగా ఉంటుంది. పూర్వ పదం అవ్యయంగా ఉంటుంది"

**వివరణ:** సమాసం రెండు పదాలని, అందు మొదటిది పూర్వ పదం అని రెండవది పరపదం అని, లేదా ఉత్తర పదం అని అంటారు. అందులో పూర్వపదం అవ్యయంగా ఉంటుంది. అలా అవ్యయం పూర్వపదంగా ఉండి, అదే ప్రధానంఅయిన సమాసం అవ్యయీభావ సమాసం.

**ఉదా:**

**అనుమానము –** మానమును అనుసరించు = అవ్యయీభావ సమాసం

[ప్రసేన్ సర్వస్వం> పుట:211]

**నిర్జన**: – జనం లేకపోవట = అవ్యయీభావ సమాసం

[ప్రసేన్ సర్వస్వం> పుట:180]

### 5.7.2. తత్పురుష సమాసం :

ఉత్తర పదార్థం ప్రధానంగా కలిగిఉండటం' తత్పురుషలక్షణం. ఇది వ్యధికరణం అని సమానాధికరణం అని రెండు రకాలుగా ఉంటుంది.

#### 5.7.2.1. ప్రథమ తత్పురుషం :

**మధ్యాహ్నం** – అహ్నం మధ్యభాగం – ప్రథమ తత్పురుషం

[అఫ్సర్ కవిత్వం > పుట:271 ]

**నడిరేయి** – రేయి నడిమి భాగం – ప్రథమ తత్పురుషం

[అఫ్సర్ కవిత్వం > పుట:251]

#### 5.7.2.2. ద్వితీయ తత్పురుషం :

**విద్యార్ధి** – విద్యను అర్జించువాడు – ద్వితీయ తత్పురుషం

[ప్రసేన్ సర్వస్వం> పుట:178]

**శాస్త్రవేత్త** – శాస్త్రమును తెలిసినవాడు – ద్వితీయ తత్పురుషం

[s/o మాణిక్యం > పుట: 116]

#### 5.7.2.3. చతుర్థీ తత్పురుషం:

**యుద్ధ క్షేత్రం** – యుద్ధం కొరకు క్షేత్రం – చతుర్థీ తత్పురుషం

[అఫ్సర్ కవిత్వం > పుట:282 ]

#### 5.7.2.4. షష్ఠి తత్పురుషం :

**రారాజు** – రాజులకు రాజు – షష్ఠి తత్పురుషం

[ప్రసేన్ సర్వస్వం> పుట:260]

#### 5.7.2.5. సప్తమీ తత్పురుషం :

**కన్నీరు** – కంటి యందు నీరు – సప్తమీ తత్పురుషం

[అఫ్సర్ కవిత్వం > పుట:52 ]

#### 5.7.2.6. ద్వంద్వ సమాసం :

**తల్లిదండ్రులు** – తల్లియును తండ్రియును – ద్వంద్వ సమాసం

[ప్రసేన్ సర్వస్వం> పుట:220]

**అన్నదమ్ములు** – అన్నయును తమ్ముడును – ద్వంద్వ సమాసం

[s/o మాణిక్యం > పుట: 21]

## 5.8.అలంకారాలు:

'అలంక్రియతే ఇతి అనేన ఇత్యలంకార' అని అలంకార శబ్ద వ్యుత్పత్తి అనగా వస్తువును దరంగా తీర్చిదిద్దే దానికి 'అలంకారం' అని పేరు. లౌకిక వ్యవహారంలో అలంకారాలను సొమ్ములు, నగలు అంటారు.

అలంకారికులు కావ్యాన్ని శరీరంతో పోల్చారు. ఏ విధంగానైతే మనిషి అందంగా ఉండడానికి అలంకారాలు పెట్టుకుంటాడో అదేవిధంగా కవిత్వంలో కూడా అలంకారాలను వినియోగించి ఆ రామణీయకతను, సొగసును, సౌందర్యాన్ని సాధిస్తారు.

శబ్దాలంకారాలు, అర్థాలంకారాలని అలంకారాలు రెండు విధాలు. శబ్దాన్ని ఆశ్రయించుకొని ఉండేవి శబ్దాలంకారాలు. అక్షరాల పదాలు ఆవృత్తి వల్ల శబ్దాలంకారాలు ఏర్పడుతాయి. ఇవి చెవులకు ఇంపును కలిగించి, బాహ్యాశోభకు కారణమౌతాయి. అర్థాలంకారాలు అర్థాన్ని ఆశ్రయించుకొని ఉంటాయి. అవి అందించే అర్థమే ప్రధానం.

### 5.8.1.శబ్దాలంకారములు:

శబ్దమును ఆశ్రయించుకొని, శబ్దమే ప్రధానంగా గల అలంకారాలు శబ్దాలంకారాలు.

#### 5.8.1.1. వృత్త్యను ప్రాసాలంకారం :

ఒక వాక్యంలో కాని, పద్యంలో కాని ఒక హల్లు మరల మరల వస్తే దానిని వృత్త్యనుప్రాసమంటారు.

**ఉదా:**

- **నా** వుద్రేకం **నా** వుద్వేగం
  **నా** ఆలోచన **నా** అనుభూతి అంతా **ని**షిద్ధం [అఫ్సర్ కవిత్వం > పుట:233 ]
- ఓ సింథటిక్ సాయంత్రం
  **మ**నసున **మ**ల్లెల **మ**లలూగెనే [ప్రసేన్ సర్వస్వం> పుట:181]
- **చి**టపట **చి**టపట **చి**తిపట **చి**ర **చి**ర
  జంతువులు కాలినట్లు కమురుతుంది [s/o మాణిక్యం > పుట: 28]

### 5.8.1.2. లాటాను ప్రాసాలంకారం :

అర్థభేదం, శబ్దభేదం లేకుండా అవే పదాలు తాత్పర్యభేదం కలిగి అవ్యవధానంగా ప్రయోగించబడటం లాటానుప్రాసము.

**ఉదా:**

- తుంచేస్తూ గుండెల కింద కనలిపోతున్న
  చిర్నవ్వులను ***తడిమి తడిమి*** [అఫ్సర్ కవిత్వం > పుట:53 ]
- వాళ్ళేల్లప్పుడు అంతే
  రహస్యాలను ***గొణిగే గొణిగే*** బహిరంగ సభ పెట్టిపోతారు
  [ప్రసేన్ సర్వస్వం> పుట:197]
- మువ్వల చప్పుడు దుఃఖంలోకి
  మళ్లి ***పదరా పదరా*** [s/o మాణిక్యం > పుట: 55]

### 5.8.1.3. అంత్యానుప్రాస :

ఒక పదము చివర కాని, పాదము చివర కాని ఒకే విధమైన వర్ణాలు కాని, వర్ణసముదాయముకాని మరల మరల వస్తే అది అంత్యాను ప్రాసమౌతుంది.

**ఉదా:**

- ఫూరేగింపులన్నీ నా ***కోసమే***
  నా తెగిపోయిన తల ***కోసమే*** [అఫ్సర్ కవిత్వం > పుట:268 ]
- తెలంగాణ జాతి ***మనది***
  నిండుగ వెలుంగ జాతి ***మనది*** [ప్రసేన్ సర్వస్వం> పుట:185]
- యుద్ధాలలో గెలిచి***నప్పుడు***
  మాకేమీ లేవనుకు***న్నప్పుడు*** [s/o మాణిక్యం > పుట: 64]

# ఉపసంహారం

**'అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– అనుశీలన'** అనే ఈ సిద్ధాంత గ్రంథాన్ని ఐదు అధ్యాయాలుగా విభజించాను. ఒక్కొక్క అధ్యాయంలో నేను పరిశోధించి పరిశీలించిన అంశాలను కింద పొందుపరుస్తున్నాను.

**మొదటి అధ్యాయం:**

**'అఫ్సర్, ప్రసేన్, సీతారాంల జీవితం –సాహిత్య ప్రస్థానం'**లో ముగ్గురి కవుల జననం, విద్యాభ్యాసం, ఉద్యోగం, సాహితీ ప్రస్థానం, రచనలు, విమర్శకులుగా, సంపాదకులుగా, పాత్రికేయులుగా, పురస్కారాల వంటి మొదలైన విషయాలు పరిశోధన ద్వారా తెలిశాయి.

**రెండవ అధ్యాయం:**

**'అఫ్సర్ కవిత్వం – అస్తిత్వ దృక్పథం'**లో కవి అఫ్సర్ రాసిన కవిత్వంలో అస్తిత్వభావనను చెప్పడం జరిగింది. సామాజిక అస్తిత్వం, రాజకీయ అస్తిత్వం, ప్రాంతీయ అస్తిత్వం, మైనారిటీ అస్తిత్వం, స్త్రీల అస్తిత్వం మొదలైన అంశాలతో పాటు దళిత దృక్పథాన్ని, బహుజన దృక్పథాన్ని, హేతువాద దృక్పథాన్ని, సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను, స్త్రీ దృక్పథాన్ని, మధ్య తరగతి జీవన చిత్రణ, నగర జీవనచిత్రణ, రైతు జీవనచిత్రణ, మానవతా దృక్పథం, వర్ణవ్యవస్థ గురించి, వలస జీవన్నాన్ని, నిరుద్యోగ సమస్యను, ఆకలి బాధలను గురించి రచయిత స్పందించి రాసిన కవిత్వాన్ని విశ్లేషించి ఇందులో పొందుపరిచాను.

**మూడవ అధ్యాయం:**

**'ప్రసేన్ కవిత్వం– దళిత దృక్పథం'**లో అనే ఈ అధ్యాయంలో దళిత అస్తిత్వవాదం, సామాజిక అసమానతలు, సమాజ రుగ్మతలపై పదునైన వ్యంగ్యం తన కవిత్వంలో స్పష్టంగా కనిపిస్తుంది. చుండూరు, కారంచేడు సంఘటనల ఆధారంగా ప్రసేన్ ఐదోగోడ, సెకండ్ కమింగ్, మాతృభాష మారువేషం, సింగిల్ కాలం వార్త, హరిజన్ వాలాబాగ్ వంటి కవితలు దళితోద్యమం తాలుకు సామాజిక చరిత్రను గురించి చెప్పడం జరిగింది. స్త్రీలు, రైతులు, బలహీనులు, నిస్సహాయులుగా వ్యవస్థల చేతిలో అన్యాయానికి గురైనప్పుడు స్పందించటం, అదే విధంగా కుల వివక్ష, కులం కారణంగా జరిగే అవమానాలు, కులం పేరుతో జరిగిన మారణకాండ వంటి దారుణాల గురించి మానవీయంగా రాజకీయ, సాంస్కృతిక వైఖరితో స్పందించడం, మతం పేరుతో మైనారిటీలపై జరిగిన అనాగరిక దాడులను హిందూత్వ ఆధిపత్య మతహింసను తీవ్రంగా ఆక్షేపించడం వీరి కవిత్వంలో చూడవచ్చు. అదేవిధంగా

నూతన ఆర్థిక విధానాలు మార్కెట్ ఎకానమీ, సాంకేతికంగా వస్తున్న మార్పులు ప్రజల జీవన విధానంలో సాంస్కృతిక విలువలు, ఆదర్శాలలో తీసుకువస్తున్న మార్పులను అస్థిరత్వాలను గురించి ప్రసేన్ తనదైన పద్ధతిలో చెప్పటం, ప్రాంతీయ అస్తిత్వ స్పృహ, ప్రాంతీయాధిపత్య రాజకీయాలను చైతన్యంతో ధిక్కరించడం, ఖండించటం వంటివి ప్రసేన్ కవిత్వంలో కనిపిస్తాయి వీటిని ఈ అధ్యాయంలో కూలంకషంగా వివరించాను.

**నాల్గవ అధ్యాయం:**

**'సీతారాం కవిత్వం– సామాజిక దృక్పథం'** అనే ఈ అధ్యాయంలో కవి సీతారాం సమాజం పట్ల బాధ్యతను అలాగే సమాజంలోని లోపాలను, అసమానతల పట్ల నిరసన భావాన్ని వ్యక్తం చేశారు. మృత్యువు వేదనను, దుఖాన్ని, మానవ జీవితాన్ని, పేదరికాన్ని, మధ్య తరగతి జీవన చిత్రణ, వివక్షత, ప్రపంచీకరణ, వృత్తి జీవనాన్ని, రాజకీయ దృక్పథాన్ని, హేతువాద దృక్పథాన్ని, మానవతా దృక్పథాన్ని, మత దృక్పథాన్ని, స్త్రీ దృక్పథాన్ని, ప్రాంతీయ దృక్పథాన్ని, అనుభూతి దృక్పథాన్ని మొదలైన కవిత్వ అంశాలను సామాజిక దృక్పథంతో విశ్లేషించాను.

**ఐదవ అధ్యాయం:**

**'అఫ్సర్, ప్రసేన్, సీతారాంల కవిత్వం– భాషా పరిశీలన'** అనే ఈ అధ్యాయంలో వీరి కవిత్వంలో మాండలిక పద ప్రయోగాలు తక్కువగా ఉంటాయి. దానికి ప్రధాన కారణం ప్రామాణిక భాషలో కవిత్వం రాయడమే. అలాగే వీరి కవిత్వంలో ప్రధానంగా అన్యదేశాలు, ధ్వని పరిణామం, అర్థ పరిణామం, ధ్వన్యనుకరణ పదాలు, జంట పదాలు, సంధులు, సమాసాలు, అలంకారాలు వంటి మొదలైన భాషాంశాలను ఈ అధ్యాయంలో పొందుపరిచాను.

# ఉపయుక్త గ్రంథాలు


**ప్రాథమిక ఆధార గ్రంథాలు**

1. అఫ్సర్, మహమ్మద్.1986. **రక్తస్పర్శ**. ఖమ్మం. రవళి ప్రచురణ
   ప్రసేన్, బెల్లంకొండ. 1986. **రక్తస్పర్శ**. ఖమ్మం. రవళి ప్రచురణ
   సీతారాం, రావులపాటి. 1986. **రక్తస్పర్శ**. ఖమ్మం. రవళి ప్రచురణ
2. అఫ్సర్, మహమ్మద్.1993. **ఆధునికత–అత్యాధునికత.** తెనాలి. పొయెట్రీ ఫోరం ప్రచురణ
3. అఫ్సర్, మహమ్మద్. 2009. **ఊరిచివర**. హైదరాబాద్. పాలపిట్ట బుక్ హౌస్
4. అఫ్సర్, మహమ్మద్. 2018. **ఇంటివైపు**. హైదరాబాద్. నవోదయ బుక్ హౌస్
5. అఫ్సర్, మహమ్మద్. 2019. **అఫ్సర్ కవిత్వం**. హైదరాబాద్. చిత్రలేఖ పబ్లికేషన్స్
6. ప్రసేన్, బెల్లంకొండ. 1991. **ఇంకావుంది**. ఖమ్మం. రవళి ప్రచురణ
7. ప్రసేన్, బెల్లంకొండ. 1995. **ఏదికాదు**. తెనాలి. లిటరరీ సర్కిల్ ప్రచురణ
10. ప్రసేన్, బెల్లంకొండ. 2020. **ప్రసేన్ సర్వస్వం.** హైదరాబాద్. అడుగుజాడలు పబ్లికేషన్స్
11. ప్రసేన్, బెల్లంకొండ. 2021. **ఎవరికి వర్తిస్తే వారికి.** ఖమ్మం. క్షమ ప్రచురణలు
12. సీతారాం, రావులపాటి. 2007. **ఆదేపుట** సాహిత్య వ్యాసాలు. ఖమ్మం. పాజిటివ్ పబ్లికేషన్స్
13. సీతారాం, రావులపాటి. 1995. **సన్నాఫ్ మాణిక్యం.** తెనాలి. లిటరరీ సర్కిల్ ప్రచురణ
14. సీతారాం, రావులపాటి. 1990. **ఇదిగో ఇక్కడిదాకే.** ఖమ్మం. రవళి ప్రచురణ
15. సీతారాం, రావులపాటి. 2008. **కుప్పం కవితలు.** ఖమ్మం. పాజిటివ్ పబ్లికేషన్స్

**ద్వితీయ ఆధార గ్రంథాలు**

16. అనంతరామశాస్త్రి, నేతి. 2006. **ఆధునిక తెలుగు సాహిత్యంపై లౌకిక విలువల ప్రభావం**. గుంటూర్. అరుణ పబ్లికేషన్స్
17. ఎల్లయ్య, వేముల& స్కైబాబ.(సం.) 2005. **ముల్కి** (ముస్లిం సాహిత్య సంకలనం).హైదరాబాద్. హైదరాబాద్ బుక్ ట్రస్ట్

18. కాత్యాయనీ విద్మహే, 2010. **సాహిత్యాకాశంలో సగం.** వరంగల్లు. స్త్రీ జనాభ్యుదయ అధ్యయన సంస్థ
19. కాశీం, చింతకంది. 2015. **తెలంగాణ సాహిత్యం.** హైదరాబాద్. స్నేహ ప్రచురణలు
20. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2022. **తెలుగు భాషా చరిత్ర.** హైదరాబాద్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
21. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2012. **భాష సమాజం సంస్కృతి.** హైదరాబాద్. నీల్ కమల్ పబ్లికేషన్స్
22. గోనా నాయక్, యం. 2013. **గిరిజన సంస్కృతి–భాషా,సాహిత్యాలు–అధ్యయనం.** హైదరాబాద్. స్వీయ ప్రచురణ
23. గౌరీశంకర్, జూలూరు. 1993. **ఆధునిక కవిత్వం.** కోదాడ. శివ ప్రచురణలు
24. చంద్రశేఖర్, ఎస్జీడి. 1985. **వచన కవిత్వం– కుందుర్తి పాత్ర.** తిరుపతి. ఎస్జీడి పబ్లికేషన్స్
25. చంద్రశేఖర రెడ్డి, రాచపాళెం. 2014. **ప్రతిఫలనం(**ఆధునిక తెలుగు కవిత్వ విమర్శ. హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
26. చంద్రశేఖర రెడ్డి, రాచపాళెం. 2002. **ఆధునికాంధ్ర కవిత్వం ఉద్యమాలు–సందర్భాలు**. అనంతపురం. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
27. చెన్నకేశవులు, పొత్తిరెడ్డి. 2006. **స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత్వంలో సంఘ సంస్కరణ.** హైదరాబాద్. ఇందిర ప్రచురణలు
28. తిరుపతి రావు, బి. 1999. **పోస్ట్ మోడర్నిజం.** హైదరాబాద్. హైదరాబాద్ బుక్ ట్రస్ట్
29. తిరుపతి, భూక్య. 2012. **ఆధునిక సమాజంలో గిరిజన భాష–సంస్కృతులు**. కుప్పం. ద్రావిడ విశ్వవిద్యాలయం
30. నాగయ్య, జి. 2009. **తెలుగు సాహిత్య సమీక్ష.** తిరుపతి. నవ్య పరిశోధక ప్రచురణ
31. నారాయణ రెడ్డి, సి. 2007. **ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు: ప్రయోగములు.** హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లికేషన్స్

32. ప్రభాకరరావు, తోటకూర. 1989. **తెలుగు పౌరాణిక నాటకాలు హేతువాద దృక్పథం.** గుంటూరు. థింకర్స్ పబ్లికేషన్స్

33. ప్రసాద్, ఏటుకూరి. 1998. **శిష్ ట్లా ఉమామహేశ్వర రావు కవిత్వం: సమాలోచనం.** హైదరాబాద్. శ్రీశ్రీ స్మారక సంస్థ ప్రచురణ

34. ప్రసాద్, కలేకూరి.1999. **దళిత ఉద్యమం–దళిత సాహిత్యోద్యమం.** హైదరాబాద్. సాక్షి హ్యూమన్ రైట్స్

35. ప్రకాశ రావు, జి. 2016. **సమకాలీన తెలుగు సాహిత్యంలో విభిన్న వాదాలు–పరిశీలన.** హైదరాబాద్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

36. భాస్కర్, నలిమెల. 2021. **తెలంగాణ భాష క్రియ పదాలు.** కరీంనగర్. సాహితీ సోపతి ప్రచురణ

37. మధుసూదనరావు, త్రిపురనేని. 1991. **సాహిత్యంలో వస్తు శిల్పాలు**. హైదరాబాద్. పర్ స్పెక్టివ్ ప్రచురణలు

38. మధుజ్యోతి, కొలకలూరి. 2013. **ఆధునిక తెలుగు సాహిత్యం దళిత సంస్కృతి**. హైదరాబాద్. జ్యోతి గ్రంథమాల ప్రచురణలు

39. మృణాళిని, 2023. **ప్రతిధ్వని సాహిత్య వ్యాసాలు.** హైదరాబాద్. మృదుల పబ్లికేషన్స్

40. రవీంద్రా రెడ్డి, యం. 1987. **వచన కవిత్వం అస్పష్టత.** హైదరాబాద్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

41. రంగనాథచార్యులు, కె.కె.(సం) 2005. **ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణలు.** హైదరాబాద్. ఆంధ్ర సారస్వత పరిషత్

42. రంగారావు, రావి. 2001. **కవితాలోచనమ్.** మచిలీపట్నం. సాహితీ మిత్రులు ప్రచురణ

43. రవీంద్ర బాబు, ఎ. 2008. **కొలకలూరి ఇనాక్ రచనలు వస్తు రూప పరిశీలన.** హైదరాబాద్. వెన్నెల ప్రచురణలు

44. రామకృష్ణ, మిరియాల. 1980. **శ్రీశ్రీ కవిత్వం వస్తువు– సంవిధానం**. కాకినాడ. లక్ష్మీదేవి పబ్లిషర్స్

45. రామమోహన్ రాయ్, కడియాల.1982. **తెలుగు కవితా వికాసం(1947–1980)**. హైదరాబాద్. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
46. రాజేశ్వరి, శివుని. 2012. **ఆధునిక తెలుగు భాషా నిర్మాణం.** తిరుపతి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
47. లక్ష్మీ నరసయ్య, జి. 2021. **కవిత్వం–చర్చనీయాంశాలు.** హైదరాబాద్. కవిసంగమం బుక్స్ ప్రచురణలు
48. లక్ష్మీ నారాయణ, కె. 2003. **దళిత కవిత్వం –2.** అనంతపురం. రామా పబ్లికేషన్స్
49. విజయ్ కుమార్, 2005. **తెలుగులో గేయ కవిత్వం సామాజిక చైతన్యం.** హైదరాబాద్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
50. వెంకటేశ్వర రావు, దార్ల. 2012. **బహుజన సాహిత్య దృక్పథం.** హైదరాబాద్. సొసైటీ&ఎడ్యుకేషన్స్ ట్రస్టు ప్రచురణ
51. వెంకటేశ్వర్లు, బూదాటి.2012. **తెలుగు సాహిత్య ప్రక్రియలు–ధోరణులు.** హైదరాబాద్. హిమకర పబ్లికేషన్స్
52. వెంకట రామిరెడ్డి, అట్లా. 2014. **శైలీ శిల్పం వెయ్యేళ్ళ తెలుగు కవిత్వం.** హైదరాబాద్. నవోదయ బుక్ హౌస్
53. వెంకటేశ్వర్లు, పగిడిపల్లి. 2019. **సీతారాం సాహిత్యం.** ఖమ్మం. కేతన్ చంద్ర చేతన్ చంద్ర పబ్లికేషన్స్
54. శరత్ జ్యోత్స్నారాణి, యస్. 2017. **ఆధునిక తెలుగు విమర్శకులు–విమర్శనా పద్ధతులు.** హైదరాబాద్. జ్యోత్స్నా కళాపీఠం ప్రచురణలు
55. శివరామకృష్ణ, పెన్నా. 1993. **శేషేంద్ర కవిత్వానుశీలనం.** హైదరాబాద్. నవోదయ బుక్ హౌస్
56. శివరామకృష్ణ, పెన్నా&గుడిపాటి.(సం.) 2009. **శివారెడ్డి కవిత్వం విమర్శలు, విశ్లేషణలు.** హైదరాబాద్. విప్ల కంప్యూటర్స్ సర్వీసెస్
57. శివరామకృష్ణ, పెన్నా. 2017. **గోరటి వెంకన్న కవితాపరామర్శ.** హైదరాబాద్. ప్రవాహినీ ప్రచురణలు

58. శివశంకర్, పాపినేని. 2008. **నిశాంత**(సాహిత్య తాత్విక వ్యాసాలు). హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

59. శ్రీకాంతశర్మ, ఇంద్రగంటి. 2007. **ఆలోచన**(సాహిత్య వ్యాసాలు). హైదరాబాద్. అనల్ప ప్రచురణలు

60. శ్రీనివాస్, కె. 2019. **తెలంగాణ సాహిత్య వికాసం.** హైదరాబాద్. తెలంగాణ ప్రచురణలు

61. సత్యనారాయణ, ఎస్వీ. 2019. **దళితవాద వివాదాలు.** హైదరాబాద్. నవచేతన పబ్లిషింగ్ హౌస్

62. సత్య, బత్తుల. 2019. **కుల వ్యవస్థ నిర్మాణం– వేదాలు.** హైదరాబాద్. నవచేతన పబ్లిషింగ్ హౌస్

63. సిద్ధారెడ్డి, నందిని. 1988. **ఆధునిక తెలుగు కవిత్వం వాస్తవికత–అధివాస్తవికత.** హైదరాబాద్. తెలుగు పరిశోధన ప్రచురణలు

64. సీతారాములు, గుర్రం. 2013. **శివసాగర్ కవిత్వం.** హైదరాబాద్. రగుల్ పబ్లికేషన్స్

65. సీతారాం, రావులపాటి.(సం).2021. **సిక్స్టిపూర్తి**(ప్రసేన్ రచనా వివేచన). హైదరాబాద్. స్పృహ సాహితీ సంస్థ

66. సుధాకర్, ఎండ్లూరి. 2007. **జాషువా సాహిత్యం దృక్పథం– పరిణామం.** హైదరాబాద్. ప్రజాశక్తి బుక్ హౌస్

67. సుమన శ్రీ, 1999. **అజంతా లిపి**(అజంతా కవిత్వంపై విశ్లేషణాత్మక వ్యాసాలు). హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

68. సుబ్రహ్మణ్యం, పి.యస్. 2018. **ద్రావిడ భాషలు.** హైదరాబాద్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం

69. సౌభాగ్య, 2009. **శిఖామణి కవిత్వం– తాత్విక సౌందర్యం.** హైదరాబాద్. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

**పరిశోధన వ్యాసాలు/ సిద్ధాంత గ్రంథాలు:**

70. ఉమేశ్, బడిగె. 2019. **రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ జీవితం, రచనలు: సమగ్ర పరిశీలన** ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి

సమర్పించిన పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

71. చంద్రశేఖర శాస్త్రి, రామడుగు.1986. **చేతనావర్తనం కవులు ఒక పరిశీలన.** ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన ఎం. ఫిల్ పరిశోధక వ్యాసం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

72. చిట్టెమ్మ, బోయపల్లి. 2022. **రేవూరు అనంతపద్మనాభారావు సృజనాత్మక సాహిత్యం– అనుశీలన.** ఆచార్య ఎం. గోనా నాయక్ గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

73. ఝాన్సీ, వుడుము. 2011. **తెలుగు కథ – స్త్రీల అస్తిత్వ జీవన చిత్రణ.** ఆచార్య తుమ్మల రామకృష్ణ గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

74. ధర్మరావు. జి. 2015. **ఆధునిక తెలుగు కవిత్వ పరిణామం.** డా. పమ్మి పవన్ కుమార్ గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన చేసి సమర్పించిన పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

75. మహేశ్, గంధ్ర. 2014. **అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం– వస్తు వైవిధ్యం.** ఆచార్య పిల్లలమర్రి రాములు గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన ఎం.ఫిల్ పరిశోధక వ్యాసం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

76. మాధవ రావు, గుర్రం. 2014. **శిఖామణి సాహిత్యం – దళిత దృక్పథం.** ఆచార్య అరుణ కుమారి గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన పిహెచ్.డి సిద్ధాంత గ్రంథం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

77. శ్రీనివాస రావు, గుంటుకు. **వేగుంట మోహన్ ప్రసాద్ కవిత్వం అధివాస్తవికత.** ఆచార్య కె.కె. రంగనాధాచార్యులు గారి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన ఎం. ఫిల్ పరిశోధక వ్యాసం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వ విద్యాలయం.

# అనుబంధం-1

# కవి అఫ్సర్ గారితో ముఖాముఖి

## 1. మీ జీవిత నేపథ్యం గురించి తెలుపగలరు సార్?

మా నాన్నగారి ద్వారానే సాహిత్య పరిచయం. మాది కొంచెం ఆసక్తికరమయిన కుటుంబ చరిత్ర. మా అమ్మ తరఫు వాళ్ళంతా కమ్యూనిస్టులు. తెలంగాణా స్వాతంత్ర్య సమరంలో, పార్టీ కోసం వున్నదంతా ధారపోసి, కట్టుబట్టలతో మిగిలారు. దానికి భిన్నంగా మా తాతయ్య గారు (ఆయన పేరే నాకు పెట్టారు) నిజాం కొలువులో కస్టమ్స్ అధికారి. అనేక భాషలలో పండితుడు కావడం వల్ల నిజాంకి ఇష్టపాత్రులయ్యారని ఆయన గురించి చాలా కథలున్నాయి. ఆయన పాండిత్యానికి ఇనాంగా నిజాం ఆయనకి ఎర్రుపాలెం దగ్గిర బంగారం పండే భూములు ఇచ్చారు. మా నాన్నగారి దాకా వచ్చే సరికి మాకు సెంటు భూమి కూడా మిగలలేదు. ఆయనకి పూర్తి వ్యతిరేకంగా మా నాన్నగారు నిజాం వ్యతిరేక పోరాటంలో నిలిచారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. ప్రజా నాట్య మండలిలో, అ.ర.సం లో కీలక పాత్ర పోషించారు. నిజాం ఇనామ్ భూములన్నీ వదులుకున్నారు. విశాలాంధ్ర పత్రికలో చిన్న జీతానికి చేరారు. ఆ తరవాత ఉత్తర భారత దేశం వెళ్ళి అక్కడ హిందీ మహావిద్యాలయంలోచదువుకున్నారు. ఖమ్మం దగ్గిర చింతకాని దగ్గిర హిందీ పండిత్ గా చేరారు. ఆ చిన్న వూళ్లోనే నేను పెరిగాను.

## 2. మీ సాహిత్య ప్రస్థానం గురించి వివరించగలరు సార్?

ఎందుచేతనో కవిత్వంలోకి నేను ఆలస్యంగా అడుగుపెట్టాను. వ్యాసాలూ, చిన్న కథలూ, అనువాదాలూ ఎక్కువ చేసేవాణ్ని. రాసిన తొలినాళ్ళ కవిత్వం నా డైరీలకి మాత్రమే పరిమితమయ్యింది. అలా డైరీలలో రాసిన కవిత్వం వొక సారి పొరపాటున చదివిన సీతారాం దాన్ని తీసుకు వెళ్ళి నన్నేమీ మాట్లాడ నివ్వకుండా నేరుగా ప్రెస్ లో ఇచ్చాడు. అదే "రక్త స్పర్శ" (1985).

ఇంటర్/ డిగ్రీ చదువుకునే రోజులలో ఇంగ్లిష్ కవిత్వం రాయడం వొక పిచ్చి. అలా వొక కవిత 'మిర్రర్" కి పంపాను. ఆ కవిత చదివి అప్పటి 'మిర్రర్' ఎడిటర్ ప్రభా గోవింద్ వెంటనే వుత్తరం రాశారు. నెలకి వొక కవిత నేను పంపేట్టు, ఆ పత్రిక వాళ్ళు నాకు వంద

రూపాయలు ఇచ్చేట్టు ఆ వుత్తరంలో వొప్పందం అయ్యింది. అలా ఏడాది పాటు రాశాక విసుగు పుట్టి, ఇంగ్లీషు కవిత్వం మానేశాను.

1983 లో ఆంధ్రజ్యోతి వారపత్రిక కథలపోటీ పెట్టింది. ఆ పోటీలో "అడివి" అనే నా కథకి బహుమతి వచ్చాక నండూరి, పురాణం ఇద్దరూ నన్ను ఆంధ్రజ్యోతిలోకి తీసుకున్నారు. సాహిత్య వేదిక బాధ్యత అప్పజెప్పారు. అంతే మళ్ళీ తెలుగు సాహిత్యంలోకి వచ్చి పడ్డాను. ఆంధ్రజ్యోతిలో పని చేసిన కాలం స్వర్ణయుగం. ఇప్పటికీ అప్పటి ఆంధ్రజ్యోతి సాహిత్య పేజీలు గొప్ప ఆకర్షణగా కనిపిస్తాయి నాకు. నేను చూసిన గొప్ప వ్యక్తులలో మరచిపోలేని మనీషి నండూరి.

## 3. మిమ్మల్ని అత్యంత ప్రభావితం చేసిన కవులు, వారి పుస్తకాలు ?

మార్క్స్ –ఎంగెల్స్ సమకాలీకుల స్మృతులు. అది నాకు బాగా నచ్చిన రచన చిన్నప్పటి నించీ ఇప్పటి దాకా. ఆ తరవాత నేను దాస్ కాపిటల్ చదివాను. అది చదవకపోతే, దాని గురించి రాజకీయ శిక్షణా శిబిరాల్లో చర్చించి వుండకపోతే నా బతుకు, నా ఆలోచనలు అసంపూర్ణంగా వుండేవి. వామపక్ష పాఠం ఎంతో కొంత లేని వాళ్ళు జీవితాన్ని చదవలేరని ఇప్పటికీ నమ్ముతున్నా.

తెలుగులో నాకు బాగా నచ్చిన రచన వరవరరావు "సహచరులు," శ్రీపాద అనుభవాలూ–జ్ఞాపకాలూ, తిరుమల రామచంద్ర "హంపీ నుంచి హరప్పా దాకా". కవిత్వంలో బైరాగి, కథల్లో బుచ్చిబాబు, సాహిత్యవిమర్శలో రా.రా, పత్రికారచనలో నండూరి, ఈ కాలంలో సైదాచారి, పసుపులేటి గీత కవిత్వం – రాజిరెడ్డి, కె.శ్రీనివాస్ ల వచనం – కాత్యాయని , వేణు, గుడిపాటిల విమర్శ– చండీదాస్, కేశవరెడ్డి నవలలు.

## 4. మీరు మొదటి కవితా సంపుటాన్ని 'రక్తస్పర్శ' అని పెట్టడానికి కారణం ఏమిటి?

అది మొత్తంగా మా ముగ్గురి కవిత్వ సారాన్ని పట్టిచ్చే శీర్షిక అనుకున్నాం.

## 5. ప్రసేన్, సీతారాంతో మీకు ఉన్న సాహిత్య బంధం ఎటువంటిది?

ఇప్పటికీ కొనసాగుతున్న బంధం అది. అనేక దశల్లో కలిసి వున్నాం. తేడాలూ వున్నాయి. అయినా, వొకరి పట్ల ఇంకొకరికి స్నేహమూ గౌరవమూ వుంది.

## 6.మీ కవిత్వంలో వస్తు వైవిధ్యాన్ని ఎలా సాధించారు?

నేను కవిత్వం రాయడానికి ముందు కథకుడిని, వ్యాస రచయితని. వ్యాసం రాయడం అంటే ఇప్పటికీ చాలా ఇష్టం. జీవితం ఏకాంతంలో లేదు, సామూహికతలో వుంది. నేను పెరిగిన పల్లె నాకు సామూహికతే నేర్పింది. నా కుటుంబ నేపథ్య ప్రభావం వల్ల తెలంగాణా ఉద్యమం వైపు ఆలోచనలు తిరిగాయి. తెలంగాణా ఉద్యమం ఏం చేసింది? అన్న ప్రశ్న మొదలయ్యింది. ఆ ప్రశ్నే నా బతుకు బాటని తీర్చి దిద్దింది. నా కవిత్వంలోని వైవిధ్యానికి అదే మూలం.

## 8. ఖమ్మం జిల్లా వామపక్ష భావాలకు నిలయం. వామపక్షమే ప్రధాన వస్తువుగా రాసిన రచనలు ఏది వాటిపై మీ అభిప్రాయం?

ఖమ్మం రాజకీయంగానే కాదు, వ్యక్తిగతంగా కూడా మలుపే. మొదట్లో రాసిన కవిత్వం ప్రధానంగా వామపక్షమే! తరవాత కొంత దూరం జరిగినట్టు అనిపించినా, నేపథ్యం అదే.

## 9.మీ కవిత్వంలో మైనారిటీ జీవితానికి సంబంధించిన కవితలు కనిపిస్తాయి. మీరు వారి గురించి లోతైనా అధ్యయనం చేశారు దానిపై మీ అభిప్రాయం...

పాఠాలు మారిపోతాయి జీవితంలానే – మనం బతుకు సిలబస్ ఎప్పటికప్పుడు మార్చుకోవాలి. కానీ, ఏ సిలబస్ కైనా కొన్ని మౌలిక సూత్రాలు వుండాలేమో! ముస్లిం అస్తిత్వం నా సాహిత్యంలోని సాంద్రతని పెంచింది.

## 10. చివరగా మీరు మీ రచనలు మీ జీవితం మీ సమాజం మీ మాటలో చెప్పండి?

వొకటి: జీవితం నెగటివ్ గా వున్నప్పుడు పాజిటివ్ గా, జీవితం పాజిటివ్ గా వున్నప్పుడు నెగటివ్ గా ఆలోచించే శక్తి మనిషికి చాలా అవసరం అనిపిస్తుంది. ఆ రెండిటీ మధ్య వున్నప్పుడు జీవితం వొక చిరునవ్వుతో సమానం! బాధలు గడ్డిపోచలు! పాజిటివ్ గా

వుండాలి అనుకోవడం కొంత కష్టం. కానీ, "నెగటివ్ గా ఎందుకు వుండాలి" అనుకోవడం పెద్ద కష్టమేమీ కాదు అనుకుంటాను.

రెండు: ప్రాతస్మరణీయమయిన వ్యక్తులు వుండొచ్చు, వుండకపోవచ్చు. కానీ, ప్రాతస్మరణీయమయిన వచనాలు ఎప్పుడూ వుంటాయి! కాబట్టి, వ్యక్తి కంటే, అతని వచనం ముఖ్యం.

మూడు: ఈ క్షణంలో జీవించడం...ముమ్మాటికీ!

# కవి ప్రసేన్ తో ముఖాముఖి

## 1. మీకు సాహిత్య పరిచయం ఎలా ఏర్పడింది ? మీ ఇంట్లో ఎవరికైనా సాహిత్య నేపథ్యం ఉందా ?

మా ఇంట్లోనే సాహిత్యానికి సంబంధించిన వాతావరణం ఉండేది. మా అమ్మ నాన్న మంచి రీడర్స్. వాళ్లు చదివే ఏ రకమైన సాహిత్యం అని పక్కన పెడితే అప్పట్లో ఇద్దరు బాగా చదివే వాళ్ళు. పుస్తకాలు మా ఇంట్లో చాలా ఉండేవి. Literary speaking రామాయణ విషవృక్షం లాంటి పుస్తకాలు మాఇంట్లో ఉండేది. అదేంటో ఆ పుస్తకం తెలియని రోజుల్లోనే అటువంటి విమర్శనాత్మకమైన పుస్తకాలు ఉండడం విశేషం. ఇంట్లో అందరు బాగా చదివేవారు. అప్పుడు ప్రముఖ పత్రికలు ఆంధ్రప్రభ, ఆంధ్ర పత్రిక లాంటివి వారపత్రికలు రెగ్యులర్ గా వచ్చేవి. ఆ పత్రికల్లో వచ్చే సీరియల్స్ ఇంట్లో చదివేవారు. మొత్తం మీద అయితే ఇంట్లో పుస్తకాలు ఉండటం, సాహిత్యానికి సంబంధించి, చదవడానికి సంబంధించిన అది ఎలాంటి టైప్ రీడింగ్ అనేది పక్కన పెడితే రీడింగ్ కి సంబంధించిన వాతావరణ అయితే మా ఇంట్లో ఉండేది. తద్వారా చిన్నచిన్నగా నేను కూడా పుస్తకాలు చదవడం, ముందు లెటర్ వైడ్ రీడింగ్ తర్వాత సీరియస్ రీడింగ్ లోకి వచ్చాను. తర్వాత రాయడం మొదలుపెట్టాను. మా ఇంటి వాతావరణమే కారణం. మా అమ్మ, నాన్నకి చదివే అలవాటు ఉండడం, మా ఇంట్లో పుస్తకాలు ఉండడం వల్ల నాకు సాహిత్య పరిచయానికి ప్రధాన కారణం అని చెప్పవచ్చు.

## 2. సాహిత్య జీవితానికి, వ్యక్తిగత జీవితానికి ఎలా బ్యాలెన్స్ చేసుకోగలిగారు ?

ఇది చాలా పెద్ద విషయం అండీ! అంత క్లుప్తంగా సమాధానం చెప్పగలిగిన ప్రశ్న కాదు. ఎందుకంటే సాహిత్య జీవితం వేరు, వ్యక్తిగత జీవితం వేరు అంటే ఏదో బాగా వేదనలో ఉన్నప్పుడు, ఆకలిగా ఉన్నప్పుడు, కష్టాల్లో ఉన్నప్పుడు కవిత్వం రాస్తాం. అప్పుడు రచన పుట్టుకొస్తాదని అంటారు. కానీ I Don't Believe అండీ! దానికి నేను నమ్మను. మన జీవితం భద్రంగా ఉన్నప్పుడే కవిత్వం రాస్తామనేది నేను నమ్ముతాను. చాలామంది దీనిని ఖండించవచ్చు. కానీ నా వరకు అయితే మాత్రం నేను నా కష్టాలు, నా కన్నీళ్లు ఏదైతే ఉన్నాయో అవన్నీ కూడా అనుభవించాను.

ఆ తర్వాత నేను కొంచెం జీవితంలో కుదుటపడ్డకే కవిత్వం రాశాను. నా రచన అంతా కూడా అదే ధోరణిలో కలిగి ఉంటాయి. నేను మంచి చదువరిని. బాగా చదువుతాను. ఇందులో సాహిత్య జీవితం, వ్యక్తిగత జీవితం బ్యాలెన్స్ చేసుకోవడం అనేది అయితే

ఉంటుందని నేను అనుకోను. నాకు అట్లాంటివి ఏమీ లేదు. నా జీవిత అనుభవాన్ని కవిత్వంగా రాశాను. అయితే బ్యాలెన్స్ చేసుకోవడం అనే మాట సరిపోదేమో, సరితూగదేమో నా కష్టాలు, కన్నీళ్లు నా కవిత్వం అంతవరకు సందేహం లేదు.

**3. వ్యక్తిత్వ జీవితం గురించి కొంచెం చెప్పగలరు ?**

డిగ్రీ చదివేంతవరకు చాలా పేదరికంలోనే ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటేనే కానీ పూట గడవని పరిస్థితిలోనే ఎదిగాను. కొంత కాలం అదే కొనసాగింది. ఆ తర్వాత కూడా కేవలం ఉద్యోగం చేసుకొని పొట్ట పోషించుకోవడం జరిగింది. చిన్న చిన్నగా ఒక చిన్న ఉద్యోగం, కొంత సంపాదన, ఆ తర్వాత పెళ్లి అంతా సాధారణంగా అయిపోయింది. అంత పెద్ద Dream Life అయితే కాదు. సాధారణ జీవితం. పేదరికం. పేదరికంలో నుంచి వచ్చిన కష్టాలు. అందులో నుంచి వచ్చిన జీవిత అనుభవాలు. కష్టాలైనా, కన్నీళ్ళైనా, సుఖాలైనా ఆ నడక మొత్తాన్ని ఆస్వాదించాను. అంతవరకైతే స్పష్టంగా చెప్పగలను. అందులో నుంచే కవిత్వం పుట్టుకొచ్చింది.

## 4. తెలుగు సాహిత్యంలో కవిత్వం పై మీ అభిప్రాయం చెప్పండి ?

ప్రస్తుతం కవిత్వం బాగుంది. అందులో సందేహం లేదు. కానీ రాస్తున్న ఈతరం వాళ్ళకి ప్రధానంగా Input సరిగా లేదండి. ఇప్పుడు రాస్తున్న యువతరం ఎవరైతే ఉన్నారో ఎవరు కూడా సరిగా చదవడం లేదు. చదవకుండా నేరుగా రాసేస్తున్నారు. మూసా పద్ధతిలో రాస్తున్నారు. అసలు కవిత్వం అంటే ఏమిటో సరైన అవగాహన లేకుండా రాస్తున్నారు. పైగా వారికి అనేకమైన వేదికలు అందుబాటులోకి వెంటనే లేదా తక్షణమే రావడం వల్ల రాయడం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, likes, comments రావడం దానితో వారు గొప్ప విషయం అనుకొని భ్రమ పడటం. దాన్నే కవిత్వం అనుకోవడం. అంటే జీవిత అనుభవం లేక చదివిన Input లేక సరైన గైడెన్స్ లేక మనం ఏం రాస్తున్నాం అనే దాని పట్ల ఆత్మసమీక్ష లేకపోవడం వల్ల సరిగా అయితే రాయడం లేదని చెప్పగలను. అలా అని ఇది కవిత్వం గురించి అనుకుంటే, ఇతర ప్రక్రియలు అనుకుంటే కథ బాగుంది. కథలు రాస్తున్న చాలామంది మంచిగా రాస్తున్నారు. ఒక పది, పదిహేను మంది కుర్రవాళ్ళల్లో అమ్మాయిలు కావచ్చు, అబ్బాయిలు కావచ్చు. చాలామంది కథలు రాస్తున్నారు. వాళ్లు కూడా దళిత, బహుజన మంచి కథలు రాస్తున్నారు. 'నవల' కూడా బాగుంది. విమర్శ మాత్రం సరిగా లేదు. తెలుగులో అసలు విమర్శ అనేది లేదు. యువతరంలో కూడా విమర్శ వైపు వెళ్లడానికి ఆసక్తిని

చూపడం లేదు. అటువంటి సాహసం చేయడం లేదు. అంతా కంటెంట్ ఎవరి దగ్గర ఉన్నట్టు అనిపించడం లేదు. ప్రధానంగా చూస్తే విమర్శ అంటే కేవలం పొగడ్త, ప్రశంస మాత్రమే కొనసాగుతుంది. సరైన విశ్లేషణ లేదు. అసలు ఏమిటి సాహిత్యం తూచగలిగే శక్తి గాని, శక్తి ఉన్నవాళ్లు గాని ఎవరూ లేరు. సాహిత్యం ఓవరాల్ గా సోసోగా, చౌచౌగా ఉందని చెప్పవచ్చు. నా వరకు నాకైతే తెలుగు సాహిత్యం పరిపూర్ణంగా, సంపూర్ణంగా ఉంది అనేది నేను చెప్పలేను.

## 5. మొదటి కవితా సంపుటాన్ని 'రక్తస్పర్శ' పేరు పెట్టడానికి గల కారణాలు తెలుపగలరు?

అంత ప్రత్యేకమైన కారణం ఏమీ ఉంటుందండి. ఏ పేరు పెట్టడానికైనా సరే ప్రత్యేక కారణం ఉంటుందని నేను అనుకోను. ఫీల్ కి సంబంధించి పెట్టుకుంటారు. ఇప్పుడు నేను చూసుకుంటే నా కవితా సంకలనాల పేర్లు 'ఇంకావుంది','ఏదికాదు''ఎవరికి వర్తిస్తే వారికి' ఇలాంటి పేర్లు పెట్టుకున్నానంటే కవిత్వం అనంగానే చాలా పెద్ద పెద్ద మాటలు వాడుతారు కొంతమంది. అట్లాంటివి ఏమీ ఉండకూడదనే అభిప్రాయంతో నా కవితా రచనల పేర్లు సహజంగా పెట్టుకోవడం జరిగింది.  కానీ ఆ రోజుల్లో 1985 ప్రాంతంలో Trend అలా ఉంది. పెద్ద పదాలు 'రుధిర నేత్రం' 'చలినెగెళ్ళు' ఇటువంటి భారీ ఘోటు పదాల టైటిల్ చాలా ఎక్కువగా వచ్చేవి. ఇట్లా పేర్లన్నీ కొంచెం గంభీరంగా ఉండటం వల్ల 'రక్తస్పర్శ' అనే పేరు పెట్టడం జరిగింది. అఫ్సర్ ని, సీతారాంను వ్యతిరేకించాను. నిజానికి 'రక్తస్పర్శ' పేరుకి నాకు అప్పటికి గంభీర పదాల టైటిల్ కు నాకు ఇష్టం లేదు. అది అఫ్సర్, సీతారాం మా ముగ్గురిలో ఇద్దరి మెజారిటీ ఓకే చేయడం వల్ల 'రక్తస్పర్శ' అనే టైటిల్ పెట్టడానికి కారణమైంది. నేను వ్యతిరేకించాను. దానికంటూ కారణం లేదు. అప్పటి ట్రెండు అలాంటిది.

'రక్తస్పర్శ' అనేది నిజానికి రోజుల లెక్కల్లోకి చూస్తే పర్వాలేదు. వినడానికి బాగా ఉన్న టైటిల్. రక్తస్పర్శ అనేది ఒక బంధాన్ని చెప్తున్నట్టుగా ఉన్నటువంటి టైటిల్ కనుక ఓకే అయింది. I was Against. ఇంకొక మాట కూడా చెప్పాలి. రక్తస్పర్శ తర్వాత నా కవితలను dissolve చేసుకుంటున్నా అని ఒక దగ్గర చెప్పాను. పెద్దగా అప్పటికి రక్తస్పర్శలో అఫ్సర్, సీతారాం మేచ్యూర్ అయి ఉన్నారేమో గానీ నేను అంత మేచ్యూర్ పోయెట్రీ రాయలేదని నా అభిప్రాయం. కాబట్టి నేను dissolve చేసుకుంటున్నాను అని చెప్పడం జరిగింది. ఎంత కాదనప్పటికి చరిత్ర చరిత్రనే. పుస్తకం వెలువడింది. ఆ పుస్తకంలో నా పేరు

ఉంది. అది నేను రాసిన కవితలే. కాదనడానికి ఏమీ లేదు. కానీ 'రక్తస్పర్శ' పెట్టడానికి మాత్రం అఫ్సర్, సీతారాం ఇద్దరి హస్తమనే చెప్పాలి.

## 6. అఫ్సర్, సీతారాంలతో మీకు వున్న సాహిత్య బంధం ఎప్పటి నుండి ఉంది? అది ఎలా ఏర్పడింది?

చిన్నప్పటి నుంచి వారితో బంధం ఉంది. నిజానికి అఫ్సర్ తో సాహిత్య బంధం అనొచ్చు. సీతారాంతో సాహిత్యబంధం కాదు. సీతారాంకు నాకు కామన్ అంశం పేదరికం. ఇద్దరం పేదరికంలో పెరిగాం. ఆ పేదరికమే ఇద్దరితో స్నేహంగా ఉంది. దాంట్లోనే బతికాం. దాంట్లోనే పెరిగాం. తర్వాత చిన్న చిన్నగా ఇద్దరం సాహిత్యం వైపు మళ్ళాం తప్పితే మాది సాహిత్య బంధం కాదు. మాది కేవలం స్నేహం. ఆ స్నేహం కూడా పేదరికం నేపథ్యంలో నుంచి పుట్టుకొచ్చిన స్నేహం. అఫ్సర్ తో పూర్తిస్థాయి సాహిత్య బంధం ఉంది. ఖమ్మంలో ఉన్నప్పుడు కొంచెం కొంచెం సాహిత్యం గురించి మాట్లాడుకోవడం, కలవడం జరిగేది. నేను అఫ్సర్ ఇద్దరం జర్నలిస్ట్ కావడం వల్ల జర్నలిస్టుగా కూడా ట్రావెల్ అయ్యాం. పైగా సాహిత్య పేజీలు స్పెషల్ పేజీల నిర్వహణలో తను తన పేపర్లోనూ, నేను నా పేపర్లో పనిచేస్తున్నప్పుడు పేజీల నిర్వహణలో ఉన్నాం కనుక సాహిత్య అనుబంధంగా ఉండేవాళ్ళం. కాబట్టి అఫ్సర్ ది నాది సాహిత్య అనుబంధం. సీతారాంతో స్నేహబంధం. స్నేహంలో నుంచి సాహిత్యం పుట్టుకొచ్చింది.

## 7. రక్తస్పర్శ సంపుటిని అఫ్సర్, సీతారాంలతోనే ఎందుకు కలిసి వేయాలని అనుకున్నారు? ఖమ్మంలో ఎంతో మంది కవులు ఉండగా వీరిని ఎందుకు ఎంచుకున్నారు?

మేం ముగ్గురం స్నేహితులం. ముగ్గురం కవిత్వం రాస్తున్నాం. ముగ్గురు కలిసి ఒక పుస్తకం వేస్తే బాగుంటుందని సీతారాం ఐడియా. నిజానికి 'రక్తస్పర్శ' అంత ప్రోడక్ట్ గా రావడానికి కృషి అంతా కూడా నాది కానీ, అఫ్సర్ దిగాని ఏమీ లేదు. మొత్తం సీతారాందే కృషి. కొంచెం ఆర్థిక సలహా మాత్రం నా మిత్రుల ద్వారా ఆ సహకారం సీతారాం తీసుకున్నారు. నా మిత్రులందరి సహకారంతో కొద్ది మొత్తంలో పుస్తక ఖర్చు అయిపోయింది. వాళ్ళ సహకారం తీసుకున్నది మాత్రం సీతారామే. మొత్తం పుస్తకం బయటికి రావడానికి శ్రమంత సీతారాందే. నేను, అఫ్సర్ కేవలం పుస్తకానికి కవితలు మాత్రమే ఇచ్చాం. అప్పట్లో పుస్తకం వేయడమనేది చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు ఉన్నంత సులభం అప్పుడు లేదు. ఆ

కష్టమంతా కూడా సీతారామే పడ్డారు. మేం ముగ్గురం ఒక సమూహంగా ఉండటం వల్ల మేం ముగ్గురం కలిసి పుస్తకం వేయడం జరిగింది. దానికంటూ ప్రత్యేక కారణాలు ఏమి లేవు.

**8. అస్తిత్వ నేపథ్యంలో తెలుగు సాహిత్యంలో ఎన్నో వాదాలుఆవిర్భవించాయి. స్త్రీవాదం, దిగంబరవాదం, దళితవాదం, విప్లవవాదాలు వచ్చాయి. మీరు ఏమైనా ఇటువంటి వాదంగా రావాలనుకున్నారా?**

లేదండి! అప్పటికీ 'రక్తస్పర్శ' తీసుకొచ్చాగా మా ముగ్గురికి బాగా పేరు వచ్చింది. నిజానికి 1985లో It Was a Sensational. ఇప్పటికీ 'రక్తస్పర్శ' గురించి మాట్లాడుకుంటున్నారంటే అది ఒక సెన్సేషనల్ అని చెప్పొచ్చు. అప్పుడు మాకేంటంటే విరసం ఉద్రిక్తంగా వ్యాప్తి చెంది ఉన్న సమయం. విప్లవ కవిత్వం చాలా పవర్ ఫుల్ గా అందరు విప్లవ కవిత్వం రాస్తున్న సందర్భం. ఆ సందర్భంలో మేం ముగ్గురం కూడా విరసానికి దూరంగా, వ్యతిరేకం కాకుండా అభ్యుదయ భావాలతో ఉన్నాం. మేము రాసింది కూడా అభ్యుదయ కవిత్వమే. కానీ విరసం ముద్ర లేకుండా, విరసం అని చెప్పుకోకుండా, విరసం అనే బ్రాండ్ లేకుండా విరసానికి దూరంగా మేం ముగ్గురం కవిత్వం రాయడం వల్ల కూడా కొంచెం ఇబ్బంది పడ్డాము.

అప్పట్లో విరసం తరహా కవిత్వం రాస్తేనే అది కవిత్వం. దానికే గుర్తింపు ఉండటం. దానికే ప్రాధాన్యత ఉండటం. విరసం కవులనే కవులుగా భావించడం. ఇటువంటి అంశాలు ఉండే వాతావరణంలో మేం ముగ్గురం విరసానికి దూరంగా ఉండే కవిత్వం రాసి నిలబడ్డాము. అది ఒక్కటి మాత్రం 'రక్తస్పర్శ' సాధించిందని చెప్పగలను.

**9. సామాజిక దృక్పథం కలిగిన కవిత్వాన్ని రాశారు? దానిపై మీ స్పందన ?**

అంటే పూర్తిగా సామాజిక దృక్పథం అని చెప్పలేను. సామాజిక దృక్పథం ఉంది. అప్పుడు విరసం బాగా ట్రెండింగ్ లో ఉన్న పరిస్థితులు. విరసం కవిత్వం మాత్రమే కవిత్వంగా చలామణి అవుతున్న కాలమది. ఆ కాలంలో అభ్యుదయ కవిత్వం తప్పితే మరేది లేదు. అంటే భావ కవిత్వం, ఆత్మాశ్రయ కవిత్వం మా కవిత్వంలో కూడా ఉంది. అఫ్సర్, సీతారాం ఆత్మాశ్రయ కవిత్వం రాశారు. అయితే అభ్యుదయ కవిత్వం ఎక్కువ. మేము అంకితం ఇచ్చిన పీస్ ఒకటి ***"రక్తస్పర్శ ఏనాడో కోల్పోయిన మీకు మీ పాడుబడ్డ దేశానికి అంకితం"*** చెప్పడం వల్ల ఎక్కువ అభ్యుదయం అనిపించింది. కానీ నిజానికి చూస్తే అభ్యుదయంతోపాటు ఆ సంపుటిలో ఆత్మాశ్రయ కవిత్వం ఉంది. భావ కవిత్వం కూడా ఉంది నిజం చెప్పాలంటే. కాబట్టి

కేవలం అభ్యుదయ కవిత్వం అనలేం. ఆ రోజులలో అభ్యుదయ కవిత్వం రాయడం అవసరం. ఎందుకంటే ఒక సంక్షోభిత కాలమది. ఆ కాలంలో కవిత్వం రాసే వాళ్ళు ఎవరైనా సరే అభ్యుదయ కవిత్వమే రాస్తారు. కవిగా మన లోపల ఉన్న తపనను, మన లోపల వేదనను బయట పెట్టుకోవడం కోసం ఆత్మాశ్రయం రాస్తాం. రెండు కూడాను if a mixture of everything. మిశ్రమంతో కూడిన కవితలు రాస్తాం.

## 10. మీరు మీ రచన అభిరుచిని ఎలా పెంచుకున్నారు? కవిగా మారడాన్ని మిమ్మల్ని ప్రేరేపించిన అంశాలను గురించి చెప్పండి ?

నేను రీడింగ్ కి సంబంధించినంత వరకు ఒక processing నమ్ముతాను. నేను మొదట్లో అమ్మా నాన్నలతో ఇందాక చెప్పినట్టుగా సీరియల్స్ అంటే "పచ్చల కలశంలో మేలి ముత్యాలు" లాంటి సీరియల్స్ చదవడం. మా ఇంట్లో డిటెక్టివ్ నవలలు ఉండటం. కొమ్మూరి సాంబశివరావు లాంటి రచయితల నవలలు ఉండటం. చిన్న చిన్నగా చదవడం. తర్వాత రాయడం మొదలుపెట్టాను. ఇంగ్లీష్ నేర్చుకోవడం కోసం నేను ఇంగ్లీషు నవలలను చదివాను. ఇంగ్లీష్ నేర్చుకోవాలనే తపన చాలా ఉండేది. ఆ నేపథ్యంలోనే ఇంగ్లీష్ నవలలు చదవడానికి కారణమయ్యాయి. ఇంగ్లీష్ నవలల్లో ఇంగ్లీష్ నేర్చుకోవడమే ప్రధానం, కనుక నవల చదవడం ప్రధానం కాదు. ఇంగ్లీష్ లో 'James' టైటిల్ నవలలు రోజుకు ఏడు, ఎనిమిది నవలలు అద్దెకు తెచ్చుకొని చదివిన రోజులు ఉన్నాయి. అప్పుడు నవలకు రోజుకి 10 పైసలు అద్దె ఉండేది. ఆ రకంగా నవలలు చదవడం వల్ల ముందు Letter wide reading(విస్తృత పఠనం) ఆ తర్వాత తెలుగులో 'యండమూరి నిర్మలదేవి' 'దక్షిణామూర్తి' 'యద్దనపూడి' వారిని కూడా సీరియస్ గానే చదివాను. ఆ రకంగా Letter Wide Reading నుంచి చిన్న చిన్నగా సీరియస్ సాహిత్యం వైపు Mold అయ్యాను. ఆ తర్వాత మా ఇంట్లో నేను ఇందాక చెప్పినట్టుగా 'రామాయణ కల్పవృక్షం' 'రామాయణ విషవృక్షం' లాంటి పుస్తకాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకొని వాటిని చదివి చిన్న చిన్నగా సాహిత్యం వైపు అడుగులు వేయడం జరిగింది.

ఆ తర్వాత చలం, వడ్డెర చండీదాస్ వీళ్ళ వైపు మళ్ళీ సీరియస్ సాహిత్యం చదివాను. ఇంగ్లీషులో కూడా చాలా సీరియస్ పోయెట్రీ, సీరియస్ కవులను చదవడం జరిగింది. బాగా చదువుతున్న రోజుల్లో రాయడం అనేది తెలియదు. అప్పుడు ఏదో ప్రేమలేఖలు, డైరీలు రాసుకోవడం మినహాయిస్తే తప్పా వేరే రాయడమనేది ఉంటుందని కూడా తెలియదు. కేవలం

చదవడం మాత్రమే జరిగేది. ఆ తర్వాత చాలా కాలానికి 'రక్తస్పర్శ' అచ్చుకావడానికి ముందు కాలంలో అప్పటికి కొన్ని వ్యాసాలు రాయడం. కొన్ని కవిత్వం రాయడమనేది జరిగింది. ఆ రకంగా సాహిత్య ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు సీరియస్ గా రాస్తూనే ఉన్నాను.

## 11. కవిగా కవిత్వం రాసేటప్పుడు ఎటువంటి అంశాలను వస్తువుగా ఎన్నుకుంటారు ?

ఎటువంటి అంశాలను వస్తువుగా ఎన్నుకుంటారు అనేది ఆ సందర్భాన్ని బట్టి ఉంటుంది. ఒక్కొక్కసారి సామాజిక సంఘటనలకు స్పందించి రాస్తున్నామా లేక వేదనతో కవిత్వం చేసే ప్రయత్నం చేస్తున్నామా లేదా బాధతో రాస్తున్నామా అనే దాన్ని బట్టి కవిత్వం ఇతివృత్తం ఆధారపడి ఉంటుంది. నా 'ప్రసేన్ సర్వస్వం'లో చూస్తే దాంట్లో చాలా కవితా వస్తువులు కనిపిస్తాయి. బాబ్రీ మసీదు కూల్చివేత సందర్భంలో రాసింది. మతకల్లోలాలు బొంబాయిలో జరిగినప్పుడు రాసింది. గుజరాత్ దాద్రా ఎక్స్ప్రెస్ సంఘటన లాంటివి చాలా సంఘటనలను కవిత్వం రూపంలో వస్తువులుగా తీసుకోవడం జరిగింది. అప్పుడు social observation కొంచెం బాగా ఉండేది. పైగా నేను జర్నలిస్ట్ అయి ఉండటం వల్ల కూడా సామాజిక నేపథ్యంలో జరిగిన సంఘటనలను తీసుకోవడం జరిగింది.

నా కవిత 'ఎవరో వస్తున్నట్టు' అనే శీర్షికలో నేను ఒంటరిగా ఉన్నాను. నాకు ఎవరో ఒకరు స్నేహితుడ, స్నేహితురాలో ఎవరో ఒకరు ఒక తోడుగా వచ్చి కొద్దిసేపు మాట్లాడితే బాగుండు అనే ఫీలింగ్ నీ 'ఎవరో వస్తున్నట్టు' కవిత రాయడం జరిగింది. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటన కవితగా రాయడం, అలా గదిలో ఒంటరిగా కూర్చున్నప్పుడు ఎవరైనా కబుర్లు చెప్తే బాగుండు అనుకోవడం అనేది కవితగా చేయడంజరిగింది. ఈ రెండు Contrest (వైరుధ్యాలను) చూసుకుంటే రెండు సందర్భాలను కవితలుగా చేయడం జరిగింది. కాబట్టి మన అప్పటి మానసిక పరిస్థితి, కవిత్వం రాసేటప్పుడు మానసిక పరిస్థితి లేదా ఒక మానసిక పరిస్థితిలోంచి కవిత్వం రాయడం అనేది జరుగుతుంది.

ఆ రకంగా కవితకు వస్తువు ఎంపిక అనేది ఉంటుంది. ఒక్కొకసారి వస్తువు ఏది అనుకోకుండానే మనసులో ఉన్న భావాన్ని కవిత్వం చేద్దాం అనుకొని మొదలై కవితను ముగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అప్పుడు కేవలం మనకున్న మనసు లోపల ఖాళీను, మనసు లోపల నిండుకున్న అంశమో, మనసులో పూర్తిగా ఆవరించి ఉన్న అంశమో కవితలో

ఉంటుంది. అటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. 'రక్తస్పర్శ' రాసే నాటికి ఏదో కొన్ని వస్తువులుగా అనుకోని కవితలు రాయడం జరిగింది. కానీ ఇప్పుడు నా లేటెస్ట్ కవిత సంపుటి 'ఎవరికి వర్తిస్తే వారికి' దానిలో ఒక తాత్త్విక దృక్కోణం లేకుండా తాత్త్విక అంశం లేకుండా ఏ పద్యం ఉండకూడదనే విషయాన్ని అనుకోని రాసిన కవితలు కనిపిస్తాయి. ఖచ్చితంగా నేను అదే రాస్తున్నాను. అదే రాస్తాను. నా కవితలు అన్నీ కూడా తాత్త్విక దృష్టితో ఉంటాయని తాత్త్వికతో నిండుకొని ఉంటాయని బలంగా నమ్ముతాను.

## 12. ఆధునిక సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలుండగా కవిత్వ ప్రక్రియనే ఎందుకు ఎంచుకోవడం జరిగింది? ఇప్పుడు రాస్తున్న కవులకు మీ సూచనలు సలహాలు చెప్పండి?

రాయడం సులభం. నవల, వ్యాసం రాయడం చాలా కష్టం. కవిత్వంలో ఎంతటి బాధనైనా సరే చక్కగా ప్రదర్శించవచ్చు. క్లుప్తత ప్రధానమైన కోణంగా ఉంటుంది. కవిత్వం రాసినప్పుడు ఉన్న ఆనందం నిజానికి వేరే ఏం రాసిన అనుభూతి, ఆనందం దొరకదు. కవిత్వం రాయడం అనేది మనసుకు చాలా సంతోషాన్ని ఇచ్చే అంశం. నాలుగు లైన్లు కవిత్వం రాసిన బహుశా నేను అనుకోవడం ఒక నవల రాసిన దాని కంటే ఎక్కువ తృప్తి ఉంటుంది. దానివల్ల కవిత్వం వైపు వెళ్లడం జరిగింది. అంతేకాకుండా నా స్నేహితుల్లో చాలామంది కవులై ఉండడం వల్ల అలా జరిగిందేమో తెలియదు. కానీ నేను కథలు కూడా రాశాను. నవల రాయలేదు. కానీ వ్యాసాలు రాశాను. ఇంగ్లీషులో పోయెట్రీ, వ్యాసాలు రాశాను. కవిత్వం అనేది నిజానికి ఎక్కువ కీర్తి వస్తుంది. అందువల్ల బహుశా నేను రాసిన మిగతా ప్రక్రియల కంటే కవిత్వానికే ఎక్కువ గుర్తింపు వచ్చి ఉండొచ్చు. దానివల్ల బహుశా నేను కవిత్వం మాత్రమే రాశాను అని అందరూ అనుకోవచ్చు. కానీ నేను చాలా కోకోలాలుగా వ్యాసాలు రాశాను. వ్యాసాలు పుస్తక రూపంలో కూడా ఉన్నాయి. పైగా కవిత్వం కంటే కూడా ప్రొజ్ ఎక్కువ ఇష్టం. ప్రసన్ వచనం చాలా బాగుంటుంది అనే వాళ్ళు, చాలామంది వచనం అద్భుతంగా రాస్తారు అనే వాళ్ళు ఎక్కువమంది ఉన్నారు. నాకు కూడా వచనం పట్ల ప్రేమ ఎక్కువ. వచనం రాసే వాళ్ళు అంటే నాకు చాలా ఇష్టం.

## 13. మీకు ఇష్టమైన సాహిత్య కవులు, వారు రాసిన పుస్తకాలు చెప్పగలరు?

నేను దానికి పూర్తిగా వ్యతిరేకిస్తాను. అంటే ఇష్టమైన రచన ఉంటుందే తప్పా ఇష్టమైన రచయిత ఉండడు. ఎందుకంటే ఒకే రచయిత ఒక రచనను ఏమాత్రం బాగా లేకుండా

రాయవచ్చు. అదే రచయిత ఇంకో రచనను అద్భుతంగా రాయవచ్చు. కనుక మనకు నచ్చేది రచననే తప్పా రచయిత కాదు. సరే దానికి ఏమైనా ఒకటి రెండు మినహాయింపులు ఉండొచ్చు.

అంటే నాకు త్రిపురనేని ఏం రాసినా నాకు నచ్చుద్ది. వడ్డెర చండీదాస్ ఏం రాసిన నచ్చుద్ది. చలం ఏం రాసిన రాసిన నచ్చుద్ది అనేది అది వేరే విషయం. అట్లా అనుకుంటే చలం రచనలు కొన్ని నచ్చని సందర్భాలు కూడా ఉంటాయి. స్పష్టంగా నచ్చిన కవి, నచ్చిన రచయిత అనే వాళ్ళు ఉండకూడదని నేను బలంగా చెప్తాను. నచ్చిన రచన మాత్రమే ఉండాలి. రచన గొప్పతనమే మనకు అది నచ్చేటట్టుగా చేయాలని నేను అంటాను.

## 14. మీ కవిత్వంలో ప్రధానంగా దళిత దృక్పథం కనిపిస్తుంది దాని గల కారణాలు

నా నేపథ్యం అండీ! నేను పుట్టిన పరిస్థితులు వాటి చుట్టూ అల్లుకొని ఉన్న నేపథ్యం. నేను గడిపిన బతుకు. నేను కులం పరంగా చిన్నచూపు చూడబడటం. దాదాపుగా చిన్నతనం నుంచి నేను దాన్ని అనుభవిస్తూనే వచ్చాను. నాకు ఈ స్పృహ ముందుగానే నిజానికి కవుల్లో దళిత భావన బాగా విజృంభించి కనబడుతున్న రోజుల్లో కంటే ఒక దశాబ్దం ముందే నేను అనుభవించాను. నా కవితల్లో దళిత భావన కనిపిస్తుంది. దళిత భావన అని గాని, దళిత కవిత్వం అని గాని తెలియని రోజుల్లోనే నేను రాశాను. దానికంటూ వేరే నేపథ్యం ఏమీ లేదు. జీవితానుభవం మాత్రమే. ఒక కులం పరంగా నన్ను తక్కువగా చూడటం, చిన్నచూపు చూడడం, నా కులాన్ని బట్టి నన్ను అంచనా వేయడం, నా కులాన్ని బట్టి నన్ను దూషించడం లేదా ద్వేషించడం ఇవన్నీ కారణాలు కనుక కచ్చితంగా నా కవితలు ఇప్పటికి కూడా బహుజన, దళిత కవిత్వంపై ఉంటాను దానికి కారణం జీవితానుభావమే కారణం.

## 15. చుండూరు, కారంచేడు సంఘటనలతో మీకు ప్రత్యేకత అనుబంధం ఏమైనా ఉందా? కవిగా మీ అభిప్రాయం?

ఉన్నాయండీ! రెండు సందర్భాలు నేను జర్నలిస్ట్ గా ఉన్నప్పుడు అందరికంటే ముందే వార్తలు అందుకొని ప్రపంచానికి అందించాను. as a journalist ఆఫీసులో ఉండి చుండూరు సంఘటనను మీద కవిత్వం రాయడం జరిగింది. ఒక జర్నలిస్టు వేదన ఎట్లా ఉంటుందంటే జర్నలిస్టుగా నాకు చుండూరు, కారంచేడు సంఘటనలో అసలు ఏం జరిగిందనే విషయం తెలుసు.

కానీ నాకు వచ్చిన వార్త, జర్నలిస్ట్ రిసీవ్ తీసుకున్న వార్త, నేను ప్రపంచానికి తెలియజేస్తున్న వార్త భిన్నంగా ఉంటుంది. జరిగింది ఒకటి. నేను అక్కడ ఒక బాధ్యతగా

జర్నలిస్ట్ ప్రపంచానికి తెలియజేసే క్రమం వేరే రకంగా ఉంటుంది. అక్కడ నాకు లోకల్ రిపోర్టర్ పంపిందో లేకపోతే అందరూ అందరి రిపోర్ట్లు చెబుతున్న విషయం అదే కావచ్చు. కానీ అక్కడ జరిగిన విషయం వేరే అని నాకు తెలుసు. నేను చెబుతున్న విషయం వేరే అని నాకు తెలుసు. ఈ సంఘర్షణ అన్నీ కూడా నా కవిత్వ రూపంలో రాయడం జరిగింది. అంటే మనం చెబుతున్నదంతా నిజం కాదు. మనం చెప్పేదంతా చాలా దాంట్లో అబద్ధం ఉంటుంది. మనం జర్నలిస్టుగా నిజం చెప్పలేం అనిపించింది. ఆ రెండు సంఘటనలతో నాకు విపరీతమైన అనుబంధం ఉంది. ఆ వార్తల్ని ఒక జర్నలిస్ట్ గా ఒక రకంగా ప్రజెంట్ చేస్తే బయటకు వచ్చి నా సొంత బాధను, వేదనను నాకు తెలిసిన నిజాన్ని రెండిటి మధ్య ఉండే సంఘర్షణను నా కవితలుగా రాయడం జరిగింది.

## 16. "సాహిత్యం – ప్రపంచీకరణ"పై మీ అభిప్రాయం ?

ప్రపంచీకరణ అనేది మనల్ని చాలా వెనక్కి నెట్టేసింది. మానసికంగా, మనం భౌతికంగా, ఆర్థికపరంగా చెడిపోవడానికి ప్రపంచీకరణ కారణమైంది. ప్రపంచీకరణ వల్ల జరిగిన మేలు కూడా ఉంది. కానీ మనుషులు వస్తువులుగా మారడానికి, మనసులు మనసు కంటే మేధస్సు, అభ్యుదయం అన్నిటికంటే వస్తువులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడాన్ని మనకీ ప్రపంచీకరణ అలవాటు చేసింది. ప్రపంచీకరణని మనం సరిగ్గానే చదువుకున్నాం. సరిగ్గానే అవగాహన చేసుకున్నాం. కానీ సరిగ్గా అమలు చేయలేకపోయాం. సరిగ్గా దాన్ని ఎగ్జిక్యూట్ చేయలేదనేది నా అభిప్రాయం. 'ప్రపంచీకరణ సమాజానికి  కీడు చేసిన మేలు' అని చెప్పగలను.

## 17. ఖమ్మం జిల్లా వామపక్ష భావాలకు నిలయం? వామపక్షమే ప్రధాన వస్తువుగా మీరు రాసిన రచనలు ఏది వాటిపై మీ అభిప్రాయం?

పైన చెప్పినట్టు విరసం తరహా కవిత్వాన్ని, విప్లవ కవిత్వాన్ని రాసిన వాళ్ళు మాత్రమే వామపక్ష భావజాలాన్ని బేస్ చేసుకుని మీరు చెప్పినటువంటి వామపక్ష కవిత్వం రాశారు. కానీ మేము అలా లేము. మాకు వామపక్ష భావజాలం మాత్రమే లేదు. మాది అభ్యుదయ భావజాలం. అభ్యుదయ దృక్పథంతోనే కవిత్వం రాశామే తప్ప వామపక్ష  భావన కాదు. అలా అని మేము వామపక్షాన్ని వ్యతిరేకించింది కాదు, We Are Not for Pro for Vamapaksham. వామపక్షానికి అనుకూలంగా మేము లేము. అలా అని వ్యతిరేకించింది లేదు. కనుక వామపక్ష భావన అని మేము రాసిన రక్తస్పర్శ నాటికి ఎవరికి ఉండదు. ఆ

తర్వాత ఏమైనా ఒకవేళ మేము వామపక్షానికి సంబంధించి రాసి ఉండొచ్చు. కానీ రక్తస్పర్శ కాలానికి మాత్రం మా ముగ్గురిలో కూడా పూర్తిగా వామపక్ష భావజాలానికి అనుకూలమైన కవిత్వం రాయడం అనే ధోరణినే లేదు .

## 18. బాబ్రీ మసీదు కూల్చివేత రామ మందిరం నిర్మాణం పై సాహిత్య పరంగా మీ అభిప్రాయం?

స్పష్టంగా నా కవితల్లో చెప్పానండీ! బాబ్రీ మసీద్ కూల్చివేత సాంకేతికంగా లేకపోతే చట్టపరంగా సరైనదని మన మన ఇన్ఫ్లుయెన్సెస్ తోని తేల్చుకొని ఉండొచ్చు. కానీ అది ఒక రకంగా అన్యాయం, దుర్మార్గం అని నేను ఫీలవుతున్నాను. మతం ఆధారంగా, మతం కేంద్రీకంగా రాజకీయాలు నడవడం, మతం కేంద్రకంగా దేశం మొత్తం నడవడమనే అంశం చూడాల్సింది. బాబ్రీమసిద్ కట్టడం కరెక్టా, రామమందిరం కట్టడం కరెక్టా, బాబ్రీ మసీద్ కూల్చడం కరెక్టా లేకపోతే బాబ్రీ మసీద్ ఎక్కడ కుల్చారు. అక్కడే రామమందిరం కట్టరా లేదంటే రామమందిరం కట్టిన చోటు ఎటువంటి చోటో ఇటువంటి చర్చల కంటే వీటన్నింటి నేపథ్యంలో మనం చూడాల్సింది ఏమిటంటే దేశాన్ని మతం అనే ఒక భావన వైపు మనం ఎట్లా తీసుకువెళ్తున్నాము. ఎందులోకి ఇమిడిచే ప్రయత్నం చేస్తున్నాం.

అసలు రాముడు అనే వాడు ఇప్పుడు మనకి ఎందుకు అంత హీరో అయ్యాడు. అసలు ఒకప్పుడు రామున్ని లేదా దేవుణ్ణి ఏదైనా వ్యతిరేకంగా చాలా రచనలు వచ్చాయి. దేవుడికి వ్యతిరేకంగా రచనలు చేస్తే, రాముడికి తిడితే దాదాపుగా ఇంటికి వచ్చి కొట్టే పరిస్థితి ఉంది. అంతా మతోన్మాదం అవసరం లేదు. అంత మతోన్మాదాన్ని మనం వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మేధావులు అనుకునే వాళ్ళు ఎవరు ఇప్పుడు అభ్యుదయ భావాలతో ఉన్నామని అనుకుంటున్నారో వాళ్ళందరూ కూడా ఈ పరిస్థితిని ఖచ్చితంగా వ్యతిరేకించాలి. ఇప్పుడు ఇవాళ రామ మందిరం ప్రారంభోత్సవానికి జరుగుతున్న హడావిడి దేశం మొత్తాన్ని దాంట్లో ఇన్వాల్వ్ చేసే పరిస్థితి. అక్షింతలు ఇంటింటికి రావడం అనే ఒక వాతావరణం. ఈ వాతావరణం అంత కూడాను మనిషిని కాలుష్యంతో నింపే ప్రయత్నం అని నేను అనుకుంటున్నాను.

**19. మధ్యతరగతి జీవితం నేపథ్యం కూడిన స్త్రీ మీ కవిత్వంలో కనిపిస్తుంది దాని గల కారణాలు?**

నాకు తెలిసిన స్త్రీలందరూ మధ్యతరగతి స్త్రీలే. మా అమ్మ మధ్యతరగతి స్త్రీ. నా భార్యా మధ్యతరగతి స్త్రీ. నాకు తెలిసిన అందరూ మధ్యతరగతి స్త్రీలే. నిజానికి మరి Down Traden womenనో తెలియదు, మరి In High Places ఉండే Women తెలియదు. నాకు తెలిన మధ్యతరగతి స్త్రీ. నేను వాళ్ళని చూశాను. వాళ్ళ జీవితంలో నేను వచ్చాను. నేను ఎదిగింది, నేను నేర్చుకుంది కూడా వాళ్ళ ద్వారానే కనుక మీరన్నట్టుగా ఖచ్చితంగా నా కవిత్వం కనపడే స్త్రీ మధ్యతరగతి స్త్రీనే. మధ్యతరగతి తల్లి, మధ్య తరగతి భార్య, మధ్య తరగతి కూతురు వీళ్ళేఉంటారు. అసలు సమాజాన్ని Represent చేసేది వీళ్లే అని కూడా నేను నమ్ముతాను. కనుకనే నేను వాళ్ళ గురించిన కవిత్వం, వాళ్ళ గురించిన సాహిత్యం ఎక్కువ నేను వెలువరించి ఉండవచ్చు.

**20. నేటి ప్రపంచంలో స్త్రీలపై జరుగుతున్న దాడులకు మీరు నిత్యం కవిత్వం పరంగా స్పందిస్తారు. వాటిపై మీ అభిప్రాయం ?**

నా స్పందనే నా అభిప్రాయం. అంటే నేను స్పందించాను అంటేనే వాటిని నేను ఖండిస్తున్నాను అని అర్థం. చాలా సందర్భాల్లో ఖండించాను. నిజంగా కూడా అంటే స్త్రీని అర్థం చేసుకోవడం కానీ స్త్రీతో వ్యవహరించడంగానీ, స్త్రీతో ప్రవర్తించడంగానీ మన సమాజానికి తెలియదని నేను నమ్ముతాను.అది తెలియకపోవడం వలనే ఇప్పుడు జరిగేటటువంటి దాడులు జరుగుతున్నాయి. అంటే ఆ స్త్రీని చూసే దృక్కోణంలో ముఖ్యంగా పురుషుడు చూసే దృకోణంలో మార్పు రావాలి.  దానిని కుటుంబం నేర్పాలి. తల్లిదండ్రులు చిన్నపిల్లల అప్పటినుంచి అబ్బాయిలకు కానీ అమ్మాయిలకు కానీ నేర్పాలి ఒక దృష్టికోణం. స్త్రీని సమాజం ఎలా చూడాలి అనే ఒక దృష్టి కోణాన్ని నేర్పడం అనేది చాలా అవసరం అని నేను అనుకుంటున్నాను.

**21. మీరు జర్నలిస్టుగా ఉండటంవల్ల సమాజాన్ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసినట్టు కనిపిస్తుంది దానిపై మీ అభిప్రాయం?**

నేను జర్నలిస్ట్ అయ్యి ఉండడం వల్ల నాకు సామాజిక సమస్యలు, సమాజాన్ని అవగాహన చేసుకోవడానికి ఎక్కువ అవకాశం దొరికింది. ఒక అంశానికి సంబంధించి వివిధ కోణాలు నాకు తెలిసే అవకాశం ఉంది. ఒక సందర్భం, ఒక సంఘటన ఏదైనా

ఉందంటే దాంట్లో నిజం ఏమిటి మన ప్రపంచానికి ఏం చెప్తున్నాం. అసలు ఏం జరిగింది? ప్రపంచం దాన్ని ఎట్లా తెలుసుకుంటుంది. దానికి సంబంధించిన నిజమైన విశ్లేషణ మనం ప్రజెంట్ చేస్తే ఒక తప్పుడు విశ్లేషణ. ఈ రెండు అంశాలు అంటే ఒక అంశానికి సంబంధించిన In Depth Study నాకు జర్నలిస్టులు కావడం వల్ల దొరికింది. అటువంటి అవకాశాన్ని కల్పించింది. కనుక నేను చాలా అంశాల పట్ల కూడా క్లియర్ గా ఉండగల్గాను. జర్నలిస్ట్ నాకు నేర్పింది.

కవిత్వం ఎంత fashion yet రాశానో, జర్నలిజాన్ని అంతే Fashion Yet గా తీసుకున్నాను. ఎప్పుడైనా ఎక్కడైనా ఒక హెడ్డింగ్ విషయంలో నేను చాలా మందితో ఘర్షణ పడిన సందర్భాలు ఉన్నాయి. ఒక పదాన్ని వాడడం విషయంలో నేను కష్టపడ్డ సందర్భాలు ఉన్నాయి. జర్నలిజాన్ని కేవలం ఉద్యోగం, జీతం కోసం, పూటగడుపుకోవడం అనే కోణంలో చూడలే. చాలా ఫ్యాషనైట్ గా చూసాను. దాన్ని సమాజాన్ని బాగు చేసే ఒక అంశంగా భావించాను. అట్లనే చూశాను. ఇది ఖచ్చితంగా నాకు సాహిత్యంలో తోడ్పడింది. నాకు ఎక్కువ మంది సాహిత్యకారులు పరిచయం కావడానికి కూడా జర్నలిజం కారణం అయింది. ఈ నేపథ్యంలోనే జర్నలిజం నేర్పిన మంచి అంశాలతోనే నా సాహిత్యం కూడా డెవలప్ అవుతూ వచ్చింది.

## 22. ఇప్పుడు రాస్తున్నా కవులకు మీ సలహాలు సూచనలు ?

బాగా చదవండి. చదవడం ప్రధానంగా పెట్టుకోండి. వెంటనే రాసిన దాన్ని వెంటనే రిలీజ్ చేయకుండా దాన్ని రిరైట్ చేస్తూ పదేపదే మననం చేసుకొని, తిరగరాసి అప్పుడు ఆ తర్వాత దాన్ని రిలీజ్ చేయండి. అంతేకాకుండా ఇప్పుడు కొంతమంది వాళ్ళ మీదనే అక్కడికక్కడే పోయాం రాసేసి పెట్టడం జరుగుతుంది. అక్కడికక్కడే కాకుండా ఒక విషయాన్ని సంబంధించి రాసేటప్పుడు అధ్యయనం ముఖ్యం. ఈ అధ్యయనం ఇప్పటి వరకు చదువుకున్న దాంట్లో వచ్చి దాన్ని అధ్యయనం చేసి దాన్ని పూర్తిగా వినియోగించి అందులోంచి ప్రోడక్ట్ బయటికి రావాలి. ప్రధానంగా నేను చెప్పేది ఎంత ఇపుట్ ఉంటే అంత మంచి అవుట్ పుట్ ఉంటుంది. కనుక ఇన్పుట్ ఎక్కువగా ఉండేట్టు చూసుకోండి అని మాత్రం చెప్పగలను.

## 23. పరిశోధకులకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు ?

ఏదో చెప్తుంటారు పరిశోధన ఇప్పుడు ఉపరిశోధనగా మారింది అని. అంటే పై పైన టచ్ చేస్తున్నారనే ఒక విమర్శ ఉంది. సరైన పరిశోధన చేయట్లేదు. పరిశోధనకు సంబధించి కూడా సరైన కృషి జరగడం లేదు. యూనివర్సిటీలు కూడా దానికి సంబంధించి చెడిపోయాయనే ఒక చెడ్డ పేరు అయితే ఉంది. పరిశోధన ఉపరిశోధన కాకుండా లోతైన అధ్యయనం జరగాలి. అప్పుడే వాటి వల్ల ఉపయోగం ఉంటుంది. కానీ ఏదో వురికే సర్టిఫికేట్ కోసం, డిగ్రీ కోసం ఏదో మామా అనిపించేసి ముగించడం కాదు. మంచి అధ్యయనం జరిగితే బాగుంటుంది. ఇప్పుడైతే పరిశోధన సరిగా లేదు. నిజంగానే ఉపరితలంలో నుంచి మాత్రమే చూసే ఉపరిశోధన మాత్రమే జరుగుతుందని నేను కూడా నమ్ముతున్నాను.

# కవి సీతారాంతో ముఖాముఖి

## 1.మీకు సాహిత్య పరిచయం ఎలా ఏర్పడింది? మీ ఇంట్లో ఎవరికైనా సాహిత్య నేపథ్యం ఉందా ?

సాహిత్యంతో పరిచయం అనేది ఒక మార్గంలోనే ఏర్పడుతుందనేది స్పష్టంగా చెప్పలేం. మన బాల్యంలో మనకు అందుబాటులోకి వచ్చినటువంటి పుస్తకాలు, పత్రికలు, పాఠాలు చెప్పినటువంటి మాస్టర్ల బోధన పద్ధతి ఇట్లా రకరకాలుగా ఉంటుంది. పదో తరగతిలో 1979 ప్రాంతంలో ఈనాడు పత్రికలో నేను ప్రతి ఆదివారం కాంటం అని ఒక కమీక్స్ స్క్రిప్ట్ వేసేది అది చూసేవాణ్ణి. ఆ తర్వాత స్త్రీ పర్వం పేరిట ఈనాడులో వచ్చింది. అది కూడా కచ్చితంగా చదివేవాడిని ఎందుకో తెలియదు. అప్పుడు నేను ఒక డాక్టర్ దగ్గర పనిచేస్తున్నాను. వారికి 'వెల్స్ ట్రేడ్ వీక్లీ ఆఫ్ ఇండియా' అనే పత్రిక వస్తుండేది. డాక్టర్ గారు చదవడం అయ్యాక ఆ పత్రికలో ఉన్న బొమ్మలు తిరిగేసేవాడిని. తర్వాత చందమామ, బాలమిత్రు లాంటి పుస్తకాలు ఉన్నాయని తెలిసింది. ఇంటర్మీడియట్ ఫెయిల్ అయ్యాక మా అన్నయ్య మిత్రులు ఒకరు రాధాకృష్ణ గారిని వారు ఒక పుస్తకం పట్టుకొని వచ్చారు. ఆ పుస్తకం చలం 'మ్యూజిగ్స్' అనే పుస్తకం తీసుకొచ్చారు. నాకు తెలిసి నేను చదివిన మొదటి పుస్తకం. ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో జాయిన్ అయిన తర్వాత అప్పటికి కొంచెం ఇక్కడ ఉన్నటువంటి వాతావరణం వల్ల ఉపన్యాసాల్లో పాల్గొనడం, కవితా రచనలో పాల్గొనడం, లైబ్రరీకి రెగ్యులర్ గా రావడం మా తెలుగు లెక్చరర్స్ ముఖ్యంగా ఆనాటికి అన్ని శాస్త్రాలు చదువుకున్నటువంటి లెక్చరర్లు కూడా బోధించేవారు. సాహిత్య అభిరుచి వారికి ఉండేది. బి.బిఅప్పారావు గారు, వైద్య గారు, రామకృష్ణ రాయణంగారు. డిఆర్ నరసింహారావు, గారు వెంకటేశ్వర్లు గారు మొదలైన వారు తెలుగును బోధించే అధ్యాపకులే కాకుండా ఇతర శాస్త్రాలు బోధించే అధ్యాపకులు కూడా సాహిత్య అభిరుచి ఉండేది.

ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థి సంఘాల వాతావరణం వల్ల కొంచెం ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు జరిగేవి. వాటి వల్ల కూడా కొంత సాహిత్యం పట్ల అభిరుచి ఏర్పడింది. ఆ వయసులో ఉండే సహజ మైనటువంటి ఏవో ఏవో ఉంటాయి కదా! ఆకర్షణ వల్ల కూడా కొంత హృదయ స్పందనలు వస్తాయి. ఎవరికి ఇవ్వని ఉత్తరాలు మనం రాసుకుంటాం. మన దగ్గరే పెట్టుకుంటాం. అవి ఆ తర్వాత కవితలుగా మారుతాయి. ఇప్పుడైతే వాటిని first crush అంటున్నారు కదా! కొత్త కొత్త పేర్లతో ని పిలుస్తున్నారు. 1984– 85 లో విద్యాసంవత్సరంలో

కళాశాల వార్షిక సంచిక ఒకటి నిర్వహించాల్సి వచ్చింది. దానికి సంపాదకులుగా వ్యవహారించడం కోసం వ్యాసరచన పోటీ పెట్టారు. తెలుగు నుంచి నేను ఎన్నికయ్యాను. ఇంగ్లీష్ విభాగం నుంచి సత్య ప్రసాదరావు గారు అని ఎన్నికయ్యారు. అట్లాగే అంతర్ కళాశాల కవితా పోటీలు కూడా ఉండేవి. అట్లా సాహిత్యంలోకి రావడం జరిగింది. ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల లైబ్రరీ కాకుండా ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి కూడా వెళ్లడం వల్ల సాహిత్యం పై ఆసక్తి చూపడం జరిగింది. అప్పుడు సాహిత్యం అని కూడా తెలియదు. హైదరాబాదులో ఇంటర్మీడియట్ చేశాను. ఆనాటి పాపులర్ నవలలు యండమూరి వీరేంద్రనాథ్ నవలలు, ఆ తర్వాత మల్లాది వెంకట కృష్ణమూర్తి నవలలు, అట్లాగే గాంధీ చౌక్ లో ప్రసాద్ అని బుక్ స్టాల్ ఉండేది. అతని దగ్గర పుస్తకాలు అద్దెకు తీసుకొని చదువుకునేది. ఇలా సాహిత్యం అలవాటైంది. ఇక సాహిత్య నేపథ్యం అంటే మా నాన్న గారు భారత, భాగవతాలు వాటిలోని పద్యాలు సింహాద్రి నరసింహ శతకం, వేమన శతకం, నీతి శతక పద్యాలు ఆయన బాగా చదువుకునేవారు. అవి వింటుండేవాడిని. ఇంట్లో ఇప్పటికీ కూడా ఆయన కొనుకున్న నారాయణ పుస్తకాలు అని , ఆయన రాసుకున్న పుస్తకాలు కనబడతాయి. ఆయన పెద్దగా రాయలేదు. కానీ ఆయన నుంచి కొంత వచ్చి ఉంటుంది.

## 2. సాహిత్య జీవితానికి, వ్యక్తిగత జీవితానికి ఎలా బ్యాలెన్స్ చేసుకోగలిగారు?

సాహిత్యం అనేది ఉద్యోగం కాదు. రెండు వేరు వేరు ఏమి కాదు కదా! అందువల్ల బ్యాలెన్స్ వేసుకోవడం అనే ప్రశ్న లేదు. అలాగని జీవితమే సాహిత్యం, సాహిత్యమే జీవితం అని కూడా లేదు. ఆయా సాహిత్యానికి సంబంధించిన పనులు వచ్చినప్పుడు ఖమ్మంలో 'రవళి సాహితీ' అని ఒక సాహిత్య సంస్థని 1985 ప్రాంతంలో స్థాపించడం జరిగింది. దానిలో చిన్న చిన్నగా కవి సమ్మేళనాలు నిర్వహించేవారు. ఆ తర్వాత అధిక్రమంగా వెనుకబడిపోయింది. ఎవరైనా సాహిత్య సభలు పిలిచినట్లు వెళ్లి రావడం అనేది జరిగేది.

## 3. తెలుగు సాహిత్యం కవిత్వం పై మీ అభిప్రాయం చెప్పండి?

సాహిత్యంలో కవిత్వం ఎలా రాయాలంటే సంవేదనతో రాయాలి. ఉద్వేగంతో రాయాలి. భావావేశంతో రాయాలి. మంచి దృక్పథంతో రాయాలి. నిజాయితీగా రాయాలి. నీకు రాయాలనిపించినప్పుడే రాయాలి. మనం ఏదో ముందు పడిపోతున్నాం. వెనకబడి పోతున్నాం అనే ధోరణి ఉండకూడదు. రీసెంట్ గా నేను ఒక కవిత రాశాను. "కత్తులు– కలలు– కొన్ని మెటఫర్లు"అని కవితా శీర్షిక. ఆ కత్తులు–కలలు ఏమిటంటే చిన్నప్పుడు నాకు

ఒక జ్ఞాపకం వచ్చింది. మా నాన్న వృత్తి (మంగలి) పని చేసేవారు. ఆయనకు ఒక పొది ఉండేది. ఆ పొదిలో చాలా రకాల పనిముట్లు ఉండేవి. ఆ పనిముట్లనే చూడాలని కుతూహలం. అందుకని ఆయన లేనప్పుడు ఆ పనిముట్లు దగ్గరికి వెళ్లి చూస్తుండే వాడిని.

మా నాన్న చూసి నువ్వు పట్టుకోవాల్సింది 'కత్తులు కాదు కలం' అని అన్నారు. మా నాన్న చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి ఈ కవితలు రాయడం జరిగింది. "***అప్పట్లో చిన్నప్పట్లో కత్తులు కాదు కలం పట్టుకో అన్నాడు. పొదిలో దాకున్నా కత్తుల్ని నాయన చూడకుండాచూసేవాడిని. ఉత్తిత్తి కత్తులు టుర్రు టుపుక్ యుద్ధాలు"*** మనం గోగుపుల్లలతోనే ఆడుకునేవాళ్ళం కదా! ఈరోజు కత్తులతో యుద్ధం చేస్తున్నాం. కనబడని కత్తులతో యుద్ధం చేస్తున్నాం. చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు గుర్తు వచ్చి కవితలు రాశాను. సంక్రాంతిలో కోళ్ల పుంజులకు కత్తులు కడతారు. దానిని బేస్ చేసుకుని నేను ఉన్న రెండు గ్రామంలో చింతచెట్టు ఎక్కువగా ఉండేది. ***"పుంజులు పుంజులు గా ఊళ్ళు, వాళ్లు వీళ్లు అనేక నోళ్లు"*** ప్రతి గ్రామంలోనూ ఎక్కడో ఒక దగ్గర కోడిపుంజులాట ఉండేది. దానివల్ల తాత్కాలికంగా ఒక ఘర్షణ ఏర్పడుతుంది. ఆ తర్వాత ***"చిలికి చిలకని గాలి వానలలు".*** ఇప్పుడేంటంటే ప్రతి ఇది దీర్ఘకాలిక సమస్య అయిపోతుంది. ఏ వర్గం ఏ బృందాన్ని తీసుకున్నా కూడా హక్కుల చైతన్యం, ఉద్యమ చైతన్యం రావడం. రెండు గ్రామాల్లో తాత్కాలికంగా పూర్తిగా 'చిలికి చిలికి గాలి వాన' అయిందంట కదా! అట్లా ఆ ఇమేజ్ తోని కవిత రాశాను. ఎందుకు ఈ కవిత చెప్పవలసి వచ్చిందంటే కవి అనే వాడికి బలంగా అనిపిస్తే తప్ప రాయడం అంటూ జరగదు.

### 4. మొదటి కవితా సంపుటాన్ని 'రక్తస్పర్శ' పేరు పెట్టడానికి గల కారణాలు తెలుపగలరు ?

అసలు ఆ పుస్తకం వేయడానికి కారణం డిగ్రీ చదువుతున్న రోజుల్లో అంతర్ కళాశాల పోటీలు నిర్వహిస్తూ ఉండేవాళ్ళు. అఫ్సర్ సిద్ధారెడ్డి కాలేజీలో చదువుతున్నాడు. నేనుఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజీలో చదువుతున్నాను. వేరువేరు కాలేజీ నుంచి వచ్చిన విద్యార్థుల పోటీల కనుక న్యాయ నిర్ణీతలుగా మా సార్లు ఉన్నారు. కవిత రాయడం, రాసిందాన్ని చదవడం అనేది పోటీ. అయితే ఆ పోటీలలో నాకు ప్రథమ బహుమతి వచ్చింది. అఫ్సర్ కి ద్వితీయ బహుమతి వచ్చింది. అది నన్ను బాగా హర్ట్ చేసింది. నాకు సెకండ్ ప్రైజ్ రావాలి. అఫ్సర్ కి ఫస్ట్ ప్రైజ్ రావాలి. ఎందుకంటే అఫ్సర్ కవిత నేను చదివాను. నాకెందుకో మా సార్ల మీదనే అనుమానం వచ్చింది. తమ కాలేజీకి బహుమతి ఇచ్చుకోవడం కోసం అలా

చేశారేమోనని వారిని సందేయించడం తప్పే కానీ నాకు అలా అనిపించింది. ఎందుకంటే నాకు ఫస్ట్ ప్రైజ్ కి deserved (అర్హుడ్ని) కాను. అది నన్ను చాలా కాలం వెంటాడింది. అప్పటికి అఫ్సర్ కవితలు రాస్తున్నాడు. నేను కవితలు రాస్తుండే వాడిని. ప్రసేన్ కూడా రాసుండేవాడు.

ముగ్గురం ఒక కలిసి కవితా సంపుటి వేద్దామని అనుకున్నాం. అలాగా చాలా కాలం దాని గురించి ఆలోచిస్తూ చర్చిస్తూ, మాట్లాడుకుంటూ అప్పటికి ఆలూరి బైరాగి 'చీకటి నీడలు', 'నూతిలో గొంతుకలు', 'ఆగమగీతి.' ఇంకా కొన్నింటిని గురించి ఆలోచించుకుంటూ ఇస్మాయిల్ గారి గురించి వేగుంట మోహన ప్రసాద్ గారి గురించి చర్చలు చేసుకుంటూ ఉండేవాళ్ళం. మనం ఇప్పుడు పుస్తకం వెయ్యటమా అని అఫ్సర్, ప్రసేన్ సంశించేవాళ్ళు. అఫ్సర్ కి కళాశాల స్థాయిలలో జరిగిన నష్టాన్ని నేను ఏదో ఒక రకంగా భర్తీ చేయాలని అనుకున్నాను. అందువల్ల పుస్తక ప్రతిపాదన చేయడం జరిగింది. వాళ్ళు కొంత ఆలోచించిన తర్వాత అఫ్సర్ 20 కవితలు, ప్రసేన్ 20 కవితలు, నావి ఒక పది కవితలు అని అనుకునే మొత్తం కవితలను తీసుకొని పుస్తకం ఇవ్వాలని అనుకున్నాం. ఆ పుస్తకానికి అఫ్సర్నే "రక్తస్పర్శ" అని పెట్టడం జరిగింది. ఆ తర్వాత బాగా కోపం ఉక్రోషం ఉండేది. ***"రక్తస్పర్శ ఏనాడో కోల్పోయిన మీకు మీ పాడుబడ్డ దేశానికి అంకితం"*** అని రక్తస్పర్శ సంపుటిలోని మొదటి పేజీలో ఉంది. అట్లా మాకు కాళ్లగారు అని చిత్రకారుడు ఉండేవారు. బొమ్మలేసేవారు. వారు కూడా సాహిత్యం గురించి బాగా తెలిసిన మనిషి. మోహన్ లాంటి ఆర్టిస్టులతో పరిచయం ఉన్న మనిషి. ఆయన దగ్గర కవితలు అన్ని చూపించి అన్నింటిని తీసుకొని విజయవాడలో శ్రీశ్రీ ప్రింటర్స్ అనే విశ్వేశ్వరరావు గారు ఇప్పుడు 'సాహితీ మిత్రుల' పేరిట నడిపిస్తున్నారు. వారి ప్రెస్ లో ఇచ్చాం అట్లా అది పేరు స్థిర పడిపోయింది.

## 5. అఫ్సర్, ప్రసేన్ లతో మీకు సాహిత్య బంధం ఎప్పటినుండి ఉంది? అది ఎలా ఏర్పడింది?

ప్రసేన్ తో సాహిత్య బంధం దాదాపుగా ఇంటర్మీడియట్ నుంచి ఉంది. ముందు ప్రసేన్ పరిచయం. ఆ తర్వాత అఫ్సర్ డిగ్రీ కాలేజీ నుంచి పరిచయం. అట్లా మేము రెగ్యులర్ గా కలుస్తుండే వాళ్ళం. డిగ్రీ అయిపోతుండగానే అఫ్సర్, ప్రసేన్ లు పత్రికారంగం వైపు వెళ్లారు. ఖమ్మంలో నేను వంశీకృష్ణ, యాకూబ్ అందరం ప్రతి ఆదివారం తప్పకుండా కలిసే వాళ్ళం. కలిసినప్పుడు సాహిత్య చర్చలే ఉండేది మాకు.

**6. 'రక్తస్పర్శ' సంపుటిని అఫ్సర్ ప్రసేన్ లతోనే ఎందుకు కలిసి వేయాలని అనుకున్నారు? ఖమ్మంలోఎంతో మంది కవులు ఉండగా వీరిని ఎందుకు ఎంచుకున్నారు?**

మాకు అసలు ఖమ్మం దాటి ఏ కవులు మాకు తెలియదు. అంటే పుస్తకాల ద్వారా తెలుసు కానీ వ్యక్తిగతంగా పరిచయాలు లేవు. వాళ్ళు పత్రికలో వెళ్లిన తర్వాత మాకు తెలిసిన కవి ఇస్మాయిల్ గారు వేగుట మోహన్ ప్రసాద్ గారు ఆ తర్వాత శ్రీశ్రీ. పెద్దగా కవులు తెలియదు. పుస్తకాల ద్వారానే పరిచయం. అందుకని వేరే కవుల కంటే కూడా మనం పుస్తకం ఇస్తే బాగుంటుందని ఖమ్మం కవులుగా ముగ్గురం అనుకొని దాన్ని 1985 –86లో రక్తస్పర్శ పుస్తకం అచ్చు అయింది. తర్వాత ఆవిష్కరణ పెట్టాలనుకున్నప్పుడు వెల్చేరు నారాయణ గారు అమెరికా నుంచి రీసర్చ్ పని మీద కాటమరాజు కథలను రికార్డు చేస్తున్నారు. గుంటూరులో ఉన్నారని తెలిసి అఫ్సర్ వెళ్లి కలిసి వారిని, చేకూరి రామారావు గారిని, స్థానికంగా హరీష్ గారు బాగా సహాయం చేశారు. రక్తస్పర్శ వేస్తున్నప్పుడు డిగ్రీ కాలేజీలలో చదువుకుంటూ విజేత మెడికల్ షాప్ లో పనిచేస్తున్నాను. ఒక పూట కళాశాల ఇంకోపూట షాపులో పార్ట్ టైం పనిచేస్తూ నెల జీతం దాచిపెట్టేవాడిని.

1985లో 'బెంజిమెన్ మోలైసే' అనే దక్షిణాఫ్రికా కవిని ఉరితీశారు. ఆ ఉరి తీసిన సంఘటనను ఆధారంగా ఒక కవిత 'బ్లాక్ డే' అని రాశాను. కవిత అయితే నేను రాశాను కానీ దానికి పేరు మాత్రం 'బ్లాక్ డే' బాగుంటుందని చక్రపాణి అనే మిత్రుడు పెట్టడం జరిగింది. ఆయన కవిత్వం రాయలేదు. కానీ అతనిలో సాహిత్యం కవిత్వం ఐడియాస్ అన్ని చాలా బాగుండేవి. వాళ్లు బ్లాకులు కాబట్టి 'బ్లాక్ డేస్' అని పేరు పెట్టడం జరిగింది. అది ఆంధ్రజ్యోతికి పంపితే అచ్చు అయింది. అట్లా అనుబంధం వీళ్ళతోనే ఉండటం వల్ల వేయాలనుకున్నాం.

**7. మీరు సామాజిక దృక్పథం కలిగిన కవిత్వాన్ని రాశారు? మిమ్మల్ని 'మృత్యువు' కవి అని అంటారు కదా? దానికి గల కారణాలు?**

'మృత్యువు' మన జీవితాల్లోనే ఉంది. జీవితానికి సంబంధించి అంతిమ వాస్తవం మృతువ్యు. జీవితం నేను ఉన్న పరిస్థితుల్లో ఎక్కువ పేదరికం, దారిద్ర్యం, సఫరింగ్ ఎక్కువగా ఉండేది. దాని పక్కనే విలువలు, ఆదర్శాలు ఉండేవి. మనుషులు ఒక రకంగా ఉండేవారు. మనం విలువలతో ఉండాలనుకున్నటువంటి మనుషులు ఆదర్శంగా

ఉండాలనుకున్నటువంటి మనసులు వాటిని పట్టింపు లేకుండా ఉన్నట్లుగా అనిపిస్తుంది. అక్కడ ఉండాల్సినటువంటి ఒక భావమో, జీవన విధానమో లేకపోవడం 'మృత్యువునే' కదా! భౌతికంగా మనిషి చావడమే కాదు.

మృత్యువంటే మనుషులు చచ్చిపోకుండా కూడా చచ్చిపోయే వాళ్ళు చాలామంది ఉన్నారు. అట్లా సాంస్కృతిక మరణం, చారిత్రక మరణం, మానసిక మరణం, విలువల మరణం అనే దృక్పథం నాలో ఉండేది. అట్లా లేకపోవడాన్ని sense of loss కోల్పోవడం, పోగొట్టుకోవడంలో ఉండే బాధను మాత్రమే చెప్పాను. sense of loss ఎట్లా ఉండేదంటే ఉదాహరణకు ఇంట్లో బియ్యం లేదు బియ్యం చచ్చిపోయాయి. లేకపోవడం చచ్చిపోవడమే కదా! లేకపోవడంతో చస్తున్నప్పుడు ఉన్నదానితో ఎలా రాస్తాను నేను. చుట్టూ అనారోగ్యం అంటే సమాజం పరంగా చూడాలి. సమాజలో ఉండే బాధను తెలియజేశాను. అప్పటికే పాల్ఘాట్ లో ఆడపిల్లలు చచ్చిపోవడం, చార్మినార్ మీద నుంచి దూకి పిల్లలు చచ్చిపోవడం. ఇవన్నీ నాలో కవితలు రాయడానికి మృత్యువుని ఆధారం చేసుకుని కవితలు రాయడం జరిగింది. వేగుంటమోహన్ ప్రసాద్ "చితి –చింత" కాలంలో ఎక్కువ చదివాను నేను. అది కూడా ఒక కారణం కావచ్చు. నాకు బాగా ఇష్టమైన కవుల్లో వేగుంట. ఒక దశలో 'వేగుట మోహన ప్రసాద్ ఒకే ఒక్క కవి' అని కూడా వ్యాసం రాశాను. బహుశా మిగతా వాళ్ళకి కోపం వచ్చి ఉంటుంది. ఆయనకు అనుసరణనో లేకపోతే ఇంకొకటనో మోహన్ ప్రసాద్ లాగా రాయాలని అనుకోలేదు. ఆయన ప్రభావం ఉందేమో చెప్పలేను.

**8. మీరు రాసిన కవిత్వంలో 'ఇదిగో ఇక్కడి దాకే' లాంటి కవితలు చదివినప్పుడు పాఠకులకు ఆలోచింపజేసేలా చేస్తుంది. 'ఇదిగో ఇక్కడి దాకే' అని అన్నప్పుడు 'ఎక్కడిదాకా' అనే సందేహం పాఠకులకు కలిగిస్తుంది. ఇటువంటి కవితలపై మీ అభిప్రాయం?**

అది సాధారణమైన వాక్యం. దాంట్లో కవిత్వం ఆ వాక్యంలో లేదు. పాఠకులలో ఉంది. ఆ వాక్యాన్ని చదివినప్పుడు పాఠకునికి ఒక ఉద్వేగాన్ని కలిగిస్తుంది. ఇదేమిటి అంటే చాలా సాధారణీకరించబడిన అనుభవాన్ని అలవోకగా చెప్పడం జరిగింది. ఇంత సులభంగా చెప్పారు ఇంతే కదా అన్నట్టు అనిపిస్తుంది.

**9. 'రైలు ప్రయాణికుడి సందేహం' అనే కవితలు రైలులో ప్రయాణిస్తున్న తల్లి బిడ్డకు పాలు ఇస్తున్న సందర్భాన్ని సామాజిక నేపథ్యంతో చెప్పడం జరిగింది? దానిపై మీ స్పందన?**

నేను రైలు ప్రయాణంలో చూసినా అనుభవం తల్లి బిడ్డకు పాలు ఇస్తుంది. నిజంగా సంస్కారం ఉంటే మనకి అక్కడ కూర్చున్న అందరం కనీసం ఐదు నిమిషాలు లేచి వెళ్ళాలి. కానీ ఎవరూ లేరు. అక్కడ స్త్రీకి అసౌకర్యం. అదే నీ భార్యనో నా భార్యనో పాలిస్తుంటే మనం కూర్చోవడం వేరు ఎదుటివారు లేకుండా ఉంటే బాగుండేదేమో అనిపిస్తుంది. మరి ఎక్కడ సంస్కారం ఉంది. లేదు కదా! పిల్లవాడికి అన్నం పెట్టుకుంటుంది తల్లి. నువ్వేమో అక్కడ కూర్చున్నావు (ప్రయాణికులు ) ఇటువంటి స్పృహ లేని సమాజాన్ని చూసి కోపంతో "వక్షోజాలు కావురా అవి, పసిపిల్లల ఆకలి ముద్దలు" అని రాయడం జరిగింది.

**10. మీ కవిత్వంలో హేతువాద దృక్పథంతో కూడిన కవితలు కనిపిస్తాయి? ఉదాహరణకు *"శవం దేవుడే చెవిలో వొంటేలు పోస్తుంది"* ఇలాంటి కవితలు రాయడంపై మీ స్పందన ఏమిటి? ఇప్పుడున్న సమాజంపై మీ అభిప్రాయం?**

సమాజం అసంబద్ధంగా ఉంది. ఇప్పటి కూడా అసంబద్ధతంగానే ఉంది. ఒక జరగంది జరగకుండా ఉండాల్సింది జరుగుతున్నప్పుడు, జరగరానిది జరగకుండా ఉంటే బాగుంటుందని ఆశిస్తున్నప్పుడు జరుగుతూనే ఉంటాయి. దానికి విరుద్ధమైన దృక్పథం కనిపిస్తుంది. ఏదైతే జరగదో అది జరుగుతుంది. మతం పేరిట, దైవం పేరిట మనుషుల్ని చంపేస్తున్నారు. కొట్టి చంపేసినప్పుడు, నరికి చంపేసినప్పుడు భయంతో మనిషి వొంటేల పోసుకుంటాడు. అది ఎక్కడ పడాలి. నెత్తురే కాదు. మల మూత్రాలు కూడా పడతాయి. ఎవరు కారణం అనేది ఆలోచించాలి. అందుకే '***శవం దేవుడి చెవిలో వొంటెలు పోయడం***' అనేది చెప్పడం జరిగింది. ఇప్పుడు అటువంటి వాక్యం రాసి ఉంటే పరిస్థితి వేరుగా ఉంటుంది. నేను ఆ కవిత రాసిన కాలానికి సమాజం మెరుగ్గా ఉంది. ఇప్పుడున్న సమాజం భిన్నమైనది. అప్పుడు Tolerance (ఓర్పు) ప్రజాస్వామిక స్థలం democratic space ఉంది. అప్పుడు రాయగలిగాము. ఇవాళ ప్రజాస్వామ్యంలో పరిస్థితులు వేరు కాబట్టి ఏదో 'కత్తులు కలలు మెటాఫర్లు' అని వస్తాయి. కవి ఇంకొక పద్ధతిలో కవితను చెప్పడం జరుగుతుంది. నేరుగా చెప్పడు. ఇమేజెస్ తో చెప్పడం జరుగుతుంది. చైతన్యం ఉంటుంది. పైగా దూషించాల్సిన

అవసరం కూడా లేదు. అక్కడ కూడా నా కవితలో దూషించలేదు. 'మతాలుగా ఉన్నాం కనుక మనుషులుగా బతకాలి' అనే కాంక్షతోనే కవిత రాయడం జరిగింది.

## 11.'అమ్మకు చెప్పులు కొనాలి' అనే కవితలో అమ్మ మీద ప్రేమను గురించి అద్భుతంగా రాశారు దానిపై మీ అభిప్రాయం?

పేదరికంలో ఉన్న అందరి అమ్మలు చెప్పులు లేకుండానే ఉన్నారు. ఏడవ తరగతిలో నన్ను చూడడానికి మా అమ్మ వచ్చింది. వట్టికాళ్లతోనే అమ్మ వచ్చింది. నాకు కూడా చెప్పలేవు. అప్పుడు అమ్మ పాదాలకు చెప్పులుంటే బాగుండేదనిపించింది. నాకు లేకపోవడాన్ని, మా అమ్మకు లేకపోవడాన్ని రెండిటి సమస్యను కవితగా రాశాను. నేను చెప్పులు లేనప్పుడు పడిన బాధను మా అమ్మ కూడా పడి ఉంటుందని మా అమ్మను బాగా చూసుకుందాం అని మా "అమ్మ కాళ్ళకి సరిపోయే చెప్పులు కొంటారా"అనే కవిత రాయడం జరిగింది. అమ్మకు చెప్పులు కొనాలని ఉద్దేశంతో మేనమామ జేబులోంచి రెండు రూపాయలు తెలియకుండా తీశాను. ఆ రెండు రూపాయలను కిటికీ వెనకాల దాశాను. అది చూసిన మా అమ్మ నన్ను కొట్టింది. ఆరోజు అలా అమ్మ కొట్టకుండా ఉండి ఉంటే నేను పెద్ద క్రిమినల్ అయ్యవాణ్ణి. కొట్టడం చేత అది నేరమని అది చేయకూడదని తెలిసింది. మా అమ్మ కొట్టింది కనుక కవినయ్యాను. కొట్టకపోతే హంతకుడిలా మారేవాడినేమో. మంచిగా ఉండడానికి మంచిగా లేకపోవడానికి పెద్ద తేడా లేదు. అకస్మితంగా జీవితంలో జరిగేవి ఎవరూ ఊహించలేరు. ఎప్పటికప్పుడు మనసారం అస్తిత్వాన్ని నిలుపుతుంటుంది. శాశ్వతంగా మనిషి దుష్టుడు గాడు, శాశ్వతంగా మనిషి మంచివాడు కాదు. మంచిని బతికించడం కోసం మనం చేయవలసిన పని మనలోని మంచిని, ఎదుటివాడి మంచినీ బతికించే పని కాదు. నీలోని మనిషితనాన్ని మనిషి తనం పోయింది కాబట్టి మృత్యువు. కాకపోతే ఊరికి చావు గురించి మాట్లాడుతున్నట్టుగా అనిపిస్తుంది. మనిషికి విసుకు, కోపం వచ్చినప్పుడు ఆగ్రహంతో 'చావు రా చావు' 'నీ బొంద మురగరా' 'నీ దినం చెయ్య' అన్ని చావుకు సంబంధించిన తిట్లే ఉంటాయి. ఇలా నా కవిత్వంలో మృత్యువుని వస్తువుగా పెట్టడానికి కారణమైంది.

## 12. ఇప్పుడు రాస్తున్నా కవులకు మీ సలహాలు, సూచనలు?

ఇప్పుడు కవులకు ఇచ్చే సలహా సూచనలు అంటూ ఏమీ ఉండవు. నీ జీవితం నిన్ను రాయిస్తుంది. నీ సమాజం నిన్ను రాయిస్తుంది. నీ చైతన్యం నిన్ను రాయిస్తుంది. నీ ఆవేదన, నీ సంవేదన నిన్ను రాయిస్తుంది. నీ రాజకీయ దృక్పథం రాయిస్తుంది. మనం ఎవరు వాళ్ళకి

చెప్పడానికి. ఎవరైనా రాసింది చూపిస్తే, అడిగితే నా విద్యార్థులకు చెప్తా. ఎందుకు చెప్తానంటే వాళ్ళ వైపు నుంచి వాళ్ళ జీవితానికి సంబంధించి, వాళ్ళ వర్గానికి సంబంధించి, వాళ్ళ సంస్కృతికి సంబంధించి, సమాజానికి తెలియజేసే చాలా విషయాలు ఉన్నాయి. కనుక వాళ్ళ వేదనలు, బాధలు, కష్టాలు, కన్నీళ్లు ఇవన్నీ వేరే వాళ్ళు ఎవరు రాయలేరు. కాబట్టి వాళ్ళలో నుంచి ఎవరైనా వచ్చి అడిగితే చెప్తా. తర్వాత రాస్తారేమో రాయాలని ఆకాంక్ష ఉంటుందేమోనని అనుకుంటాను. కాబట్టి విద్యార్థులకు చెప్పడం నా బాధ్యత.

నేను మా అమ్మ బాధను చూశాను కాబట్టి మా అమ్మ గురించి కవిత్వం రాశాను. వాళ్ళు కూడా వాళ్ళ అమ్మ బాధని చూసినప్పుడు రాస్తారేమో. ఉదాహరణకు కారేపల్లి లో ఇంటర్మీడియట్ వాళ్ళకి చెబుతున్నప్పుడు ఒక విద్యార్థి తల్లి ట్రైన్లలో పల్లీలు అమ్ముకుంటుంది. ఆ తల్లి పిల్లవాడు బాగా చదువుకోవాలని ఎంతో ఆశలు పెట్టుకుంటుంది. తండ్రేమో పచ్చి తాగుబోతు, అయితేనేమో వ్యవసాయం ఉండి రెండు ఎకరాలు, మూడెకరాలు ఉంటాయి. పత్తినో, మిర్చినో వేసుకుని బాగుపడే కుటుంబాలను చూసాం. కానీ అలా లేకుండా పేదరికంలో జీవించే పిల్లవాడి ఏ మానసిక పరిస్థితితో పెరగాలి. చదువుకొని ప్రయోజకుడిలా మారే పిల్లవాడి కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తల్లి కష్టం చూసి చదువును మానుకొని పనికి వెళ్లడం జరుగుతుంది. అప్పుడు అతనికి ఓదార్పు మా అమ్మని కష్టపెట్టడం లేదని. కానీ పదిహేను ఏళ్ల తర్వాత ఎంత నష్టం. సమాజానికి ఎంత ద్రోహం చేస్తున్నట్టు మనం. ఆ పిల్లవాడికి కొంచెం రాయడం కొంత నేర్పిస్తే అతను రాస్తాడు కదా! అందుకోసం చదువులో భాగంగా విద్యార్థులకు చెబుతాను. అంతే తప్పా రాస్తున్న కవులకి ఏం చెప్తాం. ఎవరైనా పిలిస్తే శిక్షణ శిబిరాలు, వర్క్ షాప్ లాంటివి ఏమైనా జరిగినప్పుడు పిలిస్తే వెళతాను. అక్కడ కూడా వీళ్లే ఉంటారు. కానీ ఉచిత సలహాలు చేసే పని చేయను.

## 13. మీరు కవిత్వం రాసేటప్పుడు నిజ జీవితాన్ని అన్వయించుకుంటారా? వాస్తవికతతో కూడిన జీవితాన్ని అన్వయించుకుంటారా?

అసలు నిజ జీవితం, అబద్ధపు జీవితం అంటూ ఉండదు. మనకు ఎదో అలవాటైపోయింది. కానీ ఎవరి జీవితం అబద్ధం కాదు. జీవితమంతా నిజమే. జీవితంలో ఏదైనా నిజమే. ఏదైనా వాస్తవమే. అవాస్తమంటూ ఉండదు. అయితే కృత్రిమమైన జీవితం, నటనతో కూడిన జీవితం. అది అవసరం లేకపోయినా కూడా ఎదగడానికో పెరగడానికో దాన్ని మనం అబద్ధపు జీవితంగా మారుస్తాం.

అది కూడా అతని కోణంలో చూసినప్పుడు అవసరంగా భావిస్తాడు. అతను ఎంచుకున్నాడు thises choice. ఒక చొక్కా నీ కొనుక్కోవడానికి ఎంచుకున్నట్టుగానే తను ఆ తరహా జీవితాన్ని ఎంచుకున్నాడు. మనం ఎవరు అబద్ధపు జీవితం అనడానికి. అట్లాంటి మనకు ఎదురైనప్పుడు వాటి గురించి ఎక్కడో ఒక దగ్గర రాస్తాం. అన్నీ నిజజీవితంలో జరగాలని లేదు కదా! ఉదాహరణకు అశోక్ మోహెత ఉదాంతం ఉంది. నాకేం సంబంధం లేదు. ఎవరో ఎవరికీ సూట్ కేసు ఇచ్చాడు. దానివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం అయిపోయింది. ఎక్కడో భద్రిరాజుగారు చనిపోయారు. నా జీవితాన్ని నేరుగా అయితే ప్రభావితం చేయలేదు. కానీ I do suffer. అయ్యో అలా చచ్చిపోకూడదు కదా!

1988 లో శాంత, సుమతి, కనక పాల్ఘాట్ లో పెళ్లిళ్లు కావడం లేదని చనిపోయారు. చార్మినార్ నుంచి ముగ్గురు చనిపోయారు. చనిపోయిన వారి సంఖ్య తగ్గింది అనుకోలేం. పెరిగింది అనుకోలేం. కానీ ఆడపిల్లల్ని చంపే వారి సంఖ్య పెరిగింది. లేదు బాధించే వారి సంఖ్య పెరిగింది. సమాజం అదుపులో లేదు. సినిమాలలో అమ్మాయిలను చూసి 'బిర్యానీ పొట్లంలా ఉన్నావ్' అని వర్ణిస్తున్నప్పుడు వినాలనే అనే కాంక్ష కలుగుతుంది కదా! నా కళ్ళకు కూడా వేరే రకమైన ఆలోచన నేర్పుతుంది ప్రస్తుత సమాజం. నా కళ్ళకి ఏం చూడాలన్నది నా కళ్ళకి నేనేం నేర్పుకోవాలి. నా కళ్ళని అదుపులో ఉంచుకోవాలి. నా మనసును అదుపులో ఉంచుకోవాలి. ఇవన్నీ చెప్పడానికి మళ్లీ ఇంకో రకమైన బోధనలు వైపు మనుషులను తీసుకెళ్లాలి. కంట్రోల్ చేయడం అనేది చేయాలి.

నన్నే కొంతమంది అడుగుతూ ఉంటారు 1990లో నాకు సైకిల్ ఉంది. మిత్రులందరికీ అడుగుతారు సార్ స్కూటర్ ఎప్పుడు కొంటారు సార్ అని. నాకు స్కూటర్ అవసరం లేదు. మిగతా వారికి స్కూటర్ ఉండి నాకు సైకిల్ ఉండటం వాళ్ళకి నామోషి అనిపిస్తుంది. కాబట్టి వాళ్లలో స్కూటర్ క్లబ్లో చేరువని ఒత్తిడిపెట్టారు. అది వారి సమస్య. అందరూ ఏమి అడుగుతున్నారు ఇంకా కారు కొనలేదు సార్ అని. నాకు కొనుగోలు శక్తి లేదు. ఉందని అనుకున్న కూడా నాకు అవసరం లేదు. మిగతా వాళ్ళ సమస్య ఏంటి వాళ్లతో మాట్లాడడానికి ఇది ఒక కారణం కావాలి కదా! మనం మాట్లాడుకునేటప్పుడే కార్పొరేటర్ వ్యవస్థల గురించి వ్యతిరేకంగా మాట్లాడతాం. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతాం. ఇక్కడ నేను చెప్తున్నది కారు ఉండడం గురించి కాదు అనేది. కారు గురించి ఇంత చర్చ అవసరమా అని. సైకిల్ గురించి ఇంత చర్చ అవసరమా అని. స్కూటర్ గురించి ఇంత చర్చ అవసరమా

అని. కారు ఎందుకు జీవితాల్లోకి priority ఉంది వేరే విషయం ఉండంగా. సమాజంలో ఎన్నో సమస్యలతో సతమతమవుతుంటే బాలింత మరణాలు ఉండగా, పౌష్టికాహార లోపంతో జీవిస్తూ ఉండగా, అసలు కళ్ళ ముందు 3500 మంది పిల్లలు నీ బడిలో చదువుతుండగా ఇంత అస్తవ్యస్తంగా ఉండగా, వీళ్ళని చక్కదిద్దాల్సిన బాధ్యత పోయి, వీళ్ళకి బడికి ఎలా రప్పించాలి, పాఠం ఎలా చెప్పాలి, పరీక్షలు ఎట్లా (tune) ప్రిపేర్ చేయాలి. పది కుటుంబాలు నావల్ల బాగుపడ్డాయని తృప్తిలోని పోవాల్సిన నువ్వు. దీనిని తప్పించుకొని దేని గురించి మాట్లాడుతున్నారు అనేది చర్చించాలి. మనిషి మారుతున్న కాలంతో పాటు సమాజంలో జరుగుతున్న అనేక సమస్యలను గురించి వదిలేసి అనవసరమైన విషయాలమీద చర్చ సాగిస్తున్నాడు. దీనిని మనిషిగా నువ్వు ఆలోచింపజేసేలా చేయాలి. నువ్వు ఆలోచించుకోవాలి అనేది నా అభిప్రాయం.

## 14. మీకు ఇష్టమైన సాహిత్య కవులు ఎవరు? వారు రాసిన పుస్తకాలు ?

ఇప్పుడైతే దాదాపు అందరూ ఇష్టమే. ఎక్కువ ప్రభావితం చేసింది మాత్రం మోహన్ ప్రసాద్ గారు. నగ్నముని, శివారెడ్డి, ఇంకా వర్తమాన కవులు చాలా మంది నచ్చుతారు. అప్పుడేమో ప్రపంచం చిన్నగా ఉంది కాబట్టి కొన్ని ఇష్టాలు అలా ఏర్పడ్డాయి. మంచిగా ఉన్నది ఏదైనా నచ్చుతుంది. ఆలోచన కలిగించే, ఉద్వేగం పుట్టించే సంవేదన భరితం చేసే ఏదైనా నచ్చుతుంది. మోహన్ ప్రసాద్ గారిని చదువుకున్నప్పుడు comfortable గా అనిపిస్తుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

# అఫ్సర్, ప్రసేన్, సీతారాముల కవిత్వం – అనుశీలన

భూక్యా కాశీరామ్
పిహెచ్. డి పరిశోధక విద్యార్థి
హైదరాబాదు విశ్వవిద్యాలయం

పరిచయం:

తెలుగు సాహిత్య చరిత్రలో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఎంతోమంది మంది సాహిత్యకారులు తమ రచనల ద్వారా కృషి చేశారు. అందుకే దాశరథి వంటి మహాకవి 'ఖమ్మం కవితా గుమ్మం' అన్నారు. అంటే కవిత్వ ప్రక్రియకు అంతటి ప్రాధాన్యత ఖమ్మం కవులు కల్పించారని చెప్పవచ్చు. చందాల కేశవదాసు, హరిభట్టు, కవిరాజమూర్తి, కౌముది, హీరాలాల్ వంటి కవుల కృషి తెలుగు సాహిత్య చరిత్రలో గణనీయమైనదిగా చెప్పవచ్చు. 1980 తర్వాత అఫ్సర్, ప్రసేన్, సీతారాం వంటి కవులు ఆధునిక వచన కవిత్వంలో చెరగని ముద్ర వేశారు. వారితో పాటుగా యాకుబ్, వంశీకృష్ణ, హనిఫ్, విద్యాసాగర్ వంటి కవులు రచనలు చేస్తూ వర్తమాన సాహిత్యంలో కృషి చేస్తున్నారు. ఈ నా పరిశోధన వ్యాసంలో అఫ్సర్, ప్రసేన్, సీతారాం కవులు రాసిన కవిత్వాన్ని వివరిస్తాను.

అఫ్సర్ కవిత్వం – అస్తిత్వ సంఘర్షణ:

కవి సమాజంలో అనుభవిస్తున్నా లేదా చూస్తున్నా సంఘటనలను అవగాహనా చేసుకుంటూ తమ అస్తిత్వం ఎంటో అంచనా వేసుకోవడం కనిపిస్తుంది. అఫ్సర్ కవి రాసిన కవిత్వంలో ప్రాంతీయ అస్తిత్వంతో పాటు మైనారీటిల అస్తిత్వ ఆవేదన కనిపిస్తుంది.

'ఇంటి వైపు' కవితలో అస్తిత్వ సంఘర్షణ కనిపిస్తుంది.

" చాలా కాలం తరువాత వెళ్తున్నానా వూరికి,
ఇంటికి,

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

నా వుద్వేగాల తొలి ఆనవాళ్ళకి.
కంటి మీద యీ కునుకు బరువుగా వుంది
కాళ్ళ కింద యిప్పటి నేల కరుకుగా వుంది
కళ్ళు యింకో ఆకాశంలోకి యెగిరే పతంగిలా అస్థిమితంగా.
అక్కడందరికీ
అక్కడన్నిటికీ
నా యీ అలికిడి వినిపిస్తూనే వుందేమో!" [పుట:466]

వలస జీవన నుంచి తన పుట్టిన నేల వైపు నడుస్తున్నప్పుడు చాలా కాలం తర్వాత మనసులోని రగిలే ఉద్వేగాలతో వెళ్తూన్నా సన్నివేశాన్ని చెబుతున్నారు కవి. ప్రతి ఒక్కరి ఊరు ఉంటుంది. ఏ కారణం చేత అయిన ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పటికీ ఎప్పుడో ఒకసారికైనా తన పుట్టిన నేలకి రాక తప్పదు. అటువంటి క్రమంలో ఎన్నో జ్ఞాపకాలు, ఉద్వేగాలు, మదిలో నెమరువేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రయాణాలు దూరాలు ఎన్ని చేసినా, ఇంటికి వెళుతున్న సమయంలో అడుగుల లెక్కపెట్టకుండా ఉండలేం. ఇంటికి ఎంత దూరంలో ఉన్నామా అనిపిస్తూనే ఉంటుంది. అదో తెలియని అనుభూతి. అస్తిత్వ కోణంలో జీవించే మనిషి భావాలు ఈ కవితలో కనిపిస్తుంది. అందరికీ ఉరి మీద, ప్రేమ, జ్ఞాపకాలు స్నేహితులతో కలిసి అదుకున్న చెరువుగట్లు అన్ని కూడా ఇంటి వైపు వెళ్తున్నటువంటి కవి జ్ఞాపకాలతో నడిపిస్తున్నాయని చెప్పవచ్చు.

'నీది కాని వాన!' అనే కవిత్వంలో అస్తిత్వం కోసం చెప్పడం జరిగింది.

" తెల్లారు జాము వానలో తడుస్తూ
యిల్లూ ఊరూ వదిలి
పరిగెత్తుతూ వెళ్తాను, ప్రపంచం వేపు
నన్నలా పరిగెట్టించే ఈ ప్రపంచంలో
అసలేమైనా వుందో లేదో

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

వున్నా అది నాదో కాదో
వెతుక్కునే వ్యవధి కూడా
దొరకనివ్వని వుక్కిరిబిక్కిరిలో వెళ్ళిపోతాను"                [పుట:469]

జీవనోపాధినికై బతుకుదెరువు కోసం ఊరు దాటాక తప్పని పరిస్థితి. ఒకవైపు ప్రపంచీకరణ కూడా కారణంగానే చెప్పాలి. అందుకే మనిషి ఊరు, ఇల్లు వదిలి తప్పనిసరిగా వెళ్ళడం జరుగుతుంది. తనకు తెలియని ప్రపంచంలోకి ప్రపంచం వైపు పరిగెత్తుకు వెళుతున్న సమయంలో అస్తిత్వా అనావాళ్ళకు దూరం కావాల్సిన పరిస్థితి ఎర్పడుతుంది. ప్రపంచంలో ఏమైనా ఉందా అంటే అది వెతుకులాటలోనే తన అస్తిత్వాన్ని వెతుక్కునే పరిస్థితి. పరిగెడుతున్న ప్రపంచంలో ఎన్నో బాధలు, కష్టాలు ఉన్నప్పటికీ కొట్టుమిట్టాడుతున్న మనిషి జీవనం ఏ విధంగా ఉందో చెప్పడం జరిగింది.

మైనారిటి అస్తిత్వం:

'అగర్ జిందో మె హై' అనే కవితలో ముస్లింల అస్తిత్వాన్ని గురించి చెప్తున్నాడు కవి.

" ఏ చరిత్రా లేని నాకు
చరిత్ర పాఠం ఒక్కటే భలే ఇష్టం
నాకు మతం లేదు
కులం లేదు
జాతీయం అంతకన్నా లేదు
గతం లేదు
వర్తమానం లేదు
భవిష్యత్తు అంతకన్నా లేదు
అయినా
నా చరిత్ర పాఠలు

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

నేను మరిచిపోలేని పాత పద్యాలు ”                                   [పుట: 179]

ఈ కవితలో కులం, మతం, జాతి లేదని, అలాగే వర్తమాన భవిష్యత్తు లేదని ముస్లింల అస్తిత్వాన్ని చెప్తున్నాడు కవి. సమాజంలో ముస్లింను ఒక ఉగ్రవాదులుగానే చూస్తున్నారు తప్ప మనుషులుగా పరిగణించడం లేదు. ఇటువంటి సమాజంలో ముస్లింలు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నారని, అడుగడుగునా వివక్షతను ఎదుర్కొంటున్నారని చెప్తున్నారు కవి.

“వందేమాతరంలో నా తరం లేదు
జనగణమనలో నా జనం లేరు
కంఠ నాళాలు తెగిపోయాయి
నా గొంతు జెండాలా పురా విచ్చుకోదు
నా ఆగుస్టూ పదిహేనులన్ని
స్మశానవాటికలోనే”                                   [పుట : 180]

ముస్లింలను మతోన్మాదులు చూస్తున్న సంఘటనను ఈ కవితలో చెప్పారు. అందుకే వందేమాతరంలో తరం లేకుండా పోయిందని, జనగణమనలో జనం లేరని, ఆగస్టు పదిహేనులన్ని తమకు స్మశాన వాటిక లాంటిదని కవి సమాజంలో మైనారిటీల అస్తిత్వం లేకుండా పోతుందని, సమాజంలో ముస్లింలను ఒక టెర్రరిస్టులుగా మాత్రమే చూస్తున్నారే తప్ప వారిని మనుషులుగా పరిగణించట్లేదని, వారికి దేశభక్తి మీద అభిమానం, దేశంకోసం ప్రాణాలు కూడా ఇచ్చేటటువంటి దేశభక్తి ఉందని దానిని గ్రహించలేకపోతున్నా దుస్థితిని, సమాజంలో ముస్లిం జీవన పరిస్థితిని, ముస్లింల అస్తిత్వం లేకుండా పోతుందని, ముస్లిం ఎదుర్కొంటా సమస్యలను, వివక్షతను చెప్పారు కవి. ఇలా ఎన్నో కవితలు అఫ్సర్ రాసిన కవిత్వంలో అస్తిత్వ ధోరణి కనిపిస్తుంది.

## ప్రసేన్ కవిత్వం – దళిత దృక్పథం :

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ప్రసేన్ కవి తన కవిత్వంలో ప్రధానంగా దళితుల పరిస్థితులను, వివక్షతను వివరించారు. దళితుల మీద జరుగుతున్నా దాడులను, సమాజంలో వారి జీవన విధానాన్ని ప్రస్తావన చేసారు.

'ఏదీకాదు' కవిత్వ సంపుటిలోని 'సెకండ్ కమింగ్' కవిత దళిత దృక్పథంతో రాసిన కవిత.

"ఎన్ని శవాలు గడ్డివాముల్లో
ఎన్ని కాళ్ళూ చేతులూ తుంగలో
నిప్పుల్లో నెత్తుట్లో పొలాల్లో
ఎన్నెన్ని వాడలు ?
నేనేకదా శవాల్లో.....
చెట్టిపుడు వేళ్ళ చేతులతో
తన ఉనికిని వెతుక్కుంటోంది
మూసుకుంటున్న గోడలమధ్య
ఐదో గోడను ఆవిష్కరించాలి"

కారంచేడు, చుండూరు లాంటి సంఘటనలు దళిత సమాజాన్ని చిన్నాభిన్నం చేశాయి. అగ్రకులాల ఆధిపత్యం దళతులను అన్యాయంగా అణిచివేయడం జరిగింది. తెలుగు నేల మీద జరిగిన దాడులలో కారంచేడు, చుండూరు సంఘటనలో దేశం మొత్తాన్ని కదిలించిన సంఘటన. ఈ సంఘటన ప్రధానంగా మంచి నీటి సమస్యతో మొదలై క్రమంగా దళితుల మరణకాండకు దారి తీశాయి. అధిపత్య కులాల వారు దళితుల పట్ల ఆమానుషమైన వ్యతిరేకతను చాటుతూ, హింసకు పాల్పడ్డారు. కారంచేడులో దళితులను చంపి నెత్తుటి కాల్వలను పారించారు. శవాలన్నీ గడ్డి వాముల్లో, తుంగల్లోను, పొలాల్లో పడేసిన దుస్థితి చరిత్రలో మరవలేని సంఘటన. సమజంలో దళితులపై జరిగిన దాడులను కవి ప్రశ్నిస్తున్నారు.

'మాలవాడలో గణితం' కవితలో దళితుల అస్తిత్వ గొంతును వినిపిస్తున్నాడు కవి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

" ఎవర్ని వాళ్ళు చెరిపేసుకోవాలి
అందర్ని అందరు కొట్టేసుకోవాలి
కొందర్ని కొందరు ఊడ్చేసుకోవాలి
అందరిని కొందరు తుడి చేయాలి
ఉమ్మితో తుడిచిన అక్షరం అరచేతిలో ఇమిడిపోతుంది
కోరలు కోరలు కోరలు... మనుషులు
లేబర్రూంలోంచి బైటకి పారిపోయే ప్రసవవేదన "

సామాజిక అసమానతలు, సమాజ రుగ్మతలు దళితుల పట్ల వ్యతిరేకత, హింస జరుగుతున్న పరిణామాన్ని ఈ కవిత్వంలో చెప్పారు. అలాగే దళితులలో బానిసత్వ సమాజపు గోడలను బద్దలు కొట్టాలంటే ఇంకావందేళ్లు పడుతుందని దళిత వాడల్లో జరుగుతున్నటువంటి క్రూరత్వాన్ని, హింసను చెప్పడం జరిగింది. అందుకే కవి 'లోపల పాములు పుట్టలు పెట్టే చూపులు, నిద్రలో చాటుమాటుగా చేతుల్ని ఆయుధాలుగా పొడిగించే కొరలులాగా' చూస్తున్న దళితుల పట్ల వ్యతిరేక, సమాజంలో వారి జీవన విధానంలో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మాలవాడలో ఉన్నటువంటి దళితుల పట్ల గుణింతాలు వినిపిస్తున్నాడు కవి.

'హరిజన్ వాలాబాగ్' కవితలో ఆంగ్లేయుల్లా అగ్రవర్ణస్తులు డబ్బున్న డయర్స్ దళితులపై జరిగిన దాడిన ఈ కవితలో 'చుండూరు హత్యకాండను' ప్రస్తావించడం జరిగింది.

" ఒక శవయాత్ర నడిచింది
నిప్పున్నా లేకున్నా
పొగచితిలోదే కదా
నిండు చూలాలిగా ఉబ్బిన చావుగోనె
సాక్ష్యం చెబుతుందా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

తెగిన దేహాన్ని తడిమి
పదును ప్రయాణం చేస్తుందా
ఒక వల్లకాడు పిలిచింది
గాలి వేటుకు జలదరించిన
ఒంటరి ప్రమిద కాళ్ళ దగ్గర
ప్రాణాలు ముడుచుకున్న కొన్ని కాయాలు
చితిలోంచి నడిచిపోయాయి
చిరిగిన చరిత్ర పేజీలను వెదజల్లుతూ
ఒక స్మశానం అంటుకుంది ” [పుట:228]

కారంచేదు సంఘటన మరొక ముందే చుండూరు సంఘటన దళిత సమాజాన్ని దేశవ్యాప్తంగా గెలిచివేసింది. అయితే ఈ చుండూరు హత్యకాండలో అగ్రవర్ణాల వారు దళిత యువకులను చంపే శవాల్ని గొనె సంచిలో తీసుకువెళ్లి తుంగభద్ర నదిలో పారేయడం జరిగింది. మూడు రోజులపాటు శవాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఆధిపత్య కులాలకు చెందిన కొంతమంది దళితులపై విచక్షణ రహితమైన దాడులను చేయుశారు. ఈ సంఘటన కేవలం అక్కడి స్థానికులకే కాకుండా దేశమంతా సామాజిక ఉద్యమాలకు ఊపిరి పోసినట్టు అయింది. చుండూరు సంఘటనలో మరణించిన దళితుల గురించి కవి సామాజికవేత్తగా, దళిత కవిగా, బహుజన కవిగా ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలు మారిన దళితులపై దాడులు రూపుమాపట్లేదని, నిత్య అధిపత్య భావజాలంతో సమాజం రగిలిపోతుందని దళితుల పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారని, కారంచేదు, చుండూరు, లక్ష్మింపేట అనేక ప్రాంతాల్లో దళితులపై విచక్షణ రహితంగా దాడులను జరిపిన సంఘటనలు దళిత బతుకుల్లో చీకటి శకంగా మిగిల్చాయని చెప్పవచ్చు.

‘అంటరాని పాదం’ కవితలో దళితుల గురించి వివరించిన కవిత.

“ అమ్మెక్కడ నాన్నెక్కడ ఎవరిక్కడ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

ఊరెక్కడ వాడెక్కడ నేనిక్కడ
మనిషెక్కడ మనసెక్కడ కులుపిక్కడ
నన్ను తాళ గ్రంధంగా వేదమంత్రంగా మార్చిన మాంత్రికుడెవరు
నా సంస్కృతికి నేనే రంగులెందుకు తొడిగాను
జంజెంపోగులవెనుకా అగ్రహారాలు వాకిట్లో ఎందుకీ అబద్దాలు'
నేను నేనైనందుకు ఎంత సిగ్గూశరమూ ” [పుట:239]

ప్రసన్ కవిత్వంలో దళితవాద దృక్పథం లోతుగా కనిపిస్తుంది. వ్యంగ్య వైచిత్రితో అగ్రవర్ణాల దురంకారాన్ని ఖండిస్తాడు ప్రసేన్. అగ్రకులాల ఆధిపత్య పోరు దళిత సమాజాన్ని కలిసివేస్తుంది. అంటరానితనంలో సమాజం నుంచి దూరంగా వెలివేస్తున్నాయి. ఈ అగ్రవర్ణాల సంస్కృతితో దళితులని అంటరాని వారిగా, వెలివాడ బతుకులుగా మార్చాయి. దీనికంతటికీ కారణం అగ్రకులాల ఆధిపత్యమనే చెప్పాలి. మంత్రాలు, పూజలు ఒకప్పుడు బ్రాహ్మణులకు అంకితమయ్యాయి. చివరికి దళితులపై వివక్షత మొదలైంది. నేటికి కూడా దళితుల పట్ల వ్యతిరేకత పోలేదు. వారిని వెలివేయబడ్డవారిగానే చూస్తున్నారు. ఇంకా సమాజానికి దూరంగా వేలియబడ్డం జరుగుతుంది. దళితుల అస్త్వితం లేకుండా పోయింది.

సంస్కృతి, సాంప్రదాయాలు దళితులను సమాజం నుంచి దూరంగా వెలివేస్తున్నాయని, దళితుల పట్ల ఆధిపత్య కులాల యొక్క భావజాలాన్ని కవితలో ఆవిష్కరణ చేశారు. అనునిత్యం దళితుల మీద జరిగే దాడులను కూడా చెప్పడం జరిగింది.

'అద్దంలో దళితుడి దిగులు' అనే కవితలు బానిస వ్యవస్థలో మగ్గిన దళిత బతుకుల్ని చిత్రించారు.

“ అద్దం ముందు దళితుడు
అన్నీ తొలగించాననుకున్నాక
పొరలన్నీ పాయలు పాయలుగా వలిచాననుకున్నాక

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

అద్దంలోంచి వెనుతిరిగినపుడు
కుడిభుజం మీంచి
అడ్డంగా జారి వేళ్ళాడే దారప్పోగులు
వెన్నెముకమీద నిలవ్వు
అద్దం పిలవబోయి నోరు మూసుకుంది
దళితుడై వెనుతిరిగిన దళితుడ్ని
అద్దం పిలవనేలేదు" [పుట:247]

సమాజంలో కింది వర్గాల పరిస్థితి చాలా దారుణంగానే ఉందని చెప్పవచ్చు. ఆధిపత్య భావజాలంతో కురుకుపోతున్న సమాజంలో కింది కులాలను అణిచివేయడం జరుగుతుంది. దానితో దళితులు బానిస బతుకులుగా జీవిస్తున్నారు. దీని కారణం పేదరికం, కులం, అంటరానితనం మొదలైనవి. తరాలు మారిన దళితుల ఆస్తిత్వం ఎందుకు లేకుండా పోతుంది. దళితులను మనుషులుగా ఎందుకు గుర్తించలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నాడు కవి. దీనికి కారణం అగ్రకులాల ఆధిపత్యం కింద దళితులు బానిస వ్యవస్థ చట్రంలో ఇమిడిపోవడం. అందుకే దళితులకు బానిస వ్యవస్థ పోవాలంటే ఇంకా వందేళ్ళు పడుతుందని కవి ఆవేదన ప్రకటిస్తున్నాడు.

దీనికి కారణం సమాజంలో దళిత స్థితిగతులు మారకపోవడం, వారిని సమాజంలో ఆదరించకపోవడం, అడుగడుగునా వివక్షత ఎదుర్కోవడం.అందుకే కవి 'దళితులని చూసే చూపు మంచిది కాదని చెబుతూ దళితులని మిమ్మల్ని మీరు చూసుకునే అద్దాన్ని మార్చుకోమని సూటిగా చెప్తున్నాడు' కవి. సమాజంలో దళితులను చూసే దృక్పథాన్ని కవి చెప్పడం జరిగింది.

'సింగిల్ కాలం వార్త' దళితులపై జరిగిన దాడి మారణహోమానికి కారణమైన చుండూరు సంఘటనను తన వృత్తిలో భాగంగా రాసిన కవిత. దళితుల మీద అతి క్రూరంగా జరిగే దాడులను, దళితులను ప్రాణహరణ క్రమాన్ని అగ్రవర్ణాలు అవిచ్ఛిన్నంగా సాగిస్తున్నప్పుడు ఆ వార్తలను ప్రపంచానికి అందక ముందే చూసే చదివే అవకాశం పత్రికల్లో పనిచేస్తున్నపుడు కవికి వుండడం వల్ల దళితుల మీద దాడిని మానవీయ కోణంలో రాయడం జరిగింది. అదే సింగల్ కాలం వార్త.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

" ఇది వార్తే కాదు విశేషమేమీలేదు
అక్షరాలా నత్తిదీపం చీకట్లో గుణింతాలను నెమరేస్తుంది మత గ్రంధం
వక్కొమ్మిస్తే మ బుక్కొమ్మిస్తే రు
దదీర్ఘమే డాగ్గుడి
కూలగొట్టే కాలబెట్టో కాలోచెయ్యో విరగదీసో
గుడిసెలు తొక్కిన గుడి దీర్ఘం
నలుగురి ఆచూకి నలుగురికే తెలుసా
వెళ్ళినవాళ్ళు ఉండీ లేనివాళ్ళేనా
ఊపిరి జాడ శవాలకే తెలుసా
పగలగొట్టి పాడుచేసీ తలో మొండెమో వేరుచేసి
పుంజీడు ప్రాణాలికలేవు
అయినా అంతా సవ్యంగానే వుంది.
అన్నీ ఆన్ డ్యూటీ హత్యలే " [పుట:223]

సమాజంలో దళితులపై జరుగుతున్న దాడులు నియంత్రించేందుకు ప్రభుత్వాలు దళిత హక్కులకు పరిరక్షణకై కొన్ని చట్టాలను రూపొందించడం జరిగింది. కానీ ఆ చట్టాలు దళితులను కాపాడవు. ఏ చట్టాలు కాపాడాలో ఆ చట్టమే దళితులపై హత్యను పూనుకుంటారు. అగ్రవర్ణాల చేతిలో అధికార బలం, రాజ్యాధికారం యంత్రం కంటికి రెప్పలా కాపాడుతున్నటువంటి క్రమంలో దళితుల పట్ల దాడులు జరుగుతున్న పరిస్థితిని చెబుతున్నారు కవి.

## సీతారాం కవిత్వం – సామాజికత:

సీతారాం కవి సమాజంలో సమకాలీన సంఘటనల ఆధారంగా వాస్తవిక సామాజికతను తన కవిత్వం ద్వారా తెలియజేశారు. తన కవిత్వ వస్తువు సామాజికతను పోలి ఉంటుంది. నిరాశ నిస్పృహలు కనిపిస్తాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

'కొండ కింద ఇల్లు' కవితలో సమాజ కన్నీటి దుఃఖాన్ని నిరాశని, నిస్పృహాల్ని, వేదనల్ని అంతమొందించడానికి ఎవరో ఒకరు తప్పని సరిగా మహాబోధిలా బయలుదేరుతారని కవి ఈ కవితలో తాత్విక వైరాగ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

"బౌద్ధసన్నాసీ
మహా బోధివి కావా నువ్వు
వేదనా వట వృక్షపు
మూల వేరు ఏదో నీకు తెలీదా
గుండె కొండని ఎంత తవ్వినా తరగదు
అది ఇంటి చుట్టూ పలలా వాలి
నిన్ను వదలదు
కలే ఆది దుస్స్వప్నమే ఆది
మోహ పూరిత జీవనోద్యాన వనం
కూలినా చేతులు జారినా
ఎడారిగా మారినా
మభ్య పెడుతూనే వుంటుంది "

ఈ కవితలో ఒక తాత్వికమైన దార్శనీకతను చెప్తున్నాడు కవి. మృత్యువేదనలో పడి నలిగిపోతున్న హృదయాన్ని బాధలను, భారాలను, మోయదానికి బౌద్ధ సన్నాసి లాగా మారాలంటూ కవి సమాజానికి సందేశం ఇస్తున్నాడు. నిరాశ, స్పృహలతో కొట్టుమిట్టాడుతున్నా కన్నీళ్ళను సహృదయంతో ఓదారుస్తున్నాడు కవి. జీవన తాత్వికమైన గీతాలాపన చేశారు కవి.

'చివరకు మిగిలేది' ఈ కవితలో మనిషి మరణం తర్వాత భూమిపై ఉండే మనుషులతో అనుబంధాల్ని, నీడల్ని, జాడాల్ని తెగిపోయిని తీగల్ని చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

"నాతరువాత ఏమైనా వుంటుందా
నాకంటూ ఏవరేనా మిగిలేరా
చివరి సన్నివేశం తరువాత ఏమిటి
చీకటి తప్ప ఇంకేమీ ఉండదా
నా జాడా నావునికీ
ఎవరికైనా తెలుస్తుందా
నిజంగా నాకు ఏమైనా మిగులుతుందా
నా అనుకున్న వన్నీ నాకోసమే ఉంటాయా,
నాకు నచ్చిన వన్నీ
నేను చూసిన ప్రతిదీ మళ్ళీ
నా చూపుని వెతుక్కుంటుందా"

మనిషికి చావు, పుట్టుక అనేది సహజం. అయితే బతికి ఉన్నప్పుడు ఉన్న అనుబంధాలు, చనిపోయిన తర్వాత అనుబంధాలు అలానే వుంటాయా? తనకంటూ ఏమైనా మిగిలిందా అంటూ కవి విషాదాన్ని ప్రకటిస్తున్నాడు. మరణం తర్వాత చీకటి తప్ప ఇంకేం ఉండదా? తనకంటూ ఎవరైనా మిగిలారా? నా జాడ ఉనికి ఏమైనా ఎవరికైనా తెలుస్తుందా? బతికిన జీవితంలో అనుకున్నది, మరణం తర్వాత ఏమైనా మిగిలి ఉంటుందా? అంటూ మరణం తర్వాత మనిషి ఆత్మకథనం కవి మృత్యువుతో మాట్లాడుతున్నాడనే చెప్పాలి. ఒక ఆత్మనివేదన ఎలా ఉంటుందో ఈ కవితలు చెప్పడం జరిగింది.

" ఇంకారాలేదని ఎదురు చూసే
చిరుగు చీరల ఇల్లాలింకా అక్కడే ఉంటుందా
నాన్నేదో తెచ్చాడని సంచులు వెతిక
పిల్లల చేతివేళ్ళూ లేత చూపులూ ఇంకా ఉంటాయా
రెప్పలు పిప్పుదామంటే ఎంతకీ తెరుచుకోవు


International Journal of Multidisciplinary Educational Research
ISSN:2277-7881; Impact Factor :8.017(2023); IC Value:5.16; ISI Value:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

చివరికి ఏముందో చూద్దామందే
కళ్ళలో గంపలు గంపలుగా చీకటి
నన్ను వొదలనని మాట ఇచ్చిన
దుఃఖాన్ని ఒక్కసారి తడుముకుందామంటే"

మరణం తర్వాత మళ్లీ ఒక్కసారి సంసార బంధాన్ని నెమరు వెసుకున్నట్లయితే ఎలా ఉంటుందో మనిషి ఆత్మని గురించి, పునర్జన్మ సిద్ధాంతాన్ని ప్రాతిపాదికను దగ్గరగా ఉంటుందని కవి ఆలోచన. భార్య,బిడ్డలపై ఆవేదన మరణం తర్వాత ఈ కవితలో కనిపిస్తుంది. జీవికి నిర్జీవికి మధ్య అనుబంధం కోసం పడే తపన కనిపిస్తుంది. అందుకే కవి 'ఒకే ఒక్క మాట చెపుదామంటే, ఊపిరి ముడి ఊడదేం' అంటూ ఆత్మ సంఘర్షణ భరితమైన వేదనను చెప్పడం జరిగింది.

'ఏడుపు పుట్టినప్పుడు' ఈ కవితలో మరణించిన శిశువుని సంబోధించడం ద్వారా బిడ్డకు పోగొట్టుకున్న తల్లి వేదన ఈ కవితలో కనిపిస్తుంది.

"అమ్మకేం తెలుసు
నువ్వే మోసం చేస్తావని
అమ్మకి మాత్రం ఏం తెలుసు నిజానివై
అమ్మనే తింటావని
వాస్తవానివై అమ్మని కన్నీట్లో విడుస్తావని
లేత చావుపై అమ్మ కంటి గూట్లోంచి
ఎగురుతూ పోతావని
గుండెల్లో చిన్న పిల్లలా దాకున్న
కలల పొట్టాన్ని విప్పిపోతావని
కలల గుడ్డు చిట్లింది కనుకే
కళ్ళలోంచి పాలు


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఊడిన పేగు దగ్గర నొప్పి
కదిలిన గుండె దగ్గర నొప్పి
పొట్టమీద నువు గురి పెట్టి వదిలిన
పాద బాణాలు తగిలి
గాయం గుర్తొచ్చి
పేగు దగ్గరే పెద్దబాధ"

ఈ కవితలో పసిబిడ్డ మరణాన్ని కవిత హృదయాత్మకంగా చిత్రించారు. బిడ్డను పోగొట్టుకున్న తల్లి ఆవేదన ఈ కవితలో కనిపిస్తుంది. పిల్లలంటే ప్రతి తల్లిదండ్రులకు అపారమైన ఇష్టం. ఎన్నో కలలను పిల్లలు కడుపులో ఉన్నప్పుడే ఊహించుకుంటారు. ఎన్నో ఆనందాలను మోస్తూ ఉంటారు. అటువంటిది బిడ్డ పుట్టగానే చనిపోతే ఆ మాతృశోకం, మాతృ హృదయం ఎంతలా గాయా పడుతుందో వివరించారు. ఒక్కసారిగా కొండంత భారం భుజాలపై మోస్తున్నట్టుగా, మనసు నిండా బాధ ఆవేదన పుట్టుకొస్తుంది. ఏ పసిపిల్లలను చూసిన తన బిడ్డ కూడా అలాగే ఉండేవాడెమో అనే కోణంలో ఆలోచిస్తూ ఉంటారు. తల్లి మాతృ హృదయాన్ని, వేదనను వివరించారు.

"అమ్మ కంటి కవ్వానికి అంటిన
కన్నీటి వెన్నానురుగు ఎవరు తినాలిరా
నాచిన్ని కృష్ణుడా ఉట్టిమీద వెన్న ఎవరు తినాలి
అమ్మ పక్కలో ఖాళీ
అమ్మ పక్కలో పొత్తిళ్ళలో ఎవరూ లేరు
నువ్వే కనువిప్పి అమ్మని చూస్తే
అమ్మనొదిలి పోయే వాడివా
అమ్మ లేనాడా
అమ్మని అమ్మని చేయడానికి
మళ్ళీరా "

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.133
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ఈ కవితలో మాతృవేదన గుండెలను పిండేసేలా వినిపిస్తాడు కవి. 'ఉట్టిలో వెన్న ఎవరు తినాలి? అమ్మ పక్కన ఖాళీ పొత్తిళ్ళలో ఒంటరితనాన్ని, అమ్మ వేదనను చూసి ఉంటే కానరాని లోకానికి వెళ్లే వాడివి కాదుకదా, మళ్లీ అమ్మను అమ్మా చేయడానికి మళ్లీరా' అంటూ దీని గాథను, తల్లి హృదయ వేదనను వ్యక్తపరుస్తున్నారు కవి. తల్లికి బిడ్డ లేని లోటును చెప్పారు కవి. ఏ తల్లికైనా పుట్టిన బిడ్డ మరణిస్తే ఆ బాధ వర్ణతీతం. దుఃఖ సముద్రంలోనే మునిగిపోతారు. అటువంటిది బిడ్డ తన ఒడిలో లేనడనే వేదన తల్లి హృదయాన్ని కట్టిపడేస్తుంది. కవి మాతృ వేదన కవితలో కనిపిస్తుంది.

ఉపయుక్త గ్రంథాలు:

1. అఫ్సర్ కవిత్వం (అప్పటి నుంచి ఇప్పటి దాకా) – అఫ్సర్
2. సీతారాం సాహిత్యం విశ్లేషణ వ్యాసాలు – పగిడిపల్లి వెంకటేశ్వర్లు
3. సిక్స్ట్ పూర్తి (ప్రసేన్ రచనా వివేచనా) –సీతారాం, మువ్వా శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు
NAAC WITH B GRADE
(ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఇండియా.

శ్రీ వై.కె.ఆర్ & కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు
(విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
కోవూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

# భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 3 - Spl. Edition - March 2022 - ISSN No. : 2456-4702

# తెలుగు సాహిత్యం - మహిళ

## అంతర్జాల జాతీయ సదస్సు

3 - 4 మార్చి 2022



నిర్వహణ :

తెలుగు అధ్యయన శాఖ, IQAC మరియు మహిళా సాధికార విభాగాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు, గుంటూరు జిల్లా.

శ్రీ వై.కె.ఆర్ & కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు, నెల్లూరు జిల్లా.

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. మొల్ల రామాయణం - స్త్రీ పాత్ర చిత్రణ | - ఆచార్య ఎం. రామనాథంనాయుడు | 14 |
| 2. ఆంధ్ర కవయిత్రులు - కవితా దృక్పథం | - డా॥. డి. ఉదయకుమారి | 19 |
| 3. పాతివ్రత్య ధర్మానికి ప్రతీక - సీత | - డా॥. వి. శ్రీదేవి | 24 |
| 4. అనాది నుండి ఆధునికం వరకు భారతీయ మహిళ | - డా॥. సి.పి. లక్ష్మీ ప్రసూన | 28 |
| 5. ప్రకృతి వైద్యరంగంలో మహిళా రత్నాలు | - డా॥. టి.మోహనశ్రీ | 33 |
| 6. భారతంలో శకుంతల | - డా॥. ఎ. బాలకృష్ణ | 36 |
| 7. ఆంధ్ర మహాభారతం - శర్మిష్ఠ, దేవయాని | - డా॥. దేవినేని జ్యోతమ్మ | 39 |
| 8. విశ్వనాథ నవలల్లో యోగినీ స్త్రీలు - పరిశీలన | - ఆతుకూరి వేంకటేశ్వర్లు(యోగి) | 44 |
| 9. ఆత్మచరితము : విశేషాంశాలు | - డా॥. శిరీష ఈడ్పుగంటి | 48 |
| 10. డా॥ వి. చంద్రశేఖరరావు కథలు - స్త్రీ చైతన్యం | - డా॥. కడియాల వెంకటరమణ | 53 |
| 11. మొల్ల రామాయణంలో సీత సాధికారత | - డా॥. కొత్తిరెడ్డి మల్లారెడ్డి | 56 |
| 12. మహిళా లోకానికే ఆదర్శం - 'సీతాదేవి' | - డా॥. కసుకుర్తి. ఈశ్వరమ్మ | 59 |
| 13. గుండెల్ని పిండేసే స్త్రీల వ్యథ 'తాయమ్మ కథ' | - డా॥. ఎం. హరికృష్ణ | 62 |
| 14. స్వాతంత్ర్యం తెలుగు స్త్రీల పాత్రలు | - డా॥. పి. ఎస్. మైథిలి | 67 |
| 15. సంస్కృతి మాయాజాలంలో మహిళా చైతన్యం | - డా॥. పి. ఎ. సత్యనారాయణ | 70 |
| 16. 'రక్త స్పర్శ' కవుల కవిత్వం - స్త్రీ దృక్పథం | - భూక్యా కాశీరామ్ | 73 |
| 17. దళిత స్త్రీ వాదం | - డా॥. సి. హెచ్. శ్యామలకుమార్ | 78 |
| 18. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విరచిత శ్రీ వెంకటాచల ... | - డా॥. కొయ్యా శ్రీనివాసులు | 82 |
| 19. 'వెండిమేఘం' నవల - ముస్లిం స్త్రీ సామాజిక జీవనం | - డా॥. లింగాల మంగమ్మ | 87 |
| 20. నాగప్పగారి సుందర్రాజు కథల్లో మహిళ - లైంగిక వివక్ష - అత్యాచారాలు | - డా॥. మల్లెల నాగరాజు | 92 |
| 21. కృష్ణరాయబారంలో ద్రౌపది పలుకులు | - డా॥. మల్లెపోగు మాదన్న | 95 |
| 22. శివారెడ్డి కవిత్వంలో స్త్రీ | - డా॥. మోకా ప్రతాప్ | 98 |
| 23. మాలతీ చందూర్ నవలల్లోని - మహిళల పాత్రలు | - డా॥. ఎం. ప్రభావతి | 102 |
| 24. వంటింటి సూర్యోదయాలలో స్త్రీల వెతలు | - డా॥. మురాడి శ్యామల | 107 |
| 25. రామభద్రాంబ జీవితం - సాహిత్యం | - యస్. విద్యాసాగర్ | 109 |
| 26. ప్రాచీన సాహిత్యంలో మొల్ల | - డా॥. పి. చైతన్య | 118 |
| 27. ప్రసిద్ధ పౌరాణిక నాటకాలలో "మహిళ" | - డా॥. చుక్కా యశోద | 120 |
| 28. భాగవతంలోని స్త్రీ పాత్రలు - విశ్లేషణ | - డా॥. ఇ. వాసు | 123 |
| 29. నన్నయ అరణ్య పర్వం - దమయంతి వ్యక్తిత్వం | - డా॥. ఈతకోట ఈశ్వర రావు | 126 |

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 3, March 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal under Arts and Humanities Category

# 'రక్త స్పర్శ' కవుల కవిత్వం - స్త్రీ దృక్పథం

- **భూక్యా కాశీరామ్,** పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

స్వేచ్ఛా సమానతల ప్రాతిపదికగా గల మానవ విలువలతో ఆవిర్భవించిన ఫ్రెంచి విప్లవ చైతన్య స్ఫూర్తితోనే స్త్రీవాదం కూడా రూపొందింది. మొట్టమొదట ఓటు హక్కుల కోసం బ్రిటన్ లోని మహిళలు సాగించిన పోరాటాల త్యాగాల ఫలితంగా వారికే కాకుండా మన భారతీయ మహిళలకు ఓటుహక్కు లభించింది. నాటి బ్రిటిష్ ఫెమినిష్టులు పురుషుల్లాగే తాము మానవులమే నంటూ ఓటుహక్కు, చదువుకునే హక్కు, పార్లమెంటు కెళ్ళే హక్కు, గర్భ నియంత్రణ హక్కు మొదలైన హక్కులను కోరి సాధించారు. దీనినే 'లిబరల్ ఫెమినిజం' అన్నారు.

పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ శ్రమనీ, లైంగికతనీ, పునరుత్పత్తి శక్తిని ఒకానొక పద్ధతిలో అదుపు చేస్తున్న తీరు తెన్నులను పరిశీలించవలసిన ఆవశ్యకతను గుర్తించాలని భావించారు.

అంతర్జాతీయ మహిళా సంస్థ ఆవిర్భవించాక స్త్రీవాద ప్రభావం దేశ దేశాల్లోనూ బలపడసాగింది. పితృస్వామ్య వ్యవస్థలో పురుషాధిక్యతాహంకారాలను స్త్రీ ఏవిధంగా గురి అవుతుందో, అణగద్రొక్కబడుతోందో, ఆమె శ్రమ మూల్యం ఏ రకంగా దోపిడీ చేయబడుతుందోననే విషయాల మీద వివేచనాత్మకమైన చర్చలు సాగాయి. సాంఘిక, రాజకీయ, ఆర్థికరంగాల అన్నింటిలో స్త్రీ, పురుష సమానత్వాన్ని సాధించడానికి అలజడులు, ఆందోళనలు ఆరంభమై, ఉద్యమ స్థాయి అందుకున్నాయి. మహిళా దశాబ్ద సంవత్సరం (1975-85) ఈ స్త్రీవాదం ప్రపంచ దేశాల్లో మరింతగా ముందుకు సాగింది.

సంఘ సంస్కర్తగా స్త్రీ జనోద్ధరణకై పాటుపడిన కందుకూరి తన రచనలలో స్త్రీ సమస్యలను వివరించారు. కన్యాశుల్కం ఇతివృత్తంతో రాసిన బ్రహ్మవివాహం, రాజశేఖర చరిత్ర, హాస్య రచనలు మొదలైనవన్నీ నాటి స్త్రీల దుస్థితిని కళ్ళకు కట్టేటట్టు చేసినవే. ఆధునిక మానవేతిహాసంగా పేర్కొనబడ్తున్న గురజాడ కన్యాశుల్కం, ముత్యాల సరాలలోని ఖండికల్లో పూర్ణమ్మ, కన్యకలు నాటి సమాజంలో స్త్రీలకు జరిగే అన్యాయాన్నీ, అక్రమాన్నీ దురంతాల నెత్తి చూపేవే! కన్యాశుల్కం నే కాకుండా వరకట్నం స్త్రీల పాలిట శాపంగా ఎలా పరిణమించిందో రాయప్రోలు వారి 'స్నేహలత' వివరిస్తుంది. రాయప్రోలు వారి ఖండకావ్యాలల్లో చాలామంది స్త్రీలు పురుషుల స్వార్థానికి గురియైనవారే (కష్టమాల, రూప నవనీతం మొ॥) కాళ్ళకూరి నారాయణరావు గారు వర విక్రయం లో 'కమల' అనే పాత్రతో కట్నాలు తీసుకునే పురుషుల్ని తీవ్రంగా విమర్శించేస్తాడు.

''వెండి నాణెంబె పెనిమిటి వేక్యకటులె
కట్నములె భార్య తిప్పటి కర్కశులకు
వేశ్యవెలయా అనంబడి వెల గ్రహించి
కట్నముల చేత వెలమగల్ కారెవీరు?''

అంటూ తీవ్రంగా విమర్శించారు. ఈ విధంగా వివాహ వ్యవస్థలోని ఈ రెండు దురాచారాలను దుమ్మెత్తి పోస్తారు నాటి కవులు గురజాడ 'కన్యక'లో స్త్రీపై అత్యాచారానికి పాల్పడుతున్నా అధికార మదాంధతను తీవ్రంగా నిరసిస్తారు. తరువాత భావకవులు స్త్రీని పురుషుని ప్రాణధాత్రి, హృదయనేత్రిగా భావించి, తను ప్రణయారాధన భావాన్ని వ్యక్తం చేశారు. బాహ్య సౌందర్యానికి కాక అంతర సౌందర్యానికి ప్రాధాన్యత ఇచ్చారు.

చలం వివాహ వ్యవస్థలో నుండే అస్తవ్యస్థతను తీవ్రంగా నిరసిస్తాడు. వివాహం పవిత్ర ప్రణయంతో పెనవేసుకున్నది కాక, కేవలం ఒక సాంఘిక ముద్రగా రూపుదాల్చిందని, ప్రణయోపాసన లేని యీ వ్యవస్థ

వ్యర్థమని నిరూపిస్తూ నిరసిస్తాడు. ఇటువంటి వివాహ వ్యవస్థ వల్ల సౌందర్య సౌశీల్య సమాజ వ్యక్తిత్వాలున్న స్త్రీని ఏవిధంగా ఆమెకు సరితూగని పురుషుడు వివాహం పేరుతో ఆమెను బానిసను గావిస్తున్నాడనీ, ఆనందానికేమాత్రం ఆస్కారం లేకుండా యాంత్రికంగా తయారైన వ్యవస్థను రూపుమాపవలసిందనీ, సెక్సులో స్వేచ్ఛను కోరతాడు. ఈ దృష్టిలో సమాజంలో స్త్రీ పరిస్థితిని విమర్శిస్తూ, స్త్రీ, వివాహం, సావిత్రి, మైదానం వంటి రచనలు చేశాడు చలం. పై రచనలన్నింటిలోనూ స్పష్టంగా స్త్రీవాద భావాలు కనిపిస్తాయి. అయితే అంతర్జాతీయ మహిళా సంస్థ స్థాపనానంతరం 1975 - 85 సంవత్సరాలను మహిళా దశాబ్దంగా ప్రకటించిన తర్వాత కలిగిన చైతన్య స్ఫూర్తితో, జాతీయ అంతర్జాతీయ స్త్రీవాద ప్రభావంతో వచ్చిన సాహిత్యాన్నే స్త్రీవాద సాహిత్యంగా పరిగణిస్తున్నాము'' పుట.31

తెలుగు సాహిత్యంలో అత్యాధునిక కవితా వికాసంలో ఖమ్మం జిల్లా నుంచి రక్తస్పర్శ కవులు 1985లో సాహిత్య లోకానికి పరిచయం అయ్యారు. ఈ కవులు అఫ్సర్, ప్రసేన్, సీతారాం. వీరిని ఖమ్మం కవిత్రయం అని కూడా పిలుస్తారు. అయితే ఈ ముగ్గురు కవులు రచన దృక్పథం అంతా కూడా సమకాలీన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలకు ప్రభావితులై రచనలు రాయడం జరిగింది. ఈ ముగ్గురు కవుల దృక్పథాలు, విభిన్నమైన భావజాలంతో సాహిత్యంలో కృషి చేస్తున్నారు. ఏ కవి కూడా వర్గానికి, మతానికి, ప్రాంతానికి అతీతం కాకుండా సామాజిక నేపథ్యంలో కవిత్వాలు రాశారని చెప్పవచ్చు. రక్తస్పర్శ కవుల కవిత్వంలో మహిళల జీవన పరిస్థితిని, సమస్యలను, స్వేచ్ఛను మొదలైన అనేక మహిళా దృక్పథాలతో స్త్రీవాద కోణంలో తమ రచనలలో ప్రతిపాదించారు. స్త్రీ పడే వేదనను, మానసిక క్షోభను స్త్రీలపై పురుషాధిక్యతను మొదలైన అంశాలను రక్తస్పర్శ కవులు రచనలో ప్రస్తావించారు.

అఫ్సర్ రాసిన 'రక్తస్పర్శ' కవితా సంపుటిలో ఒక మాతృమూర్తి ఆర్తనాదం 'ఆకాశంలో సంగం' కవితా సంపుటిలో ఆవిష్కరించారు.

"నువ్వు ఏకాంతం గోడమీద
చూపులు నాటుకుంటూనే వుంటావు
వాళ్ళు నీకు మెత్తటి హత్తిళ్ళలో
సున్నితంగా జాగ్రత్తగా తెచ్చిస్తారు.
నువ్వు రక్తం పంచి
చిక్కి శల్యమైన నీ దేహంలోనే
చాలీ చాలని చోటిచ్చి
పెంచి పోషించుకున్న
నీ కలల బిడ్డ మృతరూపాన్ని!" (పుట.19)

ఈ కవితలో కవి సైనికుడి మరణించిన తర్వాత ఆ తల్లి ఆవేదనను ఈ కవితలో ప్రకటిస్తాడు. నవమాసాలు మోసి కని పెంచి పెద్దచేసిన కొడుకు సైన్యంలో చేరి దేశంకోసం ప్రాణాలు అర్పించిన తీరును ఆ తల్లి మాతృ హృదయం ఎంతలా బాధపడుతుందో కవి వివరించాడు. ఎవరి స్వార్థం ఎవరికోసం ఈ యుద్ధభూమి, శాంతియుత లేని సమాజం ఎందుకు? మానవ విలువలు లేని సమాజం కోసం కన్న పేగు బంధం ఎందుకు తెగిపడుతున్నాయి? తెగిపడ్డా ప్రాణాల తర్వాత సమాజంలో మార్పు వచ్చిందా? స్వార్థపు రాజకీయాలవల్ల ఎంతో సైనికుల ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతుంది. చివరికి శాంతికోసం మూడు రంగుల జెండాను పెట్టెలో భద్రంగా తన కొడుకు శవాన్ని కానుకగా సమర్పిస్తారని ఆ తల్లి గోడమీద తన చూపును ఏకాంతంగా నాటుకుంటుందని మాతృమూర్తి ఆర్తనాదాన్ని కవి ఈ కవిత్వంలో చెబుతున్నాడు. కొడుకు లేని తల్లి మనోవేదనను మానవతా దృష్టితో కవి చెప్పారు.

స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నో అన్యాయాలు, అత్యాచారాలు, దోపిడి వ్యవస్థ మొదలైన అనేక విషయాలను సామాజిక నేపథ్యంలో కవి చర్చిస్తాడు. పసిపిల్లలపై అత్యాచారం గురించి కవి అంటున్నాడు-

"అంతు పట్టని దారులలో
పసికందుల నెత్తుటి శరీరాలు నిమురుకుంటూ
ఆవురావురుమంటున్న శరీరానికి
కొరుక్కు తింటున్న ఎముకలకు
సౌందర్యం సరిహద్దుల్లోంచి
నిశ్చేతనా లోకాల్లోకి రమ్మని వచ్చిన పిలుపులను
అన్నింటినీ ధైర్యంగా ఓడించి
ముందుకు అడుగు కదిపిన ఈ విషాద సముద్రుడికి
ఎక్కడో తారసపడుతుందా తీరం అప్యాయంగా"

(పుట.63)

"స్వాతంత్ర్యం - పైజ్ కవిత" ఖండికలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళవుతున్నా పసికందులపై, ఆడపిల్లలపై ఈనాటికీ కూడా అత్యాచారాలు రూపు మాపలేకపోతున్నారు. గాంధీజీ కలలు కన్న భారతదేశం వచ్చిందా నిజానికి? ప్రతి ఆడపిల్ల అర్ధరాత్రి స్వేచ్ఛగా తిరిగే రోజుందా? కలలు కన్న ప్రజాస్వామ్యంలో స్త్రీలపై లైంగిక దాడి అనేకంగా రోజూ జరుగుతూనే ఉన్నాయి. ఈ సమాజంలో స్త్రీ అభ్యున్నతి ఎలా జరుగుతుంది? స్త్రీలపై పురుష సమాజం దాడి చేస్తూ అత్యాచారాలు చేస్తుంటే సమాజంలో స్త్రీలకు చోటెక్కడుంది. పసి హృదయాలను వదలని ఈ పాడు సమాజంలో స్త్రీ ఒంటరిగా తిరుగుతుందా? అంటూ కవి ఈ సమకాలీన సమాజంలో స్త్రీల జీవన స్థితిని వివరించారు. స్వాతంత్ర్య భారతదేశంలో స్వేచ్ఛాయుత ప్రపంచంలో స్త్రీ ఒంటరిగా తిరగలేని నిస్సహాయ స్థితిని కవి చెబుతున్నాడు.

రక్తస్పర్శ కవులలో రెండవ కవి 'ప్రసేన్'. ఇతని రచనలన్నీ కూడా సామాజిక, రాజకీయ పరిణామాల దృష్ట్యా ప్రభావితం అంశాలనే ప్రతిపాదించారు. కవిత్వంలో ప్రతి వస్తువును తనదైన విమర్శనాత్మకమైన ధోరణితో చర్చిస్తాడు. సొంత అనుభవాల ద్వారా, సామాజిక పరిశీలన ద్వారా, సమకాలీనత పట్ల తనలో కలిగిన భావ సంచలనం ప్రసేన్ కవిత్వం. అందుకే అతను ఒకచోట ఇలా అంటాడు -

"భలే అదృష్టం నా కులం పేరు చెబితే
లంజతనం గుర్తొస్తుంది
భోగం వేషాలు! భోగందానా! భోగం మేళం!
హింసను నవ్వులాటగా మార్చేంత హింసించాయా మాటలు
ఎంతైనా నీది ఊరు... నాది భోగం వాడ..."

(పుట.23)

అని గొప్ప ఆత్మగౌరవాన్ని వ్యక్తం చేస్తాడు. చెప్పాలనుకున్న విషయాన్ని భయపడకుండా బహిర్గతం చేయగల కవి ప్రసేన్.

స్త్రీ సమస్యల పట్ల, స్త్రీవాదం పట్ల సానుభూతితో ప్రసేన్ కవితలు రాశాడు. గుక్కపట్టిన నవ్వు, చెవుల సంతకం, కన్న కొడుకు కన్‌ఫెషన్, ఆమె, తల్లి రాయని వీలునామా కవితలు స్త్రీ దృక్పథాలతో కూడినవి.

"చెవుల సంతకం" కవితలో ప్రసేన్ ఇరుకింటి ఇల్లాలి ఆత్మవేదనను రాశారు. ఇరుకిరుకు ఇళ్లల్లో, భార్య భర్తల కలయిక ఎన్ని విషాదాల్ని మోస్తుందో ఈ కవితలో చెప్పారు.

"పైన ఆపైన అతనూ సమాజమూ
కరకు శబ్దము చప్పుడు
చప్పుడే కదా అశ్వశక్తి
శబ్దమే కదా భావప్రాప్తి
మంచాలు విరగడమే ఘనకార్యమైన చోట
ఆడతనమంతా గుర్రపు గిట్టల కిందే
సుఖమంటే అభావమే ముఖభావమే
పైన మాత్రం లోకం పట్టనట్టు
అతనూ మనువూ వాత్స్యాయనుడూ
నాకిక్కడ సామూహిక అత్యాచారం
నేనెక్కడో... బయటెక్కడో
కనిపించని సమాజం చెవులు మూస్తూ"

(పుట.112)

పెళ్ళి అయిన తర్వాత స్త్రీ పడే మనోవేదనను కవి వివరించాడు. తెల్లారి అందరి ముఖాలు చూడాలంటే సిగ్గుపడుతూ, ఏమాత్రం పట్టింపు లేని మొగుడి ఆకలికి

బలయ్యే ఒక మధ్యతరగతి ఇల్లాలి బాధను వ్యక్తపరిచాడు కవి. తనపై సామూహిక అత్యాచారం జరుగుతుందని ఈ కవితలో స్త్రీ అంటుంది. తనకంటూ స్థానం లేదని తనపై పురుషాధిక్యతను ఎత్తి చూపిస్తుంది.ఈ కవితలో కవి చెప్పినట్టు స్త్రీలకు పెళ్ళిచేసి తమపై సామూహిక అత్యాచారం జరుగుతుందని ఈ కవితా సారాంశం. సమాజంలో పురుషాధిక్యత వల్ల స్త్రీ ఎన్నో మానసిక వేదనలకు గురి అవుతుంది అని కవి అంటున్నారు.

'అమ్మ చీరె' కవితలో కూడా మాతృహృదయాన్ని వర్ణించాడు కవి.

"బడికి వెళ్తున్నప్పుడు ఎన్నిమార్లు తన కొంగుతో
మా ముఖాల్ని తుడిచిందో
ఎన్ని రుతు స్రావాలు స్కలనాలు చీకటి రహస్యాలు
ప్రసవ వేదనలు గర్భస్రావాలు
దయతో మూట కట్టుకుందో అమ్మ చీరె" (పుట.45)

ఈ కవితలో తల్లి మాతృతనానికి నిదర్శనంగా చెప్పాడు కవి. ప్రతి తల్లి తమ పిల్లల్ని బడికి పంపినప్పుడు తన కొంగుతో పిల్లలను తుడుస్తుంది. అలాగే గర్భ స్రావాలు, ప్రసవ వేదనలు చూసిందో ఆ తల్లి అంటూ అమ్మచీర గొప్పతనాన్ని వివరించారు కవి.

'ఎవరికి వర్తిస్తే వారికి' భావవ్యాకరణం కవితా సంపుటితో 'నా బట్టా! ముట్టుకో' అనే కవితలో స్త్రీ నెలసరి సమయంలో బాధల్ని వివరించాడు. ఈ కవిత ప్రసేన్ అమ్మాయిల్ని బడిలోపలికి రానివ్వకూడదని వాష్‌రూమ్ లోకి తీసుకెళ్ళి లోదుస్తులు విప్పించారని వార్త విని రాసిన కవిత.

"బడి పీరియడ్‌లకీ బాడీ పిరియడ్లకూ
తేడా తెలియని అజ్ఞానాన్ని
ఆమెకు ప్రసాదించిన మనం కదా అంటరానివాళ్ళం
పాపం ఆ పిచ్చి టీచర్నేమీ అనకండి
ఆమెకూ ఆ మూడు రోజులున్నాయి.
ఆమెకూ
అంటు ముట్టు మైలలున్నాయి" (పుట.74)

మనిషి జ్ఞానం అంతరిక్షం అంచులను తాకుతున్నా స్త్రీల విషయంలో మార్పు రాని సంకుచిత్వాన్ని, ఎదగలేక పోతున్న ఈ తరాన్ని చూసి కవి జాలిపడుతున్నాడు. పిల్లలు నిజంగా ఆ వయస్సులో బడి పిరియడ్స్‌కి, బాడీ పిరియడ్స్‌కీ తేడా తెలియని అమాయకపు తనాన్ని, టీచర్ కూడా అన్నీ తెలిసి తనకు కూడా మూడురోజులు ఉన్నా యని సంగతి తెలియని దుస్థితి వివక్షతను కవి స్త్రీలపట్ల అన్యాయాలను తన కవితలో సామాజికుడిలాగా వివరించాడు.

ప్రసేన్ స్త్రీల పట్ల గౌరవం, స్నేహం, ప్రేమ, దయ, కరుణ నిండిన మానవతా విలువలు కలిగిన వ్యక్తిగా గుర్తించవచ్చు.

రక్తస్పర్శ కవులలో మరొక కవి 'సీతారాం'. సాహిత్యంలో సీతారాం ని మృత్యువు కవిగా పిలుస్తారు. ఈ కవి కూడా సామాజిక నేపథ్యంలో రాసిన రచనలు. సీతారాం కవి స్త్రీల సమస్యలను, స్త్రీ పురుషాధిక్య ప్రపంచంలో తను పడే బాధల్ని కూడా తన కవితలో ప్రస్తావించారు.

పురుషాహంకారంలో స్త్రీలు బలహీన స్థానాన్ని చెప్పే కవిత "ఓ రైలు ప్రయాణికుడి సందేహానికి"

పొత్తిళ్ళలో పువ్వులాంటి పాప
లేత చిరునవ్వు కాసేపు
లేత ఏడుపు కొంచెం సేపు
నవ్వికి ఆకలి లేదు
పాప ఏడ్చిందంటే ఆకలికి పిలుపు నిచ్చిందనే
ఎదురుగా ప్రయాణీకులు పులుల్లా
ఇంతమందిలో పాలు పట్టటమెట్లా?
పులులు చూస్తున్న కొద్దీ
ఆమె వస్తువుగా మారుతుంది
పోనీ నువ్వు
పాలు నిండిన వక్షాలనే అనుకున్నావా?
అవి
పసికందుల
అన్నం ముద్దలూ కావచ్చు." (పుట.286)

మానవుడు ఎంత ప్రగతి సాధించినప్పటికీ ఎంత సమాజం ముందుకెళ్ళినపటికీ స్త్రీని వస్తువుగానే చూస్తున్న నిజాన్ని మర్చిపోయి అది ఒక స్త్రీ శరీరంగా కేవలం మాంసపు ముద్దలా చూస్తున్న కళ్ళను పులులుగా వర్ణించారు కవి. ప్రతీ స్త్రీకి ప్రయాణంలో, జన సంద్రంలో ఎదురయ్యే సమస్య ఇది. తన బిడ్డకి పాలు ఇవ్వాలంటే ఆమెను చూసి పురుష సమాజం కామంతో నిండివుంటారు. అందుకే కవి ఈ కవితలో స్త్రీల వక్షోజాలు కావు అవి పసి బిడ్డల ఆకలి తీర్చే అన్నం ముద్దలు అని కవి మానవీయ దృష్టితో చెప్పాడు. సమాజం దినదినాభివృద్ధి చెందుతున్నా మానవుడిలో మాత్రం ఎటువంటి మార్పు రావటం లేదని కవి చెబుతున్నాడు.

స్త్రీలపై, సంతానం కోసం జరిగే ఒత్తిళ్ళు చాలానే ఉంటాయి. సంతానం కలగటంలో స్త్రీ పురుషులు ఇద్దరి భాగస్వామ్యంతోనే ఉంటుంది. కాని మనిషి అజ్ఞానంతోనో, దురహంకారంతోనో స్త్రీదే తప్పని నిర్ణయిస్తాడు. అలాంటి దురహంకారానికి ప్రశ్నే ఈ కవిత.

"నీ అగ్రహారం ఉరగావేశానికి కారణమయ్యే మాటను
నువ్వూ నీ పురలింగమూ, పుంసత్వమూ
నిర్వీర్య వీర్యమూ సిగ్గుతో చితికిపోయే మరల
నీకు కలగపోతేనేం కొడుకు దానిక్కలగరా" (పుట.96)

'రెండు పాత్రలు - ఒక కత్తి' కవితా ఖండికలో సహజంగా ప్రతి పురుషుడు కొడుకుని ఆశిస్తాడు. ఆడపిల్ల పుడితే స్త్రీదే తప్పని నిందిస్తాడు. ఈ విధంగా స్త్రీల పట్ల జరిగే అమానుష వివక్ష వర్తన గర్హనీయం. స్త్రీ బాధల వ్యధలను గుర్తించే హృదయం కొరవడటమే స్త్రీల కన్నీళ్ళకు కారణం.

సమాజ హితానికి వ్యతిరేకమైన అంశాలను నిర్మొహమాటంగా నిరసించాడు. స్త్రీని మార్కెట్ వస్తువును చేసిన పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల ఉన్న తీవ్ర వ్యతిరేకతను 'సూపర్ మోడల్' కవితలో వివరించారు.

ఈ విధంగా సీతారాం రచనల్లో స్త్రీల దృక్పథాలతో రచనలు చేశాడు. స్త్రీల పట్ల సానుభూతి గౌరవం మొదలైన అనేక అంశాలలో స్త్రీని స్త్రీగా చూశాడు కవి సీతారాం.

రక్తస్పర్శ కవులు సాహిత్య రంగంలో అడుగు పెట్టినప్పటినుండి నూతనమైన దృక్పథాలతో ముందుకు వచ్చారు. వారి రచనలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రపంచీకరణ నేపథ్యాలతో కూడిన అంశాలను నైతిక బాధ్యతలతో కవులు రాయడం జరిగింది. స్త్రీ దృక్పథం వారి రచనల్లో అడుగడుగునా కనిపిస్తుంది. స్త్రీల సమస్యలపై ప్రతిస్పందిస్తూ సామాజిక చైతన్యానికి నాంది పలికారు. స్త్రీలపై జరుగుతున్న దయనీయమైన సమస్యలపై, స్త్రీలపై పురుషాధిక్య ప్రపంచం స్త్రీ నెలా చూస్తుందో వీళ్ళ కవిత్వంలో ప్రతిఫలింపజేశారు. ఉద్యమాల గని ఖమ్మం జిల్లా నించి వచ్చిన కవులు ఈ రక్తస్పర్శ కవులు.

**ఆధార గ్రంథాలు :**

1. శాంతి.జి, వచన కవిత్వంలో కవిత్వ కవిత, ఫ్రెండ్స్ పబ్లికేషన్స్, హైదరాబాద్, 1987
2. వెంకటేశ్వరరావు.దార్ల, సాహితీమూర్తులు-స్ఫూర్తులు (సాహిత్య వ్యాసాలు), సొసైటి అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, హైదరాబాద్, 2015
3. వెంకటేశ్వర్లు.పగిడిపల్లి, సీతారాం సాహిత్యం, కేతన్ చంద్ర చేతన్ చంద్ర పబ్లికేషన్స్, ఖమ్మం, 2019.
4. సంపాదకవర్గం, సిక్స్టిపూర్తి, స్పృహ సాహితీ సంస్థ, హైదరాబాద్, 2021.
5. అఫ్సర్ - అఫ్సర్ కవిత్వం.

# అనుబంధం–2

- పరిశోధనలో భాగంగా వివిధ జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించాను. అందులో కొన్ని కింద పొందుపరిచాను.

## CSTS Government Kalasala

Jangareddigudem, Dist: Eluru, AP - India 534447

Affiliated to AKNU, Rajamundry NAAC (Re-Accredited)

తెలుగు విభాగం :: Department of Telugu

One Day International Telugu Webinar / Seminar (29-09-2023)

అంశం: ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న కోణాలు

Topic: Aadhunika Telugu Sahityamlo Vibhinna Konaalu

**CERTIFICATE**

This is Certified that BHUKYA KASIRAM & Ph. D research scholar , University of Hyderabad has Participated & Presented a Paper with title: Afsar, prasen, seetharamula kavitvam - anuseelana in One Day International Telugu Webinar on "Aadhunika Telugu Sahityamlo Vibhinna Konaalu" organized by the Department of Telugu, CSTS Government Kalasala, Jangareddigudem on 29-09-2023.

Dr G Venkata Lal
Convener

Dr N Prasad Babu
Principal

## Two-Day National Webinar on "Telugu Sahithyam- Mahila"

Organized by

### GOVERNMENT DEGREE COLLEGE, CHEBROLE

In Collaboration with

### SRI Y. K. R & K GOVT. DEGREE COLLEGE, KOVUR

# Certificate of Participation

This is to certify that **BHUKYA KASIRAM & Ph .D research scholar Department of Telugu** , ***UNIVERSITY OF HYDERABAD*** actively has presented a paper titled 'రక్తస్పర్శ' కవుల కవిత్వం - స్త్రీ దృక్పథం in the Two-Day National Webinar on "Telugu Sahityam - Mahila" jointly organized by the Department of Telugu, IQAC and Women Empowerment Cell of GDC Chebrole and GDC Kovur from 03-03-2022 to 04-03-2022.

| | | | |
|---|---|---|---|
| Dr. V. Sridevi<br>Principal<br>GDC Chebrole | Dr. P. Srinivasulu<br>Convener<br>GDC Chebrole | Dr. Ch. Syamala Kumar<br>Convener<br>GDC Kovur | Dr. C. P. Lakshmi Prasuna<br>Principal |

Made for free with Certify'em

DEPARTMENT OF STUDIES IN TELUGU, BANGALORE UNIVERSITY, BENGALURU

&

NECCHELI WOMEN WEB MAGAZINE, CALIFORNIA, USA

**Jointly organized International Webinar**

## Atyadhunika Telugu Sahityam-Vastu, Roopa Parinamam (2000-2020)

## అత్యాధునిక తెలుగు సాహిత్యం - వస్తు, రూప పరిణామం (2000-2020)

**2021 January 19, 20 & 21**

# CERTIFICATE OF APPRECIATION

This is to certify that Prof./Dr./Sri/Smt/Kum BHUKYA KASIRAM has participated/ presented a Paper entitled Afsar Kavitvam Vastu Roopa parinamam in the Three-Day International Webinar on Atyadhunika Telugu Sahityam-Vastu, Roopa Parinamam (2000-2020) Jointly Organised by the Department of Studies in Telugu, Bangalore University, Bengaluru–560 056 and Neccheli Women Web Magazine, California, USA on 2021 January 19,20 & 21.

Prof. K. Ashajyoti
Chairperson, Department of Studies in Telugu
Bangalore University, Bengaluru-560 056

Dr. K. Geeta
Computational Linguist (Apple), California, USA
Poet, Founder Editor-in-Chief of Nechelli Women Web Magazine

# THE PEDANANDIPADU COLLEGE OF ARTS & SCIENCES

**Accredited by NAAC with "B" Grade**

**PEDANANDIPADU,GUNTUR-522 235,A.P.**

**Affiliated to Acharya Nagarjuna University,Guntur**

## DEPARTMENT OF TELUGU

## CERTIFICATE

**This is to certify that BHUKYA KASIRAM Ph. D of UNIVERSITY OF HYDERABAD has presented a paper entitled రక్తస్పర్శ కవుల కవిత్వం - సామాజిక జీవిత చిత్రణ in the National Webinar on "AADHUNIKA TELUGU SAHITYAM -- SAMAJIKA JEEVANA CHITRANA" Organized by the Department of Telugu,The Pedanandipadu College of Arts & Sciences,Pedanandipadu,Guntur(Dt)-522 235 on 03 rd & 04 th July 2020.**

PBYSB0-CE000157

Dr BUSI VENKATASWAMY
Seminar Director

Sri D Eswara Rao
Principal & Chairman

# 'రక్తస్పర్శ' కవులు



అఫ్సర్




ప్రసేన్



సీతారాం




'రక్తస్పర్శ' కవితా సంపుటి




అఫ్సర్ కవి రచనలు



కవి అఫ్సర్ గారితో నేను

## కవి ప్రసేన్ గారితో ముఖాముఖి



## ప్రసేన్ రచనలు










ఖమ్మం SR&BGNR  కళాశాలలో కవి సీతారాం గారితో ముఖాముఖి